సంపుటము-IX
సం.3

30 ఏప్రిల్. 1990
సోమవారము
(శ.క.సం.1912,
వైశాఖం.10)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

1. ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. 215

2. స్వల్ప వ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు. 254

3. <u>ప్రకటన</u>: 257
సభా సమక్షములో వుంచిన నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు గురించి.

4. సభా కార్యక్రమము. 257

5. రూల్ నం.304 క్రింద సభ దృష్టికి తీసుకువచ్చిన విషయములు:
   1. హైదరాబాదు చిలకలగూడాకు చెందిన శ్రీమతి సుచరిత మృతిని గూర్చి. 270
   2. బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు అమరణ నిరాహార దీక్షను గుర్చి. 275

6. సభా కార్యక్రమము. 296

7. రూల్ 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:-

---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది, 1997.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ పి.రామచంద్రా రెడ్డి |
| ఉపసభాపతి | : శ్రీ ఎ.ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె.ప్రభాకరరావు |
| | శ్రీమతి ఎస్.ఉమాదేవి వెంకట్రామిరెడ్డి |
| | శ్రీ డి.శ్రీపాదరావు |
| | శ్రీ కె.కళావెంకటరావు |
| | శ్రీ కె.ఎర్రన్నాయుడు |
| | శ్రీ జి.యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : శ్రీ వి.వి.జి.కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : శ్రీ పి.సత్యనారాయణ శాస్త్రి |
| ఉపకార్యదర్శులు | : శ్రీ వి.వి.భాస్కరరావు |
| | శ్రీ ఎస్.సూర్యనారాయణ మూర్తి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీమతి ఎస్.జి.సుమిత్రాబాయి |
| | శ్రీ ఎ.పద్మనాభన్ |
| | శ్రీ జి.సూర్యనారాయణ రెడ్డి |
| | శ్రీమతి ఎం.వి.ఎస్.జయలక్ష్మి |
| | శ్రీ బి.వి.రామారావు |
| | శ్రీ జి.రంగారెడ్డి |
| | శ్రీ కె.శాంరెడ్డి |
| | శ్రీ డి.సుబ్రహ్మణ్యం |
| | శ్రీ ఎ.డి.భాస్కరరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : శ్రీ ఎం.హెచ్.కేశవరావు |

1. నెల్లూరు జిల్లా తడ గ్రామ హరిజనులకు భూము 297
లను తిరిగి అప్పగించుటకు గూర్చి.

2. కడప జిల్లాలో శాంతిభద్రతల సమస్యను గూర్చి. 302

8. ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రాము
ఖ్యము గల విషయములు:

1. బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమంలో పని 310
చేయుచున్న వర్క్ ఇన్‌స్పెక్టర్ల సర్వీసు క్రమబద్ధం
చేయుట గురించి.

2. ఆదిలాబాదు జిల్లాలోని గిరిజనులకు పాక్షిక శాశ్వత 313
గృహాల నిర్మాణం గూర్చి.

3. అనకాపల్లి ఎం.ఎల్.ఏ. కళాశాల ప్రత్యేక అధి 317
కారిని తొలగించి దానిని పూర్వపు యాజమా
న్యానికి అప్పగించుట గూర్చి.

4. సోమశిల ప్రాజెక్టు దక్షిణ, ఉత్తర ఫీడర్ కాల్వ 321
లను గూర్చి.

9. సభా సమక్షమందు వుంచిన పత్రములు. 324

10. సభా సమక్షమందు పెట్టిన పత్రములు. 324

—అనుసూచిత తెగల కమీషనరు యొక్క 28వ
నివేదిక.

11. సభా సమక్షములో వుంచిన కమిటీ నివేదికలు. 325

1. గుంటూరు జిల్లా నేరుకొండ గ్రామంలో జరిగిన
హింసాత్మక సంఘటనలపై శాసనసభా కమిటీ
నివేదిక.

2. విజయనగరం జిల్లా గొడియాడ గ్రామ హరిజ
నులపై జరిగిన దాడిపై శాసనసభా కమిటీ
నివేదిక.

12. పంచాయతీరాజ్ శాఖా మంత్రి ప్రకటన. 326

13. ప్రకటన : 335

28.4.90 తేదీ సభా కార్యక్రమములో పొందుపరచిన అంశములు గురించి.

14. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు. 335

15. సభా సమక్షములో ఉంచిన పత్రములు. 348

16. సభా సమక్షములో పెట్టిన పత్రములు. 349

17. ప్రభుత్వ బిల్లులు. 350

(1) 1990, ఆంధ్రప్రదేశ్ ధన వినియోగ (3 నెం.) బిల్లు.

(2) 1990, ఆంధ్రప్రదేశ్ ధన వినియోగ (4 నెం.) బిల్లు.

(ఆమోదింపబడినవి)

18. సభా కార్యక్రమము. 353

19. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై స్వల్ప వ్యవధి చర్చ. 356

20. ప్రకటన : 456

సభ గణాంక వివరములు.

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(రెండవ సమావేశము : ముప్పై ఒకటవ రోజు)

సోమవారము, 30 ఏప్రిల్, 1990

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## Official Committee to Identify Excess Staff

319 —

* 531-Q.—Sarvasri P.Ashok Gajapathi Raju (Vijayanagaram), M.Raghuma Reddy (Nalgonda), K.Vidyadhar Rao (Chintalapudi), P.Indra Reddy (Chevella) and A.Madhava Reddy (Bhuvanagiri) :- Will the Chief Minsiter be pleased to state :

(a) whether it is a fact that the Government has constituted a three member official committee to identify excess staff in the Government Depts., or offices and suggest ways to prune staff without affecting efficiency; and

(b) if so, the recommendations of the Committee; and the recommen dations accepted by the Government thereon?

Chief Minister (Dr.M.Channa Reddy) :- (a) Government have appointed a Committee of officers to examine among other matters, the utility of several posts created at senior levels in the recent past and to recommend reduction in their number in the light of work-load and the budget allocation.

b) The Committee submitted its report to the Government on 10th April, 1990 and it is under consideration of the Government.

Sri P.Ashok Gajapathi Raju :- Sir, despite the fact that the Congress during the elections claimed that a large number of vacancies in the Government Departments were existed and were not filled up over the years the Chief Minister had made a statement on 9.1.1990 stating

that a Committee would be constituted with the Chief Secretary, the Commissioner for Land Revenue and the former Chief Secretary (Sri S.R. Rama Murthy) to go into the matter as to how to reduce the staff in the Government Departments without affecting the efficiency. I understood that the Committee has submitted its report now. As soon as the Government examine the report, will the Government place a copy of the report on the Table of the House so that we also know about it?

Dr.M.Channa Reddy: Yes, Sir.

Sri. P.Ashok Gajapathi Raju :- Mr.Speaker, Sir,

Mr.Speaker :- It is a positive answer. Let us go to the next question.

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, 10-4-90 నాడు రిపోర్టు యిచ్చారని గౌరవనీయ ముఖ్యమంత్రిగారు తమ సమాధానములో చెప్పారు. ఇంపార్టెంటు గైడ్‌లైన్సు ఏమి వున్నవి? రెడ్‌టేపిజమ్‌ను కట్ చేయడానికి డైరక్టర్‌గా ప్రిన్సిపల్ సెక్రటరీ నుండి మినిష్టరుకు కమ్యూనికేషను సిస్టం వుండాలని గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అటువంటి సూచనలు వుంటే తెలియజేస్తారా? ఇది ఆఖరు రోజు. మళ్ళీ వింటర్ సెషనులో గాని కలవము. ఈ లోపు ప్రభుత్వ పరంగా నిర్ణయాలు తీసుకుంటే సభ్యులకు ఏ మాత్రం విషయాలు తెలియవు గాబట్టి మేయిన్ గైడ్‌లైన్సు సభకు తెలియజేస్తారా?

డాక్టరు యం.చెన్నారెడ్డి :- గౌరవనీయ సభ్యులు ఆదుర్దా చూపినందుకు సంతోషంగా వుంది. ఇది చాలా ముఖ్యమైనటువంటి విషయం. ప్రభుత్వం పరిశీలిస్తుంది గాబట్టి పరిశీలించిన తరువాత చెప్పడం బాగుంటుంది.

### చిత్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయురు

320 —

*71 – సర్వశ్రీ జి.నాగిరెడ్డి (ధర్మవరం), వి. శివరామ క్రిష్ణారావు (బద్వేల్) ముఖ్యమంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిత్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయరు పనులు మందకొడిగా జరుగుచున్న విషయము వాస్తవమేనా;

(ఆ) సదరు రిజర్వాయరులో ముంపుకు గురికానున్న గ్రామాలకు నష్టపరిహారము చెల్లించడానికి ప్రభుత్వము ఆలోచించుచున్నదా;

(ఇ) అయినచో, దానిని ఎప్పుడు చెల్లించెదరు?

ముఖ్యమంత్రి తరపున, పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ ఆర్.చెంగారెడ్డి) :- (అ) నది గర్భంలో కాంక్రీటు డయాఫ్రామ్ గోడ 1986-87లో పూర్తయింది. నాన్ ఓవర్‌ఫ్లో డాముకు డిజైన్లు, డ్రాయింగులను కేంద్ర డిజైన్ల సంస్థ ఖరారు చేసింది. దానికి అంచనాను తయారు చేయడం జరుగుతున్నది. స్పిల్‌వే విభాగానికి, మట్టి డాముకు డిజైన్లు, డ్రాయింగులను కేంద్ర డిజైన్ల సంస్థ ఖరారు చేస్తున్నది.

(ఆ) (ఇ) ఈ విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ జి.నాగిరెడ్డి :- ఈ రిజర్వాయరు నిర్మాణం ఎప్పుడు ప్రారంభించబడింది? ఎప్పటికి పూర్తి చేయాలనుకుంటున్నారు, దాని వాటరు స్టోరేజి కెపాసిటి ఎంత? ఎన్ని ఎకరాలకు యీ రిజర్వాయరు నీరు అందిస్తుంది? ఎప్పుడు యీ రిజర్వాయరు పూర్తి అవుతుంది? ఈ రిజర్వాయరు నిర్మాణం ఆలస్యంగా జరగడానికి కారణాలు ఏమిటి? ముంపు గ్రామాల కాంపన్సేషను గురించి స్పష్టంగా ఏమైనా ప్రకటన చేయగలరా?

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- ఇది 25.11.80 నాడు 60 వేల ఎకరాలు స్టబిలైజ్ చేయడానికి ప్రారంభించబడింది. 32.5 టి.యం.సి. వాటరు నుండి దీనికి 6 టి.యం.సి. వాటరు వస్తుంది. కొన్ని ల్యాండు ఎక్విజషను ప్రాబ్లమ్స్ వల్ల అప్పుడు నిలుపుదల చేయబడింది. అప్పుడున్న ముఖ్యమంత్రిగారు ఫ్రీ గా ల్యాండు యిస్తే దీనిని త్వరగా పూర్తి చేస్తామన్నారు. కాని అక్కడ వున్నటువంటి రైతులు ఫ్రీ గా ల్యాండు యివ్వడానికి బాధపడుతున్నారు, వారు డబ్బు కాంపన్సేషను కావాలి అన్నారు కాబట్టి అది నిలిచిపోయిందని కలక్టరు గారు చెప్పడం జరిగింది. ఈ ల్యాండు ఎక్విజషను పూర్తి గాకుండా పని మొదలు అయ్యే పరిస్థితులు కనబడలేదు. అందుకని పని నిలబడి పోయింది.

శ్రీ పి.శివారెడ్డి (జమ్మలమడుగు) :- ఇది పులివెందుల నియోజకవర్గంలో దాదాపు 60 వేల ఎకరాల ఆయకట్టును స్థిరికరించడానికి ఏర్పాటు చేసినటువంటి బ్యాలె న్సింగు రిజర్వాయరు. గతంలో అప్పటి ముఖ్యమంత్రిగారు దీనిని సత్వరమే పూర్తి చేయాలన్నారు, ఎందుకంటే ప్రభుత్వపరంగా కోటి రూపాయలు స్పిల్‌వే కొరకు ఖర్చు పెట్టడం జరిగింది. అనాడు ఒక నిర్ణయం తీసుకున్న తరువాత ఆ రిజర్వాయరు కెపాసిటిని 20 టి.యం.సికి పెంచాలని, దానికి మైలవరం నుండి 3 స్టేజెస్‌లో పంపుచేయాలను కొంత వత్తిడి వచ్చిన కారణంగా ఆ పని ఆగిపోయిన మాట వాస్త వమా? ఆ రకంగా మైలవరం రిజర్వాయరు నుండి మూడు స్టేజెస్‌లో పంపు చేసి ఆ రిజర్వాయరు కెపాసిటిని 20 టి.యం.సి.కి పెంచడం ఆచరణ సాధ్యమా అనేది ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- ముందే చెప్పాను. డయాఫ్రామ్ వర్కు పూర్తి అయింది. కాని స్పిల్ వే వర్క్సు, బండ్ పూర్తి కావడానికి అక్కడ ల్యాండు ఎక్విజిషను ప్రాబ్లం అడ్డం వచ్చిందని చెప్పడం జరిగింది. రైతులు ఫ్రీగా యిస్తే ఆ పని మొదలు పెడుతామని అప్పుడు చెప్పడం జరిగింది. కాని జరుగలేదు. ఇప్పుడు గౌరవసభ్యులు అన్నారు. 20 టి.యం.సి. ఆఫ్ వాటరు దానికి యిస్తే సుమారు 800 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ ప్రభుత్వ నిధులు మీకు తెలుసు. దానికి 800 కోట్లు ఖర్చు పెట్టే పరిస్థితి లేదు గాబట్టి దాని విషయంలో ల్యాండ్ ఎక్విజిషన్ తేల్చగలిగితే, ల్యాండు యివ్వగలిగితే దానిని పూర్తిచేసి త్వరగా రైతులకు సహాయం చేయడం జరుగుతుంది.

శ్రీ జి.నాగిరెడ్డి :- ఈ రిజర్వాయరు నిలుపుదల చేయడానికి కారణాలు ఏమైనా యిప్పటి ట్రాన్స్‌పోర్ట్ మినిస్టరు అప్పటి నీటిపారుదల శాఖ మంత్రిగారు అయిన శ్రీ జి.వి. సుధాకర్‌రావుగారు దానికి పునాది రాయి వేశారు. ముంపు గ్రామాలు అన్ని నా నియోజకవర్గంలో వున్నవి. అప్పటి నుండి కూడ, అవి ముంపు గ్రామాలు అనే వుద్దేశముతో వాటి డెవలప్‌మెంటును అంతా ఆపుజేశారు. వీకర్ సెక్షన్ హౌసింగ్ కాలనీ దగ్గర నుండి, రోడ్లు వేయడం దగ్గర నుండి, మరుగుదొడ్ల నిర్మాణం దగ్గర నుండి అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఆపుజేశారు. మరి రిజర్వాయరు ఖచ్చితంగా కట్టాలనే నిర్ణయం ప్రభుత్వానికి వుంటే, కనీసం వారికి కాంపన్సేషను యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. కాంపన్సేషను యిస్తారా? లేకపోతే ఆ గ్రామాలను ముంపు గ్రామాల లిష్టు నుండి తొలగించి అభివృద్ధి కార్యక్రమాలు అయినా చేపడుతారా?

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- కాంపన్సేషను యిచ్చే విషయం ప్రభుత్వ ఆలోచనలో వుంది. దానిని ఎగ్జామిన్ చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

### సింగరేణి కాలరీస్ వారు నష్టపరిహారం చెల్లించుట

321 —

*126 – శ్రీ సిహెచ్.విద్యాసాగర్ రావు (మెట్‌పల్లి) :- ముఖ్యమంత్రి దయ చేసి ఈక్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగర్ జిల్లా, కమన్‌పూర్ మండలం, జల్లారం గ్రామంలో ఇస్లావత్ మన్యాకు చెందినట్టి 466 సి, 458 ఎ.బి 454/1 నుండి 6 మరియు 476 బి. సర్వే నెంబరులలో వున్న 20 ఎకరాల భూమిని, సింగరేణి కాలరీస్ కంపెని లిమి టెడ్ సేకరించి, పట్టేదారు కాని యితర వ్యక్తులకు నష్టపరిహారం చెల్లించిన విషయం వాస్తవమేనా;

(ఆ) 466 సి.సర్వే నెంబరు కల 3.30 ఎకరాల విస్తీర్ణంలో వున్న 100 గుడి సెలకు నష్టపరిహారం చెల్లించని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) సమీపంలో జరుగుచున్న ప్రేలుడు పని వలన గుడిసెలకు నష్టం వాటిల్లుచున్నదా;

(ఈ) అయినచో, ప్రస్తుతమున్న గుడిసెల నిమిత్తం గుడిసెవాసులకు, సింగరేణి కాలరీస్ కంపెనీ నష్టపరిహారం చెల్లింపదలచినదా, మరియు 20 ఎకరాలకు ఇదివరకే యితరులకు చెల్లించిన నష్టపరిహారాన్ని పట్టేదారుకు అందేట్లు చూస్తారా?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి (శ్రీ కె.రోశయ్య) :- (అ) జల్లారం గ్రామం లోని 466/సి, 458/ఎ, బి 454/1 నుండి 7 వరకు, 476/బి సర్వే నెంబర్లలో వున్నట్టి వివిధ భూస్వాములకు చెందిన 20.02 ఎకరాల విస్తీర్ణాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారికి సేకరించడమైంది. సదరు సర్వే నెంబర్లలో శ్రీ ఇస్లామత్ మన్యాకు చెందినట్టి భూమి 4 ఎకరాల 38 1/2 గుంటలు మాత్రమే. భూసేకరణ అధికారి సమక్షంలో శ్రీ ఇస్లామత్ మన్యా ఇచ్చిన వాఙ్మూలం ప్రకారం, అవార్డు విచారణలో భూసేకరణ అధికారి సర్వే నెంబరు 466 సి.లోని 0.20 గుంటల విస్తీర్ణాన్ని ఇస్లామత్ మన్యాపేరిట, మిగతా 4 ఎకరాల 18 1/2 గుంటల విస్తీర్ణాన్ని ఇతరుల పేరిట అవార్డు జారీ చేశారు.

(ఆ) 13-5-1985 తేదీగల ఆంధ్రప్రదేశ్ గెజిటు నెం.231లో ప్రచురితమైనట్టి భూసేకరణ చట్టంలోని 4(1) సెక్షను క్రింది ప్రకటనలో సర్వే నెంబరు 466/సి లోని 3 ఎకరాల 30 గుంటల విస్తీర్ణంలో ఎట్టి నిర్మాణాలు వున్నట్లు చూపలేదు. ఆప్రకారంగా భూమి విలువ మేరకు మాత్రమే 15-6-1987న భూసేకరణ అధికారి అవార్డును జారీచేశారు.

(ఇ) సింగరేణి కాలరీలు చేపడుతున్న బ్లాస్టింగ్ పనివల్ల గుడిసెలకు ఎట్టి నష్టం వాటిల్లడం లేదు. కంపెనీ భూమి సేకరించిన తరువాత అక్రమ ఆక్రమణదార్లు ఈగుడిసెలను వేశారు.

(ఈ) (ఎ), (సి) ఖండాలకు ఇచ్చిన సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్నకు తావు లేదు.

ఉ||8.40| శ్రీ ఎస్.రాఘవ రెడ్డి (నక్రికల్) :- మంత్రిగారు ఒక విషయానికి సమాధానం చెప్పలేదు. వేరే వ్యక్తులకు నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. పట్టాదార్లకు కాకుండా అని మొదటి ప్రశ్న ఏ లోనే వుంది. ఆ భాగానికి సమాధానం చెప్పలేదు. ఇస్లావత్ మన్యాకు కాకుండా దానికి సంబంధించి డబ్బు ఇతరులకు చెల్లించారు. పట్టాదార్లు ఇందులో ఉండగా వీరికి కాకుండా ఇతరులకు చెల్లించినది వాస్తవమా? కాదా? అలాగే ఈ గుడిసెలు తీసి వేయలేదూ ఖాళీగా ఉందని చెబుతున్నారు. అక్కడ గుడిసెలున్నాయి. ఆ గుడిసెలు తీసివేయకుండా వారంత వారే పీకేసుకొనిపోయారా అక్విజిషన్ అధికారి ఏవిధంగా దానిని రిపోర్టు చేసాడో అది తప్పు. గుడిసెలు ఉన్నది వాస్తవం.

శ్రీ కె.రోశయ్య :- సింగరేణీ కాలరీస్ భూమిని సేకరించిన తరువాత మాత్రం దురాక్రమణ చేసి గుడిసెలు వేసుకొన్నట్లుగా సమాచారం ఉంది. అంతేగానీ సేకరణ చేసేటప్పుడు అక్కడ గుడిసెలు ఉన్నట్లుగా ఏ ఫైవ్ ఆఫ్ నోటిఫికేషన్‌లోనూ కనబడలేదు. అందువల్ల నోటిఫికేషన్ జాగ్రత్తగా పరిశీలన చేస్తే గుడిసెలు, సేకరణ అయిన తరువాత మాత్రమే వేసుకొన్నట్లు కనపడుతోంది. కనుక వారికి కాంపెన్సేషన్ ఇవ్వడం మాట కానీ, నష్టం వాటిల్లిందన్న మాటలో కానీ అర్థం లేదు. ఈ మాన్యాకు తోడుగా ఈ సర్వేనెంబరు లో మరి కొందరికి భూములున్నాయి. వీటిని చూసినప్పుడు 466 (సి)లో 4.38 1/2 సెంట్లు భూమిలో మాన్యాకు ఉన్నట్లుగా తేలింది. కానీ ఈ సింగరేణీ కాలరీస్ వారికి ఆ ఎక్స్‌టెంట్‌లో నుంచీ 0.20 గుంటలు మాత్రమే సేకరించినట్లు రికార్డుల వల్ల తేలుతుంది.

శ్రీ ఎన్.రాఘవ రెడ్డి :- పట్టాదారులకు కాకుండా ఇతరులకు చెల్లించారు.

శ్రీ కె.రోశయ్య :- మాన్యా భూమి ఒక్కటే కాదు, అక్కడ సేకరించింది. మొత్తం మీద 273.32 గుంటలు భూమిని సేకరించడం జరిగింది. అందులో వివిధ రకాలయిన యాజమాన్యాలున్నాయి. అందులో మాన్యా ఒక్కడే కాదు. 466 (సి)లో మాన్యా పేరిట 4.38 1/2 గుంటల భూమి ఉన్నట్లుగా ఉన్నప్పటికీ కూడా సేకరించింది మాత్రం అవార్డు ఫైలులో చెబుతున్న స్టేట్‌మెంట్ ప్రకారం 20 గుంటలు మాత్రం అతని వద్ద నుంచీ సేకరించి మిగతా అతనిది కాదన్న మాట చెప్పలేదు. ఏమయినప్పటికీ మరొకసారి మాన్యా ఎక్స్‌టెంట్ ఏమయినా ఇంకా ఉందా, దానిని ఎవరికయినా పొరపాటున కానీ, దురుద్దేశంతో కానీ చెల్లింపు చేయడం జరిగిందా అన్నది మళ్లీ పునః పరిశీలన చేయడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ బి.బాల్‌రెడ్డి (కార్వాన్) :- ఒకటి మాత్రం ఇక్కడ స్పష్టంగా ఉంది. పట్టాదార్ల వద్ద నుంచీ సేకరించిన భూమికి కాంపెన్సేషన్ ఇచ్చామని చెబుతున్నారు. చాలా తక్కువ జరిగింది అని స్పష్టంగా తేలిపోయింది. ఎవరవయితే పట్టా భూములు లేవో వాళ్లకు కాంపేన్సేషన్ ఇచ్చినట్లు స్పష్టంగా అర్థం మవుతుంది. వారికి ఇచ్చిన వివరాలు ఏమీ మంత్రిగారు తెలుపలేదు. గుడిసెలు వేసుకొన్నారు. ఆ గుడిసెలు తొలగించిన విషయం చెబుతున్నారు. వాళ్లకు రిహాబిలిటేషన్ చేసారా? అక్కడ గనులలో పని చేసే దగ్గర యాక్సిడెంట్స్ అయితే, బ్లాస్టింగ్ ఇతర ఇబ్బందులకు గురవుతున్న విషయం కూడా మనకు తెలుసు. రోజూ హాస్పిటల్స్‌లో చేరుతున్న రిపోర్టుంది.

మిస్టర్ స్పీకర్ :- అంత పెద్ద ఉపన్యాసం ఎందుకు? ప్రశ్నలు అడగండి.

శ్రీ బి.బాల్‌రెడ్డి :— బ్లాస్టింగ్ జరిగినప్పుడు యాక్సిడెంట్స్ అయ్యి ఇబ్బందులకు గురవుతున్నారు. వాళ్లకు రిహాబిలిటేషన్ చేసారా, లేదా? నష్టపరిహారం ఇచ్చారా, లేదా? పట్టాదార్లకు నిజంగా ఇవ్వవలసిన కాంపెన్సేషన్ ఇవ్వలేదు. ఇతరులకు ఇచ్చారు. దాని వివరాలు తెలియజేయాలి.

శ్రీ కె.రోశయ్య :- నేను ఇందాక మనవి చేసాను. ల్యాండ్ అక్విజిషన్ జరిగిన తరువాత మాత్రం అక్కడ గుడిసెలు వేయడం జరిగింది. గుడిసెలు తొలగించే దానికి ప్రయత్నం చేసినప్పుడు ఆ గుడిసెలవాసులందరూ హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు వారికి తోడ్పాటు ఇవ్వకపోగా ఈ గుడిసెలను తొలగించి వాటిని ఎవిక్ట్ చేయండని అన్న ఆదేశం హైకోర్టు కూడా ఇవ్వడం జరిగింది. 'ఇటీజ్ ఏ క్లియర్ పిక్చర్' గుడిసెలేవయితే ఉన్నాయో అని అక్విజిషన్ అయిన తరువాత వచ్చాయి. హైకోర్టు కూడా ధృవీకరించింది. వాళ్లను ఎవిక్ట్ చేయాలి అన్నది. సింగరేణి కాలరీస్ భూము లను అన్యాక్రాంతం చేసుకొని మాకు నష్ట పరిహారం ఇవ్వాలి, నష్ట పోయామూ, నష్టం జరిగింది అన్న వాదన సహేతుకం అయినా వాస్తవం కాదు. మరొక సారి చెబుతున్నాను. మాన్యా పేరిట ఉన్న ల్యాండ్‌లో 20 గుంటలు మాత్రం సేకరిం చినట్లు గానూ, సింగరేణి వాళ్ల అవార్డు పాస్ చేసిన అధికారుల రికార్డులలో లేదు. అలా కాకుండా మాన్యాకు చెందిన భూమి మరెవరికయినా డబ్బు చెల్లించి ఉంటే దాని పైన పునః పరిశీలన చేస్తాము. ల్యాండ్ అక్విజిషన్ అయిపోయిన తరువాత ఈ డబ్బును చెల్లించింది. అవార్డు పాస్ చేసిన అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం అతనిది 20 గుంటలు మాత్రమే.

Sri K.Vidyadhara Rao :- Sir, the question is not how much Manya owns land. Whether the award was given to people who are other than the actual Pattedars in the name of benami land. In view of so many allegations coming in various land acquisition cases, will the Government consider in the light of the High Court judgement also that in future, whatever compensation is to be paid for land acquisition, it will be deposited in the name of actual Pattedar in a bank so that the middle man does not come into the picture at all?

శ్రీ కె.రోశయ్య :- ఇప్పుడు కూడా ల్యాండ్ అక్విజిషన్ కేసులకు డబ్బు పే చేస్తే క్యాష్ రిసీట్ తీసుకొంటారు. అయినప్పటికి వారు చెప్పినట్లు ల్యాండ్ అక్విజి షన్ చేసిన సందర్భంలో పట్టాదార్లు కాని వారికి డబ్బు ఇచ్చిన మాట మళ్లీ పునః పరిశీలన చేస్తాను.

శ్రీ డి.చినమల్లయ్య (ఇందుర్తి) :- 466 (సి)లో ల్యాండ్ అక్విజిషన్ చేసిన తరువాత గుడిసెలు వేసారని మంత్రిగారు అంటున్నారు. వాస్తవంగా ల్యాండ్ అక్వి జిషన్ చేయక ముందే గుడిసెలు వేసారు. వాళ్లు కానిగలో వ్రాయించుకున్న పత్రాలు కూడా దాఖలా ఉన్నాయి. దీనిని పునః పరిశీలన చేసి గుడిసెలు లేని వాళ్లకు కానిగల పత్రాలలో ఉన్నట్లు వాళ్లకు తిరిగి గుడిసెలు కానీ, నష్టపరిహారం కానీ ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, తమకు అందరి కంటే బాగా తెలుసు. ఏదయినా ల్యాండ్ అక్వైర్ చేయాలనప్పుడు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్యూ చేస్తారు. అబ్జక్షన్స్ కాల్ ఫర్ చేస్తారు. ఫైనల్ నోటిఫికేషన్ ఇస్యూ చేస్తారు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో కానీ, ఫైనల్ నోటిఫికేషన్‌లో కానీ ఎక్కడా కూడా ఆ ల్యాండ్ పైన అక్రమణ ఉన్నట్లు, గుడిసెలు ఉన్నట్లు రికార్డు కనపడలేదు. అంతేకాకుండా హైకోర్టు వారు కూడా వారి వాదన కాదని చెప్పి గుడిసెలు తరువాత వచ్చాయా అన్న భావన తీసుకొని ఎవిక్షన్ కూడా ఉత్తరువు ఇచ్చారు. కనుక గౌరవ సభ్యులు అంతకు ముందే ఉన్నాయా అన్న మాటచెబుతున్నప్పటికీ కూడా రికార్డ్సు ప్రకారం దాఖలా లేదు. అంతకు ముందే ఉన్నట్లుగా మనకు ఎక్కడా దాఖలా కనపడలేదు.

### తెనాలిపురపాలక సంఘంలో వాణిజ్య ప్రాంతంను (కమర్షియల్ జోన్) పారిశ్రామిక ప్రాంతంగా (ఇండస్ట్రియల్ జోన్) మార్పుట

322 —

*476 – శ్రీ జి.వెంకటరెడ్డి (దుగ్గిరాల) పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తెనాలి పురపాలక పట్టణములోని ఒక వాణిజ్య ప్రాంతాన్ని (కమర్షియల్ జోన్) ఇటీవల పారిశ్రామిక ప్రాంతంగా ప్రభుత్వము మార్చిన విషయము వాస్తవమేనా;

(ఆ) సదరు ప్రాంతములో అక్రమంగా కట్టిన ఒక పెద్ద రైసుమిల్లును చట్టబద్ధం చేయడానికి సదరు మార్పిడి చేయబడినదను విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) లేనిచో, సదరు మార్పిడికి గల కారణాలేమి?

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- (అ) అవునండీ, (ఆ) కాదండీ, (ఇ) శ్రీ ఎ.సత్య నారాయణ ప్రభుత్వానికి ఒక దరఖాస్తును సమర్పించారు. తెనాలి మునిసిపాలిటీ లోవి బ్లాకు - 1, వార్డు - 3 టి.ఎస్.నెం.79లో తనకు చెందిన ప్రస్తుతం ఉన్న బియ్యంమిల్లు భూమి ఉపయోగాన్ని మార్చడానికి, అదే ఆవరణలో కొత్తగా నిర్మించిన భవనంలోనికి ప్రస్తుతం శిధిలావస్థలో వున్న పాతబియ్యం మిల్లు యంత్రాలను మార్చడానికి ప్రస్తుతం ఉన్న 35 హార్సు పవరుకి అదనంగా మరో 20 హార్స్‌పవర్‌ను అనుమతించాలని కూడా ఆయన ఆ దరఖాస్తులో కోరారు. ఆయన కోరికను ఈ ప్రతిపాదనకు ప్రతికూలంగా అందిన విన్నపాలను సవివరంగా పరిశీలించిన తరువాత బియ్యం మిల్లును నడవడానికి 55 హెచ్.పి. ఇ.ఎం.ల పరిమితిని మించబోనని పార్టీ నుండి విజయవాడ, గుంటూరు, తెనాలి పట్టణాభివృద్ధి అధికారవర్గం వైస్ ఛైర్మను హామీ పొందే షరతుకు లోబడి ప్రస్తావనలోని భూమిని వాణిజ్య ఉపయోగం నుండి చిన్న పరిశ్రమల వినియోగం కొరకు మారుస్తూ 7-9-87 తేదీ, మునిసిపలు పరిపాలన ఎం.ఎస్.నెం.784 జి.ఓ.లో ఉత్తరువులను జారీ చేయడం జరిగింది.

ఉ||8.50| శ్రీ జి.వెంకటరెడ్డి :- మునిసిపాలిటీ నుంచి కానీ, హెల్త్ డిపార్ట్ మెంట్ నుంచి కానీ టౌన్‌ప్లానింగ్ నుంచి కానీ ఎటువంటి పర్మిషన్ తీసుకోకుండా 20 హార్స్ పవర్ నుంచి 50 హార్స్ పవర్‌కు అధికార దుర్వినియోగం చేసినా అప్పటి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిన మాట వాస్తవామా? కమర్షియల్ జోన్ నుండి ఇండస్ట్రియల్ జోన్‌గా మార్చడానికి కొన్ని పరిమితులున్నాయి కాబట్టి, ఎటువంటి పర్మిషన్ తీసుకోకుండా ఇచ్చారు కాబట్టి హయ్యర్ ఆఫీసర్‌తో కొన్ని, జుడిషియల్ ఎంక్వయిరీ కానీ, హౌస్ కమిటీ గాని వేసి పరిశీలన చేస్తారా?

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- ఆ పర్మిషన్ విజయవాడ, గుంటూరు, తెనాలిలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి ఇవ్వడం జరిగింది. మొత్తం ఆప్రశ్న ఉత్పన్నం కాదు. ఎందుకంటే అవన్నీ మునిసిపాలిటీ క్రిందకు వస్తుంది. కాబట్టి ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు. అయితే కొన్ని అభ్యంతరాలు వచ్చాయి. ఈ ల్యాండ్ యూజ్ కమర్షియల్ యూజ్ నుంచి ఇండస్ట్రియల్ యూజ్‌కు తీసుకువచ్చారని అన్నారు. వీటిని కూడా వారు అడిగారు కాబట్టి ఒక సీనియర్ ఆఫీసర్‌తో దాని మీద ఎంక్వయిరీ చేయించి దానిని పరిశీలన చేయడం జరుగుతుంది.

### ఆల్కహాల్ పై ఆధారపడిన పరిశ్రమలకు లైసెన్సులను మంజూరు చేయవద్దని కేంద్ర ఆదేశాలు

323 —

*1652 — సర్వశ్రీ ఎ.మోహన్‌రెడ్డి (మదనపల్లి) పి.అశోక్‌గజపతిరాజు, ఎన్.చంద్రబాబునాయుడు (కుప్పం) :- పౌరసరఫరాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆల్కహాలు పై ఆధారపడిన పరిశ్రమలకు లైసెన్సులు మంజూరు చేయవద్దని కేంద్ర పెట్రోలియం మరియు రసాయనాల శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించిందా;

(ఆ) డిస్టిల్లరీలకు లైసెన్సులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందా;

(ఇ) రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిన లైసెన్సుల విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం నుండి క్యాచ్ లైసెన్సులు పొందవలసిన ఆవశ్యకత ఉన్నదా;

(ఈ) పారిశ్రామిక అవసరాలకు మాత్రమే ఆల్కహాలును ఉపయోగించవలెనని ప్రభుత్వం ప్రోత్సహించుచున్నదా;

(ఉ) త్రాగేందుకే దానిని ఎక్కువ ఉపయోగించుచున్నారా?

పౌరసరఫరాలు, అబ్కారీ శాఖ మంత్రి (శ్రీ ఎమ్.పద్మనాభం)) :- (అ) అట్టి ఆదేశాలేవి అందలేదు.

(ఆ) అవునండీ. సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం త్రాగడానికి యోగ్యమైన, త్రాగడానికి యోగ్యంకాని ఆల్కహాలు తయారీకి లైసెన్సును ఇచ్చే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం రసాయనాల మంత్రాంగ శాఖ 5-3-1990 తేదీ, 12021/13/90 సిహెచ్.సి. లేఖలో పునరుద్ఘాటించింది.

(ఇ) అవునండి. రాష్ట్ర ప్రభుత్వం శాసనాల క్రింద లైసెన్సులు జారీఅయినట్టి యూనిట్లు తమ "వ్యాపారాన్ని కొనసాగించడానికి" సంబంధించిన లైసెన్సుల మంజూరు నిమిత్తం కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించవలసిందిగా ఆదేశించాలని పై సర్క్యులర్‌లో వారి నిర్దిష్టంగా పేర్కొన్నారు. ఇందువలన ఆ యూనిట్లు చెల్లుబడి అయిన పారిశ్రామిక ఆమోదంతో మాత్రమే పనిచేయడానికి వీలవుతుంది. ఆ ప్రకారంగా, ప్రస్తుతంవున్న దేశీయ మద్యం యూనిట్లు, ప్రయిమరీ డిస్టిలరీస్‌లన్నింటిని సి.ఓ.బి.లైసెన్సులను పొంది, సమర్పించవలసిందిగా ఆదేశించడమయింది.

(ఈ) త్రాగేందుకుగాను వినియోగ అవసరాలు ఎక్కువగా ఉన్న మాట నిజమే. కాదా, ఆల్కహాలు లభ్యతను బట్టి ఆయా సమయాలలో కేటాయింపులో ప్రాధాన్యతలను నిర్ణయించడమవుతున్నది.

Sri P.Ashok Gajapathi Raju :- Under the Constitution, manufacture and consumption of intoxicants is purely a State subject. Unfortunately, for years, the Government of India has been trying to usurp the powers of the State Government. They have issued a circular. Will this Government assert the rights of the State Government according to the Constitution instead of bowing down to the circulars of the Union Government?

శ్రీ ఎం.పద్మనాభం :- సింథటిక్ కెమికల్స్ ఉత్తర్‌ప్రదేశ్ వారు కేసులను దృష్టిలో పెట్టుకొని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి పూర్తి అధికారాలు ఉన్నాయన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వారు 5.3.90న ఒక ఆదేశం ఇవ్వడం జరిగింది. దాని మీదట ఏదయినా గవర్నమెంటు ప్లీడరుతో అలాగే న్యాయశాఖతో సంప్రదించి ఏ విధంగా దాని మీద చర్య తీసుకోవాలనేది పరిశీలనలో ఉందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

Sri P.Ashok Gajapathi Raju :- If the Supreme Court has given any judgement, it has to have the amendment of the Constitution. No Constitution was amended. This is where the Minister is misleading the House. If the Parliament has amended the Constitution, the Hon'ble Minister would say that they had amended the Constitution. If not, why is it that the State Government is not asserting those rights given under the Constitution?

Mr.Speaker : The answer has come Mr.Ashok Gajapathi Raju. Keeping in view of the contents of the judgement of the Supreme Court, the Government of India has issued a direction through a Circular which they are following. You suggest, let the State Government assert it being the State subject.

Sri P.Ashok Gajapathi Raju :- There has been consistent effort by the Government of India.

మిస్టర్ స్పీకర్ : ఇది మా సబ్జక్ట్ అండీ, జడ్జిమెంట్ మా మీద వర్తించకుండా సెంట్రల్ గవర్నమెంట్ సర్క్యులర్ వర్తించకుండా, స్టేట్ గవర్నమెంట్ ఏదయినా వ్రాయడానికి సిద్ధంగా ఉన్నారా?

శ్రీ ఎం.పద్మనాభం :- లీగల్ ఒపీనియన్ వచ్చిన తరువాత వ్రాసే ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఏ.మాధవరెడ్డి :- మంత్రిగారి సమాధానంలో త్రాగేందుకు గానూ ఏది యోగ అవసరాలు ఎక్కువగా ఉన్న మాట వాస్తవమని చెప్పారు. వాస్తవం అయితే ఇప్పుడు డిమాండు ఎంత ఉంది? డిమాండ్ మీట్ చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది? ప్రభుత్వం మధ్యలో ఉన్న గ్యాప్ తీయడానికి ఏమి చర్యలు తీసుకొంటుంది?

శ్రీ ఎం.పద్మనాభం :- మన డిమాండ్ 23 ఎమ్.ఎన్.టి.పి యూనిట్స్ ఉన్నాయి. 10 లక్షల 56 వేల లీటర్సు కావాలి. 80 డి.ఎఫ్ యూనిట్స్ ఉంటే ఒక కోటి 84 లక్షల 44 వేల లీటర్లు కావాలి. 21 ఆర్.ఎస్ 3 యూనిట్స్ ఉంటే 79 లక్షల 2 వేల 300 యూనిట్స్ ఆర్.ఎస్ కావాలి. మొత్తం ఇవన్నీ 124 యూనిట్స్ అన్నిటికీ 2 కోట్ల 74 లక్షల 23 వేల లీటర్లు ఆల్కహాల్ కావలసి ఉంది. రెండవది యారక్ కోసం 511 లక్షల లీటర్లు కావలసి ఉంది.

శ్రీ ఏ.మాధవరెడ్డి :- కావలసి ఉంది అని చెప్పారు. ఇప్పుడు ఎంత సప్లయి చేయగలుగుతారు? గ్యాప్ ఎంత ఉంది?

మిస్టర్ స్పీకర్ : కొరత ఎంత ఉందో చెబితే చాలు.

శ్రీ ఎం.పద్మనాభం :- మన రాష్ట్రంలో 1987-88లో 677 లక్షల లీటర్లు ఉత్పత్తి అయింది. ఇతర రాష్ట్రాల నుంచి 18 లక్షలు తెచ్చుకున్నాము. 1988-89లో 699 లక్షల లీటర్లు తెచ్చుకొన్నాము, మన ఉత్పత్తి. ఇతర రాష్ట్రాల నుంచి 123 లక్షలు తెచ్చుకొన్నాము. 1989-90లో 523 లక్షల లీటర్లు ఉత్పత్తి అయితే ఇతర రాష్ట్రాల నుంచి 227 లక్షల లీటర్లు దిగుమతి చేసుకోవడం జరిగింది.

శ్రీ ఏ.మోహన్‌రెడ్డి :- పారిశ్రామిక అవసరాలకు మాత్రం ఉపయోగించే దానికి ప్రోత్సాహం ఇస్తారా అంటే - అవును - అన్నారు. త్రాగడానికి కూడా ఎక్కువగా ఉపయోగిస్తారా అంటే - అవును - అన్నారు. త్రాగడానికి ఎక్కువగా ఉపయోగించకుండా మెడికల్ ఉపయోగార్థం, పారిశ్రామిక ఉపయోగార్థం ఉపయోగించడానికి మీరు ఎక్కువగా ప్రోత్సహించాలి. అట్లా కాకుండా త్రాగే దానికి ఎక్కువ ఎందుకు అయింది? మీరు ఇటువంటి లైసెన్సులు కాన్సిల్ చేస్తారా? తక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ ఎం.పద్మనాభం :- ఫస్ట్ ప్రయారిటీ గతం నుంచి కూడా యారక్‌కు రాష్ట్రంలో ఇవ్వడం జరిగింది. ఎమ్.ఎస్.టి.పి యూనిట్స్ మాత్రం పూర్తి బేస్ట్ కోటా తరచు రిలీజ్ చేయడం జరుగుతోంది. 10 వేల లీటర్ల లోపు ఉన్న బేస్ట్ కోటా ఏదయితే ఉన్నదో రాష్ట్రంలోనే మనం రిలీజ్ చేయడం జరిగింది. 10 వేల పైన ఉన్న యూనిట్లకు అన్నిటికీ కూడా ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగింది.

జనరేటర్ల నుండి సబ్‌స్టేషనులకు సరఫరా చేసిన విద్యుచ్ఛక్తిలో వ్యత్యాసము

324 —

*444 – సర్వశ్రీ టి.పురుషోత్తమరావు (సిరిపూర్), యం. నర్సింహారెడ్డి (స్యామ్‌పేట్), జె.జనార్థన్‌రెడ్డి (మహబూభాబాద్), జి.చిన్నారెడ్డి (వనపర్తి), యస్. చంద్రశేఖర్ (పాలేరు) : ఆర్థిక మరియు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపదరా :

(అ) జనరేటర్ల నుండి రాష్ట్రములోని వివిధ సబ్-స్టేషన్‌లకు సరఫరా కాబడి, నమోదు చేయబడిన విద్యుచ్ఛక్తి మొత్తమునకు వినియోగదారుల బిల్లులలో నమోదైన విద్యుచ్ఛక్తి మొత్తమునకు చాలా వత్యాసమున్న విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు వ్యత్యాసాన్ని ఎలా వరిగణిస్తారు, సదరు వ్యత్యాసానికి గల కారణాలేమి?

శ్రీ కె.రోశయ్య :- (అ) అవునండి. (ఆ) (1) రాష్ట్రంలోని 10 లక్షలకుపైగా పంపు సెట్లకు విద్యుత్ వినియోగానికి సంబంధించి మీటర్లు అమర్చడం జరుగలేదు. వినియోగపు బిల్లులలో చూపడం కూడ జరుగలేదు.

(2) లోటెన్షన్ వోల్టేజిలో వినియోగానికి 220 కె.వి./ 132 కె.వి. నుండి విద్యుచ్ఛక్తిని పంపేటపుడు ట్రాన్స్‌మిషన్‌లు ట్రాన్స్‌ఫార్మేషన్, డిస్ట్రిబ్యూషన్ లైన్లలో కొన్ని నష్టాలు సంభవిస్తాయి.

శ్రీ జి.చిన్నారెడ్డి :- విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తున్నటువంటి ఈ జనరేటర్స్ నుంచి విద్యుచ్ఛక్తి సబ్ స్టేషన్స్ వచ్చిన తరువాత అక్కడ చూపెడుతున్నటువంటి క్వాంటిటీ ఒక మాదిరిగా ఉంటే రైతులకు వినియోగం అయ్యే బిల్లులో ఆ క్వాంటిటీ వేరుగా ఉంటుంది. మధ్యలో ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఉన్నాయి. అది రైతుల బిల్లులలో వేస్తున్నారు కాబట్టి దీనిని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

శ్రీ కె.రోశయ్య :- ఈ విద్యుచ్ఛక్తి సరఫరాలో ఒకే లైను పైన ఒకే క్యాటగిరీ ఆఫ్ కన్‌స్యూమర్స్ ఉండరు. ఆ క్యాటగిరీలో లోటెన్షన్ కన్‌స్యూమర్స్, హై టెన్షన్ కన్‌స్యూమర్స్ కూడా ఉంటారు. కానీ కేంద్రీకృతమయి హై టెన్షన్ కన్‌స్యూమర్స్ ఉన్న చోట ఎనర్జీ ఆడిట్ ఫీడర్స్ అని పెట్టి మనం పవర్ రిలీజ్ చేస్తున్నాము. సబ్ స్టేషన్స్ నుంచీ ఒక హెచ్.టి. కన్‌స్యూమర్స్ నుంచీ బిల్లింగులో ఎంత రికార్డు అవుతున్నదీ, వ్యత్యాసం ఏమయినా ఉంటే, ఎందుకు ఉందీ అన్నది చూడగలుగుతాము. కానీ పెద్ద సంఖ్యలో ఉన్నటువంటి అన్ని క్యాటగిరీలు కలసినప్పుడు ఆలైన్స్ చాలా చిక్కుగా ఉంటుంది. ప్రత్యేకంగా 10 లక్షల పై చిలుక పంప్‌సెట్స్ ఉంటే వాటిలో చాలా భాగం వరకూ మీటర్సు అమర్చలేదు. కనుక సబ్ స్టేషన్ నుంచి పవర్ రిలీజ్ చేయడం అయితే రికార్డులలో కనపడుతుంది కానీ అగ్రికల్చర్ పంప్ సెట్స్ అవీ వాడుకొనేవి ఉన్నాయి. అదర్ దేన్ పంప్‌సెట్స్ ఎంత వాడుకొన్నాయీ, ఎంత నష్టం వచ్చిందీ ఎంత ఫిల్వరేజ్ ఉందీ అన్నది తెలియలేదు. లైన్ లాసెస్ ఏవయితే ఉన్నాయో నిన్న గాక మొన్న ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ చెప్పాను. ఇప్పుడు మన రాష్ట్రంలో 1971-72లో 26.53 శాతంగా ఉన్న లైన్ లాసెస్ 1988-89 నాటికి 18.25 కి తగ్గించడం సాధ్యం అయింది. దీనితో తృప్తిపడేదానికి వీలులేదు. లైన్‌లాసెస్ ఇంకా తగ్గించవలసిన అవసరం ఉంది. లైన్స్ రీప్లేస్ చేయవలసిన అవసరం ఉంది. ఇవన్నీ జరిగినప్పుడు ఇంకా తగ్గించడానికి వీలుంటుంది అన్న మాట మనవి చస్తున్నాము.

ఉ||9.00| శ్రీ సి.నర్సిరెడ్డి (మక్తల్) :- అధ్యక్షా, ఇప్పుడు (అ) ప్రశ్న జనరేటర్ల నుండి రాష్ట్రంలోని వివిధ సబ్‌స్టేషన్లకు సరఫరా చేసి రికార్డు చేసిన విద్యుత్ పరిమాణానికీ, వినియోగదారుల బిల్లుల్లో రికార్డు చేసిన పరిమాణానికి మధ్య చాలా వ్యత్యాసం వున్న మాట నిజమేనా, అంటే అవునండీ అన్నారు. ఎంత వ్యత్యాసం వున్నది? జనరేటర్ల ద్వారా సప్లయి చేసిన విద్యుచ్ఛక్తి ఎంత? దానికిగాను ఈ బిల్లులో రికార్డు చేసింది ఎంత? రెండింటి మధ్య గల భేదం ఏమిటి? రెండవ ప్రశ్న రాష్ట్రంలోనని 10 లక్షలకు పైగా పంపుసెట్లు విద్యుత్ వినియోగానికి సంబంధించి మీటర్లు అమర్చడం జరగలేదన్నారు. అగ్రికల్చర్ పంపుసెట్లకు ఎక్కడా మీటర్లు లేవు. స్లాబ్‌రేటు మాత్రమే వున్నది. వారి చెప్పేనది నిజమే. కానీ తేడా మాత్రం ఎక్కడా కనబడలేదు. అసలు జనరేటర్ల ద్వారా సప్లయి చేసిన కరెంటు ఎంత? ఏ బిల్లులో రికార్డు చేయడం వలన వ్యత్యాసం వచ్చింది?

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు ఇందాకా నా సమాధానం సరిగ్గా వినలేదు. జనరేటర్లు అంటే ప్రత్యేకంగా పవర్ జనరేటర్లు కావు. మనం విద్యుత్ సరఫరా చేసేప్పుడు మన సబ్ స్టేషన్స్ 33 కె.వి. కానీ 132 కె.వి. కానీ, 220 కె.వి. కానీ అవి సబ్ స్టేషన్ నుంచి ఎంత పవర్ రిలీజ్ చేస్తున్నది అక్కడ రికార్డు అవుతుంది. తిరిగి ఆ సబ్ స్టేషను క్రిందు వున్న కన్ జ్యూమర్ దగ్గర బిల్స్ చేసినప్పుడు వ్యత్యాసం వస్తున్నది. రిలీజ్ చేసిన దానికి, దీనికి వ్యత్యాసం ఎంత వున్నది ఏమిటి అన్నారు. ఒకటే కాదు, వందల సంఖ్యలో వున్నటువంటి .......

శ్రీ సి.నర్సిరెడ్డి :- చిన్న క్లారిఫికేషన్ అధ్యక్షా, ఇక్కడ జనరేటర్ల నుంచి రాష్ట్రంలోని వివిధ సబ్ స్టేషన్‌లకు సరఫరా అంటున్నారు. చాలా క్లియర్‌గా వున్నది. వారి చెప్పేది మాకు అర్థం గావడం లేదో, లేక మేమే సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నామో ఏమిటో ఆ విషయం మాకు చెప్పాలి. జనరేటర్ల నుండి సరఫరా చేసేది అంటున్నారు. ఎలా? మాకు క్రొత్త సబ్జెక్టుగా కనబడుతున్నది. తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో అడుగుతున్నాను.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, మనకు ప్రత్యేకంగా జనరేటర్లు పెట్టి వాటి నుంచి పవర్ సప్లయ్ చేస్తున్న విధానం ఇప్పుడు వున్నది. మనకు థర్మల్ పవర్ స్టేషన్ నుంచి కానీ, హైడల్ పవర్ స్టేషన్ నుంచి కానీ, పవర్ జనరేట్ అయి సబ్ స్టేషన్ ద్వారా వస్తుంది. ఒక్కొక్క సబ్ స్టేషన్‌లో తన ద్వారా ఎంత పవర్ రిలీజ్ అవుతుందనేది రికార్డు అవుతుంది. కాని తిరిగి ఆ సబ్ స్టేషన్స్ క్రింద వున్న కన్ జ్యూమర్స్ బిల్స్ అన్నీ టోటల్ చేసి చూసినప్పుడు వ్యత్యాసం వస్తున్నది. ఉదాహరణకు కొన్ని సబ్ స్టేషన్స్ క్రింద హెచ్.టి. కన్ జ్యూమర్సే చాలా పెద్ద సంఖ్యలో వున్నారు. వాళ్ల దగ్గర ఎనర్జీ కెపాసిటర్స్ పెట్టి వ్యత్యాసం ఏమన్నా వస్తుందా, ఎందుకు వస్తుందనేది ఐడెంటిఫై చేయగలుగుతున్నారు. కానీ పెద్ద సంఖ్యలో అన్ని కాటగరీస్ కలిపి, ప్రత్యేకంగా అగ్రికల్చర్ పంపుసెట్లు కూడా వున్నప్పుడు ఈ పంపుసెట్లు ఎంత వాడుకున్నది, ఎంత వ్యత్యాసం వున్నదనేది తేలే అవకాశం లేకుండా వున్నది. ఏమయినప్పటికీ కూడా ఓవరాల్‌గా చూసినప్పుడు లైన్ లాసెస్ దేశం మొత్తం మీద వున్నాయి. మన రాష్ట్రంలో కూడా వున్నవి. మన రాష్ట్రంలో దేశంలో ఒక భాగం కాబట్టి వున్నాయని మేము తృప్తిపడటం లేదు. తగ్గించేదానికి ప్రయత్నం చేస్తున్నాము. అగ్రికల్చర్ పంపుసెట్లకు మనం టారిఫ్ అలాగే అమలుచేసుకొంటూ మీటర్స్‌పెడితే కాన్ సెషన్ వస్తుంది. అదనంగా వాడకుండా పోతారు అనే ఆలోచన కూడా వున్నది. కానీ అది చాలా కాలం పడుతుంది. ఏమయినా ఆలోచనా స్థాయిలో మాత్రం వున్నదనే మాట మనవిచేస్తున్నాయి.

శ్రీ పి.లక్ష్మయ్య (జనగామ) :- ఈ వ్యత్యాసం కేవలం అగ్రికల్చర్ పంపుసెట్ల ద్వారానే వస్తున్నదని మంత్రిగారు అంటున్నారు. సబ్ స్టేషన్‌లలో రికార్డు అయిన పవర్, తరువాత కన్ జ్యూమర్స్ బిల్స్ ద్వారా వచ్చే డిఫరెన్స్ సబ్ స్టేషన్‌లో పరిశీలిస్తారు?

ఎక్కడ ఎందుకు ఇంత వ్యత్యాసం వస్తున్నదనే దానికి చర్యలు తీసుకొంటారా? ఇది కేవలం అగ్రికల్చర్ పంపుసెట్ల మీద వచ్చేది కాదు. చాలా పవర్ దొంగతనంగా టాప్ చేస్తున్నారనే విషయం కూడా మంత్రిగారు గమనించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, నాకు తెలుసు; బోర్డ్ వారికి తెలుసు. ఈ తెఫ్ట్ ఆఫ్ ఎనర్జీని అరికట్టే దానికి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా, మనం ఒక ప్రయత్నం చేస్తూ వుంటే మరొక నూతనమైన ఉపాయాన్ని కనుగొంటున్నారు. ఇది బాధాకరమైన పరిణామమే. అయినప్పటికి కూడా సబ్ స్టేషన్ నుంచి రిలీజ్ అయిన పవర్‌ను మెజర్ చేసి మరల క్రిందకు వెళ్లిన తరువాత బిల్ చేసేప్పటికి వ్యత్యాసం వస్తుందని ఇందాకే మనవిచేశాను. హెచ్.టి. కన్‌జ్యూమర్స్ వున్న చోట ఎనర్జీ ఆడిట్ ఫీడర్స్ పెట్టి వాటి ద్వారా తెలుసుకో గలుగుతున్నాము. మినిమైజ్ చేయగలుగుతున్నాము. కేవలం అగ్రికల్చర్ పంపుసెట్లే కాదు. డొమస్టిక్ కన్‌జ్యూమర్స్ వుంటారు, ఒక్క ఫీడర్ క్రింద మిక్స్‌డ్‌గా వున్నప్పుడు ఇది ఏ కారణంగా ఎంత వేరియేషన్ వస్తుందనేది కూడా నిర్ధారణ చేయలేకపోతున్నాము.

శ్రీ ఎస్.రాఘవరెడ్డి :- ఇప్పుడు ఈ లాసెస్‌ను సబ్ స్టేషన్ స్థాయిలో కెపాసిటర్స్‌ను అమర్చడం ద్వారా తగ్గించడానికి అవకాశం వున్నది. దానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదా? రెండవది గ్రామాలకు ఇచ్చినప్పుడు లైన్ రెగ్యులేషన్ సరిగ్గా లేక సరైనవ కన్‌డక్టర్స్ వేయక కొంత నష్టం జరుగుతూ వున్నది. అందుకొరకు సరైన లైన రెగ్యులేషన్ వుండే విధంగా కన్‌డక్టర్‌ను వేసి దానిని తగ్గించడానికి చర్యలు తీసుకొంటే ప్రభుత్వానికి కొంత కలిసి వస్తుంది. కన్‌జ్యూమర్‌కు కూడా కొంత ఇబ్బంది తొలుగుతుంది. ఈ రెండు విధాల ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, కెపాసిటర్స్ పెట్టించి లైన్ లాసెస్‌ను తగ్గించే దానికి ప్రయత్నం చేస్తున్నాము. అది ఇంకా కొనసాగించవలసిన అవసరం వున్నది. రెండవది వారి చెప్పిన మాట వాస్తవమే. మనం వాడుతున్నటువంటి ఈ క్యారియర్స్ చాలా ఔట్ డేటెడ్‌గా వున్నాయి. రీప్లేస్ చేయవలసిన లైన్స్ చాలా వున్నాయి. రీప్లేస్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నప్పటికి కూడా ఇది ఒక stupendous task where a lot of expenditure is involved. అందువల్ల మెల్ల, మెల్లగా చేయగలుగుతున్నాము. అవసరం వున్నప్పటికి కూడా ఒకసారే మొత్తం లైన్స్‌ని క్రొత్త తీగలతో రీప్లేస్ చేయడం అనేది సాధ్యం గాకుండా వున్నది.

శ్రీ డి.శివరామరాజు (అత్తిలి) :- ఇప్పుడు రకరకాలైన రిసోర్సెస్‌తోటి సాధించగలిగినంత సాధిస్తున్నాము. కానీ గ్రామాలతో కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియడం లేదు. వున్నది ఎలాగు పెంచలేరు. కష్టమే. కనీసం ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో పత్రికా ముఖంగా చెబితే వారు మెంటల్‌గా ప్రిపేర్ అవుతారు. దానికి ఏమయినా ఆలోచిస్తారా?

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, యాక్చువల్‌గా మనకు వున్న విద్యుత్ కొరత దృష్ట్యా చాలా చర్యలు బోర్డు వారు తీసుకోవడం జరిగింది. ఉన్న కొద్దిపాటి విద్యుత్‌ను సరఫరా చేసే సందర్భంలో ప్రయారిటీస్ ఫిక్స్ చేయడమే గాకుండా ఏ ఏరియాలో ఎప్పుడు సరఫరా వుంటుంది, ఎప్పుడు సరఫరా లేకుండా పోతుందనే విషయాలు కర పత్రాల ద్వారా విస్తృతమైన ప్రచారం చేయాలనే నిర్ణయం కూడా తీసుకొన్నాము. ఆ టైమింగ్స్ వేరియేషన్స్ అన్నప్పుడు కన్‌జ్యూమర్స్ కంప్లయింట్స్ చేయడమేగాకుండా అక్కడున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కానీ, ఎస్.ఇ. కానీ వారే ఎలక్ట్రిసిటీ బోర్డ్ తీసుకరావాలి.

ఉ.||9.10| ఆ టైమింగ్స్‌లో వేరియేషన్ అయితే కన్‌స్యూమర్స్ కంప్లయింట్ చెయ్యడం కాకుండా, అక్కడ గల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కానీ, సూపరింటెండెంట్ ఇంజనీర్ కానీ – వారే ఎలక్ట్రిసిటీ బోర్డు దృష్టికి తేవాలి. వారే, ఈ టైంలో సరఫరా చేస్తున్నాము, ఈ రోజు ఇక్కడ ఇంత టైం వేరియేషన్ వచ్చింది. ఇన్ని గంటల తేడా వచ్చింది అనేది బోర్డుకు చెప్పాలి. ఆ మేరకు కన్‌స్యూమర్స్ మీద కాకుండా, అధికారుల మీదనే బాధ్యత పెట్టడం జరిగింది. అయినప్పటికీ సంతృప్తికరంగా సాగుతోందని నేను చెప్పడం లేదు కానీ మధ్యమధ్య కొన్ని అవాంతరాలు వస్తూనే ఉన్నాయి. నాలు గయిదు రోజుల క్రిందట ఈ మధ్యనే అనుకోకుండా రామగుండంలో 62 మెగావాట్లు జనరేట్ చేసే సెట్ అవుట్‌ఏజ్ అయింది, విజయవాడలో 210 మెగావాట్ల సెట్ అవుట్‌ఏజ్ అయింది. అందువల్ల మన ఊహలకు భిన్నంగా ఓవర్ యుటిలైజేషన్ వల్ల కొన్ని సెట్స్ చెడిపోవడం జరిగింది. విద్యుత్ ఉత్పాదన తగ్గుతోంది. చీకులు చికాకులు వస్తున్నాయి. ఏమయినప్పటికి పదేపదే చెబుతూ వచ్చాము. మళ్లీ సభ ద్వారా బోర్డుకు తెలియచేస్తున్నాను. రైతులకు కానీ, మిగతా కన్‌స్యూమర్స్‌కు కానీ నిర్ణీతమైన కాలంలో ఏ మేరకు విద్యుత్ ఇవ్వగలరు, ఆయా సమయాలు చెప్పాలని, ఏటైంలో విద్యుత్ సరఫరా ఉండదో స్పష్టంగా చెప్పాలని, ఆ రకంగా చెబితే వారు సర్దుబాటు చేసుకునే, పరిస్థితి ఇది అని అర్థం చేసుకుంటారని, ఆ టైమింగ్స్ ఎడ్‌హేర్ కావాలని చెబుతూనే ఉన్నాము. కానీ కాలేకపోతున్నారు అనేది నేను సంపూర్ణంగా అంగీకరిస్తున్నాను.

శ్రీ కె.విద్యాధర రావు :- మంత్రిగారి దృష్టికి ఒక విషయం తేవాలనుకుంటున్నాను. లైన్ లాసెస్ గురించి కెపాసిటర్స్ వాడాలన్నారు. ఈ కెపాసిటర్స్ వాడడం వల్ల కేవలం ఓల్టేజ్ రెగ్యులేట్ అవుతుంది. లైన్ లాసెస్‌కి కారణం కావలసిన మేరకు గేజ్ కండక్టర్స్ వాడకపోవడం వల్ల 7/3.1, 7/2.9 అని కండక్టర్స్ ఉంటాయి. ఆ కండక్టర్స్ షార్టేజి వచ్చినప్పుడు, అవసరాలు తీర్చడానికి, వత్తిళ్ల వల్ల, రాంగ్ గేజ్ కండక్టర్స్‌ను వాడడం జరుగుతోంది. దీనిని రెక్టిఫై చెయ్యాలి. లైన్ లాసెస్‌కి గల కారణాలలో ఇది ప్రధానమైన కారణం. తెఫ్ట్ ఆఫ్ కరెంట్ జరుగుతున్నప్పుడు, గవర్నమెంట్ అవసరమైన చర్యలు తీసుకుంటుందా? ఈ విషయంలో ఎలక్ట్రిసిటీ బోర్డు రూల్స్ ప్రకారం ఎస్.వో.కి అధికారం లేదు. ఎ.డి.కి అధికారం

లేదు. కేసులు పెట్టడానికి వీరికి రూల్ ప్రకారం అధికారం లేదు స్క్వాడ్ వారి వచ్చి పట్టుకుంటే తప్ప నేరం కాదు. కేసెస్ పెట్టే అధికారాన్ని లోకల్ స్టాఫ్‌కి - లైన్‌మెన్‌కో, ఎస్.ఓ.కో., ఎ.డి.కో ఇస్తేనే, లైన్ లాసెస్ కంట్రోల్ చెయ్యగలరు. ఆ రకంగా లోకల్ స్టాఫ్‌కో రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేస్తారా? అందుకు తగిన చర్యలు తీసుకుంటారా? లైన్ లాసెస్ రెక్టిఫై చెయ్యడానికి, తెఫ్ట్ ఆఫ్ కరెంట్ కంట్రోల్ చెయ్యడానికి తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె.రోశయ్య :- గౌరవ సభ్యులు చెప్పిన రెండవ సూచన, అధికారులకు బాధ్యత అప్పగించే విషయం నేను వెంటనే పరిశీలన చేయిస్తాను. మంచి సూచన. దీనిలో గల చిక్కులను పరిశీలన చేయించి, సాధ్యం అయితే అమలు చెయ్యడానికి అభ్యంతరం లేదు. రీప్లేస్‌మెంట్ ఆఫ్ కండక్టర్స్ గురించి చెప్పారు. ఇందాక చెప్పాను. చాలా అవుట్ డేటెట్ కండక్టర్స్, వార్న్ అవుట్ అయినవి చాలా [illegible] లలో వున్నాయి. వాటిని రీప్లేస్ చేయడానికి ఎక్కువగా డబ్బు ఖర్చు అ[illegible] నెమ్మది నెమ్మదిగా చేయగలము. మొత్తం ఒక్కసారే చేస్తే, వోల్టేజి డ్రాప్ కాకుండా, లైన్ లాసెస్ కాకుండా ఉంటుంది. కానీ ఇది చాలా ఎక్స్‌పెన్సివ్ ప్రాజెక్టు కనుక వెంటనే చెయ్యలేము. గవర్నమెంటు తప్పకుండా ఒక ఫేస్డ్ ప్రోగ్రాంలో అయినా ఈ కండక్టర్స్ రీప్లేస్ చేసి, తగినంత కెపాసిటీ గల కండక్టర్స్ వేయాలనే ఆలోచన మాత్రం ఉంది.

శ్రీ కె.విద్యాధర రావు :- కండక్టర్స్ అవుట్ డేటెడ్ అని కాదు. గేజ్ సమస్య. థిక్‌నెస్ ఉండవలసినంత ఉండాలి.

మిస్టర్ స్పీకర్ :- కన్సిడర్ చేస్తామన్నారు.

శ్రీ ఎం.నరసింహారెడ్డి :- అధ్యక్షా, సబ్‌స్టేషన్స్‌లో జనరేటర్స్ ఉన్నాయి. ప్రతి మంత్‌లోనూ ఎంత కరెంట్ కన్‌స్యూం అవుతుందనేది తెలుస్తుంది. కన్‌స్యూమర్స్‌కి ఇండివిడ్యువల్ బిల్స్ ఇస్తారు. ఆ మొత్తం బిల్స్‌లో టోటల్‌గా ఎంత కరెంట్ కన్‌స్యూం అయింది తెలుస్తుంది. రెండూ కలిపితే ఎక్కువయితే ఎక్కడ పొరపాటు వచ్చింది తెలుసుకోవచ్చు. [illegible]క్కువయితే ట్రాన్స్‌మిషన్ లాసెస్ అనుకోవడానికి వీలవుతుంది. హెచ్.టి. కన్‌స్యూమర్స్ విషయంలో ఒక్కొక్కసారి చూస్తున్నాము. కెపాసిటర్స్ పెట్టినప్పుడు, బిల్స్ మాత్రం ఏవరేజ్‌గా వస్తున్నాయి. లాస్ట్ మంత్‌లో వచ్చిన దానికంటె 10 నుండి 15 సార్లు ఎక్కువగా వస్తే, రిపైర్ చేసి, పెట్టిన తరువాత కూడా తప్పులు వస్తున్నాయి. బిల్స్ తప్పుగానే వస్తున్నాయి. దీనికి కారణం ఏమిటి? కన్‌స్యూమర్స్ టోటల్ బిల్స్, సబ్‌స్టేషన్స్‌లో మొత్తం ఎంత అయిందో చూస్తే తక్కువయితే ట్రాన్స్‌మిషన్ లాసెస్ అనీ ఎక్కువయితే ఎక్కడు నుంచి వచ్చిందో తెలుసుకోవచ్చు.

శ్రీ కె.రోశయ్య :- పరిశీలన చేయిస్తాను.

## జంటనగరాలలో మీటరు రీడింగులు

325 —

*1594 — శ్రీ ఎం.ఓంకార్ (నర్సంపేట) :- ఆర్థిక మరియు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలోని వివిధ ఇ.ఆర్.ఓ.లకు నిర్ణయించిన తేదీల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి యొక్క క్షేత్ర సిబ్బంది (ఫీల్డు స్టాఫ్) మీటరు రీడింగులను తీసికొనని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు గల కారణము లేవి;

(ఇ) సనత్‌నగర్, వనస్థలిపురం, కొత్తపేట మొదలగు ప్రాంతాలలో చాలా కాలం నుండి మీటరు రీడింగు తీసికొనని విషయం కూడా వాస్తవమేనా?

శ్రీ కె.రోశయ్య :- (అ) హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలలోని వివిధ ఎలక్ట్రిసిటీ రెవిన్యూ కార్యాలయాల క్రింద గల సర్వీసుల మీటర్ రీడింగులను ప్రతి నాలుగు నెలల కొకసారి నిర్ణయించిన కాలంలోనే సాధారణంగా తీసుకోవడం జరుగుచున్నది.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) సనత్‌నగర్, వనస్థలిపురం, కొత్తపేట ప్రాంతాలలోని మీటర్ రీడింగులను కూడా నిర్ణయించిన తేదీలలో ప్రతి నాలుగు నెలలకొకసారి తీసుకోవడం సాధారణంగా జరుగుచున్నది.

శ్రీ ఎం.ఓంకార్ :- అధ్యక్షా, మొత్తం మీద అధికారులు మంత్రిగారి చేత వాస్తవదూరమైన సమాధానం ఇప్పించారు. వాస్తవం ఏమంటే, నాలుగు నెలలకు ఒకసారి తీసుకోవాలనే నిబంధనలు అమలు చెయ్యడం లేదు. మూడు సంవత్సరాల నుంచీ, 5 సంవత్సరాల వరకూ కూడా రీడింగు తీసుకోకుండా, ఒకేసారిగా బిల్ వస్తే, వేల రూపాయల భారం పడి, ప్రజలు చెల్లించలేని స్థితిలో బాధపడుతున్నారు. నా వద్దకు సనత్‌నగర్, వనస్థలీపురం, కొత్తపేట ప్రాంతాల నుండి ఎంతో మంది వచ్చి, వ్రాతపూర్వకంగా మెమోరాండంలు కూడా ఇచ్చి తమ గోడు చెప్పారు. ఇప్పుడు ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌కి కరెంట్ ఛార్జీ మాఫీ చేశారు కాని గతంలో చాశాము. నేను ఉన్న క్వార్టర్‌కి సంబంధించి కూడా ఎన్నడూ కూడా సకాలంలో రీడింగ్ తీసుకోలేదు. ఎక్కడో కూర్చొని బిల్లులు వేసి అవాస్తవంగా ఉన్న దానికంటే ఎక్కువ రీడింగ్స్ చేసి, ఇచ్చిన బిల్లులను ఇక్కడ శాసనసభలో కూడా ప్రదర్శించాను. కనుక రెగ్యులర్‌గా

నాలుగు నెలలకు ఒకసారి మీటర్ రీడింగ్ తీసుకోవడం లేదు కనుక ఖచ్చితంగా ఆదేశాలిస్తారు? సనత్‌నగర్, వనస్థలీపురం, కొత్తపేటలలో రీడింగ్స్ తీసుకున్నమన్నారు. తీసుకుంటే గత రెండు సంవత్సరాలలో ఏ ఏ తేదీలలో తీసుకున్నారో, వెంటనే కాకపోయినా, రేపో, ఎల్లుండో అయినా సమాచారం అందచేస్తారా? ఈ మీటర్స్ చెక్ చెయ్యడానికి, రిపైర్స్ అవసరమయితే రూ.50, రూ.60 ఇస్తే తప్ప చెయ్యమని ఏడిపిస్తున్నారు. దీనిని అరికడతారా?

శ్రీ కె.రోశయ్య :- ఈ ప్రెజెంట్ బిల్లింగ్ సిస్టం మీద గౌరవ సభ్యులతో పాటు నేను తీవ్రమైన అసంతృప్తిలో ఉన్నాను. ఇది సవ్యంగా, సక్రమంగా, సంతృప్తికరంగా జరుగుతోందని నేను కూడా అనుకోవడం లేదు. ఈ ప్రభుత్వం బాధ్యత తీసుకోగానే, నేను ముఖ్యమంత్రిగారికి చెప్పాను. రీడింగ్, బిల్లింగ్ విధానం అసంతృప్తికరంగా ఉందని, దీని వల్ల చాలామంది కన్స్యూమర్స్ బాధపడుతున్నారని చెప్పాను. వారి ఆమోదంతో బోర్డు ఛైర్మన్‌కు, మెంబర్స్‌కు కూడా చెప్పాను. దీనిని పరిష్కారం చెయ్యాలి. ప్రెజెంట్ సిస్టం ఆఫ్ బిల్లింగ్, కలెక్షన్, మీటర్ రీడింగ్ ఏ మాత్రం తృప్తిగా లేవు. కనుక దీనిని రద్దు చేసి మరొక క్రొత్త ప్రత్యామ్నాయం చూసేవరకూ. దీనిని కొనసాగించాలని అనే పద్ధతిలో చూస్తున్నాము. ఈనాడు ఈ సిస్టం బాగాలేదని, ఈ పద్ధతి మారాలి అని, దీని వల్ల బోర్డుకు నష్టదాయకంగా ఉందని, ఎఫెక్టివ్ ఎకౌంటబిలిటీ ఉండేట్లు, మార్చాలని క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. దీనిపై బోర్డు వారు పరిశీలన చేస్తున్నారు.

శ్రీ ఎం.ఓంకార్ :- క్రొత్త సిస్టం ప్రవేశపెడతామన్నారు. సంతోషం. అంత వరకూ ఉన్న దాని ప్రకారమే నాలుగు నెలలకు ఒకసారి ఖచ్చితంగా మీటర్ రీడింగ్ తీసుకుని, బిల్లులు ఇచ్చే విధానంలో ఆదేశాలిస్తారా? అమలు జరిగేట్లు చూస్తారా? రిపైర్స్ కోసం వచ్చినప్పుడు, రూ.50, రూ.60 వరకు డబ్బు ఇస్తే తప్ప చెయ్యడం లేదు. ఏడిపిస్తున్నారు. దీనిపై ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె.రోశయ్య :- నాలుగు నెలలకు ఒకసారి తీసుకోవాలనే ఆదేశాలు ఇప్పటికే ఉన్నాయి. అమలు చెయ్యని ప్రాంతాలు చెప్పారు. అక్కడ స్పెషల్ ఆఫీసర్‌ను వేసి, చూసి, అవసరమైన తగు సవరణలు చేయవలసిందిగా నేను ఆదేశాలు ఇస్తాను. రిపైర్స్‌కి డబ్బు అన్నారు. నాకు తెలిసినంత వరకూ మీటర్స్ రిపైర్ చేయడం వర్కర్స్ చేసేది కాదు. ఇది టెక్నికల్ యాస్పెక్ట్. పోతే ఇతరత్రా రిపైర్స్‌కు గుంజితే గుంజవచ్చు. అది కూడా బోర్డుకు చెప్పి, జాగ్రత్తగా వారికి ఐడెంటిఫై చేసి, తగు చర్య తీసుకోవాలని, పరిశీలన చెయ్యమని చెబుతాను.

మల్కాపురం కౌలుదార్ల సహకార వ్యవసాయ సంఘమునకు భూమి కేటాయింపు

*1361-సర్వశ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రికల్), పి. రామయ్య (నిడుమోలు), కె. బొజ్జి ( భద్రాచలం):- రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ జిల్లా, మల్కాపురం కౌలుదార్ల సహకార వ్యవసాయ సంఘమునకు, 1978 సం.లో, కేటాయింపు అపరిష్కృతంగా ఉండగానే, సీలింగు క్రింది 2200 ఎకరాల అదనపు భూవిస్తీర్ణాన్ని కేటాయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఇంతవరకు పట్టాలు పంపిణీ చేయనందుకు కారాణాలేవి;

(ఇ) 50 నుండి 100 ఎకరాల భూమి కల్గి, అనర్హులైన వ్యవసాయ దారులు సదరు భూములను అనుభవించుచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, కేటాయింపును రద్దు చేసి అర్హులైన, భూమి లేని పేదలకు పంపిణీ చేయకపోవుటకు కారణాలేవి;

(ఉ) సదరు సంఘం ఆక్రమించిన, 1400 ఎకరాల నిర్వాసితుల ఆస్తియైన భూమి నుండి తొలగించని కారణాలేవి?

రెవెన్యూ శాఖమంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- (అ) అవునండి. ఆ సంఘానికి లాంఛన పరమైన కేటాయింపు ఉత్తరువులు జారీకావలసి ఉండగా, శ్రీ వి.గోపాలరెడ్డి, తదితరులు స్వాధీనం చేసిన 2110 ఎకరాల 35 సెంట్ల విస్తీర్ణం గల భూమిని కౌలుదారు సహకార ఫార్మింగు సొసైటీకి అప్పగించాలని 21-2-1979 తేదీ రెవిన్యూ శాఖ, మెమో.నెం. 1413/ఎస్.1/78-3 లో ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

(ఆ) ప్రస్తుతం ఈ విషయం హైకోర్టు విచారణలో ఉన్నది.

(ఇ) హైకోర్టు స్టే ఉత్తరువుల క్రింద భూమిని స్వాధీనంలో వుంచుకొని కొనసాగు తున్న కొంతమంది వ్యక్తులు ప్రాథమిక అధారాల దృష్ట్యా ఈ భూముల కేటాయింపుకు అర్హులు కారు.

(ఈ) ఈ భూమి కేటాయింపు చేయలేదు. లేదా అన్యాక్రాంతం చేయడం జరుగలేదు. హైకోర్టు మంజూరు చేసిన స్టే ఉత్తరువుల క్రింద దీనిని స్వాధీనంలో వుంచుకొని కొనసాగుతున్న సహకార ఫార్మింగు కౌలుదారు సొసైటీకి దీనిని స్వాధీనం చేయటం మాత్రమే జరిగింది. ప్రస్తుతం హైకోర్టు ముందున్న రిట్ పిటీషను పరిష్కారం అయిన తరువాత భూగరిష్ఠ పరిమితి చట్టంలోని 14వ విభాగం క్రింద భూమి పంపిణీకి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(ఉ) ఈ విషయం కూడా రిట్ పిటీషను నెం.10390/89లో కోర్టు విచారణలో ఉన్నది. హైకోర్టు మంజూరు చేసిన స్టే ఉత్తరువులు దీనికి వర్తిస్తాయి.

ఉ|| 9.20 శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇప్పుడు సమస్య ఏమిటంటే - హై కోర్టు విచారణలో ఉంది. హైకోర్టు విచారణ ఎన్నోసార్లు జరిగింది. ఇప్పటికి ఎన్నోసార్లు స్టే ఇవ్వడం జరిగింది. ఎన్నోసార్లు వెకేట్ చేయించడం జరుగుతున్నది. మీ ప్రభుత్వ వకీళ్లు దీనిని పట్టించుకోవడం లేదు. దానివల్ల ఏమి అవుతున్నదంటే - ఈ వేళ తీర్పు వస్తుంది. ఎల్లుండి ఇంకొక బెంచిలో స్టే వస్తుంది. ఈ రకంగా 1979 నుంచి 1990 వరకు - 11 సంవత్సరాలు అక్రమంగా అర్హులు కానివారు సొసైటీ పేరున అనుభవిస్తున్నారు. ఆ సొసైటీలో లెక్కలు లేవు, ఆడిట్ లేదు. అసలు దీనిని రద్దు చేయాలని అనుభవిస్తున్నారు. ఆ సొసైటీలో లెక్కలు లేవు, ఆడిట్ లేదు. అసలు దీనిని రద్దు చేయాలని రిజిస్ట్రారు వ్రాసారు. దానికి ఒక స్టే. గవర్నమెంటు ఆ అవాక్యూ ప్రోపర్టీని - 1400 ఎకరాలను అన్యాయంగా ఆక్రమించుకుంటే దీనికి ఒక స్టే. ఈ స్టేలు అన్నీ కలిపి - 5 వేల ఎకరాల భూమిని అనుభవిస్తూ ఉంటే ప్రభుత్వ వకీలుకు, ప్రభుత్వానికి చీమకుట్టినంత కూడ లేకపోతే ఎలాగ? అసలు దీనిని అడ్వకేట్ జనరల్‌కు కాని లేకపోతే ప్రత్యేకమైన లాయరును కాని ప్రభుత్వం పెట్టి దీనిని తొందరగా వెకేట్ చేయిస్తే వారికి అంతకన్నా అర్హత ఏమీ లేదు. స్టే అర్హత క్రింద మారింది. అది దున్నడం లేదు. కొంతమంది వ్యక్తులు దీనిలో వచ్చే ఫలసాయం అనుభవిస్తూ - గడ్డి, సీతాఫలం మొదలైనవి అమ్ముకొని లక్షలు రూపాయలు వస్తే అది అనుభవిస్తూ వకీలును పెట్టడం స్టే తీసుకొనడం జరుగుతున్నది. కనుక దీనిమీద ప్రభుత్వం పకడ్‌బందీగా అడ్వకేట్ జనరల్‌కు, గవర్నమెంటు ప్లీడర్సుకు చెప్పి దీని స్టే ఎంతకాలం లోపల వెకేట్ చేయిస్తారో చెబుతారా?

శ్రీ డి.కె.సమరసింహా రెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ రాఘవరెడ్డి గారు ఏ అభిప్రాయం అయితే వ్యక్తపరిచారో దానితో నేను పరిపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. It has got a chequered history. I have gone through the file. It is a voluminous file and it has even gone to the Supreme Court also. దీనికి చాలా పెద్ద ఫైలు ఉంది. ఈ ఫైలు వెంబడి చాలా పెద్ద చరిత్ర ఉంది. అది నేను చాలా వివరంగాచూడడం జరిగింది. వారు వ్యక్తపరచిన అభిప్రాయాలు ఏవైతే ఉన్నాయో - స్టే ఉత్తర్వుల మూలంగా ఇది కొనసాగుతున్నది. అర్హత కాని వ్యక్తులు దీనిలో ఉన్నారు అనే విషయంలో నాకు ఎటువంటి బేధాభిప్రాయం లేదు. ఫైలులో రిపోర్టు అదే పద్ధతిలో ఉన్నాయి. కాని చట్ట ప్రకారంగా హైకోర్టుకు ఉన్నటువంటి పరిధులలో వారు స్టే ఉత్తర్వులు ఇచ్చినప్పుడు హైకోర్టును గౌరవించవలసిన బాధ్యత మనపైన ఉంది. ప్రభుత్వం వైపునుంచి ఎటువంటి నిర్లప్తత లేదు. వారు కోరినవిధంగా తప్పకుండా దీనిని అవసరమైతే గవర్నమెంటు ప్లీడరుతో, అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడతాను. వీలైనంత త్వరలో దీనిలో తగు ఉత్తర్వులు సంపాదించడానికి ప్రయత్నం చేయవలసిందిగా ఆదేశాలు ఇస్తాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఈ గ్రామం నా నియోజక వర్గానికి సంబంధించింది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారికి కూడా బాగా తెలుసు. ఇదివరకు వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఈ సమస్య వచ్చింది. ఇది 3,600 ఎకరాలకు సంబంధించిన విషయం. హైకోర్టులో ఎన్నోసార్లు స్టే వచ్చింది. వెకేట్ కావడం కూడా జరిగింది. స్టే వెకేట్ అయిన సందర్భంలో కొంతమంది ఎలిజిబుల్ బెనిఫిషరీస్‌ను సెలక్టు చేయడం జరిగింది. అది వాస్తవం అవునా, కాదా? ఒకవేళ అయినట్లయితే ఆ బెనిఫిషరీస్ లిస్టు సభముందు పెడతారా? ఈ సమస్య సుప్రీం కోర్టువరకు వెళ్లింది. సుప్రీం కోర్టులో జడ్జిమెంటు ఏమి ఇచ్చారు? అది ఏమైనా ఉంటే సభముందు పెట్టండి. ఈ 3,600 ఎకరాలు ఎటువంటి డెవలప్‌మెంటు లేకుండా కొంతమందికే పరిమితమై ఉన్న సందర్భంలో ఎలిజిబుల్ బెనిఫిషరీస్‌ను సెలక్టు చేయించి, ఆ స్టే వెకేట్ చేయించి ఆ ఎలిజిబుల్ బెనిఫిషరీస్‌కు పట్టా సర్టిఫికేట్సు ఇవ్వడానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొంటుందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- స్టే ఉత్తర్వు రద్దు పరచాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జాయింటు కలెక్టరుగారు కన్‌సర్డు గవర్నమెంటు ప్లీడరును మార్చి 3వ తేదీన కలియడం జరిగింది. తమకు తెలుసు.Now the matter is pertaining to Writ Petition No. 10390 of 1989 and the interim orders that were given by the Supreme Court is dt. 28-7-1989. అన్నప్పుడు దీనిలో పల లేటెస్టు రిట్‌పిటీషనండి. వీలైనంత త్వరలో దీనిని రద్దు పరచడానికి ఏమేమి చర్యలు తీసుకోవాలో అవి తీసుకుంటాము. ఇప్పుడు వారు అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడాలని కోరారు. ఖచ్చితంగా నేను కూడా చెబుతాను. నేను కూడా ఫైలులో చూసాను. The Soceity has been in existence right from 1977 onwards. With regard to the formation of society మొదట సొసైటీ విషయంలో సుప్రీం కోర్టుకు పోవడం జరిగింది. దాని విషయం జరిగిన తరువాత 145 ప్రొసీడింగ్సు జరిగాయి. శ్రీ రాఘవరెడ్డిగారు దీనిలో డీప్లీ ఇన్‌వాల్వు అయ్యారని నాకు కూడా బాగా అర్థం అయింది ఫైలు చూస్తే. నిజమే, వారు ఎంతో ఆవేదనతో దీనిలో కృషి చేసారు. ఈ విషయంలో వారిని కూడా అభినందించవలసిందే. కాని ఇప్పుడు ఈ మెంబర్సు విషయంలో, ఎనాక్యూ ప్రాపర్టీ విషయంలో చట్టపరంగా ఉన్నటువంటి ఇబ్బందులను అధిగమించి దానిలో ఒక పరిపూర్ణమైన తీర్పు రావాలని అన్నప్పుడు - ఇది సింగిల్ జడ్జి దగ్గర ఉన్నటువంటి రిట్‌పిటీషను. ఈ రిట్ పిటీషనుతోనే పూర్తి అవుతుందని నేను అనుకోవడం లేదు. ఇదిగాక ఇంకేమైనా పద్ధతులలో పరిష్కారం కావడానికి అవకాశం ఉందేమో పరిశీలించవలసినదిగా నేను అధికారులను కోరతానని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్.బి.చౌహాన్:- (దేవరకొండ):- అధ్యక్ష్యా, ప్రశ్నలోని ఇ భాగంలో చెప్పారు. 50 నుంచి 100 ఎకరాలవరకు ఒక్కొక్క మెంబరు కలిగి ఉన్నారంటె గౌరవనీయులైన మంత్రిగారు ఒప్పుకున్నారు. శ్రీ రాఘవరెడ్డిగారు అడిగారు. ఈ బోగస్ సొసైటీ

పేరుతో గోపాల్‌రెడ్డి అండ్ కో, అని ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు ఈ వేల ఎకరాల భూమిని అనుభవిస్తున్నారు. ఈ సొసైటీని రద్దుచేసి వీటి ఫైల్సునన్నింటినీ హస్తగతం చేసుకొని నిరుపేదలైన, అర్హత కలిగినవారికి ఈ భూమి పంచుతారా? ఈ సొసైటీని రద్దు చేస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు శ్రీ గోపాలరెడ్డిగారు ఈ ప్రపంచంలోనే లేరు, వారు ఎప్పుడో చనిపోయారు. సొసైటీ పేరట మెంబర్సు లోపల - డిసీజు మెంబర్సు, డిజర్టెడ్ మెంబర్సు, నాన్‌రెసిడెంటు మెంబర్సు అనే విషయాలు ఎన్నో ఉన్నాయి. అదంతా చెప్పడానికి చాలా టైము అవుతుంది. మేము ఎటువంటి నిర్లిప్తత చూపకుండా దీనిలో ఆదేసారు ఖచ్చితంగా పూర్తి చేయడానికి ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- కోర్టులను కూడా మోసం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- శ్రీ రాఘవరెడ్డిగారూ, మీరు చేసిన సలహాను మంత్రిగారు ఒప్పుకున్నారు. అడ్వకేట్ జనరల్‌కు ఎక్స్‌పిడైట్ చేయమని ఇనస్ట్రక్షన్సు ఇస్తామని మంత్రిగారు అన్నారు. ఇది ఇక వదలివేయండి. మీ సలహాలన్నీ ఎఫర్‌మేటివ్‌గా చేస్తామని అన్నారు.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు, దానికి కాదనడం లేదు. వాస్తవాలు చెప్పారు. కాని ఇక్కడ పాయింటు ఏమిటంటే - గవర్నమెంటు ప్లీడర్సు ఈ భూసమస్యలమీద మీ తరపున పని చేయడం లేదని నా కంప్లయింటు. వారి సలహాలన్నీ ఎక్స్‌పార్టీగా ఉండేట్లు ఉంటున్నాయి. వారి అశ్రద్ధ ఉంటున్నది. ఆ అశ్రద్ధను కొనసాగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ భూములు గవర్నమెంటుకు దక్కేవిధంగా వారు పని చేయడం లేదు. దానిమీద ఖచ్చితమైనటువంటి వైఖరి తీసుకోవాలి. లేకపోతే కలెక్టరును క్లెయిమ్ చేయమని చెప్పండి. వారిమీద ఆజమాయిషీ లేకుండా పోయింది. గవర్నమెంటుకు ఆ ఉద్దేశం కనిపించడం లేదు.

మిస్టరు స్పీకర్:- అది వేరే ఇష్యూ.

శ్రీ పి. రామయ్య:- 20 సంవత్సరాలనుంచి 10 స్టేలు వచ్చాయి. గవర్నమెంటు లాయర్సు మీద ఆజమాయిషీ చేయలేదు. వాదనలు పెట్టాలి. అవన్నీ ఏమీ చేయరు. వారికి అనుకూలంగా వారు వ్యవహారం చేస్తూ ఉంటారు. పాయింట్సు వ్రాసుకొంటూ ఉంటారు.

(ఇంటర్‌ప్షన్సు)

Mr. Speaker:- No more supplementaries. Quota is over. We shall now proceed to the next question.

ఎ.పి. వైద్య విశ్వవిద్యాలయంలో నియామకాలు

327—

*1438– సర్వశ్రీ పి. శంకర్‌రావు (షాద్‌నగర్), టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల), సి.దాస్ (సత్యవేడు), ఎ. వీరప్ప (నల్లమడ):- రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) ఆంధ్రప్రదేశ్ వైద్య విశ్వవిద్యాలయములో మామూలు నియామకపు నియమావళిని పాటించకుండ చాలా నియామకములు జరిగిన విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ విషయం గూర్చి ఏదైన విచారణ జరిగినదా ; మరియు దాని ఫలితమేది?

వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):- (అ) అవునండి.

(ఆ) లేదండి, ఇంతవరకు విచారణ ఏదీ జరపలేదు.

ఉ||9.30.| డా. పి. శంకరరావు:- రిజిస్ట్రారు పోస్టు ఎంత కాలంగా వేకెంట్‌గా ఉంది? What is the number of appointments made? What is the criteria for the appointment of the Vice Chancellor? నాగేశ్వరరావు అనే వారు అక్కడ అసిస్టెంట్ రిజిస్ట్రారుగా పనిచేస్తున్నారు. ఆయన పర్మినెంట్ ఉద్యోగం ఏమిటి? అతను ఆంధ్రయూనివర్శిటీలో ప్రమోట్ అయ్యాడా? ఆయన అక్కడ ప్రమోట్ కాకపోతే ఆయనను వెంటనే ఆంధ్రయూనివర్శిటీకి పంపించివేయాలి. హెల్త్ యూనివర్శిటీలో ప్రమోషన్ రూల్స్ ఫాలో చేయకుండా అతన్ని అప్పాయింట్ చేశారు. అక్కడ రిజిస్ట్రారు పోస్టు చాలా కాలంగా వేకెంట్‌గా ఉంది. పున్నయ్య అనే తాసిల్దారు కంటే తక్కువ అయిన వారిని అక్కడ ఏక్టింగ్ రిజిస్ట్రారుగా నియామకం చేశారు. అక్కడ సీనియర్ మోస్ట్ జాయింట్ రిజిస్ట్రారు అయిన రామచందర్ ఉంటే అతని సీనియారిటీ డిప్రయిన్‌చేస్తూ అక్కడ నియామకం చేశారు. ప్రస్తుతం ఉన్న వైస్ ఛాన్సిలర్ 1978 సంవత్సరంలో రిటైర్ అయితే 1988 మార్చిలో అతన్ని వైస్ ఛాన్సిలర్‌గా నియామకం చేశారు. అతను ఎడిషనల్ డైరక్టరుగా రిటైర్ అయ్యాడు. అతని కంటే సీనియారిటీ ఉన్నవారు, మోర్ క్వాలిఫైడ్ వారు ఉండగా కూడా, ఏ క్రయిటేరియా పైన ఆయనను నియామకం చేశారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- 1988 నుంచి రిజిస్ట్రారు పోస్టు ఖాళీగా ఉంది. జాయింట్ రిజిస్ట్రార్ ఎడిషనల్ చార్జిగా ఉన్నారు - రామచందర్‌రావుగారు. వారు కొన్ని సూచనలు చేశారు - వైస్ ఛాన్సిలర్ వగైరా విషయం. వారి సూచనలు దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## HIRING OF PRIVATE BUSES A.P.S.R.T.C.

328—

*336-Q– Sarvasri P. Janardhan Reddy (Khairtabad), P. Rajam (Narella), M.V. Mysoora Reddy (Kamalapuram), K. Prabhakara Rao (Amalapuram), D. Sivarama Raju (Athili), Ch. Jaya Rambabu (Guntur-II), K. Lakshmi Narayana (Pedakanapadu), K.V. Narsi Reddy (Gurajala), Bal Reddy (Karwan):- Will the Minister for Transport be pleased to state :

(a) whether the A.P.S.R.T.C. buses hired from Private Parties are running on long route distances;

(b) whether a list of persons from whom the buses are hired together with the hire amount paid and the profit gained by R.T.C. from each bus during the last two years be placed on the Table of the House;

(c) whether the present system of hiring the Private buses by A.P.S.R.T.C. would continue ; and

(d) if so, the reasons for the same ?

Sri G.V. Sudhakar Rao,
Minister for Transport:-

(a) Yes Sir.

(b) Statement showing the bus numbers together with the names of owners of hired buses operating on long distance routes, hire amount paid and profit gained by R.T.C. during the last two years, is placed on the Table of the House.

(c) The proposal to phase out hire buses is under active consideration of the Corporation.

(d) Does not arise.

Statement showing the List of Private Buses hired by A.P.S.R.T.C. hire amount paid, and profit gained by R.T.C. on Hired buses during the years 1988 & 89

J. 487-4

| | Bus No. | Owner's Name |
|---|---|---|
| Luxury | | |
| East Godavari District | | |
| 1. | AHK : 9000 | K.S.R. Swamy |
| 2. | AEK : 4747 | Y. Girija Lakshmi |
| 3. | AHK : 3535 | V. Diwakara Rao |
| 4. | AHH : 3399 | B.V. Ratnam |
| 5. | AHK : 2720 | A. Malleswara Rao |
| 6. | AEK : 3399 | Ch. Poornachandra Rao |
| 7. | AEK : 3535 | V. Mahesh |
| 8. | AEK : 3636 | G. Rajeswara Rao |
| 9. | AHK : 9779 | S. Gopala Krishna |
| 10. | TNM : 4689 | D. Gangadhara Rao |
| West Godavari District | | |
| 11. | AHJ : 4747 | B. Subramanyeswara Rao |
| 12. | AHJ : 6044 | Y. Gowranga Babu |
| 13. | TML : 9836 | T. Jagidishbabu |
| 14. | AEW : 5369 | V. Bhaskara Rao |
| Krishna District | | |
| 15. | TML : 8172 | V. Nagamalleswara Rao |
| 16. | AP-16-T-189 | N.V.Subba Rao |
| 17. | AHJ : 3463 | A.Venkateswara Rao |
| 18. | AHJ : 9099 | P.V. Subba Rao |
| 19. | AHJ : 9343 | G. Satyanarayana |
| 20. | AHK : 1413 | Y.Madhusudana Rao |
| 21. | AEK : 8595 | M.V.Muralikrishna |
| 22. | AEK : 7279 | P.Krishna Rao |
| 23. | AHH : 3655 | Smt. P.L.Saraswathi |
| 24. | AHJ : 5659 | V.Narayana Rao |
| 25. | TML : 9850 | K.Ram Mohan Rao |
| 26. | AIL : 2999 | Smt. M.Varalakshmi |
| 27. | ATS : 7799 | Smt. T.Kamala Kumari |
| 28. | AHJ : 7849 | Smt. D.Santhi Lakshmi |
| 29. | AIK : 2720 | K. Venkaiah |
| 30. | AHH : 3888 | J.S.R.K. Reddy |

| | | |
|---|---|---|
| 31. | AHH : 3719 | K. Suryanarayana |
| 32. | AP-16-T-369 | Smt. B.Lakshmi |
| 33. | AEK : 1899 | Ch. Sobha Rani |
| 34. | AEK : 4266 | V V. Satyanarayana |
| 35. | AIC : 5144 | K.Ranga Rao |
| 36. | AHH : 2167 | P.V. Krishna Rao |
| 37. | AP-16-T-5699 | M.Durga Prasad |
| 38. | AP-16-T68 | G.V.Venkateshwara Rao |
| 39. | AHH : 199 | M.Ramachandra Rao |
| 40. | ATS : 7099 | A.Prasad |
| 41. | AEK : 6067 | M. Ramachandra Rao |
| 42. | AEK : 5699 | M. Suryanarayana |
| 43. | AP-16-T-61 | Y. Rama Mohan Rao |
| 44. | AEK : 5659 | V. Narayana Rao |
| 45. | TML : 9489 | P.Mallikarjuna Rao |
| 46. | ATS : 5465 | P.V. Venkateswara Rao |
| 47. | ABK : 5400 | K.S.R. Swamy |
| 48. | AIL : 9040 | V.K. Mohan Rao |
| 49. | AP-16-T-076 | P.Venkat Rao |
| 50. | AHH : 9792 | A. Lakshmi |
| 51. | AP-16-T-535 | T.Jayalakshmi |
| 52. | AEK : 9361 | M. Mastan Rao |
| 53. | AIK : 1999/TML : 9863 | K. Vimala Devi |
| 54. | AHH : 1499 | T. Venkateswara Rao |
| 55. | AHK : 5455 | D.V.Sambasiva Rao |
| 56. | AEK : 4399 | P.Sobha Rani |
| 57. | ATS : 9000 | K.S.R.Swamy |
| 58. | AAH : 3356 | Ch. Nagabushanam |
| Guntur District | | |
| 59. | TSE : 4905 | G.V.R. Prasad |
| 60. | AP7/T/223 | M.Manohar |
| 61. | AHK : 7119 | Ch. Saraswathamma |
| 62. | TML : 8357 | P. Syamprasad Mukherji |
| 63. | AEG : 2196 | J. Srihari Rao |
| 64. | AHK : 5700 | Y. Vijayalakshmi |
| 65. | ATG : 199 | A. Venkateswarlu |

| | | |
|---|---|---|
| 66. | TML : 8061 | Md. Isaq |
| 67. | AHH : 2888 | M.L. Narayana |
| 68. | AP-11-T-40 | K. Subba Rao |
| 69. | AP-7-T-66 | A.Gopinath |
| 70. | ABK : 7379 | A. Subrahmanyam |
| 71. | TML : 8144 | K. Veeranjaneyulu |
| 72. | ADG : 9969 | N. Ashoka |
| 73. | AHH : 2700 | V. Nirmala |
| 74. | AP-16/T-729 | S. Krishna Prasad |
| 75. | TML : 5329 | V. Sudhakar |
| 76. | AP-17/T/1179 | N. Srinivas Rao |
| 77. | AEK : 9999 | D. Sambasiva Rao |
| 78. | AEK : 5999 | M. Suryanarayana |
| 79. | AHH : 3009 | V. Sivanath |
| 80. | MMBG : 6809 | K. Venkateswara Rao |
| 81. | TML : 9787 | D. Subba Rao |
| 82. | AHH : 3066 | V. Ashok Babu |
| 83. | AHK: 6999 | B. Venkateswara Rao |
| 84. | AHH : 1515 | M.C. Sekhara Rao |
| Ongole District | | |
| 85. | AIK : 9829 | V. Yogeswara Rao |
| 86. | AHJ : 6499 | M. Suryanarayana |
| Nellore District | | |
| 87. | AEK : 199 | M. Amaravathi |
| 88. | AEK : 4567 | M. Ramachandra Rao |
| Chittoor District | | |
| 89. | ATC : 3866 | R. Krishna Swamy |
| 90. | TML : 9781 | R. Krishna Swamy |
| Kurnool District | | |
| 91. | AIL : 8546 | V.K. Mohan Rao |
| 92. | AHJ : 5144 | K. Krishna Prasad |
| 93. | AHH : 3219 | B. Venkateswara Rao |
| 94. | AIK : 6856 | Ch. Appa Rao |
| Ranga Reddy District | | |
| 95. | ABK : 8879 | Md. Jaibunnaisa |

| | | |
|---|---|---|
| 96. | TML : 9791 | A. Poornachandra Rao |
| 97. | AP-16-T-234 | P. Suvarchalamba |
| 98. | AHJ : 5699 | M. Rammohan Rao |
| 99. | AHJ : 9488 | V. Suryanarayana |
| 100. | AHJ : 7722 | P. Benerjee Babu |
| 101. | TML : 8142 | M.V.S. Ram Prasad |
| 102. | TMN : 4916 | M. Nageswara Rao |
| 103. | AIL : 5589 | K. Mastan Rao |
| 104. | TML : 8105 | T. Poornachandra Rao |
| 105. | AHH : 6444 | Ch. Suseela |
| 106. | TMN : 4828 | K.Venkaiah |
| 107. | TMG : 3535 | V.V. Ratnakar |
| 108. | AIK : 9996 | P. Satyanarayana |
| 109. | AIL : 3215 | C.L. Santhakumari |
| 110. | AEB : 4724 | V. Bangaraiah |
| 111. | AHJ : 8199 | B.V.D. Sudeshna |
| 112. | AP-16-T-144 | P. Venkateswara Rao |
| 113. | ABC : 595 | Ch.S.Reddi |
| 114. | AHJ : 3740 | V. Jhansilakshmi |
| 115. | TML : 9746 | M. Ramchandra Rao |
| 116. | AEK : 5959 | M. Amarvathi |
| 117. | AHJ : 3897 | K. Vijayakumar |
| 118. | AHH : 1467 | P.Siva Sai Prasad |
| 119. | AHJ : 5879 | Md. Amenabee |
| 120. | TML : 9692 | K. Rajasekhar |
| 121. | AP-16-T-199 | P. Rama Rao |
| 122. | TML : 8203 | K. Rosaiah |

Nalgonda District

| | | |
|---|---|---|
| 123. | TML : 9545 | K. Gopaiah |

Nizamabad District

| | | |
|---|---|---|
| 124. | ABJ : 1805 | G. Lingamma |

Khammam District

| | | |
|---|---|---|
| 125. | AHH : 8999 | V. Madhava Rao |
| 126. | AAJ : 6999 | B.Venkateswara Rao |

EXPRESS

East Godavari District

| | | |
|---|---|---|
| 1. | TMN : 6699 | V.L. Narayana Rao |
| 2. | TML : 8140 | V.P.Ch. Venkateswara Rao |
| 3. | AP-16-T-334 | T.K.Satyanarayana |

Krishna District

| | | |
|---|---|---|
| 4. | AHH : 2745 | P.Parasuramaiah |
| 5. | TMN : 9762 | P.V.R. Koteswara Rao |
| 6. | TMN : 4637 | G.Koteswara Rao |
| 7. | AP-16-T-444 | Smt. K. Padmaja |
| 8. | AHH : 3939 | L.R. Mohan Rao |
| 9. | AHK : 2499 | B.Babu Rao |
| 10. | TML : 9764 | N. Venkateswara Rao |
| 11. | AHJ : 5711 | V. Jaya Ramaiah |
| 12. | TML : 9040 | D. Subba Rao |
| 13. | TML : 8241 | T.Jagadish Babu |

Guntur District

| | | |
|---|---|---|
| 14. | AEK : 6444 | Ch. Manikyala Rao |
| 15. | AEG : 8269 | D.Subba Rao |
| 16. | TML : 9461 | K. Babu |
| 17. | TML : 9401 | N. Nageswara Rao |

Ongole District

| | | |
|---|---|---|
| 18. | AP-16/T/336 | D.Sarada |

Chittoor District

| | | |
|---|---|---|
| 19. | ATC : 2349 | S.Subramanyam |

Nalgonda District

| | | |
|---|---|---|
| 20. | ATK : 6545 | K.Venkatappaiah |
| 21. | TML : 9825 | P.Prabhakara Reddy |

Khammam District

| | | |
|---|---|---|
| 22. | AEH : 6789 | K. Ajay Babu |
| 23. | AEH : 4999 | N. Ajay Gosh |
| 24. | ABH : 6399 | V.Subramanayam |
| 25. | AAH : 7979 | K. Usha Rani |
| 26. | AEK : 4899 | Ch. Suguna |

The Hire amount paid to the Private bus owners during last two years

| Type of Service | Hire Charges paid | Per bus Per year | Per bus Per month (Average) |
|---|---|---|---|
| | (Rupees in lakhs) | | Rs. |
| LUXURY (127 buses) | | | |
| 1988 | 568.89 | 4.47 | 37,250.00 |
| 1989 | 558.40 | 4.40 | 36,667.00 |
| EXPRESS/SEMI-LUXURY (27 buses) | | | |
| 1988 | 105.08 | 3.89 | 32,467.00 |
| 1989 | 106.26 | 3.94 | 32,833.00 |

Profit Gained per Bus per month (Average)

| | 1988 | 1989 |
|---|---|---|
| Luxury | + Rs. 7822/- | + Rs. 10321/- |
| Super Express/ Semi-Luxury | + Rs. 6090/- | + Rs. 5777/- |

| | |
|---|---|
| Profit gained by A.P.S.R.T.C on hired buses in 1988 | Rs. 140.81 lakhs |
| Profit gained by A.P.S.R.T.C. on hired buses in 1989, (upto 10/89) | Rs. 145.07 lakhs |

శ్రీ కె. ప్రభాకరరావు:- ఇప్పటికి సుమారుగా 152 బస్సులు అద్దెకు తీసుకుంటే దీనిపైన కేవలం ప్రాఫిట్ ఆరు కోట్ల రూపాయలు మాత్రమే అని చెపుతున్నారు. అసలు ఈ బస్సులు ప్రయివేట్ ఆపరేటర్ల నుంచి తప్పించి ఆర్టీసీయే బస్సులు వేయ డానికి ప్రయత్నం చేస్తుందా అంటే సమాధానంలో ఆలోచిస్తున్నది అని చెప్పారు. సి-కి సమాధానంలో అద్దెకు తీసుకున్న బస్సులను దశలవారీగా తొలగించే ప్రతిపా దనను సంస్థ చురుకుగా పరిశీలిస్తున్నది అన్నారు. ఈ పరిశీలన ఏ సంవత్సరం, ఏ తారీఖు నుంచి ప్రారంభమయింది? ఏ స్టేజిలో ఏ మజిలీలో ఉంది? ఫయిల్ మీద ఎండార్స్‌మెంట్ ఏ తేదీ నుంచి ఇస్తే ఎంతవరకు వచ్చింది? ఇంటీరిమ్ రిపోర్టు ఇచ్చారా? ఎప్పటి వరకు ప్రయివేటు నుంచి తీసివేసి ఆర్టీసియే బస్సులు నడుపుతారు?

శ్రీ జి.వి. సుధాకరరావు:- ఆలోచన బాగానే ఉంది కానీ ఆచరణకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. డబ్బులేదు ఆర్టీసీలో. ఒక వైపు గౌరవ సభ్యులు అన్ని సదు పాయాలు కావాలంటారు, మరోవైపు ఫేర్స్ పెంచవద్దు అంటారు. ఆర్టీసీకి నష్టం వస్తుంది. ఈ పరిస్థితుల్లో బస్సులు కొనాలన్నప్పుడు డబ్బు కావాలి, ఆ డబ్బు లేదు.

అందువల్లనే ఈ ప్రయివేటు బస్సులు కిరాయిపైన తీసుకోవడం జరుగుతున్నది. ఇది ఎంతో లాభం కూడా - దాదాపు ఒకటిన్నర కోట్ల రూపాయలు లాభం ఈ ప్రయివేటు బస్సులు తీసుకుని నడపడంవల్ల లాభం కూడా వస్తుంది. ఈ ప్రయివేటు బస్సులను ఉపయోగించుకోక పోతే వారు దొంగతనంగా నడిపి, దానివల్ల ఆర్టీసీకి ఇంకా నష్టం కలిగించే పరిస్థితి ఉంది.

శ్రీ కె. ప్రభాకరరావు:- బీయింగ్ సీనియర్ మినిస్టర్ - వారు దొంగతనంగా బస్సులు నడిపితే, మేము కంట్రోలు చేయలేము అని చెప్పడం . . .

శ్రీ జి.వి. సుధాకరరావు:- నేను చెప్పే సమాధానం పూర్తిగా చెప్పిన తరువాత వారు అడగవచ్చు. అయితే ఈ సందర్భంలో ఈ మధ్యకాలంలో కొంతమంది ఏమి అన్నారంటే - కేవలం ఒక వర్గానికి చెందిన వారి బస్సులే, ఒక ప్రాంతానికి చెందిన వారి బస్సులే అదనంగా తీసుకోవడం జరిగిందని. దీని గురించి కూడా విచారణ చేయడం జరుగుతుంది. ఇదివరకే ఎమ్.డి.దృష్టికి తెచ్చాను. ఎమ్.డి. కూడా సమాధానం వ్రాశారు. ముఖ్యమంత్రి కూడా ఆ విషయం ఆలోచించాలని ఎమ్.డి. ని పిలిచి అడిగారు. నేను వ్రాసిన దానికి ఎమ్.డి. నుంచి వచ్చిన సమాధానం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ బస్సులు కాంట్రాక్టు పిరియడ్‌లో ఉన్నాయి - రెండు సంవత్సరాల లీజు - ఇవాళ్ల తీసుకుని రేపు వద్దు అనడానికి వీలులేదు. ఎగ్రిమెంట్ ఉన్నప్పుడు మాకు ఇవాళ్ల వద్దు అనడానికి వీలులేదు. పోయిన మార్చికి చాలా బస్సులకు ఎగ్రిమెంటు కంప్లీటు అయిపోయింది. కొత్త బస్సులు నడపాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఉందనే మార్చి 31వ తేదీకి ఎగ్రిమెంటు ముగిసినా ఇప్పటికీ వారితో ఎగ్రిమెంటు చేసుకోడం జరుగలేదు. ఎగ్రిమెంటు చేసుకోకుండా ఎట్లా ఆర్టీసీ బస్సులు నడిపే పరిస్థితి అనేది పరిశీలనలో ఉంది. గౌరవ సభ్యులు ఆర్టీసీ ఇబ్బంది గమనించి, కొంత డబ్బు వచ్చే అవకాశాలు కల్పిస్తే, దానితో కొత్త బస్సులు కొని, ఆర్టీసీ బస్సులు నడపాలని ఉంది. ఏ బస్సు నడపాలన్నా - దాని గురించి యుటిలిటీ సర్టిఫికేటు - బస్సు కండిషను ఏ మాదిరిగా ఉంది, బండి పరిస్థితి ఏ మాదిరిగా ఉంది, అది ఉపయోగపడుతుందా లేదా, అనే సర్టిఫికేటు పైన బస్సు తీసుకోవడం జరుగుతుంది. ఆ సర్టిఫికేటు వ్యతిరేకంగా ఉన్నట్లయితే, ఆ సర్టిఫికేటువల్ల ఫలానా బస్సు నడిపే అవకాశం లేదని తెలిస్తే, ఆ బస్సు కూడా తీసివేయడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు:- మంత్రి సమాధానంలో ప్రయివేటు ఆపరేటర్స్ నుంచి తీసుకున్న బస్సులు కేవలం కొంతమంది నుంచి పలుకుబడి ఉన్న వారి నుంచి తీసుకున్నారని వప్పుకున్నారు.. ....

మిస్టర్ స్పీకర్:- కాంట్రాక్ట్ పిరియడ్ కంప్లీట్ కాలేదు, కాంట్రాక్ట్ పిరియడ్ కంప్లీటు కావడానికి ముందు క్యాన్సిల్ చేయడానికి వీలులేదు - You put relavent question and save the time. మీరు రెలెవెంట్ అడగండి - రిప్లయ్ ఏమి వచ్చిందో

శ్రద్ధగా వింటె సప్లిమెంటరీస్ తగ్గుతాయి. [illegible] ఎక్స్పైర్ కానిదె తీసివేయుము అన్నారు. ఆ తర్వాత కూడా డబ్బు [illegible] పెద్దాము అన్నారు. వారిని తీసుకుని క్యాన్సిల్ చేయడానికి వీలులేదు అన్నారు.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు:- అన్ఎంప్లాయిడ్ యూత్ ఉన్నారు - వారికి ఇచ్చె ప్రతిపాదన పరిశీలిస్తుందా? - క్రొత్తగా ఇచ్చేవాటి - వారికి [illegible] చెసి. అన్ఎంప్లాయిడ్ యూత్కి ఇస్తారా?

శ్రీ జి.వి. సుధాకరరావు:- నేను మొదలే చెప్పాను - ఏవో ఒక [illegible], ఒక [illegible] ఎక్కువ ఇచ్చారు అని చెప్పారు. [illegible] కూడా బ్యాంకు [illegible] నడుపుతాం [illegible] - [illegible] ప్రయి[illegible] [illegible] తరువాత - నడపాలని [illegible] ఇచ్చే అవకాశాలు పరిశీలించడం జరుగుతుంది. నడపవద్దు [illegible] తీసుకునె సమస్యే రాదు.

ఉ||9.40.| శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతానగర్):- ఈ అద్దెలు విపరీతంగా ప్రయివేటు ఓనర్స్కు చెల్లించేదానికి బదులు వీటిని కొనుగోలు చెస్తే కార్పొరేషనుకు యెంతోమేలు కలుగుతుంది అన్నది మీకు తెలుసు. మీకు తెలిసే దీనిని యింకా యెందుకు కొనసాగిస్తున్నారు అన్నది చెప్పాలి. వీటిని కొంటే కార్పొరేషనుకే లాభాలు వస్తాయి కదా, ప్రయివేటు వారికి నుంచి యీ అద్దెకు తెచ్చే విధానం కొనసాగుతుందా? స్పష్టం చేయలేదు. అందువల్ల యీ ప్రశ్న అడుగుతున్నాను.

శ్రీ జి.వి. సుధాకరరావు:- నేను స్పష్టంగా చెప్పినాను. ఆర్.టి.సి. ప్రయివేటు వారి దగ్గర బస్సులు అద్దెకు తెచ్చి నడపదలచుకోలేదు. కాని అనివార్య పరిస్థితుల లోపల డబ్బు లేక బస్సులు నడపవలసిన అవసరం ఉండి, గౌరవ సభ్యులు ప్రతి బస్సు స్టేషనుకు 4 బస్సులు యెక్కువ వేయమంటారు, వాటిని యెక్కువ చేసే పరిస్థితి మాకు లేదు, తగిన వసతులు లేని కారణంగా యిది చేయవలసి వస్తున్నదని మనవిచేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- మంత్రిగారు యిప్పుడే సెలవు యిచ్చివారు - ఆర్.టి.సి. నష్టాలలో ఉందని. ఆర్.టి.సి. వారు మోటార్ వెహికల్స్ టాక్స్ క్రింద సంవత్సరానికి యెంత చెల్లిస్తున్నారు? ఆ చెల్లించేదానిలో ఆర్.టి.సి. వారికి యెంత సహాయం చేస్తున్నారు ప్రభుత్వం వారు?

శ్రీ జి.వి. సుధాకరరావు:- ఆ విషయం యీ ప్రశ్నలో లేదు. అయినప్పటికీ కూడా మనవిచేయాలి. ప్రయివేటు బస్సులకు యెంత చెల్లించాలో అంత చెల్లిస్తూనే ఉన్నాము. సంవత్సరానికి మోటార్ వెహికిల్స్ టాక్స్ క్రింద రూ. 72 కోట్లు

చెల్లించడం జరుగుతోంది. ఆ విషయంలో ప్రభుత్వాన్ని అడగడం కూడా జరిగింది. ఆర్.టి.సి. బస్సులు మన ప్రయాణీకుల సదుపాయం కొరకు ఒక సోషల్ పాలసీ క్రింద ఉంది కాబట్టి దయచేసి యీ మోటార్ వెహికిల్స్ టాక్స్ తగ్గించండి లేకపోతే మాకు సబ్సిడీ యివ్వండి అంటే అది లేదు, యిది లేదు. బస్సులు పెంచవద్దు, మీకు పైసలు యివ్వము అంటారు. ఒకవైపు అక్కడ బస్సులు పెంచండి అని డెమానస్ట్రేషన్ చేయడం యీ యిబ్బందులలో పడి నేను బాధపడుతున్నాను. కొంతమంది రేటు పెంచవద్దు అంటారు, కొన్ని చోట్ల బస్సు స్టాపలలో క్రొత్తబస్సులు కావాలని అంటారు. రెండవది రూ. 72 కోట్లు టైము చెల్లిస్తూ ఉంటే సగం డబ్బు అయినా మాకు మినహాయించండి అంటే చట్ట విరుద్ధం యివ్వడానికి వీలులేదని అంటారు. ఏమి చేయాలో నాకు తోచడం లేదు.

శ్రీ డి. శివరామరాజు:- మీ రిచ్చిన టేబుల్ ఫారమ్‌లో డీలక్స్ బస్సులు 126 అని చూపించి దీనికి చెల్లించే లెక్కలలో 127 అని, అట్లాగే లగ్జరీ బస్సులు 26 అని చూపించి దీనికి చెల్లించే లెక్కలలో 27 అని చూపించినారు. వారికి రూ. 1338 లక్షలు అద్దె పే చేస్తున్నాము. అంతచేస్తే కూడా మనకు రూ. 285.88 లక్షలు లాభం వస్తున్నది. ప్రయివేటు వారు కొనుక్కుంటే బ్యాంక్స్ లోన్స్ యిస్తున్నాయి. ఆ ప్రకారం యీ మొత్తం 152 బస్సులు అవసరం అయితే యీ బ్యాంక్స్ దగ్గర లోన్ తీసుకుని కొంటే ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కి యీ రూ. 1338 లక్షలు మిగిలి లాభం కాబట్టి ఆ విధంగా లోన్ బేసిస్‌మీద వీటిని కొనడానికి ప్రయత్నం చేస్తారా?

Mr. Speaker:- The Minister has answered sufficiently. He said "Let the R.T.C. purchase the private buses."

శ్రీ జి.వి. సుధాకరరావు:- అంకెలలో పొరబాటు జరిగిందని చెబుతున్నాను. ఒకటి మొదట్లో ఎక్కువ ఉంది. ఆ ఒకటి తగ్గించడం జరిగింది. కాబట్టి దీనితో పొరబాటు జరిగింది.

Mr. Speaker:- You can answer that later on. His question is whether you are considering to purchase 150 buses on hire purchase taking loans from the banks. You confine to the question.

శ్రీ జి.వి. సుధాకరరావు:- అది కూడా మేము ఆలోచిస్తున్నాము. కాని యింత వరకు యే ఫైనాన్స్ యినిస్టిట్యూషన్స్ యిటువంటి దానికి సమ్మతించలేదు. మాకు తగిన ప్రోత్సాహం లేదు.

రష్యా నుండి కొనుగోలు చేసిన బోటులు ఉపయోగించుట

*690-ఓ-సర్వశ్రీ జి.యస్.యస్.శివాజి (సోంపేట), వి మాధవరెడ్డి (భువనగిరి), కె. యర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం):- కార్మిక మరియు ఉపాధికల్పన శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రష్యా నుండి కొనుగోలు చేసిన బోటును ఉపయోగించుచున్నారా ;

(ఆ) అయినచో, ఆ బోటును ఏ ప్రదేశములో వాడుచున్నారు ;

(ఇ) దాని మీద సంవత్సరమునకు అగు ఖర్చు ఎంత

(ఈ) దాని నుండి సంవత్సరమునకు వచ్చు రాబడి యెంత ?

కార్మిక, ఉపాధికల్పన, పర్యాటక శాఖమంత్రి (శ్రీ జె. చిత్తరంజన్‌దాస్):- (అ) అవునండి.

(ఆ) నాగార్జునసాగరు వద్ద వాడుతున్నారు.

(ఇ) 1984-85 సంవత్సరంలో రూ 83,000/-లు, 1985-86 సంవత్సరంలో రూ 47,000/-లు, 1986-87 సంవత్సరంలో రూ 40,000/-లు, 1987-88 సంవత్సరంలో రూ 90,000/-లు, 1988-89 సంవత్సరంలో రూ 90,000/-లు ఖర్చు అయినది.

(ఈ) 1984-85 సంవత్సరంలో రూ 2.21 లక్షలు 1985-86 సంవత్సరంలో రూ 0.42 లక్షలు 1986-87 సంవత్సరంలో రూ 0.49 లక్షలు 1987-88 సంవత్సరంలో రూ 1.25 లక్షలు 1988-89 సంవత్సరంలో రూ 5.06 లక్షలు ఆదాయం వచ్చింది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- ఆ జరియా బోటుకు ప్రభుత్వం యెంత డబ్బు వెచ్చించింది? అక్కడ పరిస్థితులు కొన్ని సంవత్సరాలు అనుకూలంగా లేనందున దానిని నాగార్జునసాగర్ వద్ద తిప్పని మాట వాస్తవమేనా? 1987-88 సంవత్సరంలో రూ. 25,000 ఆదాయం వస్తే 1988-89 లో రూ. 5 లక్షల 6 వేలు లు ఆదాయం వచ్చింది. దీనికి చాలా తేడా కనపడుతోంది. ఇంతకు ముందు రూ. 42 వేలు వచ్చింది. యింత తేడా రావడానికి కారణం యేమిటి?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- ఈ బోటుకు రూ. 59 లక్షల 39 వేలు అయింది. 1985 ఫిబ్రవరి వరకు నాగార్జునసాగర్ శ్రీశైలం మధ్య దీనిని నడిపినారు. అయితే అక్కడ యాత్రికులు తక్కువగా రావడంవల్ల ఆదాయం సరిగా లేకపోవడం వల్ల అది జరిగింది. బోటుకు కూడా మరమత్తు వచ్చింది. నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలంకు

పోయేటటువంటి బోటును ప్రయాణం చేయడానికి ఆ వాటర్ లెవెల్ కూడా తక్కువ ఉండడం వల్ల కూడా అది పోలేకపోయింది. దాని తర్వాత అంటే 1985 తర్వాత నాగార్జున కొండకే బోటు నడపడం జరిగింది. ఇప్పుడు యాత్రికులు యెక్కువగా వస్తున్నారు. అప్పుడు లాభాలు తగ్గిపోయాయి. యిప్పుడు లాభాలు వస్తున్నాయి.

## Restoration of Lands to the Tribals

330—

061-ఓ- Sarvasri P. Indra Reddy, Y. Ramakrishnudu (Tuni) and Baddam bal Reddy:- Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether there is any proposal to restore the lands to the tribals in the possession of non-tribals in tribal Areas ; and

(b) if so, the steps proposed to be taken in this regard?

Minister for Social Welfare (Dr. J. Geetha Reddy) a) Yes Sir.

b) By implementing the A.P. Scheduled Areas Land Transfer Regulation, 1959 as amended from time to time effectively and also by plugging the loopholes in the Regulation, if any.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఈ నోటిఫైడ్ గ్రామాలలో, ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనుల పొలాలను గిరిజనేతరులు యెన్ని ఎకరాలు కబ్జా చేయడం జరిగింది. ఆ విధంగా కబ్జాలోకి తీసుకున్నటువంటి వ్యక్తులు యెవరు? ఎ.పి. షెడ్యూల్డు యేరియాస్ లాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్, 1959 చట్ట ప్రకారం దీనిని ఎఫెక్టివ్‌గా అమలు చేసి గిరిజనుల దగ్గర నుంచి గిరిజనేతరులు స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి గిరిజనులకు యిప్పించడానికి యీ ప్రభుత్వం యెటువంటి చర్య తీసుకుంటుంది? అదేవిధంగా గత ప్రభుత్వం ట్రయిబల్ అడ్వయిజరీ కౌన్సిల్‌ను నిర్మాణం చేయడం జరిగింది. ఇటువంటి సమస్యలు పరిష్కారం చేయడానికి మినిష్టరుగారు చైర్మన్‌గాను, ట్రయిబల్ వెల్‌ఫేర్ లెజిస్లేటర్స్ సభ్యులుగా ఉండి యీ ట్రయిబల్ అడ్వయిజరీ కౌన్సిల్‌కు నిర్మాణం చేయడానికి యే చర్యలు తీసుకుంటుంది మంత్రిగారు చెప్పాలి.

డా. జె. గీతారెడ్డి:- ది ప్రోగ్రెస్ ఆఫ్ యింప్లిమెంటేషన్ బ్రేకప్ అంతా నా దగ్గర ఉంది. నేను వివరాలు వారికి పంపించమంటే పంపిస్తాను.

- మిస్టర్ స్పీకర్:- ఆ కాపీ వారికి పంపించండి.

డా. జె. గీతారెడ్డి:- కాపీ పంపిసాను.

ఉ|| 9.50.| Sri K. Prabhakara Rao :- Sir, since 1959, what are the lacunas that have been identified by the Government? What are the steps taken as on to-day to rectify them? Will the Minister appraise them? Because, we are going to ground a project of Rs. 65 Cr. tomorrow morning.

మిస్టర్ స్పీకర్:- తమరికి, ఇంద్రారెడ్డి గారికి స్టేటుమెంటు కాపీ యిస్తున్నారు.

Sri K. Prabhakar Rao:- Sir, to-day is the last day. if information is available, let him. ...

Mr. Speaker:- Please pass on the information to him also. తక్షణమే కాపీలు యివ్వండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- వారి దగ్గరనున్నటువంటి ఇన్ఫర్మేషను చెప్పమనండి.

Mr. Speaker:- It is a lengthy subject. Written information will be passed on to you.

తమిళనాడు రాష్ట్ర వ్యాపారస్థులు ముడి చర్మాలను కొనుగోలు చేయుట

331—

*1702-ర్వశ్రీ పి. నాగేశ్వరరావు, వి. నారాయణరావు, కె. ఓక్షం, మహమ్మద్ రజబ్ అలీ, జి.యాదగిరిరెడ్డి:- మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఆంధ్రప్రదేశ్‌లో అధిక మొత్తంలో లభ్యమవుతున్న ముడి చర్మాలను పొరుగు రాష్ట్రమైన తమిళనాడు వ్యాపారస్థులు తక్కువ ధరకు కొని, కర వేసిన తరువాత వాటిని విదేశాలకు ఎగుమతి చేసి అధిక మొత్తాలను గడించుచున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, వివిధ నిపుణుల సంఘాలు సిఫారసు చేసినట్లుగా ముడి చర్మాలను లిడ్‌క్యాప్ వారే కొనుగోలు చేయుటకు తీసికొన్న చర్యలేమి?

మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, సెకండరీ విద్య, లిడ్‌క్యాప్ శాఖా మంత్రిణి (శ్రీమతి పి. శమంతకమణి):- (అ) అవునండీ, రాష్ట్రంలో చెప్పుకోదగిన మొత్తంలో ముడి తోళ్ళను తమిళనాడు వ్యాపారస్తులు కొనడం జరుగుతున్నది.

(ఆ) ప్రతి సంవత్సరం ముడితోళ్ళను లిడ్‌క్యాప్‌కూడా కొనడం జరుగుతూ ఉంది. గత సంవత్సరం రూ. 27,07,050/-ల విలువ గల ముడి తోళ్ళను కొనడం జరిగింది.

శ్రీ సెహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- తక్కువ ధరకు తమిళనాడు వ్యాపారస్తులు తోళ్లను కొంటున్నారు. లిడ్‌క్యాప్ ఏ ధరకు కొంటున్నది? తమిళనాడులో ఏ ధరకు కొంటున్నారు? వీటి వివరాలు మంత్రి గారు తెలపాలని కోరుతున్నాను. క్వాలిటీని మెయిన్‌టెయిన్ చేయడానికి పరిశ్రమ స్థాపించడానికి ప్రభుత్వం ఆలోచనలో ఉందా? చర్మ వ్యాపారస్థులకు కనీస ధర నిర్ణయించేందుకు రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయము తీసుకుంటుందా?

శ్రీమతి పి. శమంతకమణి:- రెండు రాష్ట్రాలలో కొనుగోలు ధరను గురించి సభ్యులు అడిగారు. మన రాష్ట్రానికి సంబంధించి లిడ్‌కేప్ వివిధ పట్టణాలలో ముడి సరుకు సేకరణలో మద్యదలారీలు లేకుండా వారికి లభ్యమయ్యేటట్లు ధర నిర్దుష్టంగా ఉండేటట్లు చూస్తున్నాము. దక్కన్ లెదరు లిమిటెడ్, అవంతి లెదర్ లిమిటెడ్. రెండూ జాయింటుగా పెట్టడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక సహకార సంస్థ లిడ్‌క్యాప్ సలహా మేరకు సహాయం అందచేయడం జరుగుతున్నది. చర్మ అభివృద్ధి సంస్థను ఈ సంవత్సరం బాగా కృషి చేయవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ మహ్మద్ రజబ్‌అలి:- తోళ్లను వారు కొనకుండా మన రాష్ట్రంలోని వారికే ప్రయారిటీ యివ్వండి. అంటే అవునండి అన్నారు. మన రాష్ట్రంలోనే మన వారే కొనుక్కొని లాభాలు పొందేదానికి ప్రభుత్వము పాలసీ ఎందుకు ఎడాప్ట్ చేయకూడదు?

శ్రీమతి పి. శమంతకమణి:- గౌరవ సభ్యులు చెప్పినది నిజమే. చర్మ పరిశ్రమ అభివృద్ధి వెనుకబడడానికి కొన్ని కారణాలు - మన రాష్ట్రంలో తగినన్ని శిక్షణా సంస్థలు లేవు. తగినన్ని వసతులు లేవు. లెదరు టెక్నాలజి ఇనిస్టిట్యూట్ అయిదు సంవత్సరముల నుంచి పని చేస్తున్నది. నిపుణులైన విద్యార్థులు తమిళనాడుకు వలస పోతున్నారు. రాష్ట్రంలో ప్రయివేటు రంగములో అభివృద్ధి చెందిన టేనరీలు ఏండ్ల తరబడి ఉండడం ముఖ్యమైన విషయం. పదును చేసిన తోళ్లను ఉత్పత్తిచేసే కేంద్రాలు తగినన్ని రాష్ట్రంలో లేకపోవడం యిందుకు ప్రధాన కారణం. బూట్సు, బేగ్స్ మొదలైన పరికరాలు తయారు చేసే నిపుణులు మన రాష్ట్రంలో తగినంతమంది లేకపోవడం కూడా కారణం. ఎడ్వాన్సు యిచ్చి ఆగ్రా నుంచి తీసుకుని వచ్చినప్పటికి కొంతకాలం యిక్కడ పని తరువాత వారు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోవడం జరుగుతున్నది. ఈ కారణాల వలన చర్మ పరిశ్రమ అభివృద్ధి కుంటుపడుతున్నది.

మిస్టర్ స్పీకర్:- లిడ్ క్యాప్ నుంచి టానింగ్ ఇండ్రస్ట్రీ ఉన్నది. దానిని ఇంప్రూవ్ చేస్తున్నారా? గోల్కొండలో నడుస్తున్నది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- తక్కువ ధరకు కొంటున్నారనేది ఆమె ఒప్పుకుంటున్నది. ముడి చర్మాన్ని ఎక్కువ ధరకు కొనేటట్లు, పరిశ్రమ ఇంప్రూవ్ చేయడానికి

ప్రభుత్వానికి ఉద్దేశ్యం ఉందా అంటే - దానికి డైరెక్టు అన్సరు రావాలి. తక్కువ దరకు కొనకుండా మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? మన రాష్ట్రంలో వారు తక్కువ ధరకు కొనకుండా చర్యలు తీసుకుంటారా?

మిస్టర్ స్పీకర్:- చర్మ పరిశ్రమాభివృద్ధి విషయంలో టేనరీ యూనిట్స్ తమిళనాడులో ఎక్కువగా ఉన్నాయి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- కొత్తగా ఇండస్ట్రీ పెట్టమని కోరుతున్నాము.

శ్రీమతి. శమంతకమణి:- తప్పకుండా టేనరీలు ఏర్పాటు చేస్తాము.

మిస్టర్ స్పీకర్:- కెపాసిటీ చెప్పగలుగుతారా? మీ దగ్గర సమాచారం ఉందా?

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- ముడి సరుకులు తమిళనాడు వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనకుండా యిక్కడ టేనరీలు ఏర్పాటు చేస్తారా? దాని గురించి మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు. లిడ్ కాప్ అయినా కనీస ధర చెల్లించడానికైనా ముందుకు వస్తుందా?

మిస్టర్ స్పీకర్:- సమాధానం వచ్చింది. తమిళనాడులో సెల్లింగు మార్కెట్స్ చాలా ఉన్నాయి. అమ్మేవారు ఎక్కువగా ఉన్నారు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- నిజమే. ఈ సంవత్సరానికి 11 సెంటర్సు ఓపెన్ చేయడం జరుగుతుంది. క్వాలిటీ ఇంప్రూవ్ చేయడం విషయం చూస్తాము.

శ్రీ ఎ. జగదీష్ (గుత్తి):- యితర రాష్ట్రాలలో చర్మ అభివృద్ధి ఎక్కువగా జరుగుతున్నది. నిపుణులు కొరత తీర్చే ఉద్దేశ్యంతో కొన్ని శిక్షణ సెంటర్సు ఏర్పాటు చేయడం జరిగింది. గుంతకల్లు, హైదరాబాదులో టేనరీలు ఉన్నాయి. కాని అక్కడ మెషినరీ పెట్టి తగిన శిక్షణ యివ్వకుండా ఉన్నాయి. నిపుణులు కొరత తీర్చడానికి గురించి వాటిని ఏర్పాటు చేశారు. కాని ఆ కర్మాగారాలు నిరుపయోగంగా ఉన్నాయి. వాటిని శిక్షణ కోసము వెంటనే ప్రారంభిస్తారు. వాటిని కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినారు.

మిస్టర్ స్పీకర్:- కొత్తగా శిక్షణ యిస్తున్నారు. మద్రాసుకు వెళ్లుతున్నారు. గుంతకల్లు యూనిట్ పని చేస్తున్నది.

ఉ|| 10.00| శ్రీమతి పి. శమంతకమణి:- పని చేస్తున్నది. దాని విషయంలో ఇంకా ఎక్కువగా అభివృద్ధి చెందడానికి తగిన చర్యలు తీసుకోడానికి పరిశీలన చేస్తున్నాము.

శ్రీ ఎం. ఓంకార్:- ఇక్కడ పాయింట్ ఏమంటే, తమిళనాడు వెళ్లు అపడం కాదు. ప్రధానమైనది మన దగ్గరున్న లిడ్ క్యాప్‌ను దానిని విస్తృత పరచడానిక చర్యలు

తీసుకోవలసి వుంది. తోళ్లు కాని, వాటిని వూనటం గాని, చేయడం, మనమే ఫినిష్డ్ గుడ్స్ చేసి, ఎగుమతి చేయటం గాని, మొత్తం ఈ సంస్థనే తీసుకొనవలెనని అనేక కమిటీలు సిఫారసులు చేసినవి. ఆ కమిటీల సిఫారసు ప్రకారం, ఈ ప్రభుత్వము అమలు చేయడానికి చర్యలు తీసుకుంటుందా లేదా? అది కీలకమైంది. అంతేగాని, వారిని ఆపడం కాదు.

శ్రీమతి పి. శమంతకమణి:- కమిటీ సిఫారసులను త్వరలో పరిశీలన చేసి, చర్యలు తీసుకొంటాము.

స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు

కర్నూలు పురపాలక [illegible]

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 321- [illegible] - శ్రీ [illegible] రామభూపాల్ [illegible] (కర్నూలు)

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా? (అ) కర్నూలు మునిసిపాలిటీలో తీవ్రమైన మంచినీటి ఎద్దడి వున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, కర్నూలు మునిసిపాలిటీలో మంచినీటి సమస్యను ఎదుర్కొనడానికి రాష్ట్రప్రభుత్వం తీసుకోదలచిన దీర్ఘకాలిక చర్యలేమిటి?

(ఇ) రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలోనూ మంచినీటి సమస్యను అధిగమించడానికి ప్రభుత్వ ప్రణాళికలు ఏమిటి?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- (అ) కాదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) వివిధ మునిసిపాలిటీలలో నీటిసరఫరా పరిస్థితిని ప్రాంతీయ అధికారులు సమీక్షించారు. రాబోయే వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనడానికి ప్రతిపాదనలను రూపొందించడం జరిగింది.

శ్రీ పి. రామభూపాల్ చౌదరి.:- మంత్రిగారి సమాధానము విన్న తరువాత, ఒక శాసన సభ్యుడిగా నేను ప్రస్తావించినటువంటి, విషయం అవాస్తవమా? లేక అసలు డిపార్టుమెంటు పని చేస్తున్నదా అనేది సందేహంగా వుంది. ఇపుడున్నటువంటి పరిస్థితులలో కర్నూలు టవున్‌లో, శాసన సభ్యుడిగా కర్నూలు టవున్‌లోని వార్డుల్లోకి వెళ్లే పరిస్థితి లేదు. కర్నూలు పట్టణంలో 44 వార్డులున్నాయి. అక్కడ ప్రస్తుతం

నెలకొని వున్న పరిస్థితులను బట్టి చూస్తే, ఒక్కొక్కవార్డుకు ఒక బోర్ చొప్పున వెంటనే 44 బోర్లు వేస్తేతప్ప, ఏ పని స్టార్ట్ చేయలేము అక్కడ. 44 బోర్లు చేయడానికి వెంటనే ప్రభుత్వము ఆదేశాలు ఇస్తుందా? శాశ్వతంగా ఈ త్రాగునీటి సమస్యను తీర్చడానికి సుంకేసుల బ్యారేజి నుండి కర్నూలు పట్టణానికి పైపులైన్ ........ఏ...

Mr. Speaker:- According to him there is no scarcity.

Sri V. Rambhupal Chowdary: What can I do! There is acure scarcity.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- గౌరవ సభ్యులు ఆందోళన పడుతున్నట్లుగా అక్కడ ఏమీ లేదు. నిజంగా క్యూట్ షార్టేజి వుంటే, తప్పనిసరిగా, ప్రభుత్వము, వారు కోరినట్లుగా అక్కడ బోర్లు వేయడం జరుగుతుంది. కాని ఇప్పుడే వారు చెప్పారు. వారు చెబుతూ, అధికారులు పనిచేస్తున్నారా అని అనటం నాకు ఆశ్చర్యంగా ఉంది. నేను ఒకటే మాట చెబుతున్నాను. మీరు ఈ రోజు హిందూ పత్రికలో చూడండి

During Water Supply to Kurnool Town : Protected water supply is not likely to go worse as in last summer, according to the assessment by the Kurnool Municipality.

However, we are carefully watching the situation.

కాబట్టి అంత ఎక్యూట్ స్కేర్‌సిటీ లేదు. ఏదయినా అవసరం వస్తే, వారు కోరినట్లు, — మొన్ననే ముఖ్యమంత్రిగారు కర్నూలు జిల్లా శాసనసభ్యుల సమావేశంలో చెప్పడం జరిగింది. అవసరమయితే, అక్కడ 25 బోర్స్ వేయమని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మరల వారు, సమ్మర్‌లో చాలా వాటర్ స్కేర్ సిటీ వుంటుంది. కాబట్టి సమ్మర్ స్టోరేజి ట్యాంక్ కావాలని అన్నారు. సమ్మర్‌ట్యాంక్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. దానికి 7 కోట్ల రూపాయలు సుమారుగా ఖర్చుఅవుతుంది. వాటర్ ఎక్కువ చేయకపోయినా, సమ్మర్‌లో 2-3 నెలలు కర్నూలు మునిసిపాలిటీకి, టవున్‌కు ఎలాటి ఎక్యూట్ స్కేర్‌సిటీ రాకుండా, చూడటానికి సమ్మర్ స్టోరేజి ట్యాంక్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. సుంకేసుల బ్యారేజి గురించి అడిగారు. కాని అది, పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ ఆర్.రామయ్య (ఆదోని) :- ఆదోని మునిసిపాలిటీలో కూడా సిటీ వసతి ఏర్పాటు చేయటానికి తుంగభద్రలో లెవెల్ కెనాల్ మీద ఆధారపడడం వుంది. ఆ కెనాల్ 2 నెలలు బంద్ అయితే, దానికి ఆల్టర్‌నేట్‌గా ఆరేంజిమెంట్ లేదు. కానీ సమ్మర్‌స్టోరేజి ట్యాంక్ అవసరం మాత్రం వుంది. అది ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకుంటారా? తుంగభద్రలో లెవెల్ కెనాల్ మీద .....

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- ఆదోని విషయంలో కూడా తప్పకుండా ప్రభుత్వము చర్య తీసుకుంటుంది. సమ్మర్ స్టోరేజి ట్యాంకు విషయంలో ఆదోనిలో కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ వి.రామభూపాల్ చౌదరి :- గౌరవనీయ మంత్రిగారు ఇంటెన్సిటీ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ గురించి సరిగ్గా అర్థం చేసుకోలేదు. దురదృష్టకరం. అక్కడ వార్డ్సు లోకి వెళ్లే పరిస్థితి లేదు. కర్నూలు పట్టణానికి త్రాగునీరు వచ్చి, It all depends on Tungabhadra Project. తుంగభద్రలో ఎప్పుడు వాటర్ వుండదో, అప్పుడు కర్నూలు పట్టణానికి నీరు వుండదు. ఇప్పుడున్నటువంటి పరిస్థితి అది. గతములో చాలా ఎబ్‌నార్మల్‌గా నీటి స్కేర్‌సిటీ వచ్చినప్పుడు, గాజులదిన్నె ప్రాజెక్టు నుండి కర్నూలు పట్టణానికి నీరు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు ఆ ప్రాజెక్టులో నీరు లేదు. ప్రభుత్వము దీన్ని గుర్తించిందా? ఇప్పుడున్న పరిస్థితిలో దీన్ని ఓవర్‌కమ్ చేయడానికి కనీసం ఒక్కొక్క వార్డుకు ఒక బోర్ చొప్పున 44 బోర్లు తక్షణమే వేయవలసి వుంది. దీని విషయంలో మంత్రి గారు ఈ హౌసులో ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేకాకుండా, తుంగభద్ర బోర్డును రిక్వెస్ట్ చేసి, కర్నూలు పట్టణానికి వాటర్ సమస్యను సాల్వ్ చేయడానికి తుంగభద్రా బోర్డు ద్వారా కొంతవాటర్ రిలీజ్ చేయవలసిన అవసరం ఎంతయినా వుందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- గత సంవత్సరం కూడా అప్పుడు కొంచెము ఎక్యూట్ స్కేర్‌సిటీ త్రాగు నీటికి వున్నటువంటి మాట వాస్తవము. అప్పుడు గాజులదిన్నె ప్రాజెక్టు నుండి కూడా - కె.సి.కెనాల్ రివేర్ వచ్చినప్పుడు, 29-4-89న వాటర్ రిలీజ్ చేయడం జరిగింది. కాబట్టి, ఇప్పుడు కూడా ఏమయినా వుంటే, అంత ఎక్యూట్ స్కేర్‌సిటీ వుందని అనుకోను. ఒకవేళ వుంటే, తప్పకుండా ఆలోచన చేయడం జరుగుతుంది.

శ్రీ వి.రామభూపాల్ చౌదరి :- గత సంవత్సరం ఎక్యూట్ స్కేర్‌సిటీ వుంది కాబట్టి, గాజులదిన్నె ప్రాజెక్టు నుండి నీరు రిలీజ్ చేశారు.

Mr.Speaker : Both the statements are contradictory in each other. As per your statement there is acute shortage of water; the Minister says there is no shortage. Let there be no scarcity of water that is of prime importance.

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- నేను ఇదివరకే చెప్పాను. ముఖ్యమంత్రిగారు కర్నూలు జిల్లా శాసనసభ్యుల సమావేశంలో అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అది ఇంప్లిమెంట్ చేయడం కూడా జరుగుచున్నది. ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత, ఇంకా ఏదయినా అవసరం కలిగితే, ఈ ప్రభుత్వము తప్పకుండా పరిశీలన చేస్తుంది.

Mr.Speaker :- Questions and Answers are over. I have to make an announcement.

. ప్రకటన

సభాసమక్షములో పెట్టిన నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు,
నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు గురించి.

Mr.Speaker : I am to announce to the House that as per the proviso the Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly answers to 64 Starred Questions and 20 Un-starred Questions, not included in the lists till 30-4-1990 are placed on the Table of the House. They shall form part of the Proceedings of the House. Copies of the Answers will be sent to Members who have given notice of the said Questions.

I am also to announced to the House that such of the pending admitted SNQs will be treated as Ordinary Starred Questions and the admitted Notices under rule 74 and 304 not included in the Agenda will be sent to concerned Ministers/ Departments for furnishing replies direct to the Members, under intimation to this Secretariat.

సభాకార్యక్రమము

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈ సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు, తాడిపత్రి వ్యవహారం పైన మేము రెయిజ్ చేసినప్పుడు, అది పీస్ కమిటీద్వారా పరిష్కారము చేస్తాము, దానితో సమస్య పరిష్కారము కాకపోతే, త్రిమ్యాన్ కమిటీని, ఫ్లోర్ లీడర్సును పంపిస్తామని వారు వాగ్దానము చేశారు. అక్కడ ఏమీ పరిష్కారము కాకుండా, ఇంకా అదేవిధంగా సంఘటనలు జరుగుతూ వుంటే - 80 మంది కార్యకర్తలు ఇక్కడకు వచ్చి, ఈనాడు వారు They are agitating there. వారి విషయంలో మేము రిప్రజెంట్ చేశాము. కానీ ఇంతవరకు సమస్య పరిష్కారము కాలేదు. కనీసం మీరిచ్చిన ఆ హామీ అంటే త్రిమ్యాన్‌కమిటీని ఫ్లోర్ లీడర్స్‌ను కలిపి పంపిస్తామని అన్నారు. ఫ్యాక్ట్ ఫయిండింగ్‌గా. అక్కడ మా కార్యకర్తలపై, ఫాల్స్ కేసులు పెడుతున్నారు. ఆ సమస్య పరిష్కారానికి తమరు అవకాశం ఇవ్వాలని - ముఖ్యమంత్రిగారు ఇప్పుడు సభలో వున్నారు. కాబట్టి తమద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Speaker:- Please do not insist on 'zero hour' today, because we are having a lengthy agenda. If there is any petition, you may just mention the subject and pass on; I will receive. The Appropriation Bill and other Bills are to be passed. I want to take up discussion on Law & Order in the morning itself. Let us know from the Leader of the House. The Deputy Leader of Opposition is asking that there was an official

conciliation Debate with the Selected floor leaders to being conciliation completely. Anything to say Mr. Hon'ble Chief Minister?

ఉ.||10.10| డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, తాడిపత్రి విషయం చర్చ జరిగినప్పుడు ఫ్లోర్ లీడర్సుని పంపే బదులు కలెక్టరుతో చేయిస్తాను అని చెప్పిన మాట నిజం. చేయించి నాను. శాటిస్‌ఫ్యాక్టరీ రిపోర్టు వచ్చింది. అది కూడ నేను గౌరవనీయ సభ్యులకు చెప్పాను. మొన్న మూడు రోజుల క్రితం గౌరవనీయులు ప్రతిపక్ష నాయకులు అయిన అశోకగజపతిరాజు మళ్లీ ఒక రిప్రజెంటేషను ఇచ్చారు. అక్కడ పరిస్థితులు బాగా లేవని చెప్పి, నాకు వచ్చిన రిపోర్టు ఏమంటే బాగుందని. అటువంటప్పుడు రిపోర్టు తెప్పించుకున్న తరువాత దానిపైన చర్చ తీసుకుంటాము.

Mr. Speaker:- I too remember. The delegation met me also. Mr. Ashokagajapathi Raju represented. That representation, we have received and sent to the Department. At the same time, they met the Chief Minister. What all is narrated in that representation, the Chief Minister has asked for a Report, After receiving the Report, he will consider and there is no other go Mr. Vidyadhara Rao.

(ఇంటరప్షన్సు)

శ్రీ కె. విద్యాధర రావు:- ముఖ్యమంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాము. ఫ్లోరు లీడర్సుని పంపించండి.

మిస్టర్ స్పీకర్:- అవసరం లేదు. పాజిటివ్ జవాబు వచ్చింది. విద్యాధరరావు గారూ, చీఫ్ మినిష్టరుగారు చెప్పినది విన్నారు కదా. ఇక అక్కడ ఆగండి. దీనిని జీరో అవరుగా కన్‌వర్టు చేయకండి.

శ్రీ కె. విద్యాధర రావు:- దయచేసి త్రి మెంబరు కమిటీని పంపించండి.

మిస్టర్ స్పీకర్:- మీరు వినండి. ఫ్రెష్ రిప్రజెంటేషన్ ఏదైతే ఇచ్చినారో దానిని రిపోర్టు కొరకు పంపినాము. రిపోర్టు వచ్చిన తరువాత ఏమైనా చెబుతాము అని ముఖ్యమంత్రిగారు అన్నారు. దీనిని అక్కడే వదలడం మంచిది. సహకరించండి.

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ شہر حیدرآباد کو پینے کا پانی لانے کے تعلق سے چیف منسٹر نے وعدہ کیا تھا۔ اور اکسپرٹ کمیٹی کی رپورٹ بھی حکومت کو وصول ہو چکی ہے۔ پانی کرشنا سے یا گوداوری سے لایا جارہا ہے اسکا اعلان کرنا چاہیئے۔ شہر حیدرآباد کے ساتھ ناانصافی ہو رہی ہے۔ شہر حیدرآباد میں عید کے روز بھی پانی پینے کا نصیب نہیں ہوا۔ چیف منسٹر اعلان کریں کہ پانی کہاں سے لایا جارہا ہے۔

مسٹر اسپیکر :۔ آپ کسی بھی قسم کی ایک نوٹس دیں۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ پانی کہاں سے لارہے ہیں ہمیں تو معلوم ہونا چاہیئے یہ ایک اہم مسئلہ ہے۔

مسٹر اسپیکر :۔ اب اسمبلی کے ۳ یا ۴ دن رہ گئے ہیں کسی بھی قسم کی گڑبڑی نہیں ہونا چاہیئے۔ آپ ایک نوٹس دیں اس پر غور کرونگا۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ زیرو آور (Zero Hour) ہے۔ شہر حیدرآباد کو پینے کا پانی کہاں سے لایا جارہا ہے معلوم تو ہونا چاہیئے۔ یہ ایک بڑا اہم مسئلہ ہے۔ اسپیکر صاحب آپ بھی تو یہاں رہتے ہیں ہم بھی رہتے ہیں پھر پانی کا مسئلہ حل ہونا چاہیئے۔

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Mr. Vidyadhara Rao, please don't convert it into Zero Hour. There is Two Hour discussion on Law and Order. Please leave it there. Let us see in the Law and Order issue when it comes. Please leave it there. There is a response to your suggestion. Whenever any good response comes from the Government, you must concede there and leave it there. వెంకటేశ్వరరావు గారూ, కొద్దిగా మీరు సజెస్టు చేయండి. ముఖ్యమంత్రిగారి సమాధానం మీరు విన్నారు కదా, అది అక్కడ వదలివేయండి, ఆ రిపోర్టు వచ్చినాక అవసరంపడితే చూస్తాము అన్నారు. వీళ్లేమో కమిట్‌మెంట్ అంటున్నారు. ఏదైనా రిపోర్టు వస్తే చూస్తాము అని అన్నారు వారు. మరి ఇది పద్ధతి కాదు, మంచిది కాదు. మీరు చెప్పండి వెంకటేశ్వరరావు గారూ.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, సభ్యులయొక్క ఆందోళన ఆనాడు తీవ్రముగా ఉంటే ముఖ్యమంత్రిగారు జోక్యము చేసుకుని నేను రిపోర్టు తెప్పించుకుని చూస్తాము అన్నారు. సరే ఏదో కమిటీని వేశాము అన్నారు. పరిస్థితులు బాగా లేవు అన్నారు. నా విజ్ఞప్తి ఏమిటంటే ముఖ్యమంత్రిగారు ఈ సభకి, తరువాత దీనిని

పరిశీలించి మేము చేస్తాము, అని హామీ ఇస్తే చాలునని నా అభిప్రాయము. హామీ ఇవ్వమని నేను కోరుతున్నాను. ఫ్లోరు లీడర్స్ని పంపించడానికి ముఖ్యమంత్రిగారు హామీ ఇస్తే చాలండి. మేము కోరేది అది.

Mr. Speaker:- If you want to have repettion that is a different matter. I leave to the Hon'ble Chief Minister. If he so wants, he can.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, నేను ఇదివరకు చెప్పింది గౌరవనీయ వెంక టేశ్వరరావు గారు విననట్టుంది. సరిగా నేను అదే మాటలు చెప్పినాను. రెండు రోజులకు పూర్వము అశోకగజపతి రాజుగారు చెప్పినటువంటి సమాచారాన్ని ఇప్పుడు మీకు కూడ ఇచ్చినట్లుగా తెలుస్తూ ఉంది కనుక అది పంపించినాము, దాని రిపోర్టు వచ్చినాక తప్పకుండా తీసుకుంటాము.

ఉ.||10.20| Mr. Speaker:- I will not allow. Nothing will go on record. Let us do settled business please. I will allow any one of you to speak but not on Tadpatri. That is over.

శ్రీ కె. విద్యాధరరావు:- హౌస్లో యిచ్చిన అస్యూరెన్సూ మీరు అమలు జరపడంలేదు. తమరు కె.జి. 2 రూపాయలు బియ్యం విషయంలోనూ, బతుకమ్మ జాతర మీద డిసికషన్ పెట్టకుండా వాటిని షెల్వ్ చేస్తున్నారా లేదా?

Sri (T. Jeevan Reddy . . . Shakir and Damodar Reddy ... On their legs)

Mr. Speaker:- They are drawing my attention about the Assurances. Mr. Damodar Reddy. The Member is seeking information about the Assurance, given during the Session. బతుకమ్మ జాతర మీద డిస్కషన్కు గవర్నమెంటు రెడీగా ఉన్నా యిక్కడ సభలో డిస్కషన్కు సమయం లేదు. అయితే యీ సెషన్ను ఎక్స్టెండు చేయడానికి కూడా వీలులేదు.

శ్రీ ఎం. దామోదరరెడ్డి (కమలాపూర్):- అధ్యక్షా, మీరు మూడు రోజులనుంచి జీరో అవర్ లేదని చెప్పారు. మేము కూడా మీరు చెప్పిన ఆదేశము మేరకు ఏమీ విషయాలు లేవనెత్తలేదు. ముఖ్యమంత్రిగారు కూడా కొన్ని స్టేటుమెంట్స్ యిచ్చారు. ఇదంతా జరిగిన తరువాత బ్రతుకమ్మ జాతర విషయంలోనూ యింకా యితర విష యాలమీద చర్చకు ఎందుకు ఎలా చేస్తున్నారు? కలెక్టరుగారు, ఎస్.పి. గారు రిపోర్టు యిచ్చిన తరువాత...

శ్రీ కె. విద్యాధరరావు:- అదేమిటంటే సభ్యులు మంత్రిగారి మాదిరి మా క్వశ్చన్స్కు అన్సర్ చేస్తున్నారా? మాకు పర్మిషన్ మీరు యిచ్చారు.

శ్రీ ఎం. దామోదరరెడ్డి:- మీకు పర్మిషన్ యిచ్చారు. కాదనడంలేదు. దానిమీద ముఖ్యమంత్రిగారు వివరణ యిచ్చారు. దానిమీద కూడా యీ రూలు క్రింద విద్యాధర రావు తిరిగి దానిమీదనే మాట్లాడుతున్నారు. కాబట్టి మాకు కూడా మాట్లాడడానికి తమరు అవకాశం యివ్వాలి.

Mr. Speaker:- Two papers are laid on the Table. Is it Not? The Municipal Administration Minister is going to make a statement regarding land. I have received another notice. Secondly regarding land. I have received another notice. and statement is also laid on the Table. If I am permitted I will consider . . . the Minister is going to make a statemet Copies are circulated to you.

Sri K. Vidhyadhara Rao:- All the assurances given are not coming before the House. The privileges of the House is being violated again and again.

Mr. Speaker:- That is over please. I will not allow. Don't repeat. Plese stop at that stage. There are three statements on your Table. There are other statements laid on the Table. Out of them, the Minister for Municipal Administration is going to make a Statement on Land and Bhatkamma which is circulated to you . . . Any how there is no time. Only the Minister has to make a statement and only small clarifications.

(Interuptions)

What do you want Mr. Vidyadhara Rao? You please concise.

Sri K. Vidhyadhara Rao:- I am very concise, I am within my point right to ask. I am just 2 hours discussion on Khunta . . . We were assured on this disscussion in this House also.

Mr.Speaker:- Please put one question. I will answner them......

Mr. K.Vidhyadhara Rao:- You can't dictate sir, and every one has a right. We are requesting you .

Mr. Speaker:- I am not dictating you. Every Member is supposed to ask one thing. at one time. I have permitted to say one subject. Mention one and this is not the way.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవసభ్యులు బతుకమ్మకుంట విషయం లోపల ఆర్థిక శాఖామంత్రిగారు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో ఎస్యూరెన్సు యిచ్చామంటున్నారు. దానిని మేము ఒప్పుకుంటాము. అర్థగంట చర్చ దీనిమీద జరగడానికి నాకేమీ అభ్యంతరము లేదు.

మిస్టర్ స్పీకర్:- మనం అదర్ బిజినెస్ తీసుకుందాము.

శ్రీ కె. విద్యాధర రావు:- ఈ హౌవుస్‌లో యిచ్చిన ఎస్యూరెన్సులు ఏమీ అమలు జరగడంలేదు. ఇప్పుడు మేము ఏమి చేయాలి.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పేది వినండి. నేను తమరిని ఒక సబ్జక్ట్ మీద మాట్లాడడానికి మాత్రమే పర్మిషన్ యిచ్చాను.

శ్రీ కె. విద్యాధరరావు:- తాము యిచ్చిన హామీ ప్రకారం రెండు గంటల చర్చ ఎలా చేస్తున్నారా లేదా?

మిస్టర్ స్పీకర్:- 30వ తేదీన సెషన్‌ను పొడిగించే అవకాశము లేదు. ఈ విషయం బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో చెప్పాము. అది నిర్ణయం అయినది. ఇప్పుడు ఏ పరిస్థితులలోనూ యీ బిజినెస్‌ను ఎడ్జెస్ట్ చేయడానికి లేదు. రాత్రి యీ రోజు 8, 10 గంటలు కూడా కావచ్చును యీ రోజు పూర్తికావడానికి. ఇప్పుడు గవర్నమెంటు డిస్కషన్స్‌కు రెడీగా ఉన్నా మేము ఏమీ ఎడ్జెస్ట్ చేయడానికి లేదు. లా అండ్ ఆర్డర్ మీద ఉదయం డిస్కషన్ చేద్దామంటే రిప్లయి రాలేదు. ఇప్పుడు చాలా గిలిటిన్ అయిపోయినవి. దానిని డిస్కస్‌చేసే అవకాశం యివ్వండి. ఇపుడు యీ స్టేట్‌మెంటు తమకు చదువుకోవడానికి వీలుగా యిచ్చాము. తక్కినవి డిస్కస్ చేయడానికి గవర్నమెంటు ఒప్పుకున్నా, నేను ఒప్పుకోను. గవర్నమెంటు అడిగినా సిద్ధంగా లేము, మీరు అడిగినా సిద్ధంగా లేము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీ ద్వారా ఒక విజ్ఞప్తిని కన్సిడర్ చేయాలని చూస్తున్నాను. ఎందుకంటే చాలా ముఖ్యమైన అంశాలు చర్చకు పెట్టడానికి వీలులేకపోయింది. కె.జి. రెండు రూపాయలు బియ్యము మీద, బ్రతుకమ్మ జాతర, తాడిపత్రి విషయాలమీద డిస్కషన్ చేయడానికి కుదరలేదు. ఇప్పుడు మనము హార్రిబర్రీగా వీటన్నింటిని డిస్కస్ చేయలేము. వీటన్నింటిమీద డిస్కషన్ చేయడము మంచిది. లేకపోతే యీ ప్రజాస్వామ్య విలువలను డిగ్రేడ్ చేసినట్లు అవుతుంది. ఇప్పుడు తాడిపత్రి విషయం తీసుకుంటే అక్కడ టెంటులు వేసుకొని సత్యాగ్రహాలు చేస్తున్నారు. పొలిటికల్ పార్టీలవారు దానిని ఆసరాగా తీసుకొని సమస్యను జటిలం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కలెక్టరు గారివద్దనుంచి రిపోర్టులు తెప్పించిన తరువాత వీటన్నింటిమీద డిస్కషన్‌కు ఎలా చేస్తే మంచిదని నేను భావిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- నేను గవర్నమెంటు తరపునుంచి చెప్పినది విన్నాను. ముఖ్యమంత్రిగారు ఎస్.పి. రిపోర్టు మీద సంప్రదింపులు జరుపుతున్నప్పుడు మరల ఒక రిప్రజెంటేషన్ వచ్చింది. దానిమీద ఒక రిపోర్టు అడిగాము. అని మంత్రిగారు అంటున్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అయితే యిపుడు దీనిమీద డిస్కషన్ లేదంటారా?

మిస్టర్ స్పీకర్:- అది ఓపెన్‌గా ఉంది. దానిని ఎందుకు సీలు చేస్తున్నారు? అందరి ఫ్లోర్ లీడర్సుకు అది వదలిపెడితే మంచిది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ విధంగా హర్రిబర్రిగా దీనిని చేయడం మంచిది కాదు. ఇప్పుడు మన సభలో ఏమి జరుగుతుందో ఆంధ్రప్రదేశ్ ప్రజలు అంటరూ చూస్తున్నారు. ఇపుడు యీ ప్రభుత్వం డెమొక్రటిక్ వాల్యూస్‌ను ఏమీ ఖాతరు చేయడంలేదు. ఈ అప్రోప్రియేషన్ బిల్లు పాస్ చేసుకున్నా రెండు గంటల చర్చలు ఎలా చేయవలసిందిగా కోరినప్పుడు ఏమీ చేయకుండా ఉంటే ఎట్లాగు? ఇపుడు 4,5 తేదీలవరకు యీ సెషన్‌ను పొడిగిస్తే మంచిది.

మిస్టర్ స్పీకర్:- తమరు కూర్చోండి. హౌవుస్ బిజినెస్ తీసుకుంటాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నా విజ్ఞప్తి ఏమిటంటే తాడిపత్రి విషయంలో కలక్టరు రిపోర్టుకు పంపిస్తున్నారు. కాబట్టి దానిని వదిలివేయండి. కాని మిత్రుడు నాగేశ్వరరావుగారు చెప్పినట్లు యీ రేషన్ కార్డుల సప్లయి విషయంలో చాలా సీరియస్ యిస్యూగా యిది తయారు అయింది. దీనిమీద ప్రభుత్వం ఒక హామీ యిచ్చింది. ఈ రోజు లా అండ్ ఆర్డర్ డిస్కషన్ జరగడానికి టైములేదు. అటువంటప్పుడు ఒక రోజు యీ సెషన్‌ను పొడిగిస్తే వచ్చిన యిబ్బంది ఏమిటి? ఒకటి రెండు రోజులు ఆలస్యము అయినా ప్రభుత్వం దీనిమీద డిస్కషన్ పెట్టాలని కోరుతున్నారు.

ఉ.|10.30| శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- సార్, రెండు రూపాయల కిలో బియ్యం కార్డును వీడ్ ఔట్ చేయడానికి, దాని గురించి చాలా సుదీర్ఘమైన ప్రకటన సర్క్యులేట్ చేశారు. అదేవిధంగా, బతుకమ్మకుంట లాండ్సు గురించి మాకు నోటీసు ఇచ్చినప్పటికి అది ఎజెండాలో లేదు. నేను మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ప్రతి మండలం మీటింగులో, ప్రతి గ్రామంలో కొత్తకార్డులు ఇస్తామని జిల్లా కలక్టరు చెప్పడం జరిగింది. దాని ప్రకారం గ్రామాల్లో...

Mr. Speaker:- Come to the main point, whether extension of session or not.

Sri Ch. Vidyasagar Rao:- Within one second I am completing. I am not exceeding the time which you were pleased to give to other leaders.

Mr. Speaker:- Some Hon. Leaders have suggested . . .

Sri Ch. Vidyasagar Rao:- Let us not go mechanically. My request to the Hon. Speaker is, let me also apply my mind. నేను చెప్పేదిఏమిటంటే - గతంలో వేలాది మంది కొత్తరేషన్ కార్డుల గురించి దరఖాస్తులు పెట్టారు. ఫోటోలు

దిగడం, అప్లికేషన్స్ పెట్టడం జరిగింది. కొన్ని లక్షలాది అప్లికేషన్స్ ఉన్నాయి. ఇది చాలా ఇంపార్టెంటు, ఈ రేషన్‌కార్డుల గురించి డిస్కషన్ చేయడం చాలా అవసరం. బాగ్ అంబర్‌పేట్ గురించి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ విషయంలో కాంట్రాడిక్షన్ ఉన్నది. దీనికి డిస్కషన్ చాలా అవసరం. కాబట్టి, దయచేసి, ఒక రోజు యీ శాసనసభ సమావేశాలను పొడిగించి చర్చించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఈ ఆఖరురోజున చాలా ముఖ్యమైనటువంటి స్టేట్‌మెంట్స్ సభ ముందు పెట్టడం జరిగింది. ఇందులో తమరు కూడా వాగ్దానం చేశారు. వీటిపైన చర్చకు అవకాశం ఇస్తామన్నారు. ఇప్పుడు చర్చకు అవకాశం లేకుండా పోతున్నది. కావాలని ఆఖరిరోజుల్లో స్టేట్‌మెంట్స్ పెట్టి పబ్బం గడుపుకొన్నట్లుగా ఉంటుంది. ఇది మంచి పద్ధతి కాదు. తప్పకుండా సెషన్ ఎక్స్‌టెండు చేయండి. ఈరోజు వీటన్నిటిపైన చర్చించే అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب آج اسمبلی کا آخری دن ہے ۔ آپ نے خود وعدہ کیا تھا وقف بورڈ پر بحث کیلئے ایک گھنٹہ کا وقت تعین کیا گیا تھا اور شہر حیدرآباد کے پینے کے پانی کے تعلق سے کوئی تیقن نہیں دیا گیا کہ پانی کرشنا سے لایا جائیگا یا گوداوری سے لایا جائیگا اور اسی طریقہ سے ماشنار ٹیٹر کمیشن کی رپورٹیں جو دیگئی ہیں اس پر بحث کی اجازت نہیں دیگئی ۔ ان تمام مسائل پر بحث ہونا ہے ۔ اسپیکر صاحب اسمبلی کو غیر معینہ مدت تک ملتوی کرنے سے پہلے اس میٹنگ کو تین یا چار روز کیلئے اضافہ کیا جائے تاکہ ان مسائل پر بحث کرنیکا موقع ملے ۔

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో మనం విద్యారంగంలో వెనుకబడి ఉన్నామనే సంగతి మనందరికి తెలుసు. సుమారు 60 వేల మంది స్వయంగా సంతకాలు పెట్టి యీ రాష్ట్రంలో విద్యాభివృద్ధి గురించి ఉపాధ్యాయుల సంక్షేమం గురించి మొత్తం అన్ని సమస్యలు గురించి మీకు ఒక రిప్రజెంటేషన్ - రూల్సు ఆఫ్ ప్రొసీజర్, 147 ప్రకారం పంపిస్తున్నాను. దాన్ని పిటిషన్ కమిటీకి పంపించాలని, క్షుణ్ణంగా యీ రాష్ట్రంలో విద్యాభివృద్ధి గురించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషన్ సభాపతికి అందజేశారు)

శ్రీ జె. కోదండరామిరెడ్డి (నెల్లూరు):- రెండు రూపాయల కిలో బియ్యం ఈనాడు పెద్ద సమస్యగా ఉన్నది. దాని గురించి దీర్ఘంగా చర్చించి ఒక మంచి నిర్ణయం తీసుకుని పేదలకు ఉపయోగపడేటట్లుగా నిర్ణయం చేయాలి. కాబట్టి, సెషన్ను ఒక రోజు ఎక్స్‌టెండు చేసి క్షుణ్ణంగా చర్చిస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. ఓంకార్:- మొదటి విషయం ఏమిటంటే - మాకు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ మీద చర్చజరగడానికి కనీసం ఒక రోజు ఎక్స్‌టెండు రేపు చేయకున్నా

ఒక వారం 10 రోజులు అయిన తరువాత ప్రత్యేకంగా రెండు రోజులు సమావేశాన్ని పిలిచి దానికోసం కేటాయిస్తే మంచిదని సూచిస్తున్నాను. మీరు సెలవిచ్చినట్లుగా, తొందరగా ఎప్రొప్రియేషన్ బిల్లు ఆమోదించుకుని, లా అండ్ ఆర్డర్ తీసుకోవడం చాలా అవసరం.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మీకు బాగా తెలుసు. Already a programme has been fixed up from tomorrow onwards and the entire machinery has been geared up to take up that programme in a more effective manner. దాంట్లో శాసనసభ్యుల పాత్ర చాలా ఉన్నదని అందరికి తెలుసు. అందరు చెప్పుతున్నదాన్నిబట్టి, శాసనసభను యీ రోజు వాయిదా వేసినా మళ్లీ ఒకవారం రోజులు అయన తరువాత రికన్వీన్ చేసి డిస్కషన్ చేయాలంటున్నారు. ఇప్పుడు స్టేట్‌మెంటు ఇస్తాము. స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత మళ్లీ సమావేశం జరిగినప్పుడు యీ స్టేట్‌మెంటుపై అప్పుడు కావాలంటే - ఏదైనా క్వశ్చన్ ఉంటే చేసుకోవచ్చు. ఇప్పుడు, దాదాపు 31 రోజులు కంటిన్యూయస్‌గా కూర్చున్నాము. It has become a very lengthy session. We have transacted lot of business also. Certain problems did arise. I do not dispute what the Members have said, but the question of extending the session now may not be appropriate. నేను గౌరవసభ్యులకు మనివి చేస్తున్నాను ఇప్పుడు స్టేట్‌మెంటు ఇస్తారు. Let the Hon. Members go through it. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంటును చదివి మొట్టమొదట టేబుల్‌మీద పెట్టారు. తరువాత నెక్స్టు సెషన్ - we will take into consideration so many aspects and if necessary we will summon at the appropriate time.

Mr. Speaker:- You have heard the answer.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇవాళ స్టేట్‌మెంటు ఇచ్చిఎప్రోప్రియేట్ టైమ్‌లో కన్‌వీన్ చేస్తామనేది బాగులేదు. నాన్ కమిటల్ కమిట్ అయిన దానికే దిక్కులేకుండా ఉన్నది. నాన్ కమిటల్‌కు ఎప్పుడో, ఏదో చేస్తున్నామనడం భావ్యం కాదు. ముఖ్యమంత్రిగారు కార్యక్రమం చేస్తున్నారు. కాబట్టి, 4 - 5 తరువాత పెట్టండి? ప్రధానమంత్రి 3వ తేదీన వస్తున్నారు. దీన్ని 4 నుంచి 10వ తేదీలోపల 2 రోజులు కన్‌వీన్ చేయండి? డిస్కషన్ చేయండి? బాగుంటుంది. ఈ స్టేటుమెంటు ఇచ్చి, ఇప్పుడే డిస్కషన్ చేస్తామనేది బావ్యంకాదు. మీరు ఇచ్చిన ఎస్యూరెన్సులను బ్రేక్ చేస్తున్నారు. ఇది మంచి సంప్రదాయం కాదు. ఫస్టు శాసనసభలో, మొదటి బడ్జెట్ సమావేశంలో యీ విధమైన ఎస్యూరెన్స్ ఇచ్చి అది ఏదో కవ్వగంతులు లాగా దాటవేయడం, ఆఖరిరోజున మేము సిద్ధంగా ఉన్నామంటే సరైంది కాదు; భావ్యం కాదు. 4 నుంచి 10 తేదీ లోపల కన్‌వీన్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఓ. వెంకటేశ్వరరావు:- నేను రిపీట్ చేయను - ముందే మనవి చేశాను. మంత్రిగారు ఎక్స్‌టెన్షన్ చేయవద్దు అంటున్నారు. మొట్టమొదట చెప్పాను - అయ్యా, రేపు పెద్ద ప్రోగ్రామ్ ఉన్నది దాన్ని వాయిదా వేయవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ ముందుకుపోవలసిందే. వారం రోజుల తరువాత పెట్టండి. నేను స్పెసిఫిక్‌గా చెప్పాను - ఎందుకంటే, ఇది చాలా బర్నింగ్ ప్రాబ్లమ్. తప్పో ఒప్పో స్టేట్‌మెంటు చేశారు. ఎప్పుడో చూస్తాము, అనేదానికంటే, దీని మీద ప్రభుత్వం కూడా సరైన ఆలోచనలో ఉందా? లేదా? చర్చ జరగలేదు అందుకని కనీసం వారంరోజులు తరువాత ఏదో ఒక రోజు, రెండురోజులు తీసుకోవడానికి ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదు. వారం రోజుల తరువాత తీసుకుంటారా? దయచేసి ఆలోచించండి?

ఉ.||10.40|| శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, టైమ్ అండ్ ఏగయిన్ ఒక మాట చెబుతూ వచ్చాము. ఏది కూడా సభ ముందు దాచిపెట్టాలనే ప్రయత్నం లేదు. అన్నీ సభ ముందు పెట్టి అందరి సలహాలు తీసుకోవాలని ప్రయత్నాలు చేస్తూ వచ్చాము. విద్యాధరరావుగారు మాట్లాడుతూ, గవర్నమెంట్ ప్రామిస్ చేసి వెనక్కు పోతోందని అన్నారు. అది న్యాయం అయింది కాదు, సరి అయిన ఆరోపణ కాదు. మేము అంగీకరించాము చర్చకు. అందరం కలిసి జి.ఎ.సి.లో కూర్చొని టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఉన్న టైమును ఏ విధంగా వినియోగిచుకుంటున్నాము. ఏ విధంగా టైమ్ ప్రొవయిడ్ చేయుగలుగుతున్నామనేది. I will leave it to the House. I don't want to make any comments. తమరు చూడండి. ఇప్పటివరకు శాసన సభ నాలుగు మాసాల్లోని ఈ రోజుతో కలిపి 39 రోజులు సమావేశం అయింది. ఈ శాసనసభ పుట్టిన తరువాత ఎప్పుడూ కూడా యింత షార్ట్‌టైమ్‌లో యిన్ని రోజులు కూర్చున్నసందర్భం లేదు. రేపు ఒక రోజు కూర్చుంటే అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి లేదు. ఇవి యిలా చాలా కాలం సాగుతూ వుంటాయి. సమస్యలు వస్తూ వుంటాయి. చర్చించుకుంటూ వుంటాము. మీ సూచనలు వింటూ వుంటాము. ఆచరణసాధ్యం అయినంతవరకు అంగీకరిస్తూ వుంటాము. రేపటికి అయిపోతుందనుకుంటే దట్ ఈజ్ ఎ డిఫరెంట్ మ్యాటర్. రేపటి నుండి వారం రోజులు ట్రైబల్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ల్ ప్రోగ్రామ్స్ అన్నీ కూడా వారం రోజులు తీసుకున్నాము. ఆఫీసర్స్ వాటిలో నిమగ్నం అయివుంటారు. ఎవరి మటుకు వారికి డిపార్ట్‌మెంట్ వర్క్ పైల్ అప్ అయివుంది. ఒకటిన్నర నెలల శాసనసభా కార్యక్రమాల మూలంగా. మేము పైల్సు చూడలేక, సరి అయిన డెసిషన్స్ తీసుకోలేక పోతున్నాము. వారు కూడా అర్థం చేసుకొని, వెంటనే కావాలని కాకుండా, మాట పట్టుదలకు పోకుండా వుండాలని కోరుతున్నాను. ఎప్రాప్రియేట్ టైమ్‌లో గవర్నమెంట్ సభను కనివీన్ చేస్తుంది. We will come before you.

శ్రీ కె. విద్యాధరరావు:- ఎప్రాప్రియేట్ టైమ్ అంటే ఏమిటి? ఎప్పుడు కన్వీన్ చేస్తారో చెప్పమనండి.

Mr. Speaker:- There is no purpose of any discussion on this. We have categorically heard both the Ministers.

శ్రీ యం. ఓంకార్:- ముఖ్యమంత్రిగారు సభలోనే వున్నారు. వారిని చెప్పమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఎప్పుడు కన్వీన్ చేస్తారో చెప్పమనండి.

Mr. Speaker:- If you extend your cooperation, I will go to matters under Rule 304, and we can do some business. There is no purpose. Twice it is made.

శ్రీ పి. నాగేశ్వరరావు:- కన్సిడర్ చేస్తారేమో సి.యం. గారిని చెప్పమనండి.

Mr. Speaker:- You cannot compel anybody. Both the Ministers are Members of Business Advisory Committee. They have explained their difficulties.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, వారికి, నేను ఏదో తప్పించుకుంటున్నాను అనుకోవడం పొరబాటు. ఏ మినిస్టర్ ఏ పని చేయాలో అది చేయనివ్వాలి. That is the best quality of the Chief Minister. రెండు - ఈ విషయాలపైన మాట్లడడం

We are leading to a dangerous precedent. Always there will be an issue remaining. Therefore, you cannot keep the House going on indefinitely throughout the year. In fact, ఉదాహరణకు సివిల్ సప్లయ్స్ విషయం, దొంగతనంగా, చాటుగా చేసింది కాదు. ఈస్ట్ గోదావరిలో చేసింది ఆల్ పార్టీస్ ఎం.ఎల్.ఏ.లతో చేశాము. గౌరవసభ్యులకు మేము యివి తెలియచేయాలని చెప్పామేకాని ఆ విధంగా చేయవలసిన అవసరం కూడా లేకుండె. We want the House to know - even there they said a very appropriate, correct and precise interpretation - what we are doing. వాటర్ విషయం, పండుగకు నీరు కావాలన్నారు. ఆ విషయంలో రాత్రి రెండు గంటల వరకు కూర్చొని మేము క్యాబినెట్ సబ్ కమిటీలో వాటర్ సప్లయ్ విషయంలో - ఫుల్ రిపోర్టు వుండేది. - అందులో ఒక భాగం మేము తీసి రాత్రి రెండు గంటల వరకు అందరి సంతకాలు తెచ్చాక. ఈనాడు మునిసిపల్ మినిస్టర్ గారు వాటర్ విషయంలో కూడా స్టేట్ మెంట్ యిస్తున్నారు. This is not wise. It should not lead to a dangerous precedent. There are many other forums to discuss. There is a time when the Assemblies have to meet. ఇది మీ ముందర పెడతాము.

Mr. Speaker:- Even your special appeal is dismissed. No more arguments. The Hon. Chief Minister has categorically said that there is no scope for extesion of session.

Sri K. Vidyadhara Rao:- In spite of our repeated requests to the Hon. Chief Minister through you to extend the session or at least take

up whatever the Government have assured in the Business Advisory Committee and the House and to have a detailed discussion on such a massive issue like Bagh Amberpet, which even went to the dismissal of a Minister...

Mr. Speaker:- I won't allow it to go on record.

Sri K. Vidyadhara Rao:- Government should take up and give consent to whatever they have assured. They are going back on the assurance given to the House. We are expressing our regret and walking out.

(Then the Hon. Members belonging to TDP staged a walk out)

శ్రీ పి. నాగేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారు మా అపీలను వింటారని వూహించాను. I never expected this sort of reply.

డెమోక్రటిక్ వేలో డిస్కస్ చేయడానికి అవకాశం, వీలు లేకుండా స్టేట్‌మెంట్‌ను యిలా సభ ముందు పెట్టి, అన్‌డెమోక్రటిక్ వే లో బిహేవ్ చేసినందుకు వ్యతిరేకంగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. కి చెందిన గౌరవనీయ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మేము రిపీటెడ్‌గా అప్పీలు చేశాము. శాసన సభ్యులకు కూడా బాధ్యత వుంది. రోజుల తరబడి కూర్చోవాలని మేము అనలేదు. కీలకమైన ఈ సమస్యల పైన 10 రోజుల తరువాత అయినా ఒక్క రోజు సమావేశం ఈ ప్రభుత్వం పెట్టనందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఐ. (యం.) కి చెందిన గౌరవనీయ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- ముఖ్యమంత్రిగారు అన్నట్లుగా ఈ రోజు శాసనసభ చివరిరోజు. ఈరోజు ఈ విధంగా యిన్‌సిస్టు చేస్తే, అది డేంజరేస్ ప్రెసిడెంట్ అవుతుందన్నది వాస్తవం. వారితో ఏకీభవిస్తున్నాను. సర్‌ప్రయిజింగ్‌గా, బిజినెస్ అనుకున్న తరువాత ఎక్స్‌టెండ్ చేయడం సాధ్యం కాకపోవచ్చు. ఈనాడు బతకమ్మ కుంట నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తామని మంత్రిగారు ఎస్యూరెన్సు యిచ్చారు. స్టేట్‌మెంట్ కూడా వారికి పునరావాసం కల్పిస్తామని యిచ్చారు. కాని కలిగించడం లేదు. హైకోర్టు కూడా స్టేటస్‌కో యిచ్చింది. రేషన్ కార్డ్సు విషయం కానివ్వండి, మిగతా విషయాల్లో కూడా, ఎన్ని స్టేట్‌మెంట్స్ రాబోతున్నాయో సాయంత్రం లోపల. చెంగారెడ్డి గారు మంచి నీటి విషయంలో స్టేట్‌మెంటు యివ్వబోతున్నారు. ఈ స్టేట్‌మెంట్స్‌ను చివరి రోజుకాకుండా, యింతకుముందే యిచ్చివుంటే బాగుండేది. ఈ విధంగా స్టేట్‌మెంట్స్ యివ్వడం వల్ల మాకు క్లారిఫికేషన్స్ అడగడానికి గాని, చర్చకు అవకాశం గాని కల్పించనందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(భారతీయ జనతా పార్టీకి చెందిన గౌ. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ పి. నర్సిరెడ్డి:- సమావేశాల చివరి రోజున ఈ అంశాలపైన చర్చ జరుగకుండా, సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోకుండా, ప్రజల సమస్యలను పరిగణనలోనికి తీసుకోకుండా, కావాలని వుద్దేశపూర్వకంగా, ఆఖరి రోజు పెట్టినటువంటి స్టేట్ మెంట్స్ పైన వివరణ లేకుండా, చర్చ లేకుండా చేయడం అనేది సమంజసమైన పద్ధతి కాదు. మేము ఈ సమావేశం పొడిగించండని కోరడం విషయం కాదు అధ్యక్షా. ఈ స్టేట్ మెంట్స్ యింతకుముందే పెట్టవలసి వున్నది. ఎప్పుడో పెట్టి చర్చకు అవకాశం కలిగించి వుండవలసింది. ఈనాడు కావాలని చేసిన దానికి వ్యతిరేకంగా నేను వాకౌటు చేస్తున్నాను.

(జనతాదళ్ సభ్యుడు శ్రీ పి. నర్సిరెడ్డి వాకౌట్ చేశారు)

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب جیسا کہ میں نے ابھی گزارش کر چکا ہوں کہ مائناریٹیز کے مسائل اور وقف بورڈ پر ایک گھنٹہ بحث کرنے کیلئے آپ نے وعدہ کیا تھا۔ وعدہ کرنے کے باوجود بھی ہمیں وقت نہیں دیا گیا۔ روشیا اور چیف منسٹر صاحب نے کہا کہ ۳۱ دن تک اسمبلی میٹنگ چلی ہے۔ ٹھیک ہے ہمیں اس سے اختلاف نہیں ہے۔ ہمارے مسائل کو اٹھانے کا موقع نہیں دیا گیا۔ عوام اس سے بخوبی واقف ہیں۔ کم سے کم اسمبلی کو ۲ روز کیلئے اضافہ کر دیا جائے۔ شہر حیدرآباد میں پینے کا پانی نہیں مل رہا ہے۔ جبکہ عید کا دن بھی آگیا ہے۔

مسٹر اسپیکر :- سب کو جواب مل چکا ہے۔

شری محمد امان اللہ خان :- میٹنگ کیلئے ۲ یا ۳ روز کا بھی اضافہ نہیں کر رہے ہیں اسلئے ہماری پارٹی واک آوٹ کرتی ہے۔

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, జంటనగరాల మంచి నీటి సమస్య. రేషన్ కార్డ్స్, బతకమ్మ కుంట విషయంలో స్టేట్ మెంట్స్ యిచ్చారు. ఇవి చాలా ముఖ్యమైన విషయాలు. రేపే కాకపోయినా, వారం, పది రోజుల తరువాత అయినా రెండు రోజులు సమావేశాలు జరపండని అడిగాము. ఆ రకమైన సూచనకు కూడా స్పందించకుండా, నిరాకరించినందుకు నిరసన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాను.

(యం.సి.పి.ఐ. పార్టీ సభ్యులు శ్రీ యం. ఓంకార్ వాకౌట్ చేశారు)

శ్రీ యన్.వి. కృష్ణయ్య, అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- కృష్ణయ్య గారూ, వాకౌట్ చేసి యింటికి వెళ్లిపోకండి. నన్ను ఛాంబర్ లో కలవండి. నిన్న తాము మాకు దొరకలేదు. ఇంటికిపోవద్దు. నేను వారంట్ పెడతాను.

Dr. M. Channa Reddy:- I want to put the record straight. This is making an absolutely wrong statement of facts. This Assembly was to close on 26th of this month. You were kind enough in the Business Advisory Committee to extend it and all the parties and the Government have fully cooperated with you. It is wrong to say that we are running away. We have placed all the facts. Problems will be going on through out. At no time in this country, in this democratic country, we are ceased of problems. Problems will go on. If you think that you are ceased of problems, you are ceased of life. So, let us not create a wrong precedent, a dangerous precedent in the Assembly.

శ్రీ యన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, బతకమ్మకుంట విషయంలో హైకోర్టు రీసెంట్‌గా ఒక ఆర్డర్ యిచ్చింది. అక్కడ గవర్నమెంట్ కన్‌స్ట్రక్షన్ వుండకూడదు. వీరు లోపలికి పోకూడదు అని. అయినప్పటికీ యింకా గవర్నమెంట్ కన్‌స్ట్రక్షన్ చేస్తున్నది. ఈ విషయంలో చర్చ జరిపి వుంటే బాగుండేది. 3 వేల యిళ్లు, పది వేలమంది నిర్వాసితులయ్యారు. దీని విషయంలో చర్చ జరపనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

(సి.పి.ఐ. (యం.యల్) సభ్యులు శ్రీ యన్.వి. కృష్ణయ్య వాకౌట్ చేశారు)

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకవచ్చిన విషయములు:-

(1) హైదరాబాదు, చిలకలగూడకు చెందిన శ్రీమతి సుచరిత మృతిని గూర్చి.

ఉ||10.50| శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాదు):- అధ్యక్షా, ఈ నెల రెండవ తేదీన సికింద్రాబాదులోని చిలకలగూడా ప్రాంతంలో సుచరిత అనే వివాహిత వనితను ఆమె అత్తగారు, భర్త మత్తుమందు ఇచ్చి, పై అంతస్తునుండి బలవంతగా క్రిందకు తోసివేసిన సందర్భంగా ఆమె చనిపోయింది. సుచరితకు 1989లో పెళ్ళి జరిగింది. ఆ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు వరకట్న రూపంగా ఇచ్చిన డబ్బు కానీ నగలు కానీ ఇచ్చిన తరువాత, నాలుగు నెలలు అవక ముందే మళ్లీ తిరిగి సుచరిత అత్తగారు, సుచరిత తల్లి తరఫున 50 వేల రూపాయలు తీసుకరమ్మని, . డబ్బు వెంటనే తీసుకువచ్చి, తన కొడుకుకు ఇవ్వకపోతే ఇంట్లో నుంచి పంపేస్తానని చాలాసార్లు చెప్పగా, దాని మీద సుచరిత ఈ విషయం తండ్రికి చెబితే, ఒప్పుకుని ర్హూ. 50 వేలు ఏర్పాటుచేసి, ఇల్లు కట్టించడానికి ఒప్పుకున్నారు. అయినా సుచరిత

(1) హైదరాబాదు, చిలకలగూడకు చెందిన శ్రీమతి సుచరిత మృతిని గూర్చి.

అత్తగారు అమానుషంగా మత్తుమందు ఇచ్చి, పై అంతస్తు నుంచి త్రోసివేయడం వల్ల ఈ నెల 2వ తేదీన వళ్లంతా గాయాలతో చనిపోయింది. ఆమె మృత దేహాన్ని గాంధీ హాస్పటల్‌లో ఉంచిన తరువాత కనీసం ఆమె తల్లిదండ్రులకు కూడా రమ్మని చెప్పలేదు. ఆ అమ్మాయి 23 సంవత్సరాల వయసు కలది. వరకట్నం ఇవ్వలేదనే వంకతో బాధలు పెట్టి చంపినట్లు అర్థం అవుతోంది. నిందితులను అరెస్టు చేసి తగిన శిక్షవారికి విధించాలి. ఈ రకంగా వరకట్న సమస్యతో చనిపోయిన కేసులు చాలా ఉన్నాయి. వీటిపై చట్టప్రకారం గట్టి చర్యలు తీసుకునే విధంగా ఏర్పాటుచెయ్యాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని, హోం శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, స్వర్గీయ శ్రీమతి సుచరిత హైదరాబాదు లోని సీతా వరల్డ్ ట్రావెల్స్‌లో ట్రావెల్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తూ ఉండేది. ఆమె వయస్సు 24 సంవత్సరాలు. ఆమెకు శ్రీ ఎం.బి.రవీంద్రన్‌తో వివాహం జరిగింది. రవీంద్రన్ డాక్టర్ రామయ్య గారి క్లినిక్‌లో అడ్మినిస్ట్రేటివ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నారు. గడచిన సంవత్సరమే అయనతో ఆమెకు వివాహం జరిగింది. ఆమె అత్తగారు, రవీంద్రన్ తల్లి రుక్మిణీ దేవి. ఆమె సోమాజిగూడాలోని నర్సింగ్ కాలేజిలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు. వీరందరూ చిలకలగూడాలోని గిరిధర్ అపార్ట్‌మెంట్స్‌లోని మొదటి అంతస్తు ఫ్లాట్‌లో అద్దెకు ఉంటున్నారు. 2-4-90వ తేది ఉదయం 5 గంటల సమయంలో శ్రీమతి సుచరిత వారి అపార్ట్‌మెంట్స్ భవనం ముందు గల రోడ్డు మీద గాయాలతో, మూలుగుతూ పడి ఉన్నట్లు పాలవాడు రాధాకృష్ణ, రిటైర్డ్ డిఫెన్స్ ఉద్యోగి శ్రీనివాసన్ చూశారు. వివరాలు వారు ఆమెను అడిగినప్పుడు, ఆమె చెప్పిన సమాధానం మీదట వారు ఆమె అత్తగారిని, భర్తను పిలవగా వారి ద్దరూ వచ్చి, ఆమెను ఇంటిలోకి తీసుకుని వెళ్లారు. ఒక గంట తరువాత ఆమెను హాస్పటల్‌కు తీసుకొని వెళ్లారు. అప్పటికి 7 గంటలు అయింది. అప్పటికే ఆమె చనిపోయినట్లు ధృవీకరించారు. 9 గంటలకు హాస్పటల్ వారు పోలీసులకు సమాచారం పంపారు. ఆమె వంటిపై గాయాలు, పోస్టుమార్టం రిపోర్టు ప్రకారం హెమరేజ్, షాక్‌తో ఆమె మరణించినట్లు తెలిసింది. అనేక మందులు ప్రయోగించారనే దాని విషయంలో సాక్ష్యం కనుగొనడానికి భద్రపరచిన 'విసిరా'ను 12-4-90 వ తేదీన రసాయన విశ్లేషణకు పంపారు. చిలకలగూడా పోలీసుస్టేషనులో 174 వ విభాగం క్రింద నేరం నెం. 94/90 క్రింద రిజిస్టర్ చేశారు. ఎం.ఆర్.వో. మార్చురీకి వెళ్లి శవపంచాయతీ చేశారు. అదే రోజు టీం డాక్టర్ల బృందం పోస్టుమార్టం చేశారు. ఆమె శరీరం పైన గాయాలు ఎట్లా తగిలాయి అనే విషయం తెలుసుకోడానికి ఈ కేసులో ప్రత్యక్షంగా ఎటువంటి సాక్ష్యాధారాలూ లేవు. కానీ మొత్తం మీద చూస్తే

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకవచ్చిన విషయములు:

(1) హైదరాబాదు, చిలకలగూడకు చెందిన శ్రీమతి సుచరిత మృతిని గూర్చి.

ఆమె ప్రమాదవశాత్తు పడిందా, బాల్కనీ నుంచి ఆత్మహత్య చేసుకోవడానికి అని కానీ, లేకపోతే భర్త, అత్తగారు త్రోసివేశారా అనేది కానీ ఇన్వెస్టిగేషన్‌లో తేలలేదు. ఆమెను భర్త, అత్తగారు వేధించినట్లుగా దృఢమైన సాక్ష్యాధారాలు లేవు. కాస్తో, కూస్తో లైన్ అవ్ అయ్యే సర్కుంస్టాన్స్‌స్ ఉన్నాయి. పిటిషన్ పరిష్కరించే వరకూ భర్తనూ, అత్తగారినీ అరెస్టు చెయ్యరాదని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశిస్తూ హైదరాబాదు ఫస్ట్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చారు. తదుపరి రద్దు అయింది. దానిని పెండింగ్‌లో ఉంచి, తదుపరి వారిద్దరూ హైకోర్టు నుంచి యాంటిసిపేటరీ బెయిల్ కోసం ప్రయత్నం చేశారు.

The mother-in-law of the deceased is Mrs.Rukmini Devi. She is a Cancer patient. She has been undergoing treatment in Medwin Hospital. On 12-4-90 under Criminal Miscellaneous Petiton No. 554/90 anticipatory bail was granted to her. Ravindran was not granted anticipatory bail. He was arrested on 19-4-90. He was remanded to judicial custody. He has been released on bail on 26.4.90. It has been a conditional bail. Now, the crime has been registered under the altered Sections of 304 and 498 (a) of the Indian Penal Code. The matter is now under investigation. We will spare no efforts to book the culprits after we get the chain of circumstances completed and we will proceed according to the law.

Mr. Speaker:- Mr. Kodanda Reddy, anything more?

ఉ||11.00| శ్రీ ఎమ్. కోదండరెడ్డి:- మంత్రిగారు వివరాలు చెప్పారు చాలా సంతోషం. కానీ చట్టంలో ఉన్న లోపాల వల్ల ప్రాథమిక స్థాయిలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. ఈ విధంగా జరిగితే స్థానిక పోలీసు స్టేషన్స్‌లో కేసులను........

మిస్టర్ స్పీకర్:- ఈ కేసులో తృప్తి పడ్డారు కదా. దాని విషయం ఇంకేమయినా ఉంటే అడగండి. ఛార్జిషీట్ ఎప్పుడు ఫైల్ చేస్తారు? అలాంటివి ఉంటే అడగండి. జనరల్ అఫెన్స్‌స్ అవ్ వుమన్ మొన్న డిస్కషన్ అయింది. ఈ స్పెసిఫిక్ ఇన్సిడెంట్‌లో అరెస్టు చేసారా? ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నదన్నారు. ఛార్జిషీట్ ఫైల్ చేయండి అని అడిగితే అడగండి లేకపోతే లేదు.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికింద్రాబాదు):- అధ్యక్షా ..

(1) హైదరాబాదు, చిలకలగూడకు చెందిన శ్రీమతి సుచరిత మృతిని గూర్చి.

మిస్టర్ స్పీకర్:- మీ పేరు లేదు. When once I give you out of the chance it will become a precedent. Please do not insist me. I can understand your sentiment because it is an offence committed on a woman. However, ! cannot alow you. It is not a good practice. Whoever's name is there, I must call. You please sit down.

(Smt. Mary Ravindranath was on her legs and requesting the Hon'ble Speaker to give her a chance to speak)

Mr. Speaker:- Yes. Mary Ravindranah, you please speak.

శ్రీమతి మేరి రవీంద్రనాథ్:- థాంక్యూ స్పీకర్ సర్. ఈ విషయం ఫస్ట్ ఆఫ్ ఆల్ సూయసైడ్ అని చిత్రించారు. యాక్చువల్‌గా మర్డర్. మినిస్టరు గారు చెప్పినట్లు వంటి మీద గాయాలూ అవి అయ్యాయి. సుచరిత ఫస్ట్‌ఫ్లోర్ నుంచీ తోసివేయబడినట్లు తెలిసింది. అయితే రవీంద్రను అరెస్టు చేసారు. కాని మదర్ ఇన్ లా ను అరెస్టు చేయులేదు. అత్తకు యాంటిసిపేటరీ బేయిల్ ఇచ్చారన్నారు. ఆ విధంగా యాంటిసిపేటరీ బెయిల్ ఎందుకు ఇవ్వవలసి వచ్చిందని ప్రశ్నిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- కోర్టు ఇస్తుంది.

Smt. Mary Ravindranath:- She should be immediately arrested because even in the Diary of the late Sucharitha it was found that her mother-in-law was harassing her and actually she was the person behind the murder of Sucharitha. Side by side, along with the arrest of Ravindran, Mrs. Rukmini Devi should also be arrested. Sir, just now, our Hon'ble Minister said that Mrs.Rukmini Devi was admitted in the Medwin Hospital because she is suffering from Cancer. But, I came to know through the Deputy Commissioner of Police that she is not suffering from Cancer but is suffering from Heart problem as a result of a heart-attack some time back. After Sucharitha's death, she was taken to the Medwin Hospital. Every time, there is some change in her problem.

Mr. Speaker:- Do you want that the mother-in-law should also be arrested and steps taken for the cancellation of anticipatory bail? Whether the Minister wants to say anything?

(1) హైదరాబాదు, చిలకలగూడకు చెందిన శ్రీమతి సుచరిత మృతిని గూర్చి.

Smt. Mary Ravindranath:- Thank you, Sir.

Sri D.K. Samarasimha Reddy:- I quite appreciate the anxiety of the Hon'ble Member. But the point remains her is, Sir, as you are well aware and even many Members are also aware, suspicion, however, strong it may be, it cannot take the place of proof. Particularly, when a case that has to rest on total and circumstantial evidence, the chain of circumstances must be complete to bring home the guilty or the accused. Investigation is proceeding to collect whatever material is available on the record to build up or to make up the circumstances complete. We are not interested in foisting a case against anybody. We may have our own suspicion. But to make it fool-proof, the chain of circumstances has to be projected completely. For that part alone, the investigation agency has been on the job. Added to that, about the mother-in-law's issue what the Hon'ble Member has pointed out is not correct. She is a patient of Cancer and it is not a case of heart-attack. She has been undergoing treatment for Cancer. According to the present medical opinion medical death is certain.

In addition to that, the Hon'ble High Court has granted her an anticipatory bail. There have been special provisions also for the anticipatory bail as well as the bail under the amended Criminal Procedure Code.

Mr. Speaker:- Is her name there in the F.I.R.?

Sri D.K. Samarasimha Reddy:- Sir, I said that it is purely under circumstantial evidence. What the F.I.R. is she was just found to be falling there with injuries and she has been shifted.

Mr. Speaker:- According to the orignal F.I.R. it is a suicide.

Sri D.K. Samarasimha Reddy:- The father of the deceased gave a petition also that she has been harassed. Sir, if we are to look into it, that my again sought to be hit by Section 162.

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు ఆమరణ నిరాహారదీక్షను గూర్చి.

Mr. Speaker:- Leave it there.

Sri D.K. Samarasimha Reddy:- Yes, Sir.

Mr. Speaker:- The next one is 304 (2).

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు ఆమరణ నిరాహారదీక్షను గూర్చి

Mr. Speaker:- Mr. Vidyadhara Rao, can I ask the Minister to make a statement straight away and then you can ask clarifications?

Sri K. Vidyadhara Rao:- Sir, let us first speak on the subject. Later the Minister can make his statement.

Mr. Speaker:- All right. Mr. Madhava Reddy, you speak.

Sri J. Chittaranjan Das:- Sir, I have a small request. This subject is purely based on technical points. Let me first to make the statement. Later they can seek clarifications.

Mr. Speaker:- I suggested it in advance but they have not agreed. Let them say and afterwards you make the statement.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రెండు నిముషాలు సర్. మేము చెబుతాము. గత నెల 10వ తేదిన హుస్సేన్ సాగర్‌లో బుద్ధ విగ్రహం పడిపోయింది. ఒక నెలా 20 రోజులవుతున్నప్పటికీ ఈ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా, ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం పట్ల నిరసనగా ఎంతో మంది ప్రజా ప్రతినిధులు మాజీ మంత్రులూ రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. హంగర్ స్ట్రయిక్‌లో కూర్చోవడం జరిగింది. ఈ నెల 14 వతేదీ నుంచి మాజీ మంత్రి వర్యులు రాజకుమార్‌గారూ గత 6 రోజుల నుంచీ మాజీ మంత్రి వర్యులు శ్రీపతి రాజేశ్వర్‌గారూ హంగర్ స్ట్రయిక్‌లో కూర్చొన్నారు. వారి ఆరోగ్య పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉంది. అయినప్పటికీ ఈ రోజుకు కూడా ప్రభుత్వం ఈ విషయం గురించి ఎలాంటి స్టేట్‌మెంటూ, చర్యలూ తీసుకోకపోవడం చాలా విచారకరమయిన విషయం. మీకు తెలుసు నిజంగా బుద్ధుని స్టాట్యూ ప్రపంచంలోనే హైయెస్ట్. సింగిల్ స్టోన్‌తో తయారు చేసిన స్టాట్యూ.

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు ఆమరణ నిరాహారదీక్షను గూర్చి.

గత ప్రభుత్వంలో ఎన్.టి.రామారావుగారు ఈ బుద్ధ విగ్రహం గూర్చి ఎంతో శ్రద్ధ తీసుకొని ఈ బుద్ధ ప్రాజెక్టు మీద ఎప్పటికప్పుడు ఎన్నో చర్యలు తీసుకోవడం జరిగింది. అదే విధంగా అందరికీ తెలుసు. ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారు It is the brain-child of N.T. Rama Rao. అన్నట్లు ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తూ సంబంధిత అధికారులతో చర్చించి ఎంతో ఇంటరెస్టు తీసుకోవడం అలాగే రాయగిరి నుంచి 6 రోజులలో రావలసిన ఈ విగ్రహము కేవలం రెండు రోజులలో తీసుకు రావడం జరిగింది. టెండర్సు పిలిచి కాంట్రాక్టు ఏ.బి.సి. కంపెనీకి ఇచ్చింది. కాని ఈ రోజు ప్రభుత్వానికి నిజంగా ఈ బుద్ధ విగ్రహం ఎరక్టు చేసే చిత్తశుద్ధి లేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచీ ఎన్నో స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఒకసారి బుద్ధుని చూడాలంటే నాకు భయం వేస్తోంది అన్నారు. ఒకసారి ఈ విగ్రహం అమ్మితే రూ. 200 కోట్లు వస్తుంది అన్నారు. ఇది ఇక్కడ నుంచీ నాగార్జునసాగర్‌కు షిఫ్టుచేస్తే బాగుంటుంది అన్నారు.

Mr. Speaker:- Please co-operate.

ఉ.||11.10| శ్రీ ఏ. మాధవరెడ్డి:- ఈ ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టు మీద బుద్ధుని ఎరక్టుచేయడంలో చిత్త శుద్ధి లేదని చెప్పక తప్పదు. ఈ ప్రాజెక్టు విషయం వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వ అధికారులు కూడా ఎంతోమంది వచ్చి అప్రిషియేట్ చేసారు. కావలసిన ఫండ్స్ ఇస్తాము అన్నారు. ఇంటర్నేషనల్ ఫ్లయిట్స్ పోవడానికి జర్మనీకి, జపాన్‌కూ పోవడానిక వేయిస్తామన్నారు. బౌద్ధ మతాలకు సంబంధించిన దేశాలవారు కూడా ఎంతో అప్రిషియేట్ చేస్తూ లెటర్సు వ్రాసారు. ఫండ్స్ ఇస్తామన్నారు. అయినప్పటికీ ఈ ప్రభుత్వానికి బుద్ధ విగ్రహం నిలబెట్టడానికి చర్యలు తీసుకోవడానికి ఎందుకు పూనుకోవడం లేదో తెలుపవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు వివిధ రకాల స్టేట్‌మెంట్స్ యివ్వడంవల్ల ప్రజలకు అనుమానం వస్తోంది. ఒకవేళ ఈ యొక్క బుద్ధ విగ్రహాన్ని అక్కడ ఎరక్టు చేసినట్లయితే, ముఖ్యమంత్రిగారు, ఈ ప్రభుత్వం వుంటాయో, వుండవో అని ఎవరో జ్యోతిష్కుడు చెప్పారట. బుద్ధ విగ్రహం పైకి వస్తే ముఖ్యమంత్రి పదవిని కోల్పోయే పరిస్థితి వుంటుందని జ్యోతిష్కులు చెప్పినట్లుగా ప్రజలు అనుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారికి జ్యోతిష్యం పట్ల నమ్మకం వుంది కనుక ఆ విధంగా అనుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- మీ సజెషన్స్ ఏమిటో చెప్పండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ముఖ్యంగా ఎ.బి.సి. కంపెనీవారు మూడు కోట్ల 70 లక్షల రూపాయలకు యిన్స్యూరెన్సు చేయడం జరిగింది. ఆ యిన్స్యూరెన్సు

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు అమరణ నిరాహారదీక్షను గూర్చి.

డబ్బు కాజేయాలని కంపెనీ వారు చూస్తున్నందున, తగిన యిన్‌స్ట్రక్షన్స్ వారికి యివ్వవలసిన అవసరం వుంది. మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు. హైడ్రాజాక్‌ను, పని కంప్లీట్ అయ్యేంతవరకు మేము వదలిపెట్టము అని చెప్పిన ఈ మంత్రిగారు, ఈరోజు వారికి ఏవిధంగా అప్పచెప్పారు? హైడ్రాజాక్‌ను ఎందుకు వదలిపెట్టడం జరిగింది. హైడ్రాజాక్‌ను రిటర్న్ చేసే విషయంలో ముఖ్యమంత్రిగారు సంతకం చేశారు. రిటర్న్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది?

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, విగ్రహం నీటిలో పడిపోయి ఎన్నో రోజులు అయింది. సాంకేతిక కారణాలు ఏమి వున్నప్పటికీ, ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అనే బావన ప్రజల్లో ఏర్పడింది. ఎతో అపురూపమైన ఈ విగ్రహాన్ని తీసి నిలబెట్టడానికి యిన్ని రోజులు పట్టవలసిన అవసరం లేదు. త్వరగా పని చేయించి విగ్రహాన్ని నిలబెడతారా? ఇది మా వ్యవహారం కాదు అంటారా? ఏదో ఒకటి చెప్పండి. మాకు సంబంధం లేదు. ఎ.బి.సి. కంపెనీ చూసుకుంటుంది, మా కెందుకు అనే పద్ధతిలో ప్రభుత్వం వుంది. ఆనాడు ఉదయం విగ్రహాన్ని తీసుకువెళ్లడానికి చేసిన ప్రయత్నంలోనే అది కనబడుతూ వుంది. ప్రభుత్వం తరుపున ఎవరూ లేకపోవడం, కంపెనీ వారే తీసుకువెళ్లి నిలబెడతారు అనుకోవడంలోనే మీ అశ్రద్ధ, అలక్ష్యం కనబడుతున్నాయి.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, ఎవరికి యిష్టంవున్నా, లేకపోయినా, బోలెడు డబ్బు ఖర్చు చేసే ఒక విగ్రహం తయారు చేయడం జరిగింది. తరువాత అది మునిగిపోవడం జరిగింది. అది బయటకు వచ్చే అవకాశం వుందా, లేదా? ఒదులుకుంటున్నారా? తేల్చి చెప్పమనండి. నానబెట్టడం మంచిది కాదు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- అధ్యక్షా, బుద్ధ విగ్రహం హుస్సేన్‌సాగర్‌లో మునిగిపోయిన సందర్భాన్ని పురస్కరించుకొని, శాసనసభ్యులు, మాజీ మంత్రిగారు నిరాహారదీక్షకు కూర్చున్నారు. ఈ సభ ద్వారా వారిని నిరాహారదీక్షను విరమించుకోవలసిందిగా కోరుతున్నాను. ఎంతో ప్రసిద్ధి గాంచిన ఆ విగ్రహాన్ని అక్కడ నిలబెట్టడానికి ప్రయత్నం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇందుకు గాను తాము ఏమి ప్రయత్నాలు చేశారు? హుసేన్‌సాగర్ వాటర్ అల్‌రెడీ పొల్యూట్ అయి కంపు కొడుతోంది. అందువల్ల ఆ వాటర్‌ను లెట్ ఔట్ చేసి డీసిల్ట్ చేసి, ఆ విగ్రహం ఏ స్టేజిలో వుందో, బ్రేక్ అయిందా, లేదా అనేది టెక్నికల్‌గా చెప్పవలసిన అవసరం వుంది. తమద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. హైడ్రాజాక్ విషయంలో ప్రతి రోజూ డేమరేజ్ పడుతుందని మంత్రిగారు అన్నారు. ఆజాక్ అక్కడ వుందా.

లేక ఎ.బి.సి. కంపెనీ వారు తీసుకువెళ్లారా? మంత్రిగారిని సమాధానం చెప్పవలసిం దిగా కోరుతున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్:- అధ్యక్షా, స్టేట్ మెంట్ ను అల్ రెడీ సర్క్యులేట్ చేయడం జరిగింది. తమరు చదవడానికి అనుమతిస్తే స్టేట్ మెంట్ చదువుతాను. లేదా క్లుప్తంగా చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- సిగ్నెటరీస్‌కు స్టేట్ మెంట్ సర్క్యులేట్ చేయడం జరిగింది. అందువల్ల మినిష్టర్ గారిని పాయింట్స్ క్లారిఫై చేయమంటాను. మెంబర్స్ రెయిజ్ చేసిన యిష్యూస్ మీద మంత్రిగారు క్లారిఫికేషన్స్ యిస్తారు.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, అల్ రెడీ సభ్యులు కొన్ని పాయింట్స్ రెయిజ్ చేశారు కదా.

మిస్టర్ స్పీకర్:- మీరు కాపీస్ చదివి వుంటారు. అదనంగా ఏదయినా అడగవల సింది వుంటే, అడిగితే మినిష్టర్ గారు క్లారిఫై చేస్తారు.

శ్రీ యం. ఓంకార్:- సభ్యులు యింతకుముందు చెప్పిన దాంట్లో వున్న పాయిం ట్స్‌ను ముందు క్లారిఫై చేయమనండి.

మిస్టర్ స్పీకర్:- మీరు సింపుల్ గానే మాట్లాడారు కానీ తక్కిన వారు ఉపన్యా సాలు చేశారు. పాయింట్స్ అడగండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఆఖరులో అడిగింది ఏమిటంటే మూడుకోట్ల 75 లక్షల రూపాయలకు యిన్స్యూర్ చేయడం జరిగింది ఎ.బి.సి. కంపెనీ వారు. ఆ డబ్బు కాజేయాలని, విగ్రహాన్ని ఎరెక్ట్ చేయవద్దనే దురుద్దేశంతో ఆ కంపెనీ వారు వున్నారు. దాన్ని ఆపాలి. మరొకటి ఏమంటే పని పూర్తి అయ్యేవరకు హైడ్రా జాక్స్‌ను వాపస్ పంపము అని అన్నారు. కానీ ముఖ్యమంత్రిగారి ఆర్డర్ ప్రకారం వాపస్ పంపినట్లుగా చెబుతున్నారు. ఆ విషయం ఏమిటి?

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, స్పెసిఫిక్ క్వశ్చన్స్ అడిగాము. క్లారిఫికేషన్స్ యివ్వమనండి.

మిస్టర్ స్పీకర్:- మినిష్టర్ గారూ, మొదట స్టేట్ మెంట్ చదవండి.

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు అమరణ నిరహారదీక్షను గూర్చి.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- అధ్యక్షా, మునిగిపోయిన బుద్ధ విగ్రహం గురించి, దాని పర్యవసానంగా మాజీ మంత్రి శ్రీ శ్రీపతి రాజేశ్వర్ అమరణ నిరాహారదీక్ష వహించడం గురించి చర్చించడానికి ముగ్గురు గౌరవ సభ్యులు నోటీసు యిచ్చారు.

గత మార్చి 10వ తేదీన బుద్ధ విగ్రహం హుస్సేన్‌సాగర్ సరస్సులో జారి పడి పోవడం గురించి మార్చి 14వ తేదీన, ఈ సభలో ఒక వివరణ యిచ్చిన విషయం గుర్తుచేస్తున్నాను. ఈ పనిని తీసుకున్న కంట్రాక్టరు ఎ.బి.సి. ఇండియా లిమిటెడ్ వారు దీనికి పూర్తి బాధ్యత వహించారని బుద్ధ విగ్రహాన్ని మిగతా ఆస్తులను తమ స్వంత ఖర్చుపై వెలికి తీయడానికి అంగీకరించారని ఆనాడు సుష్టంచేశాను. మార్చి 15వ తేదీన వారు లిమిటెడ్ టెండర్లను పిలువగా 11 సంస్థలు టెండర్లు వేశారు. నీటి అడుగునుంచి వెలికి తీసే కార్యక్రమానికి ఉన్నత స్థాయి నైపుణ్యం అవసరం. ఈ పనికి ముందుకు వచ్చిన వేలం పాటదారుల శక్తి స్తోమతలు మదింపుచేయగల అనుభవం అటు ఎ.బి.సి. ఇండియా కంపెనీకి గాని, ఇటు మన ప్రభుత్వ సంస్థల కుగాని లేదు. అందుచేత ఈ విషయమై నౌకాదళ అధికారులతో సంప్రదించాము. నీటి అడుగునుంచి వెలికి తీయడానికి, నీటిమీద రవాణా చేయడానికి నీటి మధ్యన విగ్రహాన్ని నెలబెట్టడం వంటి పనులలో తగిన నైపుణ్యం వున్న ప్రభుత్వ సంస్థలు - 1.విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్ యార్డు, 2. భారత ప్రభుత్వ తైల, సహజ వాయువుల సంస్థ మాత్రమేనని వారు తెలిపారు. వేలందారుల శక్తిస్తోమతలను మదిం పుచేయడానికి, విగ్రహాన్ని వెలికి తీసి నిలబెట్టే విషయంలో ఎ.బి.సి. ఇండియా కంపెనీకి సలహా యిచ్చేందుకు ప్రభుత్వం ఒక నిపుణుల సంఘాన్ని నియమించారు. దానిలో ఈ క్రింది వారు వున్నారు.

| | | |
|---|---|---|
| 1. | శ్రీ ఎల్.ఆర్.కపూర్, ప్రధాన ఇంజనీర్ | కన్వీనర్ |
| 2. | శ్రీ ఎస్. శ్రీనివాసన్, జనరల్ మేనేజర్ (డిజైన్సు) హిందుస్థాన్ షిప్‌యార్డు | సభ్యుడు |
| 3. | డా. టి.ఆర్. శేషాద్రి ఆంధ్రా సిమెంటు కంపెనీ ఆపరేషనుల డైరక్టరు మరియు హిందుస్థాన్ షిప్‌యార్డు మాజీ జనరల్ మేనేజర్ | సభ్యుడు |
| 4. | ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ వారి ఒక ప్రతినిధి | సభ్యుడు |
| 5. | ఎ.బి.సి. ఇండియా లిమిటెడ్ వారి ఒక ప్రతినిధి | సభ్యుడు |
| 6. | ఓరియంటల్ ఇన్సురెన్సు, కలకత్తావారి ఒక ప్రతినిధి | సభ్యుడు |

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు అమరణ నిరహారదీక్షను గూర్చి.

గత మార్చి 24, ఏప్రిల్ 24 తేదీల మధ్య ఈ సంఘం పలుసార్లు సమావేశ మైనది. వీరు వేలందారులకు ప్రశ్నావళి పంపించి స్పష్టీకరణలు కోరారు. గాఢంగా చర్చించి చివరకు ఒక అభిప్రాయానికి వచ్చారు.

బుద్ధ విగ్రహాన్ని వెలికి తీసి నిలబెట్టడానికి 11 సంస్థలు ముందుకు వచ్చినప్పటికీ, వీరిలో ముగ్గురు మాత్రమే అర్హులుగా సంఘం భావించింది.

1. డ్యుక్ ఆఫ్ షోర్స్ లిమిటెడ్, బొంబాయి

2. మడ్‌గావ్‌కర్ సాలవర్స్, గోవా

3. రాక్ వాటర్ ఆఫ్ షోర్, బొంబాయి

పని అప్పగించే ముందు ఈ సంస్థలు కొన్ని షరతులు నెరవేర్చవలసి వుంది. నిపుణుల సంఘం తమ సిఫారసులు ఎ.బి.సి. ఇండియా వారికి తెలియజేసి, తమ నివేదిక ప్రతిని ప్రభుత్వానికి కూడా ఇచ్చారు. నిపుణుల సంఘం సిఫారసు చేసిన మూడు సంస్థలలోను ఒకరికి పని అప్పగించే ఈ విషయంలో ఒక ప్రత్యేకమైన అంశం వున్నది. వారు తమకు అప్పగించే పనిని జయప్రదంగా పూర్తి చేయలేకపోతే వారికి డబ్బు చెల్లించవలసిన అవసరం లేదు. 'నయం కాకపోతే ఫీజు లేదు' అన్న సూత్రం మీద యిది ఆధారపడింది. గతమార్చి 10వ తేదీన ఎ.బి.సి. ఇండియా వారు కనపరచిన దానికంటే యిప్పుడు ఎక్కువ శ్రద్ధ, భాధ్యత వహించే వీలు ఏర్పడింది. విగ్రహాన్ని వెలికి తీసే పని, దానిని జిబ్రాల్టర్‌రాక్ వద్దకు తీసుకొని పోవడం, రాక్‌పైన దానిని నిలబెట్టడం, ఇప్పటి నుంచి 8 - 10 నెలల వరకు పడుతుందని సంఘం ప్రభుత్వానికి తెలియజేసింది. ఎందుకంటే అర్హులుగా కనిపించిన ముగ్గురు వేలందార్లు పనిపూర్తి కావడానికి 21 వారాలు కావాలని సూచించారు. ఇన్స్యూరెన్సు కంపెనీని సంప్రదించి, ఒక సంస్థను ఎంపిక చేయడానికి ఎ.బి.సి. ఇండియా వారికి 3 వారాలు పడుతుందని సంఘం బావిస్తున్నది. పనిని పర్యవేక్షించడానికి ప్రభుత్వం నియమించిన సంఘం ఎ.బి.సి. ఇండియా వారు ఎంపిక చేసిన సంస్థ తయారు చేసిన డిజైనులను, డ్రాయింగులను ఆమోదించడానికి 4వారాలు కావాలని సంఘం అంచనా వేసింది. వర్షాలు, విద్యుచ్ఛక్తి కోతలు, తొలిదశలోని ఇతర ఇబ్బందుల వల్ల 2 లేక 3 నెలల జాప్యాలు కూడా జరగవచ్చునని సంఘం భావిస్తున్నది. ఈ దశల మూలంగా విగ్రహాన్ని పరిరక్షించి, ప్రతిష్ఠించడానికి మొత్తం సమయం 8 నుంచి 10 నెలల వరకు పట్టవచ్చును. ఎటువంటి జాప్యాలు లేకపోతే 6 లేక 7 నెలలలో పని పూర్తి కావచ్చును.

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు ఆమరణ నిరహారదీక్షను గూర్చి.

సాధ్యమయినంత శీఘ్రంగా పనిని పూర్తి చేయాలని ప్రభుత్వం ఆతృతతో ఉన్నది. కాని మనం నియమించిన ఉత్తమ నిపుణుల సలహా ప్రకారం 8 నుంచి 10 నెలల పాటు ఈ పని కొనసాగవచ్చు. ఈ కాలవ్యవధిని 6 నెలల లోపలకు తగ్గించగలిగే మార్గం ప్రభుత్వానికి కనపడటం లేదు. విగ్రహం కొన్ని నెలల పాటు నీటి అడుగున ఉన్న ఏమి చెక్కుచెదరదని స్థపతి గారైన శ్రీ గణపతి చర్చలలో ప్రభుత్వానికి హామీ ఇచ్చారు.

పరిస్థితిని సద్భావంతో అవగతం చేసుకొనవలసిందిగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఘనమైన ఈ సభద్వారా శ్రీ శ్రీపతి రాజేశ్వర్ గారికి తదితరులకు తమ నిరహార దీక్ష విరమించవలసిందిగా కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా మరొక విషయం కూడా సభకు మనవి చేస్తున్నాను. సందేహానికి ఆస్కారం లేని సముచితమైన హామీని పొందిన మీదట, హైదరాబాదు నుంచి హైడ్రాజాక్‌ను తిరిగి రవాణా చేయడానికి ఎ.బి.సి. ఇండియా కంపెనీకి ప్రభుత్వం అనుమతి యిచ్చింది. మన పర్యటన శాఖ ఎ.బి.సి. ఇండియా కంపెనీ వారికి యిచ్చే 45 రోజుల హెచ్చరికలో హైడ్రాజాక్‌ను తిరిగి హైదరాబాదుకు తెప్పించడమే ఈ హామీ. ప్రస్తుతం వెంటనే హైడ్రాజాక్‌కు మన వద్ద పని లేనందున దానికి కట్టవలసిన పెద్ద అపరాధ మొత్తాలను చెల్లించే అవసరం నుండి ఎ.బి.సి. ఇండియా కంపెనీని తప్పించడానికి మాత్రమే ఈ అనుమతి యివ్వబడింది.

ఉ. 11.20 అయితే సభ్యులు కొన్ని అనుమానాలు వ్యక్తము చేశారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని. ఏ విధంగా? బుద్ధ విగ్రహం పడిపోయినప్పటి నుండి పూర్తిగా దాని మీద కాన్‌సెంట్రేట్ చేసి ఒక కమిటీని ఏర్పాటు చేశాము. బుద్ధుడిని బయటకు తీసే కార్యక్రమం గురించి ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటున్నది. బుద్ధుడు పడిపోవడానికి మాకు ఎలాంటి సంబంధం లేదు. మేము తొందరపడి ఎవరికో అడ్డమైన కంపెనీకి యివ్వడానికి సిద్ధంగా లేము. ఒకసారి పడిపోయింది. ఆ ప్రభుత్వమే ఎ.బి.సి. కంపెనీకి యిచ్చే ముందే ఆలోచన చేయవలసి వుండెను. అది మంచి కంపెనీయా? దానికి అనుభవం వుందా అని - ఏ విధంగా యిచ్చారో మీరు ఆలోచన చేసుకోవాలి. ఈ కంపెనీకి మీరు యిచ్చారు - గత ప్రభుత్వం - బుద్ధుడు మునిగిపోయినాడు. ఆ తప్పు మాది కాదు. బుద్ధుడు మునిగిపోయిన తరువాత మీరు ప్రశ్నలు వేస్తున్నారు. మేము వింటున్నాము. కాని మా ప్రభుత్వం మాత్రము చిత్తశుద్ధితో వుంది. ఈ డబ్బు ప్రజలది, ప్రభుత్వానిది, ఈ డబ్బును సద్వినియోగపర్చాలి. అల్రెడీ మొత్తం ఖర్చు పెట్టారు. ఆ డబ్బు దుర్వినియోగం కాకుండా బుద్ధుడి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. ఏ

మాత్రము అనుమానపడవలసిన అవసరం లేదు. దానికి అన్ని చర్యలు తీసుకుంటు న్నాము. కమిటీని వేశాము. ఎ.బి.సి. కంపెనీవారు యిన్సూరెన్సువారితో మాట్లాడి ఫైనలైజ్ చేసుకోవలసిన అవసరం వుంది, మాకు సంబంధం లేదు. అది చేసిన వెంటనే ప్రభుత్వం పూర్తిగా శ్రద్ధ వహించి బుద్ధుని విగ్రహాన్ని తీసే ప్రయత్నం చేస్తుంది. సాధ్యమైనంత తొందరలో చేయాలనే వుద్దేశము ప్రభుత్వానికి వున్నప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల అయితేనేమి యితర కారణాల వల్ల అయితేనేమి 6, 7 నెలలో పూర్తి చేస్తామనే విశ్వాసం వుంది. తప్పనిసరిగా పూర్తి చేస్తాము. అయితే దీనిమీద హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారు పెద్దలు. వారి మీద సానుభూతి వుంది. మేము చర్యలు తీసుకుంటున్నాము. వచ్చే నెల రోజుల్లోనే బుద్ధుడిని బయటకు తీసే శక్తి ఏదైనా ప్రపంచములో వుందంటే మాకు అభ్యంతరం లేదు. ప్రతిపక్ష నాయకులు యీ మధ్యన చెప్పారు. ప్రపంచములో వున్న బౌద్ధ మతస్థులందరికీ విజ్ఞప్తి చేశారు వారు. వచ్చి వెంటనే బుద్ధుడిని తీయుమని - కాని ఏ ఒక్కరు కూడ వచ్చినట్లు తెలియలేదు. ఒక్కరు కూడ ముందుకు రాలేదు. మీరు అనుమానాలు పెట్టుకోకుండా దయచేసి ప్రభుత్వం చెస్తున్నటువంటి కార్యక్రమాల గురించి ఒకసారి ఆలోచన చేయండి. నమ్మకం వుంచండి. మేము మీకన్నా ఎక్కువ శ్రద్ధతో, నమ్మక ముతో, కమిట్‌మెంటుతో యీ బుద్ధ విగ్రహాన్ని తీసి జీబ్రాల్టర్ రాక్ మీద ప్రతిష్ఠించే కార్యక్రమాన్ని చేపడుతున్నాము.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ఆవేశముతో బుద్ధుడిని బయటకు తీయాలి. ఎరక్ట్ చేయాలని చెప్పేనందుకు చాలా సంతోషం. కాని వారు ఒక నిందారోపణ చేశారు. ఎ.బి.సి. కంపెనీకి గత ప్రభుత్వం యిచ్చింది. ఆ కంపెనీ యొక్క లోపాలను ఆలోచన చేయవలసింది ఆ ప్రభుత్వమే గాని యీనాడు మేము సమాధానం చెప్పవలసి వస్తుందని. వారు పరిపాలనకు వచ్చిన మూడు మాసాలకు యిది జరిగింది. ఎ.బి.సి. వారు అనర్హులు అనుకుంటే క్యాన్సల్ చేసే అవకాశం వారికి వున్నప్పటికీ కూడా వారు చేయలేదు అంటే బహుశః వారు కూడా అంగీకరించారు వారి సమర్ధతను, చాకచక్యాన్ని. వారికి ఒక ప్రశ్న వేసారు. సభలో పదే పదే అడిగారు. హైడ్రోజాక్‌ను తిరిగి తీసుకువెళ్లడానికి 18-4-90 నాడు ముఖ్య మంత్రిగారు అనుమతి యిచ్చారని తెలుస్తున్నది. అది వాస్తవమా? మరి హైడ్రోజాక్ లేకుండా ఎరక్షన్‌కు ప్రభుత్వము బాధ్యత వహిస్తుందా? రెండవది, 3.75 కోట్లు ఏదైతే ఎ.బి.సి. కంపెనీవారు యిన్సూరెన్స్ వారి నుండి క్లెయిమ్ చేస్తున్నారో, అది వారు స్వాహా చేయకుండా తగిన విధంగా ప్రభుత్వం గ్యారంటీలో పెట్టుకొని - బుద్ధ విగ్రహాన్ని బయటకు తీసి ఎరక్ట్ చేసే భాద్యత ఎ.బి.సి. కంపెనీ మీద వుంది గాబట్టే

(2) బుద్దుని విగ్రహాన్ని నిలబెట్టుటకు ఆమరణ నిరహారదీక్షను గూర్చి.

- అది ఎరక్ట్ చేసేంతవరకు - ఆ డబ్బును దానికే వుపయోగించే విధంగా ప్రభుత్వం సెక్యూరిటీ యిచ్చి బాధ్యత వహించి, తగు చర్య తీసుకుంటుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- నేను యింతకు ముందే చెప్పాను, మళ్లీ పెద్దలు అడుగుతున్నారు. విద్యాధరరావు గారు పోయినసారి ఒక ప్రశ్న అడిగారు. ఎ.బి.సి. కంపెనీ అంత మంచిగా లేకపోతే దానిని ఎందుకు క్యాన్సల్ చేయలేదని - మళ్లీ అదే ప్రశ్న అడిగారు. ఎ.బి.సి. కంపెనీకి కోటి 70 లక్షల 98 వేల రూపాయల కాంట్రాక్టు అయితే పూర్తిగా ఎరక్ట్ చేసేవరకు - ఆ ప్రభుత్వం అప్పటికే దానికి కోటి 46 లక్షల రూపాయలు చెల్లించింది. అంత డబ్బు చెల్లించిన తరువాత మళ్లీ యింకొకరికి యివ్వడానికి ఎట్లా సాధ్యం అవుతుందనేది గౌరవ సభ్యులు ఆలోచన చేయాలి. పోతే హైడ్రోజాక్ గురించి వారు అడిగారు. నిపుణుల రిపోర్టు ప్రకారము హైడ్రోజాక్‌ను మనము మూడు నెలల లోపల ఏ పరిస్థితులలోను వుపయోగించే అవకాశం లేదు. అయితే మొన్న 16వ తేదీ లోపల యీ హైడ్రోజాక్‌ను తిరిగి పంపించని పక్షములో దాదాపు 50 లక్షల పెనాల్టీ కట్టవలసి వస్తుందని ఎ.బి.సి. కంపెనీ ప్రభుత్వాన్ని కోరింది. దానినిబట్టి 45 రోజులలో తిరిగి హైడ్రోజాక్ మనకు రావాలనే ఒక నిబంధన పెట్టి, కొంత సడలించి, వారికి పంపించడం జరిగింది. ఎందుకంటే యిక్కడ దానితో మనకు పనిలేదు. ఏ మాత్రము అనుమానం లేదు, దాని అవసరం వుంటే వెంటనే వస్తుంది. పంపించేటప్పుడు మనకు అగ్రిమెంటు వుంది. 45 రోజులలో తిరిగి రావాలని. దానిగురించి ఏ మాత్రము అనుమానపడవలసిన అవసరం లేదు. అదే విధంగా యిన్సూరెన్సు కూడ వుంది. ప్రభుత్వానికి పూర్తిగా ఆ యిన్సూరెన్సు కంపెనీపైన, ఎ.బి.సి. యిప్పుడు చేస్తున్నవారి మీద పూర్తిగా అజ్మాయిషీ వుంది. మనయొక్క అనుమతితో డబ్బు తీసుకువచ్చి యిప్పుడు ఎ.బి.సి. కంపెనీ ద్వారా యిచ్చే టటువంటి సబ్ కాంట్రాక్టరు ద్వారా యిది పూర్తి చేయడానికి మేము ప్రయత్నం చేస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మేము స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేశాము. మంత్రి గారి సమాధానము కొండంత రాగం తీసి ఏదో చెప్పినట్లుగా వుంది. మూడు కోట్ల 70 లక్షలు ఎ.బి.సి. కంపెనీకి చెందకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. మేము ఖచ్చితంగా తీసుకుంటామని హామీ యివ్వండి. రెండవది, హైడ్రోజాక్, వారికి యిచ్చేప్పుడు సందేహానికి ఆస్కారం లేని సముచితమైన హామీని పొందిన మీదట, హైదరాబాదు నుంచి హైడ్రాజాక్‌ను తిరిగి రవాణా చేయడానికి ఎ.బి.సి. ఇండియా కంపెనీకి ప్రభుత్వం అనుమతి యిచ్చింది అన్నారు. ఆ సందేహానికి

అస్కారం లేని సముచితమైన హామీ అంటే ఏమి హామీ యిచ్చారో చెప్పండి. ఏ హామీ మీద వారికి యిచ్చారు. ఆ హామీ కూడ వివరంగా చెప్పండి. స్పెసిఫిక్ క్వశ్చన్‌కు స్పెసిఫిక్ ఆన్సరు యివ్వండి. సముచితమైన అంటే ఏమిటి?

శ్రీ జె. చిత్తరంజన్ దాస్:- హైడ్రాజాక్ గురించి యిప్పుడే చెప్పాను. 45 రోజులలో తిరిగి రావలసినటువంటి నిబంధన మీద వారికి యివ్వడం జరిగింది. మూడు నెలల లోపల హైడ్రాజాక్‌తో మనకు ఎలాంటి పని లేదని నిపుణులు పూర్తిగా మనకు హామీ యిచ్చిన తరువాతనే ఎ.బి.సి. కంపెనీకి పర్మిషను యివ్వడం జరిగింది. ఒకవేళ ఎ.బి.సి. కంపెనీ 16 వ తేదిలోపల దానిని పంపించకపోతే దాదాపు 50 లక్షల రూపాయల పెనాల్టీ కట్టవలసి వస్తుందని ఎ.బి.సి. కంపెనీ రిక్వెస్ట్ చేసింది. అంతే గాకుండా రోజుకు మూడు లక్షల పెనాల్టీ పడుతుంది గాబట్టి మీకు పని లేదని, మాకు అనుమతి యివ్వండి అని ఎ.బి.సి. కంపెనీ కోరితే 45 రోజులలో తిరిగి అది హైదరాబాదుకు రావాలనే నిబంధనతో పంపించడం జరిగింది.

శ్రీ ఎ. మాదవరెడ్డి:- ఇదే మంత్రిగారు యిదివరకు చెప్పారు. ఈ హైడ్రాజాక్ పోతే మళ్ళీ రాదు, యీ పని పూర్తి అయ్యేవరకు తిరిగి యివ్వము అని చెప్పారు. పేపరు స్టేటుమెంట్సు వున్నవి. అప్పుడు నమ్మకం లేదని చెప్పారు. యిప్పుడు నమ్మకం ఎట్లా కలిగింది?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- అప్పుడు వారిలాగానే మేము కూడ బయటకు తీస్తాం అనుకున్నాము. కాని నిపుణుల కమిటీ ఒక నివేదిక యిచ్చింది. దానిలో వారు చెప్పారు. మూడు నెలల లోపల మనకు ఏ మాత్రము హైడ్రాజాక్ అవసరం లేదని చెప్పారు. దానిని బట్టి ఎ.బి.సి. కంపెనీ పూర్తిగా నష్టపోకుండా ఆలోచన చేసి, వారికి కొంత రిలాక్స్ చేసి, 45 రోజులలో తిరిగి యిక్కడికి రావడానికి పంపించాము తప్ప మరొకటి కాదు. అది పంపించినంత మాత్రాన ఏ మాత్రము అనుమానపడవలసిన అవసరం లేదు. అదే విధంగా, యిన్సూరెన్స్ డబ్బు కూడ వాడుకునేప్పుడు ప్రభుత్వంతో కన్సల్ట్ చేసి వాడుకోవడం జరుగుతుంది. ఎ.బి.సి. కంపెనీవారు సబ్‌కాంట్రాక్టరును సెలక్ట్ చేయవలసిన అవసరం వుంది. ముగ్గురిని కమిటీ సెలక్ట్ చేసింది, ఎ.బి.సి. కంపెనీ యిన్స్యూరెన్సు కంపెనీతో కన్సల్ట్ చేసి ఒకరిని సెలక్ట్ చేయాలి. వారు కాంట్రాక్టు యిచ్చిన తరువాత పని మొదలు అవుతుంది. దానికి ప్రభుత్వము వారి అనుమతితో భీమా డబ్బు ఖర్చు అవుతుంది. ఈ పని పూర్తి అవుతుంది.

(2) బుద్దుని విగ్రహాన్ని నిలబెట్టుటకు అమరణ నిరహారదీక్షను గూర్చి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పాలి. బుద్ద విగ్రహాన్ని ఎన్ని నెలల లోపల వెలికి తీస్తారు? రెండవది, కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ఒకరు, క్రింద సొరంగం వేస్తే జనం అక్కడికి పోయి చూస్తారని ఒక స్టేటుమెంటు యిచ్చారు. అదేమైనా ప్రతిపాదన వుందా? ఒక సొరంగం వేస్తే జనం లోపలకు వెళ్లి బుద్ద విగ్రహాన్ని చూస్తారని కొంత మంది వ్యంగ్యంగా స్టేటుమెంటు యిచ్చారు. అటువంటి ప్రతిపాదన వుందా? ఆ బుద్ద విగ్రాహాన్ని వెలికి తీస్తారా లేదా? తీసేది వుంటే ఎప్పటిలోగా తీస్తారు?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- సొరంగంలోకి పోయే కార్యక్రమం ఏదైనా పెడితే వారిని కూడా తీసుకు వెడుతాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మీ యం.పి. జమునగారు చెప్పారు.

ఉ.11.30 శ్రీ జె.చిత్తరంజన్‌దాస్:- అధ్యక్షా, సొరంగంలో పోయే కార్యక్రమం పెడితే వారిని తీసుకొని పోతాను లోపలికి.

(నవ్వులు)

శ్రీ జి.ముద్దు కృష్ణమనాయుడు:- శ్రీమతి జమున, ఎమ్.పి.గారు స్టేట్‌మెంటు చేసారు.

శ్రీ జె.చిత్తరంజన్‌దాస్:- అధ్యక్షా, వారి స్టేట్‌మెంటుతో మాకు సంబంధం లేదు. వారికి ఒక సలహా ఇస్తున్నాను. ప్రపంచంలోని ఏ శక్తి కూడా - ఏ కంపెనీ కూడా వెంటనే దానిని బైటకు తీయలేదు. శ్రీపతి రాజేశ్వరరావుగారి అమరణ నిరాహార దీక్షను విరమింపజేయడానికి వెంటనే ఆ విగ్రహాన్ని బైటకు తీయడమనేది సాధ్యం కాదు. దీనికి ఒక ప్రోసెస్ ఉది. ఒక పని చేయవచ్చు. ఏదైనా ఒక యజ్ఞం - శివపూజ ద్వారా భేతాళుడిని ప్రత్యక్షం చేసుకుంటే వెంటనే తీసి బైట పెడతారు. అది ఒక కార్యక్రమం. భట్టివిక్రమార్కుడు భేతాళుడుని తీసినట్లు మనం ఏమైనా కార్యక్రమాలు చేస్తే తప్పకుండా చేయగలుగుతాము. కష్టపడి చేస్తూ ఉంటే ప్రభుత్వం ఏదో చేస్తున్నదని అంటే ఎలాగ? ఈ భేతాళ పూజలు చేయడం మాకు చేతకాదు. ఒకవేళ మీకు చేతనైతే చేయండి, ప్రపంచంలో బుద్దులను పిలవండి, నాకేమీ బాధలేదు.

(ఇంటరప్షను)

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు ఆమరణ నిరాహారదీక్షను గూర్చి.

శ్రీ కె.విద్యాధర రావు:- అధ్యక్షా, వారి అసమర్ధతను వ్యక్తం చేస్తూ ఈ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వానికి వ్రాయమనండి. బుద్ధుని విగ్రహం బైటకు తీయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ జె.చిత్తరంజన్ దాస్:- అధ్యక్షా, ఈ విగ్రహం తీయడానికి ఈ ప్రభుత్వం అన్ని కార్యక్రమాలు చేస్తున్నదని మేము పదేపదే చెప్పాము. ఇంకా ఎన్నిసార్లు చెబుతాము. ఎక్స్‌పర్ట్సును పిలిచాము. మీకు మొత్తం రిపోర్టు ఇచ్చాము, అది చూడమని చెప్పాము. ఇంతకన్నా ఏమి చెప్పాలి? వెంటనే బుద్ధుడిని, శ్రీపతి రాజేశ్వర రావును ఒకేసారి లేపడానికి మా దగ్గర ఏమైనా మంత్రం ఉందా?

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు:- అధ్యక్షా, మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చినప్పటికీ ఈ మంత్రిగారియొక్క సుదీర్ఘమైన ప్రకటనలో కాని వారి జవాబులో కాని ఒక విషయం స్పష్టం అవుతున్నది. వారికి ఎబిసి కంపెనీమీద నమ్మకం లేదని స్పష్టం అవుతున్నది. మంత్రిగారికి ఏబిసి కంపెనీమీద నమ్మకం లేకపోతే ఈనాడు ఈ కంపెనీ సహాయంతో తిరిగి ఈ బుద్ధుని విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేస్తామనేటటువంటి నమ్మకాన్ని ప్రజలకు ఏ విధంగా కలగజేస్తారు? గత ప్రభుత్వంలో జరిగింది మాకు సంబంధం లేదు, కొన్ని డబ్బులు ఇచ్చారు కనుక మేము విధిలేక ఆ కంపెనీచేత ఈ ట్రాన్స్‌పోర్టేషను చేయవలసి వచ్చిందనే అభిప్రాయం చెప్పారు. మీకు ఎబిసి కంపెనీమీద ఎందుకు అనుమానం వచ్చింది? అనుమానం వస్తే మీరు ఎటువంటి చర్యలు తీసుకున్నారో స్పష్టంగా చెప్పాలని కోరు తున్నాను, ఎదో స్టేట్‌మెంటు ఇచ్చి గెట్‌వర్ కావడం మంచి పద్ధతి కాదు. మీరు గత ప్రభుత్వం మీద అభాండం వేస్తున్నారు. మేము దానిని సమర్ధించడం లేదు. గత ప్రభుత్వం కాంట్రాక్టు ఎంటర్ అయింది కొన్ని డబ్బులు ఇచ్చింది కనుక విధిలేని పరిస్థితులలో మాకు నమ్మకం లేకపోయినప్పటికీ మేము ఆ కాంట్రాక్టును కొనసాగించామని చెప్పారు. మీకు ఎదుకు నమ్మకం లేదు అనే విషయం చెప్పాలి. మీకు నమ్మకం లేకపోతే ఆ ట్రాన్స్‌పోర్టేషను ఆపరేషను జరుగుతున్నప్పుడు మీరు ఎందుకు నిలబడలేదు? బుద్ధ విగ్రహం మునిగిపోయిన తరువాత మినిష్టరురుగారు అక్కడ నిలుచున్నారు తప్ప అంతకు ముందు ట్రాన్స్‌పోర్టేషను ఏ విధంగా కావాలి అనేటటువంటి ఆలోచన వారు చేయలేదు. ఈ ప్రభుత్వానికి ఆ బుద్ధ విగ్రహ ప్రతిష్ఠాపన జరగదనే అభిప్రాయం ఉంది కనుక ఆ నిర్లక్ష్యంవల్ల అనాడు ఆ బుద్ధ విగ్రహం పోయింది. ఎబిసి కంపెనీమీద వారికున్నటువంటి నమ్మకం గురించి వారు కన్విన్సు చేయాలి. అసలు అందులో బుద్ధ విగ్రహం ఉందో లేదో అనే విషయం మీరు ఎట్లాగ చెప్పగలుగుతారు? మీరు గతంలో చెప్పారు. నీటిలో ఫోటో తీయించి దాని పొజిషను ఏమిటి, ఏ విధంగా బుద్ధ విగ్రహం పడి ఉంది, అది

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు ఆమరణ నిరహారదీక్షను గూర్చి.

ఏమైనా డామేజి అయిందా లేదా అనే విషయాలు తెలుసుకుంటామని అన్నారు. అది మరచిపోయారే? మీరు ఏదో superficial స్టేట్‌మెంటు ఇస్తున్నారు. లేకపోతే మీ ఎమ్.పి., శ్రీమతి జమునగారు ఒక టన్నెల్ తీసుకొని వచ్చి ఆ టన్నెల్‌లో పోయి చూస్తే బాగుంటుందని ఒక సలహా ఇచ్చారు. ఆ సలహా మంచిదే, కాని మీరు ఏమీ లేకుండా, ఏ ఎఫర్టు లేకుండా చెబుతున్నారు. మీరు అసలు పిక్చరు తీసారా? తీస్తే బుద్ధుని విగ్రహం ఏ పొజిషనులో ఉంది. డామేజెస్ ఏమిటి? మీరు ఆ వివరాలేమీ చెప్పరే? only around ABC Company, you are giving superficial statement and trying to get away with it. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో అసలు బుద్ధ విగ్రహం ప్రతిష్ఠాపన చేస్తారనే విషయం స్పష్టంగా లేదు. ప్రభుత్వం మీద నమ్మకం లేదు. అందుచేత దీనిపైన ఒక స్పష్టమైన ప్రకటన చేయండి. మీకు వారిమీద ఏ విధంగా నమ్మకం కలిగింది, మీ అనుమానం ఎప్పుడు ఏ విధంగా తీరింది, మీకు ఏ విధంగా నమ్మకం కుదిరింది? బుద్ధ విగ్రహం ప్రతిష్ఠాపన జరుగుతుందనే విషయం మీరు స్పష్టంగా చెప్పాలి. బుద్ధ విగ్రహం ఏ పొజిషనులో పడి ఉందనే విషయం స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. దానికి డామేజెస్ అయ్యాయా? మీరు పిక్చరు తీసారా? తీస్తే పిక్చర్సు మీరు పబ్లిష్ చేయండి. బుద్ధ విగ్రహం పడి ఉన్న లొకేషను చెప్పండి. అవేమీ చెప్పకుండా మీరు స్టేట్‌మెంటు ఇస్తే బాగుండదు. కనుక ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.చిత్తరంజన్‌దాస్:- అధ్యక్షా, కెమారాస్ తెప్పించడం జరిగింది. నావీవారు వచ్చారు వేరే కంపెనీల వారు వచ్చారు. అక్కడ బురద ఎక్కువగా ఉండడంవల్ల, ఆ వాటరులో ఫిలిం రేస్ పాస్ కాలేని పరిస్థితి ఉన్నందువల్ల, అక్కడ ఫోటోలు తీసే అవకాశం లేకపోయింది. అక్కడ చాలా మురికి వాటరు ఉంది. అక్కడ బుద్ధ విగ్రహం ఉందా లేదా అనే అనుమానం వారికి ఎందుకు వచ్చింది? దాదాపు 365 టన్నులు బుద్ధ విగ్రహాన్ని ఎవరు తీసుకొనిపోతారు? దానికి అనుమాన పడవలసిన అవసరం లేదు. అది అక్కడనే ఉంది. అయితే అది విరిగిందా లేదా అన్నిది కొంత వరకు లోపలకు పోయి చూసారు, డామేజ్ కాలేదని వారు చెప్పారు. మీకు ఎబిసి కంపెనీమీద ఎదుకు అనుమానం వచ్చిందని అటున్నారు. నేను ఎప్పుడూ ఆ మాట అనలేదు. ఎబిసి కంపెనీ చెడ్డదని నేను ఎప్పుడూ అనలేదు. మీరు అంటున్నారు ప్రతిపక్ష నాయకులు అన్నారు- మీకు అనుమానం ఉంటే ఎందుకు క్యాన్సిల్ చేయ లేదని పదేపదే అన్నారు. కనుక నేను దానికి సమాధానం చెప్పాను. అది మంచి కంపెనీ కాదని నేను ఏమీ అనలేదు. ఎందుకు మార్చలేదని వారు అంటే మీరు డబ్బు ఇచ్చారు, అది ఖర్చు అయింది, వారు కార్యక్రమం మొదలు పెడుతున్నారు కనుక మేము డిస్టర్బు చేయడానికి వీలులేదని చెప్పాము. మంత్రగారు అక్కడికి

పోలేదని గౌరవనీయులైన సభ్యులు చెప్పారు. అది తప్పు, నేను కనీసం అక్కడికి 10 సార్లు పోయాను. నేను అక్కడ మీటింగు పెట్టాను. దానికి 3 రోజులముందు ముఖ్యమంత్రిగారితో ఇనాగరేషను చేయించడం జరిగింది. ప్రతిపక్ష నాయకులందరినీ ఇన్వైట్ చేయడం జరిగింది. ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరించిందని అంటే అది పొరపాటు. అదేవిధంగా ఎబిసి కంపెనీమీద నమ్మకం లేదని అన్నారు. వాటరు నుంచి బైటకు తీసే స్తోమత ఎబిసి ఎంపెనీకి కాని ప్రభుత్వ సంస్థలకు కాని లేదనే విషయం ఎక్స్‌పర్ట్సు కమీటీవారు చెప్పడం జరిగింది. దానికిగాను ఎబిసి కంపెనీవారు - మీరు ఒక సబ్ కాంట్రాక్టు ఏర్పాటుచేస్తే మేము ఒప్పుకుంటామని చెప్పారు. కనుక వారి అనుమతితో మేము వేరే సబ్ కాంట్రాక్టుకు ఇవ్వడం జరిగింది. అయితే ఎబిసి కంపెనీకి ప్రభుత్వం కాంట్రాక్టుగా ఇచ్చింది. డబ్బు ఇచ్చింది. ఎబిసి కంపెనీ మీద ఇన్స్యూరెన్సు ఉంది కనుక వారిద్వారా ఇన్స్యూరెన్సు డబ్బు రావాలి. దాని పైన ప్రభుత్వం అజమాయిషీ ఉంది. దానిద్వారానే మేము సబ్‌కాంట్రాక్టుకు డబ్బు ఇవ్వాలి. డబ్బు ఇచ్చి పని పూర్తి చేయాలి. మీరు ఏమాత్రం అనుమానం పడ కుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఈ బుద్ధుని విగ్రహం తీసి అక్కడ జిబ్రాల్టర్ రాక్‌మీద ప్రతిష్ఠాపన చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భంగా నేను గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, మంత్రిగారు కొన్ని కాంట్రడిక్టరీ స్టేట్ మెంట్సు ఇచ్చారు. ఈ సమావేశంలో ఒక ప్రశ్నను అన్సరుచేస్తూ 3 మాసాలలో బుద్ధుని విగ్రహం బైటకు తీస్తామని చెప్పారు. ఇప్పుడు నియర్లీ 8 టు 10 మంత్స్ అంటున్నారు. ఇందులో ఏది కరెక్టు? ఎందుకంటే బుద్ధ విగ్రహం మునిగిపోయిన పుడు ఏ పరిస్థితులలోనూ హైడ్రోజాక్‌ను తీసుకొని వెళ్లడానికి ఎలా చేయము అని మంత్రి గారు ఒక ప్రెస్ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. మంత్రిగారు చాలా ఫరంగా ఉన్నారని అనుకున్నాము. ఇప్పుడు రీకన్సిడర్‌చేసి - హైడ్రోజాక్ ఎందుకు వెనుకకు ఇవ్వవలసి వచ్చింది.? ఇప్పుడు ఎక్స్‌పర్ట్సు కమీటీవారు 11 ఫరమ్సులో 3 ఫరమ్సును సెలక్టు చేసారు కదా. ఈ మూడు ఫరమ్సు మీద గవర్నమెంటుకు ఎంతవరకు అజమాయిషీ ఉంటుంది. పేమెంటు ఇవ్వవలసింది ఎబిసి కంపెనీ కనుక గవర్నమెం టుకు డైరెక్టుగా ఈ మూడు ఫరమ్సు మీద ఏ కంట్రోలు ఉంటుంది? లేకపోతే ఎబిసి కంపెనీకి కంట్రోలు ఉంటుందా? ఇవన్నీ చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఏదైనా అటువంటి శక్తి ఉంటే చేయించగలుగుతామని అంటున్నారు. I disagree with the Minister's statement. ఇంత మోడరన్ టెక్నికల్ నోహో ఉన్నటువంటి ఈ ప్రపంచంలో గ్లోబల్ టెండర్లు

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు అమరణ నిరహారదీక్షను గూర్చి.

మనం ఒకవేళ ఇన్‌వైట్ చేసి ఉంటే అది 24 గంటల జాబ్ అనుకుంటాను. టెక్నికల్ నోహౌకు ఈ ప్రపంచంలో కొదువలేదు. The only problem is we could not tackle the issue in a proper sense. అన్నిది మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈనాడు స్కానింగుద్వారా ఎన్నో తెలియని విషయాలు తెలుసుకునే మోడరన్ సైన్సు ఉన్న ప్రపంచంలో బుద్ధ విగ్రహం అసలు ఏ స్టేజిలో ఉంది. అసలు ఇన్‌టాక్టుగా ఉందా లేదా అనే విషయం నెలన్నర అయినా మనం చెప్పలేక పోతున్నామంటే ఒకవిధంగా విచారించవలసిన విషయమని మనవిచేస్తున్నాను.

ఉ.11.40 ముఖ్యంగా మీ ద్వారా విజ్ఞప్తి - మంత్రి, ప్రభుత్వ సీనియర్‌గా తీసుకొని బుద్ధ విగ్రహం తిరిగి నెలకొల్పడానికి ప్రయత్నం చేయాలి. ఫాస్ట్ టు డెత్ చేస్తున్నారు మాజీ మంత్రి, శాసన సభ్యులు - తక్షణం విరమించాలని కోరుతున్నాను.

శ్రీ జె.చిత్తరంజన్ దాస్:- నేను కాంట్రడిక్టింగ్ స్టేట్‌మెంట్ ఏమీ ఇవ్వలేదు. ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు ద్వారా గాని - లేదా కనీసం సబ్మిట్ చేసిన టెండర్స్‌లో ఏ కంపెనీ కూడా దాదాపు 12, 15, 20 వీక్స్ లోపల ఈ బుద్ధ విగ్రహాన్ని తొందరగా తీస్తామని ఎవరు చెప్పలేదు. తప్పనిసరిగా మూడు, నాలుగు నెలల్లో తెస్తామని అప్పుడూ చెప్పాను, ఇప్పుడూ చెబుతున్నాను. దానిని జీబ్రాల్టర్ రాక్ పైకి తీసుకు వెళ్లడానికి రెండు, మూడు నెలలు పట్టవచ్చు - ఇన్‌స్టాల్ చేయడానికి గాని, కరంటు షార్టేజివల్ల గాని, ఇంకా సాంకేతిక కారణాల వల్ల గాని డిలే కావచ్చు అని దాదాపు ఆరు, ఏడు నెలలు అని చెప్తున్నారు. అంతేగాని నాలుగు నెలల లోపల తప్పనిసరిగా తీస్తామని ఆ కంపెనీల వారు చెబుతున్నారు - రిపోర్టులలో కూడా ఉంది. మూడు నెలలలో బయటికి తీస్తామని వారు ఉంటున్నారు. హైడ్రోజాక్ కూడా పంపించాలని మాకు ఉద్దేశం లేదు - ఎక్స్‌ప్రర్ట్స్ రిపోర్టు ప్రకారం మూడు నెలల లోపల ఆ హైడ్రోజాక్‌తో మనకు పనిలేదు అని చెప్పారు. హైడ్రోజాక్ వెంటనే పంపకపోతే ఏ.ఓ.సి. కంపెనీ వారికి పెనాల్టీ దాదాపు నలభయ్, యాభయ్ లక్షల రూపాయలు కట్టవలసి వస్తుంది. రోజుకు మూడు లక్షల రూపాయల వరకు పెనాల్టీ కట్టాలని వారు అభ్యర్థించినప్పుడు - ఈ 45 రోజుల లోపల మన దగ్గరకు రావాలి అనే నిబంధన పైన హైడ్రోజాక్ మేము ఇవ్వడం జరిగింది.

శ్రీ వి.రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అదే ఆన్సర్ లెండి...

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు ఆమరణ నిరహారదీక్షను గూర్చి.

Sri V.RAMABHUPAL CHOWDARY:- Now, they have identified three firms. ఆ మూడు ఫరమ్స్‌లో ఏ ఫరమ్‌కు, ఇంతవరకు ఎవరిని కన్‌ఫరమ్ చేశారు? మీరు కన్‌ఫరమ్ చేసిన తరువాత కదా మూడు, నాలుగు నెలలు అనే ప్రసక్తి. ఎప్పటివరకు కన్‌ఫరమ్ చేస్తారు? ఏ కంపెనీకి కన్‌ఫరమ్ చేస్తారు?

శ్రీ జె.చిత్తరంజన్ దాస్:- ఎక్స్‌పర్ట్ కమిటీ మూడు కంపెనీలు సెలక్ట్ చేసి ఏ.బి.సి. కంపెనీకి ఇచ్చింది - వారు డిసైడ్ చేసుకోవాలి ఏ కంపెనీకి అని ఇన్‌షూరెన్స్ వారి సహకారంతో, పది రోజుల్లో ఏ కంపెనీకి ఇచ్చింది మనకు తెలుపుతారు - తెలిపాక పని ప్రారంభిస్తారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రి నుంచి మాకు కావాల్సిన సమాధానం రాలేదు. ఇందులో చిత్తశుద్ధి లోపించిందని మనవి చేస్తున్నాను. హైడ్రోజాక్ తిరిగి పంపిస్తే మళ్లీ ఎప్పుడు వస్తుందో కూడా సమాధానం చెప్పలేకపోతున్నారు. మా ఇన్‌ఫర్‌మేషన్ పర్‌డే మూడు లక్షల రూపాయలు అవుతుంది. అంటున్నారు. ఒకప్పుడు మాట్లాడుతూ మూడు నెలల్లో అయిపోతుంది. అన్నారు. ఈ సారి ఎనిమిది నెలలు అంటున్నారు. ఇప్పటికే నెలా పది రోజులు అయింది. ఆ బుద్ధ విగ్రహం సరిగ్గా ఉందా, డ్యామేజి అయిందా, ఆ విషయం కూడా తేల్చలేకపోతున్నారు. మొదటి నుంచి కాంగ్రెసు వారికి దీని మీద సిన్సియారిటీ లేదు. ఆ రోజు ముఖ్యమంత్రి బుద్ధ విగ్రహం గురించి మాట్లాడుతూ ఆయన కొంచెం కేర్‌లెస్‌గా మాట్లాడటం - నెక్స్‌ట్ డే పేపర్లలో ఒక జాక్ - ఒక కార్టూన్ వచ్చింది - ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్ మీద కోపం వచ్చి బుద్ధుడు హుస్సేన్‌సాగర్‌లో దూకినట్లు వచ్చింది - మరుసటి రోజున ఈ ఇన్సిడెంట్ జరిగింది. దీనివల్ల సెంటిమెంట్స్ బాగా దెబ్బతిన్నాయి. ఇప్పటికే కూడా మీరు ఫైనల్ చేయలేకపోతే - చాలా రూమర్స్ కూడా ఉన్నాయి. ఏ.బి.సి. కంపెనీతో కొంతమంది కుమ్మక్కు అయ్యారు అని అనుకొంటున్నారు. ఒక హౌస్ కమిటీ వేయండి - డే టు డే ఆపరేషన్స్ అన్నీ చూసి వెంటనే ఏ విధంగా చేస్తే బాగుంటుంది. మీరు ఒక హౌస్ కమిటీ వేయడానికి ముందుకు వచ్చి ఆ వర్క్ వారికి ఎంట్రెస్ట్ చేయాలని కోరుతున్నాను. ఇరవై రోజుల నించి బుద్ధ విగ్రహం పైన హంగర్ స్ట్రయిక్ - మాజీ శాసన సభ్యులు, మాజీ మంత్రి - ఇన్‌డెఫినెట్ హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారు. ఇవన్నీ పరిష్కారం కావాలంటే - మీ మీద ఇవన్నీ పోవాలంటే ఒక హౌస్ కమిటీ వేయండి - ఆ హౌస్ కమిటీ సూపర్‌వైజ్ చేస్తుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడు గారూ, మీరు మాట్లాడిన దానిలో ముఖ్యమంత్రి కేర్‌లెస్‌గా అన్నారు - లైట్‌గా అని చెప్పి మార్చండి బాగుంటుంది.

(2) బుద్దుని విగ్రహాన్ని నిలబెట్టుటకు ఆమరణ నిరహారదీక్షను గూర్చి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నిర్లక్ష్య వైఖరితో ఆయన మాట్లాడారు - అదే నేను చెప్పాను. నెక్స్టట్ డే దాని పైన కార్టూన్ వచ్చింది పేపరులో - బుద్దుడు ఎగిరి దూకినట్లు వచ్చింది - నెక్స్టట్ డే కరక్టుగా జరిగింది - నిర్లక్ష్య వైఖరితో ఆయన మాట్లాడిన దాని వల్ల - అంతే కాకుండా ఈ సందర్భంలో మీరు గుర్తు పెట్టుకోవాలి - అంత పెద్ద స్టాట్యూ పెట్టేప్పుడు ప్రభుత్వం తరఫున ఎవరూ లేరు అక్కడ - మంత్రి గాని, ముఖ్యమంత్రిగాని ఎవరూ లేరు. అఫీసర్లు కూడా లేరు. అంతే కాదు టైము కూడా మార్చారు. మొదటి నుంచి ఈ బుద్దుడి స్టేట్యూ మీద కాంగ్రెసు పార్టీ వారు మాట్లాడేప్పుడు గాని స్టేట్ మెంట ఇచ్చేప్పుడు గాని చాలా నిర్లక్ష్యంగా చేస్తున్నారు - సెంటిమెంట్స్ దెబ్బతిన్నాయి, దానికి ఒక సేంక్టిటీ లేదు దానివల్ల. అందువల్ల కోరేది - ఒక హౌస్ కమిటీ వేయండి - హౌస్ కమిటీకి అంగీకరిస్తే - ఈ చెడ్డ పేరు మీకు రాదు - అన్నీ పరిశీలన చేస్తుది అని డిమాండు చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా....

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- వారు సంబంధిత మంత్రి కాదు - వారి పేరు లేదు ఇందులో...

శ్రీ కె రోశయ్య:- నేను మంత్రిగా కాదు ఆసక్తి ఉన్న ఒక సభ్యుడిగా మాట్లాడుతున్నాను. హౌసు కమిటీ వేయమంటున్నారు - హౌసు కమిటీ దేనికి వెయ్యాలి, దేని వెయ్యక్కర్లేదు ఆలోచన లేకుండా - పిడుక్కి బియ్యానికి అన్నిటికి హౌసు కమిటీ అనే పద్ధతి అంత మంచిది కాదు. అన్నిటి కంటె విచారం ఏమంటే - బుద్దుడికి కూడా ఒక పార్టీలో సభ్యత్వం ఇచ్చేసేట్లు మాట్లాడితే ఎట్లాగండి? కాంగ్రెసు పార్టీకి ఇష్టం లేదు, మీ ముఖ్యమంత్రికి ఇష్టం లేదు, అంటె మాకే ఇష్టం. ..

(ఇంటరప్షను)

జరగకూడని ఒక దురదృష్టకరమైన సంఘటన జరిగిపోయింది - ఆ జరిగిపోయిన దానికి ఏదో, మేము ఇప్పుడు వెతికి తప్పుపట్టి ఫలానా వారు కారకులు అని అంటానికి కూడా మేము తయారుగా లేము. కానీ జరిగింది - మరల జాగ్రత్తగా బయటకు తీసుకువచ్చే దానికి ఉన్న మార్గాలన్నీ అన్వేషిస్తున్నాము. ఏ పొరపాటు జరగకుడదో జరిగిపోయింది - అలాంటి పొరపాటే మళ్లీ బయటికి తీసే ప్రయత్నంలో ఇంకో సారి జరగకూడదని తప్ప - నిర్లక్ష్య వైఖరి గాని,, లేదు తాత్సారం గాని, లేకపోతే అక్కరలేదు అనే బావన గాని కాదు. ఇందాక ఒకరు చెప్పారు - ఎవరో ఒక

పార్లమెంటు సభ్యురాలు స్టేట్‌మెంటు ఇచ్చింది అని - How is the Government concerned, అధ్యక్షా? ఆమె ఒక్క ఆమె అని కాదు - ఆ మాటకు వస్తే మరొక ఆయన మరొక స్టేట్‌మెంట్ ఇచ్చాడు, అయ్యో, నా గౌతమ బుద్ధుణ్ణి ఈ దేశంలో తీసే వాళ్లు ఎవ్వరూ లేరు, ప్రపంచ బౌద్ధ భిక్షువులారా మీరంతా కలిసి రండి అని. మేము కూడా ఆ స్టేట్ మెంట్‌కు వెంటపడాల్సిందేనా? కనుక ఈ స్టేట్‌మెంటులతో సంబంధం లేదు - Government is committed. జాగ్రత్తగా - తగు జాగ్రత్తలు తీసుకొని - ఎక్స్‌పర్ట్స్‌తో పరిశీలన చేసి, తీయించడానికి ప్రయత్నం చేస్తున్నాము తప్ప మరొకటి కాదు. మిత్రులు నిరాహార దీక్ష చేస్తున్నారు - వారు పొలిటికలైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని చాలా విచారంతో చెపుతున్నాను. దానికి మద్దతుగా మీరు కూడా పొలిటికలైజ్ చేయడానికి ప్రయత్నం చేయకంటే - అతన్ని లేపండి. విగ్రహాన్ని మెల్లిగా బయటికి తీసుకువచ్చి సక్రమంగా, సగౌరవంగా ప్రతిష్ఠ చేసుకునే వాతావరణం కల్పించమని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- వారికి చిత్తశుద్ధి ఉంది అంటున్నారు. ఇది వరకు ఇన్‌కేన్సెస్టెన్సీ వల్ల మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ల వల్ల మీ మీద అనుమానం వస్తున్నది. ప్రజలలో ఇంకో అనుమానం కూడా ఉంది - బుద్ధుణ్ణి స్టేట్యూగా నిలబెడితే చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా పరిపోతారు అని ఆయనే తోసేసాడు అను కొంటున్నారు - ఇది వాస్తవం కూడా - ప్రజల్లో ఉండే టాక్ చెపుతున్నాను. ప్రజలు ఇవన్నీ అనుకొంటున్నారు - నేను చెప్పడం కాదు - ఇవన్నీ ప్రజలు అనుకొం టున్నారు - ఇవన్నీ సెంటిమెంట్స్ ఇన్వాల్వ్ అయివున్నాయి. అందువల్ల మీ మీద నెపం లేకుండా ఉండాలంటే మీరు ఒక హౌస్ కమిటీ వేయండి - మంచి పేరు వస్తుంది. ఇది డెలిబరేట్‌గా చేశారు అనుకొంటున్నారు. అందువల్ల మీరు ముందుకు రండని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ - అక్కడు బుద్ధ విగ్రహం నిలబెడితే పోతుందేమో అన్నారు కదా - అది కాదు అధ్యక్షా, ***

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- వారు అన్న మాటలు ఎక్స్‌పంజ్ చేయాలి...

(ఇంటరప్షను)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ వెయిట్... అది నేను ఎక్స్‌పంజ్ చేస్తాను..... నేను చేస్తాను అది.... దివాకర్‌రెడ్డి గారి మాటల్లో రాజకీయంగా దెబ్బదింటారు. అనే

***Expunged as ordered by the chair.

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు ఆమరణ నిరాహారదీక్షను గూర్చి.

దానికి కాని వ్యక్తిగతంగా అన్న దానికి మాత్రం అది అప్లయ్ కాకూడదు... కాకూడదు వ్యక్తిగతంగా.... రాజకీయంగా దెబ్బతింటారు, వ్యక్తిగతంగా అప్లయి కాకూడదు...

(ఇంటరప్షను)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నాది ఒక విజ్ఞాపన ఏమంటే - మనం ఏమి మాట్లాడుకొన్నప్పటికీ కూడా ఒక స్థాయిలో, హుందాగా మాట్లాటుకుంటే....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: వ్యక్తిగతంగా అనకూడదు - అది తీసేస్తున్నాను - వ్యక్తిగతంగా అప్లయ్ అయితే అనకూడదు - అది తీసేస్తున్నాను....

(ఇంటరప్షను)

ఉ.11.50 శ్రీ కె.రోశయ్య:- నా విజ్ఞాపన ఒకటే మనము యిక్కడ మాట్లాడుకునే మాటలు హుందాకా, ఉండి గౌరవప్రదంగా ఉంటాయి. కాని అట్లా కాకుండా బుద్ధుని విగ్రహం నిలబెడితే చెన్నారెడ్డి గారు పరిపోతారనే భయం ఉందని ప్రజలు అనుకుంటున్నారిని అంటే మరొక ఆయన యింకొకటి ఏదో జరుగుతుందని అంటే దీనికి హద్దూపద్దు ఉండవలసిన అవసరం లేదా? మనము మాట్లాటుకునేవి శాసనసభ్యులుగా బాధ్యత కల్గినవారుగా మాట్లాడవలసింది పోయి బయట యెక్కడో యెవరో అంటున్నారు అంటే ప్రతి ఒకరు కాకమ్మ కధలు చెబుతారు. దయచేసి అది వదిలిపెట్టి అసలు విషయానికి వచ్చి అలోచించండి మంచిదని విజ్ఞప్తి చేస్తున్నాను. గవర్నమెంటు యీజ్ కమిటెడ్ అన్నారు. సాధ్యమైనంత తొందరలో జాగ్రత్తగా మరల తీసి పొరబాటు జరగకుండా తొందరపాటు నిర్ణయాలు చేయకుండా అందరితో సంప్రదించి జాగ్రత్తగా బయటకు తీసుకుని వచ్చి ప్రతిష్ట చేయించే ప్రయత్నం చేస్తుంది ప్రభుత్వం.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- సభ్యులు గౌరవంగా నడుచుకోవాలి, గౌరవప్రదంగా మెలగాలనే నిర్ణయంతో ప్రజలు మనలను యిక్కడకు పంపించినారు. ఎప్పుడయినా సభ్యుడు మాట్లాడితే వారికి నచ్చకపోతే తమరు దీనిమీద నిర్ణయం తీసుకునే అధికారం ఉంది. అందులో అన్‌పార్లమెంటరీ వర్డ్ ఉండే తమరు తొలగించవచ్చును. కాని బాధ్యత కల్గిన మంత్రులు వారి బాధ్యతలు విస్మరించి చిన్న పిల్లలుగా వ్యవహరిస్తే, ఒక సభ్యుడు ఏదే అన్నారని, యిటు ఒక సభ్యుడు యేదో అన్నారని వెంటనే మంత్రిగారు దగ్గర నుంచి రెస్పాన్స్ వస్తే యిది ఎంతవరకు సమంజసం చూడాలి యిక్కడ మాట్లాడింది అసమంజసం అని భావిస్తే సలహా యిస్తారు. ఎప్పుడు మైక్

వస్తుందని, చూసి ఆ మైకుతీసుకుని ఒకాయన పోతాడు, ఉంటాడు అని మాట్లాడితే, యెవరు ఉంటారు, యెవరు పోతారు, యెవరి పరిస్థితి యెట్లా ఉంటుంది? అది ప్రజలే నిర్ణయిస్తారు. వారి ఆయుస్సును నిర్ణయిస్తుంది. కనుక నా ఉద్దేశ్యం యేమిటంటే దివాకర్ రెడ్డిగారు చెప్పిన మాటలు తమరు రికార్డ్ నుండి తొలగించండి. ఇంకొక విషయం యేమిటంటే బుద్ధుని విగ్రహం విషయంలో ఒక వ్యక్తి నిరాహారదీక్ష చేస్తున్నారు. చిత్తరంజన్ దాస్ గారు కొన్ని చెప్పినారు. వుయ్ ఆర్ కమిటెడ్ ఫర్ దిస్ అన్నారు. నాకు అభ్యంతరం లేదు. ప్రతిపక్షంగా మా బాధ్యత యిది చేయండి అని చెబుతాము. చేసేది వారిమీద ఆధారపడి ఉంటుంది. మంచి చేసినా, చెడు చేసినా ప్రజలు నిర్ణయిస్తారు. దీనికి మనము వేరే అభిప్రాయపడవలసిన అవసరం లేదు. ప్రజలు ఉన్నారు. నిర్ణయం తీసుకుంటారు. మంత్రిగారు మాట్లాడుతూ భేతాళుని కథ అన్నారు. మంత్రులు మాట్లాడేటప్పుడు బాధ్యతాయుతంగా మాట్లాడి నాకు భేతాళుని కథ రాదు. నాకు మంత్రం రాదు తీసివేయడానికి అంటే వారిని నేను చెబుతున్నాను, చిత్తరంజన్ గారు, రోశయ్య గారు, దివాకరరెడ్డి గారు, హనుమంతుడు పోయి సంజీవ పర్వతాన్ని తెచ్చినారో అట్లాగే వారు యేమైనా ఆ అవతారం ఎత్తి ఆ పర్వతం తీసుకుని వచ్చి నిలబడితే మేము సంతోషిస్తాము. వారిని మంత్రాలు నేర్చుకొమనండి, యింకేమైనా చేయమనండి కాని మేము అడిగిన పని కావాలి. ఉంటాడు, పోతాడు అని మంత్రులు బాధ్యతారహితంగా మాట్లాడితే మంచిది కాదు. రోశయ్య గారిని అడుగుతున్నది యేమిటంటే దీనిని ఎంతకాలంలో తీస్తారు? ఒకవేళ టెక్నికల్ డిఫెక్ట్ ఉంటే కేంద్రం సహాయం అడగండి. రాష్ట్ర ప్రభుత్వం చేయలేకపోతే తాము కంప్లసరీగా దానిని తీస్తామనే అభిప్రాయం కేంద్రానికి ఉంది. లేకపోతే మా దగ్గర ఉన్న వనరులతో చేస్తాము అంటే చేయండి. లేదా కేంద్రంకాని యింకెవరి సహాయం అయినా తీసుకొని ఆ పని చేయండి. యెవరినయినా రమ్మని, దీనిని చేయను అంటే ఇంకా యెవరినయినా 10 మందిని సహాయం చేయమని అడగడంలో తప్పు లేదు. కాని యిక్కడ వెగటుగా ప్రవర్తించి ఎగతాళి చేసే తత్వం మంత్రులకు ఉంటే బాధ కల్గుతుంది. మనము ప్రజాప్రతినిధులమని గుర్తించి ఆ విధంగా వ్యవహరిస్తే బాగుంటుంది. కనుక సభ్యులందరినీ బాధ్యత గల సభ్యులుగా మెలగాలని, వెకిలిచేష్టలు బాగుండవని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- ఇందాక దివాకర్ రెడ్డి గారు మా నాయకుని గురించి, అన్న మాటలు ఎక్స్‌పంజ్ చేయాలి. వారిని చెప్పమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- దివాకర్ రెడ్డి గారూ, మీరు యేమన్నారో చెప్పండి.

(2) బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టుటకు ఆమరణ నిరహారదీక్షను గూర్చి.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి:- ఆయన రాజకీయంగా పోతారని చెప్పినాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అది కాదు. తమరి రికార్డ్సు వెరిఫై చేయించండి. *** అన్నారో, రాజకీయంగా పోతారు అన్నారో, *** అని అన్నారు. దానిని ఎక్స్‌పంజ్ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు దివాకర్ రెడ్డి గారు చెప్పినారు రాజకీయంగా పోతారని ఉద్దేశ్యం అని. వారప్పుడు చెప్పినప్పుడు మాట అంత క్లియర్‌గా లేదు. ఇప్పుడు క్లియర్ చేసినారు రాజకీయంగా పోతారు నా ఉద్దేశ్యం అని.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి:- వారన్నప్పుడు బాగానే ఉంది. మేము అన్నప్పుడు బాగా లేదా?

మిస్టర్ స్పీకర్: రాజకీయంగా పోతారా? *** అని వారు అడుగుతున్నారు.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి:- మా ముఖ్యమంత్రిగారు తిరిగిపోతారని భయం ఉంది అంటే ఆయన అసలకే రాజకీయంగానే లేకుండా పూర్తి సన్యాసంగా పోతారనే అభిప్రాయంతో వారు చేసినారేమోనని మేము అనుకుంటున్నాము.

(ఇంటరప్షను)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మా నాయకుని *** ఉంటాడు. *** వారు అన్న మాటలు ఎక్స్‌పంజ్ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు రాజకీయంగా అన్నామని చెప్పినారు ఒకవేళ *** అని అంటే అది రికార్డులోనికి పోదు.

శ్రీ జె.చిత్తరంజన్ దాస్:- గౌరవ సభ్యులు దీనిని గురించి ఏ మాత్రం అనుమానం పడవలసిన అవసరం లేదు. ప్రభుత్వం చిత్తశుద్ధితోనే ఉంది. బుద్ధ విగ్రహం బయటకు తీయాలనే నిర్ణయంతోనే అన్ని యేర్పాట్లు చేస్తున్నాము. కమిటీని యేర్పాటు చేసినాము. టెండర్స్ పిలిచినా. టెండర్లను ఎ.బి.సి. కంపెనీవారికి యిచ్చినాము వారు 10 రోజుల లోపల సెలెక్ట్ చేస్తారు. ప్రభుత్వం యీ కార్యాక్రమాలు పూర్తి అయ్యే టట్లు చూస్తుంది. అనుమానం అవసరం లేదు. వారు విమర్శిస్తున్నారు. ఇది ప్రజలు

*** Expunged as ordered by the Chair.

డబ్బు. బాధ్యత అందరికీ ఉంది. బుద్ధ విగ్రహం (సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.) అక్కడ పెట్టాలనే ఉద్దేశ్యం మాకు పూర్తిగా ఉంది. మా బాధ్యత ఉంది. తప్పనిసరిగా యీ రిపోర్టులో యిచ్చే ప్రకారం మేము బుద్ధుని విగ్రహాన్ని యిన్‌స్టాల్ చేస్తాము.

సభా కార్యక్రమము

MR.SPEAKER:- Presentation of petitions.

శ్రీ టి.వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, అంగనవాడి కార్యకర్తలకు యిచ్చే వేతనాలు సక్రమంగా యివ్వడం లేదని దీనికి సంబంధించి పిటీషను తమ ద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను.

(పిటీషను సభాపతికి అందుజేశారు,

مسٹر اسپیکر:- مسٹر امان اللہ خان صاحب آپ کوئی پٹیشن دینا ہے بولیئے۔

شری محمد امان اللہ خان :- آپ سے متعلق ہے دونوں شہروں کیلئے پینے کے پانی کے تعلق سے آر چنگا ریڈی صاحب نے ایک سرکیولر جو تلگو میں دیئے ہیں اردو میں نہیں دیا گیا۔ ہمکو سمجھ میں نہیں آرہا ہے اردو میں دیا جائے۔

مسٹر اسپیکر:- کچھ دیر میں آپ کے پاس سرکیولر آجائیگا۔

شری محمد امان اللہ خان :- تلگو میں دیا گیا ہے اردو میں نہیں دیا گیا۔

SRI CH.VIDYASAGAR RAO:- Sir, I am presenting to you a petition.

MR.SPEAKER:- Please pass on to me. (సభాపతికి అందజేశారు).

శ్రీ డి.చినమల్లయ్య: ఈ కోఆపరేటివ్ సొసైటీలపైన యిచ్చేటటువంటి సబ్సిడీ యీ రోజుతో అఖరు అయిపోతోంది. ఇది రైతుల చేతికి పంట వచ్చినా ఆ పంట అమ్మడు పోదు. అందువల్ల దీనికి సంబంధించి పిటీషను తమద్వారా పంపిస్తున్నాను.

(సభాపతికి అందజేశారు)

(1) నెల్లూరుజిల్లా తడగ్రామ హరిజను లకు భూములను తిరిగి అప్పగించుటను గూర్చి.

మ. 12.00 శ్రీ కె. ఎర్రంనాయుడు:- ఆంధ్రప్రదేశ్ వీవర్సుకు సంబంధించి 60 వేల మంది కార్మికులతో సంతకాలు చేసి ఒక పిటీషను యిచ్చారు. డెమోక్రటిక్ ప్రొగ్రెసివ్ ఫ్రంట్ తరపున నుంచి నేను యిందాక పిటీషను అందించాను.

శ్రీ పి.జనార్ధన్ రెడ్డి:- జంట నగరాలకు కృష్ణా జలాల నీరు 5 టి.యం.సి. వాటరు యిస్తామని టేబుల్ మీద కూడా పెట్టడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- దాని గురించి రూలు 304, 74 క్రింద యిచ్చిన నోటీసులు అయిన తరువాత చూద్దాము. We will come to the letter some-time today.

SRI. M.NARASIMHA REDDY :- Sir....

MR. SPEAKER:- Your matter will be taken up to-day.

శ్రీ బి.బాల్ రెడ్డి:- మహబూబియా మేన్షన్ ఉస్మాన్‌గంజ్‌కు సంబంధించి మార్కెట్ యార్డులో లైసెన్సులేని వారికి మడిగలు యిచ్చారు. లైసెన్సు ఉన్న వారికి మడిగలు అందచేయాలని పిటీషను యిచ్చారు. అది తమరికి అందజేస్తున్నాను.

(సభాపతికి అందజేశారు)

శ్రీ డి. విరభద్రరావు:- (అనకాపల్లి) అనకాపల్లి శాసనసభ నియోజకవర్గంలో అకేల పక్ష రైతు కో ఆపరేటివ్ సంఘానికి సంబంధించిన పిటీషను తమరికి అందజేస్తు న్నాను. మాక్జిమమ్ నెల రోజులు పాటు నీరు అందించని చోట కూడా మాక్జిమమ్ వాటరు సెస్సు వసూలు చేస్తున్నారు. దానికి సంబంధించిన పిటీషను తమరికి అంద జేస్తున్నాను.

MR.SPEAKER:- Please pass on that petitions.

(సభాపతికి అందజేశారు)

డాక్టరు యన్. వేణుగోపాలాచారి:- తమరు రూలు 74 క్రింద పెద్ద మనస్సుతో అంగీకరించారు. సంతోషం. సరస్వతీ కాలువ 3 వ తేదీతో కట్టి వేస్తారు. ఏప్రిల్ 16 వ తేదీన కెనాలు మూసి. వేశారు. తిరిగి 19వ తేదీన నీరు విడుదల చేశారు. తమ ద్వారా వారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. 15 వేల యకరాలు పంట పాడైపోవడం జరుగుతున్నది....

MR.SPEAKER:- Any time to-day, after discussion on Law and Order, I wil allow it. All such matters, I will take up some time to-day.

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము

### (1) నెల్లూరుజిల్లా తడగ్రామ హరిజనులకు భూములను తిరిగి అప్పగించుటను గూర్చి.

శ్రీ పి. పెంచలయ్య (సూళ్లూరుపేట):- అధ్యక్షా:- నెల్లూరు జిల్లా, తడగ్రామంలో 1977 సంవత్సరములో భూసంస్కరణల చట్టము క్రింద మిగులు భూముల పంపకము చేశారు. తరువాత వారికి పట్టాలు, పాసు బుక్స్ యివ్వడం జరిగింది. లోన్సు మంజూరు చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారములోనికి వచ్చిన తరువాత 1984 సంవత్సరము నుంచి ప్రారంభమైనది. మొట్టమొదట – భూసంస్కరణ చట్టము క్రింద డిక్లేరు చేసి వారికి పంపిన తరువాత – 7 సంవత్సరముల తరువాత కొంతమంది భూస్వాములు ఆ భూమి తమదని క్లెయిమ్ చేయడం జరిగింది. కొంత మంది అధికారులు ధనదాహంతో అక్కడున్నటువంటి రికార్డులను తారు మారుచేసి భూస్వాములకు అనుకులంగా చేశారు. తడలో హరిజనులకు భూమి యిచ్చినప్పుడు వారు సాగుచేసుకుంటూ దాని అభివృద్ధి చేసుకునే కార్యక్రమాలు చేపడుతూ, లోన్సు వగైరాలు తీసుకుని ఖర్చు పెట్టుకుంటున్న సమయంలో తప్పుడు రిపోర్టు సృష్టించడం దానిని బేస్ చేసుకుని భూస్వాములు హైకోర్టుకు వెళ్ళడం జరిగింది. హైకోర్టులో రెవిన్యూ డిపార్టుమెంటు తరఫున నుంచి ఎవరూ అధికారులు హాజరు కాకపోవడం వలన ఆ భూమి క్లెయిమ్ చేసిన వారికి చెందుతుందని తీర్పు యిచ్చారు. హరిజనులు వరుసగా 13 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నారు. తడ యం.ఆర్.ఓ. పంపించిన రిపోర్టు జాయింట్ కలెక్టరు కూడా చూశారు. అక్కడున్నటువంటి యం.ఆర్.ఓ. ను సస్పెండు చేసి ఒక సీనియర్ అధికారితో న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను. సాగు చేసుకుంటున్నవంటి హరిజనులకే ఆ భూములు చెందేటట్లు రెవిన్యూ శాఖా మాత్యులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 13 సంవత్సరాలుగా వారు అక్కడు సాగు చేసుకుంటూ ఉంటే యం.ఆర్.ఓ. గారు అక్కడు రికార్డ్సు తారు మారు చేసినారు. ఫిజికల్‌గా ఆ భూములు హరిజనులు స్వాధీనములోనే ఉన్నాయి 1977 సంవత్సము నుంచి యం.ఆర్.ఓ.ను సస్పెండు చేసి ఒక సీనియర్ ఐ.ఏ.యస్. ఆఫీసరుతో దీని మీద విచారణ చేయించవలసిందిగా దీని మీద ఒక వివరణ యివ్వలసిందిగాను మంత్రిగారిని కోరుతూ వారు యిచ్చినటువంటి అర్జీని తమ ద్వారా మంత్రిగారికి అందచేయవలసిందిగా అర్జీని తమరికి పంపుతున్నాను.

(సభాపతికి అందజేశారు.)

(1) నెల్లూరుజిల్లా తడగ్రామ హరిజను లకు భూములను తిరిగి అప్పగించుటను గూర్చి.

శ్రీ సిహెచ్. వెంకటశేషా రెడ్డి (సర్వేపల్లి):- అధ్యక్షా, 37 మంది హరిజనులకు 13 సంవత్సరాల క్రితము 16 యకరాల 24 సెంట్లు బూమి యివ్వడం జరిగింది. 13 సంవత్సరాలములు గడిచిన తరువాత యిప్పుడు ప్రభుత్వము వారు స్వాధీనము చేసుకుని భూస్వాములకు అప్పగించడం జరిగింది. వారికి చాలా అన్యాయం జరిగింది. ఈ కేసు హైకోర్టులో పెండింగులో ఉన్నందువలన హరిజనులు నానా యిబ్బందులు, బాధలు పడుతున్నారు. ఈ 13 సంవత్సరాలు వారి ఆర్జన అంతా ఆ భూమి మీద ఖర్చు పెట్టి ఆ భూములను డెవలప్‌చేసుకున్న తరువాత ఈ విధంగా జరగడం అనేది ఎంత బాధాకరమో ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. యిప్పటికైనా, సరే 1977 మే నెలలో 611 జి.ఒ. ఇష్యూ అయింది. దాని ప్రకారంగా ఆ భూములు హరిజనులకు ధాఖలు పరుస్తూ భూస్వాములకు ప్రభుత్వము డబ్బు చెల్లించితే సరిపోతుంది. ప్రభుత్వ పక్షంగా మంత్రిగారు ఆలోచించి భూస్వాములకు డబ్బు చెల్లించి జి.ఓ. ప్రకారంకా 37 మంది హరిజనులకు 16 యకరాల 24 సెంట్లు భూమి యిచ్చివేయవలసిందిగా కోరుతున్నాను. వారికి డబ్బు వేసేసి ఆ భూమిని 37 మంది హరిజనులకు అప్పగించేటట్లు చూస్తామని ఈ సభాముఖంగా మంత్రిగారిని హామీ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఈ ఫైలు చాలా వివరంగా పరిశీలన చేసినాను, నా అభిప్రాయంలో ఇది చాలా అసంతృప్తికరమైన పద్ధతిలో నడిపిందనే నా అభిప్రాయాన్ని చెప్పక తప్పదు. వివరణ సభ ముందు ఉంచనాను. గౌరవనీయులైన సభ్యులకు అందించాను. మొత్తం ఒకే ప్రాంతానికి చెందిన 37 మంది హరిజనులకు సంబంధించినటువంటి విషయం. ముందు మిగతా సభ్యులకు వివరణ చదివి వినిపించిన తరువాత చెబుతాను.

శ్రీ కె.రామలింగారెడ్డి:- అధ్యక్షా, మరో ఇద్దరు వ్యక్తులు ఉమ్మడిగా తడగ్రామం లోని సర్వే నెం.97/1 లో 25.00 ఎకరాలను, సర్వే నెం.93/2 లో 3.00 ఎకరాలను, మరికొన్ని ఇతర భూములను అప్పగించారు. సదరు విస్తీర్ణాన్ని 17.11.1976 తేదీన స్వాధీనం చేసుకోవడమయింది. డిక్లరెంట్లకు 31-10-1979 తేదీన నష్టపరిహారాన్ని కూడా చెల్లించడం జరిగింది. గూడూరు సబ్ కలెక్టరు నేతృత్వంలో తడ సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘానికి బూమిని కేటాయించడమయింది. గూడూరు సబ్ కలెక్టరు ఈ భూమిని తడ గ్రామములోని 37 మంది హరిజనులకు కేటాయించారు. 1979 సంవత్సరంలో చెంగారెడ్డి భార్య శ్రీమతి లింగారెడ్డి శాంతమ్మ అనే ఆమె భూ సంస్కరణల ట్రిబ్యునల్‌లో ఒక పిటిషనును దాఖలు చేసింది. తడగ్రామంలోని సర్వే నెం.97/1 లోని 13.24 ఎకరాలు, సర్వే నెం.93/2

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము :

(1) నెల్లూరుజిల్లా తడగ్రామ హరిజను లకు భూములను తిరిగి అప్పగించుటను గూర్చి.

లోని 5.93 ఎకరాలను 17-12-1957 తేదిన 1957 లో 1543 వ రిజిష్టర్డు దస్తావేజు ద్వారా తాను కొనుగోలు చేసినట్లు ఆమె సదరు పిటిషను క్లైము చేసింది ఈ భూమిలో శ్రీ కె.రామలింగారెడ్డి మరి కొంతమంది అప్పగించిన భూమి కొంత ఉంది. ఆమె భూసంస్కరణల ట్రిబ్యునల్ నుండి ఎటువంటి సహాయాన్ని పొందనందున, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నెం.7309/84 రిట్ పిటిషనును ఆమె దాఖలు చేసింది. హైకోర్టు 19-4-1985 తేదీగల తన తీర్పులో, తడ గ్రామంలోని సర్వే నెం.97/1, 93/2 లోని 16.24 ఎకరాల భూమిని పిటిషనరుకు వెంటనే తిరిగి అప్పగించి, అంతే విస్తీర్ణం గల భూమిని డిక్లరెంటు శ్రీ కె.రామలింగారెడ్డి నుండి తీసుకోవలసిందిగా నెల్లూరు లోని భూసంస్కరణల ట్రిబ్యునలును ఆదేశించింది. అందుకు బదులు ఆ భూమిని మూడోపార్టీకి అప్పగించాలని అలాచేయనట్లయితే, ఇప్పటికే కేటాయించిన భూమిని వారు నష్టపోతారని పేర్కొంటూ కౌంటరు అఫిడెవిట్‌లో తాను ఇచ్చిన స్టేటుమెంటు ప్రకారం డిక్లరెంటు శ్రీ కె.రాంలింగారెడ్డి పై విధంగా చేయడానికి అంగీకరించారు. హైకోర్టు ఇచ్చిన ఈ ఉత్తర్వుపై నెల్లూరు కలెక్టరు నెం.1278/85 రిట్ అప్పీలును దాఖలు చేశారు. హైకోర్టు 18-11-1988 తేదీగల తన ఉత్తర్వులో, డిక్లరెంట్ల, రిట్ పిటిషనరు వాదనలను విని, సాక్ష్యం ఇవ్వడానికి గాను వారికి అవకాశాన్ని ఇవ్వాలని ఆదేశిస్తూ ఈ విషయాన్ని నెల్లూరులోని భూసంస్కరణల ట్రిబ్యునలుకు రిమాండు చేసింది. ఇరు పార్టీల వాదనలను విన్న తరువాత నెల్లూరు లోని భూసంస్కరణల ట్రిబ్యునలు, నియమావళిని అనసరించిన తరుతాత శ్రీమతి లింగారెడ్డి శాంతమ్మ గారి న్యాయా వారసులకు భూమిని తిరిగి అప్పగించాలని ఉత్తర్వు చేసింది. గూడూరు సబ్- కలెక్టరు 2-8-1989 తేదీగల తన ఉత్తర్వులో సదరు భూములను తిరిగి అపగించడానికి ఉత్తర్వులను జారీ చేశారు. తడ మండల రెవెన్యూ అధికారి 2-9-1989 తేదిన భూమిని శ్రీమతి ఎల్. శాంతమ్మ గారి న్యాయవారసు లకు తిరిగి అప్పగించారు. నెల్లూరు కలెక్టరు 5-2-1990 తేదీగల తన ఉత్తర్వులో, గూడూరు సబ్-కలెక్టరు నిర్ణీత కార్యవిధానాన్ని అనుసరించ నందువల్ల 2-8-1989 తేదీగల గూడూరు సబ్-కలెక్టరు గారి ఉత్తర్వులను రద్దు చేశారు. ఈ ఉత్తర్వు ద్వారా నష్టపోయినట్టి శ్రీమతి లింగారెడ్డి శాంతమ్మగారి న్యాయ వారసులైన శ్రీమతి వి.సుబ్బరామమ్మగారు రిట్ పిటిషనను దాఖలు చేశారు. హైకోర్టు 28-2-1990 తేదీ గల నెం.2781/90 డబ్ల్యు పి.ఎం.పి.లో నెం.2137/90 డబ్ల్యు పి.లో 5-2-1990 తేదీగల జిల్లా కలెక్టరు గారి ఉత్తర్వుల అమలుకు స్టే ను మంజూరు చేసింది.

మ. 12.10 నెల్లూరు కలెక్టరు, ఈ కేసుకు సంబంధించి ప్రతిపాదనను చేయడా నికి, స్టేను తొలగించడానికి కూడా తర్య తీసుకొంటున్నారు. ఈ విషయం ప్రస్తుతం

(1) నెల్లూరుజిల్లా తడగ్రామ హరిజను
లకు భూములను తిరిగి అప్పగించుటను
గూర్చి.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగులో వుంది. ఈ వివరాలు, నేను చెప్పిన అంశాలను, ఒకసారి జాగ్రత్తగా భూసంస్కరణల చట్టాన్ని దృష్టిలో పెట్టుకొని పరిశీలన చేసినప్పుడు, దీనిలో ఒక విషయం బాగా అర్ధమయ్యేది ఏమిటంటే, రిజిష్టర్డు డాక్యుమెంట్సుద్వారా కొన్నటువంటి భూములను కూడా వేరే వారిని అమ్మినటువంటి బూములను కూడా డిక్లరెంట్ అప్పటి ప్రభుత్వాన్ని మోసగించే, పద్ధతిలోపల, డిక్లరేషన్ ధాఖలు చేయడం. ఆ భూములను సరెండర్ చేయడం, పైపెచ్చు సరెండర్ చేయడమే కాకుండా, వారి నుండి కాంపెన్సేషన్ పొందినట్లు అర్ధమవుతున్నది. తడ వూరు భూములను తీసుకొన్న పిదప, అది ఏ పేద హరిజనులకయితే పంచడం జరిగిందో, తదుపరి మధ్య కాలంలో వీరి నుండి తీసుకోవడానికి వున్నటువంటి ప్రయత్నములన్నింటిని కూడా ఏదో ఒక పద్ధతిలో గండి కొట్టడం అంటూ జరిగినట్లుగా బోధపడుతున్నది. ఈ పరిస్థితిలో భూసంస్కరణల చట్టములో తీసుకొని రావలసిన కొన్ని మార్పులను కూడా దృష్టిలో వుంచుకొన్నప్పుడు, ఇపుడే అయితే నేను ఏమి సంస్కరణలు చేస్తానో ఆ విషయాన్ని ఇక్కడ చెప్పలేను కానీ, ఇటువంటి విషయాలను దృష్టిలో వుంచుకొని, సమూలమైన మార్పులు తీసుకొని రావలెనని ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది. సుప్రీం కోర్టు తీర్పును కూడా దృష్టిలో వుంచుకొంటూ, దానిలో తెచ్చే మార్పులు వున్నప్పుడు నేను ఇక్కడికక్కడే ఈ సమస్య కొద్ది కాలంలోనే పరిష్కారమవుతుందని నేను చెప్పలేను. ఎందుకంటే, The matter is sub-judice. It is pending in a writ petition. ఆ రిట్ పిటిషన్‌లో కూడా హరిజనులకు నష్టము కల్గించకుండా వుండేవిధంగా ఏ పద్ధతిలో ఎంత సత్వరంగా స్టే వెకేట్ చేయించాలి? కొన్నటువంటి వారికి కూడా నష్టము లేకుండా, ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ క్రింద ప్రొసీడింగ్స్ తీసుకుంటే, బాగుంటుందనే విషయాన్ని నేను పరిశీలన చేయమని సంబంధించిన అధికారులను కోరుతాను. దీని విషయంలో మాకు కూడా ఆవేదన వుంది. ఇంత మంది హరిజనులకు సంబంధించిన దీని ఖచ్చితంగా హరిజనులకు లాభము కలుగజేయాలని ప్రభుత్వము అన్ని విధాలా చర్యలు తీసుకోవడంలో ఎట్టి పరిస్థితులలో కూడా వెనుకాడబోదని, అది ఈ ప్రభుత్వ ముఖ్యమైన బాధ్యతయని గౌరవనీయ సభ్యులతో మనని చేస్తూ, వారు వెలిబుచ్చిన ఆవేదనతో నేను కూడా పాలు పంచుకొంటున్నానని వారితో మనవి చేస్తున్నాను.

శ్రీ పి.పెంచలయ్య:- జిల్లా కలెక్టరు ఈ భూములను చేయాలని ఒక ప్రతిపాదనను పంపించారు. అందువల్ల, 611 జి.ఓ. ప్రకారం ఆ భూములను తిరిగి ప్రభుత్వము స్వాధినం చేసుకొని, ఆ హరిజనులకు - ఇప్పటికీ అవి వారి ఫిజికల్ పొజిషన్‌లో వున్నాయి. అందువల్ల ఈ విధంగా, వారి నుండే సేకరించి, భూస్వాములకు నష్టపరిహారం చెల్లించి, ఆ భూములను....

మిష్టర్ స్పీకర్:- కోర్టులో వ్యవహారం నడుస్తున్నదని అన్నారు. కదా?

శ్రీ పి.పెంచలయ్య:- ఇపుడు కోర్టులో మాత్రం వారికే అనుకూలంగా వుండే పరిస్థితులున్నాయి. ఎందువల్లనంటే, ఎం.ఆర్.ఒ.లు వ్రాసిన నివేదికలు ఎక్కువగా వారికే అనుకూలంగా వున్నాయి. అందువల్ల వారిని వెంటనే సస్పెండ్ చేసి, ఈ ల్యాండు విషయంలో దర్యాప్తు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.శేషిరెడ్డి (ప్రత్తికొండ):- జి.ఒ. 611 ప్రకారం అమలు చేయమని కోరుతున్నాను. అక్విజిషన్ యాక్ట్ క్రింద భూములను హరిజనులకు ఇచ్చే ఏర్పాటు చేయమని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్:- అది కోర్టులో వుంది కాబట్టి మినిష్టరు గారు చాలా విషయాలు దానికి సంబంధించి చెప్పారు.

(2) కడపజిల్లాలో శాంతిభద్రతల సమస్యను గూర్చి.

MR.SPEAKER:- Do not create law and order problem here. Let me maintain order, because I have to do much business today.

SRI P. SIVAREDDY:- I could not open by mouth last time also. At the outset, I would like to express my thanks to Hon'ble Speaker for conceding my request in admitting the notice. I may bring to your notice the prevailing law and order situation in Cuddapah. అధ్యక్షా, తమరు నా నోటీసును అనుమతించి, ఈ నోటీసును వరుసగా 10, 16, 20 తేదీలలో ఈ సభ ముందు చర్చకు వచ్చే అవకాశము కలిగించినప్పటికీ, దురదృష్టవశాత్తు ఈ నోటీసు ఆ తేదీలలో చర్చకు నోచుకోలేదు. ఈ రోజు ఈ నోటీసు చర్చకు వచ్చేలోపలనే, 24-10-89వ తేదీన నా నియోజక వర్గములో ఒక సంఘటన జరిగింది. అందులో ఇద్దరు అక్కడికక్కడే హత్య చేయబడ్డారు. మరి ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలాయి. అంతేకాకుండా, 28-10-89వ, మరియు 27-10-89 తేదీన రాత్రి జమ్మలమడుగు పట్టణములో నరునూరు వెంకట్రాయుడు అనే వ్యక్తి ఇంట్లో దాదాపు 6 లక్షల విలువ చేసే 100 తులాల బంగారము, లక్ష 30 వేలు నగదు చోరీ చేయడం జరిగింది. ఇది ఏమి వింతయో గాని, ఈ నాడు ప్రముఖ రాజకీయవేత్తలతోపాటు దారిన పోయే దానయ్య కూడా మా ప్రభుత్వము వచ్చింది, మేము చెప్పిన కార్యక్రమాలే నిర్వహించాలి, లేకపోతే మీరు ఇబ్బందులకు గురవుతారు

(2) కడపజిల్లాలో శాంతిభద్రతల సమస్యను గూర్చి.

అనే భావన వారు వ్యక్తము చేస్తున్నారు. If the people feel that it is their own Government then the Government will appreciate and cooperate and will pray for the continuation of Congress rule.

అయితే అందుకు భిన్నంగా ఈ రకంగా ఎన్నో కార్యక్రమాలు జరుగుతూ వుంటే, దీన్ని ఏమని చెప్పాలో అర్థం కావడం లేదు. కడప జిల్లాలో ఇటీవల శాంతి భద్రతల పరిస్థితిని గురించి ఆలోచన చేసినప్పుడు, శాంతి భద్రతల పరిస్థితి కడప జిల్లాలో పూర్తిగా క్షీణించిందని, కడప జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితి కంచే చేనై మేసిన ట్లుందని, కడప జిల్లాలో అరాచకం దుర్మార్గము వివిధ భంగిమల్లో నృత్యం చేస్తున్నదనే భావన హృదయాంతరాళంలో చొచ్చుకొని పోయిందనేది నగ్న సత్యం. వాస్తవము ఈ నాడు కడప జిల్లాలో ప్రతి ఒక్కరూ భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామాల్లో ప్రతి వారు ప్రాణాలను చేతుల్లో పెట్టుకొని జీవిస్తున్నారు. కడప జిల్లాలో పరిస్థితిని గురించి ఆలోచించినప్పుడు, ఈ కార్యక్రమాలను అతి త్వరలో ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబోతున్నామని చెప్పుకునే పెద్దలు, వారి పెద్దల యొక్క - అతి చాకచక్యంగా తెర వెనుక నిడిపించే క్రార్యక్రమాలు, అంతేకాకుండా, త్వరలో మేమైతే, వారి ఆశలకు అనుగుణంగా నడుచుకుంటే, భవిష్యత్తులో మా బ్రతుక్కు ఒక బంగారు బాట వేసుకోవచ్చునే భావనతో సహకరిస్తున్న పోలీసు యొక్క సమిష్టి, సమన్వయ ఆలోచనలతో జరుగుచున్న విషయం. ఈ నాడు కడప జిల్లా నుండేకాకుండా,

ఈ రాష్ట్రము నుండే వలస పోతే బాగుంటుందనే భావన ప్రజలు వెలిబుచ్చుతున్నారు. గౌరవనీయ మంత్రి గారికి జరుగుచున్న తీవ్రతను బాధతో ఆవేదనతో జరుగుచున్న విషయాలను సభ దృష్టికి తమరి దృష్టికి తెస్తున్నాను. దాన్ని మంత్రి గారు ఓర్పుగా, ప్రశాంతంగా విని, వున్న విషయాలను క్షుణ్ణంగా పరిశీలన చేసి, ఉచిత రీతిన సమాధానము ఇచ్చి, సత్వరమే సముచిత చర్యకు ఉపక్రమించే ఏర్పాటు చేయాలని, సభా ముఖంగా మంత్రి గారిని అర్థిస్తున్నాను.

మ.12.20 ఎందుకంటే ఈనాడు సత్వర చర్య, వెనువెంటనే అమలులోనికి వస్తే తప్ప కడప జిల్లాలో ఉన్నటువంటి భయభ్రాంతులు అయిన ప్రజలకు మనం విశ్వాసాన్ని పెంపొందించలేము. వారికి ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని కలిగించలేము అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము. అందుకే మంత్రిగారితో మనవి చేస్తున్నాను. I request the Government to initiate approapriate impartial action against culprits, whosoever have committed offence, irrespective of their political affiliation, and whether or not they are holding any important post in the

Party or Government. Do only the genuineness of the complaint should be taken into consideration. అని కూడ మనవి చేస్తున్నాను. ఎందుకంటే గౌరవ మంత్రిగారు 9వ శాసన సభ ప్రారంభంనుంచి ఈ గౌరవ మంత్రిగారు కం వాట్ మే, రెట్ హేపెన్స్ ఫార్ ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ మెంటెయిన్ చేస్తుంది. మరి మంత్రిగారు చెప్పినది ఏ విధంగా ఉంది. మిన్ను విరిగినా భూమి క్రుంగినా సూర్య చంద్రులు ప్రకృతి ధర్మము మారినా కూడ మా ప్రభుత్వం మాత్రం నిష్పాక్షికంగా చేస్తుంది అన్నారు. శాసన సభలో అది వింటున్నప్పుడు గతములో రామరాజ్యాన్ని మరిపించేటటువంటి పరిపాలను ఇప్పుడు సాగుతుంది అనే భావన కలిగింది. కాని ఈ శాసన సభ ప్రాంగణం దాటి బయటకు వెళ్లిన తరువాత అక్కడ ఫోనులు అవి విన్నతరువాత అంతా భ్రమ అని తెలుస్తుంది. అధ్యక్షా, కడప జిల్లా పులివెందుల నియోజక వర్గంలో పులివెందుల పట్టణంలో ఇటీవల ఎరుకల వారిపైన దారుణమైన సంఘటన జరిగింది. ఎరుకల వారు నేరస్తులు అని వారిని నేరస్తులుగా ఊహించి డైనమెట్లతో దాడి చేసి దాదాపు 150 ఇళ్లను కాల్చివేసిన సందర్భం అందరికి తెలుసు. మరి ఈనాడు రాజ్యాంగ రీత్యా ప్రతి పౌరుడుకి ఎక్కడ వసతి ఉంటే అక్కడ నివసించే హక్కు ఉంది. అటువంటి ప్రాధమిక హక్కుని కూడ నేల కాసి ఇట్లా ప్రవరిస్తూ ఉంటే మనం ఏ రకంగా ప్రజలను రక్షించగలమని ఆలోచించమని మనవి చేస్తున్నాను.

ఆ విధంగా నాకు ఉన్నటువంటి వేదన తెలియజేస్తున్నాను. ఈనాడు రాజకీయంగా గాని మరొక విధంగా గాని శత్రువులు—

మిస్టర్ స్పీకర్:- మీరు హర్టు కాము అంటే ఈ లెక్చరు పనికి కాదంది ఇన్స్‌డెంటు చెప్పండి.

SRI D.K. SAMARASIMHA REDDY:- He has stated on incident in 304. Let him repeat that. శ్రీ పి.శివారెడ్డి:- తమకి తెలుసు అధ్యక్షా, ఒక డి.ఎస్.పిగారు అక్కడ జరిగిన వాస్తవాలను స్టేటుమెంటు ద్వారా ఇస్తే—

మిస్టర్ స్పీకర్:- ఏదైనా స్పెసిఫిక్‌గా ఉంటే చెప్పండి, మినిష్టరుగారు దానికి సమాధానం చెబుతారు. మినిష్టరు స్టేటుమెంటు చూడండి ఏమీ వస్తుందో వినండి.

శ్రీ పి.శివారెడ్డి:- అధ్యక్షా, మరి 8-2-89 వ తేదీన మరి జమ్మలమడుగు నియోజక వర్గం ముద్దనూరు మండలములో కాడికల్లపల్లి గ్రామంలో ఆ గ్రామ సర్పంచిని

(2) కడపజిల్లాలో శాంతిభద్రతల సమస్యను గూర్చి.

హత్య చేయడం జరిగింది. మరి దానికి ఆనాడు ముద్దనూరు పోలీసు స్టేషనుకి సంబంధించిన ఎస్.ఐ.గారు అక్కడే ఉండడం మరి దానితో ప్రత్యక్ష సాక్షి అయినటువంటి మంకారోని రెడ్డి గారు ఇచ్చిన స్టేటుమెంటు మా రైల్వే స్టేషను ఎస్.ఐ.గారు రికార్డు చేసి దానిని ముద్దనూరు పంపికేను రిజిష్టరు చేయడం జరిగింది. అందులో దాదాపు 12 మందిని ముద్దాయిలు గా చేర్చి పెట్టారు. కొండాపురం సర్కిల్ ఇన్స్పెక్టరు గారు ప్రత్యక్ష సాక్షులు అయినటువంటి మంకారోని రెడ్డి గారిని విచారించి మరి అక్కడ ఉన్నటువంటి వారందరితో 162 స్టేటుమెంట్లు కూడ తీసుకున్నారు. తరువాత సి.ఐ.గారు శవ పంచాయతీ లో కూడ ఈ పైన తెల్పినటువంటి 12 మంది కలిసి చంపినట్లుగా నిర్ధారించినారు. కాని అధ్యక్షా, అది విచారణలో ఉండగనే దురదృష్ట వశాత్తు 10-12-89 వ తేదీన దీనితో ముద్దాయి అనేటటువంటి ఎ.2 చింతంనేటి సీతారామిరెడ్డి, ఎ.4 సింగతల రామిరెడ్డిగారు 7-12-89 వ తేదీనే వారికి సంబంధించిన ఒక ట్రాక్టరు ఏక్సిడెంటుకి గురి అయినట్లు దానికి సంబంధంగా రాత్రి కొండాపురము వెళ్లినట్టు ఆ కొండాపురములో స్టేషనుకి వెళ్లి ఇద్దరు కలిసి వెళ్లినట్లు, ఎస్.ఐ.గారు లేరు ఉదయం రమ్మని హెడ్ కానిస్టేబులు చెప్పినట్లు ఉతయం స్టేషనుకి వెళ్లినప్పుడు హెడ్ కానిస్టేబులు ఎస్.ఐ గారు మరి ఫాక్షన్ మీటింగు కోసము కడపకి పోయినారు మరల రమ్మని చెప్పినట్టు ఒక ఎల్ బీ పిటిషన్ ఫైలు చేసినారు అధ్యక్షా. the same has been repeated. ఎందుకంటే ఆ రకంగా మరి విచారించి ఎల్ బి పిటిషన్‌తో ఏ రకమైనటువంటి ఆర్డర్సు పాస్ చేశారో మాకైతే అర్ధము కాలేదు. మరి ఈ రకంగా ఈ కార్యక్రమాలు జరుగుతూ ఉంటే ఎ.2, ఎ.4 ఈ ఇరువురు ముద్దాయులు పోలీసు స్టేషన్ లో తిరుగుతూ బాహాటంగా మారణాయుధాలతో ఈ సందర్భంలో ఏ హత్య చేసినప్పటికి ప్రస్తుత కాలములో ఏ కార్యక్రమము చేసినప్పటికి మాకు ఏమైనటువంటి ఇబ్బంది ఉండదు అనే భావన తో కూడమరి వారు ప్రవర్తించిన దానికి అనుగుణంగా ఆ ఎలిబి పిటిషన్ ఏమి అయిందో తెలియదుగాని ఫిబ్రవరిలో అదే ముద్దాయి మరొక తూరి డి.ఐ.జి.గారికి ఒక పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఆ పెటిషన్ ఇచ్చిన తరువాత డి.ఎస్.పి.గారు ఎంక్వయిరీ చేసినటువంటి పిటిషన్‌ను, అధ్యక్షా, తమరు కూడ క్రిమినల్ లాయరు, ఎస్.బి. ఇన్స్పెక్టరుగారు దాని ఎంక్వయిరీ జరిపించి, ఇది ఇంపార్టెంటు అధ్యక్షా, తమకు తెలుసు, మంత్రిగారికి కూడ తెలుసు అధ్యక్షా, ఒక మారి ఇన్స్పెక్షను అయిన తరువాత, రెండవ తూరి ఎస్.పి.ఇన్స్పెక్టరుతో విచారణ జరిపించి 13వ తేదీ ఆ సంబంధిత సబ్ ఇన్స్పెక్టరుగారు ఎస్.పి.గారికి రిపోర్టు సబ్ మిట్ చేస్తే 13వ తేదీ ఎస్.పి.గారు తక్షణమే కొండాపురము ఇన్స్పెక్టరుగారికి సర్కిల్ ఇన్స్పెక్టరుగారికి 16 వ తేదీ లోపల ఈ ఇద్దరు ముద్దాయులను ఎలిమినేటు చేసి చార్జిషీటు చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. అధ్యక్షా, దానికి సంబంధించిన విషయం కూడ ఉంది. కాబట్టి తమకు తెలుసు అధ్యక్షా.

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము :

(2) కడపజిల్లాలో శాంతిభద్రతల సమస్యను గూర్చి.

ఈ రకంగా ఎస్.టి.పి.ఓ ఇన్వెస్టిగేట్ చేసి దానిని మరొక సర్కిల్ ఇన్స్పెక్టర్ చేత చేయించి ఈ రకంగా చేస్తున్నప్పుడు గౌరవ మంత్రిగారు దీనికి సరి అయిన సమాధానం ఇవ్వవలసినదిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

మ.12.30 శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా విషయాలు చెప్పారు. నేను నా వివరణ ను ముందుగా తెలిపి మిగిలినవి స్వయంగా జరిగినవి నేను తెలుసుకున్నవి చెబుతాను. I thought there was necessity to go into the depth of the file. I did it Sir. Here I would like to give an assurance to the Hon'ble Members - what I said right from the beginning about maintenance Law and Order, still we stand by it and we will stick to it. అని గౌరవ సభ్యులకు సవివరంగా మనవిచేస్తున్నాను. ఎందుకంటే నేను irrespective of political affiliations we are going to maintain Law and Order. We will maintain it also. ఇక యీ ఆరమ్స్ విషయంలో కూడా- We are going to take a drive in the entire State. Already necessary instructions have been issued for the drive also to recover all these illicit arms Sir. That is already in progress. ఇక సీన్ ఆఫ్ అక్కరెన్సు విషయంలో రిపోర్టు యిచ్చిన దాని ప్రకారం డిస్టెన్స్ ఏ విధంగా మైన్టైన్ చేసారనేది ఆలోచన వస్తే నాకు కూడా అనుమానం వస్తున్నది. But now the alibi petition has been found to be true by one of the investigating officers and accordingly they have been deleted from the charge sheet. They have not been filed at all in the charge sheet. The charge sheet has already filed Sir. Now there is a course, open to the Hon' ble Members. Under the Criminal Procedure Code if he feels that some injustice has been done by deleting these people, Sir, you are well aware they have got an option open under the Criminal Procedure Code to file a private complaint. I need not advice all the Sir, and definity the Court also all go into the matter. If some injustice has been done, Sir, I would suggest to the Hon'ble Members to get into it. Though I am also not satisfied to some extent - but still I would advice the Hon'ble Members to take recourse to the Law that is available under the Criminal Procedure Code. With regard to the maintenance of Law and Order, you, just come to us in any aspect. Sir, you have now referred to one of the incidents in Pulivendala విషయంలో కొంత ట్రబుల్ ఉన్నది. అక్కడ దొమ్మరివాళ్ల సంగతి

(2) కడపజిల్లాలో శాంతిభద్రతల సమస్యను గూర్చి.

చెప్పారు. వారిమీద ఎటాక్ చేయడం జరిగింది. ఈ విషయంలో సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టరును వెంటనే సస్పెండు చేశాము. ఇక్కడ పార్టీల వారు ఎవరు యీ తప్పు చేసారు అనేది ప్రక్కకు పెట్టి వారు కాంగ్రెసు పార్టీవారు అయినా, యితర పార్టీలవారు అయినా - we did not try to spare any body. అని కూడా యీ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. We do not want to destroy the institution. We would like to rebuild the institution which has been destroyed and which has been put to shambles in the State. మేము యీ ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడదలచుకున్నాము. We would like to revive the glory of the institution.

శ్రీ డి.శివరామరాజు:- ఇక్కడ 3వ తేదీన సి.ఐ.గారు ఎస్.ఐ గారికి ఇన్స్ట్రక్షన్స్ యిచ్చారు. 16వ తేదీ లోపలే చార్జుషీటు అడిగితే ఇందులో ఏమి ఉంది ఏమైనా యిబ్బంది ఉంటే ప్రయివేటు కంప్లైయింట్ యివ్వాలంటున్నారు. దీనిమీద సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయించడానికి యీ ప్రభుత్వం అంగీకరిస్తుందా?

SRI D.K. SAMARASIMHA REDDY:- We will appeal to the Hon'ble Members to extend their full co- operation to us so that we can bring back the State properly on to the track.

MR.SPEAKER:- Yes one clarification only please, Mr.Siva Reddy. No more.

(INTERRUPTIONS)

SRI P.SIVA REDDY:- Sir, he is also one of the signatories. you please...

MR. SPEAKER:- You please don't plead for others.

శ్రీ డి.శివరామరాజు:- ఇపుడు దీనిమీద సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయించడానికి యీ ప్రభుత్వం అంగీకరిస్తుందా? మంత్రిగారు క్రిమినల్ లాయర్ కూడా కదా?

MR. SPEAKER:- You might say, he was an advocate but not a criminal.

(laughter)

Any reconsideration to file additional charge sheet based on fresh investigation?

SRI D.K. SAMARASIMHA REDDY:- Sir, if there is such direction from the chair......

MR. SPEAKER:- No, No. Let me clarify. To save my time in anxiety I suggested the gist of his (Mr.Siva Reddy's) speech. I am not interested in that.

SRI D.K. SAMARASIMHA REDDY:- Sir, then I am sorry. I know Sir and I am sorry there appears to be some communication gap. I hope I did not make my self clear while making this. Sir, there have been twelve accused that have been figured in the First Information Report. According to the First Information Report, the people who have been deleted; becasue I am not in a mood or I am not in a habit of suppressing anything from the Guest House. I would like to place the facts as they are before this Guest House. I do not want to hide any facts before this House Sir.

Out of these 12 accused, now two people have been eliminated from the Charge-sheet on the plea of alibi. Sir, what is the over-tact that has been attributed to these people is also one of the aspects - that - one has to look into. Sir, I have gone into that aspect also, because at the very out-set I made a submission before this august House that I already have gone into the depth of the file. I have gone into every piece of the paper that is available in the file - including some of the case dairies also - I have to look into them Sir. These two people who from have been eliminated the Charge-sheet, no doubt, as the Hon'ble member puts it, they have been attributed by a specific over-tact for each of the accused over the deceased - Sir, and the complaint also has been given by an injured witness - who had received - just I was looking to the nature of the wounds received; whether they are of superficial

(2) కడపజిల్లాలో శాంతిభద్రతల సమస్యను గూర్చి.

ones; or self- inflicted ones; was also a question that was bothering me. Then, I looked into that also. The injured received number of incised wounds Sir.

When we look into all these aspects, Sir, no doubt, the D.S.P. did investigate into the matter. The D.S.P., went into the matter. he dit not agree with the contentions that were raised in the alibi application. I am not disputing that fact Sir. But the Circle Inspector or the person who dit it as per the directions given by the S.P., he gave a Report that the Alibi is true. Now we are confronting with the two Reports. One is by the D.S.P. - and the other one is placed by the Sub-Inspector. Sir, the Sub-Inspector's Report is approved by the S.P., but the D.S.P. has directly went into the issue.

Sir, the point is - whether the D.S.P.'s report can be overruled by a Report submitted by the Sub-Inspector - is one of the points, one has to look into Sir. However, Sir, it is a report has been already formulated. A charge sheet was already filed. Under such circumstances what is the option left to us. There is not other option. The better option is only for them. If they feel they are aggrieved, they can go by way of a private complaint, so that, that can also be tagged down to the Criminal case.

So, I submit through you to the Hon'ble Members, Sir, let him think once again about it. We are quite reasonable. We want to have the justice done in this case Sir. That is my submission.

<u>మ.12.40</u> శ్రీ కె. సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):- అధ్యక్షా, మంత్రిగారు నిజాలు చెప్పారు. డి.ఎస్.పి. గారి రిపోర్టు ఎగ్రీ అయ్యారా? లేక ఎస్.పి.గారి రెకమెండేషన్స్ ఎగ్రీ అయ్యారా? రెకమండేషన్స్ చేసినా, ఎలిబి రెండు మాసాల తరువాత పెట్టుకున్న అర్జీని వారు ఇన్‌వెస్టిగేట్ చేశారు. మొదటి ఎల్‌బి పిటిషన్ నేరం జరిగిన రెండు రోజుల్లో పెట్టారు. దాన్ని రిజెక్టు చేశారు. డి.ఎస్.పి.గారు రెండు మాసాల తరువాత పెట్టిన అర్జీని అందులో, వారి సాక్ష్యం మొదటి అర్జీలో చెప్పినటువంటి సాక్ష్యాన్ని పేర్కొంటూ ఈ ఇన్‌వెస్టిగేషను స్క్రాప్ చేసి ఫర్‌దర్ ఇన్‌వెస్టిగేషన్‌కు

ఆర్డర్ చేసి, న్యాయం చేయడం మంచిది. అధ్యక్షా,సుష్టాత్ర్.రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తి ఇంటర్‌ఫియర్‌కావడం వల్ల యీవిధంగా జరిగింది. దయచేసి, అక్కడ ప్రజలకు న్యాయం జరుగుతుంది. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేస్తారనే అవకాశాన్ని, ప్రజల్లో ధైర్యాన్ని కలుగచేయడానికి అన్యాయం జరిగినటువంటి ఇన్‌వెస్టిగేషను స్క్రాప్‌చేసి, ఫర్దర్ ఇన్‌వెస్టిగేషన్‌ను సి.బి.సి.ఐ.డి. ద్వారా చేయించాలని, న్యాయం చూకూర్చేవిధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- సార్, దీనిలోపల ఒక ఇబ్బంది అయితే ఉన్నది. ఎందుకంటే సభను నేను నిర్వహించేటప్పుడు న్యాయమే చెప్పవలసిన బాధ్యత నా మీద ఉన్నది. కాబట్టి, సభను - I have to take the House into confidence and tell the facts as they are before the House. సార్, ఒక డి.ఎస్.పి. కి ఇన్‌వెస్టిగేషన్ చేయడానికి ఎలిబి అప్లికేషన్ ఇచ్చినప్పుడు, సార్, మళ్లీ ఒక ఎన్‌టి ఇన్‌స్పెక్టరు ఇన్‌వెస్టిగేషన్ చేయడం ఒక మంచి సాంప్రదాయం కాదని విశ్వసించే వారిలో నేను ఒకన్ని. ఒక సీనియర్ ఆఫీసర్ ఇన్‌వెస్టిగేషన్ చేస్తుంటే, జూనియర్ అఫీసర్ ద్వారా చేయడం అంటే, ఇది అంత మంచి సంప్రదాయం కాదేమోనని భావిస్తున్నాను. ఒక విషయం గౌరవసభ్యులు ఆలోచించాలి. సి.బి.సి.ఐ.డి. అడిగినంతమాత్రాన కేసుకు న్యాయం జరుగుతుందని భావించడం లేదు. కేసుకు దెబ్బ తగులుతుందనే భావంతో సలహా ఇస్తున్నాను. Let them file a private complaint. The Court can look into that Sir. అంతేకాదు, దీనిలో అన్యాయం జరుగుతా ఉంది. మీకు యీ జవాబులో చెప్పిన ప్రకారం అర్థమవుతుంది. మీరు చెప్పడానికి అవకాశంఉంటుంది. నేను అంగీకరిస్తున్నాను. కేసు ఇంటరెస్టులో దృష్టిలో పెట్టుకుని, యీ పరిస్థితుల్లో సి.బి.సి.ఐ.డి.కి ఇవ్వడం అంత భావ్యంగా ఉండదు. కావాలంటే, నేను అన్ని దృష్టిలో పెట్టుకుని ముందే చెప్పాను.

let it go to the regular Court by way of a private complaint.

MR. SPEAKER:- Yes - leave it there please.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయములు.

(1) బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమములో పనిచేయుచున్న వర్క్ ఇన్‌స్పెక్టర్ల సర్వీసులను క్రమబద్ధం చేయుటకు స్ఫూర్తి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- సమాజంలోని బలహీన వర్గాల వారికి పెద్ద ఎత్తున గృహనిర్మాణ కార్యక్రమాన్ని అమలు పరచడానికి, 1983 మే 8, 9 తేదీలలో జరిగిన

(1) బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమములో పనిచేయుచున్న వర్క్ ఇన్స్పెక్టర్ల సర్వీసులను క్రమబద్ధం చేయుటకు స్కీమ్.

కలెక్టర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అనుసరించి, ప్రతి 75 నుండి 100 గృహాలకు ఒక ఇన్స్పెక్టరు చొప్పున పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదిక మీద వర్క్ ఇన్స్పెక్టర్లను రిక్రూట్ చేసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ కలెక్టర్లను కోరింది. వారిని కాంటిన్జెంట్ ఉద్యోగిగా నెలకు రూ.500/- లు, సాంకేతిక, సాంకేతికేతర వర్క్ ఇన్స్పెక్టర్లకు 400/- రూపాయలు చొప్పున నిర్ణీత వేతనంపైన నియమించాలని కూడా కోరడం జరిగింది. వారి వేతనాల ఖర్చును రెండు శాతం పరిపాలన చార్జీల నుండి భరించాలని స్పష్టంగా తెలియజేయడమయింది. దరిమిలా, 1986 లో సాంకేతిక, సాంకేతికేతర వర్క్ ఇన్స్పెక్టర్ల నిర్ణీత వేతనాలను వరుసగా నెలకు రూ.700/- లు, 600/- లు చొప్పున పెంచడం జరిగింది. ప్రస్తుతం పనిచేస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్ల సంఖ్య ఈ క్రింది విధంగా వుంది.

1.సాంకేతిక వర్క్ ఇన్స్పెక్టర్లు 1209 (నెలకు రూ.700/- ల రేటు చొప్పున).

2.సాంకేతికేతర వర్క్ ఇన్స్పెక్టర్లు 446 (నెలకు రూ.600/- ల రేటు చొప్పున).

వర్క్ ఇన్స్పెక్టర్లు, తమ ఇబ్బందులు తెలియజేస్తూ ఒక విన్నపాన్ని సమర్పించారు. అంతేకాకుండా, ఈ క్రింది విషయాలను పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్పిటీషన్లను దాఖలు చేసారు.

1.89 రోజుల సర్వీసు తర్వాత సర్వీసులో బ్రేకు ఉండరాదు.

2.సర్వీసుల రెగ్యులరైజేషన్.

3.ప్రభుత్వ శాఖలలోని వర్క్ ఇన్స్పెక్టర్లతో సమానంగా వేతనాన్ని చెల్లించాలి.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొన్ని రిట్పిటీషన్లు పరిష్కరిస్తూ 89 రోజుల తర్వాత సర్వీసులో బ్రేకు ఉండరాదని ఆదేశించింది. మిగతా అన్ని వాదనలను త్రోసివుచ్చింది. ఇతర శాఖలలోని వర్క్ ఇన్స్పెక్టర్ల వేతనంతో సమానంగా వేతనాలను చెల్లించాలనే వాదనను హైకోర్టు అంగీకరించలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ లోని వర్క్ ఇన్స్పెక్టర్ల నియామకం ఒక ప్రత్యేక పధకం క్రింద, విశిష్ట పరిస్థితులలో జరిగిందని, వారి జీతభత్యాల ఖర్చులను గృహ నిర్మాణ అంచనాలు 2 శాతం పరిపాలనా చార్జీలు ఏర్పాటు చేసి అందులో నుండి భరించడం జరిగుతుందని హైకోర్టు అభిప్రాయపడింది. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలోని వర్క్ ఇన్స్పెక్టర్లను

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయములు:

(1) బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమములో పనిచేయుచున్న వర్క్ ఇన్‌స్పెక్టర్ల సర్వీసులను క్రమబద్ధం చేయుటకు స్కీము.

ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న లేదా శాశ్వత వర్క్ ఇన్‌స్పెక్టర్లతో పోల్చడానికి వీలులేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది.

వర్క్ ఇన్‌స్పెక్టర్ల సర్వీసుల రెగ్యులరైజేషన్ విషయాన్ని ప్రభుత్వంతో చర్చించవలసిందిగా 27-2-89 తేదీన జరిగిన బోర్డు సమావేశంలో బోర్డు తనను కోరిందని ఆ సంస్థ మేనేజింగు డైరెక్టరు తెలియజేస్తూ ఆ విషయాన్ని సిఫారసు చేసారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ల సర్వీసులను రెగ్యులరైజేషన్ చేసినట్లయితే వారికి రెగ్యులరు స్కేళ్లను ఇవ్వ వలసి ఉంటుంది. ఆ సంస్థ మేనేజింగు డైరెక్టరు పంపిన ప్రతిపాదనలను అంగీకరించినట్లయితే, సిబ్బంది పైన ప్రస్తుతం ఏడాదికి అవుతున్న వ్యయం రూ.1.26 కోట్ల నుండి రూ.2.59 కోట్లకు పెరుగుతుంది.

వర్క్ ఇన్‌స్పెక్టర్ల సర్వీసు రెగ్యులరైజేషన్ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. సంస్థ చేపట్టబోయే నిర్మాణపు కార్యకలాపాల పరిమాణాన్ని బట్టి ఎంత మంది వర్క్ ఇన్‌స్పెక్టర్ల సర్వీసు రెగ్యులరైజ్ చేయాలనే విషయం ఆధారపడి ఉంటుంది. వర్క్ చార్జ్‌డ్ సిబ్బంది, వేతనాలు, గోదాముల అద్దె, ఇతర అనుషంగిక చార్జీల వంటి వివిధ అంశాల వ్యయం కోసం కల్పించే పరిపాలనా చార్జీలు, నిర్మాణం కార్యకలాపాల పరిమాణానికి అనుగుణంగా ఉంటాయి.

నిర్మాణ వ్యయం నుండి తగ్గించిన 2 శాతం పరిపాలనా చార్జీల నుండి సిబ్బందికి జీతాలు చెల్లించాల్సి ఉంటుంది గనుక, నిర్మాణ కార్య కలాపాలను బట్టి వర్క్ చార్జ్‌డ్ సిబ్బంది కోసం లభ్యంగా ఉండే మొత్తాలలో వ్యత్యాసం ఉండగలదు. కాబట్టి నియమించు కునే వ్యక్తుల సంఖ్యలో కూడా వ్యత్యాసం ఏర్పడుతుంది.

ఎన్.ఎం.ఆర్. వర్కర్లు, వర్క్ చార్జ్‌డ్ సిబ్బంది ఉద్యోగులు, దినసరి వేతనపు ఉద్యోగుల సర్వీసుల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి, సిబ్బంది ప్రాథమిక అవసరాలను రూపొందించడానికి, వర్క్ చార్జ్‌డ్ సిబ్బంది ఎన్.ఎం.ఆర్ ఉద్యోగుల విషయాలకు సంబంధించి ఒక సమీక్షను చేపట్టడానికి సాగు నీరు, ఆయకట్టు అభివృద్ధి ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన అన్ని ఇంజనీరింగ్ శాఖలతో ఒక సమావేశాన్ని, ఏర్పాటు చేయాలని ప్రధాన కార్యదర్శి సలహా ఇచ్చారని ప్రధాన పరిపాలన (పి.ఇ.ఎం.బి) శాఖ పేర్కొన్నది. ఆ సమావేశంలో తీసుకోబోయే నిర్ణయాలు కోసం, రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు నిలిచి వున్నాయి.

(2) ఆదిలాబాదు జిల్లాలోని గిరిజను లకు పాక్షిక శాశ్వత గృహాల నిర్మాణము గూర్చి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ లోని వర్క్ ఇన్‌స్పెక్టర్ల సర్వీసుల రెగ్యులరైజేషన్ విషయానికి సంబంధించిన అనేక విషయాలను పరిశీలించిన పిదప వారి సర్వీసు రెగ్యులరైజేషన్ విషయంలో ఒక నిర్ణయాన్ని తీసుకోవడం జరుగుతుంది.

మ.12.50 శ్రీమతి యస్. ఉమా వెంకట్రామరెడ్డి (మేడ్చల్):- అధ్యక్షా, రాష్ట్రా నికి, దేశానికి పేరు పేరు ప్రతిష్టలు తెచ్చేటటువంటి ఒక కార్యక్రమంలో వర్క్స్ ఇన్‌స్పెక్టర్లు పని చేస్తున్నారు. ఈనాడు 1700 మంది వర్క్స్ యిన్‌స్పెక్టర్లు మన రాష్ట్రంలో పని చేస్తున్నారు వారికి కన్సాలిడేటెడ్ పే నాన్ టెక్నికల్ వారికి రూ.600, టెక్నికల్ వారికి రూ.700 యిస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అటెండర్స్ జీతాల కన్నా వారి జీతాలు చాలా తక్కువగా వున్నాయి. వారిలో కొందరు 10 సంవత్సరాల నుండి, కొందరు 7 సంవత్సరాల నుండి పని చేస్తున్నవారు కూడా వున్నారు. వారిని యిప్పటికీ పర్మనెంటు చేయలేదు. వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ కాలేదు. గత మార్చి 27 వ తారీకనాడు ఒక నిర్ణయం తీసుకున్నారు. 240 రోజులు కంటిన్యువస్‌గా పని చేసిన వారికి, లేదా 5 సంవత్సరాలు కంటిన్యూవస్‌గా పనిచేసిన వారిని పర్మినెంట్ చేయాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం ప్రకారం వీరిని కూడా పర్మి నెంట్ చేస్తే బాగుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను. కన్సాలిడేటెడ్ పేతో నాన్ టెక్నికల్‌గా పని చేసే వారిలో గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్స్ కూడా వున్నారు. టెక్నికల్ వర్క్స్ యిన్‌స్పెక్టర్స్‌లో ఇంజనీరింగ్, యల్.సి.ఇ. సర్టిఫికేట్లు తీసుకున్న వారు, ఐ.టి.ఐ. పాస్ అయిన వారుకూడా వున్నారు. అందువల్ల వారి విషయంలో, పాత పద్ధతి కాకుండా, మీరు బాగా ఆలోచించి ఇతర డిపార్టమెంట్స్‌లో మాదిరిగానే ఈ రూల్ వర్తింపజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- మేము ఆ విషయం పరిశీలిస్తాము. ఒక కమిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పరిశీలన చేయడం జరుగుతుంది.

(2) ఆదిలాబాదు జిల్లాలోని గిరిజనులకు పాక్షిక శాశ్వత గృహాల నిర్మాణము గూర్చి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, 1987-88 బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమం క్రింద రాష్ట్ర మంతటికి మంజూరైన 12,000 సెమిపర్మనెంటు గ్రామీణ గృహాల నుంచి ఆదిలాబాదు జిల్లాకు 2400 సెమిపర్మినెంటు గ్రామీణ గృహాలను కేటాయిస్తూ 14-7-1987 తేదీగల నెంబరు 430/ఎస్.1/87-1 ప్రభుత్వ మెమోలో ఉత్తరువులు జారీ అయ్యాయి.

(2) ఆదిలాబాదు జిల్లాలోని గిరిజనులకు పాక్షిక శాశ్వత గృహాల నిర్మాణము గూర్చి.

దరిమిలా, ఆదిలాబాదు జిల్లాగాను ఆదర్శజిల్లాగా అభివృద్ధి చేయడానికి గాను 22-8-1987 తేదీన ఇదివరకే ముఖ్యమంత్రిగారు జరిపిన సమావేశంలో రూ.2.80 కోట్ల ఖర్చుతో ఉపప్రణాళిక ప్రాంతంలోని గిరిజనుల నిమిత్తం ప్రత్యేక కార్యక్రమంగా ఆదిలాబాదు జిలా గిరిజన ప్రాంతాలలోని షెడ్యూలు తెగల వారికి ఒక్కొక్క ఇంటికి రూ.4,000 చొప్పున అదనపు సెమిపర్మనెంటు గ్రామీణ గృహాలను మంజూరు చేయాలని నిర్ణయించడమయింది.. ఆ ప్రకారంగా, 1987-88, 1988-89 సంవత్సరాల్లో ఉపప్రణాళిక ప్రాంతానికి గిరిజనుల నిమిత్తం ప్రత్యేక కేసుగా ఆదిలాబాదు జిల్లాకు రూ.4,000 ల యూనిటు వ్యయంతో 7,000 సెమి పర్మనెంటు గ్రామీణ గృహాలను మంజూరు చేస్తూ 10.2.1988 తేదీగల సాంఘిక సంక్షేమ (ఎస్) శాఖ ఎం.ఎస్. నెం.11 జి.ఓ.లో ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ప్రత్యేక కార్యక్రమం, వార్షిక ప్రణాళిక క్రింద చేపడుతున్న మామూలు బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమానికి అదనంగా వుంది. ఈ గృహాల నిర్మాణాన్ని చేపట్ట డానికి అవసరమైన నిధులను కూడా విడుదల చేయడమైనది.

బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమం నిమిత్తం ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెటులో మొత్తాలను కేటాయిస్తుంది. ఈ బడ్జెటును ఆర్థిక సంవత్సరంలో గృహ నిర్మాణ సంస్థకు వాయిదాలలో విడుదల చేయడమవుతున్నది. గృహాల నిర్మాణ ప్రగతి మున్నగు వాటిని దృష్టి లో పెట్టుకొని బలహీన వర్గాల గృహనిర్మాణ సంస్థ వారు జిల్లా కలెక్టర్లకు మొత్తాలను విడుదల చేస్తున్నారు.

ఇప్పటికే మంజూరైన సదరు గృహాలకు సంస్థ నిధులను విడుదల చేసింది.

అయితే, 1-10-1987 తేదీన అప్పటి ముఖ్యమంత్రి కార్యదర్శి ఆదిలాబాదు కలెక్టరుకు ఒక నోటును పంపారు. " ఆదిలాబాదు లోని గిరిజనుల ప్రయోజనార్థం 10,000 గృహాలను మంజూరు చేయడమవుతుందని" పేర్కొంటూ బోథ్, ఉట్నూర్, తాండూర్ బహిరంగ సమావేశాల్లో అప్పటి ముఖ్యమంత్రి గారు చేసినప్రకటనను తెలియజేస్తూ సదరు నోటును పంపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగు డైరెక్టరు 16-10-1987, 4-5-1989, 10-8-1989 తేదీగల తన లేఖలో, బహిరంగ సమావేశాల్లో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి వీలుగా ఆదిలాబాదు జిల్లాకు అదనంగా సెమిపర్మినెంటు గ్రామీణ గృహాలను మంజూరు చేయాలని, ఈ గృహాలను పూర్తి చేయడానికి రూ.3.9 కోట్ల అదనపు సబ్సిడి అంశాన్ని విడుదల చేయాలని అభ్యర్థించారు.

(2) ఆదిలాబాదు జిల్లాలోని గిరిజను
లకు పాక్షిక శాశ్వత గృహాల నిర్మాణము
గూర్చి.

ఆదిలాబాదు జిల్లా కలెక్టరు కూడ ఐ.టి.డి.ఎ., ప్రాజెక్టు అధికారి సదరు 19,400 యూనిట్ల (మామూలు కార్యక్రమం క్రింద 2,400 + దరిమిలా మంజూరైన 7,000 గృహాలు +26-9-1987 తేదీన ముఖ్యమంత్రిగారు ప్రకటించిన 10,000 గృహాలు) మా చేపట్టారని, అందులో దాదాపు 85 శాతం గృహాల నిర్మాణం పని పూర్తి అయిం దని, మిగతా ఇళ్ల నిర్మాణం పని బాగా చురుకుగా సాగుతున్నదని పేర్కొంటూ అప్పటి ముఖ్యమంత్రిగారి ఉత్తరువుల ప్రకారం 10,000 సెమిపర్మనెంటు గ్రామీణ గృహాలను చేపట్టడానికై అవసరమైన ఉత్తరువులను జారీచేయవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ విషయాన్ని చురుకుగా పరిశీలించడం జరుగుచున్నది.

శ్రీ సి.రామచంద్రారెడ్డి (ఆదిలాబాదు):- అధ్యక్షా, ఇది చాలా సున్నితమైన సమస్య, గత ప్రభుత్వం ఆదిలాబాదు జిల్లాను ఆదర్శ జిల్లాగా ప్రకటించి ఎన్నో వాగ్దానాలు చేసింది. ఆ వాగ్దానాలు ఎన్నికల దృక్పథంతోనో, లేక తమ యొక్క ప్రాబల్యం పెంచుకోవడానికో, ఒక దృక్పథంతో చేసిన కార్యక్రమం అని మనవి చేస్తున్నాను. అక్కడ 19,400 ఇండ్లను ఐ.టి.డి.సి. ద్వారా, కలెక్టరు గారు ఇళ్లు కట్టడానికి ఆర్డర్సు యివ్వడం జరిగింది. ప్రతిఇంటికి రూ.4 వేలు యివ్వవలసి వుంటే, రూ.2 వేలు రూ.15 వందలు మాత్రమే యివ్వడం జరిగింది. శాసనసభ్యులమైన మేము కాని, మండల ప్రజా పరిషత్తు ప్రెసిడెంట్లు కాని, సర్పంచులు గాని గ్రామాలకు వెడితే మమ్మల్ని గల్లా పట్టి అడిగే పరిస్థితి వుంది మా యొక్క పరిస్థితిని దృష్టిలో వుంచుకొని యిప్పటికైనా మంత్రిగారు, 10 వేల గృహాలకు అవసరమైన రూ.4 కోట్లు కేటాయిస్తారా? మినిష్టరు గారు తమ నివేదికలో 85 శాతం యిళ్లు కంప్లీటు అయ్యాయని చెప్పారు. ఇది అబద్ధమని నేను ఈ సభా ముఖంగా తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను, 19,400 గృహాలకు భూములను మాత్రం మంజూరు చేయడం జరిగింది. మిగతావి డబ్బు, సిమెంట్, కర్ర, గృహాలకు అవసరమైన.....

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ రెండు, మూడు నిమిషాల్లో అడగండి. ప్రశ్న రూపంలో రెండు, మూడు మాటల్లో అడగండి. మీకు ఏమి కావాలనేది స్ట్రెయిట్ క్వశ్చన్‌గా అడగండి.

శ్రీ సి. రామచంద్రారెడ్డి. 10 వేల ఇళ్లకు డబ్బు కేటాయిస్తారా? లేదా? 85 శాతం కంప్లీటు అయినట్లుగా వారు చెప్పింది అబద్ధం మీరు దయతో అవకాశం యిచ్చారు. ఈ సమస్య సున్నితమైనది. గ్రామాల్లో మమ్మల్ని కొట్టే పరిస్థితి ఏర్పడింది. ఆదుకోవలసిన అవసరం మీకు వుంది. దయతో అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

(2) ఆదిలాబాదు జిల్లాలోని గిరిజనులకు పాక్షిక శాశ్వత గృహాల నిర్మాణము గూర్చి.

మిస్టర్ స్పీకర్:- సూటిగా అడగండి.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- పోయిన ప్రభుత్వం ప్రగల్భం కొరకు ప్రకటించినా, ఇది ప్రజల సమస్య కనుక, గిరిజనుల, బడుగు వర్గాల సమస్య కనుక, అట్టడుగు వర్గాల సమస్య కనుక వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- స్ట్రెయిట్ క్వశ్చన్ అడగండి. సమాధానం వస్తుంది.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- 19,400 ఇళ్లకు మంజూరు యివ్వడం జరిగింది. ఇంకా 10 వేల ఇళ్లకు మంజూరు యివ్వవలసి వున్నది. మంజూరు అయిన ఇళ్ల విషయంలో ప్రొసీడింగ్స్ కూడా యివ్వడం జరిగింది. కానీ వారికి రూ.2 వేలు రూ.1500, ఆ విధంగా మాత్రమే యివ్వడం జరిగింది. ఇప్పటికైనా 10 వేల ఇళ్లకు అవసరమైన రూ.4 కోట్లు యివ్వవలసిందిగా కోరుతున్నాను. గిరిజనులకు. గిరిజన ప్రాంతంలో నక్సలైట్స్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు డబ్బు యిస్తున్నాము కనుక దాని నుండి అయినా రూ.4 కోట్లు కేటాయిస్తారా? లేదా?.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పారు, నేను యిచ్చిన స్టేట్‌మెంట్‌లో పనులు పూర్తి అయ్యాయని యిచ్చాననీ, కానీ పనులు పూర్తి కాలేదని వారు చెప్పారు. ఇప్పుడే అధికారులు చెప్పిన వార్త ప్రకారం పనులు పూర్తి అయ్యాయి కానీ డబ్బు పే చేయలేదు .పరిశీలన చేయడం జరుగుతుంది. అప్పటి ముఖ్యమంత్రి పబ్లిక్ మీటింగ్స్‌లో 10 వేల ఇండ్లు అని చెప్పారో, ఆ విషయం పరిశీలన చేయడం జరుగుతుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో వుంచుకొని చేయవలసి వున్నది. ఇవన్నీ ప్రభుత్వం ఆలోచన చేసి తప్పక చేస్తుంది. ఈ ప్రభుత్వం ట్రైబల్స్‌కు చేయాలనే చిత్తశుద్ధితో వుంది. తప్పక పరిశీలన చేసి చేయడం జరుగుతుంది.

మ.||1.00| Mr.Speaker :- Next call attention. To call the attention of Minister for Finance and Power regarding removal of Special Officer and handing over of AMAL College ....

(Interruptions)

శ్రీ పి.పురుషోత్తమరావు :- అధ్యక్షా, నాకూ అవకాశం యివ్వండి.

Mr.Speaker :- I am sorry! I have to do business. Don't interrupt. Please resume your seat. I have not called you and I will not call you. I am Sorry. Please resume your seat. Minister for Higher Education ...

(3) అనకాపల్లి ఎ.ఎమ్.ఎల్. కళాశాల ప్రత్యేక అధికారిని దానిని పూర్వపు యాజమాన్యానికి అప్పగించుట గూర్చి.

శ్రీ పి.పురుషోత్తమరావు :- నేనూ నోటీసు యిచ్చాను.

Mr.Speaker :- Don't interrupt. Plase resume your seat.

శ్రీ పి.పురుషోత్తమరావు :- అవకాశం యివ్వకపోతే ఎట్లాగు? యిప్పటికే మూడు సార్లు అయినది.

Mr.Speaker :- I won't allow you. There is no time for me. You must cooperate.

శ్రీ పి.పురుషోత్తమరావు :- యిది చాలా ప్రధానమైనది. అవకాశం యివ్వండి.

శ్రీ డి.నర్సయ్య (ఆసిఫాబాదు) :- నాకూ అవకాశం యివ్వండి.

Mr.Speaker :- Please resume your seat. Both of you, please resume your seat. I am asking you. There is no time. You must realise your sense of responsibility. Please resume your seat. I am asking you to resume your seat. దయచేసి కూర్చోండి. సహకరించకపోతే ఎట్లా? మీకు యిష్టము లేకపోతే బయటకు వెళ్లండి. I won't bother about it. If you want to leave the House, go away, I won't mind, please sit down. No more, please. The Minister for Higher Education.

శ్రీ పి.పురుషోత్తమరావు :- ఇది ఇంపార్టెంటు సబ్జెక్ట్.

(ఇంటరప్షన్స్)

Mr.Speaker :- I will ask you to get out, if you so want.

శ్రీ పి.పురుషోత్తమరావు :- అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? పోతాను.

Mr.Speaker :- Yes, you can go. There must be a sense of responsibility for each Member. There is a lengthy business. You can go away.

పి.పురుషోత్తమరావు :- అవకాశం ఇవ్వకపోతే పోతాను.

మిస్టర్ స్పీకర్ :- పో.

3. అనకాపల్లి ఎ.ఎమ్.ఎల్. కళాశాల ప్రత్యేక అధికారిని దానిని పూర్వపు యాజమాన్యానికి అప్పగించుట గూర్చి.

Sri K.Rosaiah :- On receipt of allegations against the management of A.M.A.L. College, Anakapalle, the Director of Higher Education conducted enquiries in May, 1983, as per the Government orders. Based on the enquiry report a show cause notice was issued in Director's proceedings dt. 1-6-1983 to Sri B.V.A.S.Naidu, correspondent of the college under the provisions of A.P.Education Act 1982 to state as to why the management should not be suspended and a Special Officer be appointed for the college. The Correspondent of the college filed W.P. in A.P.High Court which was disposed on 23-12-83.

As per the Court directions the explanation submitted by the Corresponde was examined by the Director of Higher Education and orders were issued in Director of Higher Education's proceedings dt.3-5-1984 suspending the management of A.M.A.L.College, Anakapally and a Special Officer was appointed. He assumed charge on 16-5-1984. At present the Principal of the Government College, Chodavaram is continuing as part time Special Officer of A.M.A.L. College, Anakapalle.

In addition to a number of administrative irregularities committed by the Management, the Director of Higher Education's Enquiry reveals that various financial irregularities were committed by the Management, as indicated below.

a) An amount of Rs.18.78 lakhs towards undisbursed scholarship amounts and unauthorised diversions has not been remitted back to Govt. inspite of several reminders issued to the College Management.

b) An amount of Rs.22.93 lakhs drawn by the Management as excess grant till 1983-84 was not remitted back to Government inspite of several reminders and there is no response from the college management.

(3) అనకాపల్లి ఎ.ఎమ్.ఎల్. కళాశాల ప్రత్యేక అధికారిని దానిని పూర్వపు యాజమాన్యానికే అప్పగించుట గూర్చి.

c) An Electronic Stencil Cutter valued Rs.35,000/- purchased from college funds was not installed in the college.

The Special Officer is making efforts to rectify the various administrative lapses, irregularities and also to recover the amounts from the Management as mentioned above.

However, as the present Special Officer who is Principal of Government College, Chodavaram is making weekly visits to the A.M.A.L.College, the Commissioner of Collegiate Education has recommended that it is necessary to appoint a full time Special Officer to ensure effective action to rectify all the various irregularities.

With refere to the representations of M.L.A., Anakapalle and others, the question of taking over of the College by Government has been under consideration. Meanwhile, about 83 Lecturers of the College submitted a memorandum to Chief Minister requesting to restore the college administration to the private management (Governing Body) and this issue is also under consideration and no decision is taken as yet.

శ్రీ డి. వీరభద్రరావు :- అధ్యక్షా, అప్పట్లో డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌గా ఉన్న సతీనాయర్‌గారు, స్పెషల్ ఆడిటర్స్‌తో, డెప్యూటీ డైరక్టర్స్‌తో వెళ్లి రూ.52 లక్షల, 53 వేల, 234 గ్రాంట్స్ మిస్‌యూజ్ అయినట్లు నిర్ధారణ చేశారు. స్పెషల్ ఆఫీసర్ కూడా వెళ్లి రూ.50 లక్షల, 8 వేల 197 రికవరీ చెయ్యడానికి ఉందని, అందుకు తగిన చర్యలు కూడా తీసుకోవాలని కోరితే, ఆ వర్తక సంఘానికి, ఎరెస్ట్‌వైల్ మేనేజిమెంట్‌కు ఉత్తరాలు వ్రాశారు. కాని మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో రూ.41 లక్షల, 71 వేలు మాత్రమే రికవరీ చెయ్యడానికి తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దానిని రెక్టిఫై చేసి రూ.52 లక్షలు రికవరీ చెయ్యడానికి తగు ఏర్పాట్లు చేస్తారా? ప్రస్తుతం ఒక ఆడిట్ పార్టీని ప్రభుత్వం అక్కడకు పంపినట్లు తెలిసింది. వారితో చెప్పింది నిర్ధారణగా ఏమంటే, అక్కడ గల రూ.52 లక్షలు మిస్‌యూజ్ అయింది, కానట్లుగా ఎకౌంట్స్ టేంపర్ చేసో, ఫాల్స్ ఓచర్స్ క్రియేట్ చేసో రూ.52 లక్షలు మాఫీ చేయాలని, ఎకౌంట్స్ తిరిగి రీఆడిట్ చేయడానికి టీమ్‌ని పంపినట్లు తెలిసింది. అటువంటివి జరగకుండా హామి ఇస్తారా? ఎలక్ట్రానిక్

(3) అనకాపల్లి ఎ.ఎమ్.ఎల్. కళాశాల ప్రత్యేక అధికారిని దానిని పూర్వపు యాజమాన్యానికి అప్పగించుట గూర్చి.

స్టైన్సిల్ కట్టర్ కాలేజికి కాని, స్వంతానికి వాడుకుంటున్నట్లు ప్రభుత్వమే చెప్పింది. దానిపై ఏవిధంగా క్రిమినల్ చర్య తీసుకున్నారు? రూ.42 లక్షలు సంవత్సరానికి ఫుల్ గ్రాంట్-ఇన్- ఎయిడ్ వస్తుంది. చాలా పెద్ద కళాశాల. 7 సంవత్సరాల నుంచీ వర్తక సంఘాల వారు రైతుల నుంచి వల్తర్ అని డబ్బు వసూలు చేసి, కాలేజికి ఇస్తామని అన్నారు. కాని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. దానిని టేకోవర్ చేస్తే, కాంపెన్సేషన్ కూడా చెల్లించే అవసరం లేదు. టేకోవర్ చేసుకోవడానికి తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె.రోశయ్య :- మూడు ప్రశ్నలు ప్రధానంగా అడిగారు. రూ.41 లక్షల రికవరీకి వచ్చిందని, ఒరిజినల్‌గా డి.హెచ్.ఇ. ఎగ్జామిన్ చేసినప్పుడు రూ.52 లక్షలని అన్నారు. ప్రిలిమరీ రిపోర్టులో ఏముందో తెలియదు కానీ రెండు సార్లు డి.హెచ్.ఇ. వెళ్లి ఎంక్వయిరీ చేశారు. ఇది గత ప్రభుత్వంలోనే జరిగింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత కాదు. బహుశా వారే దరఖాస్తు ఇచ్చి, ఎంక్వయిరీ చేయించమని వ్రాయించి ఉంటారు. మళ్లీ హైకోర్టుకు వెళ్ళిన తరువాత కూడా వారు తిరిగి చూడమంటే, మళ్లీ డి.హెచ్.ఇ. వెళ్ళి చూశారు. ప్రభుత్వం వద్ద గల రిపోర్టు ప్రకారం రూ.41 లక్షలు. అయితే వారు చెప్పినట్లు రూ.52 లక్షలు ఉంటే ఉంటాయి. లీనియన్స్ అనే ప్రశ్నే లేదు. రైటాఫ్ ప్రసక్తే లేదు. జాగ్రత్తగా చూసి, ఆఖరి పైసా వరకూ రాబడతాము. ఇప్పుడున్న స్పెషల్ ఆఫీసర్ చోడవరం కాలేజి ప్రిన్సిపాల్. బకాయిలు రాబట్టమని, ఎలక్ట్రానిక్స్ స్టైన్సిల్ కట్టర్‌ను కాలేజీలో ఇన్‌స్టాల్ చేసేట్లు చూడమని పదేపదే చెబుతున్నా, ఆయన అంత శక్తివంతంగా ప్రయత్నం చేస్తున్నట్లు కనిపించలేదు.

మ.||1.10| చేసినా కూడా విథౌట్ రిజల్ట్స్ ఆయిన ప్రయత్నం కనపడుతోంది. ఆడిట్ పార్టీ వాళ్లు వీళ్లనందరినీ సర్దుబాటు చేయమని పంపించినట్లు తెలుస్తున్నదీ, అన్నారు. కేవలం ఊహాజనితం అయిన అపోహలతో కూడుకొన్నది. స్థానికంగా ఉండే తగాదాలతో చేసే ఆలోచనే తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి అలాంటి దురదృష్ట కరమయినటువంటి ఆదేశాలు ఇచ్చి – ఎవరయినా బకాయీ ఉంటే రైటాఫ్ చేయమని కానీ, దొంగతనం చేస్తే క్షమించవలసిన అవసరం కానీ లేదు. "వుయ్ ఆర్ వెరీ క్లియర్ యాజ్ అన్ డేట్". జాయింట్ డైరెక్టర్ గారు కూడా అక్కడున్నారు. లెక్కలు చూస్తున్నారు. లెక్కలు చూచి తనిఖీ చేసిన తరువాత కూడా they are all subject to scrutiny by any Member of the House. కనుక మేము ఏదో దొంగతనం చేయడమో, లెక్కలు చూసే సర్దుబాటు చేయడమో తప్పు చేసిన వారిని ఉపేక్షించడమూ రెండూ ఉండవు.

(4) సోమశిల ప్రాజెక్టు యొక్క దక్షిణ, ఉత్తర ఫీడరు కాల్వలను గూర్చి.

Sri D.Veerabhadra Rao :- Mr.Speaker Sir,

Mr.Speaker :- Mr.Veerabhadra Rao, you have seen the fate of Mr. Purushothama Rao. If you do not heed to my advice, you will be met with the same fate. Please resume your seat.

4.సోమశిల ప్రాజెక్టు యొక్క దక్షిణ, ఉత్తర ఫీడరు కాల్వలను గూర్చి.

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- 2.750 లక్షల ఎకరాల మాగాణిలో ప్రస్తుతమున్న ఆయ కట్టును స్థిరీకరించి, రబీ క్రింద ఆరుతడిమెట్టలో 1.390 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యాలను సమకూర్చాలని సోమశిలప్రాజెక్టు ఉద్దేశిస్తున్నది. సాగునీటి కార్యాలకోసం 75శాతం ఆధారం చొప్పున సోమశిల రిజర్వాయరు స్తోమత సుమారు 49 టి.ఎం.సి.గా లెక్కకట్టడమవుతున్నది. ప్రాజెక్టు నివేదికలో వివరించిన విధంగా నీటి పరిమాణం అవసరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| వరుస సంఖ్య | కాలువ | మొత్తం నీటి అవసరం |
|---|---|---|
| 1. | పెన్నారు డెల్టా | 24.147 టి.ఎం.సి |
| 2. | కనుపూరు కాలువ | 6.706 టి.ఎం.సి |
| 3. | కావలి కాలువ | 8.299 టి.ఎం.సి |
| 4. | దక్షిణ ఫీడరు కాలువ | 4.557 టి.ఎం.సి |
| 5. | ఉత్తర ఫీడరు కాలువ | 4.819 టి.ఎం.సి |
| | మొత్తం | 48.528 టి.ఎం.సి. |

ఉత్తర ఫీడరుకాలువ సోమశిల రిజర్వాయరు ఎడమ వైపు నుంచి ప్రారంభమవు తుంది. దీని మొత్తం పొడవు 72.92 కి.మీ., 34 చెరువులు, నదీ కాలువల క్రింద మాగాణి ఆయకట్టులోని 23,000 ఎకారాలను స్థిరీకరించేందుకు సాగునీటి సౌకర్యాలు సమకూర్చడానికి సుమారు 27 గ్రామాలలో రబీ సీజనుల ఆరు తడిమెట్ట పంటలలోని 20,000 ఎకరాలలో సాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి దీనిని ఉద్దేశించడమయింది. సోమశిల రిజర్వాయరు నుంచి ఉత్తర ఫీడరు కాలువకు కేటాయిం చిన నీరు 4.82 టి.ఎం.సి.లు ఇప్పటి వరకు సాధించిన మొత్తం స్థిరీకరణ, ఖరీఫ్‌లో 11,158 ఎకరాల మాగాణి, రబీ సీజనులో 1,000 ఎకరాల ఆరు-తడి మెట్టభూమి.

(4) సోమశిల ప్రాజెక్టు యొక్క దక్షిణ, ఉత్తర ఫీడరు కాల్వలను గూర్చి.

మొత్తం రూ.14.43 కోట్ల అంచనా ఖర్చులో నుంచి, రూ.6.73 కోట్ల విలువగల నిర్మాణపు పనులు ఇంతవరకు పూర్తి చేయడమయింది. మిగిలిన పనులను, నిధుల లభ్యత ఆధారంగా త్వరలోనే పూర్తిచేయాలనే కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

దక్షిణ ఫీడర్ కాలువ, 2.580 కి.మీ. వద్ద సోమశిల-కందలేరు వరద ప్రవాహ కాలువ నుంచి ప్రారంభమయి, 76.20 కి.మీ. దూరం ప్రవహిస్తుంది. ఖరీఫ్‌లో 41 చెరువుల క్రింద 16,000 ఎకరాల మాగాణి ఆయకట్టును స్థిరీకరించడానికి, రబీ సీజనులో ఆరుతడి మెట్ట పంటల కోసం 25,000 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీటి సౌకర్యాలను సమకూర్చడానికి ఈ కాలువను ఉద్దేశించడమయింది. దీనిపై 1990, మార్చి వరకు రూ.5.25 కోట్ల వ్యయాన్ని భరించడమయింది. దక్షిణ ఫీడరు కాలువను పూర్తి చేసేందుకు మిగిలిన రూ.10.73 కోట్ల మొత్తం అవసరమవుతుంది.

సోమశిల రిజర్వాయరు నుంచి 75 శాతం ఆధారం చొప్పున పై నీటి కేటాయింపు దృష్ట్యా, అదనపు ఆయకట్టును సాగుచేయడం కోసం రిజర్వాయరు నుంచి హయ్యర్ కాంటూర్ కాలువను చేపట్టడానికి సాధ్యపడక పోవచ్చును. పెన్నారు బేసినులకి పరిమితమైన ప్రవాహాల మూలంగా, ఏదైనా తొడిపోత సాగునీటి పథకాలను చేపట్టడానికి కూడ వీలుపడకపోవచ్చును.

డాక్టర్ బి.సుందర రామిరెడ్డి (ఆత్మకూరు) :- ఈ సోమశిల ప్రాజెక్టుకు సంబంధించి ఉత్తరపు కాలువా, దక్షిణపు కాలువా సోమశిల ప్రాజెక్టు ఫస్ట్ స్టేజ్‌లో అంతర్భాగం. ప్రాజెక్టు డ్యామ్ పూర్తి అయిపోయింది. పెన్నా డెల్టా వద్ద స్థిరంగా జరిగిపోయింది. కావలి కాలువ కూడా ఇంచుమించు పూర్తి అయింది. కనుపూరు కాలువ కూడా పూర్తి అయింది. దురదృష్టవశాత్తు గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల ఉత్తరపు దక్షిణపు కాలువలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కరువు కాటకాలకు నిలయమయిన ఆ ప్రాంతం ఈనాడు నీరు త్రాగేడానికి కట కట ఉన్న విషయం మీ ద్వారా మంత్రిగారికి చెప్పేదానికి చింతిస్తున్నాను. ప్రత్యేకంగా ఉత్తరపు కాలువ విస్తరణకు ఆత్మకూరు నియోజక వర్గం ప్రాణప్రదమైనటువంటిది. పెన్నా నదికి ఎడమవైపు, కుడివైపున ఆత్మకూరు నియోజక వర్గంలో ప్రవహించే దానికి ఈ కాలువలు పూర్తి చేస్తేనే కానీ ఈ నియోజకవర్గ అభివృద్ధికి దోహదం అవుతుంది అన్న విషయం తెలియచేస్తూన్నాను. ఉత్తరపు కాలువ ముఖ్యంగా కొన్ని కట్టడాలు చేపడితే తప్ప కాదు. బొగ్గేరు, కావేరి వాగు వీరాపేరు వాగుల మీద యాక్విడెక్ట్సు కొన్నిటికి, సైఫన్స్ కానీ కట్టవలసిన పరిస్థితి ఉంది. ఇప్పటి వరకూ ఎస్టిమేట్స్ కాలేదు. డిజైన్స్ అలాగే అసంపూర్తిగా ఉన్నాయి. ఈ స్ట్రక్చర్స్ పూర్తి అయితే కానీ కాలువలు

(4) సోమశిల ప్రాజెక్టు యొక్క దక్షిణ, ఉత్తర ఫీడరు కాల్వలను గూర్చి.

పొడిగించడానికి అవకాశం లేదు. ఎప్పుడు ఈ కట్టడాలు పూర్తి చేస్తారు? గత అసెంబ్లీలో ఈ ప్రస్తావన చేసినప్పుడు ఆనాడు మంత్రిగా ఉన్నటువంటి కృష్ణమూర్తి గారు చెబుతూ 1990లో ఈ కాలువలు పూర్తి చేస్తామని కమిట్ చేయడం కూడా జరిగింది. 1990 వచ్చింది. ఇంకా అసంపూర్తిగా ఉన్నాయి. ఎప్పటికి పూర్తి అవుతాయి? ఇంకో విషయం ఏమంటే ఈ కట్టడాలు పూర్తి చేయాలి ఎందుకంటే ఈ కాలువ ఇంకా కొన్ని ప్రాంతాలకు కొన్ని గ్రామాలకు పొడిగించడానికి అవకాశం ఉంది కాబట్టి ఈ కాలువను హస్నాపూరు గ్రామానికి పొడిగించాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

హయ్యర్ కాంటూర్ కెనాల్‌కి అవకాశం లేదేమోనని నీరు లభ్యం కాదనీ వారు చెప్పడం జరిగింది. వారిచ్చిన స్టేట్‌మెంట్‌లో ఉంది. మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అక్కడున్నటువంటి దుర్భిక్షప్రాంతానికి హయ్యర్ కాంటూర్ ద్వారా నీటిని అందించడానికి వేరే మార్గం లేదు. దీనికే అవకాశం ఉంటుందీ అని ఆనాడు శివరామకృష్ణ గారు సి.ఇ గా ఉన్నప్పుడు వారితో చర్చించినప్పుడు వారు టెక్నికల్‌గా ఫీజిబిలిటీ ఉందని కూడా చెప్పారు. నీరు కూడా ఉందని చెప్పడం జరిగింది. కాబట్టి మీరు దానిని ప్రత్యేకంగా పరిశీలించి ఇన్వెస్టిగేషన్ చేయించి హయ్యర్ కాంటూర్ కెనాల్ ఏర్పాటు చేసేదానికి మీరు ప్రయత్నం చేయాలని మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ కాలువ ప్రక్కనే ఉన్న ఇరిగేషన్ ట్యాంక్స్ ఎత్తులో ఉన్నాయి. కాలువలు లోలెవల్లో ఉన్నాయి. చెరువులో నీళ్లు అంతా కూడా కాలువలోకి పర్‌క్యులేట్ అవుతున్నాయి. కాబట్టి ఫ్లడ్ సీజన్‌లో కాలువ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అక్కడున్న ఇరిగేషన్ టాంక్స్‌కు ఫీడ్ చేయడానికి వసతి కలిగించాలని కోరుతున్నాను. ఇంకో ముఖ్యమయిన విషయం ఈ కాలువలు అంతా కూడా గ్రామాల ప్రక్కనే పోతున్నాయి. రెండు మూడు కిలోమీటర్ల దూరంలో మీరు బ్రిడ్జెస్ కట్టాలి. వ్యవసాయ పనులన్నీ స్తంభించి పోయాయి. రైతులు వ్యవసాయ పనులకు పోవాలన్నా, పశువులు మేతకు పోవాలన్నా, ఎడ్ల బళ్లు పోవాలన్నా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి గ్రామం దగ్గరా ఒక బ్రిడ్జిని మీరు ఏర్పాటు చేసేదానికి ప్రయత్నం చేయాలి. దక్షిణపు కాలువ చాలా ముఖ్యమయినది. నా నియోజకవర్గానికి సంబంధించి ఉంది. దీనికి దక్షిణపు కాలువ తప్ప వేరే గత్యంతరం లేదు. కలువాయి చేజెర్ల, పొదలకూరు మండలాలకు సంబంధించి కాలువలు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయి. కలువాయి ట్యాంక్ మూడువేల ఎకరాల ఆయకట్ ఉంది. అక్కడ ప్రాజెక్టు ఉండీ గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచీ పంట లేనటువంటి పరిస్థితి ఉంది. రెండు కిలోమీటర్ల కాలువ అసంపూర్తిగా ఉన్నందువల్ల ఈ ప్రాంతానికంతా కూడా నీరు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. మీరు డిపార్టుమెంటు ద్వారా

మీరు తీసుకొన్న కంట్రాక్టర్ రావడం లేదు అంటున్నారు. కాలువ పూర్తి చేయడానికి త్వరితగతిని చర్య తీసుకోవాలని నిధులు ఇవ్వాలనీ, హయ్యర్ కాంటూర్ కెనాల్‌కు లిఫ్ట్ ఇరిగేషన్ పెడతారనీ, బ్రిడ్జిస్ వసతి కూడా మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- గౌరవ సభ్యులు చెప్పారు. మీకు తెలుసు. నేను ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది. ఇంతకు ముందు నార్త్ ఫీడర్ సౌత్ ఫీడర్ ఆఫ్ సోమశిల 1984-85 నుంచీ 1989-90 వరకూ మనకు రూ.74 నుంచీ 75 లక్షల వరకూ దానికి శాంక్షన్ చేయడం, ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా నార్త్ ఫీడర్, సౌత్ ఫీడర్ కూ జరిగింది. కాబట్టి ఇవన్నీ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం కూడా సోమశిలకు రూ.5 కోట్లు 1990-91లో పెట్టడం జరిగింది. దానిలో రూ.80 లక్షలు నార్త్ ఫీడర్‌కూ, సౌత్ ఫీడరుకు రూ.60 లక్షలూ పెట్టడం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితులను బట్టి వీటిని అన్నిటినీ పూర్తి చేయాలని ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉంది. కానీ పరిస్థితులు మీకు బాగా తెలుసు. కాబట్టి ఇవన్నీ కూడా ఆలోచన చేయడం జరుగుతుంది. ఇచ్చిన సలహాలు కూడా తీసుకోవడం జరుగుతుంది. హయ్యర్ కాంటూర్ దానిలో లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టడానికి కానీ లేకపోతే ఏదయినా ప్రత్యామ్నాయం ఆలోచన చేయడం గానీ ఇప్పుడు వీలు కాదని అనిపిస్తోంది. ఈ స్టేట్‌మెంట్‌లో కూడా చెప్పడం జరిగింది. ఏదయినా ఉంటే ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మనవి చేస్తున్నాను.

## సభాసమక్షములో ఉంచిన పత్రములు

(1) Report of the Commission of Inquiry to enquire into the circumstances leading to certain incidents that took place at Rajahmundry on 27.1.88:

"A copy of the Report of the Commission of Inquiry to enquire into the circumstances leading to certain incidents that took place at Rajahmundry on 27.11.1988, together with the Memorandum of action taken thereon, as required under sub-section (4) of Section 3 of the Commissions of Inquiry Act, 1952."

(2) 29th Annual Report of the Tungabhadra Steel Products Ltd., for 1988-89:

"A copy of the 29th Annual Report of the Tungabhadra Steel Products Limited for the year 1988-89 together with the Auditors' Report thereon, as required under Section 619-A(2) of the Indian Companies Act, 1956".

(3) 11th, 12th and 13th Annual Reports and Accounts of the A.P. State Construction Corporation Ltd., for 83-84, 84-85 and 85-86:

"A copy on each of the 11th, 12th and 13th Annual Reports and Accounts of the Andhra Pradesh State Construction Corporation Limited for the years 1983-84, 1984-85 and 1985-86 together with the Audit Reports thereon, in compliance with Section 619-A(2) of the Indian Companies Act, 1956."

(4) Consolidated Accounts and Review of the Audit Reports of Panchyhat Samithis and Zilla Parishads for 85-86:

"A copy of the consolidated Accounts and Review of the Audit Reports of Panchayat Samithis and Zilla Parishads for the year 1985-86, as required undre Section 36(4) read with Section 65 of the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals Act, 1986".

(5) Report of the C & A.G. of India for 88-89 Vol.I (Revenue Receipts) of the Govt. of Andhra Pradesh:

"A copy of the Report of the Comptroller and Auditor General of India for the year 1988-89 Vol.I (Revenue Receipts) of the Government of Andhra Pradesh as required under Clause (2) of Article 151 of the Constitution of India.

28th Report of the Commissioner for S.Cs and S.Ts

"A copy of the 28th Report of the Commissioner for Scheduled Castes and Scheduled Tribes".

### సభాసమక్షములో ఉంచిన సభాకమిటీ నివేదికలు

(1) Report of the House Committee to go into the incidents of violence took place at Neerukonda:

"A copy of the report of the Committee of the House to go into the incidents of violence that took place at Neerukonda village, Guntur district on 15.7.1987 and also Fire Mishap occurred on 25.7.1987 in the said village of the Eighth Legislative Assembly which was presented to the Deputy Speaker on 12.11.1989, under Direction No.1 issued by the Hon'ble Speaker dated the 2nd February, 1972."

(2) Report the House Committee to go into the question of attack on Harijans of Godiyada:

"A copy of the Report of the Committee of the House to go into the question of attack on Harijans of Godiyada village, Vizianagaram district on 25.7.1987 and the murder of A.Pothaiah, a resident of the said village of the Eighth Legislative Assembly which was presented to the Deputy Speaker on 12.11.1989, under Direction No.1, issued by the Hon'ble Speaker dated the 2nd February, 1972."

Mr.Speaker :- Now, I request the Minister for Panchayat Raj to make a statement on City Drinking Water Supply.

పంచాయతీరాజ్, మునిసిపల్ పరిపాలనశాఖ మంత్రి ప్రకటన

జంటనగరాలకు త్రాగునీటి సరఫరా గురించి

The need for augumenting water supply to twin cities coping with the growing population has been the concern of the Government, public representatives and public. Since the capital cost of the project is quite massive the Government of Andhra Pradesh consisered it necessary to make sure that the proposed source is dependable. Accordingly, the Government appointed M/s.Water and Power Consultancy Services (India) Ltd, New Delhi (WAPCOS) to evaluate the reliability of the sources on 20.1.80. The WAPCOS submitted its report on 30-3-90. The Government after careful examination of the report decided to draw 5.5 TPC of water for twin cities from Nagarjunasagar in the first phase. About further tapping of 11 TMC in Phase II and III a decision will be taken later.

మ.||1.20| శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి (డోన్) :- మంత్రిగారు ఇప్పుడు చదివిన ఈ ప్రకటన విన్న తరువాత మొత్తం జంటనగరాల అత్యవసరం దృష్టిలో పెట్టుకొని కృష్ణా జలాలనే వాడుకుంటామని ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఆంధ్ర రాష్ట్ర అన్ని ప్రాంతాలకు చెందినది కాబట్టి దానిలో మాకు అక్షేపణ ఏమి లేదు. ఒక విధంగా సంతోషిస్తున్నాం. అయితే మొత్తం కన్‌జంప్షన్ ఆఫ్ సిటీ వాటర్ 16.5 టి.ఎం.సి. నీరు అని చెప్పి మనకు తెలుస్తుంది. దానిలో మొదటి దశగా 5.5 టి.ఎం.సి. నీటిని తీసుకొనేందుకు ఇప్పుడు నిర్ధారణ చేశారు. ఇది ఫస్ట్ ఫేజ్ అని చెప్పారు. నాగార్జునసాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను వాడుకొనేందుకు ప్రభుత్వ నిర్ణయం చేసిందని తెలుస్తున్నది. అనావృష్టి చేత, కరువుకాటకాలచేత, ఎండుబడిన రాయలసీమ యొక్క బీడు భూములకు కృష్ణా జలాలే సరైనవని పూర్తిగా నమ్ముకొని వున్నాము. రాయలసీమ వాసులకు కేవలం ఈ రోజు వారి భూములు తడవడానికి కృష్ణా జలాలు ఒక్కటే మార్గమని మాకు, వారికి కూడా తెలుసు. అందుగురించి రాయలసీమకు గాలేరు, నగిరి కెనాల్, హంద్రీ, నీవా పథకం, అదే విధంగా తుంగభద్రా పార్‌లెల్ కెనాల్ ఈ మూడు కూడా చాలా ముఖ్యమైన ప్రాజెక్టులు వీటికి ప్రిలిమినరీ ఇన్‌వెస్టిగేషన్ జరగకపోయివుంటే ప్రిలిమినరీ ఇన్‌వెస్టిగేషన్ జరిపించి ఒక వేళ ప్రిలిమినరీ ఇన్‌వెస్టిగేషన్ జరిగి వుంటే డిటెయిల్ ఇన్‌వెస్టిగేషన్ కూడా జరుపుతామని కాటగారికల్‌గా ఎస్యూరెన్స్ ఈ హౌస్‌లో ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జె.కోదండరామిరెడ్డి :- అధ్యక్షా, జంటనగరాల ............

మిస్టర్ స్పీకర్ :- కోదండరామిరెడ్డిగారు ఏమయినా సిటీ వాటర్‌కు సంబంధం లేనిది ఇంకోటి నేను విననండి. 20 మంది నిలబడినా నేను భయపడను. దయచేసి కూర్చోండి. డోన్ట్ ఇంటరప్ట్. Do not insist on me and do not irritate me. Please sitdown.

(Interruptions from the Hon'ble Members of D.P.F.)

Mr.Speaker :- Do not interrupt. Do not compel me to take drastic action. I take serious objections if all of you stand like this.

(Interruptions from the Hon'ble Members of T.D.P.)

Mr.Speaker :- I told that I am coming from this side. Why are you shouting?

శ్రీ జె.కోదండరామిరెడ్డి :- అధ్యక్షా, నాకు పర్మిషన్ ఇవ్వండి.

Mr.Speaker :- I have given only to one man. I am sorry Discipline is important. మైసూరారెడ్డిగారు మాట్లాడండి.

డాక్టర్ ఎం.వి.మైసూరారెడ్డి :- మా రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరగకుండా నీరు ఇవ్వాలి. ఎందుకంటే కృష్ణా నదిలో నీరు అత్యంత తక్కువగా వున్నదని మొదటి నుంచీ మేము చెబుతూ వస్తున్నాము. అందులో నుంచి 5 టి.ఎం.సి.ల నీరు నాగార్జునసాగర్ నుంచి తీసుకపోతాము అన్నారు. ఏ మాత్రం రాయలసీమకు అన్యాయం జరగకుండా బనకచర్ల, మైలవరం మధ్య వున్న క్రాస్ రెగ్యులేటర్‌ను గాలేరు, నగిరి కెనాల్‌ను శ్రీశైలం కుడి కాలువతో కలిపి దానిని నగిరి వరకు తీసుకపోవాలి. ఇప్పుడు ప్రిలిమినరీ ఇన్‌వెస్టిగేషన్స్ కూడా ప్రాధమికదశలోనే వున్నాయి. వాటినన్నిటిని రెండు మాసాలలో పూర్తి చేయించాలని, హంద్రీ, నీవా పథకాన్ని కూడా రెండు మాసాలలో చేయించి తరువాత ఈ తుంగభద్రా ఎగువ కాలువ విషయం కూడా కర్నాటకతో మాట్లాడి రెండు మాసాలలో పూర్తిచేసి ఈ పథకాలు వెంటనే చేపట్టాలని మేము కోరుతున్నాము. లేకపోతే మాకు అన్యాయం జరుగుతుంది. ఈ పథకాలను ఇంతవరకు ఏమీ చేయకుండా వూరికే పునాదులు వేసినా కానీ మా పథకాలను మాత్రం వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. లేకపోతే మాకు అన్యాయం జరుగుతుంది. ఈ పథకాలను ఇంతవరకు ఏమీ చేయకుండా వూరికే పునాదులు వేసినా కానీ మా పథకాలను మాత్రం వెంటనే చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.రాజగోపాల్‌రెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :- ఈ ప్రకటన చూసిన తరువాత కొంత నాకు నిస్పృహ కలిగిందని చెప్పాలి. ఎందుచేతనంటే గోదావరిలా అపారమైన నీటి సంపద వున్నది. సముద్రం పాలు అవుతున్నది. చాలా మంది నిపుణులు కూడా అక్కడి నుంచి నీరు తెచ్చుకోడానికి అవకాశాలు వున్నాయని అది మంచి సోర్స్ అని చెప్పినప్పటికి కొన్ని ప్రాజెక్టులకు నీటిని కేటాయించడానికే ఇబ్బందులుపడుతున్నాము. ఆ సందర్భంలో అక్కడ నీరు ఇక్కడ కేటాయించినారు. అంటే నిస్పృహ కలిగింది. దాని గురించి ఇంతకు మించి మేను ఏమీ వ్యాఖ్యానించదలచుకోలేదు. ఏమయినా అందరికి తెలుసు. రాయలసీమ వర్షపాతానికి గొడ్డు ప్రాంతం అని 550 మిల్లి మీటర్ల నుంచి 650 మిల్లి మీటర్ల వరకే అక్కడ వర్షపాతం ఉంది. సంవత్సరాల తరబడి పంటలు పోగొట్టుకొంటున్నారు. జన జీవన ప్రమాణాలు చాలా అధ్వాన్నంగా వున్నాయి. ఎదుగుబొదుగు లేకుండా బ్రతుకుతున్నారనేది అందరికి తెలుసు. అందువలన ఈ కృష్ణానది నీటిని ఉపయోగించకుంటే అభివృద్ధి అనేది శూన్యం అవుతుంది. ఎక్కడ నీటి పారుదల సౌకర్యం జరుతుందో అక్కడ అభివృద్ధి వుంటుంది. ఏమయినా కానీ అనేక ప్రతిపాదనలు వచ్చాయి. అందుకే ఈ రైట్‌కెనాల్ పూర్వం కర్నూలు జిల్లా వరకే పరిమితం అయినప్పుడే మేము చెప్పాము. పూర్వం ఇది కృష్ణా కెనాల్‌లో అంతర్‌భాగం అయిన కెనాల్. ఇది దక్షిణ ప్రాంతం కడప దాటుకొని పోవాలి. ఇది కర్నూలు వరకే పరిమితం చేసినా దీనిని నగిరి వరకు తీసుకపోవాలని ఎప్పుడో ప్రతిపాదన చేశాము. అందువల్ల ఇప్పుడు గాలేరు, నగిరి అనే పేరుతో వచ్చిన ఈ రైట్ కెనాల్‌తో అనుసంధానం చేసి దీనిని నగిరి వరకు తీసుకపోవాలని ఎప్పుడో ప్రతిపాదన చేశాము. అందువల్ల ఇప్పుడు గాలేరు, నగిరి అనే పేరుతో వచ్చిన ఈ రైట్ కెనాల్‌తో అనుసంధానం చేసి దీనిని అక్కడకు కూడా తీసుకపోవాలని మేము తక్షణం

డిమాండ్ చేస్తున్నాము. దానికి కావలసిన ఇన్‌వెస్టిగేషన్స్ సత్వరమే పూర్తిచేసి దానిని కూడా చేపట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఇదేకాకుండా 850 అడుగుల సముద్ర మట్టానికి వుండే ప్రాంతానికే కెనాల్స్ నిర్మించేదానికి వుండెను. అయితే రాయలసీమలో 1000 అడుగులకు మించి అనేక ప్రాంతాల్లో వుంది. 30, 40 లక్షల ఎకరాల భూమి వున్న చోటనే నీరు లేదు. అందుకె హంద్రీ, నీవా పథకాన్ని కూడా రూపొందించారు. ప్రతిపాదన చేశారు. అక్కడ కూడా 10 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేదానికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదన చేశారు. దానిని కూడా తక్షణమే ఇన్‌వెస్టిగేషన్ చేయించి చేపట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా పారలల్ కెనాల్ నుంచి కూడా నీరు తీసుకరావచ్చు. ఈ మూడు ప్రతిపాదనలు మేము ... వీటిని తక్షణమే ఇన్‌వెస్టిగేషన్ చేయించి సరైన ప్రకటనలు ఇచ్చి ... నేను ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పి.జనార్దనరెడ్డి :- అధ్యక్షా, జంటనగరాల ప్రజలు మంచి నీటి కొరకు ఎన్నో సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్నారు. 1971వ సంవత్సరంలో కూడా ... సరావు కమిటీని వేసిన తరువాత కృష్ణానది జలాలు జంటనగరాలకు ... తరువాత కూడా కొద్దిగా డైవర్ట్ అయింది. మళ్లీ 1965వ సంవత్సరం నుంచి ఎంతో ఇబ్బంది అయినప్పుడు జంటనగరాల ప్రజలు ఎన్నో విధాలుగా అజిటేషన్ చేయడం జరిగింది. అప్పుడున్న ప్రభుత్వం దానికి శంకుస్థాపన చేయడం జరిగింది. చేసిన తరువాత పని పూర్తి చేయలేదు. కానీ ఇప్పటికి అయినా 5.5 టి.ఎం.సి. నీటిని జంటనగరాలకు తీసుకవస్తున్నామని ప్రభుత్వ నిర్ణయించి చేసినందుకు అభినందిస్తూ మరల 11 టి.ఎం.సి. వాటర్ గురించి ఇన్‌వెస్టిగేషన్ చేస్తామని అనకుండా 16.5 టి.ఎం.సి.ల నీటిని కృష్ణా నుంచి తేవాలనే నిర్ణయం గత ప్రభుత్వం తీసుకున్నది. కనుక ఈ ప్రభుత్వం అది కూడా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఎందువల నంటే జంటనగరాలలో రాయలసీమ, కోస్తా, తెలంగాణా ప్రజలందరు వుంటారు. 5.5 టి.ఎం.సి.ల నీటిని ఎన్ని సంవత్సరాలలో తీసుకవస్తారు. ఇప్పుడు జంటనగరాలలోని ప్రజలకు ట్యాంకర్స్ ద్వారా కానీ, బోర్‌వెల్స్ వేయడం ద్వారా కానీ నీటిని సరఫరా చేస్తే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ జె.కోదండరామిరెడ్డి :- అధ్యక్షా, నాసబ్మిషన్ ఒకటి. మా సభ్యుడు మాట్లాడే అవకాశం కొరకు మిమ్ములను అడిగినప్పుడు .......

Mr.Speaker :- I have give only one man for each party.

శ్రీ జె.కోదండరామిరెడ్డి :- గెట్ అవుట్ అని చెప్పినందున మా సభ్యుడు చాలా బాధపడుతున్నాడు.

మిస్టర్ స్పీకర్ :- మేము రోజు బాధ పడుతున్నాము. ఒక సభ్యుడు యీ రోజు బాధపడుతున్నాడు. Discipline is important. ప్రతి పార్టీవారిని ఒకరిని పిలిచాను.

శ్రీ జె.కోదండరామిరెడ్డి :- ఈ సభలో మీరు కూర్చొండి అన్నప్పుడు కూర్చు న్నాము, మీకు అడ్డం రాలేదు, ఎప్పుడు మీ దగ్గరకు రాలేదు. కాని యీనాడు గెట్ అవుట్ అని యింత పరుషంగా ......

మిస్టర్ స్పీకర్ :- మీరు 11 మంది నిలబడి ఏమీ చేయలేరు, టైము వేస్ట్ చేయడం తప్ప —— You do whatever you like.

శ్రీ జె.కోదండరామిరెడ్డి :- మేము వాకౌట్ చేస్తున్నాము.

Mr.Speaker :- Think twice before you do whatever you like.

(ఇండిపెండెంట్ గౌరవసభ్యులు వాకౌట్ చేశారు)

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب دونوں شہروں کے پینے کے پانی کے تعلق سے جو بیان دیا گیا ہے کہ پانی کرشنا سے لانے کا جو فیصلہ کیا ہے میں اسکو مبارکباد دیتا ہوں بعض دوسرے ریجن کو جیسے رائلسیما کے ایم ایل ایز ہیں مخالفت کر رہے ہیں یہ بڑی بدبختی کی بات ہے۔ شہر ایک کاسموپولیٹن شہر ہے یہاں پر آندھرا، رائلسیما کے لوگ رہتے ہیں۔ شہر کیلئے پانی ٥،٥ ٹی ایم سی پانی لانے کے تعلق سے جو کہا گیا ہے اسکو جلد سے جلد روبعمل لانے کا تیقن دیں تو مناسب ہے۔

శ్రీ యం. ఓంకార్ :- అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న యీ నిర్ణయం మంచిదే, దానిని బలపరుస్తున్నాము. అయితే తక్షణమే అమలు జరిగేట్లు మాత్రము చూడవల సిన అవసరం వుంది. గోదావరి నీటిని కూడ దీనిలో కలపడానికి అవసరమైన ప్రాజెక్టు నిర్మాణం కూడా చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుధీర్‌కుమార్ (మలక్‌పేట) :- అధ్యక్షా, కృష్ణా నది నీటిని హైదరా బాదుకు తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ దానిని తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి.బాల్‌రెడ్డి :- అధ్యక్షా, జంట నగరాల ప్రజలు కొన్ని సంవత్సరాల నుండి నీటి ఎద్దడికి గురి అవుతున్న విషయం తమకు తెలుసు. దీని విషయములో గతములో ఇచ్చినటువంటి నిపుణుల కమిటీ ప్రకారము - రాజారావు కమిటీ రిపోర్టు ననుసరించి కూడా - యీ ప్రభుత్వం మొదటి దశలో 5.5 టి.యం.సి. వాటరును తీసుకురావ డానికి నిర్ణయం తీసుకున్నందుకు మా పార్టీ తరఫున ధన్యవాదాలు చెబుతున్నాను. మిగతా 11 టి.యం.సి. విషయములో ప్రాంతీయ తత్వం రావడానికి వీలు లేదు — రాయలసీమ, కోస్తా అనే అభిప్రాయం కాదు - రాష్ట్రేతర నిపుణుల కమిటీ సమర్పించిన దానికి వారు బాధపడవలసిన అవసరం లేదు. 11 టి.యం.సి. వాటరును కూడా రాష్ట్ర ప్రభుత్వం జంట నగరాలకు కృష్ణా నది నుండి తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, గత ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని యిప్పటికైనా అమలు జరుపడానికి ప్రభుత్వం పూనుకున్నందుకు సంతోషం. కానీ యిదే సందర్భములో — యీ నిర్ణయం తీసుకున్న రోజున — యింకొక నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. దుమ్ముగూడెం నుండి గోదావరి నీరు తెచ్చి నాగార్జునసాగరు చివర కాలవలో వేసి పారించాలని. ఆ రకంగా నీటిని యిక్కడికి తీసుకురావాలని అనుకోవడం జరిగింది. లేకపోతే నష్టం అవుతుంది. ఆ నష్టాన్ని భర్తీచేయడానికే, అలాగే పులిచింతలను పూర్తి చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, డిస్ప్యూట్ అవసరం లేదు. ఎక్కడ నీరు వున్నా తీసుకు వస్తే మంచిది. జంట నగరాలకు మంచి నీరు కావాలి. తాత్కాలికంగా కృష్ణా బేసిన్ నుండి 5.5 తీసుకువస్తామంటున్నారు. పర్మనెంట్ సొల్యూషన్ గోదావరి నుండి తీసుకురావలసిన అవసరం వుంది. జంట నగరాల నీటి సమస్యను పరిష్కారం చేయడానికి అది ఒక్కటే మార్గమని మా పార్టీ తరపున మనవి చేస్తున్నాము.

శ్రీ యం.రఘుమారెడ్డి :- అధ్యక్షా, మొత్తం మీద ఆలస్యంగా అయినా ప్రభుత్వం నిజాన్ని గ్రహించినందుకు సంతోషిస్తున్నాను. గత ప్రభుత్వం చేసింది సరైన చర్య అని దాని మీద యాక్షను తీసుకున్నందుకు సంతోషిస్తున్నాను. కాని ఒక విషయం. అక్కంపల్లి దగ్గర రిజర్వాయరు కట్టడానికి ఏర్పాట్లు జరిగాయి, శంఖుస్థాపన జరిగింది — దీనికి సంబంధించి — దాదాపు 900 ఎకరాల భూమిని వారు తీసుకోవడం జరిగింది. నీళ్లు ఎక్కడి నుండి తేవాలనే మీమాంసలో పడి కాంపన్సేషను యివ్వకుండా రైతులను యిబ్బంది పెట్టి యింతవరకు ఆపివేశారు.

Mr.Speaker :- Don't mix the issue. When we are in a hurry, speak in a singal language.

శ్రీ యం.రఘుమారెడ్డి :- వారికి నలుగురికి అవకాశం యిచ్చి మా వరకు వచ్చేవరకు టైము అంటే — దాని మీదనే మాట్లాడుతున్నాను — డ్రింకింగ్ వాటరు గురించి — దాని కొరకు ల్యాండు తీసుకున్నారు — సబ్ మెర్జ్‌డ్ ల్యాండు రైతుల నుండి తీసుకొన్నారు, దానికి పేమెంటు చేయాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మిస్టరు స్పీకరు :- మిస్టరు రఘుమారెడ్డి, నాకు చెవులు వున్నవి, వింటున్నాను మీరు ఏమి చెబుతున్నారో — వాటరు గురించి యీ ప్రపోజలు మంచిదా, యింకేదైనా సజెషను వుంటే చెప్పండి. టైము లేనప్పుడు డైవర్టు చేయకండి. మీరు చెబుతాను అంటే ఆపడం లేదు. First three sentences all right. Even now. if you want to continue on these proposals, all right, you speak.

శ్రీ యం.రఘుమారెడ్డి :- ఆ పేమెంటు కూడా చేయుమని అడుగుతున్నాను. రెండవ విషయం. మంచినీరు హైదరాబాదుకు తెచ్చేప్పుడు, గత ప్రభుత్వం, నల్లగొండ

జిల్లాలో వున్న ఫ్లోరిన్ కంటెంట్ వున్న గ్రామాలకు - 72 గ్రామాలకు – నీరు ఇస్తామని చెప్పింది. దానిని కూడ దీనితోపాటు చేయాలని మనవి చేస్తున్నాను.

Mr.Speaker :- That is not the way. No, I am Sorry. రిలవెన్సీ లేదు. I am not prepared today to consider anybody. I stick on to my guns. Do whatever you like.

శ్రీ యం.రఘుమారెడ్డి :- మంచినీటి గురించే మాట్లాడుతున్నాను.

Mr.Speaker :- I am not allowing you. Twice I have given time. Do whatever you like, I have to do the business.

శ్రీ యం.రఘుమారెడ్డి :- ఏమిటీ మీరు బెదిరించేది ...

Mr.Speaker :- Thrice I have given time. Do whatever you like.

శ్రీ యం.రఘుమారెడ్డి :- మాట్లాడనివ్వకుండా వుండడం ఏమిటీ?

మిస్టరు స్పీకరు :- రెండుసార్లు చెప్పనిచ్చాను, తమరు వేరే సబ్జెక్ట్ చెబుతున్నారు.

శ్రీ యం.రఘుమారెడ్డి :- మంచినీటికి సంబంధించిన యిస్యూయే, మా జిల్లాకు సంబంధించిన యిస్యూ చెబుతున్నాను.

మిస్టరు స్పీకరు :- నర్సిరెడ్డిగారు మీరు చెప్పదలచుకుంటే చెప్పండి. లేకపోతే I will go to the next item. You do whatever you like, I am not agreeing to consider.

శ్రీ యం.రఘుమారెడ్డి :- ఇది పద్ధతి కాదు, మీరే మాట్లాడుతున్నారు, అటు నలుగురికే యిచ్చి ఒక్కరికే యివ్వడం ఏమిటీ? ఇదేమిటీ?

(చాలా మంది తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు లేచి నిలబడిరి)

మిస్టరు స్పీకరు :- మీరు వంద మంది లేచి నిలబడినా ఛాన్సు యివ్వను. ఇచ్చాను. దయచేసి కూర్చోండి. I have called you. I won't give you time. I have already given you time.

(Sri C. Narsi Reddy: - Stood up to Speak)

(Many of the TDP Members stood up and interrupted)

Mr.Speaker :- This mass rally, I condemn it out-right.

Sri M.Raghuma Reddy :- I do not yield.

Mr.Speaker :- If you do not yield, do whatever you like. I am very sorry Mr.Raghuma Reddy, don't show your muscle power. Please resume your seat. Don't interrupt the proceedings. I am sorry, I know what you said. I am more milder than you. Please resume your seat.

Sri M.Raghuma Reddy :- Mr.Speaker, Sir .....

Mr.Speaker :- Please resume your seat. This is the order of the Chair. Yes, Narsi Reddy garu .....

Sri M.Raghuma Reddy :- Mr.Speaker, Sir ......

Mr.Speaker :- Don't interrupt. Please resume your seat. It is not a land acquisition subject. You are interrupting.

శ్రీ సి.నర్సిరెడ్డి :- అధ్యక్షా, జంట నగరాలకు త్రాగునీటి సరఫరా చాలా ముఖ్యమైనటువంటి సమస్య. ఈ ప్రభుత్వము వారు తగిన విధంగా పరిష్కార మార్గాన్ని కనుగొని కృష్ణా జలాలను తీసుకురావడానికి నిర్ణయం చేసినందుకు .......

Mr.Speaker :- You are interrupting Mr.Raghuma Reddy. Please resume your seat.

శ్రీ సి.నర్సిరెడ్డి :- నేను యీ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. ఇది చాలా కాలము నుండి అపరిష్కృతంగా వున్న సమస్య. దానిని పరిష్కారం చేయాలనే సదుద్దేశం కనబడుతున్నది. అందుకుగాను ధన్యవాదాలు చెబుతూ, యీ పనులు త్వరత్వరగా చేస్తూ, చాలా తొందరగా యీ నీటిని తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తే ఎంతో లాభదాయకంగా వుంటుందని యీ సందర్భంగా తమ ద్వారా వారికి సలహా అందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.|| 1.40 | శ్రీ ఆర్.చెంగారెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత హైదరాబాద్ పట్టణానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని గౌరవ ప్రతిపక్ష నాయకులు ఎంత ఆతృతతో ఉన్నారో అంతకన్నా ఎక్కువగా పాలకపక్షం, ప్రభుత్వం దృఢ సంకల్పంతో, చిత్తశుద్ధితో శాశ్వత పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో ఉందనే మాట మీకు గుర్తుకు తెస్తున్నాను. మా ముఖ్యమంత్రిగారు ఎన్నోసార్లు చెప్పారు – హైదరాబాద్ పట్టణానికి మంచినీటి సరఫరా కోసం శాశ్వత పరిష్కారం చేయాలని చెప్పి. అందుకనే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక ఎక్స్‌పర్ట్సు కమిటీని ఏర్పాటు చేయడం, ఆ ఎక్స్‌పర్ట్సు కమిటీ ఒపీనియన్ తీసుకొనడం, క్యాబినెట్‌లో అవన్నీ డిస్కస్

చేయడం 3 దశలలో తీసుకొనిరావాలని ఆ ఎక్స్‌పర్ట్సు కమిటీలో ఉంటే ఇప్పుడు ఈ ప్రభుత్వం ఒక దశను ప్రారంభించాలని నిర్ణయం తీసుకొనడం జరిగిందని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. మూడు దశలలో ఇది ఒక స్టేజి చేయడం జరిగింది. కనుక త్రాగు నీటి సమస్య విషయంలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందనే మాట నేను మరొకసారి జ్ఞాపకం చేస్తున్నాను. కృష్ణ నీరా, గోదావరి నీరా అని ప్రశ్నకాదు. ఈ హైదరాబాద్ పట్టణానికి శాశ్వత పరిష్కారం కావాలి. ఎక్కడ నీరు ఉందో అక్కడినుంచి ఆ నీరు తీసుకొని వచ్చి ఈ హైదరాబాద్ పట్టణంలో రోజురోజుకు పాపులేషను పెరుగుతున్న సందర్భంలో ఇవ్వవలసిన బాధ్యత అందరిమీద ఉందని గుర్తుచేస్తున్నాను. ఈనాడు మిత్రులందరూ ఎన్నో సూచనలు చేశారు. ప్రత్యేకంగా రాయలసీమకు సంబంధించిన సభ్యులు ముఖ్యమంత్రిగారికి ఇచ్చినటువంటి నివేదికలో కాని రిప్రజంటేషన్సులో కాని కొన్ని విషయాలు కోరారు. గాలేరు - నగరికి సంబంధించి ఇన్వెస్టిగేషను జరుగుతున్నది, అది ఇంకా పూర్తి కాలేదు. అది ఇన్వెస్టిగేషను జరుపబడుతుంది. అది త్వరలో పూర్తి చేయబడుతుంది. డిటెయిల్డు ఇన్వెస్టిగేషను జరుపబడుతుంది. అదేవిధంగా శ్రీ మైసూరారెడ్డి గారు చెప్పారు. ఎస్.ఆర్.బి.సిలో గాలేరు - నగరి వెనకచర్ల దగ్గరనుంచి ఇన్వెస్టిగేషను పూర్తి చేయాలని అన్నారు. వాటికి కూడా ఈ ప్రభుత్వం తీసుకొంటుందని మనవిచేస్తున్నాను. మూడవది - తుంగభద్ర హై లెవెల్ కెనాల్ — వైడెనింగ్ ఆఫ్ కెనాల్ డిటెయిల్డు ఇన్వెస్టిగేషనుకు ఆర్డరు చేయడం జరిగింది. వాటిని పూర్తిగా ఇన్వెస్టిగేషను చేయడానికి ఈ ప్రభుత్వం ఆదేశాలు ఇస్తుందని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. హంద్రీ - నీవా ఇన్వెస్టిగేషను - వాటిని కూడా చేయడానికి ప్రభుత్వం ఆదేశం ఇస్తుంది. కనుక ఇవన్నీ ఇన్వెస్టిగేషను చేయడం జరుగుతుంది. ఏ ప్రాంతం అసమానత అనో లేక పోతే అలక్ష్యంతో చూడడమనో విషయం జరగదు. అన్ని ప్రాంతాలవారికి న్యాయం జరిగేట్లు ఈ ప్రభుత్వం చూస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇప్పుడు ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు అభినందించారు. వారు అభినందించినందుకు వారికి మరొకసారి అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్.రఘుమారెడ్డి :- అధ్యక్షా, నేను సిటీ వాటరు గురించే ఇంతకుముందు మాట్లాడాను. సిటీకి వాటరు వచ్చేప్పుడు నల్గొండ జిల్లాకు అది కెనాలులో, లిఫ్టులో ఉంది. అది ఇస్తున్నారా లేదా అని అడిగాను. సిటీ వాటరు సందర్భంలో అక్కంపల్లి రిజర్వాయరుకు లాండు ఎక్విజిషను చేసారు. వారికి ఈ మధ్య పేమెంటు ఆపివేసారు. అక్కంపల్లి రిజర్వాయరు నుంచి సిటీకి నీళ్లు స్టార్టు అవుతున్నాయి. నాగార్జునసాగర్ నుంచి అక్కంపల్లి రిజర్వాయరుకు నీరు లిఫ్ట్ చేస్తారు. అక్కడినుంచి నాలుగు లిఫ్ట్ చేసే కార్యక్రమం ఉంది. దానికోసం ఎక్వ్యయిర్ చేసిన లాండు గురించి నేను చెప్పాను. త్రోవలో నల్గొండ జిల్లాలో ఉన్నటువంటి 72 ఫ్లోరిన్ కంటెంటు విలేజస్‌కు నీరు ఇవ్వాలని సర్వే జరిగి ఉంది. అది కూడా ఇమ్మని నేను ఇదివరకే చెప్పాను, వేరే ఉద్దేశం కాదు. ఇది ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంగా హైదరాబాదుకు తెచ్చే నీళ్లలో [illegible] 11 టిఎమ్‌సి కూడా ఇక్కడినుంచే తీసుకొని

వచ్చి ఇవ్వాలి. త్రోవలో ఉన్న అన్ని గ్రామాలకు ఇవ్వాలని కోరుతున్నాను. తప్పకుండా నల్గొండ జిల్లాలో ఫ్లోరిన్ కంటెంటు ఉన్న విలేజెస్‌కు ఇదివరకు ఉన్న స్కీము ప్రకారం యాజ్ ఇట్ ఈజ్‌గా ఇవ్వాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- అధ్యక్షా, నేను ఇంతకుముందే చెప్పాను.

మిస్టరు స్పీకర్ :- మంజీరా నీరు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు దారి వెంబడి ఉన్న అన్ని గ్రామాలకు ఇచ్చారు. అదేవిధంగా ఇమ్మని శ్రీ రఘుమారెడ్డిగారు అంటున్నారు. హైదరాబాద్ నీరు తెచ్చినప్పుడు ఆ లైనుమీద ఉన్న గ్రామాలకు ఇవ్వాలని కోరుతున్నారు.

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- వారి సలహాను పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ పి.జనార్దనరెడ్డి :- ఇది ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ ఆర్.చెంగారెడ్డి :- రాష్ట్ర ఆర్థికపరిస్థితులను బట్టి ఎంత త్వరగా పూర్తి చేయాలో అంతత్వరగా పూర్తి చేయడం జరుగుతుంది.

ప్రకటన

28-4-90 తేది సభాకార్యక్రమములో పొందుపరచిన అంశములు గురించి.

Mr.Speaker :- All the papers to be laid and placed on the Table in the 28th Agenda are deemed to have been laid and placed.

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

Illegal Construction of Project By Orissa Government on Mahendratanaya River,

81 —

57 Q — Sarvasri G:S.S. Sivaji and K.Yerrannaidu:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government of Orissa have illegally constructed a project in the upstream of Paidigam Medium Irrigation Project on Mahendratanaya River in Srikakulam District;

(b) whether it is also fact that the riparian rights of the ryots in our region are badly affected thereby; and

(c) if so, the steps taken by the Government in this regard?

81 –

57 A. – (a) Yes, Sir, The Government of Orissa have constructed a diversion weir at Puriashahi across Mahendratanaya river for irrigation of 1260 acres of CCA about 10 Km upstream of Pydigam Project.

(b) Yes sir,

(c) The matter has been taken up with Government of Orissa for providing suitable arrangements to release water from their storage to safeguard the riparian rights of Lower Down Ayacut in Andhra Pradesh.

Link line Channel on Right side of Vamsadhara River

82 –

109 Q. – Sri P.Sree Rama Murthy :- Will the Chief Minister be pleased to State :

(a) whether it is a fact that the Government have issued orders in 1982 for the construction of a link channel on the right side of river Vamsadhara in Srikakulam District;

(b) the amount spent so far on Vamsadhara link channel;

(c) whether it has been brought to the notice of Government that the ayacut ryots of 40 thousand acres of downstream lands are being subjected to loss due to non-completion of link channel; and

(d) the steps taken by the Government to complete the channel?

82 –

109 A. – (a) Yes Sir,

(b) The expenditure incurred under right main canal so far i.e. upto 1/90 is Rs.138.20 lakhs.

(c) and (d) After the completion of Gotta Barrage in 1977, the river flow in downstream of the barrage was affected and the ayacut of 20,000

acres under the open head channels have not been receiving adequate supplies, Based on the representation of the ryots of the open head channels, the right main canal was sanctioned for a length of 12.70 KM to protect the lower riparian rights of ayacutdhars. The entire length of 12.70 KM was made into three convenient reaches. As the tender premium in respect of reaches-I and III was high when compared to that of reach-II, the tenders of reach-I & III were rejected. The tender in reach No.II was accepted and works other than CM&CD were completed. The reaches-I and III of right main canal could not be taken up as a W.P. filed by a contractor was pending in High Court and the same was dismissed in 11/89. Consequently the estimates are being revised with current SSRs to ground the works in reaches-I & III.

Industrial Estate at Jaggaiahpet

83 —

632 Q. — Sarvasri S.Raghuram and V.Kala Venkata Rao :- Will Chief Minister be pleased to state: (a) whether there is any proposal to establish an Industrial Estate at Jaggaiahpet, Krishna District;

(b) whether the land has been acquired for the same; and

(c) if so, the time by which it will be started?

83 —

632 (A) — (a) and (b) Yes Sir,

(c) Development of the estate is being planned commensurate with the demand.

Stadium for Police at Hyderabad

84 —

1070 Q. — Sri G.Muddu Krishnama Naidu :- Will the Chief Minister be please to State : (a) whether there is any proposal to construct a stadium with an expenditure of Rs.80.00 lakhs at Hyderabad for Police; and

(b) if so the quantum of funds proposed to be allotted in 1990-91 and the time by which it will be started and completed?

84 —

1070 A. — (a) No Sir,

(b) Does not arise.

Abolition of District Planning Boards

85 —

323 (W) Q. — Sri G.Muddu Krishnama Naidu :- Will the Minister for Panchayati Raj be pleased to state: (a) whether there are any proposal to abolish the District Planning Boards; and

(b) if so, when and the reasons therefor?

85 —

323 (W) A. — (a) There are no District Planning Boards in existence.

(b) Does not arise.

Unit Cost of Houses Under Rural Housing Programme

86 —

447 Q. — Sarvasri T.Purushothama Rao, M.Narasimha Reddy, J.Janar dhana Reddy, G.Chinna Reddy and S.Chandrasekhar:- Will the Minister for Panchayati Raj be please to state: (a) the unit cost of each house taken up by the Government under the Rural Housing Programme;

(b) the loan component of the said scheme; and

(c) whether it is a fact that the loan component has to be repaid by the beneficiary?

86 —

447 A. — (a) and (b) Semi Permanent Rural Houses : The Unit cost is Rs.4000 out of which Rs.3900 is the Government subsidy and Rs.100 is the beneficiary contribution.

Rural Permanent Houses : The unit cost is Rs.8000 out of which Rs.3750 is the Government subsidy, Rs.4000 is the loan, and Rs.250 is the beneficiary contribution. In the case of houses taken up in loose, loamy, silty, and expensive soils like B.C. soils, an extra subsidy of Rs.1000 is provided for strengthening the foundations.

(c) Yes Sir,

Enhancement of Unit Cost for Weaker Section House

87 —

606 Q. — Sri Ch.Ramachandra Rao :- Will the Minister for Panchayati Raj be pleased to state : (a) whether there is any proposal to enhance the unit cost of Rs.8,000 and Rs.12,000 given for rural and urban areas respectively for weaker section houses; and

(b) if, so the particulars thereof?

87 —

606 A. — (a) and (b) There is no proposal to enhance the unit cost of the Rural Permanent houses from the present cost of Rs.8000. In the case of Urban Permanent Houses the Government in Housing Municipal Administration and Urban Development Department in their G.O.Rt.No.20 M.A. (H) Dept. dt.10-1-1990 have increased the unit cost from Rs.12,000 to Rs.13,000. The enhanced unit cost of Rs.13,000 is also applicable for all the urban permanent houses taken by the Andhra Pradesh State Housing Corporation Limited.

Deep Drilling Rig Sets

88 —

1151 Q. — Sarvasri G.Nagi Reddy and N.Chandrababu Naidu :- Will the Minister for Panchayati Raj and Rural Development be pleased to state : (a) whether there is any proposal to purchase deep drilling rig sets, having drilling capacity of 1200 feet depth; and

(b) if so, the details thereof?

88 —

1151 A. — (a) There is no proposal to purchase any such deep drilling rigs having drilling capacity of 1200' in Panchayati Raj Department.

(b) Does not arise.

Patta Certificates to Tribals in Adilabad District

89 —

842 Q. — Sarvasri D.Narasaiah and C. Ramachandra Reddy :- Will the Minister for Agriculture be pleased to state :

(a) whether there is any proposal to issue Patta Certificates to the Tribals of Adilabad District who have occupied Forest lands prior to 1980; and

(b) if not the reasons therefor?

89 —

842 A. — (a) and (b) The State Government have considered the encroachments in Forest lands by the Tribals and decided in principle to regularise the occupations of Tribals occured prior to 1980. For this purpose instructions have been issued to collect the data of such occupations in co-ordination with the District Collector and ITDA authorities. After this is done, the Tribals will be rehabilitated other places giving adequate land compensation and other facilities and where this is not possible, Government of India will be approached for their prior approval for disreservation of Forest land for assigning and giving pattas.

Establishment of Agro Based Industries in Madakasira

90 —

1089 Q. — Sri N.Raghuveera Reddy :- Will the Minister for Agriculture be pleased to State :

(a) whether there is any proposal to establish Agro based industries in Madakasira of Anantapur District; and

(b) if so, when they will be started and the particulars of the industries to be established?

90

1089 A. — (a) No, Sir,

(b) Does not arise.

Building for Government Degree College, Bellampalli

91 —

962 Q. — Sarvasri D.Narasaiah and C.Ramachandra Reddy:- Will the Minister for Education be pleased to state :

(a) whether there is any proposal to construct a Building for the Government Degree College at Bellampalli; and

(b) the amount estimated therefor; and the time by which the said work is likely to be started?

91 —

962 A. — (a) No Sir.

(b) Does not arise.

Low Voltage in Madakasira Constituency

92

1090 Q. — Sri N.Raghuveera Reddy :- Will the Minister for Finance and Power be pleased to state :

(a) whether in is a fact that there is low voltage problem in Madakasira Constituency which is an interior area in Anantapur District; and

(b) if so, whether there is any proposal to construct a 132 KVA at Madakasira?

92 –

1090 A. – (a) Yes, Sir, The low voltages at Madakasira are due to low voltages on the 132 KV incoming bus of Hindupur Sub-station.

(b) The low voltages are caused due to poor voltages on 132 KV incoming bus. To improve the voltage profile in Hindupur area, a 220 KV Sub- station at Hindupur and 220 KV line between Gooty and Hindupur is under erection. The work was approved by Planning Commission at a total cost of Rs.1321. 51 lakhs under 7th Plan Transmission scheme. The work is being taken up and this Sub-station is expected to be completed by 3/91. After comissioning of the same, the voltage levels at Madakasira will improve.

Formation of New Districts

93 –

916 Q. – Sarvasri G.Nagi Reddy, G.Muddu Krishnama Naidu and P.Siva Reddy :- Will the Minister for Revenue be pleased to state :

(a) whether there is any proposal with the Government to form two new Districts one Guntakal and its Head quarters and another Nandyal as its Head quarters in view of the administrative facility; and

(b) if so, when the decision will be taken?

93 –

916 A. – (a) No, Sir.

(b) Does not arise.

Old Bridge on Thulyabaga Drain in Kakinada

94 –

175 Q. – Sri Ch.Ramachandra Rao : Will be Minister for Roads and Buildings be pleased to state :

(a) whether it is a fact that the old bridge over the Thulyabaga drain on the Kakinada-Yanam road is in a collapsing state; and

(b) if so, the steps taken to repair the same?

94 —

175 A. — (a) Yes Sir, There is an old and weak bridge over the Thulyabaga drain on the Kakinada-Yanam road.

(b) Recently in 5/89, some portion of the deck slab was damaged and holds formed. They were attended to immediately by providing recosting the damaged portion and also by providing extra steel girders in support of the old damaged girders. Proposals for reconstruction of this bridge were submitted to the Government of India to take up the same under C.R.F. at an estimated cost of Rs.88.00 lakhs. On receipt of approval from Government of India, further action will be taken. The matter is being pursued.

Development of Roads in East Godavari District

95 —

376 Q. — Sri Ch.Ramachandra Rao : Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether there is any proposal to develop important roads in East Godavari District with funds from Asian Development Authority? and;

(b) if so, the particulars thereof?

95 —

376 A. — (a) Yes Sir,

(b) The following are the particulars;

| Name of the road | Length of road in Km. | Approximate cost |
|---|---|---|

| | | (Rs. in crores) |
|---|---|---|
| Kakinada-Samalkota Rajanagaram Road via Achampeta Junction and Peddapuram | 54.4 | 31.0 |

Security Measures to Medical Staff of Osmania General Hospital

96 –

522 Q. – Sri P.Ashok Gajapathi Raju : Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether it is a fact that some miscreants attacked the staff including doctors in the Osmania General Hospital around the 3rd of January, 1990; and

(b) the steps taken to provide adequate security to the Medical Staff?

96 –

522 A. – (a) Yes Sir,

(b) (1) A contingent consisting of Seven Armed Police personnel along with one Assistant Sub-Inspector of Police is posted at different vulnerable points of the Hospital round the clock.

(2) An inter-cum-system with 20 lines for easy communication with all the required departments on duty is installed and it is functioning from March, 90 onwards.

(3) Public address system was also installed and functioning from February, 1990 onwards.

(4) Iron grills were provided near the casuality to prevent any miscreants and also to regulate the entry of the attendants.

(5) Waiting hall is being provided for the attendants at casuaity in order to prevent them from entoring into the Hospital in large numbers. The work is under progress.

(6) Identity badges with photographs are being provided to all the categories of staff to prevent the entry of unauthorised persons.

(7) Entry points into the critical areas in the Hospital are regulated.

Uniforms to Indian Medicine Employees

97 —

623 Q. — Sri P.Rajam : Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether it is a fact that as per G.O.Ms.No.503, M&H, (K.2) Dept. dt.17-8-83 the employees of Allopathic Medicine are provided with uniform and are being paid washing allowance.

(b) whether it is also a fact that such allowances is not being paid to the employees of Ayurvedic, Unani and Homeopathic sysmtems; and

(c) whether the Government consider to extend the said facility to the Indian Medicine Employees also; and if not the reasons therefor?

97-

623 A. — (a) Yes Sir,

(b) Yes Sir,

(c) The matter is under examination of the Government.

Starting of Medical College at Anantapur

98 —

720 Q. — Sri G.Nagi Reddy : Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether the Government are considering to establish Medical College at Anantapur; and

(b) if so, when it will be sanctioned?

98 –

720 A. — (a) There is a representation from the people of Anantapur district for starting a Medical College in Anantapur.

(b) The matter is under Examination.

World Bank Assistance for Women and Child Welfare

99 –

1080 Q. — Sarvasri G.Muddu Krishnama Naidu and A.Mohan Reddy : Will the Minister for Women and Child Welfare be pleased to state :

(a) whether it is a fact that World Bank is coming forward to give financial assistance to the tune of Rs.200.00 crores for Women and Child Welfare; and

(b) if so the details of the scheme proposed for assistance?

99 –

1080 A. — (a) The International Development Agency Mission during their recent visit to the State have indicated that they proposed to recommend to their management to consider the Andhra Pradesh enriched I.C.D.S. Project proposal for 110 blocks for an assistance of about Rs.206.00 crores (excluding Nutrition Component).

(b) The proposed enriched ICDS project aims to cover 110 blocks (44 existing and 66 new) in period of six years starting from October 1990. The enrichment consists of strengthening of the Integrated Child Development Services Infrastructure Income Generation activities for ICDS mothers, Income Generation Activities, Health and Nutrition Educatio for adolescent girls within the ICDS block, will classes (Womens

Integrated Learning for Life) for ICDS mothers, strengthening of coordination between health functioneries and ICDS functionaries at the field level with a systematized referral system for severe malnutrition children and pregnant mothers, strengthening of the nutrition component for the ICDS children for severe by Malnourished with the ultimate objective of reducing maternal mortality and infant mortality; the ICDS families become capable of giving better nutrition to their children through the income generation activities for the ICDS mothers, and also to prepare the adolescent girls for future motherhood and also for self-efficiency through income generation activities. Drought Prone Blocks, Tribal blocks and Backward rural blocks will be chosen for coverage under the programme. Rs.206.00 crores proposed for assistance, is for all components except nutrition. The Nutrition component will be borne by the State Government.

Development of Ramadugu Project
in Nizamabad District

100 —

919 Q. — Sri M.Venkateswara Rao : Will the Minister for Marketing be pleased to state :

(a) whether any survey has been conducted for the development of Ramadugu Project in Nizamabad District; and

(b) if so, the steps taken so far to repair the canals?

100 —

919 A. — (a) Yes, Sir.

(b) The area developed under Ramadugu Project is 4050 Ac., against the contemplated ayacut of 5000 Ac. This short fall is due to condition of canals requiring improvements and seepage losses through the balancing tanks enroute. The Department proposed improvements to balancing tanks and canals at vulnerable reaches. The Government in G.O.Rt.No.100, dated 1-2-90 have provided funds to a tune of Rs.10.30

lakhs for improvement and Rs.2.271 lakhs for spill over F.D.R. works. In addition an amount of Rs. 3.50 lakhs has been provided for July 1989 F.D.R. works. The improvement works are taken up.

A.V.G.Krishnamurthy,
Secretary to Legislature.

సభాసమక్షములో వుంచిన పత్రములు

Paper laid on the Table

Enquiry Report on the death of Sri Ch.Sambaiah

"A Copy of First Annual Report of Commission of Inquiry on the death of Ch.Sambaiah while in Police custody of II Town Police Station, Eluru on 27-8-1988, together with a memorandum of action taken thereon in accordance with sub-section (4) of section 3 of the Commissions of Inquiry Act, 1952".

First Annual Report of A.P.Bewerage Corpn. Ltd for 1986-87

"A copy of first annual report of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 1986-87 as required under section 619-A (3) (b) of the Companies Act, 1956".

A.P.Distillery Rules 1970 to A.P.Brewery Rules 1970

"A copy of amendments issued to the Andhra Pradesh Distillery Rules, 1970 and Andhra Pradesh Brewery Rules, 1970 vide G.O.Ms.No. 74 Ref. (Ex.III) dt.1-2-90 and a copy of amendments issued to the A.P.Foreign Liquor and Indian Liquor Rules, 1970 vide G.O.Ms.No.160, Rev. (Ex.III) dt.3-3-1990, as required under sub-section (4) of section 72 the Andhra Pradesh Excise Act, 1960".

Notifications under A.P.Excise Act, 1968

"A copy of the following Notifications with certain amendments issued to the Rules made under Andhra Pradesh Excise Act, 1968, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

| Sl. No. | G.O.No. & Date | Date of publication in the Gazette. |
|---|---|---|
| 1. | G.O.Ms.No.294, Rev. (T) dt.28-3-1989. | 29-3-1989 |
| 2. | G.O.Ms.No.303, Rev. (T) dt.30-3-1989. | 30-3-1989 |
| 3. | G.O.Ms.No.304, Rev. (T) dt.30-3-1989. | 30-3-1989 |
| 4. | G.O.Ms.No.362, Rev. (T) dt.17-4-1989. | 19-4-1989 |
| 5. | G.O.Ms.No.869, Rev. (Ex.II) dt.29-8-1989. | 29-8-1989 |
| 6. | G.O.Ms.No.944, Rev. (Ex.II) dt.20-9-1989. | 22-9-1989 |
| 7. | G.O.Ms.No.945, Rev. (Ex.II) dt.20-9-1989. | 22-9-1989 |
| 8. | G.O.Ms.No.946, Rev. (Ex.II) dt.20-9-1989. | 22-9-1989 |
| 9. | G.O.Ms.No.1314, Rev. (Ex.II) dt.11-9-1989. | 11-9-1989 |
| 10. | G.O.Ms.No.23, Rev. (Ex.II) dt.17-1-1990. | 19-1-1990 |
| 11. | G.O.Ms.No.24, Rev. (Ex.II) dt.17-1-1990. | 19-1-1990 |
| 12. | G.O.Ms.No.25, Rev. (Ex.II) dt.17-1-1990. | 19-1-1990 |

A.P.State Electricity Board Annual Financial Statement for 1990-91

"A copy of the Annual Financial Statement for the year 1990-91 and Supplementary Financial Statement for the year 1989-90 of the Andhra Pradesh State Electricity Board, as required under sub-section (3) of section 61 of the Electricity (Supply) Act, 1948 (Central Act, 54 of 1948)".

సభాసమక్షములో పెట్టిన పత్రములు

Statement repayment of mobilisation advance to Contractors

"A copy of Statement regarding payment of mobilisation advance to the contractors for C.C.lining of Kakatiya Canal and distributory system of Sriramsagar Project clarifying the Government position with regard to certain news paper Reports".

List of societies under Sericulture Department

"A Copy of the list of Societies functioning under the control of Sericulture Department in pursuance of an assurance given while answering LAQ, No.70 (Starred) on 16-3-1990".

Report of the D.I.G., Anantapur Range for LAQ No.1363

"A copy of the Report of the Deputy Inspector of Police, Anantapur Range in General pursuance of an assurance given while answering LAQ No.1363 on 11-4-1990".

ప్రభుత్వ బిల్లులు

(1) 1990, ఆంధ్రప్రదేశ్ ధనవినియోగ (3 నం.) బిల్లు. (1990 సం.పు 15 నెం. ఎల్.ఎ.బిల్లు).

(2) 1990, ఆంధ్రప్రదేశ్ ధనవినియోగ (4 నం.) బిల్లు (1990 సం.పు 16 నెం.ఎల్.ఎ.బిల్లు).

Mr.Speaker : I request the Minister for Finance to introduce the Andhra Pradesh Appropriation Bills Nos.3 and 4 of 1990.

A.P. APPROPRIATION (NO.3) AND (NO.4) BILLS OF 1990

Sri K.Rosayya :- Sir, I beg to move.

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill of 1990:

and

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.4) Bill of 1990."

Mr.Speaker : Motions moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill of 1990."

The Motion was adopted and the Bill was introduced.

Mr.Speaker : The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.4) Bill of 1990."

The Motion was adopted and the Bill was introduced.

Mr.Speaker : Now, I request the Minister for Finance to move both the Bills for consideration.

Sri K.Rosayya :- Sir, I beg to move :

The Andhra Pradesh Appropriation (No.3) Bill of 1990 be taken into consideration."

Mr.Speaker : Motion moved.

I now seek the advice of the Floor Leaders for putting the Bills straightaway for voting.

(All the Floor Leaders agreed to do so)

Mr.Speaker : The question is :

"The Andhra Pradesh Appropriation (No.3) Bill of 1990 be taken into consideration."

The Motion was adopted and the Bill was considered.

Clause (2), Schedule, Clause (1), Enacting Formula and Long Title

Mr.Speaker : The question is:

"That Clause (2), Schedule, Clause (1), Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and Clause (2), Schedule, Clause (1), Enacting Formula and Long Title were added to the Bill.

Sri K.Rosayya :- Sir, I beg to move.

"The Andhra Pradesh Appropriation (No.3) Bill of 1990 be passed".

Mr.Speaker : Motion moved.

The question is:

"The Andhra Pradesh Appropriation (No.3) Bill of 1990 be passed".

(Pause)

The Motion was adopted and the Bill was passed.

Andhra Pradesh Appropriation (No.4) Bill of 1990

Sri K.Rosayya :- Sir, I beg to move.

"The Andhra Prades Appropriation (No.4) Bill of 1990 be taken into consideration".

Mr.Speaker : Motion moved.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, వారి ఇన్ఫర్మేషను కోసం ఒక మాట చెబుతాను. 1979-80లో 48,07,79,183 రూపాయలు మనం పాస్ చేసినదానికన్నా ఎక్సెస్ ఎక్స్పెండిచరు అయింది. ప్రొసీజరల్‌గా ఆడిట్ చేసిన తరువాత - ఆడిట్ అబ్జక్షన్సు అన్నీ వినడం, పబ్లిక్ అక్కౌంట్సు కమిటీవారు చూడడం జరిగి పబ్లిక్ అక్కౌంట్సు కమిటీవారి రిపోర్టు 12-9-1989 న వచ్చింది. కనుక స్టాట్యూటరీగా - కానిస్టిట్యూషన్ ప్రొవిజన్సు ప్రకారంగా శాసనసభ ఆమోదం కావాలి. అలాగే 1980-81 కి 53,79,55,688 రూపాయలు ఎక్సెస్ ఎక్స్పెండిచరు ఉంది. ఆడిట్ ప్రకారంగా దీనికి కూడా సభవారు మంజూరు ఇవ్వాలని తమద్వారా కోరుతున్నాను.

Mr.Speaker : The question is :

"The Andhra Pradesh Appropriation (No.4) Bill of 1990 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Clause (2), Schedule, Clause (1), Enancting Formula and Long Title

Mr.Speaker : The question is :

"That Clause (2), Schedule, Clause (1), Enancting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause (2), Schedule, Clause (1), Enancting Formula and Long Title were added to the Bill.

Sri K.Rosayya :- Sir, I beg to move :

"The Andhra Pradesh Appropriation (No.4) Bill of 1990 of passed".

Mr.Speaker : Motion moved.

The question is :

"The Andhra Pradesh Appropriation (No.4) Bill of 1990 be passed".

(Pause)

The Motion was adopted and the Bill was passed.

సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకరు : ఇప్పుడు లా అండ్ ఆర్డరు మీద డిస్కషను తీసుకుందాము.

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, నేను ఇనీషియేట్ చేస్తాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- మధ్యాహ్నం 4 గంటలకు సెషను ఉంది కదా, ఇప్పుడు రెండు గంటలు కావస్తున్నది.

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, 28వ తేదీన ఇంట్రడ్యూస్ చేసిన ఎజెండాలో ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రణాళికాభివృద్ధి సమీక్షా మండలుల అమెండుమెంటు బిల్లు ఉంది. కానీ ఈవేళ ఇచ్చిన ఎజెండాలో అది లేదు. అది ఏమి అయిందో మాకు అర్థం కావడం లేదు.

Mr.Speaker : If it is not there, it will be deemed as not there. On that day no business was transacted.

Sri K.Vidhyasagara Rao :- That is what we went to know. I am seeking clarification. దయచేసి వారిని చెప్పనీయండి. అది ఈరోజు ఎజెండాలో రాలేదు. అది 28వ తేదీ ఎజెండాలో చూపించారు. మీరు all papers are deemed to have been laid .... అన్నారు.

Mr.Speaker: As far as Bills are concerned, unless they are introduced, they will not be the property of the House. They are not included in today's agenda. Minister has not introduced. The paper is circulated only for the convenient position.

శ్రీ కె.విద్యాధరరావు :- అది వారిని చెప్పనీయండి.

Mr.Speaker : The Chair has to answer you. The Minister has not introduced. The paper is circulated only for the convenient position.

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, ప్రభుత్వం విత్ డ్రా చేస్తుందని తమకు ఏమైనా సమాచారం ఇచ్చారా, అది అయినా చెప్పండి.

Mr.Speaker : They have not insisted.

శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, ప్రభుత్వం విత్‌డ్రా చేస్తుందని తమకు ఏమైనా సమాచారం ఇచ్చారా, అది అయినా చెప్పండి.

Mr.Speaker :- They have not insisted.

శ్రీ కె.విద్యాధరరావు :- ప్రభుత్వం విత్ డ్రా చేస్తే తమకు ఏమైనా లెటరు పెట్టారా?

Mr.Speaker :- Vidhyadhara Rao garu, if you go talking like that....

మధ్యాహ్నం 1.50 శ్రీ కె.విద్యాధరరావు :- అధ్యక్షా, 28వ తేదీ ఎజెండాలో పెట్టిన లోకల్ బాడీస్‌కు సంబంధించిన బిల్స్ ఇవాళ్ల ఏజెండాలో చేర్చలేదు .....

Mr.Speaker :- I once again appeal to you. Do not obstruct.

Sri D.K.Samara Simha Reddy :- My I submit. These Bills were listed for business on the day when we passed the Condolence Motion and adjourned. The Bills were not introduced at all on the floor of the House. Under the rules there is time for moving. Taking advantage of the rule and to satisfy that requirement and keeping in view that alone, it is not in the agenda. There is nothing else. Probably in that guise, they want to ask whether we would ask for extension, which we are not inclined to.

Mr.Speaker :- Tell me whether the House should continue to discuss or adjourn.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- మళ్లీ సాయంత్రం కూర్చుందామంటే ఇప్పుడు వాయిదా వేయండి.

శ్రీ కె.విద్యాధరరావు :- సాయంత్రం నాలుగు గంటలకు కూర్చుందాము.

Mr.Speaker :- At 4 O'clock we are resuming to discuss the Law and Order situation and taking up other business.

The House is adjourned to re-assemble at 4.00 P.M.

(The House then adjourned at 1.53 p.m. till 4.00 p.m.)

(సభ తిరిగి సాయంత్రం 4 గం.లకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పై స్వల్పవ్యవధి చర్చ.

Mr.Speaker :- Now, Law and Order. Who is initiating?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, మేము 3 రోజులు ముందు ఒక ప్రివిలేజ్ మోషన్ యిచ్చినాము. రెవెన్యూ మినిస్టరుగారు .......

Mr.Speaker :- Please do not mention it. This morning itself I told that straightawy we will go to Law and Order. Do not create a situation. Please stick on to the decision. Today is the last day.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- కాదు. తమరు రూలింగు యివ్వాలి. ఎందు చేతనంటే సెషన్‌కు యీ రోజు చివరిరోజు.

Mr.Speaker :- Please stick on to the decision.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- ఈ రోజు చివరి రోజు.

Mr.Speaker :- Please, please. Start, whoever is starting from your side.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- ఈనాడు సాయంత్రం లోపల రూలింగ్ యివ్వాలి.

Mr.Speaker :- Please, please. Who is starting from your side.

డా.ఎన్.వేణుగోపాలాచారి :- అధ్యక్షా, శ్రీశైలంకు సంబంధించి కాలెటన్షన్‌కు అవకాశం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :- నేను యెవరిని పర్మిట్ చేయను. I am prepared to be very harsh today because unless ..... I am a man with patience. But there is a limit. There is heavy agenda. Law and Order gets priority. That is why I have adjusted and fixed this time. Do not waste even a minute.

శ్రీ కె.చంద్రశేఖరరావు (సిద్దిపేట) :- ఇది లా అండ్ ఆర్డరు మీద చర్చ కాబట్టి దీనికి ఎక్కువ టైము ఇవ్వాలి. How much time will you give me, Sir?

Mr.Speaker :- Try to take lesser time. People who initiate, time is not fixed. But generally though no time is fixed, it is closed within half

an hour. It is left to you. I hope you will oblige me my completing within half an hour. Mr.Chandrasekhar, I will be merciless today.

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్షా, యీనాడు రాష్ట్రంలో యీ ప్రభుత్వం వచ్చిన తర్వాత శాంతిభద్రతల పరిస్థితి గురించి, మొన్న కొన్ని డిమాండ్స్ గిలిటెన్ కావడంతో, తమరు యెంతో ఔదార్యంతో మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు అసలే లేవని చెప్పడానికి యే మాత్రం సందేహం లేదు. ఈనాడు రాష్ట్రంలో పూర్తి అశాంతి, అభద్రత, ఒక ప్రాంతంలో హత్యలు పరంపర యింకొక ప్రాంతంలో శాంతి భద్రతలు యెటు పోతున్నాయో అగమ్యగోచరమైన పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక విచిత్రమైన పరిస్థితి యేమిటంటే గతంలో కూడా అక్కడక్కడ లూటీలు, దోపిడీలు, దొంగతనాలు, డెకాయిటీలు జరిగినాయి కాని యీనాడు పట్టప గలే బ్యాంకులు లూటీలు కావడం, రాజధానిలో బ్యాంకులు పట్టపగలే లూటీ కావడం, ఎప్పుడూ, గతంలో కూడా యీ రాష్ట్రంలో కనీవిని ఎరుగని విధంగా చాలా పెద్ద ఎత్తున రాజకీయపరమైన హత్యలు, దాడులు, బ్యాంకులు దోపిడీలు ప్రతి రోజూ మనము చూస్తూనే ఉన్నాము. ఏ వార్తాపత్రిక ప్రకటన చూసినా రాజధాని నగరంలో ఎక్కడ నలుగురు చేరి దీనిని యే విధంగా చర్చించుకుంటున్నారో మీకు తెలియనిది కాదు. లా అండ్ ఆర్డరుకు సంబంధించి పోలీసు డిపార్టుమెంటు మీద మా పార్టీ సభ్యులు చంద్రబాబునాయుడుగారు డాటా, వివరాలు యిచ్చి ఉన్నారు. ఈనాడు లా అండ్ ఆర్డర్ పరిస్థితి నానాటికి దిగజారడానికి ఉన్న కారణాలు వివరించడానికి ప్రయత్నం చేస్తాను. ఈనాడు ఉన్న పరిస్థితికి బాధ్యత యీ ప్రభుత్వానిదే. ఏదైనా ఒక సంఘ టన రాష్ట్రంలో ఎక్కడయినా జరిగినప్పుడు దానిమీద ప్రభుత్వ వైఖరిని బట్టి రేపు జరగబోయే సంఘటనల మీద చర్య ఉంటుంది. ఏదైనా హింసాత్మకమైన సంఘటనలు కాని రాజకీయమైన దాడి కాని, హరిజన, గిరిజన, బలహీనవర్గాల మీద ఒక వర్గం వారు దాడి చేసినప్పుడు యీ ప్రభుత్వం వ్యవహరించే వైఖరి ఆధారంగానే మరల జరిగే సంఘటనలు మీద చర్యలు ఆధారపడి ఉంటాయి. ఈనాడు ప్రభుత్వం తీసు కున్నటువంటి కార్యక్రమాలు ఒకసారి పరిశీలిస్తే కోర్టులు ముందే హత్యలు జరిగినాయి. న్యాయస్థానాల ముందు హత్యలు జరిగే, పరిస్థితి కర్నూలు పట్టణంలో రాజకీయ పార్టీ మీద జరిగిన సంఘటన;

సా.4.10 అది కర్నూలు పట్టణంలో ఒక రాజకీయ పార్టీ వారు యింకొక రాజ కీయ పార్టీ పైన జరిగింది. దీనిని సీరియస్‌గా కర్బ్ చేయడానికి ప్రయత్నం చేయలేదు, యిందు గురించి నిర్దుష్టమైన, పటిష్టమైన చర్యలు ముందుగానే తీసుకొని ఉంటే పునరావృతం అయి ఉండేది కాదని నా అభిప్రాయంగా చెబుతున్నాను. కరాచినప్పాడే శాసనసభ్యురాలు శ్రీ ఈవూరి సీతారామమ్మ గారి యింట్లో దోపిడి జరిగితే దిక్కు దివాణం లేదు. లక్ష రూపాయలు దోపిడి జరిగింది. పోలీసులు వచ్చి ఆమెకు అయిదు

చీరలు ఇచ్చి యివి రికవరీ చేశామని చెప్పినారు. చివరకు షాపువాడు వచ్చి వాటికి బిల్లు చెల్లించమని అడిగే పరిస్థితి అక్కడ జరిగింది. నా క్వార్టరులో కూడా దొంగతనం జరిగింది. నేను ఉండే క్వార్టరు నెంబరు 136లో జరిగితే తమరికి చెబితే పోలీసు కమీషనరుతో మాట్లాడినామని తమరు చెప్పారు. పోలీసు వారు ఒకటి రెండు సార్లు రావడం జరిగింది. 38, 40 వేల రూపాయలు పోతే ఆ తరువాత పోలీసు వారు ఒక్కడు కూడా వచ్చిన పాపాన పోలేదు. మూడు నాలుగు నెలలు అయినది. ఈ విధంగా ప్రభుత్వం యింత నిర్లక్ష్య వైఖరితో ఉంటూ ఉంటే, శాసనసభ్యులు నివసించే గృహాలలో దొంగతనాలు జరుగుతూ ఉంటే ప్రభుత్వం ఏమీ చేయలేని పరిస్థితిలో ఉంటే రేపు యింకా పరిస్థితి దిగజారిపోతుందని, యింకా ప్రభుత్వం వైఫల్యము చెందుతుందని నేను ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. అదే కాకుండా ఎన్నో సందర్భాలలో ఎన్నో సంఘటనలు గురించి ఎన్నో దుర్ఘటనలు గురించి ప్రతిపక్షాలు చెబుతున్నప్పటికి ఈ శాసనసభలో పత్రికలు, స్వచ్ఛంద సంస్థలు ఆరోపిస్తూ ఉంటే ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు. కర్బ్ చేయడానికి ఎటువంటి చర్యలు గాని, సరియైన చర్యలు, సరియైన కార్యక్రమాలు, సరియైన అవగాహన గాని ఈ ప్రభుత్వానికి ఉన్నట్లుగా ఏ పరిస్థితిలోను నాకు కన్పించడం లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు చాలా ఘోరంగా విఫలమైనట్లుగా స్పష్టమైన ఆరోపణలు చేస్తూ ఉన్నాము. ఇంకా యిప్పటికి హరిజనుల, గిరిజనుల, బలహీన వర్గాల మీద అఘాయిత్యాలు ఆగడం లేదు. యిదివరకు జరగలేదని అనడం లేదు. ఈ స్వల్ప వ్యవధి కాలములో ఈ నాలుగు నెలల కాలములో యింకా ఎక్కువగా హరిజన, గిరిజన, బలహీన వర్గాల మీద దాడులు జరుగుతున్నవి. యిది సామాన్యమైన విషయంగా ఉంది. గత ప్రభుత్వములో జరిగినా ఈ ప్రభుత్వ కాలంలో జరిగినా యిది వర్గ పోరాటానికి దారి తీస్తున్నది. చివరకు ఈ వర్గ పోరాట సమస్యకు కారణం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని, ఈవిధంగా నిర్లక్ష్యం చేసినట్లయితే ప్రభుత్వమే చివరకు మూల్యము చెల్లించవలసి ఉంటుందని, యిందుకు ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని ఈ సందర్భముగా హెచ్చరిస్తున్నాను.

చాలా పట్టణాలలో చాలా చోట్ల గుంటూరు జిల్లా ఆత్మకూరులో జరిగినా, కుంటిమద్ది సంఘటన చూసుకున్నా, బడాయిగడ్డలో జరిగిన సంఘటన చూసుకున్నా, ఏ సంఘటన చూసినా, బలహీన వర్గాల మీద జరిగినా — నేను యింక వివరాలల్లోకి పోదలచుకోలేదు. ఎక్కడా కూడా ఈ హరిజనుల, గిరిజనుల మీద జరిగిన దాడులే. కాని ప్రభుత్వము తరపున ఒక మంత్రిగాని, ప్రభుత్వం తరపున ఒక అధికారి కాని ఆస్థలానికి యిప్పటివరకు పోలేదు అని అంటే ప్రభుత్వమునకు వారి మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతున్నది. మాటలే కాని - చేతలు లేవు. చెప్పే మాటలకు, చేసే కార్యక్రమాలకు ఎక్కడైనా పొంతన ఉన్నదా అని అడుగుతున్నాను. అదే కారంచేడులో, నీరుకొండలో జరిగితే ప్రధానమంత్రిని ప్రత్యేక కార్యక్రమాల పేరిట అక్కడ ఏర్పాటు చేసి బూతద్దంతో ఇష్యూను మాగ్నిఫై చేసిందని ఈ ప్రభుత్వానికి

సంబంధించిన ఘనులు స్వయంగా ఆ విధంగా చేస్తే – యిప్పుడు జరిగినటువంటి స్థలాలకు స్వయంగా పోయి వారికి ఎక్స్‌గ్రేషియో యివ్వకపోవడం అనేది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరికి యిది ప్రత్యక్ష తార్కాణం. యిది ప్రభుత్వ వైఖరిని మనవి చేస్తున్నాను. నగరిలో కాల్పులు జరిగినవి. కేబినేట్ మంత్రిగారి నియోజకవర్గము అది. నగరి విషయం ఈ శాసనసభలో పలుసార్లు చర్చకు వచ్చినది. తిరుపతికి ముఖ్య మంత్రిగారు వెళ్లినప్పుడు ఎప్పుడో రెండు సంవత్సరాల క్రిందట జరిగిన సంఘటనలో పురుషోత్తంరెడ్డి అనే ఆయనకు కాళ్లు మీద గాయాలు జరిగితే ఆయనకు 25 వేల రూపాయలు యివ్వడం, అప్పటి సిఐను సస్పెండు చేయడం జరిగింది. నగరిలో జరిగిన పోలీసు కాల్పుల్లో ముగ్గురు అమాయకులు బలైపోతే యిక్కడ శాసనసభలో చర్చకు వచ్చిరా కూడా చర్యలు తీసుకోకపోవడం చాలా దురదృష్టకరమైన, బాధాకరమైన, విచారకరమైన విషయం. ఈ వైఖరి ప్రభుత్వం మార్చుకోవలసి ఉంటుంది. హరిజనుల, గిరిజనుల, బలహీనవర్గాల మీద యిటువంటి దాడులు జరుగకుండా అరికట్టవలసిన బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉందని, అటువంటి చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉండాలని మనవి చేస్తున్నాను. హరిజనుల మీద అత్యాచారాలు జరుగుతూ ఉంటే వాటిని అరికట్టడానికి ఉన్నటువంటి చట్టాలను కఠినంగా అమలు చేయాలని, ఆ చట్టాలను ఉపయోగించుకుని దాడులు జరగకుండా అవి పునరావృతం కాకుండా దాడులు కొనసాగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. కుంటెమర్తిలో జరిగినటువంటి ఘోరకలిలో కొన్ని లక్షల రూపాయలు ఆస్తులు ధ్వంసమైనవి. ట్రాక్టర్సు తగులబెట్టారు. క్వింటాల్స్ కొలది ధాన్యాన్ని, వేరుశేనగను నాశనము చేశారు. కాళ్లు చేతులు నరికి వేశారు. ఆరు గంటల నుంచి 8 గంటల వరకు కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు బీభత్సము చేసి భయభ్రాంతులను చేయడం జరిగింది. యింతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం, చాలా విచారకరమైన విషయం. యిది చాలా అవమానపడవలసిన, సిగ్గుపడవలసిన బాధపడవలసిన దుర్ఘటన. వారు వాల్మీకి కులానికి చెందిన వారు. సమాజంలో పెద్ద వర్గానికి చెందిన వారు కాదు. యిప్పటికి బలహీన వర్గాల మీద దాడులు కొనసాగుతున్నాయని అందుకు ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని, యిట్లాగు ఎందుకు జరుగుతున్నాయని నేను ప్రశ్నిస్తున్నాను. గ్రామీణ ప్రాంతంలో, పల్లె ప్రాంతములో ఈ భూస్వాములు ఎవరైతే ఉన్నారో, ఫ్యూడల్స్ ఎవరైతే ఉన్నారో వారి స్వార్థం కోసము పేద ప్రజానీకమైన హరిజన గిరిజనులను బాణామతి పేరిట చాలా చోట్ల చిత్రహింసలు పెడుతూనే ఉన్నారు. బుడ్డయ్య అనే అతనిని కిడ్నాప్ చేసి మహబూబునగరులో హత్య చేయడం జరిగింది. అది మంత్రిగారి జిల్లా. దానిని తరచి చూసినట్లయితే దళిత నిజ నిర్ధారణ సంఘంవారు అక్కడకు వెళ్లి పరిశీలన చేస్తే ఒక భూస్వామి భూమిని దక్కించుకునే ప్రయత్నంలో బాణామతి అనే ముసుగులో ఈ హత్య చేయడం జరిగిందని తేలింది. బలహీన వర్గాల మీద ఘోరమైన యిటువంటి దుర్ఘటనలు జరుగుతూనే ఉన్నవి. వీటిని అణచి వేయడం కోసము పటిష్టమైన కార్యక్రమాలు తీసుకోవలసిన అవసరం ఉంది. దాడులకు, దొంగతనాలకు అంతు పొంతులేదు. విపరీతమైన దొంగతనాలు జరుగుతున్నవి.

మెదక్ జిల్లా, జహీరాబాదులో పట్టపగలు రెండుగంటలకు 20 గజాలలో పోలీసు స్టేషను ఉందనగా అక్కడున్నటువంటి బ్యాంకు లూటీ చేసి వెళ్లిపోయారు. సరియైన అవగాహనతో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నదని నేను ప్రశ్నిస్తున్నాను. నగరంలో చందూలాల్ బారాదరి దగ్గర పట్టపగలు రెండు గంటల ప్రాంతములో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా దోచుకుంటూ ఉంటే దిక్కు మొక్కు లేదు. దానిని పట్టించుకున్న నాథుడు లేడు. పేపరులో చదువుకుని సిగ్గుపడ్డాము, నవ్వుకున్నాము, యిది చరిత్రాత్మకమైన సంఘటన. వారు బ్యాంకు దోచుకుని రోడ్డు మీద పట్టపగలు నడుచుకుంటూ వెళ్లిపోయారు; అని పత్రికల్లో వ్రాయడం జరిగింది. రాజధాని నగరంలో పట్టపగలు బ్యాంకు దోపిడి జరుగుతూ ఉంటే మాకేమి భద్రత ఉంటుందని అడుగుతున్నాను. బస్సు ప్రయాణము చూస్తే విపరీతమైన దాడులు జరుగుతున్నాయి. గుంటూరు జిల్లాలో అరిగొప్పల – దుర్గి దగ్గర సుమారు 30 లూటీలు జరిగినవి. 14 లారీలు లూటీ చేశారు. 5, 6 వాహనాలు అవి దొంగతనాలు చేస్తూ ఉంటే, విచ్చలవిడిగా ఈ విధంగా జరుగుతూ ఉంటే సామాన్య మానవునికి బస్సు ప్రయాణం అంటే భయభ్రాంతులవుతున్నారు. రాత్రిపూట వాహనాల మీద దాడి అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉప్పల్ బస్ డిపోవారు బ్యాంకులో డబ్బు కడదామని ఒక లక్షా 50 వేల రూపాయలు పట్టుకుని వెళ్లుతూ ఉంటే దాడి జరిగింది. రాజధాని నగర శివార్లలో యిటువంటి దాడులు జరుగుతూ ఉంటే యిటువంటి కార్యక్రమాలు జరుగుతూ ఉంటే శాంతిభద్రతలు ఉన్నాయా? శాంతిభద్రతలు పరిరక్షణ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఏ తీరుగా ఉందో తమరు గమనించాలని ఈ సందర్భంగా తమరికి మనవి చేస్తున్నాను.

సా.4.20 | స్త్రీలకు సంబంధించిన ఒక మాట చాలా బాధతో దుఃఖముతో, ఆవేదనతో మనవి చేస్తున్నాను. ఎంతో సత్‌సంప్రదాయాలను పాటించి, ఎంతో గౌరవంగా స్త్రీలపట్ల ఎంతో పెద్దెత్తున గౌరవము చూపే దేశమిది. ఈనాడు ఎవరో చిన్నవాడు ఆరోపణ చేసినాడని శ్రీరామచంద్రుడు తన ధర్మపత్నిని అడవులకు పంపిన ఈ దేశములో ఈనాడు యువ టీజర్స్‌ను పోలీసులు అరెస్టు చేస్తే, కార్పొరేటర్స్ పోలీసు స్టేషన్ ముందు ధరణాలు చేసి, ఆ క్రిమినల్స్‌ను ఇంట్లోకి తీసుకొని పోతున్నారు. అది పత్రికలలో రావడం అందరికి తెలుసు. ఇది కట్టు కథ కాదు. జరిగిన సంఘటన అని మనవి చేస్తున్నాను. ఈనాడు రాజకీయ ప్రయోజనాల కోసము పోనిలే మనవాడేలే ఏపని చేసినా ఫర్వాలేదులే అనే ఒక నిర్లక్ష్య వైఖరితో క్రిమినల్స్‌ను ఇంటిలోకి తెచ్చుకుంటున్నాము. ఇవే పరిస్థితులు గనుక కొనసాగితే ఈ రాష్ట్రములో ఏమి జరుగబోతుందో, దయచేసి, తమరు ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఏ పేపరు తిరిగేసినా, ఏ జర్నల్ తిరిగేసినా, ప్రతి రోజా వరకట్న చావులు, మానభంగాలు, అత్తమామల ఆరళ్లు వేధింపులు, కిరోసిన్ పోసుకొని చచ్చిపోవడం అనేది బాధాకరమైన సంఘటనలు. ఇవి కోకొల్లలుగా పత్రికలలో పుంఖాను పుంఖంగా వస్తూ ఉంటే దాన్ని

గురించి ఏమి చేస్తున్నది ప్రభుత్వము? ఏమి చర్యలు తీసుకొంటున్నది? గతములో రాజకీయ దాడులు జరిగాయి. రాజకీయ పార్టీ అన్న తరువాత, కొన్ని సందర్భములో ఆవేశకావేషాలు రావడం, ఒకరినొకరు విమర్శించుకోవడం, కొన్ని సందర్భాలలో చేయి చేసుకోవడంవరకు, ఘర్షణల వరకు వెళ్లడం, విన్నాము కానీ, ఇవి చాలా ఘోరమైన దుర్భరమైన దుస్సాహసమైన సంఘటనలు, ఈ 4-5 నెలల కాలములో జరిగాయని మనవి చేస్తున్నాము.

విజయవాడ పట్టణములో కొంత మంది బ్లూ ఫిల్ముద్వారా స్త్రీలను బ్లాక్‌మెయిల్ చేస్తూ ఉంటే, వాళ్లను పట్టుకోవడానికి పోలీసు కమీషనర్ తీవ్రమైన ప్రయత్నము చేస్తే, అక్కడ వుండే – వాళ్ల పేర్లను చెప్పదలచుకోలేదు గాని, అక్కడ వుండే రాజకీయ నాయకులు కొంత మంది శాసనసభ్యులు కూడా దీన్ని నిరోధించడానికి ప్రయత్నము చేస్తూ వుంటే, ఇంత కన్నా నీచం, ఇంత కన్నా ఘోరము వుందా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను? రాజకీయ దాడుల్లో మగవాళ్లు కొట్టుకొన్నారు గాని, ఈ రాజకీయ దాడుల యొక్క స్టయిల్ చాలా వర్సిటైల్‌గా వుంది. బడాయి గడ్డ సంఘటన దాని లోతుకు పోవడం లేదు గానీ, అక్కడ జరిగింది ఏమిటి? ఏదో నలుగురు వచ్చారు, నలుగురిని కొట్టారంటే నేను బాధపడే వాణ్ణి కాను. కానీ అక్కడ జీనా, బాలి, కమిలి అనే యువతులను ప్రత్యేకంగా చెరచడం, వారు కేవలం ఒక తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారనే దృక్పధముతో స్త్రీలను కూడా చెరిచివేసే రాజకీయ సంస్కృతి అది మన జాతికే ఒక కళంకము, అది ఒక మాయని మచ్చ. ఇది మంచిది కాదు. ఇటువంటి సంఘటనలను పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వము మీదుంది.

నెల్లూరు జిల్లా కావలి నియోజక వర్గములో జరిగిన ఒక ఘోరమైన సంఘటన ఏమంటే, పసుపులేటి లక్ష్మమ్మ అనే వివాహిత స్త్రీ మీద ఒక కాంగ్రెసు ప్రముఖ నాయకుడు, శాసనసభ్యునికి కుడిభుజంగా వుండే వ్యక్తి, కేవలం ఆమె తెలుగుదేశం యొక్క కార్యకర్త అనే బాధతో సహించలేక, ఆమెను వివస్త్రను చేసి, ఒంటి మీదున్న గుడ్డలను తీసి, పట్టపగలు బజారులో ఆమెను త్రిప్పడం జరిగింది. ఇది ఎక్కడ రాజకీయ దాడి? ఇదెక్కడ రాజకీయ సంస్కృతి? మన రాష్ట్ర చరిత్రలో ఇటువంటి రాజకీయ దాడిని విన్నామా? మనమందరమూ ఈనాడు ఈ జరిగిన సంఘటనకు ఎంతో అవమానముతో తలలు వంచుకొనే పరిస్థితికి దిగజారి, సమాజానికి సమాధానము చెప్పకోలేని పరిస్థితికి వచ్చామని మనవి చేస్తున్నాము. ఇప్పటి వరకు ఆమె మీద జరిగిన ఘోరమైన, దుర్భరమైన సంఘటనకు ప్రభుత్వము ఏ మాత్రం చర్యలు తీసుకోలేదు. దానికి కేవలం రాజకీయమని మనవి చేస్తున్నాను. ఆ శ్రీరామిరెడ్డి అనే వ్యక్తి ఈనాడు అధికార పార్టీకి చెందిన సభ్యుడే కార్యకర్త. కాబట్టి, పోనీలే, మావాడే చేస్తే, చేశాడులే అనే దృక్పధం వుంటే ఇది చివరకు ఎటు ప్రయాణిస్తుందో, ఎటు దారితీస్తుందో తెలియదు. ఈ రకమైన వైఖరి మంచిది కాదు.

గతములో తమరు ఎన్నో సందర్భాలలో విని వున్నారు. నైజాం నిరంకుశ ప్రభువు కూడా ఒకప్పుడు ఆయన ఏర్పాటు చేసిన న్యాయస్థానము ఆయనమీదనే ఏదో డిక్రీ పాస్ చేసి, డబ్బులు జమచేయమంటే, I appreciate the court. అని ఆనాడు నైజాం ఒక సందర్భంలో ఆ విధంగా అనడం జరిగింది. కానీ ఈనాడు ప్రభుత్వములో మంత్రులు కేసులను రద్దు చేయడం కోసము కేవలం పక్షపాత వైఖరితో, దృక్పథంతో మేజిస్ట్రేట్స్‌ను ఆదేశించే స్థాయికి ఈ ప్రభుత్వము దిగజారిందని అంటే ఇది ఎంత కాలం కొనసాగుతుందో, చివరకు ఎటు దారితీస్తుందో? ఈ ప్రభుత్వము ఇటువంటి వైఖరితో శాంతి భద్రతలను కాపాడుతుందని రక్షిస్తుందని అంటే అది ప్రజలకు సరియైన న్యాయం చేకూరుస్తుందని అంటే మాకు ఏ మాత్రం విశ్వాసము లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము.

ఇక తీవ్రవాదుల సమస్య చూచినట్లయితే - అప్పుడప్పుడు ముఖ్యమంత్రిగారి ప్రకటనలు మేము చూస్తూ వున్నాము. మంత్రివర్యుల ప్రకటనలు కూడా చూస్తున్నాము. ఈ తీవ్రవాద సమస్యలపై ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారు చాలా సందర్భాలలో చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వము మాకు మిగిల్చిన సమస్య ఇది, వారు మా నెత్తిన వుంచి పోయిన సమస్య ఇది, బుద్ద విగ్రహము తీవ్రవాదులు అని చెప్పడం వారు ఎన్నో సందర్భాలలో సర్కాస్టిక్ మ్యానర్‌లో కొందరిని అవహేళన చేసే పద్ధతిలో వారనడం జరిగింది. దానిని నేను దుఃఖపడుతున్నాను. విచారపడుతున్నాను కూడా. ఒక విషయం మాత్రం పెద్ద మనసుతో, సహృదయంతో మనమందరం ఆలోచించవలసి వుంది. ఈ తీవ్రవాద సమస్యను పుట్టించిన మూల పురుషుడు ఎవరు? గత 7 సంవత్సరాల కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలించవచ్చు. కానీ ఈ తీవ్రవాద సమస్య ఎవరి హయాములో ఉత్పన్నమైందని ప్రశ్నిస్తున్నాను? ఈ తీవ్రవాద మనస్తత్వము గ్రామ ప్రాంతాలలోని యువకులలో, నలిగి పోతున్న బలహీన బడుగు వర్గాల వారిలో, నిరుద్యోగ యువకులలో, తుపాకి పట్టుకోవలెనని పోరాటము చేయాలనే భావము కలగడానికి ఎవరి ఆర్థిక విధానాలు కారణమని అడుగుతున్నాను? ఈ దేశములో ఎవరు కాదన్నా, ఎవరు అవునన్నా, ఇది రేపు చరిత్ర మాట్లాడే సత్యము. ఈనాడు కొన్నిరాజకీయ కారణాలచేత ఒప్పుకోకపోయినా, ఈ తీవ్రవాద సమస్యను, నక్జలైట్ల సమస్యను సృష్టించింది కాంగ్రెసు వ్యవస్థనే. కాంగ్రెసు వ్యవస్థ అవలంబించిన మిశ్రమ ఆర్థిక విధానాలు, గ్రాస్ ఖర్చు ఎకానమీ విధానాలే కారణమని అందువల్ల పేదవాడు నిరుద్యోగ యువకుడు ఈ నాడు తుపాకి పట్టుకొని పోయి తీవ్రవాదుల వైపు వెళ్లుతున్నాడు తప్పితే, ఆంధ్రప్రదేశ్‌లో అది ఎన్.టి.ఆర్.గారి పరిపాలనలో వచ్చిందా? కాంగ్రెసు పరిపాలనలో వచ్చిందా? ఒకసారి ఆత్మ పరిశీలన, ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. దీన్ని ఏవిధంగా పరిష్కరిస్తారో చేయండి? కానీ చీటికి మాటికి ఎన్.టి.ఆర్. ఇది చేశారు, అది చేశారు అని చెప్పడం ప్రభుత్వం యొక్క కర్తవ్యం కాదని మనవి చేస్తున్నాను. రైటో, రాంగో

మేము చేసింది చేశాము. ప్రజలు ఈనాడు ప్రతిపక్షంగా ఉండమని ఒక నిర్దేశాన్ని ప్రజాబద్ధంగా మాకు ఇచ్చారు. ప్రతిపక్షంగా మా పాత్రను ఇక్కడ నిర్వర్తిస్తున్నాము. ప్రభుత్వ పక్షంగా మీరు సమస్యను పరిష్కరించవలసింది పోయి, ప్రతిసారి మీరు అందరూ ఇది తెలుగుదేశం ప్రభుత్వమిచ్చిన ప్రెజెంటేషన్ అని అంటే దానికి మేము చెప్పేది ఏమీ లేదు. గతములో తెలుగుదేశం ప్రభుత్వము మిమ్ములను పిలిచినప్పుడు, మీరు సహకరించలేదు. కనీసం సమావేశానికి కూడా రాలేదు. ఆనాడు ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారు తీవ్రవాద సమస్యను పరిష్కారము చేయడానికి సమావేశాన్ని ఏర్పాటు చేస్తే, వారు ఆ సమావేశానికి రాలేదు. ఈనాడు ఆవిధంగా కాకుండా, రేపు మే ఒకటి నుండి మీరు ఏర్పాటుచేసిన సదస్సులకు మేము బయలుదేరుతాము. ప్రభుత్వము పట్టుకోలేదనే బాధ మీకు వద్దని చెప్పాము. నేనొక తీవ్రవాద జిల్లా నుండి వచ్చిన వాడిని. మా జిల్లాలో కూడా తీవ్రస్థాయిలో వుంది. అయినప్పటికి మేము ప్రభుత్వముతో సహకరించడానికి - ఇది ఒక ప్రభుత్వసమస్య కాదు. ప్రతిఒక్కరి సమస్య. కాబట్టి, బ్రాడ్ స్పియర్, బ్రాడ్ ఔట్ లుక్‌లో మా పార్టీ నిర్ణయంతీసుకొని, ఈనాడు మేము శాసన సభ్యులము అందరం కూడా ప్రభుత్వము ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరు కావడానికి రేపు ఉదయమే బయలుదేరిపోతున్నామని మనవి చేస్తున్నాను. ఈ తీవ్రవాద సమస్య ఓపికతో పరిష్కరింపబడే సమస్యయని నమ్మే వాళ్లలో నేనొకడిని. వెంటనే కొంతవరకు అణచివేయగలమేమో కానీ, సమూలంగా అణచివేయలేరు. గతములో మీ పార్టీ ప్రభుత్వాలు అవలంభించిన మిశ్రమ ఆర్థిక విధానాల ఫలితమే, పేదవాడు, మలమల మాడి పోయేవాడు చాలా మంది ఈనాడు ఆ తీవ్రవాదం పట్ల ఆకర్షితులవుతున్నారు. మీరు దయచేసి కార్యక్రమాలను పెట్టండి. బడ్జెటులో ఏమి డయనమిజం లేదని మనవి చేస్తున్నాను. నీడ్ బేస్డ్ బడ్జెటు అనేది మన దేశములో రావడం లేదు. ఎవరో ఐ.ఎ.ఎస్. అధికారులు ప్లాన్ చేస్తున్నారు. ప్లానింగ్ కమిషన్ వారు ఒప్పుకుంటున్నారు. అదే పద్ధతిలో, సేం చానెల్‌లో, రోటీన్ ప్రాసెస్‌లో మనము పోతున్నాము.కానీ, డయనమిక్ నీడ్ బేస్ట్ బడ్జెటు పెట్టి, ఇది ఇక్కడ అవసరముందని ప్రజలను ఒప్పించగలిగే బడ్జెటు - ప్రజలను ఒప్పించగలిగే పరిపాలిత వ్యవస్థ, - ప్రజలను ఒప్పించగలిగే శక్తివంతమైన మేధావులతో కూడిన లెజిస్లేచర్ పార్టీకి ఎప్పటివరకయితే రూపకల్పన కలదో అప్పటివరకు ఈ సమస్యలు పోవని మనవి చేస్తున్నాను.

<u>పా. 4-30</u>|ఈ ఉద్యమాలు ఈనాడు నక్సలైటు పేరు మీద ఉండవచ్చు రేపు సెర్చి లైటు పేరుమీద ఉండవచ్చు ఎల్లుండి టార్చిలైటు పేరుమీద ఉండవచ్చు. అశాంతి అన్‌రెస్టు అనేది ఎప్పుడైనా కూడ డైనమిజమ్‌తో పరిపాలక వ్యవస్థ ఎప్పుడూ కూడ ప్రజల కొసము ఒక నీడు బేస్టు కార్యక్రమాన్ని తీసుకొని అవసరమైతే ఉన్న బడ్జెట్‌ని అంతా కూడ సైడుకే మళ్లించి ఇక్కడ ఈ సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం అన్ని విధాలు ఈ పేద ప్రజానికానికి కలిగించనంతవరకు ఈ ఉద్యమం

పోదు అని చెప్పి ఈ చిన్న చిన్న ప్రయోగాలతో జరిగేది ఒరిగేది ఏమీ లేదు అని చెప్పి రేపు సంక్షేమ సదస్సులలో కూడ మనం ఇయ్య బోతున్నటు వంటి గొర్రె బర్రె కరెంటు మోటారు అంతా రొటీన్ ప్రోసెసే, అది పాత విధానమే. నేను ఈ రోజు చెబుతూ ఉన్నాను. దాని ఫలితాలు ఎలా ఉంటాయో చెన్నారెడ్డిగారే తెలుసు కుంటారు కాని సమూలంగా ఉద్యమాన్ని, ఈ అశాంతిని, ఈనాడు చెలరే గుతున్నటువంటి హింసాకాండను నిర్మూలించడానికి ఎంత మాత్రము తోడ్పడవు అని నేను స్పష్టంగా ఈనాడు మీకు తెలియజేస్తున్నాను, ఈ బర్రె, గొర్రె, దీనిమీద వారు అవగాహన కలిగి ఉన్నారు. గతములో 30, 40 సంవత్సరాలుగా మనం ఇస్తున్నట్టివే, దీనితో జరిగేది, ఒరిగేది ఏమీ లేదు, సరి అయినటువంటి అవగాహనతో దృక్పధంతో ప్రభుత్వం ముందుకు కదలవలసినటువంటి అవసరం ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. రెండు భాగాలుగా ఉంది. ఇప్పటివరకు నేను ఒక సైడు చెప్పారు.

రెండవ సైడు కూడ చెప్పవలసినటువంటి అవసరం ఉన్నదని నేను మనవి చేస్తు న్నాను. మొన్న విద్యా సాగరరావుగారు మాట్లాడుతూ చెప్పినారు. వారికి టైము దొరకలేదు చివరికి. ఈనాడు తీవ్రవాద సమస్యవల్ల పేద వర్గాల ప్రజానీకం సరి అయిన సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం మాకు కలగడం లేదు అని ఒక పైపు బాధ పడుతూ ఉంటే తీవ్ర వాదులతో ఎఫెక్టు అవుతున్నటువంటి వర్గాలు కొన్ని ఉన్నాయి. 20 ఎకరాలు ఉన్నవారిని 25 ఎకరాలు ఉన్న వారిని ఆ 25 ఎకరాలు ఒక మిని వరల్డు దాని మీద ఒక చిన్న ప్రపంచము నిర్మించుకుని నాలుగు చోట్ల అప్పు తెచ్చి ఒక ట్రాక్టరు తెచ్చి నానారకాలుగా ఈ మధ్య తరగతి మెట్ట ప్రాంతపు భూస్వామి బ్రతుకుతూ ఉంటే ఆ భూమి మీద వీరికి ఉన్నది అనే పేరుతో ఈనాడు తీవ్రవాదులు వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారు. మరి వారి బాధలు కూడ వర్ణనాతీతముగా ఉన్నాయి. నేను ప్రభుత్వాన్ని అడుగుతూ ఉన్నాను. మీరు లిబరలైజు చేసినారు సరే మీ పోలసీ మీట్ మేము కాదనడం లేదు మీకు నమ్మకం ఉంటే మీకు ఆ పోలసీతో మీరు నడుస్తున్న బాటలో సమస్య పరిష్కారం మీకు కనిపిస్తే సంతోషమే. మేము కోరేది కూడ సమస్య పరిష్కారమే. మేము మీ పాలసీకి వ్యతిరేకం కాదు. కాని అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను. ఆ తీవ్రవాద జిల్లాలలో ఎవరైనా చిన్న చిన్న భూ స్వాములు ఎఫెక్టు అయితే వారి భూములకే ఈ రోజు ప్రభుత్వానికి సరెండరు చేస్తే ఈ ప్రభుత్వం తీసుకోడానికి సిద్ధముగా ఉందా? కేవలం అటువైపే పోతూ ఉన్నారా? మరి వాళ్లని కూడ ఆలోచన చేయండి. ఈ ఆలోచన చేసే విధానం ప్రభుత్వం దగ్గర ఏమైనా ఉన్నదా? అటువంటి దానికి ఎవరైనా వస్తే వారికి మీ ప్రభుత్వం ఇచ్చే సమాధనాం ఏమిటి అని చెప్పి మంత్రిగారి సమాధానంతో దీనిని గురించి చెప్పాలి అని చెప్పి - వారు ఏదో వేరే మాట్లాడుతున్నట్టున్నారు అధ్యక్షా, దీని మీద కాన్‌సెంట్రేట్ చేయడంలేదు మీరు ఎన్నోసార్లు మంత్రులను హెచ్చరించినారు డోనేట్ గేన్ డిస్టర్బుడు అని, దురదృష్టము, ఈ రాష్ట్రము యొక్క దురదృష్టము

అధ్యక్షా, సమస్యల పట్ల వారికి ఉన్నటువంటి స్పందన మరి ఇంత స్పష్టంగా, ఇక్కడ శాసనసభలోనే దిక్కు లేకపోతే సమస్యను వారు ఎంతవరకు స్టడీ చేస్తున్నారో ఎంత వరకు అవగాహన చేస్తున్నారో మీకు స్పష్టంగా తెలుస్తుందని చెప్పి మనవి చేస్తున్నాను. తమరు చాలసార్లు హెచ్చరించినారు అధ్యక్షా. మేము ఇక్కడ ఉండి గమనించినాము. మళ్లీ అదే కార్యక్రమం జరుగుతున్నది అధ్యక్షా దురదృష్టకరం. అయితే ఈ సమస్యను రెండు విధాలుగా ఆలోచించి ఈ సమస్యను పరిష్కరించవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వం ఇంకా ముందుకు పోవలసినటువంటి అవసరం కూడ ఉన్నది. శాంతి భద్రతల సమస్య ఉన్నప్పుడు ముఖ్య మంత్రిగారు రాకపోవడం కూడ బాధాకరం అని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: లెజిస్లేచరు ఇన్‌చార్జి మంత్రిగారు ఉన్నారు. ముందుగానే నోటిఫై చేయడం జరిగింది. అది గ్రౌండు కాదు. చంద్రబాబునాయుడుగారూ, అసెంబ్లీ బిజినెస్‌కి చీఫ్ మినిష్టరుగారు వీరిని ఆథరైజు చేసినారు. అది మేము నోటిఫై చేసినాము.

(ఇటరప్షన్సు)

శ్రీ కె. ప్రభాకరరావు:- గతములో సి.ఎం. ఏమి చేశారు?

మిస్టర్ స్పీకర్: వారు ఏ నిమిషంలో అయినా రావచ్చు. ప్రభాకరరావుగారూ నేను ఎవరిని పర్మిట్ చేయలేదు, కూర్చోండి, చంద్రశేఖర్‌గారూ మీ స్పీచ్‌ని కంటిన్యూ చేయండి. చంద్రబాబునాయుడుగారు మూడు నిమిషాలు మీ టైము తీసుకున్నారు.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- ఇక రాజకీయ పరమైన కార్యక్రమం అధ్యక్షా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అధ్యక్షా పార్షియర్ ఏటిట్యూడుతో, నేను ఒక స్పష్టమైన ఆరోపణ చేస్తూ ఉన్నాను. మా పార్టీ వారు చాల మంది విక్టిమ్స్ అయినారు కాబట్టి రాష్ట్రంలో బాధితులు అయినారు కాబట్టి హైదరాబాదు వరకు వారు వచ్చి వందల కిలోమీటర్ల దూరము నుండి తాడిపత్రినుండి 80 మంది సోదరులు, అన్న ములేదు, ఆహారము లేదు, వచ్చి టెంటులు వేసుకుని చివరికి శాసనసభ ముందు ఉండేటటువంటి గతి మాకు పట్టించినారు ఈ ప్రభుత్వము కాబట్టి నేను ఒక ఆరో పణ చేస్తున్నాను. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. క్లారిఫై చేయాలని చెప్పి నేను కోరుతూఉన్నాను. అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, తెలుగుదేశం, సి.పి.ఐ.ఎం., సి.పి.ఐ., బి.జె.పి. ఇంకా ఇతర పార్టీల మీద కాంగ్రెస్ పార్టీ వారు ఏక పక్షంగా దాడులు చేస్తూ పోతూఉన్నారు. ఈ దాడులను ఖండించవలసినటు వంటి బాధ్యత గౌరవనీయులు సమరసింహారెడ్డిగారి మీద ఉన్నదని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఇంకో విధంగా మీ పార్టీ కార్యకర్తలకు మీకు లాభం చేయండి, ఇంకో

విధమైనటువంటి ఏదైనా ఎలివేర్ చేయండి వారికి అవకాశాలు కల్పించండి గాని ఈ దాడులను చేసే విధానం ఏదైతే ఉందో మీరు దానిని ప్రోత్సహించవద్దని చెప్పి నేను కోరుతు ఉన్నాను. ఈనాడు చాలమంది కార్యకర్తలను ఎన్నో విధాలుగా ధ్వంసం చేయడం జరిగింది. హింసకి గురి చేయడం జరిగింది. పోలీసుల చేత పాల్సు కేసులు కూడ పెట్టించడం కూడ జరిగిందని నేను మీకు మనవి చేస్తున్నాను. నాటి సంఘట నల గురించి మేము ఇక్కడ హైలైటు చేసినాము. మీకు కూడ ఎంతో ఔదార్యముతో ఎన్నో సంధర్భాలలో సమయం కేటాయించి ఉన్నారు. సంఘటనలయొక్క పూర్వాప రాలు గాని లోతు పాతులు గాని మేము చర్చించదలచుకోలేదు. ఈనాడు ముఖ్యంగా మా అర్టీ శాసన సభ్యుడు సోదరుడు ఇంద్రారెడ్డిగారి మీద జరుగుతున్నటువంటి రాజ కీయ ఒత్తిడి, ఆయన మీద కేసెస్, దయచేసి తమకు చాల ఉన్నతమైనటువంచి ఒక ఎడ్వోకేటుగా న్యాయవాదిగా మా జిల్లాలో చాలా ప్రముఖన్యాయవాదిగా పని చేసినారు. అది ఎంత ఫన్నీగా ఉందో, మనం అందరము ఎంత బాధ పడేదిగా ఉందో దయచేసి తమరు ఒకసారి గమనించాలి. ఇంద్రారెడ్డిగారు ఎన్నికల సందర్భంలో ప్రజల మధ్యకు పోతూ ఉన్నప్పుడు ఎక్కడైనా ఏదైనా ఒక ప్రోవకేషన్ వచ్చినప్పుడు ఆయన మీద దాడి జరిగేటటువంటి అవకాశము ఉన్నది అనే భావముతో ప్రభుత్వం ఆయనకు ఎస్కార్టు ఇవ్వడం జరిగింది. ఒకచోట స్పష్టంగా ఒక గ్రామములో ఆయన మీద దాడి ప్రత్యేకంగా జరిగినప్పుడు ఆయన ప్రాణాలకు ముప్పుకాబట్టి అప్పుడు ఆ పోలీసువారు తమ డ్యూటీ నిర్వహణ నిమిత్తం తమ విధి నిర్వహణ నిమిత్తం కాల్పులు జరపడం జరిగింది. దురదృష్టవశాత్తు ఆ కాల్పులలో ఒక వ్యక్తి మరణిస్తే ఆ వ్యక్తిని చంపడానికి ఇంద్రారెడ్డిగారు ప్రోవకేట్ చేసినారు అని చెప్పి ఇంద్రారెడ్డిగారి మీద కేసు పెట్టడం ఎందుకు అధ్యక్షా? ఇది ఏ విధంగా న్యాయం అవుతుంది దయచేసి బేసిక్ జస్టిస్ తమరు ఆలోచించాలని చెప్పి నేను కోరుతూ ఉన్నాను. నాకు ఒక గన్‌మాన్‌ని ఇస్తే నన్ను వారు చంపడానికి వస్తే ఆ గన్ మాన్ ఫైరు చేయకుండా ఎట్లా ఉంటాడు. అదర్‌వైజు వై షుట్ ఐ నీడ్ దట్ గన్‌మాన్? ఆ గన్‌మాన్‌ని ఇచ్చినటు వంచి అవసరం ఏమిటి, అందులో అర్థం ఏమిటి? అవసరమైన సందర్భంలో నువ్వు ప్రయోగించమనే కదా ఆ గన్ మాన్‌కి ఆయుధం ఇచ్చింది? అతను ఆయుధం ప్రయోగిస్తే నా మీద కేసు పెడితే అది ఎక్కడి న్యాయం? కేవలం రాజకీయ కక్షతో జరుగుతున్న కేసును, అధ్యక్షా, నేను ఒక విషయం మనవి చేస్తాను. విజయవాడలో బాధ్యతా రహితంగా 2,433 కేసు మీరు విత్‌డ్రా చేసుకున్నారు. రాష్ట్రంలో ఇదే విధంగా ఇంకా 150, 200 వరకు కేసులు విత్‌డ్రా చేసుకున్నారు. అనేకమైనటు వంటి మంత్రుల మీద ఉన్నటువంటి కేసులు మీరు విత్‌డ్రా చేసుకున్నారు. మంత్రులే అంగీకరించినారు. స్వయంగా సమరసింహారెడ్డిగారి మీద కేసును విత్‌డ్రా చేసుకున్నట్టు వారు మొన్న సభలో స్వయంగా సభకు చెప్పడం జరిగింది. మరి ఈ విధంగా చే సినప్పుడు ఇంద్రారెడ్డిగారి మీద ఎందుకు కేసుపెట్టి ఈనాడు ఒత్తిడిచేసి ఎడ్వోకేట్ జనరల్‌ని పెట్టి అసాధారణమైన పరిస్థితులలో చేయడం ఎంతవరకు సబబు అని

అడుగుతున్నాను. ఓంకార్‌పైన హత్యా ప్రయత్నం జరగడం. మరి కోడెల శివప్రసా ద్‌గారి మీద జరుగుతున్నటువంటి వత్తిడి వారిని హత్య చేయడానికి ఎప్పటికప్పుడు జరుగుతున్న కుట్ర ఇవి అన్నిటిని కూడ మేము ఖండిస్తూ ఉన్నాము. ప్రభుత్వము సరి అయినటువంటి విధానంలో వ్యవహారం చేయాలని మేము కోరుతూ ఉన్నాము. తాడిపత్రిలో, ముఖ్యమైనటువంటి, బాధాకరమైనటువంటి విషయం. ముఖ్యమంత్రిగారు స్వయంగా ఈ సభకు ఒక ఎస్యూరెన్సు ఇచ్చినారు. వారు ఆనాడు [illegible] చాల సిన్సియర్‌గా రెస్పాండ్ అయి అప్పటికప్పుడు కలెక్టరు తోను ఎస్.పి.తోను రిపోర్టు తెప్పించి సభలో మీకు చెప్పినారు అధ్యక్షా అందుకు వారికి ధన్యవాదాలు కూడ మేము ఆ రోజు తెల్పడం జరిగింది అధ్యక్షా కాని దురదృష్టం [illegible] మీకు [illegible] చేస్తున్నాను. మరి ఆనాడు ముఖ్యమంత్రిగారు శాసనసభకు చెప్పిన [illegible] టేబులు వారీగా ఉన్నాయి. కావాలి అంటే తమకు పంపించమంటే [illegible] ఈ రోజు ఎన్నో ఫాల్సు కేసులు పెట్టడం జరిగింది. సంఘటనలు [illegible] తీసుకోవడం లేదు. నాగిరెడ్డి ఇంటి ముందర అతని రక్షణ కోసం [illegible] కార్యకర్త ఉంటే అతనిని తీసుకుని వెళ్లి పోలీసు లాకప్‌లో పెట్టడం [illegible] ఏ విధంగా ఇది న్యాయం అని చెప్పి ముఖ్యమంత్రిగారు స్వయంగా [illegible] ఇంకా ఇటువంటి హింస దౌర్జన్యము కొనసాగితే మరి మేము ఎవరిని [illegible] ఈ ప్రభుత్వంలో మరి ఏమి విశ్వాసం చేయాలి మరి ఏ విధంగా ముందుకు పోవాలి. ఎంత ఘోరమైన విషయము తమరు ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

<u>సా. 4-40</u> | ఇంకో ముఖ్య విషయం కూడా చెప్పదలచుకున్నాను. క్రైమ్ రేటు పెరగడం గాని, తగ్గడం గాని ప్రభుత్వ వైఖరి మీద ఆధారపడి వుంటుందని మనవి చేస్తున్నాను. కరీంనగర్ జిల్లాలోని ఎల్లారెడ్డి పేటలో పోలీసులు అమాయకులైన గిరిజన యువతులను రేప్ చేయడం జరిగింది. దాని మీద శాసనసభలో లేవనెత్తినా, గొడవ జరిగినా, పత్రికలు ప్రచురించినప్పటికీ ఈ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వల్లనే పది రోజులు తిరగకుండానే వేములవాడలో సబ్ యిన్‌స్పెక్టర్ మరో మాన భంగం కేసుకు పాల్పడడం జరిగింది. ఏదైనా ఒక సంఘటన జరిగినప్పుడు దాని ఎడల మీ ప్రభుత్వ వైఖరి కఠినంగా వుండాలి. ఇటువంటివి సహించము అనే విధంగా మీ విధానం కనబడితే ప్రజలు భయపడతారు. ఇటువంటి విషయాల్లో ప్రభుత్వానికి సహాయపడతారు.

(బెల్)

అధ్యక్షా, త్వరగానే ముగిస్తాను. కేవలం రాజకీయ కారణాలతో పార్షియాలిటీతో వ్యవహ రిస్తే, అది రాష్ట్ర వినాశనానికే దారి తీస్తుందని మనవి చేస్తున్నాను. నేను ఒక విషయం మనవి చేస్తునాను. శాసనసభను గౌరవనీయులైన యిద్దరు మంత్రులు శ్రీ సమరసింహా రెడ్డి గారు,

శ్రీ రోశయ్యగారు, వీరిద్దరూ బ్లాటెండ్‌గా మిస్‌లీడ్ చేయడం జరిగింది. ఆ విషయంలో ప్రివిలేజ్ మోషన్ కూడా యిచ్చాము. సమరసింహారెడ్డిగారు, ఇందాకా విద్యాసాగరరావు గారు చెప్పినట్లు బెస్ట్ అడ్వకేట్ వారి వకాలత్ గురించి మాకు ఎటువంటి అనుమానమూ లేదు. మాకు కలిగిన అనుమానాన్ని నివృత్తి చేయవలసిన బాధ్యత సమరసింహారెడ్డిగారి మీద వున్నదని మనవి చస్తున్నాను 'ఘట్' పోలీసు స్టేషన్‌లో ఎన్నికల సందర్భంగా వారి మీద నమోదు చేయబడిన సెక్షన్.

మిస్టర్ స్పీకర్: మొన్న చెప్పారు కదా.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:- దయచేసి వినండి. నేను మినిష్టర్ గారి నుండి క్లారిఫికేషన్ కోరుతున్నాను.

Mr. Speaker: Last time also you mentioned it. What is the good of repeating it. The Minister will explain.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, నేను ఒక అంశం చెబుతారు. It is in the best interest of so he Minister and the Government, sir. సమరసింహారెడ్డి గారి మీద సెక్షన్ 171, 307, 427 క్రింద కేసు పెట్టడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: ఆల్‌రెడీ మీరు మెన్షన్ చేయడం జరిగింది.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:- అధ్యక్షా, దయచేసి వినండి. మొన్న వారు చెప్పింది ఏమంటే నేను మినిష్టర్ కాకముమునే నా మీద కేసు విత్‌డ్రా చేయడం జరిగింది. అవి మంత్రిగారు స్పష్టంగా యిదే సభలో చెప్పారు. దాన్ని రోశయ్య గారు సమర్థిస్తూ మాట్లాడారు. కానీ ఈవాడు జరుగుతున్న విషయం ఏమిటంటే 11-4-90 నాడు ఘట్ పోలీస్ స్టేషన్ సబ్ యిన్‌స్పెక్టర్ మునిసిఫ్ మెజిస్ట్రేట్‌కు . . .

Mr. Speaker: You pass on to me. The Minister will explain.

Sri K. Chandrasekhar Rao:- I am not saying anyting unparlimentary. It is in the interest of the Government. Let him clarifty. రాష్ట్ర ప్రభుత్వంలో, హోం పోర్ట్‌పోలియోకు సమాధానం చెప్పే మంత్రిగారికి సంబంధించిన కేసులో, శాసనసభ్యులుగా మాకు స్పష్టత లేకపోతే రాష్ట్రానికి ఏమి సమాధానం చెబుతారు?

Mr. Speaker: Please do not repeat. Already 15-20 minutes are over. Please complete.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:- అధ్యక్షా, ఒక నిముషం అవకాశం యివ్వండి. మేము స్పష్టంగా చెబుతున్నాము. 11-4-90 నాడు ఘట్ పోలీస్‌స్టేషన్ సబ్ యిన్‌స్పెక్టర్ అక్కడి మునిసిఫ్ మెజిస్ట్రేట్‌కు వ్రాయడం జరిగింది. సాక్ష్యాధారాలు లేనందున కేసును విత్‌డ్రా చేస్తున్నాము. అని. మీకు విత్‌డ్రా చేసే అధికారం లేదంటూ 17-4-90 నాడు మునిసిఫ్ మెజిస్ట్రేట్ తిరిగి పంపడం జరిగింది అధ్యక్షా ఇప్పటివరకు కేసు విత్‌డ్రా కాలేదు. ఈరోజు వరకు అది సబ్ యిన్‌స్పెక్టర్‌కు, మునిసిఫ్ మెజిస్ట్రేట్‌కు మధ్య పెండింగ్‌తో వుంది. శాసనసభను మంత్రులిద్దరూ తప్పు దారి పట్టించారు కనుక ఈనాడు యిందుకు సమరసింహారెడ్డి గారు నైతిక బాధ్యత వహించి, వారు తమ మంత్రి పదవికి రాజీనామా చేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. speaker: It is not the way to presetn things. There must be some decency.

శ్రీ పి. వెంకట్రావు (నూజీవీడు):- అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ విషయంలో, ఎక్కడో అధికారులు తప్పుచేశారు అనో ....

మిస్టర్ స్పీకర్: దయచేసి, 15, 20 నిముషాల్లో ముగించండి.

శ్రీ పి. వెంకట్రావు:- కనీసం 30 నిముషాలు యివ్వండి. అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ విషయంతో ఈ రాష్ట్రంలో వున్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం మారిన దృష్ట్యా, ఆ డిపార్ట్‌మెంట్‌ను కొంత ఎన్‌లైటెన్ చేయడానికి గాని క్రొత్త దృక్పథం అందించడానికి గాని పనికి వస్తే మంచిదని చెబుతున్నాను. ఎవరినో విమర్శ చేయాలని, వారిలో తప్పులు వెతకాలనీ చేసే ప్రయత్నం మటుకు కాదు. లా అండ్ ఆర్డర్ విషయంలో మన ఆంధ్రప్రదేశ్ పుట్టుపూర్వోత్తరాలను దృష్టిలో పెట్టుకుంటే, డిపార్ట్‌మెంట్‌కు ఈ రాష్ట్రం ఎడల ఖచ్చితమైన దృక్పథం వుండవలసిన అవసరం వుంది. ఆ దృక్పథం వుందో, లేదో నేనైతే చెప్పలేను కాని, కొన్ని చోట్ల లేనట్లు, కొన్ని చోట్ల వున్నట్లు ప్రవర్తించడం జరుగుతోంది. ముఖ్యంగా గత ఏడు సంవత్సరాల కాలంలో భిన్నమైన పరిస్థితుల్లో, పెట్టుబడిదారీ ప్రభుత్వం క్రింద వెస్టెడియింటరెస్టై వున్న ప్రభుత్వం క్రింద పని చేయడం వల్ల తిరిగి యిప్పుడు కొంత న్యూ థింకింగ్ రావలసిన అవసరం ఈ డిపార్ట్‌మెంటుకు వుందని మనవి చేస్తునాను. ఈ రాష్ట్రం మొట్టమొదటి నుండీ జాగిర్దార్లు, పెద్ద పెద్ద ప్రభువులు పరిపాలించిన రాష్ట్రం కాబట్టి కొన్ని ప్రాంతాల్లో ఒక రకమైన లా అండ్ ఆర్డర్, మరి కొన్ని చోట్ల యింకొక రకమైన లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వుంది. ముఖ్యంగా రాయలసీమ, ఆ ప్రాంతాలను చూసినట్లయితే అక్కడి ఫాక్షన్ పాలిటిక్స్. గ్రూప్స్ వుండడం వల్ల లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం ఎప్పుడూ కూడా కొన్ని గ్రూపు్స చుట్టూ తిరుగుతూ వున్న పరిస్థితి వుంది. ఈ రకమైన తగాదాలను ఈ రోజు వరకూ ఎందుకు అరికట్టలేక పోతున్నారు?

పెద్ద పెద్ద తగాదాలు వచ్చినప్పుడు అక్కడ లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయకుండా పోలీసులు ఎందుకు వుంటున్నారు అనేది ఆలోచించినప్పుడు, అందుకు కారణం కనబడదు. ఒక ప్రక్క మన పోలీస్ డిపార్ట్‌మెంట్ అన్ని హంగులతో వున్నప్పటికీ, అక్కడ గ్రామాల్లో అన్‌లైసెన్స్ వెపన్స్ వుండడం. వారిలో వారు కొట్టుకొని చనిపోయిన తరువాత, అక్కడున్నటువంటి ఫాక్షనల్ పొలిటిక్స్ మూలంగా వారు చనిపోయారు అని అనుకోవడం జరుగుతోంది. ఈ రాష్ట్రంలో, అటుఎంటి సందర్భాలలో ఖచ్చితమైన దృక్పధం అవలంబించవలసిన అవసరం వుంది. లేకపోతే, బస్సు ఎక్కుతూ వుంటే ఎవరు చంపుతారో, లేదా ఇంట్లో వున్నప్పటికీ ఎవరు బయటకు పిలిచి పొడిచి చంపుతారో తెలియనటుఎంటి పరిస్థితి రాయలసీమలో వుంది. అటువంటి వాటిని తీవ్ర దృక్పధంతో చూడాలి. మినిష్టర్‌గారు ఒకమాట చెప్పారు. కానీ అప్పుడు అనవలసింది కాదు. అసెంబ్లీలో వున్న ప్రొవోకేషన్ వల్ల ఆ మాట చెప్పారు. ఇల్లీగల్ వెపన్స్ ఏవయితే వున్నాయో - కత్తి, తుపాకి మొదలైనవి - వాటిని అన్నింటిని స్వాధీనం చేసుకోవడానికి మేము డ్రైవ్ పెడుతున్నాము. అని మంత్రిగారు అన్నారు. ఆ మాట వారు ముందుగా అనడం వల్ల అటుఎంటి వెపన్స్ కలిగిన వారు జాగ్రత్తపడడానికి అవకాశం వుంది. డ్రైవ్ కానివ్వండి మరొకరకంగా కానివ్వండి, సంఘానికి కొంత రక్షణ కావాలి అనుకున్నప్పుడు ఇటువంటి చర్యలు తప్పనిసరి అవుతాయి. పిరికి వారు తగాదాలకురారు. తగాదాలలోని వచ్చేది బలవంతులే. అది శారీరక బలం కావచ్చు, సాంఘిక బలం కావచ్చు, రాజకీయ బలం కావచ్చు, ఆర్థిక బలం కావచ్చు, అధ్యక్షా, మీకు మనవి చేస్తున్నాను. కొన్ని ప్రాంతాలలో అగ్రకులాల వారు, బలహీనులను వేధించే పరిస్థితి కనబడుతూ వుంది. తరతరాలుగా వున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, అక్కడ వున్నటువంటి యస్.పి.గారు కానివ్వండి. కలెక్టర్ గారు కానివ్వండి. మీకు వున్నటువంటి ఇంటలిజెన్సు ఏజన్సీ ద్వారా రెండు మూడు రోజులు ముందుగానే అక్కడి పరిస్థితులను పసిగట్టి, అక్కడ వున్నటువంటి గ్రామీణులను, పెద్దలను, వర్గాలవారికి పిలిపించుకొని మాట్లాడి వారి మధ్యగల కార్పణ్యాలు సమసిపోయేందుకు కృషి చేయవలసి వుంటుంది.

అక్కడ ఒకరిని ఒకరు పొడుచుకొని పడిపోవడమే, గృహ దహనాలో జరిగిన తరువాత, యస్.పి. గారు కానివ్వండి. జిల్లా కలెక్టరు గాని కానివ్వండి వెళ్లడం అనేది ఈ డిపార్ట్‌మెంట్‌కు సరి అయిన పద్ధతి కాదు, ఒకసారి సంఘటన జరిగిన తరువాత డిపార్ట్ మెంట్ వెళ్లవలసిని అవసరం లేదు. ఆ తరువాత మీరు వెళ్లి చూస్తే ఏమి వుంది? ఇరు వర్గాలవారిని వేరువేరుగా పెట్టి కాపలా వేస్తారు. అందువల్ల పోలీసు డిపార్ట్‌మెంట్‌కు, ప్రభుత్వాన్నికి కూడా ప్రయోజనం లేదు. జిల్లాలో వున్న ప్రతి డివిజన్‌లోనూ యస్.పి.లు, డి.ఎస్.పి.లు., ఆర్.డి.ఓ.లు, కలెక్టర్, ఈ విధంగా యింత మిషనరీ వున్నప్పుడు కనీసం కొన్ని గంటల ముందు లేదా కొన్ని రోజుల ముందు అయినా గ్రామంలో వున్నటువంటి పరిస్థితిని పసిగట్టవలసి వుంటుంది.

గ్రామంలోని అగ్రకులాల వారు కానివ్వండి, బలవంతులు కానివ్వండి, హరిజనులకు, బలహీన వర్గాలవారికి ప్రమాదం తెచ్చి పెడతారు అనే వ్యూహ ముందుగా వచ్చినప్పుడు - హరిజనులది కొన్ని సమయాల్లో తప్పు వుండవచ్చు. అగ్రవర్గాల వారి తప్పు కొన్ని సమయాల్లో వుండవచ్చు - ఇరు వర్గాల మధ్య వున్న టెన్షన్‌ను తగ్గించడం కోసం ఒకటి, రెండు రోజుల ముందు డిపార్ట్ మెంట్ ఎలర్ట్‌గా పని చేయవలసిన అవసరం వుంది. అందుకొరకు రికార్డు మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం వుంది. కానీ అటువంటివి చేయకుండా, వాళ్లు కలబడి, గుడిసెలు తగులబెట్టుకోవడం. ఒకరు మరొకరిని చంపుకోవడం జరిగిన తరువాత వెళ్ళే పరిస్థితి డిపార్ట్‌మెంట్‌కు గౌరవకరం కాదని చెబుతున్నాను. డిపార్ట్‌మెంట్ ఒక విషయం అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఎంతసేపటికీ, ఎవరో బలవంతులు పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేసి చెప్పగానో, లేకపోతే కంప్లయింట్ యివ్వగానే, ఆయొక్క గ్రామానికి వెళ్లి పేద వారిని స్టేషనుకు లాక్కువెళ్లి వారిని నిష్ప్రయోజనంగా అక్కడ వుంచి బాధించడం జరుగుతోంది. ఈ డిపార్ట్‌మెంట్‌కు కొన్ని గైడ్ లైన్స్ వుండవలసిన అవసరం ఉంది. బలవంతులు కంప్లైయిట్ పెడితే అతడు నిజంగా అల్లరిచేశాడా లేదా, దొంగతనంచేశాడా లేదా యని ముందు మీరు ఇన్‌వెస్టిగేషన్ చేయాలి. ఆ గ్రామంలో అతడు నిజంగా చేశాడా, లేదా, కావాలని కేసు పెట్టాలనే ఉద్దేశ్యంలో బంధించడానికి, కక్షలు తీర్చుకొనడానికి పెట్టారా? రాజకీయంగా పెడుతున్నారా? లేకపోతే, పూర్వం నుంచి మా శక్తిని కాదు అంటున్నాడు కదాయని కేసు పెడుతున్నారా? అన్నీ చూసుకుని, వెరిఫై చేసుకున్న తరువాత అతన్ని పోలీసు స్టేషన్‌కు తీసుకురావాలి. కాని, మీగతా ఇన్‌వెస్టిగేషన్ లేకుండా, బలవంతంగా ఆ గ్రామంలో 10 మందిని బంధించడం, యీ రాష్ట్రంలో ప్రజలను కాపాడవలసిన యీ ప్రభుత్వం పేద ప్రజలను మనం ఇబ్బంది పెట్టినవారము అవుతాము. 6, 3 నెలల సంగతి చెప్పడం లేదు. గత 7 సంవత్సరాల నుంచి మనవి చేస్తున్నాను. దీని విషయంలో ఎస్.పి.గారికి ఖచ్చితమైన గైడ్‌లైన్స్ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఎవరు అయినా పేదవారిని సాధించడానికి మాకు ఉన్న బలాన్ని ఉపయోగించుకుని, రాజకీయాన్ని ఆర్థిక పరిస్థితులను ఉపయోగించుకుని, కక్ష సాధించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇది ఎవరూ కాదనలేని నగ్నసత్యం. మాకు ఉన్న బలాన్ని, ప్రతి హంగుల్ని కూడా ఉపయోగించుకోవడానికి ప్రయత్నం చేస్తాము. ఈ రోజు సంఘంలో పెద్దవారి యొక్క ఇంటరెస్టు కాపాడడానికి వారిని స్టేషన్‌కు తీసుకురావడం జరుగుతుంది. అది ఎప్పటినుంచో జరుగుతుంది. విచారణ కావలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. రెండవది - లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ పెరగడానికి కారణం ఏమిటంటే - పట్టణంలో అయితే బాగా క్విక్‌లీ పాపులేటెడ్ అయినందువల్ల కంట్రోలులేకుండా స్లమ్స్ వచ్చినందువల్ల ఎక్కడ కూడా సరైన పద్ధతిలో గృహనిర్మాణలు జరుగనందువల్ల యీ ట్రబుల్ కూడా ఏర్పడుచున్నది. దీన్ని ఆ డిపార్టుమెంటులో మాట్లాడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, అసలు విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే, యీ రాష్ట్రంలో రేషియే సరైంది లేదు.

ఒక ఎస్.ఐ.గారికి ఎంత మంది కానిస్టేబుల్స్ ఉండాలి? ఇది మీ మాన్యుయల్‌లో ఎంత ఉందో నాకు తెలియదు కాని క్రింద చూస్తే - ఇవాళ మనకు డి.జి.పి. గాని, ఐ.జి.పి.లు, డి.ఐ.జీ.లు ఎస్.పి.లు. డి.ఎస్.పి.లు, సి.ఐ.లు ఎక్కువ మంది ఆఫీసర్స్ ఉన్నట్లు ఉన్నది. ముఖ్యమంత్రిగారు 7 వేల మంది కానిస్టేబుల్స్ తీసుకుంటా మని చెప్పడం జరిగింది. ఖచ్చితమైన రేషియే మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం ఉన్నది. ఈ రేషియే మెయిన్‌టెయిన్ చేయకపోతే సి.ఐ. తన ఆఫీసులో కూర్చుని ఒక తాఖీదు ఇస్తే, ఒక మర్డర్ అయిన తరువాత కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుల్ వెళతారు. తరువాత సి.ఐ., ఎస్.ఐ., డి.ఎస్.పి. వెళ్లడం జరుగుతుంది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

అధ్యక్షా, అసలు మర్డర్ జరిగిన తరువాత ముందుగా కానిస్టేబుల్ వెళ్లాలా, డి.ఎస్.పి. ఎస్.పి.గారు వెళ్లాలా ఇది తేలాలి. ఒక గ్రామంలో ఫ్యాక్షన్ వల్లనో, పొలిటికల్‌గానో, ఎకనమిక్ బ్యాక్‌వార్డు నెస్ వల్లనో ఒక మర్డర్ జరిగింది అనుకుంటే అప్పుడు రెండురోజుల తరువాత ఎస్.పి. వెళ్లవలసిన అవసరం ఏమిటి? జిల్లాలో ఉన్న ఎస్.పి. వన్ అవర్‌లో ఏ ప్రాంతాన్ని అయినా చేరవచ్చు. బందరులో ఉండి, తిరువూరుకు రావడానికి హార్డ్‌లీ టు అవర్స్ పడుతుంది. లేనిచో ఎస్.పి. అవసరం. కానిస్టేబుల్ వెళతాడు, హెడ్‌కానిస్టేబుల్ వెళతాడు, ఎస్.ఐ. వెళతాడు. ఎస్.పి. పనికి రాడా? నేను యీ మాట అంటున్నానని ఎవరికి బాధ కలుగనక్కరలేదు. అర్హత సంపాదించాలి. ముందు వెళ్లిన తరువాత కావలసిన హంగులన్నీ వైర్‌లెస్ ద్వారా తెప్పించుకుని విచారణ చేయాలి. ముందు కానిస్టేబుల్‌వెళ్లి శవం దగ్గర కాపలా కాస్తే, అది అయిపోయిన తరువాత వారిని వీరిని విచారణ చేసే పరిస్థితి లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయటానికి సాధ్యపడదని మనవి చేస్తున్నాను. అందుకు మీరు ఖచ్చితంగా గైడ్‌లైన్సు జిల్లా యంత్రాగానికి ఇవ్వవలసిన అవసరం ఉంది. దీనిలో ఒక విషయం మనవి చేస్తున్నాను. చిన్నప్పుడు ఎస్.ఐ. కానిస్టేబుల్, ఎస్.పి. అంటే మనందరికి ఒక దృక్పథం ఉండేది. జీవితంలో అటువంటి ఉద్యోగంలో చేరాలని అనుకున్నాము కాని అది కుదరలేదు. చాలా స్లిమ్‌గా, ట్రిమ్‌గా, చూడడానిక అందంగా ఎలర్టుగా ఉండేవారు. ఇప్పుడు కనీసం వంగలేరు - ఈ మాట అంటున్నానని ఎవవరికి కోపం అక్కరలేదు. పోలీసు యంత్రాంగాన్ని కాపాడవలసిన ఎస్.పి. మామూలుగా మీరు మీ డిపార్టుమెంటులో ఏరుకుంటే మాకు అభ్యంతరం లేదు. స్లిమ్‌గా, ట్రిమ్‌గా, అవసర మైతే ఎక్కడైనా దూకడానిక పనికి రావాలి. 10 గజాలు నడవగానే చాలు అనేస్తే - అటువంటి ఎస్.పి. మనకు ఇస్తే - ఏ జిల్లాలోనాని, ఫీక్షన్‌లోకి వెళ్లలేనటువంటి ఎస్.పి.ని ఫీల్డులో పెడితే మాకు ఏమి ఉపయోగం? ఇప్పుడు వచ్చే పరిస్థితులకు, కాలానుగుణంగా మనవి చేస్తున్నాను. 50 ఏళ్లు దాటిన తరువాత మామూలుగా హెల్తు ప్రాబ్లమ్ ఉంటుంది. కాని సర్వీసు 10 ఏళ్లు కూడా చేయకుండా, పోలీసు డిపార్టుమెంటును మర్చిపోయి ఇంకోరకంగా చేస్తుంటే ఇది క్షేమకరమైన మాటకాదు. హౌసులో యీ మాట చెప్తుతున్నందుకు బాధ కలుగనక్కరలేదు. ఐ ఫీల్ సారీ

ఫర్ ఇట్ - వారు ఎవరు అయినా, మిగతా డి.ఐ.జి. ర్యాంకు వారు ఏక్షన్‌లో ఉండేవారు ట్రిమ్‌గా, స్లిమ్‌గా, ఉండవలసిన అవసరం ఉన్నది. ఏక్షన్‌లో ఉండేవారు దేనికైనా ప్రిపేర్ కావలసిన అవసరం ఉన్నది. కాని, వారు ఇల్‌హెల్తుతో ఉన్నప్పుడు, వారిని ఎడ్మినిస్ట్రేషన్‌లో ఎక్కడైనా పెట్టండి? ఈ రకమైన పరిస్థితులు ఈ రాష్ట్రానికి క్షేమంకాదు, మీ డిపార్టుమెంటుకు క్షేమం కాదు. అసలు మీ డిపార్టుమెంటుకు విలువలేదు.

మొన్న 'పోలీసు భార్య' సినిమా వచ్చింది. సెన్సార్ బోర్డులో అడిగాము. జడ్జిగారి మీద కామెంట్స్ పాసు చేయడం, స్పీకర్‌గారి మీద పాసుచేయడం, మంత్రుల మీద పాసు చేయడం, డి.జి.పి. మీద కామెంట్స్ చేస్తే ఈ పద్ధతి మంచిది కాదని చెప్పిన దరిమిలా ఒక సినిమా వచ్చింది. ఈ రకంగా, పోలీసులు అంటే గౌరవం పోతున్నది. ఈ రకమైన సినిమా వచ్చిన తరువాత సంఘంలో మామూలుగా ఇంప్రెషన్ తగ్గుతుంది, అంటే మామీద ఉన్నదని కాదు, మామీద కూడా తగ్గుతున్నదని కూడా తెలుసు. ఈ డిపార్టుమెంటు కాంగ్రెసు వారి చేతిలో ఉండేది, తెలుగుదేశం వారి చేతిలో ఉండేది, మరొకపార్టీ చేతిలో ఉండేది. రాజ్యాంగ బద్ధంగా, దానికి కట్టుబడి ఉండి, సంక్షేమరాజ్యాన్ని కాపాడడానికి సరిగా ఉండకపోతే మాత్రం ఇబ్బంది పాలు అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఇవాళ జీతాలు కూడా తక్కువగా లేవు. సుమారు ఎల్.డి.సి.కి కానిస్టేబుల్స్ కు కూడా అంతే జీతం వచ్చే పరిస్థిత ఉన్నది. జీతాల గురించి ఇవాళ గొణుక్కోవలసిన అవసరంలేదు. ముందు ఉన్న పరిస్థితులకన్నా మెరుగని మనవి చేస్తున్నాము. ఐ.పి.ఎస్. ఆఫీసర్స్ వస్తున్నారు. నిజంగా, చాలా సంతోషంగా ఉన్నది. కాని ట్రెడిషనల్‌గా పోస్టులు వచ్చి మామూలుగా ప్రమోషన్స్ వచ్చిన వారు ప్రాణాలు తీస్తున్నారు. దీన్నిమీరు కంట్రోలు చేసుకోలేకపోతే చాలా ఇబ్బందులు పాలు అవుతారు. ఏ గవర్నమెంటువచ్చినా, ఏదో తండా దగ్గర ఏదో జరిగింది. ఎక్కడో కానిస్టేబుల్ ఎవరినో కొడితే అక్కడ సెల్‌లో చనిపోతే, ఎక్కడో రేప్ చేస్తే వీటి అన్నిటికి బాధ్యత వహించడం కష్టతరమైనది. డిపార్టుమెంటు బాధ్యతవహించవలసింది కాని రాష్ట్ర ప్రభుత్వం కాదు. క్రింద పని చేసేటటువంటి వారు ఒక అంగం, మీరు సరిగ్గా చేయవలసిన అవసరం ఉన్నది. చేయకపోతే మీ డిపార్టుమెంటుకు విలువ ఉండదని మనవి చేస్తున్నాము. ఈ డిపార్టుమెంటుకు విలువ, మీకు వచ్చే క్రెడిట్ కాబట్టి, మీ డిపార్టుమెంటును హోల్డు చేసే డి.జి.పి., ఐ.జి.పి., ఎస్.పి., వారికి ప్రతిష్ట రావాలి. గొప్పగా చేశాము - అద్వెస్టీగా చేశాను. నా సర్వీసు ఎంతో హుందాగా చేసాను, సమాజానికి ఎంతో చేయగలిగాను అనే దృక్పథంతో ఉండాలి తప్ప ఫలానా వ్యక్తి గురించి చెప్పడానికి నేను సిద్ధంగా లేను అని మనవి చెస్తున్నాను. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయాలంటే పెరుగుతున్న సమాజంలో లేటెస్టు టెక్నాలజీ ఎంతో అవసరం.

సా. 5-00 | ఎక్కడయిన గుంపును చెల్లాచెదరు చేయడానికేగాను ఉపయోగించే సాధనం, మనకు తెలిసినంతవరకు మౌంటెడ్ పోలీసు, వాటర్‌కెనాన్ పోలీస్, టియర్

గ్యాస్ ఈ రెండూ తప్ప గుంపును చెదరగొట్టడానికి వేరే విధానం మనకు తెలియదు. ఇతర దేశాలలో లేటెస్ట్ టెక్నాలజీ వచ్చింది. వాటర్‌తో కొట్టే పరిస్థితి, గ్యాస్‌తో, ఫోమ్‌తో కొట్టి చెల్లాచెదరు చేసే పరిస్థితి యితర దేశాల్లో వుంది. ఈ విధానాలన్నింటిని మీరు తెలుసుకొని, గుంపులను యిబ్బంది పెట్టకుండా చెల్లాచెదరు చేసేందుకు గాను లేటెస్ట్ టెక్నాలజీ ఉపయోగించవలసిన పరిస్థితి వుంది. లేటెస్ట్ టెక్నాలజీ ప్రకారం కంప్యూటర్స్‌ను వాడుకోండి. ఎక్కడయితే క్రైమ్‌కు అలవాటు పడిన వారు వున్నారో, వారి ఫోటోస్. బయోడాటా, మీరు ప్రతి స్టేషన్‌లో పెట్టడానికి కంప్యూటరైజేషన్ వల్ల వీలు కలుగుతుంది. ఇప్పుడు వున్నటువంటి విధానంలో వైర్‌లెస్ సెట్ పెట్టుకొని మాట్లాడుతూ వుంటే స్టేషనుకు కనీసం అరమైలు దూరం వరకూ వినబడే పరిస్థితి ఉంది. మీరు ఒక నెట్ వర్క్ తయారు చేసుకోండి. హైదరాబాదులో ఒక తప్పుడు మనిషి ఒక తప్పుడు పని చేసిపారిపోతే, ఆ మెసేజ్‌ను మీరు ఏ కడపకో, చిత్తూరుకో పాస్ ఆన్ చేయాలంటే, కంప్యూటరైజేషన్‌కు సంబంధించినటువంటి నెట్‌వర్క్, తయారైతే తప్ప సమర్థవంతంగా క్రైమ్‌ను ఆపడానికి సాధ్యం కాదు. బస్సులలో, రైళ్లలో, రోడ్లమీద కూడా విచ్చలవిడిగా క్రైమ్ జరుగుతోంది. మీకు సరి అయిన నెట్‌వర్క్ లేదనే విషయం మనవి చేస్తున్నాను. వెడుతూ వున్న బస్సును ఆపి రూ. 3, 4 లక్షలు దోచుకుంటే, ఆ స్పాట్‌కు అటూ, ఇటూ దగ్గరలో పోలీస్ స్టేషన్స్ వున్నప్పటికీ మధ్యలో పట్టుకునే వారు లేరు. కారణం మీకు సరియగు నెట్‌వర్క్ లేకపోవడమే. మెసేజ్ వెళ్లగానే, వెంటనే నాలుగు రోడ్లుకాని, పట్టుకునే పరిస్థితి లేకుండా వుంది. వైర్‌లెస్ సెట్స్ కాకుండా కంప్యూటరైజేషన్ నెట్‌వర్క్ పెట్టుకుంటే తప్ప నేరాలను త్వరితగతిన అరికట్టడం సాధ్యం కాదు. అందువల్ల ఏ 50 కోట్ల రూపాయలో. వంద కోట్ల రూపాయలో ఖర్చు కాదు. పూర్వం, ఇప్పుడు కంప్యూటర్ల ధరల్లో బాగా తేడా వచ్చింది. కంప్యూటర్స్ యొక్క టెక్నాలజీని నేరస్థుల డిటెక్షన్ కొరకు ఉపయోగించవలసిన అవసరం వుంది. పూర్వం ఎక్కడ యినా ఒకసారి మర్డర్ జరుగుతే, 4 మర్డర్స్ జరిగినప్పుడు 3 మర్డర్స్ విషయంలో అయినా శిక్ష పడేది. ఇప్పుడు లోపం ఎక్కడ వచ్చిందో నాకు తెలియదు గాని, ఇప్పుడు మీరు కేసులు పెడుతున్నారు. కాని వారు సరదాగా బజార్లో తిరుగుతున్నారు. రెండు మర్డర్లు చేసిన వాడు నేడు సమాజంలో పెద్ద హీరో. 5 మర్డర్లు చేస్తే ఇంకా పెద్ద హీరో. మొత్తం సమాజాన్నే వారు కంట్రోల్ చేస్తారు. మన సమాజం ఈ పరిస్థితిలోకి ఎందుకు వెడుతోందంటే, అందుకు మీ డిటెక్షన్ విధానంలోని లోపమే కారణం. మీ డిటెక్షన్ విభాగంలో మీ హై ఆఫీసర్స్ పాలుపంచుకోవడం లేదు. ఒక్క ఎగ్జాంపుల్ చూడండి. ఫలానా యస్.పి. కేస్ డిటెక్ట్ చేసి, ఫలానావారు హత్యకు కారకులని తేల్చిన సంఘటన వుంటే చూపండి. ఒక్క కేసు కూడా మా జిల్లాలో అటువంటిది లేదు. ఎవరు చెప్పాలంటే, ఒక కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుల్ చెప్పాలి. ఇటువంటి డిటెక్షన్ విధానంలో మర్డర్ చేసిన వారు బయటపడే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను. క్రైమ్స్ బయటపడే పరిస్థితి లేదు. ఈనాటికైనా మీరు

డిపార్ట్‌మెంట్ మొత్తాన్ని ప్రక్షాళన చేసుకోవలసిన అవసరం వుంది. సమాజం ఏ విధంగా మారుతూ వుందో గమనించి మీరు ఆ మార్పును దృష్టిలో పెట్టుకోవాలి. నేటి సినిమాల మూలంగా కూడా క్రైమ్ ఏ విధంగా చేయాలనేది తెలిసే పరిస్థితి ఏర్పడుతూ వుంది. క్రైమ్ డిటెక్షన్ విషయంలో చాలామంది యితర దేశాలకు వెళ్లి ట్రైనింగ్ చేసిన పెద్దలు వున్నారు. ట్రైనింగ్ నేర్చుకొని వచ్చిన తరువాత వారు, ఈ డిపార్ట్‌మెంట్‌లో వుంటున్నారో, వేరే డిపార్టుమెంట్‌కు వెడుతున్నారో తెలియదు. మనకు ఒక అనవాయితీ వుంది. ఒక ఆఫీసర్ విదేశాలకు వెళ్లి రెండు సంవత్సరాలో, 5 సంవత్సరాల్లో ట్రైనింగ్ పొంది, తిరిగి దేశానికి వస్తే, అదే డిపార్ట్‌మెట్‌లో మనం వుండము. ఇంకో డిపార్ట్‌మెంట్‌కు పంపి, అతను పొందిన ట్రైనింగ్‌ను వేస్ట్ చేస్తాము. ఏ పర్పస్‌కోసం ఒకరికి ట్రైనింగ్ యిప్పిస్తున్నామో, ఆ పర్పస్‌ను వేస్ట్ చేస్తాము. ఆ పర్పస్‌ను దృష్టిలో ఉంచుకొని, వాళ్ల వల్ల డిపార్టుమెంట్ లాభం పొందే పరిస్థితి కలిగించవలసిందిగా మీకు మనవి చేస్తున్నాను. ఇంకో చిన్న విషయం. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం చిన్న వాళ్ల వల్ల రాదు. పేదవారి వల్ల రాదు. మొత్తం చట్టాన్ని మోసం చేసి బ్రతకాలనుకునే వారి వల్ల, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వస్తుంది. చట్టానికి భిన్నంగా బ్రతికేవాడు బాగా బలవంతుడు. చట్టానికి కట్టుబడి బ్రతికేవాడు నీతివంతుడు, అంతేకాదు బలవంతుడు కాదు. లా అండ్ ఆర్డర్ ప్లాబ్లం ఎప్పుడూ బలవంతుల వైపు నుండే వస్తుంది. ఈ మాట వింటే కోపం రావలసిన అవసరం లేదు. గ్రామాలలో శ్రీమతి ఇందిరాగాంధి వున్నప్పటి పరిస్థితి ఎలా వుండేదో మనవి చేస్తాను. ఆమె 20 పాయింట్ ఎకనామిక్ ప్రోగ్రామ్ పెట్టి వీకర్ సెక్షన్‌ను ఎవర యినా అంటుకుంటే, ఇక్కడే వున్నాను జాగ్రత్త అని చెప్పింది. అందువల్ల 1977 నుండి 1982 దాకా, లేదా 1974 నుండి 1978 దాకా పేదవారి మీద ఎక్కడా దౌర్జన్యం జరిగిన సంఘటన, పేదవారిని కాల్చుకుతిన్న సంఘటన జరుగలేదు. గత ఏడు సంవత్సరాల విషయం చూద్దాం. ఎప్పుడయితే ప్రభుత్వం వెస్టెడ్ యింటరెస్ట్‌తో వచ్చి కూర్చుందో, గ్రామాల్లో పరిస్థిత మారిపోయింది. అధ్యక్షా, మీకు తెలియదు మీరు యిక్కడ వున్నారు, మేము గ్రామాల్లో వున్నాము. గ్రామాల్లో అట్టుడికిపోయింది. మీరు చేసిన దుర్మార్గాలు, గ్రామాల్లో మీరు చేసిన దౌర్జన్యాలు, మీరు అవలంబించిన వైఖరి, పోలీసు స్టేషన్‌లో పచ్చచొక్కా వేసుకొని కూర్చొని, యస్.ఐ.ని బెదరించిన సంఘటనలు నాకు తెలుసు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: త్వరగా ముగించండి.

శ్రీ పి. వెంకట్రావు:- అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను. టెర్రరిజాన్ని లా అండ్ ఆర్డర్ ప్రాబ్లంగా తీసుకోవడానికి వీలులేదు. దాని పరిస్థితులు వేరు. అది ఈ రోజున వచ్చినటువంటి విషయం కాదు. గత 20 సంవత్సరాలుగా వున్న పరిస్థితి కనుక మనం దాన్ని వేరుగా చూడవలసిన అవసరం వుంది. అధికారులు కానివ్వండి, ప్రభుత్వం కానివ్వండి, మేము కానివ్వండి ఒక విషయం గుర్తుంచుకోవలసిన అవసరం

వుంది. స్వాతంత్ర్య సమర కాలంలో టెర్రరిజం లేకపోలేదు. ఆ టెర్రరిజానికి, ఈ టెర్రరిజానికి తేడా వుంది. ఆ టెర్రరిజం నుండి నేర్చుకున్నది కాదు ఈ టెర్రరిజం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఎవరికి వారు లాభాల కోసం మొదలు పెట్టిన టెర్రరిజంగా నేడున్న టెర్రరిజాన్ని తీసుకోవాలి. తమకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలను తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- అధ్యక్షా, శాంతి భద్రతల విషయంలో మాట్లాడడానికి అవకాశం యిచ్చి, మన రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడానికి కావలసినటువంటి చర్యలను తీసుకోవడం మంచిదే కాని, మేము ఏదయినా చెబితేకొంచెం నోట్ చేసుకొని సీరియస్‌గా పరిశీలన చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. మీ పార్టీ అధికారంలోకి వచ్చి 5 మాసాలు అయింది. అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు మీ చేతిలో లేవు అనే విషయం స్పష్టం చేయదలచుకున్నాను. ఇది ఒక థర్డ్ పర్సన్ చేతిలోకి వెళ్లిపోయింది. శాంతిభద్రతలు థర్డ్ పర్సన్ చేతిలోకి పోయిన తరువాతనే అనేక రకాలైన క్రైమ్స్ ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. మీరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా యిది నిజం. అధికారం మీ చేతిలో వుంది కనుక మీరు ఒప్పుకోకపోవచ్చు. బస్సు దోపిడీలు, దారి దోపిడీలు, దొంగతనాలు, వరకట్న హత్యలు, ఆత్మహత్యలు అంతులేకుండా సాగుతున్నాయి. మీ కాలంలో జరిగిన వాటి విషయంలో మీరు తీసుకున్న స్టెప్స్ ఏమిటి? మన పోలీస్ తీసుకున్న స్టెప్స్ ఏమిటి?

సా. 5-10 | నక్సలైట్‌లో నకిలీ నక్సలైట్స్ పుట్టుకు వచ్చి దోపిడీలు చేస్తున్నారు. దానిని గురించి ప్రభుత్వం ఒక ప్రాసెస్‌ను ఎడాప్ట్ చేసి అరికట్టడానికి ప్రయత్నం చేశారా? మట్కా జూదాలు జరుగుతున్నాయి. వాటిని అదుపు చెయ్యాలి. పోలీసులు ఏం చేస్తున్నట్లు? ప్రభుత్వం ఏమని డైరెక్షన్ ఇచ్చింది? ఇదంతా చూడవలసిన అవసరం ఉంది. మట్కా జూదాలలో మన ఆంధ్రప్రదేశ్ పోలీసులు కూడా షేర్ హోల్డర్స్, షేర్ హోల్డర్స్ అని ఈ మాట అంటే తప్పుకాదు. పోలీసులను నిర్వీర్యం చెయ్యడానికి కాదు. అనేకం సాదృశ్యాలు చెప్పవచ్చు. కానీ 15 నిముషాలే టైం ఉంది. ఏ పట్టణంలో, ఏ ప్రాంతంలో, ఏ టవున్‌లో ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఐ.లకు గానీ, డి.ఎస్.పి.లకు గాని వార్షిక వాటాలు ఉన్నాయో చెప్పమంటే సాదృశ్యములతో సహా చెప్పవచ్చు. టైం షార్ట్‌గా ఉంది. చీటింగ్ చేసి ఆ సొమ్మును అపహరించుకుని పోతుంటే, రగ్ దేశంలో ఇటువంటివి జరుగుతాయి కనీ ప్రజాస్వామ్యం గల ఆంధ్రప్రదేశ్ జరగడం సరైనది కాదు. 'రగ్' దేశం గురించి మీకు బాగా తెలుసు. ఈ వర్డ్ మీకు తెలుసు. అక్కడి రాజు పరిపాలన, జనరల్ పరిపాలన టక్కరిగా ఉంటే, ప్రజలకు రక్షణ ఉండదు అనేది చాలా విన్నాము. ఆ రకంగా టక్కరి దేశాలలో జరుగుతాయి. ఇక్కడ జరగరాదు. శాంతిభద్రతలు క్షీణించాయి. పోలీసులు దానికి బదులు ఏం చేస్తున్నారంటే, మామూలు వ్యక్తులను కూడా పిట్టలమ కాల్చినట్లు కాలుస్తున్నారు. చంపుతున్నారు. పై విషయాలు ఎవరికీ

అవసరం లేదు. దొంగతనాలు జరిగినా మౌనం వహిస్తారు. దొంగతనాలలో రకరకాల ఆర్గనైజ్డ్ బ్యాచెస్ ఉన్నాయి. అవి డీల్ చేసేవి ఎన్నో. వాటి విషయం చెప్పినా ఈ ప్రభుత్వం మాట్లాడదు. పోలీసులు చంపడం అనేది ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారు. దీనివల్ల వారికి మంచి పేరు రావడం లేదు సరికదా, పోలీసులను ఇంతగా విమర్శిస్తున్నారు కనుక వారు మనల్ని రక్షించడంలో, నైరాశ్యంతో బాధపడుతున్నారని ఉచిత సలహాలు ఇచ్చి, మమ్మల్ని ఓదార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికి ఈ 5 మాసాలలో, గోదావరిఖనిలో జక్కం మల్లేశం ఎందుకు చంపబడ్డాడు? పోలీసులు అతడిని చంపవలసిన అవసరం ఏమొచ్చింది? సమాధానం చెప్పాలి. శ్రీనివాసరావును చీపురుపల్లిలో, హుస్నాబాదులో ఉప్పులేటి చంద్రం పోలీసు లాకప్‌లో ఎందుకు చంపబడినారు? చెప్పాలి. దీని ప్రభావం ప్రజల మీద పడుతుంది. ఈ పోలీసు చర్యల ప్రభావం ఎన్‌మాస్‌పై పడుతుంది. హుస్నాబాద్ హత్యపై రెచ్చిపోయిన ప్రజలు ఆందోళన చేస్తున్నారు. వారు ఆందోళన చేస్తుంటే, వారిపై ఎందుకు పోలీసులు కాల్పులు జరిపారు? చెప్పవలసిన అవసరం ఉంది. ఎవరి ఆర్డర్ తీసుకుని జరిపారు? ఎంత మంది గాయపడ్డారు? ఎన్ని నష్టాలు జరిగాయి? ఇవన్నీ చెప్పవలసిన అవసరం ఉంది. ఎల్లారెడ్డిపేట, బోయినపల్లిలో ఒక స్త్రీని ఏ రకంగా అవమాన పరిచారు? ఆమెను రేప్ చెయ్యడానికి గల కారణాలు కావాలి. సమాధానం కావాలి. ఉపన్యాసాలు అవసరం లేదు. హైదరాబాదు, అంబర్‌పేట్ మొదలైన చోట్ల మానభంగాలకి సైతం పోలీసులు బాహాటంగా ఒడిగట్టారంటే ఎవరిని అనాలి? ఇప్పుడు హోంశాఖా మంత్రి లేరు. ఆథరైజ్ చేసిన మంత్రిగారు ఉన్నారు. కాకమ్మ కథలు, కట్టుకథలు అల్లి పోలీసులు చెబితే, ఈ మధ్యన అవే సమరసింహారెడ్డిగారు చెబుతున్నారు. మేము కళ్లనీళ్లు తుడుచుకోవాలి. ఇవన్నీ మీకు తెలియని విషయాలు కావు. కట్టుకథలతో కాకమ్మ కబుర్లతో, పోలీసులు చెప్పే సమాధానాలు, మంత్రిగారు చెబితే విని, కంఠశోషగా, అరణ్య రోదనంగా ఇక్కడ రోదించి వెళ్లవలసిన స్థితికి ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు వచ్చాయి.

చిత్తూరు జిల్లాలో నగరి కాల్పుల విషయం ఏమిటి? చర్విత చరణం కాదు. పోలీసులకు ఇంత ధైర్యం ఎక్కడి నుండి వచ్చింది? ఎవడి మీదో ఎక్కు పెట్టవలసిన తుపాకులు, బలహీనవర్గాల మీద, హరిజన పేటలలో, బరితెగించిన మనస్తత్వంతో, పైశాచికంగా కాల్పులు జరిపితే, 18 మంది గాయపడ్డారు. ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. దీనికి సమాధానం కావాలి. అడగోలు సమాధానాలు వినదలచుకోలేదు. ఎందుకు ఈ విచక్షత జరగాలి? నిజామాబాదు, బాన్సువాడలో జరిగినది బేతాళ ఉత్సవాలా, జాతరలా, లేక గణాచారి ఉగ్రలా? ఏమయినా అక్కడ జనం భయపడి, వెళ్లిపోతున్నారు. పోలీసులు ఆత్మరక్షణ పేరుతో, కాల్పులు చేస్తున్నామని చెప్పి, మోసం చెయ్యలేరు. ఆత్మరక్షణ అనేది ఎప్పుడు వస్తుంది? అవతలి వాడు గాయపడి, రక్తపాతం అయి, కుక్కచావు కాకుండా, వీరమరణం చెందడానికి ఆయుధాన్ని ఎక్కుపెట్టాము అంటే అది వేరు. అవసరమైన దానికే ఇష్టారాజ్యంగా, ఈ

కాల్పులు జరగడం విషయంలో సోదాహరణంగా చెప్పవలసిన అవసరం ఉంది. బోయిన పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక స్త్రీ పైన ఎస్.ఐ. పుల్లారావు అత్యాచారం చెయ్యడం పేపర్లలో వచ్చింది. అందరికీ తెలిసిందే. దీని పైన డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ చేసి, ఆయనను ట్రాన్స్‌ఫర్ చేసారు. కానీ ఇది పనిష్‌మెంట్ కాదు. వారు చేసే పనులను అరికట్టడం అవదు. ఈ రకమైన విధానాలను మినిమైజ్ చెయ్యాలంటే, సస్పెండ్ చెయ్యాలి. ఉద్యోగం నుంచి తీసేయాలి. ఆయన మీద క్రిమినల్ కేసెస్ పెట్టి, విచారణ చెయ్యాలి. అప్పుడే ప్రాంప్ట్ యాక్షన్‌లోకి వచ్చినట్లు. ఇటువంటి చర్యలను అరికట్టడానికి పూనుకొనే విధానాలు విధి నిర్వహణలో భాగంగా ఉండాలి. పోలీసులు రక్షక భటులు. బ్యాంకు దోపిడీలు జరుగుతున్నాయి. వీటిలో కూడా పోలీసులకు వాటాలున్నాయి. నేను భాద్యతారహితంగా చెప్పడం లేదు. వారు డబ్బు బయటకు తియ్యాలనుకుంటే అణాపైసలతో సహా తియ్యగలరు. తీయదలచుకోకపోతే మొత్తం రాకుండా చెయ్యగలరు. తోడుదొంగలు చేసే పని ఇది. 1989 డిసెంబర్‌లో నూజివీడు మండలంలో తూవనూరు గ్రామంలో నిర్మల అనే అమ్మాయిని రేప్ చేసి చంపేశారు. నిందితుల యొక్క అడ్రెసులు పోలీసులకు తెలుసు. కాని ఎందుకు పట్టుకోవడం లేదు? ఆచూకీ తీయడంలో వారు ఎందుకు విఫలం అవుతున్నారు? నేను ఒక్కొక్క దానిని అడుగుతున్నాను. ప్రభుత్వానికి దమ్ముంటే, సి.బి.సి.ఐ.డి. విచారణ చేయించమనండి. దీనిపైన ఎంక్వయిరీ చేయమనండి. ఏదో వేస్‌గా ప్రతిదానికీ వేసేసి, కాలంయాపన చేయడం కాదు. ప్రాంప్ట్ యాక్షన్ కావాలి. ఆ ఎస్.ఐ. పైన క్రిమినల్ యాక్షన్ తీసుకోమని అనడం లేదు. సి.బి.సి.ఐ.డి. విచారణ చేయండి. డిపార్ట్‌మెంటల్ అధికారులను నర్వీన్ చేయకుండా ఉండడానికే నేను చెబుతున్నాను. అందుకు ఉద్దేశించే వయామీడియా సజెషన్ ఇది. దీనిని తీసుకోవలసిన అవసరం ఉంది. చిక్కడపల్లి పోలీసులున్నారు. ఆ ప్రాంతంలో జరిగే దొందతనాలు మనకు తెలియనివికావు. మొన్ననే జరిగింది. ఆ సొమ్మును బయటకు తియ్యడానిక పోలీసుల డిటెక్షన్ ఏమిటి? ఏం చేస్తున్నారు? సరిగ్గా డిటెక్ట్ చేస్తే సొమ్ము దొరుకుతుంది. వీటిని అరికట్టే వీలుంది. స్టూవర్ట్‌పురం ఉంది. అక్కడ ఆర్గనైజ్డ్ బ్యాచ్ ఎల్లప్పుడు దోపిడీలు చేస్తూనే ఉంటారు. ఒక ఇన్‌ఫార్మెంట్ వారు చేస్తున్న దోపిడీలు, నేరాలు అన్నీ చెబుతామని స్థానిక పోలీసుల వద్దకు వెడితే రూ. 100 తీసుకుని వెళ్లిపో, నాయనా శ్రమపడి వచ్చావు, డబ్బు తీసుకుని వెళ్లిపో, నీవు ఇచ్చిన సమాచారంతో మేము ఎక్కడి తిరగాలి? వెళ్లిపో. అంటారు. పోలీసు అధికారులకు వారితో ఏమి లాలూచీ ఉంది? స్టూవర్టుపురంలోని ఆర్గనైజ్డ్ బ్యాచ్‌తో కూడా వీరికి సంబంధాలున్నాయనే అనుమానం మాకు వస్తోంది. కనుక నేను మనవి చేసదేమంటే, ఈ దొంగతనాలు బయటకు తియ్యలేరు. అట్లాగే పటాన్‌చెరు, ఇక్కడకు సమీపస్థలో ఉంది. అక్కడ ఒక ఫ్యాక్టరీ ఉంది. పోలీసులు, ప్రొటెక్షన్ పోలీసులు, రక్షణ కలిగించే వారున్నారు. బాంబుల వర్షం కురిసింది. అయిదుగురు చనిపోయారు. ఏమిటి? మనం చేసేదేమిటి? దీనికి సమాధానం కావాలి. ఖమ్మం జిల్లాలో ఏనుకూరు అని ఉంది. నా నియోజక

వర్గంలో మండల హెడ్ క్వార్టర్స్. అక్కడ ఎస్.ఐ. ఉన్నారు. పొద్దస్తమానం మద్యం సేవించి, మైకంలోనే ఉంటారు. చట్టప్రకారం ఎన్నుకోబడిన ట్రయిబల్ ప్రెసిడెంట్ ఉన్నాడు. అతడిని అక్కడ సెంటర్‌లో కోర్ట్బెట్టి, గొడ్డులాగా ప్రవర్తించి, కాళ్లతో చేతులతో తంతూ, బహిరంగంగా కొట్టి, తీసికెళ్లి లాకప్‌లో పెట్టడం, దేనికిది? నాకు ఏమీ అర్థం కాలేదు. ఎందుకు కొట్టారు? అతడేమయినా పొరపాటు చేసాడా? ఈ విధంగా చేస్తుంటే ఏమనుకోవాలి? ఈ పోలీసులు కొన్నిటిలో అసలు ప్రమేయం చేసుకోరు. కొన్నిటిలో చేసుకుంటారు. ప్రమేయం చేసుకోగలిగిన వాటిలో కూడా చేసుకోరు. దీనిని బట్టి చూస్తే వెస్టెడ్ ఇంట్రెస్ట్ ఏదో ఉంది అనేది నగ్నంగా కనిపిస్తున్నది.

సా. 5-20 ఖమ్మం టౌన్‌లో ఒక ఎస్.ఐ. ఉన్నాడు. మయూరి సెంటర్ అన్నటువంటిది హైదరాబాదుకు, రాజమండ్రీకి పోయే రహదారి ప్రాంతం. హార్ట్ ఆఫ్ ది. సిటీ, వైట్ కాలర్ పీపుల్ ఉంటారు. మెడికల్ షాప్స్ ఉన్నాయి. ఇష్టం వచ్చినట్లు లాఠీ కర్రలు పుచ్చుకొని గొడ్లను కొట్టినట్లు లాఠీ ఛార్జీ చేసి సభ్యత గలిగిన వాడినీ, సభ్యతలేనివాడినీ, అందరిని కూడా మానవతా దృక్పథం లేకుండా కొట్టిన తీరు ఉంది. ఆ ఎస్.ఐ. గురించి ఎవరూ ఏమీ మాట్లాడలేదు. అదే రకంగా వెంకటాపురం మండలంలో శ్రీనివాసరెడ్డిని - నేను మీకు డిమాండ్‌లో కూడా చెప్పాను. శ్రీనివాసరెడ్డిలా గ్రాడ్యుయేషన్ చేస్తున్నాడు. అతని స్వంతూరికి వచ్చాడు. తప్పులేకుండా, ఒప్పులేకుండా కారణం లేకుండా అతనిని పట్టుకొని ఒక పశువుని కొట్టినట్లు కొట్టారు. శరీరం అంతా దెబ్బల మయం. డి.ఎస్.పి. పోయి విచారించి ఇతను నిరపాధి ఎందుకు కొట్టారూ అని చెప్పి అంటే ఇంతవరకూ ఎస్.ఐ. మీద చర్య తీసుకోలేదు. పనిష్మెంట్ ఇవ్వలేదు. హైదరబాద్ వరకూ విషయం వెళ్లింది కాబట్టి, అసెంబ్లీలో వచ్చింది కాబట్టి - ఫ్లోర్ లీడర్ నాగేశ్వరరావు గారు కూడా చెప్పారు - దీని పైన వార్తా పత్రికలలో వచ్చిన తరువాత - మరీ రెచ్చిపోయి పిచ్చిపిచ్చిగా కొట్టడం మొదలు పెట్టాడు. శ్రీనివాసరెడ్డి ఇల్లు వదలిపోయాడు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మొన్న మంత్రి గారు హామీ ఇచ్చారు. అంతా బాగానే ఉంటుంది. యాక్షన్ తీసుకొంటామని. మీకు రిపోర్టు ఇచ్చిన తరువాత జీరో అవర్‌లో - ఇంకా ఎక్కువ చేసాడట. ఫోటోకు పిన్ గుచ్చామని వ్యంగ్యంగా అన్నారు ఆరోజు. యాక్షన్ తీసుకొందామన్నారు. ఆ తరువాత మళ్లీ ఎక్కువ కొట్టారండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తప్పు చేసిన వారెవరయినా విచారణ చేసేటప్పుడు కొన్ని కొన్ని విషయాలలో ఏమి చేస్తారనేది నేను చెప్పే అవసరం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- డి.ఎస్.పి.గారి ప్రెస్ కటింగ్స్ ఉన్నాయి. వారేమీ తప్పు చేయలేదని ఉంది. పంపిస్తాము వెరిఫై చేయండి.

Sri D.K. Samarasimha Reddy:- If an investigation has to be done on the basis of press cutting, I cannot say to where we are leading to.

శ్రీ పి.నాగేశ్వరరావు:- డి.ఎస్.పి.గారు చెప్పారు.

Sri D.K. Samarasimha Reddy:- You show me any authorised paper writen by the D.S.P. but not a paper cutting.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ:- డి.ఎస్.పి. గారు చెప్పారు నిర్దోషి అని. ప( కూడా రావడం జరిగింది. వాటి క్రింద అండర్‌లైను చేసాను. అధ్యక్షా, అవి మీకు పంపిస్తున్నాను. పేపర్ కటింగ్స్ చూడండి.

(పేపర్ కటింగ్స్ సభాపతికి అందజేసారు)

Sri D.K. Samarasimha Reddy:- I made it very very clear Sir; I do not take cognizance of Press cuttings.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ:- ఆ రకంగా సంచరించిన సి.ఐ.ను సస్పెండు చేయాలని మేము కోరుతున్నాము.

శ్రీ సి. నాగేశ్వరరావు:- ఎంక్వయిరీలో కొడతారా? ఎంక్వయిరీ ఏమిటో మీకు తెలుసు అన్నారు. అట్లాగే కొట్టించండి.

Sri D.K. Samarasimha Reddy:- I am sorry. I did not expect a senior member Mr. Nageswara Rao to interpret what I said, in this manner. I never meant it. What I said was that in an investigation, so many things follow.

శ్రీ సి. నాగేశ్వరరావు:- ఇన్వెస్టిగేషన్ కాదు. మేము ఇక్కడ ఇచ్చిన తరువాత ఎంక్వయిరీ పంపిచారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అవునండీ, ఫ్యాక్ట్ ఫైండవుట్ చేయమంటాము.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ:- వెంకటాపూర్‌లోనండి . . .

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఏమి విషయం విచారణ చేస్తారు. విచారణలో ఎవరినీ కొట్టమని చెప్పం. ఇంకేదయినా క్రైమ్ చేస్తే ముద్దు పెట్టుకొంటారా?

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ:- ఏమీ లేదని మీ డి.ఎస్.పి.గారు చెప్పారు.

పత్రికలలో వచ్చిన కటింగ్స్ అధ్యక్షా మీరు మంత్రిగారికి పంపించండి. అవి చూడండి.

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:- నాకు ఒక కాగితం రజాబ్ అలీగారి దగ్గర నుంచి - డి.ఎస్.పి. గారు కానీ ఏదయినా సుపీరియర్ అఫీషియల్స్ కానీ దీనిలో తప్పు ఉందని వ్రాసిన కాగితం చూపించండి - ఐ విల్ ఇమీడియట్లీ ఇనీషియేట్ ది యాక్షన్.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ:- స్పీకర్ గారూ నేను మీకు పంపించిన కాగితాలు మంత్రిగారికి పాసాన్ చేయండి.

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:- రజాబ్ అలీ గారూ మీరు మళ్లీ కటింగ్స్‌లోకే పోతున్నారు. పర్టిక్యులర్‌గా నేను ఏమీ చెబుతున్నానంటే క్రైమ్స్ అండ్ క్రైమ్స్ ఇన్ ఎస్.సీ కేస్ ఏవయితే ఉంటాయో వాటికి సంబంధించి I do not take cognizance of the Press cuttings.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఆంధ్రభూమిలోనే వచ్చింది.

Mr. Deputy Speaker:- It is not good. రజాబ్ అలీ గారూ మీరు ప్రొసీడ్ కండి.

Sri D.K. Samarasimha Reddy:- Those people who have got legal acumen alone will appreciate it.

డాక్టర్ ఎన్.వేణుగోపాలాచారి:- రజాబ్ అలీ గారు బాగా చెబుతున్నారు. మీరు ఎప్పుడూ డిస్టర్బ్ చేస్తారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మిస్టర్ చారి మీకంటే రజాబ్ అలీగారు చాలా సీనియర్ చాలా ఎఫెక్టివ్. అందుచేత ఆయన చెప్పగలరు. మీరు దయచేసి కూర్చోండి. డిస్టర్బ్ చేయవద్దు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు బాధ కలిగి మేము చెబుతున్నాము. చెబితే ఇంకా కొడతామూ అంటే - మేము చెప్పడం వల్ల మీరు కొడుతున్నారంటే - మాకంటే అదే ఎక్కువ అయితే చూద్దాం.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ప్రొసీడ్ కండి రజాబ్ అలీ గారు.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ:- రామన్నపేట నియోజక వర్గం సూరారం అనే గ్రామంలో మా పార్టీ కార్యకర్తల ఇళ్లు దగ్ధం చేసారు. వరి గడ్డి వాములకు నిప్పు

పెట్టారు. బుగ్గిపాలు చేసారు. దీనికి పాల్పడిన వారి పైన కేసులు పెట్టండీ అని పోలీసులకు చెబితే పైగా చెప్పిన వాళ్లమీద, బాధితుల మీదే కేసులు పెట్టారు. మనకు న్యాయం ఈ రకంగా జరుగుతున్నది. అందుకని చివరిలో రెండు మూడు మాటలు చెబుతాను. వీటకన్నిటికీ మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. వీళ్లందరినీ సస్పెండ్ చేయాలి. చేస్తారా, లేదా అట్లా ఉంచుకొంటే ఉంచుకోండి. 5 నెలలు అయింది కాబట్టి మాకు నీతులు చెబుతున్నారేమో వీళ్లు అని మీరు అను కొంటున్నారు. నీతులు చెబుతాము. కన్‌స్ట్రక్టివ్ ఆలోచనలూ చెబుతాము. ఈ నీతులు నీతులుగానే మిగిలిపోయి మాతులు నాకే సమాధానం వద్దని నేను చెబుతు న్నాను. కారణాలు ఏమిటంటే, ఈ రాష్ట్రంలో - ఇప్పుడు పాలడుగు వెంకట్రావు గారు చెప్పారు. మూడు ప్రాంతాలున్నాయని. అక్కడక్కడ కొన్ని మార్పులతో కూడిన శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం అవుతాయని వారు చెప్పడం జరి గింది. ఒకవేళ ఇది కొత్త పార్టీ అంటే చెప్పలేను కానీ మన పార్టీ ఏకఛత్రాధి పత్యంగా పరిపాలన చేసింది. 35, 36 సంవత్సరాలు శాంతి భద్రతల విషయంలో మీకు బాగా అమూలాగ్రంగా తెలుసు. ఏ రీజియన్ ఎట్లా కంట్రోలు చేయాలన్నది మీకు తెలుసు. ఎందుకు నల్లేరు మీద బండెద్దులు పోయినట్లు పోతోంది? ఈ 5 మాసాలే కదా, లేత ప్రాయంలో ఉన్నాము కాబట్టి మమ్ములను ఏమీ అనకూడదని మా మీద కోపానికి వచ్చి - 5 నెలలే కదా అన్ని మమ్ములను బుకాయించడానికి చూడకండి. నోరు మంచిదయితేను ఊరు మంచిదిరా అన్నారు. ఎందుకో గానీ ప్రౌడ్ - కొంచెం ప్రౌడ్, గర్వం మన ప్రభుత్వానికి పెరిగింది. ప్రౌడ్ ఎందుకండీ? మంత్రుల దగ్గర నుంచి ఉంది. ఆ గర్వం. గర్వం ఉంటే ఫర్వాలేదు. మెజారిటీ ఉంది కాబట్టి గర్వం ఎవరికయినా ఉంటుంది.

"మదముడిగితె ధనముడుగును
ధనముడిగితె మత్సరంబు మరి మరి ఉడుగునని" - మనకు శాస్త్రాలు ఉన్నాయి. అన్నీ ఉడిగిపోయిన మనిషి సాధారణ శైలిలో ఉంటాడు. నేను మనవి చేసేదే మంటే నోరు మంచిది కావాలి. దురుసుతనం కూడా ఈ 5 మాసాలలో కొంతమంది మంత్రులకు పెరిగింది. స్పెసిఫిక్‌గా నేను చెప్పగలను. అది కొంచెం కలుషితమయిన వాతావరణం కలుగచేస్తాయి. మీకు ప్రధానమయిన డిపార్ట్‌మెంట్ ఏదయితే ఉన్నదో ఆంధ్ర దేశంలో 6 కోట్ల ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడ బడేవాళ్లు, కర్రలు చేతిలో పట్టుకోని వాళ్లు అయుధులై, సాయుధులై నటువంటి వాళ్లు బాగా పెచ్చరి ల్లిపోతున్నారు. ఇది కాదని చెప్పి అంటే ఎట్లా? పోలీసు ఇన్‌ఛార్జి మంత్రి గారు ఇక్కడ చెప్పేదానికి సీరియస్‌గా రిసీవ్ చేసుకోకపోతే, ఇక్కడ లాబీస్‌లో ఉన్న పోలీసు ఉన్నతాధికారులు దానిని ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారు? దానిని క్రిందికి ఏవిధంగా పాసాన్ చేస్తారు? అదంతా పకడ్‌బందీగా అమలు జరుగుతుందా? ఏమి న్యాయం

జరుగుతుంది? అనాడు మేము చెప్పకొని చెప్పకొని చచ్చాం కదా మీతోబాటే. మీతో బాటు 25 ఏళ్లు ఉన్నాను. 35 ఏళ్ల ఏకచ్ఛత్రాధిపత్యం రాజ్యంలో లేని వాళ్లం కాదు.

సా. 5-30 | మేము చెప్పేదానిని సీరియస్‌గా వారు గమనంలో వుంచుకోవాలి. ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది ఆ గర్వాన్ని పోగొట్టుకోవాలి. ఏమన్నా వుంటే ఇష్టాగోష్టిలో చెప్పాలి. ఈ దురుసుతనం మాటలు బాగుండవు. దీనివల్ల మన అసెంబ్లీ ఔన్నత్యం, ఉన్నత విలువలు కాపాడబడవు. మనం తీసుకొన్న నిర్ణయాలు సీరియస్‌గా అమలుజరుగవు. అమలుజరగకపోతే అందరం బాధపడవలసి వస్తుంది. అందుకని నేను చెప్పిన వాటికి సమాధానం చెప్పి ఏ, ఏ ప్రాంతాల గురించి స్పెసిఫిక్‌గా వారి ముందు నేను ఎలిగేషన్స్ వుంచానో అక్కడి సబ్ ఇన్‌స్పెక్టర్లను, డి.ఎస్.పి.లను లేకపోతే అక్కడ సంబంధిత ఆఫీసర్లనందరిని సస్పెండ్ చేయాలి. లేదా వారి చేత కాదని చెప్పండి. ఇప్పటికే శాంతి భద్రతలు మూడవ వ్యక్తి చేతిలోకి పోయినాయి కాబట్టే వారయినా వైదొలగాలి. వైదొలగడం కష్టసాధ్యం కూడా. కానీ ఆ ప్రజలు బాధతో, ఆవేదనతో చెబుతున్న మాటలు, ఆర్తనాదాలు విన్న తరువాత వాళ్లమీద అమాయకంగా జరుగుతున్న ఈ పైశాచిక కృత్యాలు, యూనిఫామ్ వేసుకొని ఎస్.ఐ. బజారునబడి చదువుకున్న వాళ్లను తన ఇష్టం వచ్చినట్లు కొడుతూవుంటే ఆ ప్రాంతంలో వున్న మేము వారికి నివేదించుకొంటున్నాం. వారి చేతిలో కొరడాలు, హంటర్‌లు వున్నవి. ఆ హంటర్‌లతో చేయవలసిన పద్ధతిలో చేయాలి. లేకపోతే ఇబ్బంది వస్తుంది. జరుగుతున్న గోడు, ఆ గోడును నివారించే దానికి ఏమయినా యాదార్థమైన ఆలోచనలు హోమ్ మినిష్టర్‌గారు చేసి శాంతిభద్రతలు కాపాడడానికి ప్రయత్నం చేస్తారేమో అని మనవిచేస్తున్నాను. నక్సలైట్ల విషయంలో చాలా ఉదార స్వభావంతో వున్నానని మంత్రిగారు అంటున్నారు. నక్సలైట్ల విషయంలో మా పార్టీ విధానాలు మేము చాలా సార్లు చెప్పాము. దాని గురించి ఏమీ డిస్‌ప్యూట్ చేయ వలసిన అవసరం కూడా లేదు. కారణాలు లేకుండా జైళ్లలో పెట్టాలని కోరుకునే వాళ్లం కాదు. మాకు అక్కసు లేదు. వాళ్లకు క్షమాభిక్ష పెట్టమని కోరుతున్న వాళ్లం. మెమొరాండాలు ఇచ్చాము. నినాదాలు, ఊరేగింపులు చేశాము. దానిపైన ప్రజలను మొబలైజ్ చేశాము. ఇవన్నీ కాకపోతే వారు ప్రాక్టికల్‌గా చేసినందుకు ధన్యవాదాలు చెప్పవచ్చు. అనేక సంవత్సరాలు జైళ్లలో పెడితే, దేశానికి ఎట్రాసిటీ వలన క్రొత్త శక్తి ఆవిర్భావం చెందుతూ వుంటుంది. ఆ మెథడ్‌గాకుండా ఇంకో మెథడ్‌కు వచ్చినందుకు చాలా సంతోషంతో ఎప్రిషియేట్ చేస్తున్నాము. దీనికితోడు సామాన్యమైన ప్రజలపైన జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంలో విఫలం అయితే వారికి ప్లస్ మార్కులు రావు. మైనస్ మార్కులు వస్తాయి. నేను ఈ ఫీల్డ్‌లోకి వచ్చిన తరువాత 8, 9 మంది ముఖ్యమంత్రులను చూశాను. ఒక్క చెన్నారెడ్డిగారు మాత్రం ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నేను ఈ ఫీల్డ్‌లో లేను. వారికి తెలుసు. అప్పుడు

డిస్‌ఎప్పాయింట్ అయినాను. తరువాత 5 సార్లు నేను వున్నాను. చూస్తున్నాను. శాంతిభద్రతల విషయంలో చాలా జాగ్రత్తగా వున్నారు. చాలా విషయాలను పరిష్కారం చేయడానికి పూనుకొన్నారు. వాళ్లను, వీళ్లను సస్పెండు చేసి స్ట్రీమ్‌లైన్ కోసం అందరిని పంపించారు. ట్రాన్స్‌ఫర్‌లు చేశారు. ఒక్క రోజులోనే 54 మంది డి.ఎస్.పి.లను ట్రాన్స్‌ఫర్ చేశారు. స్ట్రీమ్ లైన్ చేయడానికి శాంతి భద్రతలు కాపాడటానికి ప్రజల యొక్క ధన, మాన, ప్రాణాలను కాపాడడానికి వారు తీసుకొన్న ఇంటర్‌నల్ స్టెప్‌గా మేము చూసినా కూడా, మాకు ఏదో అనవలసిన అవసరం వచ్చింది అని అన్నాకూడా వారి చేతులలో పోలీసులు లేరా? పోలీసులు పిట్టల్లాగా కాల్చివేస్తున్నారు. ఇది చాలా దారుణం. ఈ కాల్పులే సాదృశ్యం. దానికి సమాధానం చెప్పాలి. అందుకుబాధ్యులైన ఎస్.ఐ.ల మీద కఠినమైన చర్య తీసుకోకుండా, వారిని సస్పెండ్ చేయకుండా ఏదో జరిగిపోతుందని వారు ప్యాచ్ అప్ ఆన్సర్ చేస్తే అది కాన్సర్‌లాగా వుండనీయ్యండి. అదే వుంటుంది. మా కంఠశోషే మిగులుతుంది. వారిని మేము ఏమీ చేయలేము. కానీ మేము కోరేది బాధ్యత స్వీకరించి ఈ నోటి దురుసుతనాన్ని తగ్గించుకొని పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకొంటే మనకు వోటు వేసినా, వేయకపోయినా ప్రజలయొక్క ధన, మాన, ప్రాణాలను కాపాడడానికి వారు రక్షకులై ఇక్కడ కూర్చున్నారు. కాబట్టి అందరిని రక్షించవలసిన గురుతర బాధ్యత వారి మీద వున్నది కాబట్టి మేము చెప్పిన కటువైన విషయాలను విసర్జించినా, మంచి మాటలను సద్‌భావంతో సానుభూతితో స్వీకరించి విషయ పరిష్కారానికి రావలసిన అవసరం వున్నదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, రాజకీయ హత్యలు, శాంతి భద్రతలు అందరిని కూడా వేధిస్తున్న సమస్య. దీని మీద సరైన అవగాహన వుండడం అవసరం. లేకుంటే శాంతి భద్రతలు అంతా బాగుంటాయని అనుకోవడం ఏ రకంగా కూడా సరైనది కాదు. శాంతి భద్రతల సమస్య మూడు భాగాలుగా వున్నది. ఒకటి రాజకీయ హత్యలు, రాజకీయపరమైన దోపిడీ, రాజకీయపరమైన కేసులు. రెండవది జనరల్‌గా దోపిడీలు, హత్యలు, మానభంగాలు. మూడవది నక్సలైట్ల సమస్య. ఇలా మూడు భాగాలుగా మనం పరిశీలించాలి. వాస్తవాలు ఎంత చేదుగా వున్నా అది మింగక తప్పదు. భరించక, వినక తప్పదు. గత 5 మాసాలుగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాజకీయ హత్యలు, ప్రతిపక్ష పార్టీల మీద జరిగే దాడులు చాలా ఉధృతం అయ్యాయి. అవి కంట్రోల్ చేయబడలేదు. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు కూడా ఈ సమయంలో సభకు రావడం చాలా సంతోషం. ప్రధానంగా ఈ రాజకీయ హత్యల విషయంలో కొన్ని ఉదాహరణలు తమకు ఇస్తున్నాను. ఈ రాజకీయ హత్యలకు ప్రదాన కారణం ఏమిటి? నేను ఆ డిమాండ్ మీద మాట్లాడేప్పుడు చెప్పాను. వారు ఏకపక్షంగా సంఘ వ్యతిరేక శక్తుల మీద పెట్టిన 2400 కేసులను ఉపసంహరింపచేసి నేర మనస్తత్వాన్ని పురికొల్పారు. ఏ పాపం చేసినా, ఏ దోపిడీ, ఏ లూటీ, ఏ హత్య

చేసినా, కాంగ్రె కొమ్ముకాస్తే చాలా మనకు రక్షణ దొరుకుతుందనే మనస్తత్వాన్ని రేకెత్తించాడు. 43 సంవత్సరాలలో 7 సంవత్సరాలు మాత్రంవారు ఈ రాష్ట్రంలో అధికారంలో లేరు. మొత్తం పీరియడ్ అంతా వారే అధికారంలో వున్నారు. కేవలం వారి మనస్తత్వం ఒక్క హయాంలో పెరిగిందనడం లేదు. గత ప్రభుత్వ హయాంలో కూడా పెరిగింది. రాజకీయ పక్షపాతం ఎలా పెరిగిందో మనవిచేస్తాను. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో ఇటీవలనే ముగ్గురు తెలుగుదేశం కార్యకర్తలను హత్యచేసిన విషయం, అదే విధంగా నల్గొండ జిల్లాలో సి.పి.ఎం., తెలుగుదేశం, సి.పి.ఐ., కార్యకర్తలు ఆరుగురిని దారుణంగా హత్యచేసిన ఘటన, అదే విధంగా రంగారెడ్డి జిల్లాలో, మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని దారుణాలు జరిగాయి. అందువల్ల ఈ రాజకీయనేరాలు, హత్యలు, దాడులు వారి హయాంలో ప్రతిపక్ష పార్టీల మీద పెరిగాయి. ఇది తిరుగులేని సత్యం అని నేను కొన్ని ఉదాహరణలు చెబుతాను. వారు నోట్ చేసుకోవాలి. దీనిని ఆపు చేయాలి. వారి రాజకీయ విధానంతో, ఆమోదించిన వాళ్లపైన వారు దాడి చేసే హక్కు వుందా? ఏ రకమైన హక్కు వున్నది? ఇక్కడ ఇబ్రహీంపట్నం దగ్గర వున్న రంగారెడ్డి జిల్లాలో మహబూబ్‌పాషా, నరహరి, వీరిరువురిని కాంగ్రెస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలచేత దారుణంగా హత్య చేబడ్డారు. వారు ఎక్కిన మోటర్ సైకిళ్లను తీసుకపోయి ఒక చెరువులో పడవేశారు. ఈ కేసు ఇన్‌వెస్టిగేట్ చేయడానికి ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టరు వచ్చారు. మోటర్ సైకిళ్లు ఎక్కడ వున్నవో, వారు ఎక్కడ మర్డర్ చేశారో మేము చెప్పాము. కానీ 15 రోజులు, 20 రోజులు, నెల రోజులు అయినా పట్టించుకోలేదు. ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొని మోటర్ సైకిళ్లు తీసి, దాని ఆధారంతో సహా చెబితే ఈ నాటికి అరెస్టు చేయలేదు. హత్య చేసిన గూండాలు, దుండగులు, పోలీస్ స్టేషన్‌లో నెలరోజులు వుంటే వాళ్లపైన కనీసం కేసు పెట్టకపోగా వాళ్లకు యాంటిసిపేటరీ బెయిల్ దొరికింది. కాబట్టి ఈ ప్రభుత్వం ఎవరి పక్షం కాస్తుందో దీనిని బట్టి అర్థం చేసుకోమని మనవిచేస్తున్నా నిర్దిష్టమైన ఆరోపణలు ఈ ప్రభుత్వానికి ఇచ్చినప్పుడు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేశారు. అందులో ఏమి జరిగిందంటే కేసు ఎలా జరిగింది. వాళ్లను ఎలా పట్టుకోవాలి అనేది కాదు. ఆ మోటర్ సైకిళ్లు బయటికి ఎవరు తీసారు అనేది ఇన్‌వెస్టిగేషన్ చేయడం. ఇదా అండీ ఇన్‌వెస్టిగేషన్ చేయడం అంటే. అది ఈ రకంగా జరిగింది.

సా. 5-40 | అంతేకాదు, 5.12.1989 నాడు అంటే యీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆరుట్ల గ్రామానికి చెందిన గడ్డం శివయ్య, గడ్డం నర్సింహా, కొంగరి బుచ్చిరెడ్డి అనేవారు యిక్కడికి వచ్చి మార్క్సిస్ట్ పార్టీ కార్యకర్త, హరిజనుడు పంది కిష్టయ్య అనే అతని మీద కత్తులతో దాడి చేసి కొట్టారు. ఈ విషయాన్ని చాదర్‌ఘాట్ పోలీసు స్టేషనులో చెప్పారు, ఇంతవరకు అరెస్టులు జరుగలేదు, కేసు ఏమయిందో తెలియదు. అదే విధంగా 8-12-89 నాడు మా పార్టీ నాయకులు జంగారెడ్డి, కె. అంకిరెడ్డి నార్ల కరంటు మోటార్లను ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన వారి పేర్లు కాంగ్రెస్ అభిమానులు అని చెప్పడం జరిగింది. ఇంతవరకు కేసు పెట్టలేదు. అట్లాగే 12-12-89

నాడు మంచాల గ్రామములో ఎరువుల గాలయ్య అనే సి.పి.యం. కార్యకర్తకు చెందిన - అతను హరిజనుడు - కరంటు మోటారును తగలబెట్టారు. స్టార్టరును ధ్వంసం చేశారు. దుండగుల పేర్లు పెట్టి దరఖాస్తు యిస్తే యింతవరకు వారి మీద చర్య తీసుకోలేదు. అదే విధంగా ఇబ్రహీంపట్టణం నియోజకవర్గములో లింగంపల్లి సర్పంచు కృష్ణారెడ్డి కొంతమంది యితరులను రెచ్చగొట్టి జంగియ్య యింటిపై దాడి చేయిం చారు. కొట్టారు. కేసు పెట్టారు. అయితే, ఎవరైతే కొట్టారో వారి మీద కేసుపెట్ట లేదు, ఎవరైతే నన్ను కొట్టారని చెప్పడానికి పోయారో, వారిమీద కేసు పెట్టారు. ఇంకొక చిన్న ఉదాహరణ. కప్పాడులో హరిజనుల మీద దాడి జరిగింది. దాడి జరిపిన దుండగుల పేర్లు చెప్పారు. కాని ఆ దాడికి గురి అయినటువంటి హరిజనుల పైన ఎటెంప్ట్ టు మర్డరు కేసు పెట్టారు. గత అసెంబ్లీ సమావేశాలలో పోలీసు డిమాండ్ పైన చెప్పిన సందర్భంలో నేను నిర్దుష్టంగా చెప్పినప్పుడు డీటేల్డ్ మెమో రాండం యివ్వమంటే సమరసింహారెడ్డిగారికి యిచ్చాను. ఇంతవరకు వారి మీద కేసు పెట్టలేదు. అట్లాగే మరి కొన్ని వుదాహరణలు చెబుతాను. నల్లగొండ జిల్లాలో వేయి మంది మా కార్యకర్తల మీద కేసులు పెట్టారు యీ అయిదు మాసాల కాలములో - మీరు వచ్చిన తరువాత - ఊర్లతోసహా చెబుతాను. అందులో ఎటెంప్ట్ మర్డరు కేసులతోసహా వున్నవి. కిరాయి గూండాలతో మీ వారు హత్యలు చేయించారు. అట్లా చేయించిన వుదాహరణలు ఇచ్చాము. వారి మీద కేసులు పెట్టకుండా వేయి మంది మా కార్యకర్తల మీద కేసులు పెట్టారు. అంతేగాకుండా యింకొక చిన్న వుదాహరణ చెబుతాను - పోలీసు ఎదురు దాడులు ఎలా వున్నాయో - ఎందుకుంటే సమరసిం హారెడ్డి గారి గురించి నాకు బాగా తెలుసు. గత అయిదు సంవత్సరాల అనుభవం వుంది. ఇటూ అటూ ఎడా పెడా రెండు వైపుల వాదించగలడు ఆయన. అందుకని మొన్న చెప్పాను, చెడ్డ కేసు మంచి ప్లీడరు అని, ఇవాళ కూడ చెబుతున్నాను. మా తోటి సభ్యుడు - శ్రీనివాసరెడ్డి, ఆయన లా గ్రాడ్యుయేట్. ఆయన మీద తప్పుడు కేసు పెట్టిన సందర్భములో ఆయన యాంటిసిపేటరీ బేల్ తీసుకుంటే, ఆ యాంటిసిపేటరీ బేల్‌ను కాతరు చేయకుండా వెంకటాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సబిన్స్‌పెక్టరు - వారిద్దరు - ఆయన బట్టలు వూడదీసి నగ్నంగా చేసి బజార్లో వెంటాడి కొట్టారు. దాని గురించి డి.ఎస్.పి. విచారించారు అసెంబ్లీలో ఆందోళన వచ్చిన తరువాత. ఆయన బాహాటంగా ప్రకటన యిచ్చారు. నేను ప్రకటనను నమ్మను. డి.ఎస్.పి. కాగితం మాకు యిస్తాడా? మేము యింత అమాయకులమా? మేము పాలు త్రాగుతున్నామా? ఆ విషయం మంత్రిగారికి తెలియదా? అంటే బాహా టంగా మీ మనస్తత్వం ఏమిటో తెలియచేస్తుంది. మీరు ఎన్ని అయినా తన్నండి మీ రాజకీయ వ్యతిరేకులను, మేము మిమ్ములను కాపాడుతామనే మనస్తత్వం ప్రకా శింపచేయడం లేదా? అధికారులు అందరు చెడ్డగా వున్నారని నేను అనడం లేదు. ఖమ్మంలో తెల్లవారేసరికి నాకు రిపోర్టు తెప్పించామని చెప్పారు. సంతోషం, ధన్య వాదాలు కూడా చెప్పాను. మా పార్టీ కార్యకర్తను నగ్నంగా బట్టలు విప్పి లాకప్‌లో

వేసి కొట్టారు. వారి మీద ఆ కేసు వుంది, యీ కేసు వుంది అంటే ఏ కేసు రుజువు కాలేదు. ఒక కేసు వుందని ఒక రిపోర్టు ఎస్.పి. గారి సంతకముతో వచ్చి వుంటుందని నా అభిప్రాయం. అంతకంటే మాకు తెలియదు - వచ్చి వుంటుందని మా అభిప్రాయం అబద్దాలు అని - దానిని ఆదారముగా చేసుకొని మొన్న ముగ్గురు మునిసిపల్ కౌన్సిలర్స్ మా పార్టీకి సంబంధించిన వారు పోయి వారిని అడిగితే నోటితో యీ సభలో ఉచ్చరించలేనటువంటి నీచ పదజాలముతో సబ్ ఇన్స్పెక్టరు తిట్టాడు అంటే ఏ మనస్తత్వం ప్రకోపింపజేస్తుందో మీరు చెప్పండి. పేపర్లో వచ్చింది నమ్మ మనడం లేదు. విచారిస్తాము, ఆలోచిస్తాము అని చెప్పకుండా పేపర్లో వచ్చింది నమ్మమంటే నేను నమ్మను, డి.ఎస్.పి. వ్రాయాలి, ఎస్.పి. వ్రాయాలి, వ్రాస్తారా? కనీసం అలాంటి వారి మీద విచారణ చేయాలి. అడ్మినిస్ట్రేషన్ కాగితాలు మాకు ఎట్లా వస్తాయి? అడ్మినిస్ట్రేషను రిపోర్టు మాకువస్తుందా? అంతమాత్రము విషయం మంత్రిగారికే తెలియదా? అందుకని యీ రకంగా జరిగే రాజకీయ దాడుల లెక్క కూడ చెప్పగలను. కొన్ని ఉదాహరణలు చెబుతాను. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ రకమైనటువంటి పరిస్థితి జరుగుతున్నది. నేను గౌరవనీయ ముఖ్యమంత్రిగారిని కలిసి స్వయంగా యిచ్చాను - ముఖ్యమంత్రిగారు ఆథరైజ్ చేసి సమరసింహారెడ్డిగారికి కూడ ఒక మెమోరాండం యిచ్చాను. గుంటూరులో వార్నిపాడు వుంది. గత 40 సంవత్సరాలుగా లోకల్ తగాదాలు వున్నవి. అక్కడ యిద్దరు ముగ్గురు మా పార్టీ కార్యకర్తలను దారుణంగా చంపారు - కోర్టుకు పోయేవారిని, వూరిలో వున్నవారిని - మళ్లీ యీ మధ్యన యింకొక ఘటన జరిగింది. ఆ వూరిలో కాంగ్రెస్ కార్య కర్త చచ్చిపోయాడు. అందులో మాకు సంబంధం లేదని చెప్పాము. ప్రకటించాం. కేసు పెట్టుమని చెప్పాము, మరొకసారి చెబుతున్నాను. కాని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఆనాటి బ్రిటిష్ కారాగారవాసంలో వుండిన 65 సంవత్సరాలు నిండిన మా రాష్ట్ర పార్టీ నాయకుడు పుతాంబాక వెంకటపతి గారి భార్య మీద కేసు పెట్టారు. ఆమెకు 55 సంవత్సరాలు వుంటాయి. ఎంత రాజకీయ పక్షపాతమో మనవి చేస్తున్నాను. విచారించుమని చెప్పాము. ఎల్బీ కొరకు చెప్పడం లేదు, ఆ సందర్భములో ఆయన యిక్కడ వున్నాడు. ఆమె మీద ఎందుకు పెట్టారంటే - అంతకుముందు, పోలీసుల అత్యాచారాలకు గురికాబడిన వారిని తీసుకుని సత్యాగ్రహం చేసింది. అది నేరము. ఓహో, యీమె మహిళా సంఘ నాయకురాలు, సందు దొరికిందనే దుర్బుద్ధితో ఆమెను యిరికించారు. ఇది రాజకీయం కాదా అని అడు గుతున్నాను. విచారించుమని చెప్పాను. విచారిస్తామన్నారు. ఇప్పటికైనా ఆలోచన చేయండి. ఈ రకమైనటువంటి పరిస్థితి కనబడుతుందని మనవి చేస్తున్నాను.

ఇకపోతే జనరల్‌గా పోలీసు లాకప్ హత్యలతోపాటు మానభంగాల గురించి అనేక ఉదాహరణలు తోటి సభ్యులు చెప్పారు. నేను మరికొన్ని చెప్పగలను. ఆ వూరిలో హత్య, యీ వూరిలో హత్య, ఆ వూరిలో దోపిడీ, యీ వూరిలో ఆత్మహత్య, ఆ

వూరిలో మానభంగం, యీ వూరిలో అత్తాకోడళ్ల తగాదాలో, కోడలును చంపారని, యిలాంటి వార్తలు రోజు పేపర్లలో చూస్తున్నాము. ఈ అయిదు నెలల్లో హత్యల రేటు పెరిగింది. ప్రతిపక్షపార్టీల మీద దాడులు పెరిగాయి. దానికి కారణం మరొకసారి చెబుతున్నాను. తప్పు ఎవరు చేసినా - ఒకవేల అన్యాయంగా వున్నవారి మీద కేసు ఎత్తివేయవలసింది మీ చేతిలో వుంది - శిక్షించాలి. కాని ఏకపక్షంగా ఒక్క కలంపోటుతో 2400 కేసులు ఎత్తివేసి, ఏ పాపం చేసి అయినా కాంగ్రెస్కొమ్ము కాసిన నాకు భయం లేదనే మనస్తత్వాన్ని మీరు పెంచారు. అది వాస్తవమైన విషయమని మనవి చేస్తున్నాను. ఇక నక్సలైట్సుకు సంబంధిచినంతవరకు మా పార్టీ తరపున మూడవసారి చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారి సమావేశములో కూడ మేము చెప్పాము. బూటకపు ఎన్కౌంటర్సును ఆపుచేస్తామన్నారు. చాలా సంతోషం, వెల్కం చేశాము. విచారణ లేకుండా సంవత్సరాల తరబడి జైల్లలో వున్న వారిని వదిలిపెట్టుమని మేము మొదటినుండి చెబుతున్నాము. ఇవాళనే కాదు, గత పది సంవత్సరాల నుండి చెబుతున్నాము. దానితోపాటు హత్యలు మానుకోవాలి, వ్యక్తి గత హింసావాదం మానుకోవాలి అని నక్సలైట్సు విషయములో కూడ మా పార్టీ మొదటినుండి చెబుతున్నది. మీరు కొన్ని చర్యలు తీసుకున్నారు. ఆ రకమైనటువంటి చర్యలు తీసుకుంటే ఏ హామీ లభించింది అని అడుగుతున్నాను. నక్సలైట్స్ హత్యా రాజకీయలు మానుకున్నారా? మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించినంతవరకు కొన్ని ఉదాహరణలు చెబుతాను. బాహాటంగా ఆయుధాలు తీసుకొని గ్రామాలకు వచ్చి అక్కడ వున్నటువంటి తమ రాజకీయ వ్యతిరేకులను, మా కార్యకర్తలను కొట్టారు. ఈ విషయములో ప్రభుత్వానికి మెమోరాండం యిచ్చాము. ముఖ్యమైన వూర్లు కూడ చెబుతాను. మహబూబ్‌నగర్ జిల్లాలోని తూమికుంట గ్రామములో హరిజన పుల్లయ్యను ఆయన భార్యను, కొడుకులను, ఊసన్న అనే మరో కార్యకర్తను తీవ్రంగా కొట్టారు. అచ్చంపేట మండలంలోని బ్రాహ్మణపల్లిలో మా పార్టీ బలంగా వుంది. అక్కడ ఉన్న కాంగ్రెస్, తెలుగు దేశమువారు కలసి మా పార్టీని ఎదుర్కోవాలని పోయిన పంచాయతి ఎన్నికలలో పోటీ చేశారు. అయినా ఓడి పోయినారు. మా పార్టీ గెలిచింది. ఆ తరువాత తెలుగు దేశములో వున్నవారంతా కాంగ్రెస్ అయినారు. ఏదోరకంగా సాధించాలనే పేరుతో అక్కడ వూరిలో యిద్దరు ముగ్గురు నక్సలైట్సు వుంటే వారిని ఎంకరేజ్ చేసి మొన్న 10వ తేదీనాడు, బందు జరిగినరోజున ఒక ఎకరం వరి పొలాన్ని మేపి, మరొక చోట నుండి వంద మంది లారీలో వచ్చి మా వారిని కొట్టారు. అక్కడ ఒక చోటనే కాదు. మూడు గ్రామాల మీద దాడులు నిర్వహించిపోయారు. దానికి లోకల్‌గా వున్నటువంటి కాంగ్రెస్ భూస్వాములు వత్తాసు యిస్తున్నారు. ఆ రకంగా యిష్టం వచ్చిన పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. నేను అడుగుతున్నాను. మీరు చట్టాన్ని ఏ వ్యక్తి చేతిలోకి అయినా తీసుకోడానికి అనుమతి యిస్తారా? నేను, నిన్ను చంపే స్వేచ్ఛ నాకు వుండాలి. కాని నీవు మాత్రము మాట్లాడకూడదు అనే స్వేచ్ఛ. యిది ఏరకమైనటువంటి వారసత్వ హక్కు

అని అడుగుతున్నాను. నా చేతిలో ఆయుధం వుంటుంది. ఆ ఆయుధం తీసుకువచ్చి నిన్ను బెదిరిస్తాను, బెదిరించినా సరే, నీవు మెదలకుండా వూరుకోవాలి. లేకపోతే నీవు అదే పనికి వూనుకుంటే నేను సహించను అని చెప్పేది ఏ రకమైనటువంటి వారసత్వం అని అడుగుతున్నాను. ఇవాళ అనేక మంది చెబుతున్నారు. మనస్సులో వున్నా, వీరందరు చెప్పరు. కాంగ్రెస్ ఎం.పి.లు చెప్పరు, చెప్పే ధైర్యం లేదు. కాబట్టి మీరు యీ రకమైనటువంటి స్వేచ్ఛను తీసుకొని పోలీసును నిర్వీర్యం చేసి పారేశారు.

సా. 5-50| నేను పోలీసు యంత్రాంగం మీద అంటున్నానంటే మొత్తం పోలీసు యంత్రాంగం అంతా ఆ రకంగా ఉందని నేను అనడం లేదు. పోలీసు యంత్రాంగాన్ని నిర్వీర్యం చేసారు. తెలంగాణాలో ఉన్నటువంటి 9 జిల్లాలలో మీ విధానం శాంతి భద్రతలు లేకుండా చేసింది. మీరు ఏమి చేయదలచుకున్నారో నిర్దిష్టంగా చెప్పండి. పోలీసు అధికారులు అంటూ ఉంటారు. చిన్నదాడి జరిగితే మా మనోనిబ్బరం దెబ్బ తినే విధంగా మీరు దాడి చేస్తున్నారని. ఒక అన్యాయం జరిగిందని మీ నోటీసుకు వస్తే వెంటనే విచారణ చేయించి వాటిమీద చర్య తీసుకోవడం ద్వారా మీమీద ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది. ప్రభుత్వ యంత్రాంగంమీద విశ్వాసం పెరుగుతుంది. ఆ రకమైన పద్ధతులు అనుసరించకుండా క్రిందిస్థాయి కానిస్టేబులు, సబ్ ఇన్‌స్పెక్టరు మక్కెలు విరిగేట్లు రాజకీయంగా తన్నినా మేము దానిని పట్టించుకోము, అది మా పాలసీ అని చెబితే మేము చేయగలిగేది ఏమీ లేదు. అది సరైనటువంటి పాలసీ కాదు. ఇందాక గౌరవనీయులైన శ్రీ సమరసింహారెడ్డిగారు లేచి ఎంత పాసింగు రిమార్కు చేసారండి? మీరు డి.ఎస్.పి. వ్రాసిన కాగితం మాకు ఇస్తారా? ఇవ్వరు, సమర్థించుకుంటారు. దీనిని ఏ పద్ధతులలో అయినాసరే విచారించండి. ఆ రకంగా సమర్థించవద్దు. విచారించి యాక్షను తీసుకుంటామని చెప్పండి. ఈ రకమైన సమర్థన ఎక్కడికి దారి తీస్తుంది? పోలీసు ఉన్నతాధికారుల గురించి మిత్రులు చెప్పారు. నేను ఆవిధంగా అనుకోను. వారు కూడా మనుషులునుంచి వచ్చిన వారే. ఆకాశం నుంచి ఊడిపడిన వారు కాదు, అడవినుంచి వచ్చిన వారు కాదు. ఈ ప్రజలలో వారు ఒక భాగం. మీరు అన్నంతమాత్రాన వారు ఆ రకంగా చేస్తారని నేను అనుకోను. కాని అక్రమాలకు, అన్యాయాలకు తోడ్పడే క్రింది ఉద్యోగస్థులను మీరు ప్రోత్సహించినట్లు అవుతుంది. అది నేను చెప్పదలచుకున్నాను. మీరు అధికారంలోకి వచ్చిన 5 మాసాలలో ప్రత్యర్థుల మీద, ప్రతిపక్ష రాజకీయ పార్టీలమీద మీ దాడులు పెరిగాయి, హత్యలు పెరిగాయి. వీటిని మీరు ఆపుచేయాలి. మీరు ఎన్నిక అయిన తరువాత మాకు ఇష్టం లేదని అనుకున్నా మీరు ప్రభుత్వమే. మేము ఇక్కడినుంచి మాట్లాడడం తప్పదు, మీరు యాక్షను తీసుకోకతప్పదు. ఎన్నికలు వచ్చిన తరువాత మీరు గెలిచారు, 10 సీట్లు ఎక్కువ వచ్చాయి. మేము ప్రతిపక్షంలో ఉన్నాము. మీరు ప్రభుత్వ పక్షంలో ఉన్నారు. శాంతిభద్రతలు కాపాడవలసిన బాధ్యత మీది. అది మరచిపోయి ప్రతిపక్షాలమీద దాడులు సాగిస్తామనే వైఖరి మంచిది కాదు. అది మీకు ఏరకంగానూ

తోడ్పడదని మనవి చేస్తున్నాను. ఆ దాడులను ఆపుచేయాలి. అదేవిధంగా రోజు వారీ జరిగే విషయాలలో అవినీతికి, అక్రమాలకు పాల్పడిన అధికారులపైన కఠినమైన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలలో విశ్వాసం కలిగించాలని నేను మనవిచేస్తున్నాను. నక్సలైట్సు విషయంలో మా పాలసీ గురించి మేము చెప్పాము. చట్టాన్ని మా చేతిలోకి తీసుకుంటామనే పరిస్థితి ఉంటే, అది అనుమతిస్తే అది అరాచకం అవుతుందని మనవిచేస్తున్నాను. వీటిపైన మీ పాలసీ ఏమిటో స్పష్టంగా ప్రకటించాలని కోరుతూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఎస్. రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, ఈనాడు శాంతిభద్రతల విషయంపైన మాట్లాడే అవకాశాన్ని కలిగించినందుకు మీకు నేను అభివందనములు తెలుపుతున్నాను. గత కొద్ది రోజులుగా అటు ప్రతిపక్ష సభ్యులు, ఇటు అధికార పక్ష సభ్యులు మాట్లాడే విషయాలన్నీ నేను వింటూ ఉన్నాను. అందరూ చాలా విషయాలు చెప్పారు. నేను ఒక ఓటరుగా, ఒక మహిళగా, ఒక ప్రజాప్రతినిధిగా మాట్లాడాలని మీ అనుమతి తీసుకున్నాను. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య - ప్రజలకు రక్షణ కల్పించేది ప్రభుత్వంతో పాటుగా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి యంత్రాంగం కూడా అని నాకు బాగా తెలుసు. అధ్యక్షా, మీకు తెలుసు. ఏదైతే ఒక వాతావరణం అలవాటు పడుతుందో - చెడ్డ వాతావరణం కానీయండి, మంచి వాతావరణం కానీయండి - ఆ వాతావరణం నుంచి బైటపడడానికి కొంత వ్యవధి పడుతుంది. ఈవేళ మనం ప్రజాస్వామిక దేశంలో ఉన్నాము. స్వాతంత్ర్యం కలిగిన దేశంలో మనం ఉన్నాము. మనం ఓటు ద్వారా - మన గ్రామాన్ని, మన గ్రామం ద్వారా మన జిల్లాను, మన జిల్లాద్వారా మన రాష్ట్రాన్ని బాగు చేసుకోవడం కోసం, రాష్ట్రాన్ని ముందుకు నడిపించడం కోసం, ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడడం కోసం మనం ఓటు చేస్తున్నామనే విషయం నాకు ఒక ఓటరుగా తెలుసు. అయితే ఒక ఓటరుకు తన ఓటు వేసుకునే హక్కు ఎలాగుంటుందంటే ఒక రైతు తన పొలంలో పంట పండించుకొనడానికి హక్కు తన పొలంమీద ఉంటుందో ఓటరుకు కూడా ఈ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే హక్కు అలాగే ఉంటుంది. ఉదాహరణకు ఒక రైతు తన పొలంలో ఒక పంట వేస్తే ఒక సంవత్సరం అది కలిసి రాకపోతే మరుసటి సంవత్సరం అది మార్చివేసుకుంటాడు. పలనాడు ప్రాంతంలో జొన్నలు సరిగా పండకపోతే మొక్కజొన్నలు వేసుకునేవారు. మొక్కజొన్నలు పండకపోతే పత్తి వేస్తారు. పత్తికి పురుగులు పట్టి పండకపోతే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తే ఆ సంవత్సరం అది మానివేసి మిరపకాయలు వేసుకొంటున్నారు. మిరపకాయలకు ధర లేకపోతే ఇంకొకటి వేసుకుంటారు. ఈ విధంగా పంటలు మార్చుకొని పంట వేసుకునేటప్పుడు సంవత్సర కాలం పడుతుంది. అంటే పంటకు మళ్లీ పొలం దున్నుకోవాలి, విత్తు నాటాలి, మొక్క మొలవాలి. దానికి నీరు పోయాలి, కంచె వేయాలి, మార్చుకోవాలి, అది ఇంటికి రావాలంటే సంవత్సర కాలం పడుతుంది. తన పొలాన్ని చక్కగా

పండించుకొనడానికి ఏవిధంగా సంవత్సర కాలం పడుతుందో ప్రభుత్వాన్ని మార్చుకొని కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడు ఆ ప్రభుత్వం లోటు బడ్జెటులో ఉందా, గత ప్రభుత్వం అప్పులు చేసి వెళ్లిందా, గత ప్రభుత్వంలో శాంతిభద్రతలు ఎలాగున్నాయి, ఒకేసారిగా 4, 5 మాసాలలో మార్పు వస్తుందా? మనిషి మనస్తత్వంలో మార్పు వస్తుందా లేకపోతే పోలీసు యంత్రాంగంలో మార్పు వస్తుందా దానికి ఎంతకాలం పడుతుంది అని ఆలోచన చేయాలి. ఈ ప్రభుత్వం వచ్చి 5, 6 మాసాలు అయినా కాకముందే ఒకేసారిగా శాంతిభద్రతల మీద అన్యాయం అని గగ్గోలు పెడుతూ ఉంటే కొంత అపహాస్యంగాను ఉంటుంది. పాత వాతావరణాన్ని మార్చడానికి కొంత వ్యవధి కూడా పడుతుందని గమనించాలని కోరుతున్నాను. మంత్రుల గురించి కూడా ఈ సభలో మాట్లాడడం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారికి ఈ సభాముఖంగా నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను ఒక ఓటరుగా, ఈ రాష్ట్రంలో ఒక ప్రజాప్రతినిధిగా, ఒక మహిళగా కూడా నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఒక తహశీల్దారును కొట్టిన వాడికి మంత్రి పదవి ఇవ్వలేదు శ్రీ చెన్నారెడ్డిగారు. బాంబులు పట్టుకుని స్వైరవిహారం చేసిన వారికి మంత్రిపదవి ఇవ్వలేదు, అలాగే ఒక పోలీసు అధికారిని కొట్టినవారికి మంత్రిపదవి ఇవ్వలేదు, ప్రశాంతమైనటువంటి జిల్లాలలో బాంబుదాడులు, కారం పొట్లాలు చల్లుకోవడం, రాళ్లు విసురుకోవడం, దౌర్జన్యాలు చేయడంలాంటి పనులు చేసేవారికి మంత్రి పదవులు ఇవ్వలేదు. ఎటువంటి వారికి చెన్నారెడ్డిగారు మంత్రి పదవులు ఇచ్చారంటే సంఘసేవా భావం కలిగినవారికి, సమర్థులైనవారికే, తెలుగుదేశం గాలిలో కూడా 1983, 1985 సంవత్సరాలలో గెలిచినటువంటివారికి మంత్రి పదవులు ఇచ్చారు.

(ఇంట్రప్షన్సు)

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- ఖూనీ చేసినావారికి ఇచ్చారు.

Mr. Deputy Speaker:- No running commentary please.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- నేను ఎవరి పేరు ఎత్తలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది మంచి పద్ధతికాదు. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్సు.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- మీరు మాట్లాడుతున్నప్పుడు మేము ఎవరం ఇవతలనుంచి మాట్లడలేదు.

(ఇంట్రప్షన్సు)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- హౌసును మిస్‌లీడ్ చేస్తున్నారు.

శ్రీమతి ఎస్. రాజకుమారి:- మీరు మాట్లాడుతున్నప్పుడు మేము మాట్లాడలేదు. నేను మాట్లాడితే మీకు భయం అయితే, పిరికిపందలు అయితే మీరు కోర్చుండి. లేకపోతే సభలోనుంచి వెళ్లండి వినకపోతే. నేను చాలా ప్రశాతంగా మాట్లాడుతున్నాను. నేను మాట్లాడితే భుజాలు తడుముకుంటారెందుకు? మీరు వినలేకపోతే బైటకు వెళ్లండి. దయచేసి డిస్టర్బు చేయవద్దు.

Dr. P. Venugopalachari:- Mr. Deputy Speaker Sir....

(ఇంట్రప్షన్సు)

Mr. Deputy Speaker:- Mr. Venugopalachari, your behaviour is too bad.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మేము వెన్నుపోటు పొడవలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శాంతిభద్రతల గురించి మాట్లాడుతూ సభలో డిస్టర్బు చేస్తారు ఎందుకు? ఒక ప్రక్క శాంతిభద్రతల గురించి మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిస్థితులు క్షీణిస్తున్నాయని చెబుతూ మీరు ఇక్కడ పరిస్థితులు క్షీణింపచేయకండి దయ చేసి.

శ్రీమతి ఎస్. రాజకుమారి:- అధ్యక్షా, వెన్నుపోటు గురించి నాకు గుర్తుచేసారు. మంచి పాయింటు ఇచ్చారు. నేను మరచిపోయిన పాయింటు ఇక్కడ చెప్పాలి అనుకొంటున్నాను. అధికారం పోయిన తరువాత అధికారంలో ఉన్న పార్టీలోకి నేనువెళ్లలేదని మనవి చేస్తున్నాను. అధికారంలో ఉండగానే ఆత్మాభిమానంతో బైటకు వచ్చాను నేను. అధికారం పోయిన తరువాత అధికారంలో ఉన్న పార్టీలోకి వచ్చినవారు వెన్నుపోటు గురించి అడిగే హక్కు లేదు.

సా. 6-00 కాంగ్రెసు పార్టీలోకి ఫిరాయింపులు చేసి, కాంగ్రెసు పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారితో తెలుగు దేశం పార్టీ పుట్టిందని గుర్తు చేస్తున్నాను. దయచేసి నన్ను రెచ్చగొట్టి ఉపన్యాసం పెంచకండి.

(ఇంట్రప్షన్సు)

(శ్రీ ఎస్. వేణుగోపాలాచారి అధ్యక్షా, ...)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రన్నింగ్ కామెంటరీ వద్దు - మిస్టర్ వేణుగోపాలాచారి గారూ, దయచేసి కూర్చోండి - Your behaviour is bad.

శ్రీమతి ఎస్. రాజకుమారి:- అధ్యక్షా, నేను చాలా ప్రశాంతంగా మాట్లాడుతున్నాను. నేను ఎవరి పేర్లు చెప్పలేదు. వారు మాట్లాడుతున్నప్పుడు నేను

మాట్లాడలేదు - మా సభ్యులు ఎవరు మాట్లాడలేదు. భోడేపూడి వారు మాట్లాడుతున్నప్పుడు, చంద్రశేఖర్‌గారు మాట్లాడుతున్నప్పుడు నేను మాట్లాడలేదు. నేను ఏమన్నానని భుజాలు తడుముకోవాలి? ఈ విధంగా దౌర్జన్యం చేసిన వారికి, దోపిడీ చేసిన వారికి, మంత్రి పదవులు ఇవ్వలేదు. చాలా మంచి వారికి ఇచ్చారు. 1983లో గెలిచిన వారికి ఇచ్చారు. 1985లో ఓడిపోయినా కోర్టు ద్వారా గెలిచిన వారికి ఇచ్చారు. అంతేకాకుండా - కుక్కను పెట్టి గెలిపిస్తా. చెప్పను పెట్టి గెలిపిస్తాను అని విర్రవీగిన వారిని అణచి మట్టికరిపించిన వారికి మంత్రి పదవి ఇచ్చారు చెన్నారెడ్డిగారు. అటువంటి వారికి ఇచ్చారు. మంచిపేరు ఉన్నవారికే ఇచ్చారు కాని క్రిమినల్ కేసులు ఉన్నవారికి ఇవ్వలేదు.....

(Dr. S. Venugopala Chair:- Mr. Deputy Speaker, Sir...)

(ఇంటరప్షన్సు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మిస్టర్ చారీ, మీ ఉపన్యాసానికి అవకాశం లేదు. Please behave in a decent manner Mr. Venugopala Chary.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవ ప్రతిపక్ష నాయకులు చాలా మంది మాట్లాడుతున్నప్పుడు, చాలా విషయాలు చాలా అభ్యంతరకరంగా ఉన్నప్పటికీ, మేము నిశ్శబ్దంగా విన్నాము. కావాలంటే అప్పటికప్పుడు మా సభ్యులు కూడా లేచి చెప్పగలరు గాని అది సాంప్రదాయం కాదని, పద్ధతి కాదని నిశ్శబ్దంగా విన్నాము. అదే పద్ధతిలో మా సభ్యులు కూడా మాట్లాడేటప్పుడు మేము ఏ సహృదయముతో మీరు చేసే విమర్శల స్వీకరించామో, మా సభ్యులు చేసే విమర్శలు కూడా మీరు సహృదయంతో స్వీకరించే తత్వం అలవర్చుకుంటే బాగుంటుంది. ఒకరు మాట్లాడేప్పుడు ఒకరు డిస్టర్బ్ చేయవద్దు. అన్‌పార్లమెంటరీ ఉంటే మీ దృష్టికి తీసుకురావచ్చు. పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం విమర్శ చేసుకునే హక్కు ఉంది. మీరు విమర్శ చేస్తున్నప్పుడు అభ్యంతరకరంగా ఉన్నా మేము అభ్యంతరం చెప్పలేదు. నిశ్శబ్దంగా విన్నాము. మీరు అలా వింటే బాగుంటుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మా మొర చెప్పకోడానికి ఎక్కువ టైము అడిగాము - దానిని ఉపయోగించుకొని మీరు . . .

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నాగేశ్వరరావుగారూ, మూతులు నాకడం అన్నా విన్నాము - ఇప్పుడు మా సభ్యులు ఏమి అన్నారు?...

శ్రీమతి ఎన్. రాజకుమారి:- నేను ఎవరి పేరులు ఎత్తడం లేదు. ఎవరినీ నిందించాలని కాదు. మాట్లాడేప్పుడు డిస్టర్బ్ చేయద్దని కోరుతున్నాను. ఒక మంచి

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసినందుకు చెన్నారెడ్డిగారికి మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. విప్లవకారుల గురించి నక్సలైట్ల గురించి చెప్పారు. నేను గాని, ఈ ప్రభుత్వంలో ఉన్నవారు గాని, ముఖ్యమంత్రి గాని నక్సలైట్లను దేశభక్తు లని పొగిడింది లేదు, దుర్మార్గులని నిందించింది లేదు. ఎవరైనా కొన్ని పరిస్థితులలో కొంత వాతావరణంలో మార్పు వస్తుంది. ఇప్పుడు రకరకాల పార్టీలు పెట్టుకొంటూ ఉంటారు. వారి సిద్ధాంతాలు చెప్పుకుంటూ ఉంటారు. ఒక రకమైన పార్టీ వారికి ఉంది. వారు కూడా ప్రజలలోకి పోకుండా ఎక్కడో అడవులలో ఒక పరిస్థితులలో ఉంటున్నారు. కొన్ని తీవ్రమైన పరిణామాల్లో ఉంటున్నారు. వారికి ఒక అవకాశం ఇచ్చి చూడాలనుకొంది ప్రభుత్వం గాని ప్రజలను ఇబ్బంది పెట్టాలనికాదు. మీకు తెలుసు గత ఏడు సంవత్సరాలలో మండల అధ్యక్షులు ఘోరంగా చచ్చిపోయినప్పుడు చలించని వారు, పోలీసు కానిస్టేబులు, ఇన్స్పెక్టర్ చచ్చిపోతే చలించని వారు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి పార్టీ ఎమ్మెల్యేను వారు తీసుకువెళ్తే, వారి భార్య చేత నిరహారదీక్ష చేయించి గందరగోళం చేస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఆ అమ్మాయి మా తెనాలి ప్రాంతానికి చెందినవారే. భర్తను తీసుకువెళ్తే బాధ ఉంటుంది. కాని వారు ఉన్నప్పుడు ఒక మండల అధ్యక్షుడు చచ్చిపోతే ఆ భార్య కడుపుశోకానికి ఆనాడు బాధ ఎందుకు లేదు? ఎందుకు చెపుతున్నానంటే - ఇవాళ్ల నక్సలైట్లు ఏదో బయటికి వస్తున్నారు. మీటింగులు పెట్టుకుంటున్నారు, ప్రజల మధ్యకు వస్తున్నారు అని ఈ ప్రభుత్వాన్ని నిందిస్తున్నారే - అందుకే నా అభిప్రాయం చెప్పదలచుకున్నాను - వారు ప్రజల మధ్యకు రావచ్చు. మీటింగులు పెట్టుకోవచ్చు. ఒక కళాకారుడు పాడుతున్నప్పుడు ఆపాట వింటానికి రావచ్చు, వారు చెప్పేది వింటానికి రావచ్చు. కొంపలు అంటుకుపోవు. ఇది ప్రజాస్వామ్య దేశం. ఇది స్వతంత్ర దేశం. ఎవరైనా మాట్లాడుకోవచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా ....

శ్రీమతి ఎన్. రాజకుమారి:- మీకు సంబంధం లేదు - నేను మిమ్మల్ని అనలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పాలసీ మీద మాట్లాడుతున్నారు.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- మీ సభ్యులు మాట్లాడేప్పుడు ఎవరూ డిస్టర్బ్ చేయలేదు. మిమ్మల్ని ఎవరు అన్నారు?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- శాంతి భద్రతలు లేవని మీ వారే మాట్లా డుతున్నారు.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- నాకు చాలా గర్వంగా ఉంది - నేను మాట్లా డుతుంటే ఎంత భయపడుతున్నారు అని. బయపడటం కాకపోతే, భుజాలు తడుముకోవటం కాకపోతే ఏమిటి?

చూస్తుంది. అయితే, గత ప్రభుత్వంలో జరిగిన వాతావరణం యీనాడు ఒకసారిగా మారడానికి పోలీసు యంత్రాంగానికి చేతకాదు. రాజకీయ నాయకులకు చేతకాదు. నా నియోజకవర్గం వినుకొండలో ఎన్నికలప్పుడు ఉన్న వాతావరణం యీనాడు మారి పోయింది. ఎన్నికలు అయిపోయిన తర్వాత మరల రీపోలింగ్ జరిగింది. రాష్ట్రంలో 45 బూతులకు రీపోలింగ్ జరిగింది. వినుకొండలో, తమరు కూడూ వచ్చినారు మీ ఎన్నిక ప్రకటించకపోయినా, మీరు ఎన్నికలలో అలసిపోయినా కూడూ వచ్చినారు. మీరే సాక్ష్యం బాంబులు వేయగా కొంతమంది మరణించిన సంగతి మీకు తెలుసు. వినుకొండలో పల్నాడు ప్రాంతంలో ఉన్న సంగతి కూడా మీకు తెలుసు. నర్సరావుపేటలో కాసుల కృష్ణారెడ్డిగారి మీద యే విధంగా దాడి జరిగింది, కేశవరం నుండి అనేక గ్రామాలలో యే విధంగా దాడి జరిగింది, పదిరకుప్పం, నీరుకొండ, కారంచేడు, రెడ్డి చింతల, నడికూడి, బండారువల్లి అనేక ప్రాంతాలలో 7 సంవత్సరాలలో యే విధంగా మారణహోమం జరిగింది మీకు తెలుసు. మహిళలు, పిల్లలు పొలాల్లోకి పారిపోయిన సంగతి మీకు తెలుసు. ఈ మధ్యనే ఆత్మకూరులో జరిగింది అంటే బాధగానే ఉంది. కాని గత 7 సంవత్సరముల ప్రభావం పల్నాడులో పోలేదు నా అదృష్టమో, లేక నా నియోజక ప్రజల అదృష్టమో కాని ఎలక్షన్ అయిపోయిన తర్వాత సామరస్య భావంతో 110 గ్రామాలలో పర్యటించి మీ మాంగల్యాలు యెందుకు త్రెంచుకుంటారు? మీ ఊరిని యెందుకు వదిలిపెడతారు? ఒక స్వార్ధపర రాజకీయ నాయకుడు కాని ఆప్రక్క నియోజకవర్గం నుంచి రెచ్చగొట్టే నాయకుని కోసం కాని మీరెందుకు బలి అవుతారు. మీరంతా ప్రశాంతంగా ఉండాలని వారినందరిని కూర్చోబెట్టి కోరినాను. మీరందరూ నిన్నటివరకూ అభ్యర్థులు కావచ్చును. యీనాడు నన్నపనేని శాసన సభ్యురాలుగా చేత్తులెత్తి నమస్కారం చేస్తూ యీ వినుకొండ ప్రాంతంలో కాదు యీ పల్నాడు ప్రాంతంలో బాంబు దాడులు ఉండడానికి వీలులేదని అన్ని పార్టీల వారిని పిలిచి మాట్లాడినాను. పత్రికాముఖంగా ప్రకటన చేశాను. నా అదృష్టం బాగా ఉండి నన్ను గెలిపించిన నా నియోజకవర్గం ప్రజలు అక్కడ ప్రశాంత వాతావరణం తీసుకుని వచ్చినారు. అక్కడున్న అన్ని పార్టీల వారు సహకరిస్తున్నారు. వినుకొండలో ప్రశాంత వాతావరణం వచ్చింది. అది అన్ని చోట్ల రావాలి. అది యీ ప్రభుత్వం యొక్క ఘనత. అక్కడ పోలీసు ఆఫీసర్స్ మంచివారుగా ఉండడం వల్ల అక్కడ ప్రజలలో వాతావరణం మారింది. ప్రతి చోట మార్పు తీసుకువచ్చి ప్రశాంత వాతావరణం కావలన్నప్పుడు వస్తుంది. కాని ఒక ప్రక్క గతంలో రెచ్చగొట్టిన వాతావరణంలో యీనాడు ఒక్కసారిగా మార్పు రావాలంటే వచ్చేది కాదు. అందరూ సహకరించాలి. ఏదో ఎలుగెత్తి మాట్లాడితే అపహాస్యంగా ఉంటుంది.

అట్లాగే పోలీసు వ్యవస్థ గురించి చాలామంది చెప్పినారు. యిక్కడ గత 4,5 మాసాలుగా జరిగినటువంటి ఉదాహరణలు యెన్నో చెప్పినారు. ఆడవాళ్ల మీద దాడులు

జరిగినవి మీకు తెలుసు. గన్నవరం దగ్గర నుంచి గండిపేట వరకు, విడమనూరు నుంచి నిమ్మకూరు వరకు నర్సరావుపేట నుంచి నాచారం వరకు ఎక్కడ తిరిగినా పట్టపగలు లేదు, రాత్రి అని లేదు పనికి వెళ్లలేరు. బ్యాంకు దోపిడీలు, బస్సులు దోపిడీలు, ఆడవారి మెడల్లో గనలు త్రెంచుకోవడం దీనిక ముఖ్యమంత్రిగారి తరపున హోమ్‌మంత్రి సమరసింహారెడ్డిగారు చెబితే బాగా ఉంటుంది. ఎందుచేతనంటే గత 7 సంవత్సరముల నుంచి యిప్పటివరకు యేమి జరిగింది చెబితే బాగుంటుంది. కారణం యేమిటంటే దాడి యేవిధంగా ఉంటుంది. దౌర్జన్యం యే విధంగా ఉంటుంది మీకు తెలుసు. ఈనాడు స్వేచ్ఛజీవులు యీ కాంగ్రెసు ప్రభుత్వంలో ఉన్నారని అనుకుంటున్నాను. ఎవరయినా స్వేచ్ఛగా సంచరించే వాతావరణం యీనాడు ఉంది. ఒకనాడు మీటింగులో మాట్లాడుతూ ఉంటే రాళ్లు వేశారు. బయట ప్రయాణం చేస్తూ ఉంటే రాళ్లు వేశారు. పార్టీ మారితే రాళ్లు వేశారు. కాని పార్టీ మారింది. ప్రభుత్వం వచ్చింది. పార్టీ మారినవారితో కాకపోతే ప్రభుత్వం యెట్లా వస్తుంది? ఈనాడు ప్రజలు వారి అభిప్రాయలను మార్చుకున్నారు, యీ ప్రభుత్వం పనికిరాదు అన్నారు, యీ పార్టీ బాగాలేదని త్రోసిపారవేసి మరో ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. ఆ విధంగా ఎన్నుకునే హక్కు ప్రజలకు ఉంది. అదేవిధంగా నాయకులు కూడా అంటే, జయపాల్‌రెడ్డిగారు జనతాదళ్ ఉన్నప్పుడు రామక్రిష్ణాహెగ్డేగారు యే పార్టీ నుంచి వెళ్ళినారు. యీ విధంగా పార్టీ మారకపోతే ప్రభుత్వాలు యెట్లా మారుతాయని అడుగుతున్నాను. పార్టీ మారినంత మాత్రాన వెన్నుపోటు పొడిచినారని, నిజంగా మేము యేదో పార్టీ మారితే కత్తి తీసి వెన్నుపోటు పొడిచినామని మా గుండెలలో కత్తులు దించడానికి ప్రయత్నం చేస్తే అది యెట్లా ప్రజాస్వామ్యం అవుతుంది? మీరు ఆలోచన చేయండి. ఒకనాడు ఒక శాసన సభ్యురాలు యింటిమీద పావురాలు శాంతి కపోతాలుగా మనము ఆలోచన చేస్తాము. యీనాడు అక్కడ యే ప్రభుత్వము అయినా కాని, యెవరయినా కాని, శాంతి వాతావరణం నెలకొల్పేటప్పుడు కాని, మనము జండాల మీద పావురాన్ని ఎగరవేస్తాము. కాని నాయింటిలో పెంపుడు పావురాన్ని తెలుగుదేశం కార్యకర్తలు రెక్కలు విరిచి పీకలు తీసి చంపివేశారు. అప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? "నేను తప్పు చేస్తే నన్ను చంపడానికి ప్రయత్నం చేయవచ్చును కాని నా బిడ్డల మీద పెట్రోలు పోసి చంపడానికి ప్రయత్నం చేస్తే నా మరిది అక్కడ యేమి చేయాలో అర్థం కాక అడ్డం నుంచొని నా ప్రాణం తీసిన తర్వాత నా అన్న బిడ్డల ప్రాణం తీయమని అడ్డం నిలబడినాడు. ఇది యీనాడు పేపర్లో కూడా వ్రాసినారు. ముసలి అత్త, మామలను కూడా చంపబోతే రాజకుమారి మరిది అడ్డం వచ్చి గడ్డపలుగు పెట్టుకుని ఎదుర్కొన్నాడు యేమి చేయాలో తెలియక అతనికి గడ్డపలుగు తప్ప మరియే ఆయుధం దొరకలేదు. ఇటువంటి నీచాతినీచమైన సంస్కృతి పార్టీ నుంచి మారి కాంగ్రెసు నుంచి తెలుగుదేశానికి మారవచ్చును, మామగారు యెక్కడ నుంచి పోటీచేస్తున్నా ప్రగల్భాలు పలకవచ్చును, ఓడిపోయినా మరల అధికారంలోకి

రావచ్చును, కోర్టు ఫీ కొట్టినా కర్షకపరిషత్తులో వేయించుకోవచ్చును కాని అర్హత లేకపోతే పి హెచ్ డి ఉందని అబద్ధాలు చెప్పవచ్చును, కాని యిక్కడ మంత్రులకు అర్హత లేకుండా మంత్రిపదవి యిచ్చినారని అంటే మేము నమ్మేటంత పిచ్చివారము కాము. చెవిలో పువ్వు పెట్టుకునే వారము కాము. మనము రాజకీయ చైతన్యం కల్గినవారము. ఏదైనా వాస్తవాలు మాట్లాడుకోవాలి. ఈనాడు ఒక పార్టీ మారితే యెవరయినా ప్రజాస్వామ్యంలో పార్టీ మారే హక్కు ఉంది. ప్రపంచంలో యే కమ్యూనిస్టు దేశాలే కాదు యే దేశంలో అయినా అన్ని రకాల పార్టీలు మారేటటువంటి పరిస్థితి ఉంది. ఈనాడు మధుదండావతియే కాదు, జార్జిఫెర్నాండెంజే కాదు అనేకమంది పెద్దలు పేర్లు చెప్పవచ్చును. సోషలిస్ట్ సభ్యులే జనతాలోకి వెళ్లినారు. ఆ తర్వాత లోక్ దళ్ గా బి.జె.పిగా రకరకాలుగా విడిపోయారు. అట్లాగే కాంగ్రెసు పార్టీ కూడా రకరకాలుగా విడిపోయింది. కాదనడం లేదు. ఎందుచేతనంటే యిది ప్రజాస్వామ్య దేశం. రాజకుమారి మారింది కాబట్టి వెన్నుపోటు పొడిచిన రాజకుమారి అని అవహేళన చేస్తూ ఉంటే నేను భయపడే దానిని అయితే యీనాడు ఎం.ఎల్.ఏ. గాను చీఫ్‌విప్‌గాను మీ ముందు ఉండేదానిని కాను. విమర్శలను సవాలుగా తీసుకున్న వ్యక్తిని నేను. ఆత్మవంచన చేసుకునే దానిని కాను. ఆత్మపరిశీలన చేసుకునే వ్యక్తినని మనవిచేస్తున్నాను. చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో ఒకవేళ యీ ప్రభుత్వం యెవరికయినా నచ్చకపోతే చెన్నారెడ్డిగారి మీద యెవరికయినా అసంతృప్తివస్తే ఒకవేళ యెవరియినా ఆత్మాభిమానం దెబ్బతీస్తే, దెబ్బతిన్నదని అనుకుంటే నిర్భయంగా వెడతారు. కాని ఎం.ఎల్.ఏలు మీద, మంత్రుల మీద దాడులు చేస్తారని కాని, అక్రమ సంబంధాలు అంటగడతారని కాని భార్యాభర్తలను విడదీయడానికి ప్రయత్నం చేస్తారని కాని పార్టీ మారినారని వారి పేరుమీద దాడులు చేయించి వారి* ఫర్నిచరు కుక్కపిల్లలను, పావురాలు దగ్గర నుంచి నాశనం చేస్తారని కాని అటువంటి వాతావరణం యీ ప్రభుత్వంలో ఉండదు. ప్రశాంత వాతావరణం ఉంటుంది. ఈ మంత్రివర్గానికి ఒక విషయం చెబుతున్నాను. గత ప్రభుత్వానికి గుణపాఠం తెలిపేటట్లు వారు చేసిన దాడులు, అక్రమాలు యివన్నీ గుర్తు పెట్టుకుని ముఖ్యంగా హరిజనుల మీద, బలహీనవర్గాల వారి మీద దాడులు జరగకుండా చూస్తామని న్యాయం జరిగేటట్లు చూస్తామని వాగ్దానం చేయాలి. ఈప్రభుత్వం గురించి బోడెపూడి వారు తదితరులు అనేకమంది చెప్పినారు. వారికి చెప్పే హక్కుంది. కాని ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీకి విమర్శించే హక్కు లేదు. తతిమ్మా ప్రతిపక్ష నాయకులు కూడా చెప్పవచ్చును. ఏందుచేతనంటే వారు ఒకప్పుడు వీరిమీద 100 చార్జ్‌షీట్స్ బి.జె.పి. వారు దాఖలు చేసినారు. కాబట్టి వారికి చెప్పే హక్కు లేదు. మాకు చెప్పుకునే హక్కు యెందుకు ఉందంటే గత ప్రభుత్వంలో అన్యాయం జరిగింది కాబట్టి దానిని గురించి చెప్పుకునే హక్కు ఉంది. ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని, అన్యాయం ఎక్కడ జరిగినా యీ పోలీసు యంత్రాంగం గత ప్రభుత్వంలో వాతావరణాన్ని మార్చుకుని కాంగ్రెసు ప్రభుత్వం వచ్చింది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కాపాడాలని కోరుకుంటూ మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు :- అధ్యక్షా, నన్నపనేని రాజకుమారి గారు మాట్లా డిన తర్వాత నేను శాంతిభద్రతల గురించి మాట్లాడాలో, యాంటీ డిఫెక్షన్ బిల్లు గురించి మాట్లాడాలో నాకు అర్థం కాలేదు. ఏదైనా యాంటీ డిఫెక్షన్ బిల్లు గురించి మాట్లాడవలసిన అవసరం లేదు, అనుకుంటాను. ఎందుచేతనంటే ముఖ్యమం త్రిగారు గతంలో మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం మన సంస్కృతి అన్నారు. 1984లో ఎన్.టి.ఆర్‌గారి నేతృత్వంలో వారి కరీంనగర్ పార్లమెంటరీ నియోజ కవర్గంలో కంటెస్ట్ చేయడం జరిగింది. నేను కూడా చేసినాను. ఇది యీనాడు చర్చించవలసిన అవసరం లేదు. ఏది యేమైనప్పటికి యీనాడు శాసనసభలో చాల్లా సార్లు ఒక రాజకీయపార్టీ కార్యకర్తల మీద జరిగినటువంటి అత్యాచారాలు గురించి చర్చలు చేస్తున్నాము కాని యీనాడు యే పార్టీకి సంబంధించినటువంటి కోట్లాది ప్రజలు ఆంధ్రదేశంలో ఉన్నారని; వారికి శాంతిభద్రతలు అవసరం అని శాంతిభద్రతలు లోపించడం వల్ల వారెంటువంటి బాధలు అనుభవిస్తున్నారు అన్న అంశం గురించి అవసరం లేదిని, 304 క్రింద మరి యే విధంగానో యివి దృష్టిలో పెట్టుకుని చర్చ జరుగుతుందని దానిమీద ఒకపార్టీవారు యింకొక పార్టీ వారు దుమారం లేపుకుంటు న్నారని కాని మా శాంతిభద్రతల విషయం గురించి మాట్లాడడం లేదని బాధ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం ప్రధానంగా కాంగ్రెసు పార్టీగాని, తెలుగుదేశం పార్టీ గాని మిగతా అన్ని పార్టీలు గాని, తమ ప్రాణంతో సభ్యత్వం యిచ్చేటప్పుడు కాని, యిచ్చిన తర్వాత కాని యిటువంటి నేరప్రవృత్తి కల కార్యకర్తలను పెద్ద పోస్టులు అలంకరించిన వారిని ఛేజ్ చేయకపోతే యిటువంటి పరిస్థితి యే వస్తుంది.

సా.6-20 | కాబట్టి ఈ సభాముఖంగా మనవి చేసేది ఏమిటంటే – రాజకీయ పార్టీలు తమ తమ రాజకీయ భావాలతో ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తాము అనే ఆశతో అన్ని పార్టీలు వారు అంటున్నారు. సిద్ధాంతపరమైన విధానంతో అంటున్నారు. కాని నేర ప్రవృత్తి అన్న వారిని, ఖూనీ కేసులో ఉన్న వారిని, డెకాయిట్ చేసే వారిని పార్టీలోనికి ఏమాత్రం తీసుకోకూడదని చెక్ చేయవలసిన అవసరం ఉందని నేను అన్ని పార్టీల వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయ నాయకులకు అటువంటి భావం ఉండకూడదని మనవి చేస్తున్నాను. ఈనాడు శాసనసభలో 304 మీద చర్చలు జరు గుతున్నాయి. ఏదైనా ఒక గ్రామంలో ఆరుగురు, పది మంది చనిపోయినప్పుడు – దాని మీద 304లో చర్చ చేయడానికి వారు ఏ పార్టీ వారు, కారకులు ఎవర నేది, — ఆ డెకాయిట్స్ మీద చర్చ జరగడం లేదు. శాసనసభలో ఉన్నటువంటి పార్టీ నాయకులు వ్యక్తులు కాబట్టి ఆ నేరము హైలైట్ చేయలేని పరిస్థితి ఏర్పడింది. This is my humble appeal to all the political parties. We have to take abundant care while enrolling membership.

మనవి చేస్తున్నాను. నన్నపనేని రాజకుమారి గారి చెప్పినట్లు – ఏడు సంవత్సరాలు తెలుగుదేశం ప్రభుత్వం హయాములో వేసారిపోయారు – కాబట్టి లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఈ పార్టీలో బాగుంటుందనే భావన సరియైనది గాదని మనవి చేస్తున్నాను. నేర ప్రవృత్తి గలిగిన వారు, రేప్ చేసే ప్రవృత్తి కలిగిన వారి యన్.టి. రామరావు గారు ముఖ్యమంత్రి అయినా మర్డరు చేయకూడదని అనుకోడు, శ్రీ చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రి అయినా డెకాయిట్స్, రేప్స్, మర్డర్సు చేయకూడదని అనుకోడు. యిది సమాజ భావంతో ముడపడి ఉన్నదని మనవి చేస్తున్నాను. అతనికున్నటువంటి నేరప్రవృత్తి ఎవరు వచ్చినా మానుకోడని, రాజకీయాలలో వారిని ఉపయోగించిననాడే యిటువంటి జరుగుతాయి. వీటిని అరికట్టాలనే ఉద్దేశ్యం అవసరం ప్రభుత్వానికి ఉంది. యిది సమాజ భావంతో ముడిపడి ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్రములో మొత్తం పోలీసు వ్యవస్థ అంతా నిస్సహాయస్థితిలో ఉంది. ఒక ప్రభుత్వము వస్తే ఒక పద్ధతిగా ఆలోచిస్తుంది. యింకొక ప్రభుత్వం వస్తే యింకొక రకంగా పోవలసి వస్తుంది. రాజకీయంగా ఒక్కొక్క ప్రభుత్వం పోలీసు యంత్రాగాన్ని ఈ విధంగా ఉపయోగించుకుంటున్నది. బడాయిగడ్డలో కొంతమంది రేప్‌కు గురి అయ్యారనే విషయం యిక్కడ ప్రస్తావనకు వచ్చింది. కోర్టు ఆవిషయాన్ని తేల్చుతుంది. యిట్లాగే ఎన్నో అత్యాచారాలు జరిగినవి. బడాయిగడ్డలో రేప్ జరగలేదని డి.ఐ.జీగారు అంటున్నారు. కరీంనగరులో యల్లారెడ్డిలో కొంతమంది కానిస్టేబుల్స్ మీద రేప్ కేసెస్ for outraging the modesty బుక్ చేస్తే – వీటిని 37 సెక్షన్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. కోర్టులో కేసు తీర్పు వచ్చేవరకూ వేచి ఉండాలి. రేప్ జరుగలేదని అధికారులు అంటున్నారు. మంత్రిగారు రేప్ జరుగలేదని అంటున్నారు. రాజ్యాంగబద్ధంగా హక్కు లేదు. యల్లారెడ్డి పేట గ్రామంలో పోలీసు అధికారులు రేప్ జరగలేదని చెప్పారు. ముఖ్యమంత్రిగారు, హోం మినిస్టరు గారు, ఈ విధంగా పోలీసు వారు చెప్పారంటే – తరువాత పోలీసు వారు శాంతిభద్రతలు పరిరక్షించే విషయంలో ప్రమాదకరమైన పరిస్థితులు ఉంటాయి. అటువంటి నిస్సహాయస్థితి కలిగించడం మంచిదికాదు. యల్లారెడ్డిపేట కరీంనగరు పోలీసులు మీద కరీంనగరులో 37 సెక్షను క్రింద కేసు బుక్‌చేశారు. ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే లా అండ్ ఆర్డర్ బ్రేక్ అయినదని, లూటీలు, గృహదహనాలు, మర్డర్స్ జరుగుతున్నా పోలీసు వ్యవస్థ చాలా నిర్లిప్తతగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో నక్సలైట్లు విధ్వంసకాండే కాకుండా పోలీసు వారి దగ్గర నుంచి ఆయుధాలు తీసుకుని పోతూ ఉంటే వారు ఏమి చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డి.ఐ.జి, యస్.పిలు పెద్ద ర్యాంకులో ఉన్నవారు ఉంటే ఉండవచ్చు కాని, లోయర్ ర్యాంకులో ఉన్నటువంటి వారు చాలా నిస్సహాయస్థితిలో ఉన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందింది. వారిలో నిర్లిప్తత ఉంది. హైలెవెలు కమీషను ఏర్పాటు చేసి పోలీసు వ్యవస్థలో ఉన్నటువంటి పొరపాట్లు

ఏమిటి? కాన్‌ఫ్రంటేషన్సు ఉన్నాయా? సరియైన అవకాశాలున్నాయా, లేహా అనే విషయాలు పరిశీలన చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా హైలెవెల్ కమీషను చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. శాంతిభద్రతల సమస్య స్టేటుమెంట్లు, చర్చలు వలన తీరేది కాదు. ప్రభుత్వపరంగా కొన్ని చట్టాలు చేయాలి. వాటిలో ఆచరణ పెట్టాలి. అందుకు చర్యలు తీసుకోవాలి. బోగస్ ఫైనాన్స్ కంపెనీల సమస్య వచ్చినప్పుడు మంత్రిగారు స్పష్టముగా ఒక ప్రకటన చేశారు. చర్యలు తీసుకోవాలని చెప్పారు. అందుకు అభ్యంతరం ఏమి చెప్పడం లేదు. బోగస్ కంపెనీలు కొన్ని కోట్ల రూపాయలు ఆర్జించి రాష్ట్రంలో పారెలెల్ బడ్జెట్ నడుపుతున్నారు. కష్టపడి సంపాదించిన వారికి ధననష్టము జరుగుతున్నది. దీనికి పటిష్టమైన చట్టాలున్నప్పటికి బోగస్ కంపెనీలతో పోలీసులు కుమ్మక్కై వారు కొన్ని కోట్ల రూపాయలు సంపాదించుకున్న తరువాత వారు వేరే రాష్ట్రాలకు పారిపోతూ ఉంటే మనం ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నాము. బోగస్ కంపెనీల మోసపు వ్యవహారాలు అరికట్టడానికి ఒక చట్టాన్ని తీసుకుని రండి. నా దగ్గర యిట్లాగు మోసపోయిన వారి పిటీషన్లు ఎన్నో ఉన్నాయి. అవి తమ ద్వారా సమరసింహారెడ్డి గారికి పంపుతున్నాను. డిటెయిల్స్ పంపించుతున్నాను. స్వర్గఫైనాన్స్, మేకాఫైనాన్స్, షాలిమార్ ఫైనాన్స్ కోట్ల రూపాయలు వీరి వద్ద వసూలు చేసి వీరిని సర్వ నాశనము చేసి వీరికి బకాయీలు పెడుతున్నారు. యిటువంటి వారి మీద చర్యలు తీసుకోవాలని యిటువంటి బోగస్ ఫైనాన్స్ కంపెనీలు అరికట్టాలని కోరుతున్నాను. చిట్‌కంపెనీలకు వేరుగా చట్టము ఉంది. (కాగితాలు ఉపసభాపతి అందచేశారు) ఫైనాన్స్ కంపెనీ చట్టములోని వీక్ ప్రొవిజను ఆధారంగా వారు రిజిస్ట్రేషను చేయించుకోగలుగుతున్నారు. గ్రామ గ్రామానికి బోగస్ కంపెనీలు వస్తున్నవి. మనీ లెండింగు ప్రొహిబిట్ చేసినప్పటికి విపరీతమైన వడ్డీ వసూలు చేస్తున్నారు. సమగ్రమైన చట్టము తీసుకొని రావాలని కోరుతున్నాను. ఆర్.టి.సి గురించి అభినందిస్తున్నాను. ఆర్.టి.సి బస్సులు కాల్చడం చాలా తక్కువగా ఉన్నాయి. 1983 సంవత్సరంలో 132 ఆర్.టి.సి బస్సులు కాల్చితే 1989 సంవత్సరములో 76 బస్సులు తగుల బెట్టారు. 1990 సంవత్సరంలో 6 బస్సులు మాత్రమే కాల్చారు. అత్యాచారాలు జరిగేది మొట్టమొదట స్త్రీల మీద, రెండవది బస్సుల మీద పడి తగులబెట్టడం. ఏ రాజకీయ నాయకులకుగానీ, ఏ పార్టీ వారికికాని కోపము వచ్చినా మొట్టమొదట ఆర్.టి.సి బస్సుల మీద రాళ్లు వేయడం జరుగుతుంది. ఏ పార్టీకి కోపము వచ్చినా ముందు ఆర్.టి.సి బస్సుల మీద పడతారు. అటువంటిది వాటి మీద పడడం తగ్గింది. అఫ్‌జల్‌గంజ్ నుంచి బస్సును హైజాక్ చేసి అక్కడ బస్సును పగలగొట్టి వదలివేయడం జరిగింది. అందుకు ప్రభుత్వాన్ని అభినందిచాలి. స్త్రీల పట్ల అత్యాచారాలు గురించి ఈ శాసనసభలో చర్చ వచ్చినప్పుడు ఒక నోట్ యిచ్చినారు. సమరసింహారెడ్డి గారు చెబితే అధికారులు ఆవిధంగా తయారు చేశారు. There is no list. It is a very unhappy situation in the State.

పోలీసు వారు ఉన్నారు. రాజకీయ పార్టీలు, పోలీసు వ్యవస్థ మీద ఆధారపడి ఉన్నదని అహంకారంలో రాజకీయ నాయకులను, శాసనసభ్యులను, రాష్ట్ర ప్రజలను మోసము చేస్తున్నారని మనవి చేస్తున్నాను. నోట్ గత ప్రభుత్వము తయారు చేయించింది, ఎంత పర్సంటేజ్ తక్కువ అని. డి.ఐ.జి ఆఫీసు నుంచి క్రైమ్ లిస్టు తయారు చేసి పంపించారు.

సా.6-30 కేవలం ఫిబ్రవరి వరకే, ఎన్నెన్ని హత్యలు రాష్ట్రములో జరిగాయి? ఎన్ని మానభంగాలు జరిగాయి? ఎన్ని డెకాయిటీస్ జరిగాయి? అంతవరకే ఇస్తామని అన్నారు. దాని తరువాత, ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం లేదు. దాన్ని కూడా ఎప్రాక్సిమేట్‌గా సవరించుకొమ్మని అంటున్నారు మమ్ములను. There may be slight variations when the final figures are received. వాళ్ల ఫిగర్స్ చూస్తే, మాకు దొరికేది ఒక ఫిగర్ అయితే, పత్రికల్లో వచ్చేది యింకో ఫిగర్ వుంటున్నది. 50 శాతం నేరాలు ఎక్కువ అయినట్లుగా స్పష్టంగా కన్పిస్తుంది. దీనికి ప్రభుత్వము కారణమని నేను అనడం లేదు. వాటిని కర్బ్ చేయడంలో ఈ ప్రభుత్వ వ్యవస్థను ఒక చక్కటి దిశకు మలచడానికి వారు ఫెయిల్ అయితే, ఇటువంటి నేరాలు పెరగడానికి అవకాశం వుంటుంది. కాబట్టి, మీరు ఫిగర్స్ ఇచ్చేటప్పుడు, ప్రభుత్వానికి స్యూట్ అయ్యే విధంగా ఏదో గత 7 సంవత్సర కాలంలో పరిపాలించిన ప్రభుత్వాన్ని ఎటాక్ చేయడానికి వీలుగా రిపోర్టును తయారు చేస్తున్నారు. వారిచ్చిన దానిలో ఈ సంవత్సరం మర్డర్స్ 550, రేప్స్ 154, 119 కిడ్‌నాప్స్, 5120 చాలా గణనీయంగా దొంగతనాలు పెరిగిపోయాయి. దానికి హద్దుపద్దు లేదు. 195 డెకాయిట్స్, రెయటింగ్స్ 489, పోలీసు ఫైరింగ్ 17, చీటింగ్ 190, 986 లూటింగ్, డౌరీ డెత్స్ ఒకచోట 12 అన్నారు, యింకో చోట 20 అన్నారు. ఇవి స్పష్టంగా లేవు. ఇవి ప్రభుత్వపరంగా ఇచ్చిన లెక్కలు. మేము జిల్లాల వారీగా పేపర్లు చూచి, లెక్కలు తయారు చేశాము. ఆ లెక్కలకు, ఈ లెక్కలకు పొంతన లేదు. ప్రతి పోలీసు స్టేషనులో ఎన్ని కేసులు నమోదయ్యాయి? ఎన్ని కేసులు మీ హైదరాబాదు ఆఫీసుకు వచ్చాయి? దానికి, దీనికి పొంతనలేదు. మేము జిల్లాలవారీగా పేపరు కటింగ్ చేశాము. 50 శాతం క్రయిమ్స్ ఎక్కువ రిజిస్టరు అయినట్లుగా వుంది. అయితే, మర్డర్స్, రేప్స్, డెకాయిటీస్ ఇవి ఇక్కడ హుషప్ చేస్తున్నారు. అది ఎందుకో అర్థం కావడం లేదు? మహిళలపైన అత్యాచారము గాని, హరిజనులపైన అత్యాచారము గాని, జరిగినపుడు వాటిని పకడ్‌బందీగా కంట్రోల్ చేయాలి. ఉస్మానియా ఆసుపత్రిని కానివ్వండి, గాంధీ ఆసుపత్రినే కానివ్వండి, అక్కడ కాలిన గాయాలతో ఎంతో మంది స్త్రీలు అడ్మిట్ అవుతున్నారు. అడ్మిట్ అయితే, సెక్షన్ 174 క్రింద మీరు ఎఫ్.ఐ.ఆర్ ఇష్యూ చేస్తూన్నారు. తరువాత క్లోజ్ చేస్తున్నారు. భర్త, భార్యను కాల్చి చంపినా కూడా, ఆమె చనిపోయే ముందు భర్తకు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ ఇవ్వలేదు.

ఎందుకంటే, ముక్కుపచ్చలారని తన పిల్లలు బ్రతకాలని దృష్టిలో వుంచుకొని, నన్ను చంపితే చంపాడు కానీ, భర్తకు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ ఇస్తే, పిల్లల భవిష్యత్తు నాశనమవుతుందని వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ ఇవ్వదు. దినదినం మీరు ఈ దుస్థితిని ఎన్నో కేసులలో చూస్తూ వుంటారు. దాన్ని ఆధారంగా తీసుకొని, ఎక్కువ కేసులు రిజిస్టరు కావడం లేదు. ఎక్కడయినా కాలినగాయాలతో స్త్రీ ఎక్కడయినా అడ్మిట్ అయితే వెంటనే జుడీషియల్ ఎంక్వయిరీకి వచ్చేవిధంగా చట్టాన్ని తీసుకొని రండి. Immediately judicial enquiry should follow. స్త్రీ తనకు తానుగా కాల్చుకుంటే, అది వేరు. కొన్ని సందర్భాలలో యాక్సిడెంటల్ కావచ్చు. కానీ భర్తే కాల్చి చంపిన కేసులో మాత్రం చట్టాన్ని తగిన విధంగా మలచండని కోరుతున్నాను.

లాకప్‌డెత్స్ కాని, హరిజనుల హత్యలు గాని, హరిజన స్త్రీలపై అత్యాచారాలు గాని, వాటి విషయంలో చట్టాన్ని సవరించాలి. ప్రభుత్వము చక్కగా వుండడం కోసము మీరు విశృంఖలంగా పోలీసు వారికి అధికారాలు ఇస్తే, లేకపోతే ఇపుడు పోలీసుకు వున్న అధికారాలను తీసివేస్తే, అది కూడా బాధాకరమే అవుతుంది. గతములో జరిగాయి. ఇపుడు కూడా లాకప్ డెత్స్ జరుగుతున్నాయి. ఎక్కడ లాకప్‌డెత్స్ జరిగితే లేక ఒక రాత్రి ఇన్వెస్టిగేషన్ కోసము రాత్రి వుంచుకుంటున్నామనే భావన వస్తే, ఆ విషయాన్ని పోలీసు మెజిస్ట్రేట్‌కు ఇన్‌ఫారమ్ చేసే విధంగా చట్టాన్ని మలచాలి. ఇన్‌ఫారమ్ చేసిన తరువాత కూడా లాకప్‌లో చనిపోతే, వెంటనే జుడీషియల్ ఎంక్వయిరీ ఫాలో కావలెను. అట్లాకాకపోతే, ఆ విషయంలో మంత్రిని అడగడం, లేక అందరూ ఉద్యమాలు తీయడం, పోలీసుపై దాడి చేయడం, మరల లాటీచార్జీ, మరల ఫైరింగ్ కావడం, చావడం, దానిపైన జుడీషియల్ ఎంక్వయిరీ కావడం మొదలవుతాయి. ఇలాంటివి జరుగకుండా వుండాలంటే చట్టాన్ని సవరించాలి. అప్పుడే ప్రజలలో నమ్మకం వుంటుంది. బొడేపూడి వారు అన్నప్పుడు మంత్రి గారు ఒక మాట అన్నారు. ఏదో ఇన్వెస్టిగేషన్ వుంది, వున్నప్పుడు, వాణ్ణి ఇన్వెస్టిగేట్ చేయాలో, ముద్దెట్టుకోవాలా అని అన్నారు. అంటే మంత్రిగారు స్పష్టంగా ఇన్ ది కోర్స్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఖచ్చితంగా రెండు దెబ్బలు కొట్టాలి అతన్ని టార్చర్ చేయటానికి ఏవో కొన్ని మెథడ్స్ వున్నాయనే ధోరణిలో మంత్రి గారు స్పష్టంగా సభాముఖంగా పరోక్షంగా ఒప్పుకొనే దుస్థితి చూస్తున్నాము.

(బెల్)

చాలా గ్రామాలలో హరిజనుల మీద హత్యలు, ఎట్రాసిటీస్ జరిగినప్పుడు మీరు ఎన్నో రిపోర్ట్సు చూశారు. నీరుకొండ రిపోర్టు చూచారు. తెలుగుదేశం ప్రభుత్వం వుంటే వారిమీద కాంగ్రెసు వారు, కాంగ్రెసు ప్రభుత్వముంటే తెలుగుదేశం వారు నిందలు వేసుకోవడం అవిధంగా పోవడం బాగుండదు. గ్రామీణ జీవితంలో రాజకీయపార్టీ అత్యంత ఒక దరిద్రమైన వ్యవస్థగా ప్రతిగ్రామంలో తయారైంది. కులాలు,

కార్పణ్యాలు గ్రామాలలో వాళ్ల పొలిటికల్ పార్టీస్‌ను ఆశ్రయంగా తీసుకొంటున్నారు. హరిజనుల మీద అత్యాచారాలు జరుగుచున్నాయి. ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ 1965, అమలు కావడం లేదు. కారణాలలో కూడా మా ముందు రిపోర్టు పెట్టారు. నీరుకొండ రిపోర్టు పెట్టారు. అందులో కరీంనగరులో జరిగిన హత్య గురించి చెప్పారు. దాని డిటెయిల్స్‌లోకి పోకుండా, ఎక్కడయినా హరిజనుల మీద అత్యాచారాలు జరిగినా, జిల్లావారిగా చట్టాన్ని తీసుకొని వచ్చి ఒక సెల్‌ను పెట్టండి. దానికి హరిజనుని ఛైర్మన్‌గా పెట్టండి. మిగతా వారు ఆ సెల్‌లో అఫిషియల్స్, నాన్ అఫిషియల్స్‌ను సభ్యులుగా పెట్టండి. చట్టపరమైన హక్కులను ఆ కమిటీకి ఇవ్వండి. ఎక్కడయినా హరిజనుల మీద అత్యాచారాలు జరిగితే, వెంటనే ఆ సెల్‌లో వున్నవారు పోయి, వారు రిపోర్టును ప్రభుత్వానికి ఇస్తే, దాన్ని ఎఫ్.ఐ.ఆర్‌గా ట్రీట్ చేసేవిధంగా మీరు చేసినప్పుడు, హరిజనులలో నమ్మకము ఏర్పడుతుంది. నీరుకొండ గాని, కారంచేడు గాని, ఎక్కడయినా కాని హరిజనుల మీద అత్యాచారాలు జరిగినప్పుడు, గ్రామాలకు పోకుండా, క్యాంపులు నడుపుతూ, హరిజన నాయకులు "అసలు మీకు న్యాయం జరగదు, ప్రభుత్వములో ఎవరున్నా, అప్పర్ క్యాస్ట్‌వారే వున్నారు, కాబట్టి మీకు న్యాయం జరగదు, శాసనసభ ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయం జరగదు" అని చెప్పడం వల్ల, చాలా మందిలో అదే భావన ఉంది. కనుక మీరు ముందుకు వచ్చి, జిల్లాలవారిగా ఒక సెల్‌ను ఏర్పాటు చేసి, దానికి చట్టపరమైన హక్కులు ఇవ్వాలని కోరుతున్నాను.

నక్సలైట్ల సమస్య వచ్చింది. గౌరవనీయ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారికి రెండు సమస్యలున్నాయి. ఉగ్రవాదుల నుండి రాష్ట్రాన్ని కాపాడాలి. రెండోది ఇవుడే పేవరులో చాలా మంది చదువుతున్నారు. ఏమిటంటే, కాంగ్రెసు పార్టీలో వున్నవారే చాలా మంది ఎం.ఎల్.ఎలు చెన్నారెడ్డి గారి మీద ధ్వజం ఎత్తినారు. కాంగ్రెసు పార్టీలో శాంతిభద్రతల సమస్య వచ్చింది. దాన్ని ముఖ్యమంత్రిగారు కాపాడవలసిన బాధ్యత వచ్చింది. శాంతిభద్రతల సమస్య మూలంగా, నా నియోజకవర్గములో కూడా నక్సలైట్లు ఒకరిని చంపారు. యింకో ఆర్.టి.సి. డ్రయివర్ చేతులు నరికారు. దాన్ని గురించి ఒక రైతు వ్రాసి పంపుతున్నాడు. అతను ఏమంటాడంటే

"అన్నలు చేతికి కళ్లెంబెందులకిచ్చితివి నీవు?
రోదించెను తెలంగాణా, వేధించ గుట్టు విప్ప
గువ్వల చెన్నా" అని అంటున్నాడు.

అసలు ఈ గుట్టు ఏమిటి? ఎవుడు ఈ నక్సలైట్ల సమస్య పరిష్కరించబడుతుంది? ప్రతి గ్రామంలో ఎన్‌కౌంటర్స్ ద్వారా కాని, ఉగ్రవాదాన్ని అణచివేయడానికి ఈ లైసెన్స్‌డు పోలీసు హత్య చేయడమనేది మేము అనటం లేదు. మా పార్టీ

తరఫున మేము ఖండిస్తున్నాము. ఏ హత్యలయినా లైసెన్స్డు తుపాకులతో హత్యలు జరిగినా, అన్‌లైసెన్స్డు వెపన్స్‌తో ఈ నక్సలైట్లు హత్యలు చేస్తున్నారు. ఈ హత్యలను మేము ఖండిస్తున్నాము. ఈ సమస్యను సక్రమంగా ఆలోచించి పరిష్కార మార్గమును కనుక్కోకపోతే, తరువాత ఈ రాష్ట్రాన్ని పంజాబు, తరువాత కాశ్మీరులో కలపవలసిన దుస్థితి ఏర్పడుతుంది. ఈనాడు వరంగిల్లులో నక్సలైట్లు మీటింగు నడిపితే కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారు.

సా.6-40 అధ్యక్షా, మరి రాజకీయపార్టీలు అన్ని వసూలు చేస్తాయి కాబట్టి వసూలు చేయవచ్చు. మీరు వసూలుచేస్తే వేరు, మరి ఒక తుపాకి ద్వారా నువ్వు 50 వేలు ఇవ్వాలి, నువ్వు లక్షరూపాయలు ఇవ్వాలి ఇన్ని రూపాయలు ఇవ్వాలి అనే పద్ధతిలో వసూలు చేస్తున్నారు. గ్రామంలో ఎవరు నేరము చేసినా వారు ప్రజా కోర్టులలో పిలిచి ప్రజా కోర్టులో తీర్మానం చేసి వారికి అక్కడికక్కడే శిక్ష విధిస్తున్నారు. కొంతమందికి క్షమా భిక్ష పెట్టి వదలి పెడుతున్నారు. ఆ ప్రజా కోర్టులను మన ముఖ్యమంత్రిగారు సమర్థించడం ఏమి సమంజసం? కేవలం మాకు కొన్ని రోజులు ముఖ్యమంత్రి పదవి ఉండాలి అనో లేక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలి అనో అది సమస్య కాదు. కేవలం కొందమంది ఎం.ఎల్.ఏలతో, ప్రభుత్వంలో మొత్తం ఈ రాష్ట్రము, సమాజం, వారి యొక్క విలువలు ముడపడి లేవు అధ్యక్షా, ఇది మనము ఆలోచించుకోవలసినటువంటి విషయము. ఈ ప్రభుత్వానికి అతీతంగా, మీరు ఇచ్చేటటువంటి కార్యక్రమాలకు అతీతంగా, మీరు ఇచ్చేటటువంటి ఆర్థిక పరమైనటువంటి బెనిఫిట్స్‌కి అతీతంగా, ఎంతో మంది వ్యవసాయం చేసుకొని వాళ్ల బ్రతుకు వాళ్లు బ్రతుకుతున్నారు. వాళ్ల బ్రతుకు ఏమిటి, ఇప్పుడు మీరు ఏమి ఆలోచిస్తున్నారు? నేను మీకు మనవి చేస్తున్నాను. మొన్న నిజామాబాదులో కొన్ని లక్షల రూపాయలు చేసి మేము ఎవరికి ఇవ్వాలి చెప్పమంటున్నారు. అధ్యక్షా, వారు చెన్నారెడ్డిగారికి ఇస్తే వారికి ముడుతాయి అనే భావన ఉందో మరి ఏమో ఈ వేళ పేపరులో ఇచ్చినారు వారు. ఈ పోలీసు అధికారులకు ఇన్ని లక్షల రూపాయలు. కొంతమంది అధికారులు అంటున్నారు, మరి ఈనాడు ఇన్ని లక్షల రూపాయలు కోట్ల రూపాయలు వసూలు అవుతూ ఉంటే నేను అడుగుతున్నాను ఎందుకంటే ముఖ్యమంత్రి గారి మెప్పు పొందడం కోసం ఏమి వసూలే చేయడం లేదు.

అధ్యక్షా, శాంతిభద్రతలు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి. పోలీసు స్టేషనులో తుపాకులు భద్రముగానే ఉన్నాయి. శాంతిభద్రతలు భద్రముగానే ఉన్నాయి, అధ్యక్షా, ఇది తలలు వంచుకోవలసిన విషయం. రివాల్వర్లు ఎత్తుకుపోతే పోలీసుల వెపన్సు ఎత్తుకుపోతే ఈనాడు ఒకటి కూడా రికవర్ కాలేదు. నిస్సహాయులుగా ఉన్నారు మీరు అసలు ప్రజాస్వామిక హక్కులు పరిరక్షించేటటువంటి పరిస్థితిలో లేకున్నారు పోలీసులు.

అటువంటి నిర్వీర్యులుగా మీరు చేస్తున్నారు. ఓపెన్‌గా తుపాకులు పట్టుకుని తిరుగుతుంటే మీరు ఎలా చేస్తున్నారు. లైసెన్సు లేని తుపాకులు ఉంటే మీరు ఏమి చేయాలి. దానిని తీసుకోవద్దా? మీరు ఆ వెపన్సు తీసుకోవాలి. ఒకవేళ వాళ్లకి లాంగు రోప్ ఇచ్చి వాళ్ల మీటింగులు పెట్టుకోనివ్వండి, గద్దర్ గారిని పాటలు పాడుకోనివ్వండి, వారిని డబ్బులు వసూలు చేసుకోనివ్వండి, వాళ్ల ప్రజాకోర్టులు పెట్టి గ్రామగ్రామాలలో శిక్షలు విధించనివ్వండి వాళ్లే విసిగిపోతారు అనేటటువంటి భావన ఉంటే అది మంచి పద్ధతి కాదని నేను మీకు మనవి చేస్తున్నాను. వెంటనే దీనిపైన ఒక స్పష్టమైన ప్రకటన చేయండి. ఈనాడు మీరు సదస్సులు పెడుతున్నారు గ్రామంలో. అధ్యక్షా, సామాజిక ఆర్థిక పరిస్థితులు మార్చడానికోసం ట్రయిబలు ఏరియాస్‌లో హరిజనులకు, గిరిజనులకు, మీరు తీసుకురండి. ఉయ్ ఆర్ వెల్‌కమింగ్ ఇట్. కాని ఒక వైపు మీరే నక్సలైట్లునే బహిరంగ సభలు పెట్టిస్తున్నారు. అధ్యక్షా, వరంగల్లులో కానివ్వండి. సింగరేణి కాలరీస్‌లో కానివ్వండి, కొత్తగూడెంలో కానివ్వండి వారి ఎం.డి.లు మేనేజిమెంటులు అంతా లక్షల రూపాయలు పెట్టకుని వాళ్లు వీరికి ఒక అప్లికేషన్ ఇస్తే మీటింగును వారు అరేంజి చేస్తున్నారు. ఎలక్రిసిటీ మొత్తం అక్కడికే డైవర్టు అయిపోతోంది. వేలాది బల్బులు వారు వెలిగించుకుంటున్నారు. వాళ్లకు వేదికలు నిర్మాణం చేస్తున్నారు, ఒక వైపు మీ అధికారులే మీటింగులు పెడతారు. మరొకవైపు ఆ గీతారెడ్డి గారిని మీ కరీంనగరు తోలుతున్నారు, ఫస్టునాడు మీటింగు పెట్టమని. ఇప్పుడు అది ఏమిటి? ఈ ద్వంద్వ విధానం ఏమిటి? డ్యూయల్ పోలసీ ఏమిటి? నక్సలైట్సు సభలు మీరు పెట్టిస్తున్నారు. ప్రభుత్వపరంగా మీరే సభలు పెట్టిస్తారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు సజెషన్సు ఏవైనా ఉంటే చెప్పండి.

శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు :- నేను అసలు ముఖ్యమంత్రిగారిని గుట్టు బయట పెట్టమంటున్నారు. కొండపల్లి సీతారామయ్యగారిని ముఖ్యమంత్రిగారే బంజారా హోటలులో ఉంచినారు అని చాలామంది అంటున్నారు. నేను ఒప్పుకోవడం లేదు. నేను నమ్మలేదు. అటువంటి రూమర్సు ఉన్నాయి. అందుచేత నా దగ్గర కొండపల్లి సీతారామయ్యగారు లేదు నాకు సంబంధములేదు అని ఒకసారి చెప్పండి. అందుకోసం అన్నాడు విన్న రైతు గుట్టు బయటపెట్టు గువ్వలచెన్నా అని. అనుమానం వస్తుంది ప్రజలలో. ఇప్పుడు ఒకసారి ఎం.ఎల్.ఏ కిడ్‌నాప్ అయిపోయినప్పుడు కొంతమందికి .సజెషన్సు ఇచ్చినాము. ఎన్నో విధాలుగా ప్రయత్నం చేసి మీరు విడుదల చేయబడి అని మేము కూడా అన్నాము. మీకు కష్టతరమైన విషయమే. కాని ఒక పోలసీ చెప్పండి. ఇంటిలిజెన్సుని ఉపయోగించండి. పోలీసు వారి తుపాకులు ఎత్తుకు పోతే ఆయన రివాల్వరు రికవరీ కోసం కొంతమంది అరెస్టు చేస్తే రివాల్వరు మాత్రము మేము ఇవ్వము కాని మీరు వాళ్లని మాత్రము వదిలిపెట్టండి అంటున్నారు. ఎన్నో రివార్వరులు ఉన్నాయి వారి దగ్గర. ఈనాడు మన హోం బడ్జెట్ పాస్ అయింది

గాని అసలు నక్సలైట్ల బడ్జెట్ ఎన్నడో పాస్ చేసినారు ఆంధ్రప్రదేశ్‌లో. మీరు కాశ్మీరు, పంజాబు రాష్ట్రాలతో ఆంధ్రరాష్ట్రాన్ని, అన్నపూర్ణ లాంటి ఆంధ్రరాష్ట్రాన్ని మీరు కంపేరు చేస్తున్నారు. అది మేము ఖచ్చితముగా చెబుతున్నాము. మీరు ఎట్రాసిటీ చేసి గ్రామగ్రామాలలో అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి ఆలోచలో నేను వారిని అభినందించినాను కూడ, గతములో మనం చూసినాము. గ్రామగ్రామాలలో పోలీసులు విశృంఖంగా చాలమందిని పెట్టినారు. చాలామంది నిస్సహాయులను చంపినారు. కాబట్టి ప్రజలలో వ్యతిరేక భావము ఏర్పడింది. కనీసం ఇంటెలిజెన్సు ఉపయోగించండి. మీరు విస్తృత సమావేశము పెట్టండి. సమస్యలు పరిష్కారం కావడానికోసం మార్గాలను మీరు కనుక్కోండి అని మీతో మనవి చేస్తున్నాను. నన్నపనేని రాజకుమారి గారు చెప్పిన కేసులు గురించి నేను మళ్లీ కేసుల వివగాలకు పోవడం లేదు. నేను ఒకటే మనవి చేసేది. మీరు విత్‌డ్రా చేసుకోండి కేసులు అవసరమైతే ఇన్ ది బెస్ట్ ఆఫ్ ది స్టేటు. కాని న్యాయస్థానలకు అతీతంగా అసలు ఎన్నడూ జరగని విధంగా మీరు కేసులను విత్‌డ్రా చేయాలనేటటువంటి ఉత్సాహమే మీరు చూపించి నట్లయితే మీరు ఏవిధంగా నక్సలైటులకు ఈ విశృంఖలమైనటువంటి వాతావరణాన్ని కలగజేసినారు. అవిధంగా చేయడం మంచిది కాదని మీకు మనవి చేస్తున్నాను. నిన్న స్పీకరుగారు గౌరవనీయులైన రామచంద్రారెడ్డిగారు ఉన్నప్పుడు నేను ఇదే చెప్పాను. ఈ గన్‌లైసెన్స్‌లు గురించి చెబితే వారు రేడియో లైసెన్సు మాదిరి లేకపోతే కేసు ఉండవచ్చును అని. నేను చెప్పపోతే నాకు మైకు ఆపుచేసినారు. ఒక పోలీసు స్టేషనులో కేసులు ఉంటే అది నమోదు అయి విత్‌డ్రా కాకపోతే కోర్టు ముందు ఈనాటివరకు ఉన్నకూడ, మీరు హోంశాఖకు జవాబు ఇచ్చేటటువంటి మంత్రిగారు, మీరు విత్‌డ్రా అయిపోయినవి కోర్టుముందు కేసులు అని చెబితే అధ్యక్షా, రాష్ట్ర ప్రజలు అవిధంగా అనుకుంటే చూడండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అది మొట్టమొదటగానే వచ్చింది. స్పీకర్‌గారు ఉండగానే వచ్చింది.

శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు :- దానికి రిప్లయి రాలేదు. బ్రీచ్ ఆఫ్ ప్రివలేజి గురించి రిజల్టు చెప్పలేదు. మీరు స్పష్టంగా చెప్పండి. మీరే మొదటి విత్‌డ్రా చేసుకుంటూ ఆఫిషియల్‌గా మీరు ఇవి అన్ని కూడా ఉన్నాయి, కేసు గురించి కూడ మీరు ఒకసారి ఆలోచించుకుని ఇక ముందు రాష్ట్రములో మీరు ఏవైతే జి.ఓ.లు ఇష్యూచేయబడ్డాయి అని ఎవరూ కనివిని ఎరుగని పరిస్థితిలో మీరు ఇటువంటి జి.ఓ.లు ఇస్తే ఇది మంచి పద్ధతికాదు. మీరు ప్రభుత్వంలో ఉండి ఇటువంటి పని చేస్తే ప్రజలు నమ్మరు అని మీ ద్వారా నేను మనవి చేస్తున్నాను. ఖైదీల గురించి సెక్షను 432 - క్రింద ఎవరైతే ఖైదీలు ఉన్నారో, జైలులో చాలా ఏళ్లనుంచి మగ్గుతున్నారో వారి విడుదలకు ఎం.ఎల్.ఏతో మంత్రితో పైరవీ చేస్తే జీవిత ఖైదు పడ్డప్పటికి

ఐదు సంవత్సరాలు శిక్ష గడపిన తరువాత మీరు వదలి పెడుతున్నారు. ఒక జి.ఓ. ఇష్యూ చేసి వదలి పెడుతున్నారు. మిగతా ఖైదీలు ఏమి అనుకుంటారు అధ్యక్షా.

అదికూడ మేము 10 సంవత్సరాలు అయిన తరువాత ఏదో ఎడ్వయిజరీ బోర్డు కూర్చుండేది ఆ ఎడ్వయిజరీ బోర్డులో ఖైదీల ప్రవర్తన చూసిన తరువాత పది సంవత్సరాలకు బేరీజు వేసేవారు. కాని అధ్యక్షా, ఈ సెక్షను 432 కి ఎమెండుమెంటు అయింది. 433-ఎకి ఎమెండ్‌మెంట్ వచ్చింది. ఈ 433-ఏ ఎమెండుమెంటు వచ్చిన తరువాత ఎడ్వయిజరీ బోర్డు కూర్చోవడంలేదు. 14 సంవత్సరాలు అయితే గాని రెవ్యూ చేయడానికి వీలులేదనే దుస్థితి జైలులో ఉంది. జైలులో మనం రాజకీయ నాయకులపై ఉన్నవి మిగతావి ఎన్నో విత్‌డ్రా చేసుకుంటాము. అలాంటప్పుడు ఒకసారి ఈ జైలు గోడల మధ్య నలుగుతున్నటువంటి ఖైదీల వైపు కూడ మీ దృష్టిని మళ్లించండి. వాళ్ల మీద కేసులు విత్‌డ్రా చేయడానికి 433-ఎ సి.ఆర్.పి.ని ఎమెండు చేయండి. మన రాష్ట్రంలో చేసుకోవచ్చు, కన్‌కరెంటు జూరిస్‌డిక్షన్ ఉంది. దీనిని చేసినట్లయితే ఆ ఖైదీలు 14 సంవత్సరాలు జైలులో మ్రగ్గవల్సిన అవసరంలేదు. 10 సంవత్సరాలు, 5 సంవత్సరాలు అయిన తరువాత ఎడ్వయిజరీ కమిటీ కూర్చుని వారిని విడుదలచేసే అవకాశం కల్పించండి. అందులో కూడ రాజకీయపార్టీకి సంబంధంలేనప్పుడు బయటపడడం లేదు ఏ రాజకీయపార్టీకి అయిన సంబంధం ఉన్నవాడు బయట పడుతున్నాడు. ఉత్తరాలు మాకు వస్తున్నాయి. దీనీ మీద ఒక స్పష్టమైన జవాబు ఇవ్వవలసిందిగా దీని మీద ప్రభుత్వం చూసి వీలైతే చట్టానికి మీరు సవరణ తీసుకువచ్చి ఈ 433-ఎ ని అధిగమించడానికి మన రాష్ట్ర పరంగా ఒక చట్టాన్ని తీసుకువచ్చి ఖైదీల గుణగణాలు ఆధారముగా వారిని విడుదల చేసే ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెల్పుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.నర్సిరెడ్డి :- అధ్యక్షా, శాంతిభద్రతలు అనేది చాలా ముఖ్యమైనటువంటిదే కాకుండ ప్రభుత్వం పైన మొట్టమొదటి బాధ్యత, మరి ఆ శాంతి భద్రతలను కాపాడి రాష్ట్రంలో ఉండేటటువంటి జనానికి కనీసం రాత్రి సుఖముగా నిద్రపోయేటటువంటి అవకాశం కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది, అది మొదటి బాధ్యతగా ప్రభుత్వం స్వీకరించక తప్పదు అనే విషయాన్ని తమరి ద్వారా నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అయితే అధ్యక్షా, ఈ రోజులలో మనం చేస్తున్నది ఏమిటంటే దిన దినానికి హత్యలు, మానభంగాలు, కిడ్‌నాపింగ్స్, డెకాయిటీస్, రాబింగ్స్ ఇవి అన్ని కూడా చాలా మామూలు క్రిందకు వచ్చేసినాయి అధ్యక్షా. మరి ఈ సంఘటనలు ఎక్కడ పడితే అక్కడ, ఇంతవరకు సభ్యులు చెప్పినటువంటి మాటలు విన్నట్లయితే ఎన్నో కోకొల్లు లెక్క లేనన్నివి దిన దినము జరుగుతూ ఉన్నాయి. గ్రామాలలో

జరుగుతున్నాయి. పట్టణాలలో జరుగుతున్నాయి. పోలీసులు ఉన్నచోట జరుగుతున్నాయి, పోలీసులు లేని చోట జరుగుతున్నాయి, నాయకులు ఉన్నచోట నాయకులు లేని చోట, జరగని చోటు అనేది ఈ రోజు లేకుండా పోయింది. ఒక మనిషి ప్రాణం తీయడం చాలా మామూలు విషయానికి వచ్చింది. దొంగతనము చేయడం కంటే ఇది మామూలు విషయానికి వచ్చింది.

సా.6-50| ఇప్పుడు యీ నక్సలైట్స్ నాయకులను, చెప్పి కిడ్నాప్ చేస్తున్నారు. ఒక ఎం.పిని కిడ్నాప్ చేసినా నెలరోజుల తరువాత కూడా ఆయనను విడిపించలేకుండా ఉన్నాము. ఈ నక్సలైట్లు పేరలల్ గవర్నమెంటును నడుపుతున్నారు. కాబట్టి యీవిషయాలన్ని యీ ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను. ఇక్కడ చాలామంది సభ్యులు మాట్లాడుతూ పోలీసు సిబ్బంది మీద నేరం వేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి చాలా పాడైపోయిందని అంటున్నారు. ఈ పోలీసువారు యీ నేరాలకు కారణమంటే అందులో నిజములేదు. ఈరోజు హైదరాబాద్‌లోనే కాదు ఆంధ్రప్రదేశ్‌లోనూ, భారతదేశంలోనూ, ప్రపంచంలోనూ కూడూ శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లుతున్నది. కాబట్టే యీ శాంతిభద్రతల విషయంలో ప్రతి రాష్ట్రంలోనూ, ప్రతిప్రభుత్వము ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి ముందుకు పోవలసిన అవసరం ఉంది. ప్రజలకు శాంతిభద్రతల విషయంలో విశ్వాసం కలిగించాలి. ముఖ్యంగా పేదవారు యీ శాంతిభద్రతలు లేక చాలా బాధపడుతున్నారు. ఈరోజు తెలంగాణాలో చూస్తే నక్సలైట్లు మెదక్‌లోనూ, నిజామాబాదులోనూ, కరీంనగర్‌లోనూ, వరంగల్‌లోనూ, మహబూబ్‌నగర్‌లోనూ వారు ఉండే ప్రాంతమంతా కూడా లిబరేటెడ్ ఏరియాగా డిక్లేర్ చేసారు. వారే కోర్టులు నిర్వహిస్తున్నారు, తీర్పులు చెబుతున్నారు. లాండ్ సీలింగ్ యాక్టును అమలు జరిగేటట్లు చూస్తున్నారు. 10 ఎకరాలకంటే ఎక్కువ ఉన్నవారు రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లి తమ భూమిని పేదలకు రిజిష్టరు చేయాలని యీ కార్యక్రమాలన్ని ప్రభుత్వం చేసేవి వారే అమలు చేస్తున్నారు. నక్సలైట్లు ప్రభుత్వమును తామె నడుపుతున్నారు. ఎన్నో వార్తలు వస్తున్నవి. అదే నిజమైతే అసలు మన ప్రభుత్వం ఉందా, లేకపోతే యీ ప్రభుత్వ వ్యవహారాలను వారికే అప్పజెబుతామా? ఎందుకంటే ఒకే వరలో రెండుకత్తులు ఇమడవు. అది సాధ్యము కాని పని. ఒకవేళ మనము నక్సలైట్లను ఆహ్వానించి వారె యీ ప్రజలకు న్యాయం చేకూరుస్తారు పేద ప్రజలకు న్యాయం వారే చేకూరుస్తారు, వారే ప్రభుత్వమును నడపగలరు అంటే వారికి ప్రభుత్వాన్ని అప్పగిస్తే తప్పు ఏమిటి? ఇప్పుడు తెలంగాణా ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం. ఈ ప్రాంతంలో బీదవారు ఎక్కువమంది ఉన్నారు, సంపన్నులు ఎవరూ లేరు. వారికి అన్ ఎంప్లాయ్‌మెంట్ ప్రాబ్లమ్ ఉండగా దానిని సాల్వ్ చేయడం జరుగలేదు. పేదరికంతో ఉన్న ప్రాంతం కనుకనే చాలా మంది మోసపోతున్నారు? ఈవిషయం ఎన్నోసార్లు యీ సభలో చెప్పాను. ఈ

హైదరాబాద్‌లో శాంతిభద్రతలు దినదినము చెడిపోతున్నప్పుడు మానవతా దృష్టిని వేరే మరలించే అవకాశం ఉంటుంది. అయ్యా మా ప్రాంతం బీదరికంతో ఉంది కొంతకాలం వరకూ సంపన్నమైన ప్రాంతాలవారి అభివృద్ధిని అపుచేసి కొంతకాలంపాటు యీ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరడమైనది. అపుడు మాత్రమే యీ పేదప్రజల సంపన్నులు హెచ్చుతగ్గులు పోతాయి. ఈ మొత్తం తెలంగాణా ప్రాంతం అంతా కూడా నక్సలిజమ్‌గా తయారు అయినది. భయముతో ప్రజలు జీవనము చేస్తు న్నారు. ఇకపోతే హరిజనుల, గిరిజనుల పైన దౌర్జన్యాలను అరికట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నా అవి పెరుగుతున్నాయి తప్ప తరగడం లేదు. దీనిని అరికట్టాలని మన ప్రధానమంత్రిగారు సలహా ఇచ్చారు. వారికోసము స్పెషల్ కోర్టులు స్థాపించాలని ఆందోళన జరుగుతున్నది. వాటిని స్థాపించాలని ఎన్నోసార్లు యిక్కడ జరిగింది. కాని యీ స్పెషల్ కోర్టు స్థాపనకు ప్రభుత్వం ప్రయత్నం చేయడంలేదు. అందువల్ల వెంటనే యీ ప్రభుత్వం హరిజనుల, గిరిజనుల హత్యలను అపుచేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ రోజు యీ శాంతిభద్రతలకు కారణం యీ పోలీసు సిబ్బందని అంటున్నారు. దానికి కారణం ఏమిటంటే పోలీసువారి మనస్థైర్యమును మనము పెంచలేకుపోతున్నాము. అందువల్లనే యీ శాంతిభద్రతలకు ముప్పువస్తున్నది. పోలీసుస్టేషన్స్‌లో రాంకు ప్రొమోటెడ్ స్టాఫ్ ఉన్నారు. అ సబ్ ఇన్‌స్పెక్టర్‌ను పోలీ సుస్టేషన్‌లో పెట్టినపుడు ఆ ఏరియాలో ఉండే శాంతిభద్రతలను కాపాడే బాధ్యత అతనిపైన ఉంది. అందువల్ల యీరాంకు ప్రొమోటీస్ కాకుండా డైరక్టుగా పోస్టుచేసిన ఇన్‌స్పెక్టర్సు అయితే ఆ ఏరియాలలో చాలా లాభం కలుగుతుంది. ఈ రాంకు ప్రొమోటీస్ వల్ల వారు లంచాలు తీసుకొనే అలవాటు పడి ఉంటారు కాబట్టి ఎవరి స్టాములో వారు యీ లంచాలు తీసుకొనే అలవాటు పడతారు. అక్కడ నాయకులు కూడా యీ రాంకు ప్రొమోటీకు లంచాలు యివ్వడం అలవాటు చేసి ఉంటారు కాబట్టి అటువంటివారు యీ శాంతిభద్రతలను ఏ విధంగా కాపాడగలరు?

రా.7-00 ఎవరు కూడా వారిని అభ్యంతరం పెట్టలేని పరిస్థితి అక్కడ ఉన్నది. ఈరోజు గ్రామాల్లో పేద ప్రజానీకాన్ని అనేక విధాలుగా పీడించడం జరుగుతున్నది. పోలీసుస్టేషన్ల ద్వారా, ఎస్.ఐ ద్వారా జరుగుతున్నది. హైదరాబాదులో ఉండే పెద్దపెద్ద అధికారులు తెలుసుకోవచ్చు - అర్థం కావచ్చు. ఒక వేళ తెలిసినా డిసిప్లినరీ ఏక్షన్ తీసుకోలేరు. ఎంత మందిపైన తీసుకుంటారు? మహా చేస్తే షోకాజ్ నోటీసు ఇస్తారు. వాళ్ల ఆఫీసులో ఇంత మంది తప్పు చేస్తున్నది ఇంతమంది పొరపాట్లు చేస్తున్నది, పనికిరానివారు డిపార్టుమెంటులో చేరినప్పుడు ఏవిధంగా అధికారి చర్య తీసుకోగలడు? ఎంతమంది మీద తీసుకోగలుగుతాడు? ఏవిధంగా శాంతిభద్రతలు కాపాడగలుగుతాడు? అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. వీటిని పరిగణనలోకి తీసుకుని అర్థం చేసుకుని యీ శాంతిభద్రతలును కాపాడాలంటే ఒక్క పోలీసు వారే కాకుండా ప్రభుత్వం

కూడా స్పందించి, ఒక ప్రత్యేకమైన పాలసీని ఫార్ములేట్ చేయాలి. అధికారులకు కూడా ప్రత్యేకమైన బాధ్యతను అప్పగించాలి. రెవ్యూ చేయాలి. ఎందుకు యీ అవకతవకలు జరుగుతున్నాయి? యీ తప్పులు జరుగుతున్నాయి? శాంతిభద్రతలను కాపాడుతున్నామా అనే విషయాలను అప్పటికప్పుడే అంచనా వేసి, బేరీజు వేసి ఆ ప్రాంతంలో జరిగే పొరపాట్లను మనం సరిదిద్ది, అప్పుడే ఏక్షన్ తీసుకుంటే, యీ శాంతిభద్రతలు కాపాడడానికి అవకాశం కలుగుతుంది. లేకపోతే, దినదినం ఇది ఇంకాచెడిపోయి నాశనం అవుతుంది. ప్రభుత్వం ఉందో లేదో, ప్రభుత్వం ఉంటే ఏమైనా చేస్తుందో లేదో? ప్రజలకు, ప్రభుత్వం పైన విశ్వాసం కోల్పోయేటటువంటి అవకాశం ఏర్పడుతుందనే విషయాన్ని తమకు మనవి చేస్తున్నాను. ఒకసారి ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పోతే, ప్రభుత్వం ఉండడం కష్టం అవుతుంది. ఆ ముప్పు వాటిల్లుతుంది. కాబట్టి, శాంతి భద్రతలు గాక, ప్రభుత్వం కూడా ఊడిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. తమరు ఈ అవకాశం ఇచ్చినందులకు కృతజ్ఞతలు చెప్తూ, నేను చెప్పిన విషయాలను తప్పకుండా పరిగణనలోకి తీసుకొని అమలు చేసే ప్రయత్నం చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.రామ్‌మోహన్‌రావ్ (కడియం) :- అధ్యక్షా, లా అండ్ ఆర్డర్‌పై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇక్కడ ఒక చిన్న విషయం చెప్పాలి. పూర్వం నుంచి కూడా ఒక సూక్తి ఉంది. ఒక రాజు దగ్గర ఒళ్లు పట్టే వ్యక్తి ఉండేవాడు, రోజూ రాజు దగ్గరకు పాది తీసుకువచ్చి, పెట్టి, ఒళ్లు పడుతుండేవాడు, రాజుగారు లా అండ్ అర్డర్ ఎలా ఉంది అని అడిగితే, చాలా బాగుంది రాజుగారు అని చెప్పేవాడు. ఒక రోజు పరిశీలిద్దామని, ఒళ్లు పట్టే వాని పాదిలోంచి బంగారం తీసి తరువాత ఎలా ఉంది, లా అండ్ అర్డర్ అంటే, సర్వనాశనం అయిపోయింది రాజుగారు - ఇంక దేశం అంతా సర్వనాశనం అయిపోయిందని చెప్పాడట. ఆ మాట ఎందుకు చెప్తున్నానంటే - ఒకనాడు ప్రభుత్వం చేతిలో పెట్టుకుని, వారు చేసినటువంటి అనేక విషయాలు, అనేకమైన దర్జాలు అనుభవించి, ఒక్కసారి చేతిలోంచి అధికారం జారిపోతే ఎక్కడ లేని కష్టాలు యీ నాలుగు రోజుల్లో వచ్చాయని, కోర్టులకు అన్యాయం చేస్తున్నారు, లా అండ్ ఆర్డర్‌కు అన్యాయం చేస్తున్నారు, సర్వనాశనం అయిపోతుంది, ఇంకేముంది అని గగ్గోలు పెడుతున్నారు. అది చిత్రంగా ఉన్నది. గత ప్రభుత్వములో జరిగినటువంటి రెండు, మూడు విషయాలు చెప్పక తప్పదు. ఈ రోజున విద్యాసాగరరావుగారు, విద్యాధరరావుగారు, విద్యావంతులు, వారి పేరులో విద్య అని పెట్టుకున్నందుకు ఎంతోసంతోషం. గతంలో ఆయన విద్యాసాగరరావుగారి అభిమానిగా, ఒక కాంగ్రెసు సభ్యుడిగా, కార్యకర్తగా ఉన్నప్పటికి కూడా అసెంబ్లీ జరుగుతున్నప్పుడు పేపర్లు తిరగవేస్తూ ఆయన మాట్లాడేవిధానం అబ్జర్వు చేసేవాణ్ణి. అయితే ఆయనపై గల గొప్ప అభిప్రాయాన్ని

మార్చుకోకతప్పదు. ఎందుచేతనంటే కడియం శాసనసభ్యుడిగా ఉన్న నేను గతంలో ఏదో ఆ ప్రభుత్వం నా మీద కక్షతో ఒక కేసు పెడితే, ఆ కేసును విరమించింది, జీవో ఇష్యూ చేసింది అంటే, దాని వల్ల న్యాయవ్యవస్థ కాదు, ప్రభుత్వమే నాశనం అయిపోతుంది అని యీ శాసనసభలో గగ్గోలు పెట్టి, మొన్న మాట్లాడితే నాకు చిత్రం అనిపించింది. వారి ప్రభుత్వంలో జరిగినవి ఏమైనా ఉన్నాయా అని పరిశీలిస్తే 1985లో ఒక జీవో ఇష్యూ చేయడం జరిగింది. వాటి కాపీలు మీకు ఇస్తున్నాను. క్రైంనెం. 53/ఎస్.పి, క్యాంపు, 85, దివి.17-8-85 మరియు జివో నెం.2079 హోం, కోర్ట్సు. ది.16-8-85 ఇష్యూచేశారు. అప్పట్లో కె.ఎరాడేగారు జీవో ఇష్యూ చేశారు. శ్రీ కె.ఎస్.వ్యాస్‌గారు కోర్టుకు ఎడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు, దేవినేని నెహ్రూగారు, వారు శాసనసభ్యుడుగా ఉన్న కారణంగా గత ప్రభుత్వానికి, పార్టీకి చెందిన శాసనసభ్యుడు ఆయన మీద కేసు 304 ఎటెంముటుమర్డర్ కేసు తొలగిస్తూ జివో ఇష్యూ చేశారు. ఆ స్టేజీలో యీ జీవో ఇష్యూ చేశారంటే, ఈ రోజున వారిని తప్పుదారి పట్టిస్తున్నారు. సరిగా తెలుసుకోకుండా ఏదో ఒకటి మాట్లాడుతూ, మహాపరిశోధన జరిపించామని అనుకోవడం పేపర్లో పేరు పడుతుంది అనుకోవడం, నాకు అర్థం కావడం లేదు. ఇంకా రన్నింగ్‌లో ఉన్న కేసు, ట్రాయల్‌లో ఉన్న కేసు నాది అధ్యక్షా, కేసు పూర్తి అయిపోయి, జడ్జిమెంటుకు ఆర్డర్స్ వేసిన సందర్భంలో విరమించడం జరిగింది. కాపీలు పత్రికల వారికి ఇచ్చాను. వారికి స్వయంగా ఇంటికి వెళ్లి ఇవ్వమన్నా నాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వారికి కాదు హోం మినిస్టరు గారికి ఇవ్వండి.

శ్రీ జె.రామమోహన్‌రావు :- మనం చేస్తే ఒప్పు, ఎదుటివారు చేస్తే తప్పు. స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు కాబట్టి చెప్పకతప్పదు - వారి సభ్యులకు ఒక న్యాయం, నాకు ఒక న్యాయం కాకుండా కేసులన్నిటి మీద పరిశీలించి, అన్నిటినీ కలిపి ఒకే న్యాయస్థానంలోగాని, రిటైర్డు న్యాయమూర్తితోగాని, ఎవరితోనైనా పరిశీలన జరిపించడానికి సిద్ధం. అయితై నాపై కేసు తొలగించనవసరం లేదు. దానికి దీనికి సిద్దంగా ఉంటానని చెప్పి తెలియజేస్తున్నాను. ఈ జీవో కాపీలు తీసుకువచ్చాను. గతంలో పబ్లిసిటీ మాంగర్స్‌గా ఉన్న హోం మినిస్టర్స్ కేవలం 10 మందికి పనులు జరగడానికి ఫోకస్ జరగడానికి ప్రజాదర్బారులు జిల్లా కేంద్రాలులో ముఖ్యపట్టణాలలో క్యాంపులు పెట్టి, వేలాది మంది క్యూలో పెట్టుకుని ఫోటోలు తీసుకున్నారు. హోంమినిస్టర్స్ చేసినటువంటి ఆ ప్రతాపాలు వల్లించారు. పరిష్కారం అయిన కేసులులేకపోగా చేతులు కాల్చుకున్నారు. ఎస్పి, వ్యాస్‌గారు, నాయక్‌గారు గాని ప్రజాదర్బారులు అని పెట్టి వందలాది మందిని మభ్యపెట్టారు. అనేక మందిని మోసం చేశారు. ఎందుకు జరిపారు? పోలీసుచట్టం ఉన్నది, కోర్టులు, న్యాయస్థానాలు ఉండగా, మధ్యలో యీ

రాజకీయస్టంటు ఎందుకు? అటువంటి దర్బారులు ఇకముందు జరుగకుండా ఉండాలని కోరుతున్నాను. గతంలో జరిగిన యీ దర్బారుల కారణంగా, పబ్లిసిటి పిచ్చి కారణంగా రాజమండ్రి పత్రికా విలేఖరులను ముందు పెట్టుకొని ఇప్పుడున్న ఎస్‌పిగారి దర్బారులో ఒక స్త్రీ తన కాపురానికి సంబంధించినటువంటి ఒక ఆకాశరామన్న లేఖను యీ ఎస్‌పిగారు చదివి వినిపించిన కారణంగా ఆ స్త్రీ, శ్రీమతి సావిత్రి అనే స్త్రీకి ఆమె భర్త దుబాయిలో ఉద్యోగం చేస్తున్నవాడు వదిలివేశాడు. పత్రికల వారి ముందు ఆమె బ్రోతల్ హౌసు మెయిన్‌టెయిన్ చేసిందని చదివి పత్రికల వారికి వినిపించిన కారణంగా, ఎస్‌పిగారు ఆకాశరామన్న ఉత్తరాన్ని ఎనౌన్సు చేయడం వల్ల భార్యను వదిలిపెట్టారు. రాజమండ్రి పౌరులు, అన్ని రాజకీయపార్టీల వారు ఖండిస్తే, అప్పటినుంచి పత్రికలవారిని ఎలా చేయడం మానేసి, మళ్లీ దర్బారులు మొదలుపెట్టారు. అలాగే 50-90 మంది, ప్రతిరోజూ, రాను రాను దర్బారు మోసం, మోసం అని చెప్పుతున్నా రన్‌చేశారు. చివరికి ఒక్కరూ అటెండు అయ్యేవారు కాదు. వారి కష్టాలు తీరకుండా మరిన్ని అయ్యాయి. తరువాత వెళ్లడం మానేసారు. ఒక స్టేషన్‌లో ఒక కంప్లెయింట్ ఇచ్చి ఎస్‌ఐ ఇన్‌వెస్టిగేట్ చేస్తే, సిఐ, డిఎస్‌పి, కాకుండా ఎస్‌పి నాలుగవ స్టేజీలో ఎంటర్ అవవలసిన అవసరం ఏమిటి? ఎడ్మినిస్ట్రేషన్ దెబ్బతిని మొత్తం కేసు నష్టపోతుంది. దర్బారుల వల్ల ప్రజలకు నష్టం కలుగకుండా ముందుముందు అటువంటి వాటికి అవకాశం ఇవ్వవద్దని కోరుతున్నాను.

రా.7-10 ఒక యిన్సిడెంటు గురించి చెప్పక తప్పదు. గతములో రాజమండ్రిలో జాతీయ జెండా వివాదం జరిగింది. జాతీయ జండాను తీసివేసి పార్టీ జండాను పెట్టుకునే కార్యక్రమము, తెలుగు దేశానికి చెందిన అప్పుడున్న శాసనసభ్యుడు గాని కార్యకర్తలుగాని పని కట్టుకుని చేసినప్పుడు, యిదేమిటీ జాతీయ జండాను తీసివేసి యీ జండాను ఎందుకు పెడుతున్నారు మీరు అని ప్రకటన యిచ్చిన పాపానికి పోలీసు డిపార్ట్‌మెంటును చుట్టూ కాపలా పెట్టుకొని జాతీయ జండాను తీసివేసి పార్టీ పచ్చ జండాను అక్కడ పెడుతూ వుంటే, మేము థ్రెటెన్ యిస్తే - ఆ రోజు జరిగినటువంటి యుద్ధం సామాన్యమైనటువంటిది కాదు. అనేక సోడాలు, కత్తులు, కర్రలు మా మీద విసిరి వేసి నా స్వంత తమ్ముడిని పొడిచివేశారు. 307 క్రింద కేసు అయితే రిజిష్టరు చేశారు గాని యింతవరకు చార్జిషీటు లేదు. ఆ రోజు మా రాజమండ్రి మునిసిపల్ చైర్మన్ రెడ్డి గారి కాళ్ల మీద దెబ్బలు కొట్టారు. సోడాలతో, బాంబులతో పరిగెత్తించి నానా భయానక వాతావరణాన్ని సృష్టించారు. జాతీయజండా అనే కనీస గౌరవం లేకుండా పోలీసు డిపార్టుమెంటు తమ చేతులలో వుంది గదా అని చాలా దౌర్జన్యంగా ప్రవర్తించిన విషయం తమకు గుర్తు చేయక తప్పదు. అప్పటి డి.ఎస్.పిగారు శాంతిభద్రతలు కాపాడడానికి తప్పని పరిస్థితులలో, ప్రజల గొడవ భరించలేక పరిశీలిస్తే ఆయనను వెంటనే ట్రాన్స్‌ఫర్ చేశారు.

వారు చెప్పినట్లుగా మా మీద కేసులు పెట్టలేదనే వుద్దేశముతో ఆ పరిస్థితులలో రాజమండ్రిలో ఏడు సంవత్సరాలలో అయిదుగురు డిఎస్‌పిలను, 18 మంది సబ్ ఇన్స్‌పెక్టర్లలో 7గురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఆ ఏడుగురిలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎ.ఆర్.ఖాన్ అనే మీద నాలుగు అభియోగాలు పెట్టి వీరు అక్రమంగా సస్పెండు చేస్తే, ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని మళ్లీ అక్కడ జాయిన్ కావడానికి ప్రయత్నం చేస్తే రెండున్నర సంవత్సరాలు ప్రొలాంగ్ చేసు కుంటూ వచ్చారు. పశ్చిమగోదావరి జిల్లాలో వున్నటువంటి ఎస్.పి.గారిని ప్రభుత్వమే ఎంక్వయిరీకి వేస్తే, ఆ ఎంక్వయిరీలో ఆయన నిర్దోషి అని తేలిన తరువాత కూడా వుద్యోగములోకి తీసుకోకుండా అలాగే కంటిన్యూ చేస్తూ ఉండే, యిటీవల సుప్రీం కోర్టు నుండి - కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడిన మొదటి నెలలో - గత ప్రభుత్వం మీద కంటెమ్ట్ ఆఫ్ కోర్టు వేసి ఆర్డరు తెచ్చుకొని రాజమండ్రిలో జాయిన్ అయి నారు. ఆయన ఎంత మానసిక్షోభ అనుభవించి వుంటాడో ఆలోచించండి. నిజాయితీ కలిగినటువంటి అధికారులను అనేక బాధలకు వారు గురిచేశారు. కేవలం యింటికి కబురుచేస్తే ఆయన రాలేదని - అప్పట్లో అన్ని పేపర్లు వ్రాశాయి - ఎం.ఎల్.ఎ. గారు సర్కిల్ యినస్పెక్టరు గారిని యింటికి రమ్మంటే రాలేదనే చిన్ని కారణానికి అంత పెద్ద శిక్ష వేసి రెండున్నర మూడు సంవత్సరాలు ఆయనను మానసిక క్షోభకు గురిచేశారు. పోతే నాకు ప్రాణహాని వుందని ప్రభుత్వానికి అనేకసార్లు అప్లికేషను పెడితే, ఏనాడు ఒక చిన్న కానిస్టేబులును కాదుగదా, హోంగార్డు కూడా యివ్వన టువంటి ఆనాటి వాతావరణంలో మా గత రాజమండ్రి శాసనసభ్యుడికి గాని, ఆయన సోదరులకుగాని, ఆయన బావమర్దులకు గాని ఆఖరుకు ఆయన యింట్లో వుండే కుక్క పిల్లకు కాడు గన్‌మెన్‌యిచ్చి, ఒక పోలీసు జీపు ఎప్పుడు కూడ పెట్టి, వారి కుక్కలను పశువుల ఆసుపత్రికి తీసుకువెళ్లి బాగు చేయించి యింటికి తీసుకువచ్చిన విషయం వుంది. నేను రుజువు చేయగలుగుతాను యివాళ. అటువంటి XXX ఎవరు వ్యూహించి నటువంటి అంత దారుణంగా డిపార్టుమెంటును యూజ్ చేసుకున్న వారు యివాళ శాంతిభద్రతలు నాశనం అయిపోయినాయని చెబుతూ వుంటే - అటువంటి అలవాట్లు చేసినవారు ఎవరు, అటువంటి పాడు పనులు చేసినటువంటి వారు ఎవరు? చెప్పండి.

భారతదేశములో ఎక్కడా జరుగనటువంటి ఒక యిన్సిడెంటు గురించి చెప్పాలి. ఎక్కడైనా పేర్లు వుండి, ఏమైనా తప్పులు చేశారంటే వారి మీద కేసులు రెజిస్టరు చేశారంటే న్యాయం వుంటుంది గాని వంగవీటి మోహన రంగారావు గారు చనిపో యినటువంటి సమయములో జరిగినటువంటి కేసులు, కేవలం యింటి పేరు గుర్తు పెట్టుకొని, ఫలానా కోవ వార, వీరిని అణగద్రొక్కాలి, వీరిని కేసుల్లో యిరికించాలి అని చెప్పి చచ్చిపోయినవారి మీద కూడా కేసులు రిజిస్టరు చేశారు. మీరు ఎంక్వయిరీ చేయించండి. అంత చక్కటి ప్రభుత్వం క్రిందటిసారి పరిపాలన చేసింది. అవనిగ డ్డలో, కంచిపాడులో యిద్దరు చనిపోయిన వారిని యిరికించాలని యిటీవల ఎంక్వయిరీ

తరువాత తేలింది. వారు బ్రతికి వుండే ఉంటారని కేసులు రిజిస్టరు చేసినటువంటి దౌర్భాగ్యం గతములో జరిగింది. ఇవాళ సభలో డిస్ట్రిబ్యూట్ చేసినటువంటి పున్నయ్య గారి కమీషను బుక్‌లో కూడ విషయాలు చూస్తే అర్థం అవుతుంది. ఇప్పుడు నర్సి రెడ్డి గారు మాట్లాడారు. జనతా దళ్ డిస్ట్రిక్ అధ్యక్షుడు, నంది వెంకట్రావు అనే వ్యక్తి, వారి కొట్టు దగ్గర కూర్చుని వుండగా దౌర్జన్యం చేశారు ఆనాటి ఎ.ఎస్.పి. గాని సి.ఐగాని వన్ టౌన్ ఎస్.ఐ. గాని అని క్లియరుగా రిపోర్టులో చెప్పారు జడ్జీగారు. ఎంత క్లియరుగా చెప్పారంటే, ఏ విధమైనటువంటి సంబంధం లేకుండా అతని మీద దౌర్జన్యం చేశారని అంతేగాకుండా వారు చెప్పిందేమంటే - జస్టిస్ పున్నయ్య గారు విచారణకు అని రాజమండ్రి వెడితే - నాకుకూడా కనీస గౌరవం ఇవ్వకుండా, నా కమీషను మీద దౌర్జన్యం జరిపించారనే ఆవేదనను వ్యక్తం చేశారు. ఆ బుక్ ఒకసారి చూస్తే తెలుస్తుంది. ఒక జడ్జీగా చేసి రిటైరు అయినటువంటి వ్యక్తి ఆవిధంగా ఆవేదన వెలిబుచ్చిన సంఘటన ఏ ప్రభుత్వములో అయినా ఎప్పుడైనా వుందా? ఎంతో బాధ పడుతూ నా మీద వూరేగింపులు జరిపి దౌర్జన్యం చేయడానికి ప్రయత్నం చేశారని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఆయన మీద వూరేగింపులు జరిపారు. ఆయన గురించి గాని ఆ కమీషనునడిపే చక్కటి విధానం గురించి గాని ఆ రోజుల్లో పేపర్లు చాలా బాగా వ్రాశాయన్న కారణముతో యిద్దరు పత్రికా విలేఖరుల మీద దాడి జరిపించడానికి వెనుకాడ లేదు. ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి యీ రెండు పత్రికల కార్యాలయాల మీద, గత శాసనసభ్యుడి నాయకత్వములో వూరేగింపుగా వెళ్లి దౌర్జన్యం చేయడానికి ప్రయత్నం చేస్తే అప్పటికప్పుడు ఆర్.డి.ఓ గారు, కలెక్టరు జయప్రకాశ్ గారి నుండి ఆర్డరు వచ్చింది, 144 సెక్షను పెడుతున్నానంటే, పోలీసు డిపార్టుమెంటు దగ్గర వుండే, ఎ.ఎస్.పి., సి.ఐ. అందరూ, మేము ప్రపోజలు వ్రాసి యివ్వకుండా మీరెవరు 144 సెక్షను పెట్టడానికి అని అడిగితే, మాకు అధారిటీ వుంది. నాకు రైట్స్ వున్నవి, కలెక్టరు గారు ఆర్డరు యిచ్చారని చెప్పి ఆ రోజు 144 సెక్షను పెట్టినటువంటి చరిత్ర కూడా ఎక్కడా వుండదు. ఎప్పుడైనా పోలీసు డిపార్టుమెంటు అడగడం, వారు పెట్టడం, దానిని అమలు చేయడం జరుగుతూ వుంటుంది. పోలీసులు చేసిన తప్పుడు పనులకు వ్యతిరేకంగా 144 సెక్షను పెట్టి, నేను అవసరమైతే మిలిటరీని రప్పిస్తాను, మిమ్ములను కంట్రోలు చేస్తాను, మీరు దగ్గర వుండి వూరేగింపులు నిర్వహించి కమీషను మీద, పత్రికా విలేఖరుల మీద, వారి కార్యాలయాల మీద దాడులు తీసుకువెడుతారా అని ఆయన జీపును అడ్డం పెట్టి, ఆగండి, యిక్కడ ఆగుతారా లేదా అని చెప్పి, నేను బలి అయిపోయిన తరువాత మీరు ముందుకు వెళ్లండి తప్ప వెళ్లడానికి వీలు లేదని ఆ ఆర్.డి.ఓ. గారు ఆ రోజు అడ్డు పడకపోతే ఆ రెండు పత్రికా కార్యాలయాలు ఏమి అయిపోయేవో జస్టిస్ పున్నయ్య గారి కమీషను జరుపుతున్నటువంటి సబ్ కలెక్టరు ఆఫీసు ఏమి అయిపోయేదో? అయి దారు వందల మంది త్రాగి విచ్చలవిడిగా వారి మీద దాడి చేయడానికి ప్రయత్నం

చేసినటువంటి సంఘటన కూడ యీనాటికి మరిచిపోలేము. పోతే తేదా (టి ఎ డి ఎ) సెక్షన్సును పార్లమెంటులో వ్యతిరేకించిన వీరు, తడా చట్టాన్ని తీసివేయాలి, కేవలం పంజాబు వరకే దీనిని పరిమితం చేయాలి, దేశములో ఎక్కడా కూడ యిది వుండకూడదని గగ్గోలు పెట్టిన యీ పార్టీకి చెందిన వ్యక్తులు వంగవీటి మోహన రంగారావు గారు చనిపోయిన తరువాత యీస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్‌లో ఒక చోటా తడా క్రింద 200 మందిని పెట్టి మమ్ములను మరికొన్ని రాజకీయ పార్టీల వారిని, అనుమానం వున్నవారికి అణగ్రదొక్కాలనుకున్న వారందరిని, ఎటువంటి వారైనా సరే - తోటల వెంట అడవుల వెంట పరుగులు పెట్టించి - యీ పరుగులు పెట్టించే సందర్భములో - కొంత మంది కానిస్టేబులు దగ్గర నుండి సర్కిల్ ఇనస్పెక్టరు స్థాయి వరకు కూడ రెండు వేలు, మూడు వేలు, అయిదు వేలుదాకా, ప్రతి ఇంటికి వెళ్లి, మీ అబ్బాయి పేరు వుంది, మీ అల్లుడి పేరు వుంది, మీ తమ్ముడి పేరు వుంది అని చెప్పి, వసూలు చేసి లక్షల రూపాయలు కాజేశారు. ఈ కాజేసిన దానిలో వారి పార్టీ నాయకులకు కూడ వాటా వుంది. యువకులు అయినటువంటి వారు వూర్లు వదిలి పారిపోయిన భయనాక వాతావరణములో ఆడవారిని బెదిరించి యిండ్ల నుండి డబ్బులు వసూలు చేసిన సంఘటన ఆ రోజున వుంది. మా జిల్లాలో జరిగిన మరొక సంఘటన. భారతదేశములో ఎక్కడా జరగటనటువంటి పరిస్థితి మా జిల్లాలో జరిగింది. అయిదుగురు ఐ.ఎ.ఎస్ ఆఫీసర్సు, మిగతా వారు మొత్తం ఎనిమిది మంది ఆఫీసర్సును పట్టపగలు మిట్ట మధ్యాహ్నం కిడ్నాప్ చేస్తే, xxx అర్ధరాత్రి జైలు గేట్లు తెరిపించి పంపించిన వీరా యివాళ లా అండ్ ఆర్డరు గురించి చెబుతారు. నక్సలైట్సు ప్రాబ్లెం గురించి చెబుతున్నారు. ఏ రకమైనటువంటి ముఖాలు పెట్టు కొని అడుగుతున్నారో నాకైతే అర్ధం కావడం లేదు. అటువంటి xxx ప్రసంగాలు యికమీదట మాని గతం ఒకసారి గుర్తుంచుకొని మాట్లాడవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :- రామమోహనరావుగారు, మీరు మాట్లాడిన దానిలో అన్నారు xxx ఆ మాట బాగుండలేదు. అది తీసివేస్తున్నాను. xxx పదం యిండీసెంట్ పదమే, కాని దానిని ఉభయపక్షాల నుండి చాలా సార్లు వాడుతున్నారు అన్‌ఫార్చునేట్‌గా. అది కూడా తీసివేస్తున్నాను. ఇక ముందు ఎవరు కూడ దానిని వాడవద్దని రిక్వెస్ట్ చేస్తున్నాను. దానిని కూడ డిలిట్ చేస్తున్నాను.

శ్రీ పి.శేషారెడ్డి :- అధ్యక్షా, xxx ప్రభుత్వం అని ప్రతిపక్ష నాయకులు యన్.టి. రామారావు గారు కూడ అన్నారు.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :- అది ఎవరు అన్నా కూడ గౌరవప్రదమైన పదం కాదు. దానిని వుపయోగించకుండా వుండాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

شری محمد امان اللہ خان:۔ جناب اسپیکر صاحب آندھرا پردیش میں لا اینڈ آرڈر کا مسئلہ ایک اہم مسئلہ بنا ہوا ہے۔ یہاں سوال یہ نہیں ہے کہ گذشتہ ۷ سال میں لا اینڈ آرڈر تھا یا نہیں تھا۔ یہاں صرف سوال یہ کہ عوام نے اقتدار آپکو دیا ہے۔ کافی مقررین نے الزامات آپ پر لگائے ہیں لیکن میں یہ کہنا چاہتا ہوں کہ اسپیکر صاحب آپکے توسط سے کہ چیف منسٹر اور ہوم منسٹر کو لا اینڈ آرڈر کے تعلق سے سیریس سوچنا چاہیئے۔ یہ صحیح ہے کہ گذشتہ ۷ سال کے اندر واقعی کوئی لا اینڈ آرڈر نہیں تھا حالات بالکل ابتر ہوگئے تھے۔ پارٹی پولیس کو پولیٹیکل کے طور پر استعمال کر رہی تھی۔ اسمیں شک نہیں کہ لا اینڈ آرڈر نام کی چیز پوری ریاست میں نہیں تھی۔ عوام بدعنوانیوں کی بنیاد پر انکو ہٹا کر آپکو اقتدار دیا۔ اب آپکو اقتدار ملنے کے بعد آپ انکی خامیوں اور غلطیوں کو گنتے رہینگے تو عوام آپ سے بھی بیزار ہو جائینگے۔ لا اینڈ آرڈر کا مسئلہ ایک اہم مسئلہ بنا ہوا ہے۔ آج آندھرا پردیش میں پولیس کا وقار گرتا جا رہا ہے۔ نکسلائیٹ کے تعلق سے آپکی واضح پالیسی سامنے نہیں آئی۔ نکسلائیٹ کو سماجی بنیاد پر ان لوگوں کے تعلق سے اصلاحی کام کرنا چاہتے ہیں۔ ۵ مہینہ کے اندر بظاہر ایسا محسوس ہوتا ہے کہ کوئی فائدہ نہیں ہوا۔ آج نکسلائیٹ کا بھی ایک اہم مسئلہ بنا ہوا ہے اس تعلق سے گورنمنٹ کو سوچنے کی ضرورت ہے۔ آج کریم نگر، عادل آباد، نظام آباد اور ورنگل میں عام شہریوں کی زندگی محفوظ نہیں ہے۔ ایک عام آدمی سفر کرنے کیلئے گھبرا رہا ہے۔ اس پر حکومت کو سوچنا چاہیئے۔ پولیس اڈمنسٹریشن کے اندر اچھے ذہن رکھنے والے نہیں ہیں ان لوگوں کو بدلنا چاہیئے۔ پولیس کے نظم و نسق کو دیکھیں تو معلوم ہوگا کہ وہ ناحق لوگوں کو مار پیٹ کرتے ہیں۔ ناحق لوگوں پر غیر ضروری کیس ڈالتے ہیں اور جو لوگ قصور نہیں کرتے ان لوگوں کو بھی گرفتار کر لیا جاتا ہے۔ آج میں یہ نہیں کہونگا کہ آپ ۶ مہینہ کے اندر کوئی عظیم انقلاب لائینگے۔ لیکن آندھرا پردیش ریاست کی عوام آپ پر نظر اٹھا کر دیکھ رہی ہے کہ آپ کیا کرنیوالے ہیں۔ پولیس ڈپارٹمنٹ میں اصلاحات کے نام پر پولیس اسٹیشنوں میں پولیٹیکل طور پر جو خامیاں اور خرابیاں تھیں اسے دور کرنا چاہیئے۔ پولیس اڈمنسٹریشن کو سدھارنا چاہیئے۔ جب ایک عام آدمی پولیس اسٹیشن جاتا ہے تو اسے کوئی شیلٹر نہیں ملتا ہے۔ جتنے بھی غنڈے، روڈی، ڈکیتی کرنیوالے اور دوسرے جرائم پیشہ لوگ ہیں پولیس ان لوگوں سے بخوبی واقف ہوتی ہے لیکن ان پر ہاتھ ڈالنا نہیں چاہتی۔ پولیس صرف شریف لوگوں کو گرفتار کرتی ہے۔ ایسا کام نہیں کرنا چاہیئے۔ لا اینڈ آرڈر اور پولیس سے عوام بیزار ہوگئی ہے کیونکہ پولیس عوام کو اپنی صفائی کا کوئی موقع نہیں دیتی اور انکی تکالیف کو بتانے کا موقع نہیں دیتی۔ لا اینڈ آرڈر کا مسئلہ ایک اہم مسئلہ بنا ہوا ہے۔ پولیس ڈپارٹمنٹ اور پبلک میں راست کنٹاکٹ کی وجہ سے رشوت کا مسئلہ ایک گمبھیر مسئلہ بنا ہوا ہے۔ پولیس والوں کو معلوم ہے کہ کہاں کہاں پر پاکٹ پلیر ہیں اور کون کون پاکٹ پلیر ہیں۔ کہاں کہاں پر روڈی ہیں اور کون کون روڈی ہیں اسی طریقہ سے کہاں کہاں پر ریپ کرنیوالے لوگ ہیں اور وہ کون کون ہیں اسی طریقہ سے کون کون ڈاکو ہیں۔ پولیس ان سب لوگوں سے بخوبی واقف ہے لیکن ان لوگوں کو پکڑنا نہیں چاہتی صرف شریف لوگوں معصوم لوگوں کو پریشان کرتا ہے سماج کے اندر انصاف دلانا چاہیئے۔ ایسی تمام خرابیوں کو دور کرنا چاہیئے۔ جب موہن رنگا کا قتل ہوا عوام نے وہاں پر بدلہ لیکر آپکو اقتدار پر لائی۔ آپ وہی بات کرتے رہینگے تو آپ سماج میں انصاف نہیں کریں گے۔ پولیس ڈپارٹمنٹ جنکے ہاتھوں میں اقتدار ہونے کی وجہ سے وہ اپنی بندوقوں سے عام شہریوں کو ڈراتے اور دھمکاتے ہیں۔ پولیس ڈپارٹمنٹ کو دیکھیں تو ایسا محسوس ہوتا ہے کہ حکومت کی گرفت ان پر مضبوط نہیں ہے۔ ایک ایم پی مسٹر جی وینکٹ سوامی جنکے پوترے کا اغواء کیا گیا ابھی تک کسی کی گرفتاری عمل میں نہیں آئی۔ ابھی اپوزیشن لیڈروں نے آپ پر

بدعنوانیوں کے الزامات لگا رہے ہیں آپکی ذمہ داری ہے کہ ایک ایم پی کے پوترے کا اغوا ہوتا ہے اسکا سراغ ابھی تک آپکی پولیس نہیں لگا رہی ہے ۔ بتلایئے ریاست میں کتنے آئی جی ہیں کتنے آئی پی ایس ہیں کتنے ڈی جی پی ہیں کتنے ایس پی ہیں ۔ ان سب لوگوں کو دیکھیں تو معلوم ہوتا ہے کہ یہاں پر لا اینڈ آرڈر نہیں ہے ۔ لا اینڈ آرڈر کو دیکھیں تو معلوم ہوتا ہے کہ پولیس ہمیشہ ایک طرفہ کام کر رہی ہے ۔ سابق میں مرکز میں حکومت کانگریس پارٹی کی تھی اسوقت راجیو گاندھی نے ۱۵ نکاتی فارمولا رکھا تھا ۔ مائناریٹیز بھی اسمیں شامل تھے ۔ تقررات میں مائناریٹیز کو زیادہ موقع دیا جاتا تھا ۔ لیکن اب آندھرا پردیش کے اندر دیکھیں تو معلوم ہوگا کہ کہیں بھی مائناریٹیز بالخصوص مسلمان عہدہ دار نہیں ہیں ۔ شہر حیدرآباد میں پولیس کمشنر مسلمان نہیں ہے کوئی ڈی سی پی نہیں ہے ۔ کوئی مسلمان اے سی پی نہیں ہے ۔ صرف شہر حیدرآباد میں دو یا ایک مسلمان ہے ۔ پولیس میں یکطرفہ طور پر ذہن رکھنے والے آفیسر ہیں جسکی وجہ سے لا اینڈ آرڈر خراب ہو رہا ہے ۔ جب ایک پان کے ڈبہ پر کچھ ہوتا ہے تو پولیس اسکو فرقہ وارانہ رنگ دیتی ہے ۔ اور پولیس والوں کو گڑبڑی اور رشوت لینے کا اور شہریوں پر ظلم و زیادتی کرنے کا موقع ملتا ہے ۔ حکومت کو چاہیئے کہ مائناریٹیز کے تعلق سے سوچنا چاہیئے ۔ اس سے پہلے بھی میں زیرو آور میں یہ مسئلہ اٹھایا تھا کہ سب انسپکٹرس کے تقررات میں مائناریٹیز کو زیادہ نہیں لیا گیا تو اسوقت منسٹر صاحب نے جواب دیا تھا کہ ۱۷ مسلمانوں کو لیا گیا ہے اس سے اندازہ ہوتا ہے کہ مسلمانوں کو جو لیا گیا ہے اسکا تناسب صرف دو فیصد یا تین فیصد ہوتا ہے ۔ میں حکومت کے علم میں یہ لانا چاہتا ہوں کہ شہر حیدرآباد میں کم سے کم ۵۰ فیصد مسلمان رہتے ہیں ۔ شہر حیدرآباد میں اس لحاظ سے ۱۵ فیصد یا ۱۰ فیصد مسلمان عہدہ داروں کو رکھنا چاہیئے تھا ۔ ایک زمانہ تھا شہر حیدرآباد میں ایک مسلمان پولیس کمشنر ہوتا تھا ۔ گذشتہ ۱۵ سال سے کسی مسلمان کو پولیس کمشنر نہیں رکھا گیا ۔ حیدرآباد میں چار زون ہیں ایک زون میں بھی کوئی مسلمان ڈی سی پی نہیں ہے یہ آپکو سوچنا چاہیئے ۔ یہ کوئی فرقہ واریت کی بات نہیں ہے ۔ میں حکومت سے خواہش کرتا ہوں کہ آپ مائناریٹیز کے تعلق سے سچے دل سے سوچیں اور لا اینڈ آرڈر کے تعلق سے سوچیں ۔ آپ قومی یکجہتی کی بات کرتے ہیں ۔ اسی طریقہ سے پولیس ڈپارٹمنٹ میں آئی پی ایس عہدہ داروں کو رکھنے کے تعلق سے غور کریں ۔ شہر حیدرآباد میں کمشنر پولیس مسٹر پربھاکر راؤ صاحب تھے ایک اچھے آفیسر تھے انھیں ڈی جی پی بنایا گیا ۔ وہ ایک اچھا اقدام کیا میں اسکی تائید کرتا ہوں ۔ شہر حیدرآباد میں اب کوئی کمشنر پولیس نہیں ہے ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ کوئی اچھے مسلمان آئی پی ایس آفیسر کو کمشنر بنایا جائے کیونکہ شہر میں کم سے کم مائناریٹیز ۵۰ فیصد رہتے ہیں اور حکومت اپنی قومی یکجہتی کا ثبوت دے جبکہ وہ قومی یکجہتی پر ایقان رکھتی ہے پہلے سلام خان صاحب شہر حیدرآباد کے کمشنر تھے ۔ میں سمجھتا ہوں کہ حکومت ۱۲ سال بعد ایک اچھا اقدام کرنے والی ہے ۔ ہوم منسٹر صاحب ایک اچھے اور کھلے ذہن کے آدمی ہیں ۔ اسپیکر صاحب میں آپکے توسط سے ہوم منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ کیبنٹ میں چیف منسٹر صاحب سے مشورہ کرکے ایک مسلمان آئی پی ایس عہدہ دار کو حیدرآباد کا پولیس کمشنر بنایا جائے ۔ اسپیکر صاحب میں آپ کا شکریہ ادا کرتا ہوں ۔

రా.7-20 శ్రీ కె.ఎర్రన్నాయుడు :- అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ మీద వివిధ రాజకీయ పార్టీల వారు చాలా మంది చాలా విషయాలను మాట్లాడారు. నేను వాటిలోకి పోదలచుకోలేదు. ఏ రాష్ట్రమయినా సరే అభివృద్ధిపథంలోకి పయనించాలి అంటే, ఏ ప్రభుత్వమయినా సరే శాంతిభద్రతలను పటిష్టంగా కాపాడితేనే ప్రగతి ఉంటుందని నా ప్రగాఢ విశ్వాసం. ఈ రోజు ప్రభుత్వంలో రాజకీయంగా చూడకుండా, ఏ రాజకీయపార్టీకానీ, ఎవరు కానీ పొరపాటు చేస్తే నిర్దాక్షిణ్యంగా చట్టాలను చేసి, వాటిని అమలు పరిస్తేనే, శాంతి భద్రతలను పటిష్టవంతంగా అమలు చెయ్యగలము. ఈనాడు సమాజంలో పోలీసులకు, ప్రజలకు మధ్య సరైన సంబంధాలు లేవు. పోలీసు వ్యవస్థను తీసుకుంటే, క్రింద స్థాయిలో పోలీసుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఈ విషయం ప్రతి సమావేశంలోనూ, ప్రతిపక్షాలు ఎవరు మాట్లాడినా కాని, ఇదే ప్రస్తావనకు వస్తోంది. ఉన్నత స్థాయిలో పదవులు పెంచుతూ పోతున్నాము కానీ క్రిందస్థాయిలో పెంచడం లేదు. ఏవయినా నేరాలు జరిగితే, కేసులను రిజిస్టర్ చేయవలసింది క్రింది స్థాయిలోనే. క్రింద స్థాయిలో స్టాఫింగ్ పేట్రన్ చాలా తక్కువగా ఉంది. దాని వల్ల పోలీసులు అవసరమైన సమయంలో అనుకున్న విధంగా వెళ్లలేకపోవడంతో, నేరాలు ఎక్కువ అవుతున్నాయి. క్రిందస్థాయిలో స్టాఫ్‌ను పెంచాలనేది నా సూచన. క్రింది స్థాయిలో, పోలీసుస్టేషనులో 8 మంది కానిస్టేబుల్స్ ఉంటే, నలుగురు కానిస్టేబుల్స్ కోర్టుకు వెడితే, ఒకరు సమన్స్ పట్టుకుని వెడితే, ఇంకా ముగ్గురే ఉంటారు. ఎస్.హెచ్.వో పరిధిలో ఏవయినా నేరాలు జరిగితే, అనుకున్న టైంకు, సకాలంలో వెళ్లలేకపోవడంతో నేరాల సంఖ్య పెరుగుతోంది. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని, పోలీసు బలగాన్ని క్రింద స్థాయిలో పెంచాలని కోరుతున్నాను. పోలీసు సిబ్బందికి సంబంధించిన వేకెన్సీలను భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఏ సంస్థలోనయినా సరే ఖాళీలుండవచ్చు. యు.పి.ఎస్.పి.లో 5 ఖాళీలున్నా రిక్రూట్‌మెంట్ చేస్తారు. అదే విధంగా ఈ పోలీసు సంస్థలో కూడా చెయ్యాలి. ఏప్రిల్ 1వ తేదీకి ఎన్ని ఖాళీలు వస్తాయి అనేది యాంటిసిపేట్ చేసి, రిక్రూట్‌మెంట్ చెయ్యండి. దాని వల్ల బాగా కంట్రోల్ చేసే అవకాశం ఏర్పడుతుంది.

రా.7.30 ఈ రోజు మీరు ఎస్.ఐ.లను ఆలస్యంగా రిక్రూట్ చేసినందువల్ల, ఔటాఫ్ సీనియారిటీ మీద హెడ్ కానిస్టేబుల్స్‌ను వేసినందువల్ల కనీసం ఎఫ్.ఐ.ఆర్ అంటే తెలియని వాళ్లను ఎస్.ఐ.లుగా చేసి ఈ రాష్ట్రంలో శాంతి భద్రతల భంగానికి ఎంతో దోహదం అవుతున్నారు కాబట్టి, శాంతి భద్రతలు పటిష్టంగా ఉండాలంటే మీ పోలీసు యంత్రాగం పటిష్టం చేయాలి. వారు కోరిన విధంగా నిధులు మంజూరు చేయాలి. మీకు తెలుసు భారతదేశ ప్రధాన మంత్రి గారు భారత దేశ రక్షణ గురించి

ఇప్పటికే ఎక్కువగా నిధులు కేటాయించనప్పటికీ కూడా ఈ రోజు ఇంకా అత్యధికంగా నిధులు కేటాయించారూ అంటే భారత దేశ రక్షణే ధ్యేయంగా పెట్టుకొన్నారు. శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వండి. మిగతా డిపార్టుమెంటుల నుంచీ కొత డబ్బు తీసుకొని ఈ శాంతి భద్రతలు కాపాడడానికి పోలీసు యంత్రాగాన్ని పటిష్టం చేయ డానికి లేటెస్టు ఎక్విప్‌మెంట్ ఏది కోరినా ఈ ప్రభుత్వం వాళ్లకు సప్లయి చేసి వాళ్లేదయినా సరే పని సక్రమంగా పని చేయకపోతే వాళ్ల మీద నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకోవడం ద్వారా పటిష్టంగా మనం ఈ శాంతి భద్రతలు అమలు చేయవచ్చు. అధ్యక్షా, ఈ రోజు క్రింది స్థాయిలో ఎలా ఉందీ అంటే ప్రత్యక్షంగా ప్రజలు చూస్తుం డగానే క్రింది స్థాయిలో పోలీసులు జూదం ఆడుతుంటారు. సిగరెట్లు తాగుతుంటారు. డిసిప్లిన్ లేదు. నేను చదువుకొనే రోజులలో పోలీసు స్టేషన్‌కు వెళితే అక్కడి కానిస్టేబుల్స్‌లో డిసిప్లిన్ ఉండేది. వారే డిసిప్లిన్ లేకుండా చేస్తుంటే సమాజంలో ఏ విధంగా డిసిప్లిన్ కంట్రోలు చేయగలుగుతారు? కాబట్టి అధికారులు కూడా తరచూ విజిట్స్ చేయాలి. ఈ హైదరాబాదు లో ఉన్నటువంటి ఐ.జి.కానీ ఒక్కొక్కళ్లు ఒక్కొక్క అఫీసని కాకుండా మీరు నేరుగా క్రింది స్థాయికి పొండి. రెండు మాసా లకు, మూడు మాసాలకు సమావేశాలు పెట్టండి. మీకేమయినా పోలీసుల ద్వారా అన్యాయం జరుగుతోందా అని పబ్లిక్ సమావేశాలు పెట్టినట్లయితే ప్రజలు మీకే మయినా కంప్లయింట్లు ఇవ్వగలుగుతారు. ప్రజలు ముందుకు వస్తారు. ప్రజలలో చాలా బాధ ఉంది. ఎవరికయినా కంప్లయింటు ఇవ్వాలన్న ఉద్దేశ్యం ఉంటుంది. కానీ ఎప్పుడో ఒకసారి మంత్రిగారు వస్తారు. రాష్ట్రం మొత్తం మీద ఒక్కరే మంత్రి. కానీ అధికారులు ఎంతో మంది ఉన్నారు. డి.ఐ.జీ.లు, ఐ.జీ.లు., డి.జీ.పీ.లు ఉన్నారు. హైదరాబాబాదుకే పరిమితం కాకండి, మారు మూల ప్రాంతాలకు వెళ్లండి. ప్రజల కష్టసుఖాలు తెలుసుకోండి. అవన్నీ కూడా మీరు ప్రభుత్వానికి తెలియజేసి ఆ విధంగా మీరు రిపోర్ట్ 24 గంటలూ అన్నమాట హోం డిపార్టుమెంటు అంటే ఎప్పుడు ఫోన్ చేసినా, ఏ నేరం చేసినా సరే ఎలర్ట్‌గా ఉంటుందీ అన్ని భావన ప్రజలలో ఉంటుంది. నేరం చేయడానికి కూడా భయపడతారు. ఎం.పి.గారి మనవడ్ని అపహరించుకు పోతే ఇంతవరకూ ఏమీ తెలియలేదు. విజయనగరం జిల్లాలో వృద్ద దంపతులకు రాంగ్ టెలిగ్రామ్ ఇచ్చి బంగారు వస్తువులతో తీసుకుపోయి సుమారు నాలుగు నెలలయింది. ఇంతవరకూ తెలియలేదు. ఈ సంఘటనలన్నీ ప్రజలు ప్రత్యక్షంగా చూసి ఏమి చేసినా సరే ప్రభుత్వం ఏమీ తీసుకోలేదనే భావం ఏర్పడుతోంది. మనం అందరమూ కూడా కంట్రోలు చేయలేము. కాబట్టి ఇవన్నీ మీరు ఆలోచించండి. మంచి మంచి మేధా వులతో కలసి ఏ విధంగా చేస్తే ఈ శాంతి భద్రతలు మనం పరిరక్షించగలమూ అన్నిది ఆలోచించండి. పూర్తిగా మనం చేస్తామూ అంటే కాదు. సమాజంలో మార్పు రావాలి. మనం పూర్తిగా శాంతి భద్రతలు చేస్తాము అంటే ఏ ప్రభుత్వం కానీ

ఎవరు కానీ చేయలేరు. మనలో మానసిక పరివర్తన రావాలి. మనం అందరమూ కూడా సహకరించాలి. వీలయినంత వరకూ క్రైమ్ రేటు తగ్గడానికి మనం కొన్ని సూచనలు చేసి యంత్రాగం, ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేసేటప్పుడు మనం క్రైం రేటు తగ్గించగలం, శాంతి భద్రతలు పటిష్టం చేయగలం అన్న దృఢ నమ్మకం ఉంది.

ఈ రోజు నక్సల్స్ జిల్లాలు ఎక్కువగా ఉన్నాయి. ఎక్కువగా ఈ యాక్టివిటీస్ జరుగుతున్నాయి. ప్రభుత్వం ఎక్కువగా నిధులు మంజూరు చేసి రేపటి నుంచీ ఒక వినూత్న కార్యక్రమం ప్రజలతో సత్ సంబంధాలు పెట్టుకొనే ఏర్పాట్లు చేస్తున్నది. నక్సల్స్ ఉద్యమం మా శ్రీకాకుళం జిల్లాలోనే మొదటిగా పుట్టిందని మీ అందరికి తెలుసు. ఆ రోజు జలగం వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎక్కువ నిధులు కేటాయించారు. మారు మూల ప్రాంతాలకు కమ్యూనికేషన్స్ బాగా డెవలప్ చేసి కొంతవరకూ అరికట్టగలిగారు. ఈ రోజు కూడా మా శ్రీకాకుళం జిల్లాలో అక్కడక్కడా ఈ మూవ్‌మెంట్స్ వస్తున్నాయి. అయితే మిగతా జిల్లాలతో మా జిల్లాను పోల్చి చూసుకుంటూ మా శ్రీకాకుళం జిల్లాలో లేదని చెప్పి ఈ జిల్లాను నక్సల్స్ జిల్లాలలో చేర్చలేదు. అది చాలా బాధకరమయిన విషయం. ఈ జిల్లాల నుంచీ రేపు మా జిల్లాకు పాకవచ్చు. ఎందుకంటే ఇంతకు ముందు దానికో చరిత్ర ఉంది. కాబట్టి ఆ జిల్లాను కూడా మీరు ఈ జిల్లాలతోబాటు చేర్చి ఎక్కువ నిధులు కేటాయించనప్పటికీ కూడా - ఈ మధ్యనే జిల్లా కలెక్టరు, ఎస్.పి. గారు ఇంకా ఉన్నతాధికారులు ఒక సమావేశం జరిపి ఈ చిన్న చిన్న నక్సల్స్ ఎక్కడెక్కడ ఏ మారుమూల ప్రాంతంలో ఉన్నా వారిని ఏ విధంగా అరికట్టాలని చెప్పి ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేసారు. దానికి ఎక్కువ డబ్బు ఖర్చు కాదు. రూ.50 లక్షలు ప్రస్తుతానికి కేటాయిస్తే - ఈ నక్సల్స్ ఎక్కడయితే ఉన్నారో ఆ ప్రాంతాలకు మీరు ఇమీడియట్‌గా కమ్యూనికేషన్స్ డెవలప్ చేస్తే ఏదైన నేరం జరిగితే మీరు పోలీసులతో జీపుతో వెళ్లడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ రాష్ట్రంలో నక్సల్స్ ఉద్యమానికి నాంది పలికిన ఈ శ్రీకాకుళం జిల్లాను నక్సల్స్ జిల్లాల లిస్ట్‌లో లేకపోవడం చాలా బాధాకరమయిన విషయం. మంత్రిగారు ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఆ జిల్లాను కూడా అందులో కలిపి ఎంతో కొంతవరకూ మీరు నిధులు కేటాయించి ఇంతక ముందు మాస్టర్ ప్లాన్ తయారు చేసారు కాబట్టి మీరు జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి శ్రీకాకుళం జిల్లాను కూడా అందులో కలపాలని మనవి చేస్తున్నాను. ఇదేదో ఆ ప్రభుత్వంలో జరిగింది, ఏ ప్రభుత్వం లో జరిగింది అని కాదు, అంద రమూ కలసి కట్టుగా ఉండి కాపాడుకోవాలి. ముఖ్యంగా పోలీసు డిపార్టుమెంటులో డిసిప్లిన్ ఉండాలి. క్రింది స్థాయిలో డిసిప్లిన్ లోపిస్తే మాత్రం వెంటనే అధికారులు

చర్యలు తీసుకోకపోతే లాభం ఉండదు. ప్రత్యక్షంగా మన అందరి ముందూ పోలీసులో నేరం చేస్తుండేవ్వాడు వాళ్లేదో కంట్రోలు చేస్తారంటే చాలా పొరపాటయిన విషయం. వాళ్లు ఏ విధంగా ఉండాలీ, వాళ్లు శాంతి భద్రతలు పరి రక్షించడానికి ఏ విధంగా, ఎటువంటి సౌకర్యాలు వాళ్లకు కావాలన్నా సరే ప్రభుత్వం డబ్బు ఇచ్చే విషయంలో వెనుకంజ వేయకుండా వాళ్లకు కావలసిన డబ్బు కేటాయించాలనీ, తప్పు చేస్తే వాళ్లమీద ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నాను. రిక్రూట్ మెంట్ మాత్రం తప్పని సరిగా ప్రతి సంవత్సరం ఎన్ని ఖాళీలుంటే అవన్నీ కూడా మిగతా డిపార్టుమెంటులు లాగా కాకుండా మొత్తం బేరీజు వేసుకొని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రతి సంవత్సరం ఏ విధంగా జరుగుతున్నాయో ఆ విధంగా మీరు హోం డిపార్ట్‌మెంటులో ఖాళీలను యాంటిసిపేట్ చేసి మీరు భర్తీ చేయండి. స్టాఫింగ్ ప్యాటర్న్ ఏ విధంగా పెంచాలన్నది డిపార్టుమెంటులోని నిపుణులను పరిశీలించి తెలుసుకోండి. దానికి కావలసిన నిధులు కేటాయించండి. ఇంత మంది ప్రతిపక్ష నాయకులు శాంతి భద్రతల గురించి మాట్లాడేటప్పుడు మీరు సభలో ఏ విధమయిన బడ్జెటు పెట్టినా సరే ఆమోదించడానికి సిద్ధంగా ఉన్నాము. మీరు శాంతి భద్రతలు పరి రక్షిస్తామూ అంటే డిపార్టుమెంటు అభివృద్ధి చేయనిదే అది కల్ల. మీరు ఎన్ని కోట్లయినా సరే ఉపయోగం ఉండదు. కాబట్టి అగ్ర భాగం శాంతి భద్రతల గురించి నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేసి ఈ రాష్ట్రం యొక్క శాంతి భద్రతలు కాపాడుడానికి పాటు పడాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

డాక్టర్ కె. శివప్రసాదరావు (నరసరావుపేట):- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో శాంతి భద్రతల గురించి చర్చించే సమయంలో మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ నాడు రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి. సామాన్యుడు...

(ట్రెజరీ బెంచెస్ నుంచీ 'ఆహో' 'ఓహో' చప్పట్లు, నవ్వులూ అంతరాయం)

వారు మాట్లాడుతున్నప్పుడు నేను ఏమీ మాట్లాడలేదు. వ్యక్తిగతమయిన ఆరోపణలు చేసినప్పుడు కూడా నేను మాట్లాడలేదు. వాస్తవాలు మనవి చేస్తున్నాను దయచేసి వింటే బాగుంటుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏదయినా విషయాలుంటే హోం మినిస్టరు గారు జవాబులో చెబుతారు. మీరెవరూ డిస్టర్బ్ చేయవద్దు. ఇప్పటికే చాలా లేటయింది.

డాక్టర్ కె. శివప్రసాద రావు:- ఆనాడు అందరూ, పెద్దలు కూడా మనవి చేసారు. ఇంతకు ముందు మాట్లాడిన వారు కూడా చెప్పడం జరిగింది. ఏ ప్రభుత్వం

కాలంలో కూడా, ఏ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో కూడా ప్రధానమయిన సవాలు శాంతి భద్రతల సమస్య. కారణం మన అందరికీ తెలుసు. పెరుగుతున్నటువంటి జనాభా, నిరుద్యోగం, కష్టపడకుండా, పెట్టుబడి పెట్టకుండా సంపాదన చేయాలనే ఆలోచనా ఈ యొక్క నేర ప్రవృత్తికి ప్రధాన కారణం అవుతుంది. అయితే ఇటీవలి కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ యొక్క శాంతి భద్రతలు క్షీణించడం అన్నది తారాస్థాయికి చేరుకుంది.

రూ.7.40/ప్రతివారు ప్రాణాలు, మానాలు, ఆస్తులు అన్నీ కూడా గుప్పిటలో పెట్టుకొని నిప్పుల కుంపటి మీద కూర్చున్నట్లుగా బావిస్తున్నారని మనవిచేస్తున్నాను. కానీ ప్రభుత్వంలో వున్న పార్టీ ధోరణి, వారు చేసే విధాన నిర్ణయాలు, ప్రజల మీద, సంఘ వ్యతిరేక శక్తుల మీద ప్రభావం చూపడం వల్ల శాంతి భద్రతలు క్షీణించడమా, మెరుగుపరచడమా అనేది ఆదారపడివుంటుందని నేను బావిస్తున్నాను. ఈ 5 నెలల్లో కాంగ్రెస్ పార్టీ పరిపాలనా కాలంలో మన సాంఘిక, ఆర్థిక నేరాలను ఒక్కసారి పరిశీలిస్తే - 7 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు నిలయమైన క్లబ్‌లను, ఎమ్యూజ్‌మెంటు పార్కులను, బ్రాకెట్ కంపెనీలను సమూలంగా నిర్మూలించి, మూసి వేసిన సంగతి ఒక్కసారి వారికి గుర్తు చేస్తున్నాను. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అలా మూతవేయబడిన క్లబ్‌లు, జూదశాలలు అన్నీ కూడా బూజు దులుపుకొని, రంగులు వేసుకొని, బోర్‌లు వ్రేలాడగిట్టుకొని ఆర్భాటంగా ప్రారంభ కార్యక్రమాలు చేశారంటే అది ప్రత్యక్షంగాను, పరోక్షంగాను వాటిని ప్రోత్సహించడమే అని మనవిచేస్తున్నాను. గౌరవనీయులైన శాసన సభ్యులు కొంత మందికి కూడా గుంటూరు క్లబ్‌లలో సన్మానాలు, చిలకలూరిపేటలో, సత్తెనపల్లి క్లబ్‌లలో వాటాలు

(అంతరాయం)

వుండడం అనేవి చూస్తే, వీటి వల్ల ప్రజల్లో ఎంత చులకనైన భావం, నేర ప్రవృత్తి ప్రబలుతుందో ఒక్కసారి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. అంతేకాదు ఈ వాటాలు వుండడం వల్ల ఆ క్లబ్‌ల మీద పోలీసు వారు దాడిచేసి మూత వేయడానికి ప్రయత్నించినప్పుడు, వారిని సస్పెండు చేయిస్తామని బెదిరించి, ఒత్తిడి తీసుకవచ్చి, వారి స్వలాభంకోసం శాసన సభ్యులు పనిచేసినప్పుడు మరి సమాజంలో జరుగుతున్న నేరాలకు ఎవరు బాధ్యులవుతారో ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా ఈ నాడు బోగస్ ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్ కంపెనీలు, గల్ఫ్ దేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువకులను, అమాయకులైన ప్రజలను మోసం చేసి లక్షలు, కోట్ల రూపాయలు సంపాదించే వ్యవస్థను

మనం చూస్తే కేవలం చట్టాల్లో వుండే లొసుగులను, బలహీనతనలను, ఆధారం చేసు కొని ఈ వ్యవస్థ నడుస్తున్నదని అర్థం అవుతున్నది. గత ప్రభుత్వ కాలంలో ఈ లొసుగులను సరిచేసే పకడ్బందీగా చట్టాన్ని ఏర్పాటు చేయాలనే ప్రయత్నం జరిగింది. మరి సాంకేతికమైన లోపం వల్ల ఏర్పాటు కాలేదనే విషయం అందిరికి మనవిచేస్తు న్నాను. ఆ చట్టాన్ని -సవరించి ఈ బోగస్ ఫైనాన్స్ కంపెనీలను, చిట్ ఫండ్ కంపెనీలను, శాసన సభ్యులు కానీ, ఏ పార్టీకి సంబంధించిన వారు అయినప్పటికి కూడా ఇలాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలలో, జూదశాలల్లో వాటాలు వున్న వారందరిని కూడా హెచ్చరిక చేసి, నైతిక బాధ్యతలతో వాటిని నిర్మూలింపచేసిన ట్లయితే సమాజానికి ఎంతో మేలు చేసిన వారం అవుతాము. ఈనాడు మహిళలు, బలహీన వర్గాల వారిమీద దాడి ఎంత తారాస్థాయిలో ఎంత ఉద్ధృతంగా, నిర్భయంగా, నిర్‌లజ్జగా ఈ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్నదో ఒక్కసారి ఆలో చించాలని కోరుతున్నాను. ముఖ్యంగా మహిళలు, కాంగ్రెస్ పార్టీకి వోట్లు వేయలేదని కానీ, కాంగ్రెసేతర పార్టీలకు వోట్లు వేసినారనికానీ వారిపైన అత్యాచారాలు జర పడం, వివస్త్రను చేసి ఊరేగించడం ఇలాంటి సంఘటనలు జరుగుతున్నవి. అలాంటి వాటిని ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా గానీ ప్రోత్సహించినట్లయితే సమాజంలో సంఘ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించినట్లు అవుతుంది కానీ ప్రజా కార్యక్రమం కాబోదని ఈ నాడు ప్రభుత్వంలో వున్న పార్టీని హెచ్చరిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో గ్రామాలలో బలహీన వర్గాల వారు అనేకరకమైన దాడులకు గురి అయ్యారు. లక్షలాది రూపాయల ఆస్తులను కోల్పోయారు. ప్రాణాలు సైతం కోల్పోయారు కొన్ని చోట్ల గ్రామాలను వదిలిపెట్టి పారిపోవలసిన పరిస్థితి కూడా ఏర్పడిందని తెలియజేస్తున్నాను. అంతేకాదు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన గౌరవస భ్యులు తెలుగుదేశం పార్టీలో కూడా కొన్ని గ్రామాలలో జరిగాయి గదా అన్నారు. నిజమే. జరిగి వుండవచ్చు. ఆ నాటి ప్రభుత్వం చిత్తశుద్ధితోటి ఏ పార్టీ వారు, ఏ పార్టీ పైన దాడి చేసినా, దౌర్జన్యం జరిపినా వెంటనే అక్కడకు వెళ్లడం, వారిని ఓదార్చడం, పరామర్శించడం, వారికి కావలసిన రక్షణ ఏర్పాటు చేయడం, పునరా వాస కార్యక్రమాలు చేయడం, వెంటనే అధికారులను కానీ, గౌరవ మంత్రివర్యులను కానీ అక్కడ వుంచి వారికి కావలసిన సహాయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. కానీ దురదృష్టం ఏమిటంటే ఇటీవలి కాలంలో కాంగ్రెస్ పార్టీవల్ల, వారి కార్యకర్తల వల్ల బాధ పడిన వారు, దౌర్జన్యాలకు గురి అయిన వాళ్లు బలహీన వర్గాల వాళ్లే అని మనవిచేస్తున్నాను. మాచెర్ల నియోజక వర్గంలో వున్న ఆత్మకూర్ గ్రామంలోని హరిజనులు కానీ, గురుజాల నియోజక వర్గంలో వున్న గోగువాడలో కళా వంతులైన వెనుకబడిన తరగతుల వారు కానీ, పెద్దకూరపాడు నియోజక వర్గంలో అనంతవరం గ్రామంలో వున్న యాదవకులస్థులకు సంబంధించిన వాళ్లు కానీ ఇంకా

అనేక గ్రామాలలో వున్న వాళ్లు గ్రామాలను వదలిపెట్టి పోయే పరిస్థితులు వున్నప్పటికి కూడా, అది ఏదో గ్రామ తగాదాలు, పార్టీలకు సంబంధం లేనివని నిర్లక్ష్యంగా ఒక పేపర్ ప్రకటన యివ్వడమే కానీ బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధి కాని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మంత్రులు కానీ, ఆ గ్రామాలకు వెళ్లి వాళ్లను పరామర్శించడం కానీ, రక్షణ యివ్వడం కానీ, పునరావాసం కల్పించడం కానీ ఇంతవరకు చేయలేదు. అంతే కాదు ఆ గ్రామాల నుంచి వెళ్లిపోయిన వాళ్లు ఇంతవరకు కూడా తిరిగి గ్రామాలకు రాలేదు. తిరిగివస్తే చంపుతామని బెదిరింపులు చేయడం ద్వారా వారు ఇప్పటికి కూడా భయభ్రాంతులై వున్నారని మనవిచేస్తున్నాను.

గ్రామ కక్షలు, రాజకీయ తగాదాలు, రాజకీయ హత్యలు వీటి విషయంలో ప్రభుత్వం తరపునుండి కొద్ది మార్పులు, చేర్పులతోటి గణాంకాలు ఇస్తున్నామని చెప్పి ఈ నాడు గణాంకాలు ఇచ్చారు. అయితే ఈ గణాంకాలు కేవలం అవాస్తవాలని నేను భావిస్తున్నాను. దీనికన్నా ఎంతో ఎక్కువగా ఈ నాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలవల్ల, నాయకుల ప్రోద్బలం వల్ల, కాంగ్రెస్ గూండాల వల్ల ఎన్నో ప్రాంతాలలో ఎన్నో వందల రాజకీయ హత్యలు జరిగాయి. కాంగ్రెసేతర పక్షాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఈ హత్యలకు, దౌర్జన్యాలకు, దోపిడీలకు గురి అయ్యారని మనవిచేస్తున్నాను. దీనికి కారణాలు ఆలోచిస్తే సోదరి రాజకుమారి గారు మాట్లాడుతూ చెన్నారెడ్డిగారు చాలా చక్కని మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. రోశయ్యగారు ఒక రోతయ్యలాగా బూతుల పంచాగాన్ని గౌరవ శాసన సభ్యుల ముందు ప్రయోగించి...........

( అంతరాయం)

శ్రీమతి ఎన్. రాజకుమారి:- ప్రత్యేకంగా పేర్లు చెప్పడం బాగాలేదు.

శ్రీ కె. శివప్రసాద రావు:- ఫరవాలేదు. మా పేర్లు కూడా కాంగ్రెస్ వాళ్లు చెప్పారు. అలాంటప్పుడు మేము చెప్పితే తప్పు ఏమీ లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు అసలు ఇన్‌ఫర్మేషన్ ప్రక్కకు వెడుతున్నారు. మంత్రిగారు వున్నారు. అనవసరంగా మీరు ఇంటర్‌ఫియర్ ఎదుకవుతారు. దయచేసి కూర్చోండి.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- రోశయ్య గారి పేరు చెప్పితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ వారు ఇంకొక పదం అన్నారే అది అంత బాగాలేదు.

శ్రీ కె. శివప్రసాద రావు:- అది అన్‌పార్లమెంటరీ కాదని నేను మనవిచేస్తున్నాను. బూతల పంచాంగం అని......

శ్రీ కె. విద్యాదరరావు:- రోతయ్య అనేది అన్‌పార్లమెంటరీ కాదు. తమరు దయచేసి ఆలోచించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను క్వశ్చన్ చేసేది మాటను కాదు. రోతయ్యగారు అనేది ప్రాపర్ కాదు. ఇన్‌డీసెంట్.

శ్రీ కె. శివప్రసాద రావు:- ఒక వర్క్ గురించి చుబుతున్నాను. వారు తిట్టిన మాటలు, దాని గురించి చెబుతున్నాను. అంతకు తప్పితే ఏమీ లేదు. దానితో మరి కొంత మంది గోశయ్యలు కూడా అదే ధోరణితోటి ముష్టియుద్ధాలకు తలపడి, ప్రతిపక్ష సభ్యుల మీదకు రావడం ఈ సభలో జరిగే కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, సభ్యులు ప్రవర్తించే తీరు ఈ రాష్ట్రంలో వున్న కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రేరణ, ఉత్సాహం కలిగించిందని చెబుతున్నాను. ఈ నాడు మన నాయకుల అడుగుజాడల్లో మనం పోతున్నాము. మనం ఏమి చేసినా మన నాయకులు ఆదుకొంటారనే ధోరణి తోటి చేయడం వల్లనే ఎన్నో అకృత్యాలు, ఎన్నో దాడులు, హత్యలు జరుగుతున్నాయి. అంతేకాదు గత ప్రభుత్వంలో కేసులు వున్న వ్యక్తులకు మంత్రి పదవులు ఇచ్చారు. ఈ నాడు ఆరుగురు మంత్రులు క్రిమినల్ కేసులలో వున్నవారు వున్నారు. కుంభకోణంలో ఇరుక్కున్న ఇద్దరు వ్యక్తులు క్యాబినేట్‌లో వున్నారు. మామీద కూడా కేసులు పెట్టి వుండవచ్చు, కాదనను. 35 సంవత్సరాలుగా నరసరావుపేటలో ప్రబలమైన వర్గం, రాజకీయ శక్తి, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చునప్పటికి కూడా అధికార యంత్రాగం పట్టు వుండి ఒక పధకం ప్రకారం నా మీద కేసులు పెట్టడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఈ నాడు ఆ వాస్తవాలను, న్యాయాన్యాయాలను తేల్చుకునేందుకు కోర్టులో కేసులు ఎదుర్కోబోతున్నాము. విచారణకు సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో 1988 వ సంవత్సరం డిసెంబర్ 26వ తారీఖున జరిగిన సంఘటనలో కొన్ని వందల కోట్ల రూపాయల ఆస్తి నష్టం, కొంత మంది ప్రాణాలు కోల్పోవడం, ఎన్నో వందల కుటుంబాలు రోడ్డున పడడం జరిగింది. రెండు వేలకు పైన కేసులు పెట్టబడితే ఏకపక్షంగా విచారణ లేకుండా ఉపసంహరించుకోవడం జరిగింది.

రా.7.50 అదొక ప్రేరణ యీరోజు యీ హింస జరగడానికి, హత్యలు జరగడానికి కారణం అని మనవి చేస్తున్నాను. అంతేగాదు, మంత్రివర్యులు గుంటూరు జిల్లా

పర్యటనకు వచ్చి, మీరు ఏమి చేసినా కూడ మీరు ఒక ఫోన్ కాల్ యిస్తే మిమ్ములను ఆదుకుంటాము, జైలులో వున్న వారిని కూడ విడిపించుకుంటామని ప్రోత్సాహం యిచ్చినటువంటి వారి ఉపన్యాసాలు యీ దౌర్జన్యాలకు, హింసా సంఘటనలకు కారణ మని మనవి చేస్తున్నాను. అంతేగాదు, ఈ వ్యవస్థలో దౌర్జన్య సంఘటనలు జరగడానికి ప్రేరణతోపాటు మనము చూస్తున్నాము, సామాన్య మానవులు కూడ, కాంగ్రెస్ వారు దౌర్జన్యం జరిపితే, హత్యలు జరిపితే, యీ పోలీసులు మన రక్షణకు రాని పరిస్థితి వుంది గాబట్టి మన రక్షణను మనమే చూచుకోవాలనే తెగింపు ధోరణితో వుండడం వల్ల యీ దౌర్జన్యాలు గాని లేకపోతే తిరుగుబాటు వ్యవస్థలో అనుకోని సంఘటనలు జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. దానివల్ల రాష్ట్రం మొత్తంలో నేరాల సంఖ్య పెరిగిపోతున్నది. దౌర్జన్యాలు గాని హత్యలు గాని ఎక్కువ కావడానికి కారణం అని మనవి చేస్తున్నాను. దానికి ఒక ఉదాహరణ మనవి చేయాలి. గుంటూరులో వెంకట రత్నం గారు వారి కుమారుడు శ్రీనివాస రావు గారు అనే యిద్దరు వ్యక్తులు ఆ ప్రాంతములో వున్నటువంటి కుటుంబాల వారి మీద దౌర్జన్యాలు చేస్తున్నారని పోలీసు కంప్లేంటు యిస్తే, కొడుకు దొరక లేదని, తండ్రిని పోలీసులు అరెస్టు చేస్తే, లోపల పెడితే, గౌరవ శాసనసభ్యులు విడిపించుకుపోయారు. విడిపించుకుపోవడమే కాదు. వెంటనే డి.ఐ.జి.కి చెప్పి మా పార్టీకి సంబంధించిన వ్యక్తిని జైలులో పెట్టారని చెబితే ఆ డి.ఐ.జి. అరెస్టు చేసిన సర్కిల్ యినస్పెక్టరును పిలిచి, నీవు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పని చేస్తావా, నీవు అట్లా చేస్తే యిక్కడ వుండడానికి వీలు లేదని చెప్పి వెంటనే సెలవు మీద పొమ్మంటే, ఆ రాత్రికి రాత్రే సెలవు పెట్టి వెళ్లిపోవడం జరిగింది.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:- అధ్యక్షా, ఫ్యాక్ట్సు......

మిస్టర్ డెప్యూటీ స్పీకరు:- ఫ్యాక్ట్సు ఏమిటో మినిస్టరు గారు చెబుతారు గదా. Please don't intervene.

డాక్టరు కె. శివప్రసాదు రావు:- I have got respect for our beloved brother. అయితే వారిని వదిలిపెట్టడముతోపాటు, ఆ సర్కిల్ యినస్పెక్టరును ఆ వ్యక్తులకు సరండర్ చేసి వారు చెప్పినట్లు చేయకపోతే నీవు యిక్కడ వుండవు అని డి.ఐ.జి. బెదిరిస్తే, వారికి రాజీ జరిగిన తరువాత మళ్లీ గొడవ అక్కడ జరి గితే, ఆ ప్రాంతములో వున్నటువంటి వ్యక్తులందరు కలసి, యీ పోలీసులు మనలను ఆదుకోలేరు, మన సంగతి మనమే చూచుకోవాలని వారి మీద దాడి చేయడముతో ఆ వెంకటరత్నం అనే వ్యక్తి చనిపోయాడు - దేనికొరకు అంటే - వారి రక్షణ

వారు చేసుకునే పరిస్థితి కల్పించారు అక్కడ దురదృష్టకరమైనటువంటి సంఘటన జరిగిందంటే యీ ప్రమేయం పోలీసు యంత్రాంగాన్ని తమ చెప్పుచేతలలో పెట్టు కోవాలనేదే యిలాంటి సంఘటనలకు కారణమని మనవి చేస్తున్నాను. పోతే నా మీద వ్యక్తిగత ఆరోపణలు ఎన్నోచేశారు. గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతములో నేను ఎన్నో నేరాలను ప్రోత్సహించానని, ఎన్నో దౌర్జన్యాలు చేయించానని వ్యక్తిగత ఆరోపణలు చేశారు. మీకు మనవి చేస్తున్నాను. అంతేగాదు, ఒక పోలీసు అధికారి మీద చేయి చేసుకున్నానని కూడా ఆరోపించారు. ఈ రోజు మీ ప్రభుత్వం వుంది. అధికార యంత్రాంగం మీ చేతిలో వుంది. ఏమైనా సరే, ఆ ప్రాంతములో నేను మంత్రిగా వున్న కాలములో గ్రామాలలో రాజీలు జరిగి ప్రశాంతంగా వున్నారు. ఏదైనా గ్రామములో ఘర్షణ జరుగుతుందనే ఆలోచన వచ్చినప్పుడు అక్కడ పోలీసు వారు దాడి చేసి మారణాయుధాలను ఏరి వేసి ప్రశాంత పరిస్థితిని తీసుకువచ్చారా లేదా? నేను మంత్రిగా దిగిపోయిన తరువాత అక్కడ జరిగిన సంఘటనలు ఎన్ని? ఈ స్టాటిస్టిక్స్ తీయుమనండి, నేను నిజంగా దేనికైనా బాధ్యుడను అనుకుంటే - నేను దిగిపోయిన తరువాత ఎక్కువ జరిగాయా, నేను వున్నప్పుడు ఎక్కువ జరిగాయా అనే వాస్తవాలు తీసుకొని - నా మీద కేసు పెట్టడానికి మీకు అధికారము యిస్తున్నాను అధ్యక్షా, అలాంటి వాటికి బాధ్యుడను అని తెలిస్తే, మీరందరు బావిస్తే, నామీద చర్య తీసుకోడానికి నేను మీకు అధికారము యిస్తున్నాను అధ్యక్షా.

ఊరకనే వ్యర్థ ప్రేలాపనలు, అసంబద్ధమైన మాటలు పనికి రావని మనవి చేస్తు న్నాను. అంతేకాదు, తెలుగు దేశము పార్టీ అధికారములో వున్న కాలములో ఒక రాయలసీమ ప్రాంతములోనే కాదు, కోస్తా జిల్లాలలో కూడ గుర్తించబడిన గ్రామా లలో - ఎక్కడైతే ఘర్షణ జరుగుతుందని భావించబడిందో అటువంటి గ్రామాలలో కూడ - మారణాయుధాలను ఏరి వేసే దానికి ప్రత్యేకంగా ఒక స్పెషలు ఆఫీసరును వేసి ఎన్నో గ్రామాలలో దౌర్జన్య సంఘటనలను అరికట్టడానికి ప్రయత్నం చేశాము. ఈ రోజు ఎదుకు చేయడం లేదని ప్రశ్నస్తున్నాను. దానివల్ల ప్రతి గ్రామములో - గుంటూరు జిల్లాలో యీనాడు ప్రతి చిన్నదానికి పెద్ద దానికి బాంబు దాడులు, లేకపోతే హత్యలు, కొట్లాటలు జరుగుతున్నాయంటే అలాంటి మారణాయుధాలను ఏరి వేయకపోవడం వల్లనే, గ్రామాలలో ప్రశాంత పరిస్థితులను తీసుకరాకపోవడం వల్లనే జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. చాలా బాధగా వుంది. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహారించాలి. ఎన్నోసార్లు చెప్పారు ఎస్.పి., డి.ఐ.జి. మేము మారణాయుధాలను ఏరివేయబోతున్నామని, కాని ఒక్క గ్రామములో కూడ ఏరివేయడం జరుగ లేదు; యింతవరకు - అంతేగాదు, డి.ఐ.జి., పోలీసు వ్యవస్థ మొత్తము కాంగ్రెస్‌కు అను కూలంగా లేకపోతే మిమ్ములను ట్రాన్స్‌ఫర్ చేయవలసి వస్తుందని, అలాంటి వత్తిడులు

మా మీద వున్నాయని చెప్పడం వల్ల ఈ రోజు కాంగ్రెస్ తొత్తులుగా మారిన పోలీసు వ్యవస్థ గుంటూరు జిల్లాలో వుందని మనవి చేస్తున్నాను. ఒక ఉదాహరణ మనవి చేస్తాను. నర్సారావుపేట ప్రాంతములో అగ్రహారం అనే గ్రామములో కాంగ్రెస్ కార్యకర్తలు తెలుగు దేశము వారి మీద దాడి చేసినప్పుడు జరిగిన ఘర్షణలో పోలీసులు వెళ్లి తెలుగు దేశానికి సంబంధించిన వారి మీద 28 మంది మీద, కాంగ్రెస్‌కు సంబంధించినవారి మీద 20 మంది మీద కేసులు పెడితే, మరునటి రోజుకల్లా కాంగ్రెస్ నాయకులు ఒకరి తరువాత ఒకరు వెళ్లి 28 మంది ముద్దాయిలను 59 మందికి పెంచడం జరిగింది. 20 మంది కాంగ్రెస్ వారిని 8 మందికి తగ్గించడం జరిగింది. అంతేగాదు, ముద్దాయిలుగా పేర్కొనబడిన కాంగ్రెస్ వ్యక్తులను అరెస్టు చేసి తీసుకువెడితే, యాంటిసిపేటరీ బేల్ తెచ్చుకుంటూరు మీకు ఎందుకు అని లాకప్ ఓపెన్ చేసి తీసుకువెళ్లారు. అలాంటి పరిస్థితి వుంటే శాంతిభద్రతలు క్షీణించకపోతే ఏమవుతుంది? ప్రతివారు చిత్తశుద్ధితో, అంకిత భావంతో ప్రజా సంక్షేమం కొరకు పని చేసిన రోజునే ఏదైనా చేయగలుగుతాము. కాని పార్టీ ధీమా వుందనుకుంటే, అధికారం ఎవరికి శాశ్వతం కాదు. ఏ పార్టీకి శాశ్వతం కాదు. తమకు వున్నటువంటి అవకాశములో, తాము పదవిలో వున్న కాలములో రాష్ట్ర శ్రేయస్సుకొరకు ప్రజా సంక్షేమం కొరకు పని చేసిన రోజున రాష్ట్రములో నిజమైనటువంటి శాంతి భద్రతలు నెలకొల్పుతాము గాని వ్యక్తిగత ఆరోపణలు, అసత్యమైనటువంటి ఆరోపణలు చేయడంఅనేది భావ్యం కాదు అని మీ ద్వారా వారందరికి హెచ్చరిక చేస్తున్నాను. పోతే మైత్రీ సదస్సుల గురించి చెప్పారు ఒక సభ్యులు, నిష్పక్షపాతంగా మైత్రీ సదస్సులు నిర్వహించడం జరిగింది. కేవలం ఒక పాపులారిటీ కోసం, ఒక ప్రాపగండ కోసం, ఒక పార్టీ కోసం చేసిన కార్యక్రమం కాదు. సర్వ మానవ సంక్షేమం కోసము చేసిన కార్యక్రమము. దాని కొరకు ఆ రోజు డి.జి.పి. ఆఫీసులో ప్రత్యేకంగా ఒక సెల్‌ను ఏర్పాటు చేశాము. ఏ కేసులు వచ్చాయో, వాటిలో ఏవి పరిష్కారం అయినాయో, ఏవి పరిష్కారం కాలేదో వాటి అన్నిటిని కూడ మానిటర్ చేస్తూ వుండేవారము ఆ కాలములో - ఇప్పుడు అది ఏమి అయిందో తెలియదు.

లా అండ్ ఆర్డరుకు సంబంధించి ఒక సంగటన మీ ద్వారా మనవి చేస్తాను. కరీంనగరం జిల్లాలో వుంద్రాతిపల్లిలో మార్చి 25 వ తేదీనాడు జగన్నాధరావు, రఘుపతి రెడ్డి, మరొకరు, ఈ ముగ్గురు వ్యక్తులను మాజీ సర్పంచు రాజిరెడ్డి అనే వ్యక్తి కిడ్నాప్ చేయించడం జరిగింది. కిడ్నాప్ చేయబడిన మూడవ రోజుకు కిడ్నాప్ అయిన ముగ్గురిలో యిద్దరు వ్యక్తులు శవాలుగా మారిపోయి పోలీసులకు దొరికారు. మూడు రోజుల తరువాత మూడవ వ్యక్తి కూడ శవంగా దొరికాడు. ఈ సందర్భంగా రాజిరెడ్డిని ముద్దాయిగా నమోదు చేసుకోకుండా ఆ ముద్దాయికి పోలీసులు ప్రొటెక్షను

యిస్తున్నారు యిప్పటికీ, ఈ విధమైనటువంటి పక్షపాత ధోరణి వుంటున్నది. అదే విధంగా మాచర్ల నియోజకవర్గములో కొమ్మపాడు అనే గ్రామములో, గుల్లపాడు అనే గ్రామములో రాజకీయ వైషమ్యాలు, ముఠా కక్షలు దశాబ్దాల తరబడి వుంటే, యీ రోజు అధికార పార్టీ అండన చేరిన కొత్త మంది వ్యక్తులు వారి ప్రత్యర్థుల మీద దాడి చేస్తే, వారందరు కూడ గ్రామాలు వదిలిపెట్టి వెడితే ముద్దాయిలు అయినటువంటి వ్యక్తులు గ్రామాలలో వున్నారు. వారికి పోలీసులు ప్రొటెక్షను యిస్తున్నారు. ఇంత పక్షపాత ధోరణితో ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తే, శాంతిభద్రతలు కాపాడడం, నేరాలు అరికట్టడం దుర్లభం అవుతుంది. అంతేకాదు, ఈ రోజున దారిదోపిడీలు, దోపిడీదారులు యిండ్ల తాళాలు పగలగొట్టి ఆస్థులు ఎత్తుకుపోవడం, నోరు ఎత్తిన వారి తల పగలగొట్టడం, కొంత మందిని హత్య చేసిన సందర్భాలు చూస్తున్నాము. ఈ విధమైనటువంటి కార్యక్రమాలను అరికట్టకపోతే పోలీసు వ్యవస్థను పటిష్టం చేసి శాంతి భద్రతలు కాపాడకపోతే , అధికారములోకి వచ్చిన మీ మీద ప్రజలకు నమ్మకం పోతుం దనేది గుర్తించుకోవాలని హెచ్చరిక చేస్తున్నాను. తరువాత నక్సలైట్సు సమస్య చాలా సున్నితమైనటువంటి సమస్య. మీకు మనవి చేస్తున్నాను. మేము నక్సలై ట్సుకు వ్యతిరేకం కాదు. నక్సలైట్సు సిద్ధాంతం కొరకు - సమ సమాజం స్థాపన కొరకు పని చేసినంత కాలము, పోరాడినంత కాలము వ్యతిరేకం కాదు. అయితే నక్సలైట్స్ పేరుతో లక్షల, కోట్ల రూపాయల డబ్బు వసూలు చేసుకోవడం, వారికి గిట్టనటువంటి వారిని చంపడం, ఆస్తులు ధ్వంసం చేయడం అనేది మాత్రము సహిం చరానటువంటి విషయం. దానిని అరికట్టడానికి పాటు పడడం జరిగిందని మనవి చేస్తున్నాను.

రా.8.00 ఈ రోజున గౌరవసభ్యులు శ్రీ నరిసిరెడ్డి గారు చెబుతూ కొన్ని జిల్లా లలో సమాంతర ప్రభుత్వం జరుగుతున్నదని చెప్పారు. సమాంతర ప్రభుత్వం కాదు, ఒకటే ప్రభుత్వం - అది నక్సలైటు ప్రభుత్వం. ప్రజా ప్రభుత్వం చేసేదేమిటంటే ఆ ప్రాంతాలకు నిధులు ఏర్పాటు చేయడం, అధికార యంత్రాగాన్ని ఏర్పాటు చేయడం. ఏదో సామెత చెప్పినట్లుగా అన్నదమ్ములు ఆస్థి పంచుకుంటూ అన్ని పంచుకోగా ఒక గేదె మిగిలితే ఇది ఎట్లాగ పంచుకుందమని అంటే తెలివగల తమ్ముడు అన్నాడు - ముందు భాగం నీవు తీసుకో, వెనుక భాగం నేను తీసుకుంటానని అంటే ఆ ముందు భాగం తీసుకున్నటువంటి ప్రజా ప్రభుత్వం కావలసినటువంటి నీరు, మేత, నిధులు, యంత్రాంగం ఏర్పాటుచేస్తే వెనుక భాగం తీసుకున్నటువంటి వారు పాలు పిండుకొని అనుభవిస్తున్నారు. నిధులను ఏ రకంగా ఉపయోగించాలి, అధికార యంత్రా గాన్ని ఏ రకంగా పని చేయించు కోవాలి అనే ధోరణిలో ఈ రోజున ఉన్నారని మనవిచేస్తున్నాను. దీనికి ప్రభుత్వం చర్యలేమీ తీసుకోవడం లేదా అంటే తీసుకునే

మనవిచేస్తున్నాను. ఈ రకంగా పని చేస్తే నక్సలైట్స్ను అరికట్టడం అనేది సాధ్యం కాదు. అరికట్టడమనేది హింసా ధోరణి మాత్రమే, వారియొక్క ప్రాపగాండాను కాని సిద్ధాంతాన్ని కాని ప్రజా సమస్యల పరిష్కారంలో కాని ఎవరూ అభ్యంతరం పెట్టడం లేదు. అయితే ఆ ధోరణిలో ఈ రోజు ప్రతివారు - ఉద్యోగం దొరకనటువంటి వారు, బీదవారు అందరూ హీరోలుగా భావిస్తూ తామంతా నక్సలైట్స్మని చెప్పకొని ఎంతోమంది వారి భృతిని సంపాదించుకునే ధోరణిలో ఉన్నారు. వారిని ఎదుర్కోనక పోతే అది ఒక పెద్ద యంత్రాంగంగా మారి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే దశ వస్తుందని నేను మనవిచేస్తున్నాను. దీనికి పరిష్కారం ఏమిటని ఆలోచించాలి.

ఈ సంవత్సరం బడ్జెటులో 242 కోట్ల రూపాయలు పోలీసు వ్యవస్థ కోసం కేటాయించడం జరిగింది. అంటే గతసంవత్సరం కన్నా 28 కోట్ల రూపాయలు ఎక్కువ మంజూరు చేయడం జరిగింది. ఈ 28 కోట్ల రూపాయలలో డెఫిసిట్ బడ్జెటులో కొంత పోతుంది, పెరిగిన వేతనాలు, ఎలవెన్సుల కోసం పోతుంది. ఇక అభివృద్ధికోసం ఏమి చేస్తారో నాకు అర్థం కావడం లేదు. మన వ్యవస్థలో ప్రతి వెయ్యి మందికి ఒక పోలీసు కానిస్టేబులు ఉంటే కాని ప్రశాంత పరిస్థితులను కాపాడడం సాధ్యం కాదని అనుకుంటే ఈనాడు పెరిగినటువంటి నేరాల సంఖ్యను చూసినప్పుడు, పెరిగినటువంటి తీవ్ర పరిస్థితులను చూసినప్పుడు వెయ్యిమందికి కాదు, 600 మందికి, 700 మందికి ఒక కానిస్టేబులు లేకపోతే అరికట్టే పరిస్థితి లేదు. అయితే ఉన్న ఖాళీలను - అవన్నీ దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఈనాడు మనకు 1500 మందికి, 1600 మందికి ఒక కానిస్టేబులు మాత్రమే ఉన్నాడని మనవిచే స్తున్నాను. వెంటనే ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలి. పోలీసు వ్యవస్థలో పోలీసుల సంఖ్య పెంచాలి. పోలీసు స్టేషన్లను పెంచాలి. గత ప్రభుత్వం మండల పోలీసు స్టేషన్లను ఏర్పాటుచేసి తగినంత సంఖ్యలో పోలీసును ఏర్పాటు చేయ లేక పోయినప్పటికి సమాజంలో ప్రతిచోట పోలీసులు అందుబాటులో ఉండాలి, వారి బాధ తెలుసుకోవాలని ఏర్పాటుచేస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పోలీసు స్టేష న్లను మూసి వేస్తున్నది. ఆదిలాబాదులో మామిడ, తారంగపూర్ అనేటటువంటి పోలీసు స్టేషన్లను రాత్రికి రాత్రి మూసివేసిందని అంటే మనం సాధించే కార్య క్రమం ఏమిటో అర్థం కావడం లేదు. ఎక్కువ పోలీసు స్టేషన్లు కావాలని అంటే ఉన్న వాటిని మూసివేస్తే సాధించగలిగేది ఏమిటి, ప్రశాంత పరిస్థితులు కాపాడేది ఎప్పుడు అని మనవిచేస్తున్నాను. పోలీసు వ్యవస్థలో వారికి ఉన్నటువంటి లోపాలు తెలుసుకోవాలి. ఈనాడు పోలీసు వ్యవస్థలో లంచగొండితనం ఉందంటే అది వారి జీతాలు, వేతనాలు సరిగా లేకపోవడం అని మనవిచేస్తున్నాను. ఈనాడు కానిస్టేబుల్సును క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్‌లాగ ట్రీట్ చేస్తున్నారు. వారికి గౌరవమైన గుర్తింపు,

ఎలవెన్సులు వేతనాల సౌకర్యాలు పెంచి వారి బాధను తెలుసుకొని వారికి కావలసిన ఆధునిక ఆయుధాలను ఏర్పాటుచేయాలి. మనకున్నటువంటి ఆయుధాలకన్నా శత్రువు బలవంతుడు. శత్రువుకు చట్టంలేదు, అతనికి ఒక పద్ధతి లేదు అటువంటి వారితో మనం పోరాడవలసి వచ్చినప్పుడు తగినటువంటి ఆయుధాలు లేకుండా, తగినటువంటి సౌకర్యాలు లేకుండా పోరాడమనడం కాని ప్రశాంత పరిస్థితులు కాపాడమనడం కాని సాధ్యం కాదు. అటువంటి వసతులను, అటువంటి వనరులను, అటువంటి సంఖ్యను మనం ఏర్పాటు చేసుకున్నప్పుడు మాత్రమే ఈ ప్రశాంత పరిస్థితులు కాపాడగలుగుతాము. అంతేకాదు నిష్పక్షపాతమైన పోలీసు వ్యవస్థను మనం ఏర్పాటు చేయాలి. పోలీసు వ్యవస్థను అధికార పార్టీకి అనుగుణంగా ఉండకపోతే మార్చి చేద్దామనో, శిక్షిద్దామనో అనుకుంటే మాత్రం నిర్వీర్యమైన పోలీసు వ్యవస్థ సమాజాన్ని కాపాడలేదు. దానికి కావలసిన నిష్పక్షపాతమైన ఫ్రీ హ్యాండ్ ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు నిజమైన మార్పు రావాలి. సమాజంలో నేరాలు తగ్గడానికి, ఘర్షణలు తగ్గడానికి, హత్యలు తగ్గడానికి కావలసిన వాతావరణాన్ని తీసుకోని రావాలని ఈ రోజున ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకుఅభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు హోం శాఖ మంత్రిగారు రిప్లయి ఇస్తారు.

శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి:- అధ్యక్షా, ఇది ముఖ్యమైన విషయం కనుక ముఖ్య మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మొత్తం డిష్కషను అంతా హోం మినిస్టరుగారు పాలో అయ్యారు కనుక....

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- నా నుంచి వినడం మీకు ఇష్టం లేదా ఏమిటి?

(ఇంట్రప్షన్సు)

అధ్యక్షా, రాజ్యాంగం ప్రకారం సంక్రమించినటువంటి అధికారాలు ఏవైతే ఉన్నాయో ఆ అదికారాల ప్రకారం నాకు జవాబు చెప్పడానికి అనుమతినివ్వబడింది.

శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి:- అధ్యక్షా, క్యాబినెట్ కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ అయినా మంత్రిగారు చెప్పడానికి నాకు అభ్యంతరం లేదు. కాని ఇది ముఖ్యమైన సమస్య

కనుక ముఖ్యమంత్రి గారు చెబితే మాకందరికి తృప్తిగా ఉంటుందని మా అభిప్రాయం చెప్పాము. ముఖ్యమంత్రి గారు చెబితే బాగుంటుంది. అవసరమైతే వీరు చెప్పిన తరువాత అయినా ముఖ్యమంత్రి గారు చెబితే బాగుంటుందనే ఉద్దేశంతో మేము చెబుతున్నాము ఇంకొక విషయం ఏమిటంటే - చాలామంది వక్తలు......

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- అధ్యక్షా, వీలైనంతవరకు వీరందరినీ తృప్తి పరచ డానికి ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి:- అధ్యక్షా, చాలామంది వక్తలు మాట్లాడేటప్పుడు శ్రీ సమరసింహారెడ్డి గారిమీద కేసు ఉందని చెప్పారు కనుక నా పర్సనల్ రిక్వెస్ట్ వారు కాకుండా ముఖ్యమంత్రి గారు చెబితే అందరికీ తృప్తిగా ఉంటుందని మేము బావిస్తున్నాము. ముఖ్యమంత్రి గారితో చెప్పించాలని కోరుతున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ రెస్పాన్సిబిలిటీస్‌ను వారికి అఫీషియల్ గా ఎసైన్ చేసారు. ఈ వేళ డిబేట్ అంతా ఆయన ఫాలో అయ్యారు.

శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి:- శ్రీ సమరసింహా రెడ్డి గారి బెస్ట్ ఇంట్రెస్టుతోనే నేను చెబుతున్నాను. వారిమీద ఛార్జి ఉన్నప్పుడు వారు చెప్పడం బాగుండదు, వేరే వారు చెబితే బాగుంటుందని మా అభిప్రాయం. మా అభిప్రాయం మేము చెప్పాము. మీరు నిర్ణయించండి.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- అధ్యక్షా, నామీద ఎటువంటి ఛార్జి లేదు. మొత్తం పదకొండు మంది గౌరవసభ్యులు చాలా విషయాలను గురించి రెండు గంటల డిస్కషనును నాలుగు గంటలు చేసి చాలా వివరంగా సలహాలు ఇచ్చారు. విమర్శలు చేసారు. చెప్పవలసినటువంటి విషయాలను మనసులో ఉన్నవి దాచుకో కుండా చెప్పారు. ముందుగా వారందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారు సహృదయంతో చేసిన విమర్శలు ఏవైతే ఉన్నాయో ఆ విమర్శలన్నింటినీ ఒక చక్కటి పద్ధతిలోనే స్వీకరిస్తాము. వారు ఇచ్చిన సలహాలను తప్పకుండా మననం చేసుకుం టాము. ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే మా కార్యక్రమాలలో, ఆ కార్యక్రమాలను సర్దుకొనడానికి, సరిదిద్దు కొనడానికి కావలసిన విధంగా ప్రవర్తించడం జరుగుతుందని నేను గౌరవసభ్యులతో సవినయంగా మనవిచేస్తున్నాను.

A pertinent question has been raised pertaining to me particularly. I think it is my bounden duty to explain to this Guest House before I give a reply on what has been said by the Hon'ble Members.

I will just readout a few sentences from the report of the Superintendent of Police to the Director General of Police and then I will also give out some material and then I make my submission to what all said by the Hon'ble Members. I have to explain in detail on the subject. I think the Hon'ble Members will think that I am taking long time.

రాత 10.1 " On the polling day, i.e., 22.11.1989, one Balagera Basu Bheemudu, his brother Thimmappa and 30 others raided a polling booth in Tummalapalli village and attempted to rig the votes. They also threatened the Presiding Oficer and the polling officials with bombs and lethal weapons. When Sri D.K. Samarasimha Reddy with his followers went to that village to find out what was happening, Bheemudu, his brothers and others left for Akalaspur for rigging. From there, the above accused went to Middoddi and attempted to commit rigging there. Having come to know about the plans of these persons, the Minister went there."Sir, the letter reads as Minister, but I was only a candidate on that day. "On seeing Sri D.K. Samarasimha Reddy, Bheemudu with his followers ran away and again came to the village with a zeep and truck load of rowdy elements and tried to attack Sri D.K. Samarasimha Reddy and his followers. The crowd of Middoddi village enraged, got at this and damaged the car of Balagera Bheemudu. In this connection, a case in Crime No.44/1989 under Sections 147, 148, 307 read with 149 and 171 (C) read with 511 IPC was registered agaisnt Balagera Bheemudu, his brother and others. On 11.3.1990, Balagera Bheemudu, his brother-in-law Siva Reddy and Sarpanch of Balagera were arrested and sent for judicial custody. The case is under investigation for want of remaining accused who have been at large."

"On the same day, between 1.30 P.M. to 3.00 P.M., Basu Timmanna, brother of Bheemudu and 40 others, all residents of Balagera, trespassed into the polling booth number 150 of Tummalapalli village and rigged the votes by taking away the ballot papers. In this connection, a case in Crime No.47/1989 under Section 147, 148, 171(C) read with 511 IPC was registered on the complaint of the Presiding Officer. This rigging

was encouraged by Balagera Bheemudu. Re polling was ordered in this village and Middoddi village. Balagera Bheemudu and his brother Basu Thimmanna with their henchmen spoiled the peaceful atmosphere in Balagera and the surrounding villages with their nefarious activities and caused serious breach to law and order."

This is the report submitted by the Superintendent of Police to the Additional Director General of Police. On the face of this, on that particular day, I did make myself present there as a candidate to see that rigging do not take place. The polling officials, who were threatened with their lives with bombs and lethal weapons, they themselves gave the complaint to the Returning Officer. Repolling also was ordered in two villages in that particular constituency. The people damaged the car when I was threatened with life with bombs and other lethal weapons. Seeing the enragement of the people, the hooligans ran away. I had to give a complaint to the police of what all that has happened. As a counter-blast, complaint was given against me also. When the Minister for Finance Sri K. Rosaiah read that on the other day, I explained it a little further. I am sure, the Hon. Members will appreciate the subtle distinction between withdrawal and closing of a case as a mistake of fact. After completing the investigation of the entire case, notice was also served to the other side as laid down in the Code of Criminal Procedure saying that please take notice that your complaint under Section so and so has been referred as a mistake of fact. What has been mentioned by the investigating officer is that during the course of investigation no one came forward to tell in support of the complainant. This is a counter-blast and it was found that Sri D.K. Samarasimha Reddy and his followers did not participate in any offence and as such this case was closed as a mistake of fact on 6.12.1989. I did make a statement when it was said I am not supposed to answer on the Home Demands. Then I was not a Home Minister. I still stand by it. I did take oath as a Minister on 3rd. Even by then, it was all over. On 6th it was referred as a Mistake of Fact. By then I did not even have the Revenue portfolio. It was given to me at a later date. This Home was given to me.........

శ్రీ కె. విద్యాధరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్....

(ఇంటరప్షన్సు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు చెప్పేది ఏమిటో వినండి-తర్వాత చూద్దాం....

SRI D.K. SAMARASIMHA REDDY:- Should I not complete? After I complete, definitely he can put any amount of questions.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పనివ్వండి.

SRI K. VIDYADHARA RAO:- On that day, he said, you can verify from the records and also from the tape, the case was referred much before I became the Minister and not Home Minister. Now, again he goes on to say 'I did not have any portfolio'. Our privilege case also says that. A man who goes on misleading has no authority and right to reply as a Home Minister. We request the Hon'ble Chief Minister to come and reply. As a Minister, he has influenced the police authorities and got the case referred against him.

MR. DEPUTY SPEAKER:- Whatever you wanted to say, you have said.

SRI K. VIDYADHARA RAO:- Sir, let me complete my Point of Order.

MR. DEPUTY SPEAKER:- There is no Point of Order here.

SRI K. VIDYADHARA RAO:- He is misleading the House. He clearly said on that day much before he became the Minister, the case has been withdrawn.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావు గారూ, మైక్ ఇవ్వరని పెద్దగా కంప్లయింట్ పెడతారు, ఇస్తే ఎక్కడా ఆపకుండా చెబుతారు, ఇష్టం వచ్చినదల్లా మాట్లాడుతారు. మీరు ప్రివిలేజి మోషన్ గురించి చెపుతున్నారు - కేస్ రిఫర్ చేయడం ఎప్పుడు రిఫర్ చేశారు అనేది - లోగడ మినిస్టరు కాకముందు అన్నారు. ఇప్పుడు మినిస్టరు అయిన తరువాత అని చెబుతున్నారు అంటున్నారు - డిబేట్స్‌లో

డిఫరెన్స్ ఉంటే - You are at liberty to proceed under privilege. It has nothing to do so far as the discussion is concerned.

SRI K. VIDYADHARA RAO:- Since you are going to chair the Privileges Committee, I at least hope you will recall what all he said now. Even now he is misleading the House. Let him tell: whether the case has been withdrawn in the Judicial First Class Magistrate Court? Is it a fact? Let him answer that question.

SRI D.K. SAMARASIMHA REDDY:- To the best of my knowledge on the law subject goes, when a case has been referred as a mistake of fact and closed, a notice will be given to the complainant and within 15 days, if the complainant has got any objection, he has to file.

(Sri K. Vidyadhara Rao, Sri N.Chandrababu Naidu and some other Telugu Desam party members trie to speech).

(Interruptions)

MR.DEPUTY SPEAKER:- Please, don't obstruct.

శ్రీ కె. విద్యాధరరావు:- కోర్టులో ఎప్పుడు విత్ డ్రా చేశారు?

MR. DEPUTY SPEAKER:- This cannot go on record. అడుగడుక్కి ఆవిధంగా ఇంటరప్ట్ చేస్తే వారు రిప్లయ్ చెప్పటం కష్టం - వారు చెప్పే దానిలో సందేహాలు ఉంటే చివరలో క్లారిఫికేష్స్ అడగండి - అడుగడుక్కి అబ్జక్ట్ చేయడం భావ్యం కాదు - ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యాము - దయచేసి కూర్చోండి - కంప్లయింట్స్ రిఫర్ చేసేది ఎప్పుడూ పోలీసు వారే - చార్జి షీటు పెట్టినా వారే, రిఫర్ చేసినా వారే........

(ఇంటరప్షన్సు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా,

SRI D.K. SAMARASIMHA REDDY:- Mr. Babu appears to be very much offended that I have ordered an enquiry against him. Probably, that is the reasons why he would like to say.

(Interruptions)

(Sri N. Chandrababu Naidu tried to speak)

MR. DEPUTY SPEAKER:- Some more business is also there.

SRI K. VIDYADHARA RAO:- The Minister has to clarify whether FIR has been issued.

MR. DEPUTY SPEAKER:- After finishing the reply, he will certainly clarify.

u.8.20 SRI D.K. SAMARASIMHA REDDY:- The question of withdrawal of a case arises, it is a common knowledge of everdybody, only when a charge sheet is filed. When no charge sheet is filed and when the mattter has been referred to be a mistake of fact, I don't understand what makes them think about it. If they don't understand it, I cannot help it.

(Dr. S. Venugopala Chary rose and attempted to speak)

SRI T. JEEVAN REDDY:- What is this, Sir.

MR. DEPUTY SPEAKER:- Mr. Jeevan Reddy and Mr. Venugopala Chary, none of you are entitled to speak. Nothing will go on record except the speech of the Minister.

SRI D.K. SAMARASIMHA REDDY:- May I go on, Sir.

MR. DEPUTY SPEAKER:- Yes, Yes.

SRI D.K. SAMARASIMHA REDDY:- I am thankful to the other Hon. Members who have all given their valuable suggestions. Some Hon. Members have resorted to healthy criticism. I welcome it and receive it in the proper perspective. Added to it, I would never like to stoop down to the lowest level in making my reply also. I would like to treat

this subject at the high pedestal and make my reply on the statement. Sir, there are two aspects that one has to bear in mind – one is pre-poll scenario and the other is post-poll scenario. If I go into the pre-poll scenario or the situation that prevailed before the polling and if I go on explaining the circumstances one after the other, I am sure some of the Hon. Members may not like it. So, I will not go much into it.

అదే పద్ధతిలో చెబుతాను. చాలామంది గౌరవ సభ్యులు కేసులు గురించి ప్రస్తావించినారు. మిత్రులు చౌహాన్‌గారు ఒక్కొక్క కేసుకు యింత టైము పడితే మిగతా వాటికి టైము పడుతుంది కదా అన్నారు. కాబట్టి యీ కేసులన్నీ సభలో ప్రశ్నల రూపకంగా, 304 గా కాలెటన్షన్ రూపకంగాను మనము డిస్కస్ చేసినాము కాబట్టి మరల వీటిని తిరిగి చెప్పవలసిన అవసరం లేదు. I will be very brief. I will not go into it. I would like to treat this subject on a high pedestal. వారు తెలియజేసింది కూడా స్వీకరించవలసిందే, వారు సలహా యివ్వవలసిందే ఈ కేసులు పరిగణనలోకి తీసుకుంటాము. ఈ కేసు విషయంలో చాలా విషయాలు యీ సభలో చెప్పడం జరిగింది. తిరిగి చెప్పడం అనసరం.

Most of the cases are either under investigation or at the stage of trial. Where nothing has been done, I have asked my officers to make a note of those cases, look into the matter and take suitable action in the matter. I can assure the Hon'ble Members that I will keep in view what all the Hon'ble Members have said. I am very much thankful to two Hon. Members – One is the former Minister and the other is the BJP floor leader. I appreciate the sentiments expressed by them on the point of law and order.

The subject of law and order does not pertain only to a particular political party that is in power or in opposition. It is for the entire society. Society as a whole is concerned with it. There are so many people in the society who do not belong to any political party. Their concern must be the concern of the Government. It is not the question of political affiliations that must be taken into consideration on the point of law and order. I also believe that the law enforcing machinery, the coercive apparatus at the disposal of the Government, must be impartial. It must

function with impartiality and to the satisfaction of those people who are in no way concerned with the political organisations. వీటిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు క్రైము రేటు బాగా పెరిగిందని చెప్పినారు బోడెపూడిగారు. He has analysed it into category-wise and said it. I agree.

క్రైమ్ రేటు పెరిగింది కాదనడం లేదు. How can I shut my eyes to the realities? It is a fact. ఏ పద్ధతిలో క్రైమ్స్ రేటు యెంత పెరిగింది కంపేరిటివ్‌గా ఆ పర్సెంటేజ్ తీసుకున్నప్పుడు యీ పద్ధతిలో ఉందని అన్న విషయం గురించి ఆలోచించినప్పుడు. I am not happy to say that. We shine by contrast. In the growth, I cannot say much. But, unfortunately, as my friend Mr.Vidyasagar Rao has put it, human nature and sentiments on the crime aspect is on the increase now-a-days.

యిది దురదృష్టకరమైన పరిణామం. యీ సంఘాన్ని బాగు చేయాలన్నప్పుడు యీ క్రైమ్స్ టెండెన్సీ తగ్గించాలన్నప్పుడు శాంతిభద్రతలు సక్రమంగా ఉంచితే యీ సంఘానికి సేవ చేసినవారము అవుతాము. యీ పర్సెంటేజ్ చూసినప్పుడు టోటల్‌గా 1990 మార్చి ఆఖరుకు 23,386 కేసులు రిపోర్టు అయినాయి. 1989 లో అదే కరస్పాండెన్స్ పీరియడ్‌లో 22,542 కేసులు రిపోర్టు అయినాయి, అంటే ది క్రైమ్ రేట్ దట్ యీజ్‌మచ్ ఆస్ యిన్‌క్రీజ్ 13.7 పర్సెంటు, నవ్ ది యిన్‌క్రీజ్ యీజ్ బై 3.74.

Even this increase also is not a healthy sign. I am not happy with it. It should be controlled. I gave out my mind about the pre-poll scenario and post-poll scenario. In the post-poll scenario. the consequential effects of the polls and the rising of the tempers of people due to the political parties' participation in the elections and so many other factors have cultinated into the rising of the figures. This must be borne in mind. అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. Even the figure what I give is not a happy figure. But, one thing I must say is that this crime has been on the decline. ఇది తీవ్రమైన వ్యవహారం కాబట్టి దీనిమీద చర్యలు తీసుకోవాలి. గౌ.ప్రతిపక్ష నాయకులు యిచ్చిన సలహాలు తప్పకుండా మననం చేసుకుని వీటి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇకపోతే స్త్రీ విషయంలో చాలా క్రైమ్ రేటు పెరిగిందని చెప్పినారు. స్త్రీ సమస్య పైన అత్యాచారాలు, అట్రాసిటీ మీద యీ లా అండ్ ఆర్డరు గురించి యిదే సభలో మాట్లాడడం జరిగింది. ఆ రోజు

కూడా చట్టాలు అమలులో ఉన్న సాధకబాధకాలు వివరిస్తూ దీనిని అమలు పరచడానికి అందరి సహకారం అర్థిస్తూ మనవిచేయడం జరిగింది. ఇక రేప్ గురించి గౌరవ సభ్యుడు ప్రస్తావించినప్పుడు కంపేరటివ్ ఫిగర్స్ తీసుకుంటే తగ్గిందని నేను మనవిచేయక తప్పదు. ఎందుచేతనంటే 1990 మార్చి వరకు. 151 cases have been reported compared to 166 and 140 in the same periods during 1989 and 1988. అని యీ సందర్భంగా గౌరవసభ్యుల దృష్టికి తీసుకుని వస్తున్నాను.

రా.8.30 అయినప్పటికి 151 ఫిగరు గణనీయమైన ఫిగరు కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- డిక్లైన్ అయినదని అంటున్నారు. డిక్లైన్ కావడానికి కారణాలు ఏమిటి? మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? సమరసింహారెడ్డి గారు మంత్రి అయినందువలన డిక్లైన్ అయినదా? What are the reasons and what are the steps taken by the Department?

SRI D.K. SAMARASIMHA REDDY:- I am glad the Hon'ble member did not attribute all the rapes to me alone. Anyway, we take it in the lighter vein and I hope the other Members also will take it in the lighter vein at least on the last day of the Session. డిక్లైన్ అయినప్పుడు ~~ఈ~~ ఫిగరు విషయంలో కారణాలు ఉన్నాయి. The resistance from the fair sex also has grown. They have been able to assert themselves. Society has been giving them the courage and the laws also have been giving them the necessary protection and the administrative machinery has been qui-te vigilant. I think, these are the contributory factors for the decline of crime in them. చెప్పక తప్పదు. దీంట్లో మా పాండిత్యము ఉందనే మాట చెప్పడం లేదు. మిగతా సభ్యులు పాండిత్యము తగ్గిందని చెప్పను. ఎంతోమంది సభ్యులు more concentration has been on the Extremists activities. Sir, this is a very delicate issue and I am conscious of that fact. However, delicate it may be, for the maintenance of law and order there is no compromise on that issue. In the maintenance of law and order certain problems do arise. We are conscious of those problems also. Particularly Opposition leaders, most of them who hail from Telangana, they know there is a saying here.... పతంగులు ఎక్కించేటప్పుడు డీల్ మాన్జా, కీంచ్ మాన్జా అని అంటూ ఉంటారు. పతంగ్ పైకి ఎక్కించేటప్పుడు దారము లూజ్ వదులుతారు. గట్టిగా పట్టుకుంటే తెగిపోయే ప్రమాదం ఉంది. కీంచ్ మాన్జా అని వదలి పెడితే

తెగిపోతుంది... ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా మన సంఘం లోపల ఉన్నటువంటి దురన్యాయాలు, కొన్ని అభిప్రాయభేదాలతో తప్పు దారిన పడిన మిత్రులు ఎవరైతే ఉన్నారో వారిని సోషియో ఎకనమిక్ అని చెప్పి వారిని జాతీయ స్రవంతిలోకి రండి అనే భావంతో అతి జాగ్రత్తగా ప్రవర్తించడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. జాగ్రత్తగా వీరి ప్రవర్తనను చూస్తున్నాము కదా అని అది ప్రభుత్వ బలహీనత అని తప్పుదారిలో పడి తప్పుగా నడిస్తే అది కూడా ప్రభుత్వము అయితే చూస్తున్నది. కొందరిలో మార్పు వచ్చింది. కొందరిలో మార్పు రావడం లేదు. లీడర్‌షిప్‌లో భేదాభిప్రాయాలు వస్తున్నవి. ఇంతకంటె నేను ముందుకు పోయి చెప్పడం భావ్యం కాదు. ప్రభుత్వం ఈ విషయాలన్నీ పరిగణలోనికి తీసుకుంటుంది. ఏ ప్రజలైతే బాధ్యతతో ఈ ప్రభుత్వాన్ని అధికారానికి తీసుకొని వచ్చారో ఆ బాధ్యత నిర్వహించ డంలో వెనుకకు పోము. జాగ్రత్తగా నిర్వహిస్తామనే మాట గౌరవనీయులైన సభ్యులకు మనవి చేస్తున్నాను. బాధ్యత లేకుండా ప్రవర్తించిన నాడు మీకు ఆ భావం కలిగిన నాడు మీరు యిచ్చినటువంటి విమర్శలను, సలహాలను సహృదయంతో స్వీకరిస్తాము, పరిగణనలోనికి తీసుకుంటాము.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:- మాంజా కించ్ పెడితే - ఏ పతంగ్ అయినా తెగిపోవచ్చు.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- యిప్పుడు ఈ విధంగా నేను నర్మగర్భంగా మాట్లాడిన మాటలు శ్రీ విద్యాసాగరరావు గారు చక్కగా అర్థము చేసుకున్నారు. తెలంగాణా వారికే దాని మాట అర్థము అవుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- వారు నిజామాబాదు జిల్లాకు చెందిన సభ్యులు.

SRI D.K. SAMARA SIMHA REDDY:- He may be representing from Nizamabad. But we know.....

ఈనాడు గౌరవసభ్యులు మిత్రులు విద్యాసాగరరావు గారు ఒక విషయం చెప్పారు. బోగస్ ఫైనాన్స్ కంపెనీలు గురించి వారు చెప్పారు. బోగస్ ఫైనాన్స్ కంపెనీల విషయం గురించి యిదివరకే సభలో చెప్పాను. We are bringing in a comprehensive legislation to check this.

ఏక్చువల్‌గా ఈ సెషనులోనే బిల్లు తీసుకునిరావాలని అనుకున్నాము. కాని సెషనులో ఏర్పడిన పరిస్థితుల వలన తీసుకుని రాలేకపోతున్నాము. ఖచ్చితంగా వచ్చే సెషనులో తీసుకుని వస్తాము. లేకపోతే ఆర్డినెన్సు రూపములోనైనా తీసుకుని వచ్చి

ఈ కంపెనీల ఆట పట్టించడానికి తగినైన చర్యలు తీసుకుంటామని గౌరవస భ్యులకు సవివరంగా మనవి చేస్తున్నాను. హై లెవెల్ కమీషను గురించి వారు చక్కని సలహాలు యిచ్చారు. వీరితో పాటుగా మాజీ హోం శాఖమాత్యులు డాక్టరు కోడెల శివప్రసాద్ గారు యిదివరకే వెపన్స్ డ్రైవ్ స్టార్టు చేశామనే మాట వారు చెప్పారు. వారు Illicit Weapon recovery drive గురించి చెప్పారు We have already commenced and the machinery has already been in swing on that subject. విద్యాసాగరరావు గారు యిచ్చిన సలహా హై లెవెల్ కమీషను to go into police functioning యిది కొంచెము ఆలోచించవలసిన విషయం. యిది చక్కని సలహా. ఏ పద్ధతిలో చేయాలనేది ఆలోచించాలి. వారి సలహా చిక్కనిది, పరగణలోనికి తీసుకుని గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తాను. కేబినెట్ సమా వేశములో దీని గురించి చర్చించి తగు విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. లాక్ అప్ డెత్‌లు తీసుకుంటే ఎంతో తగ్గిపోయాయని చెప్పక తప్పదు. ఈ ప్రభుత్వం అధికారానికి వచ్చాక రెండు లాక్ అప్ డెత్‌లు జరిగినవి. అవి యిక్కడ డిస్కస్ చేయడం జరిగింది. జుడిషియల్ ఎంక్వైరీ గురించి అడిగి నారు. నేను అది ఎనౌన్సు చేసినాను. అది జరుగుతూంది. నిందితుల మిద చర్యలు తీసుకోవడం జరుగుతుంది, అది నా బాధ్యత. తప్పకుండా కఠినమైన చర్యలు తీసు కోవడానికి ప్రభుత్వము వెనుకాడదు. అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. కొంతమంది సభ్యులు - మైత్రి సదస్సులు గురించి, క్లోజరు ఆఫ్ పోలీసు స్టేషన్సు, లేక్ ఆఫ్ పోలీసు ఫోర్సెస్ గురించి చెప్పినారు. అందుకు మేము బాధ్యులమా అని నేను ప్రతిపక్ష నాయకులను అడుగుతున్నాను. రాష్ట్రంలో దాదాపు 8,599 పోలీసు ఉద్యోగాలు -- వేకెన్సీస్ ఎన్నాళ్లు నుంచో ఖాళీగా ఉన్నాయి. యిన్ని ఏండ్లుగా అవి ఖాళీగా పెట్టి – మండల వ్యవస్థ అని ఏర్పాటు చేసి మండల వ్యవస్థలో పోలీసును పెట్టామని చెప్పి వారికి తుపాకులకు బదులుగా నాలుగు కట్టెలు యిచ్చి పోలీసు స్టేషన్సు అంటూ 500 మంది కానిస్టేబుల్స్‌ను పెడితె నవ్వులాట అయినది. మేము దీనిని సీరియస్‌గానే పట్టించుకుంటున్నాము. దీనిని నవ్వులాటగా ఎంతమాత్రము ఒప్పుకోము. అనవసరమైన చోట్ల పోలీసు స్టేషన్సు ఉంటే వాటిని క్లోజ్ చేస్తామని కూడా తెలియజేస్తున్నాను. రిక్రూట్‌మెంట్ డ్రైవ్ విషయంలో గౌవరనీయులైన ముఖ్యమంత్రి గారు, నేను కూడా – మా పోలీసు శాఖలోని అన్ని పదవులను భర్తీ చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నారు. యస్.ఐ.ల రిక్రూట్‌మెంటు జరిగినవి. హెడ్‌కానిస్టేబుల్స్‌ను యస్.ఐ.లు చేశారు. పరి ణామాలు ఏ పద్ధతిలో వచ్చాయో గ్రామాలలో తమరు చూశారు.....

రూ.8.40 ఈ రోజు నేను మొదట ప్రిఫేస్‌లో చెప్పినట్లుగా,

pre-poll scenario, post poll scenario.... అని, Pre-poll scenario యొక్క చెడు పరిణామాలు ఈనాడు కనపడుతున్నవి. ఈ యొక్క పరిణామాలకు నేను ఎంతో ఆవేదనతో ఈ సందర్భంగా గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను. ఒక ప్రక్కనే పోలీసు ఫోర్స్‌ను రిక్రూట్ చేయలేదు. పెట్టిన చోట నవ్వులాటలాగా తక్కువ ఫోర్స్ వుంది. ఈనాడు వ్యవస్థను అంతా అస్తవ్యస్థ పరిస్థితిలో మాకు అప్పజెప్పారు. మరి దీనిని బాగు చేయాలన్నప్పుడు ఆర్థిక పరిస్థితిని గురించి ఈ సభలోనే ఆర్థిక శాఖా మాత్యుల వారు వైట్ పేపరులో చాలా వివరాలు సభలోనే చెప్పారు. ఇన్ని సమస్యలతో వచ్చినప్పుడు, వాటిని పరిష్కరించాలన్నప్పుడు, మాకు వచ్చిన 5 మాసాల సమయం ఏదయితే వుందో దానిలో మేము చేయవలసిన దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువగానే చేశాము. కానీ, తక్కువయితే ఏదీ చేయలేదని, ఈ సందర్భంగా గౌరవనీయ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను. అయినా పూర్తిగా మేము కృతకృత్యులయ్యాము, సమస్యను మొత్తంగా పరిష్కరించామని చెప్పడం లేదు. పరిష్కరించడానికి ఇంకా అవకాశం కావలెను. మీ అందరి సహకారం కావలెను. మీ అందరి సహకారాన్ని ఇవ్వండి. రాష్ట్రములో వున్న శాంతి భద్రతల పరిస్థితిని మెరుగుపరచు ఏ వ్యవస్థ అయితే నాశనం అయిపోయిందో which has gone into shambles. We have to build it from scratch now. We have to build up the morale of the police and we have to build up confidence of the people. అన్నిటినీ ముందే - గ్రామాల్లో ఈ రోజు ఏదయినా క్రయిమ్ జరిగిందని అంటే రిపోర్టు చేసే దిక్కుందా? అంతా అస్తవ్యస్థ పరిస్థితి వుందని మనవి చేస్తున్నాను. ఇంతుకు ముందు గ్రామాల్లో ఒక పోలీసు పటేల్ అని గ్రామగ్రామానికి వుండే వారు. అలోచన లేకుండా, టైం టెస్టెడ్ మెషిన్‌ను రద్దు చేయడంవల్ల, వచ్చిన పరిణామం ఈ రోజు శాంతి భద్రతల పరిస్థితి ఏ స్థాయికి వచ్చిందో ఆలోచన చేయండి. తిరిగి ఈ నాడు గ్రామాల్లో శాంతి భద్రతల పరిస్థితి పునరుద్ధరణ కావాలన్నప్పుడు, పొలిటికల్ లీడర్‌షిప్ వీక్‌గవున్న పరిస్థితులలో irrespective of political leadership being weak or strong, there should be a persons to speak about law and order.

అన్నప్పుడు, మేము మా పాలసీగా మనవి చేశాము. విలేజ్ ఆఫీసర్సు ఎవర యితే వుంటారో, ఎవరెవరినయితే, సుప్రీం కోర్టు క్వాలిఫయిడు క్రింద లెక్కపెట్టిందో, వాళ్లను కన్‌సాలిడేటెడ్ అనరరి క్రింద తిరిగి తొందరగా నియమించడం జరిగుతుంది. వాళ్లను నియమించడంలో నాకు పరిపూర్ణమైన విశ్వాసం వుంది. గ్రామాలలో పరి స్థితిని బాగు పరచడానికి ఇది చాలా పెద్దెత్తున దోహదం చేస్తుంది. దానికిమీరందరూ సహకరించండని మనవి చేస్తూ వున్నాను. దీనితోపాటు, లా అండ్ ఆర్డర్ హరిజనుల విషయంలో, వీకర్ సెక్షన్ విషయంలో, మైనారిటీల విషయంలో ఈ ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ ఎప్పటిలాగే కాంగ్రెసు పార్టీకి వుండే సిద్ధాంతంలాగానే దానికనుగుణంగానే

ప్రత్యేక శ్రద్ధను చూపడం జరుగుతున్నది. మొబయిల్ కోర్టులను పెట్టాము. వాటిని ఇంకా స్ట్రెంగ్తెన్ చేస్తున్నాము. ఎక్కడెక్కడయితే పెండింగు కేసులున్నాయో, అక్కడ ఎక్కువ కోర్టులు పెట్టడానికి తగు చర్యలు తీసుకోడానికి already the process has begun. వాటితోపాటు, హరిజనులపట్ల ఈ రూరల్ లోపల వున్న రిమోట్ ఏరియాస్‌లో వున్న పేద వారిని, ఆ ఏరియాలను డెవలప్ చేయడానికి, రేపు మే ఫస్టున చేపట్టే కార్యక్రమం ఏదయితే వుందో 65 కోట్ల రూపాయలతో ఆ కార్యక్రమం పేద వర్గాలకు ఎంతో పెద్దెత్తున సహాయకారి కావడమే కాకుండా, శాంతి భద్రతలను పునరుద్ధరించడం లోపల that will also go in a long way. Now, attacks. ఇప్పుడే గౌరవ సభ్యులు ఒక ఆవేదన వ్యక్తము చేశారు. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత, ప్రతిపక్ష పార్టీల మీద కాంగ్రెస్ పార్టీ వారు ఒక పద్ధతి ప్రకారం ఎటాక్ చేస్తున్నారని అన్నారు. వాస్తవానికి మా సభ్యుల యొక్క కంప్లయింట్ ఏమిటంటే, ఈ ప్రభుత్వము ఇంత నిష్పక్షపాతంగా వుండి కాంగ్రెస్ వాళ్లను ఆదుకోవడం లేదని, అందువల్ల కాంగ్రెసు వాళ్లను ఎటాక్ చేస్తున్నారని అంటూవుంటే కూడా మేము- I am not trying to support either that argument or this argument. Sir, all are equal to us. So far as law and order enforcing machinery is concerned, it is least bothered about party or political affiliation. I gave out my stand at the very beginning and I still stand on it. In this subject, I have to say that so long as I have a say in the administration of this Department I will definitely stand by it and I will see that no party affiliations are taken into consideration in the maintenance of law and order. కాబట్టి గౌరవ ప్రతిపక్ష సభ్యులు అందరితో కోరేది ఏమంటే,

Have confidence in us, believe us. We stand by what we say. ఒకటి చెప్పేది, యింకొకటి చేసేది లేదు. ఖచ్చితంగా చెప్పిన దాన్ని చేసే తీరుతాం. చేసేదానికి ఈ ప్రభుత్వము అంకితమయ్యే వుంది. పేద ప్రజల ఉద్ధరణ, శాంతి భద్రతల విషయంలో ఎలాంటి అవాంతరాలకు ఈ ప్రభుత్వము తావివ్వదు. మీ అందరి సహకారంతో, ఈ శాంతి భద్రతలను, మనము రాష్ట్ర వ్యాప్తంగా చక్కగా చేసుకోడానికి, ఒక కాలంలో ఒక చక్కటి పరిపాలన రాష్ట్రంగా ఈనాడు ఆంధ్రప్రదేశ్‌ను పూర్వం వున్నస్థాయికి ఏ వెల్ అడ్మినిస్ట్రేటివ్ స్టేటుగా తీసుకొని పోవడానికి మీ అందరి సహకారంతో ఈ ప్రభుత్వము కృతకృత్యమవుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. శాంతి భద్రతల పరిస్థితి విషయంలో వ్యక్తము చేసిన గౌరవ సభ్యుల అభిప్రాయాలకు వారందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారిచ్చిన విమర్శలను, మేము ఎప్పుడూ సద్విమర్శలుగానే తీసుకొంటాము. వాటిని చక్కటి సలహాలుగా స్వీకరించి, వాటిని అమలు చేయడంలో మా సాయశక్తులా కృషి చేస్తామని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు :- మంత్రి గారి యొక్క చిత్తశుద్ధికి, లా అండ్ ఆర్డర్ ఈ రాష్ట్రములో పరిరక్షింపజేసే విషయంలో, వారు మేము అడిగిన ప్రశ్నలకు సమాధానము ఇవ్వగలిగితే వారిలో ఎంతవరకు సజాయిటీ వుందనేది తెలుస్తుంది. 22-11-89న ఎఫ్.ఐ.ఆర్. రిజిష్టరయింది. తమరికి ఇది పంపిస్తున్నాను. (సంబంధిత కాగితాలను డిప్యూటీ స్పీకరు గారికి పంపారు) 23-11-89న జుడీషియల్ మేజిస్ట్రేట్‌కు పంపించడం జరిగింది. వారు చెప్పారు ఏమంటే, 6-12-89న రిఫర్ చేశారు కేసు అని చెప్పారు. విత్‌డ్రా చేసుకొన్నారట. It requires minimum fifteen days notice once the Sub Inspector gives notice to the complainant and for him to reply before the case can be withdrawn. మేము ఒకటే మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాము. 23-11-89న ఎఫ్.ఐ.ఆర్.ను జుడీషియల్ మేజిస్ట్రేట్‌కు పంపిన మాట వాస్తవమేనా? తమరి మీద నోటీసు ఏదయితే ఇచ్చారని అన్నారో, కంప్లయినెంట్‌కు ఏ తేదీన ఇచ్చారు? తమరు మంత్రి పదవిని స్వీకరించింది ఎప్పుడు? ఈనాళ డి.జి.పి.కి ఎవరయితే ఎస్.పి. లెటరు వ్రాశారని అన్నారే, ఏ ఎస్.పి. గారు వ్రాశారు? ఏతేదీన వ్రాశారు? దయచేసి వివరాలు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - సింహాద్రి సత్యనారాయణ గారు లాయర్ మీరు వారితో కన్సల్ట్ చేయండి. మీ అనుమానాలు కొంతవరకు తీరుతాయి. ఈ అనుమానాలు, ప్రొవొకేషన్స్ కొంతవరకు తగ్గుతాయి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి - కంప్లయింట్ అనేది ఎవరి మీద ఎవరు ఇచ్చినా కూడా, పోలీసు కంప్లయింట్‌ను రిజిష్టరు చేసుకోవలసిందే. నేను ఇంతకు ముందే మనవి చేశాను. కంప్లయింట్ ఇచ్చిన తరువాత రిజిష్టరు చేసుకొని, రశీదు ఇమ్మని, పెద్దలు ఓంకార్ గారు వన్‌మ్యాన్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు మీద నన్ను అడిగినప్పుడు, నేను జవాబు చెప్పాను. ఏమి కంప్లయింట్ ఇచ్చినా, ఎవరి మీద ఇచ్చినా ప్రతిపక్ష సభ్యులు గాని, నేను గాని, తమరు గాని, ఏ అధికారి మీద ఇచ్చినా... that is an accepted fact.

శ్రీ కె. విద్యాధరరావు - నేను అడిగిన దానికి సమాధానము ఇవ్వండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి - కంప్లయింట్ ఇచ్చారు. Crime No.44 is a complaint that was registered on mine. Counter blast was Crime No.45. Who engineered it and who was behind it. who was tampering or giving harbour to this criminal who has been on bail in a murder case. who has been accused in a complaint against these cheats by the Presiding Officers for rigging where the repolling was ordered. Sir I know all about it. కంప్లయింట్ ఇచ్చారు. క్రయిమ్ నెం.45 - నేను చెబితే బాధపడతారు. ఎవరి స్థాయి ఎంతనో నాకు తెలుసు. 22న జరిగిన దానికి కంప్లయింట్ ఇచ్చిన తరువాత కౌంటర్ బ్లాస్టు కు ఒకటి ఇస్తే, Police have done it. Registered it. They did investigate it. చేసిన తరువాత, They have looked into

along with the reports given by the Presiding Officers who are nowhere concerned. The Presiding Officers corraborated the report given by him and there was nobody to support the case because it was just a false case. As a counter blast it was given. They referred it as a mistake of fact and sent it. That is all.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నాకు బాగా తెలుసు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఒకసారి మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్టు అని క్లోజు చేసిన తరువాత If anybody is aggrieved, he can definitely go and file a private case. ప్రొద్దున కూడ శివారెడ్డి గారు ఒక మేటరులో చెప్పారు. ఒక మేటరులో 304 లో నేను రిప్లయి చేస్తూ చెప్పాను. ఒక మర్డరు కేసులో Two people have been deleted from the charge-sheet on the ground of alibi. అప్పుడు నేను చెప్పాను. ఇన్వెస్టిగేషన్‌లో ఈ ఎలిబి వాళ్ళు కొనసాగి పైదాబు చేసి చెప్పినాక, చార్జి షీటు ఫైలు చేసినాక If they are aggrieved, they can go and file a case.Law has to take its own course. No-body stops it. I am not standing in their way.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టరుగారూ విద్యాధరరావు అడిగిన దాంట్లో ఎఫ్.ఐ.ఆర్. 15 రోజుల లోపల రిజిస్టరు అయిన తరువాత రిఫరు చేయకూడదు అలా లేకపోతే రిఫరు చేసిన తరువాత 15 రోజులలో -- -- --

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:-- రిఫరు చేసిన 15 రోజుల లోపల They can file an objection petition.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది లీగల్ ఇష్యూ.

శ్రీ కె. విద్యాధరరావు:-- నోటీసు ఇచ్చారు అని అన్నారు. ఏ తారీకున ఇచ్చారు. తారీకులు చెప్పమంటే చెప్పరేమి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారి దగ్గర ఇన్ఫర్మేషన్ ఉంటే చెబుతారు.

Sri D.K.Samarasimha Reddy:- To be honest. I do not know anything. This is the letter written by the Superintendent of Police to the Additional Director-General of Police dated 28-4-1990.

Sri K.Vidyadhara Rao:- When was the notice given?

Sri D.K.Samarasimha Reddy:- I did not have it now with me.

Sri K.Vidyadhara Rao:- He is misleading the House. He has got brute majority.

MR.Deputy Speaker:- There is a misunderstanding of facts.

(Interruption)

Sri K.Vidyadhara Rao:- Sir, can he deny it? He does not have the right to remain as a Minister even for a minute. He has no right to reply.

(Interruption)

Sri D.K.Samarasimha Reddy:- Sir, I did give the date. It is dated 28-4-1990. Whatever Information I had, I have given. There is nothing to hide. Try to appreciate the legal position. If you do not know the law, try to learn it from others.

(Interruptions)

MR.Deputy Speaker:- You are under misapprehension. If you want to give a privilege motion, give it, it will be considered.

(Interruptions)

The Minister has replied and the matter is closed.

(Interruptions)

మీరు ఈ విధంగా గల్లంతు చేయడంలో అర్థము లేదు. అవకాశం లేదు. సభ జరగనీయకూడదు అనే నిర్ణయంతో ఉంటే అది భావ్యము కాదు. ఇది ఏది రికార్డులోకి పోదు. మీకు మైకు ఇచ్చింది గల్లంతు చేయడానికి కాదు. మంత్రిగారు ఎక్స్‌ప్లెయిన్ చేశారు. మీరు మాట్లాడేది రిలవెంటు అయితేనే ఎలా చేస్తాము.

రాత్రి 9.00గ:-

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా,...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇపుడు సభ్యులు మాట్లాడడానికి అవకాశం అడుగుతూ, వారి యిష్టము వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అది రిలవెంటో, ఇర్రెలవెంటో కూడా తెలియడం లేదు. ఇప్పుడు నేను చెప్పనిదే కూడా మైకును యివ్వడానికి వీలులేదు. మైకు యివ్వకుండా మాట్లాడితే అవి రికార్డులలోకి పోవు.

శ్రీ ఎం.రఘుమారెడ్డి:- ఇప్పుడు చంద్రబాబుగారిని చెప్పనీయండి ....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ముందు సభ్యులు అందరూ తమ సీటులలో కూర్చోండి. ఇపుడు చంద్రబాబునాయుడుగారు ఏదో చెబుతానంటున్నారు. ఆయనను చెప్పనీయండి. అది ఇర్రెలవెంటు అయితే మినిస్టరుగారు సమాధానం చెప్పనక్కరలేదు. రిలవెంటు అయితేనే మంత్రిగారు సమాధానం యిస్తారు.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి:- అపోజిషన్ వారికి మాట్లాడడానికి అవకాశం యిస్తే మాకు కూడా అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సభ్యులు ఎక్కడైనా పాయింటు ఆఫ్ ఆర్డరు ఉంటే లేచి నిలబడాలి. అంతేకాని ఒక పర్పస్‌కు మైకు తీసుకోవడం మరొక పర్పస్‌కు దానిని ఉపయోగించడం జరుగుతోంది. అట్లాగ చేయకుండా అవసరమైనవే చంద్రబాబునాయుడు గారు మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు యింతకు ముందు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుగారిపై సెక్రెటరీ గారి ద్వారా ఎంక్వయిరీ చేయించడం జరుగుతుందని అన్నారు. నేను యిదివరకే చెప్పాను. ఆరోజున నేను చెప్పినది ఏమిటంటే దీనిమీద జుడీషియల్ ఎంక్వయిరీ జరిపించాలని చెప్పాను. ఇప్పుడు కూడా నేను ఎంక్వయిరీకి ఒప్పుకుంటున్నాను. ఇపుడు నేను చెప్పేది ఏమిటంటే సమరసింహారెడ్డి గారిపైన 147, 427, 307, 25 ఆరమ్స్ యాక్టు క్రింద .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ మాటలనే అయిదు సారులు రిపీట్ చేస్తే ఎట్లాగు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఎన్నిసారులు అయినా చెప్పనీయండి. నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 22న తేదీన మిట్టదొడ్డి గ్రామంలో జరిగిన సంఘటనలో 147, 427, 307, మరియు 25 ఆరమ్స్ యాక్టు క్రింద 22న తేదీన కేసు పెట్టిన మాట వాస్తవమేనా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది వాస్తవమేనని మంత్రిగారు ఎన్నోసారులు చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎన్నో సీరియస్ కేసులు ఉంటే 11-4-1990 వ తేదీనాడు సుప్రీమ్ కోర్టుకు వచ్చింది. జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎవరు అయితే నోటీసు యివ్వాలని అన్నారో వారిమీద కంప్లెయింట్ చేసిన మాట వాస్తవమేనా? తరువాత ఏ తేదీన నోటీసు యిచ్చారు? యీ వాస్తవాలు యీ విధంగా ఉంటే 6 వ తేదీన కేసు క్లోజ్ చేసినట్లు ఏవిధంగా చెప్పగలుగుతున్నారు? అది కూడా నేను డిమాండు చేస్తున్నాను. 12వ తేదీన యీ కేసు జరిగితే 6వ తేదీన కేసును క్లోజు చేసారు. అసలు అయితే 15 రోజుల ముందు నోటీసు యివ్వాలి. ఒక వేళ అదే రోజు నోటీసు యిచ్చినా 9,10 తేదీకి ఆనోటీసు పోతుంది. నోటీసు యివ్వకుండా యీ కేసును క్లోజ్ చేసిన మాట వాస్తవమేనా? ఇవన్నీ కూడా మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఎవరి ధర ఎంత? ఎవరి స్థాయి ఎంత? అనేది యీ రాష్ట్రంలోని ప్రజలందరికి తెలుసు. అధ్యక్షా, ఆకాశానికి చూసి ఉమ్మి వేస్తే మొహం మీదనే పడుతుంది. ప్రక్కకు కూడా పడదు. అది అటువైపు గౌరవసభ్యులు గుర్తుచేసుకోవాలని

కోరుతున్నాను. నేను యిదివరకు చెప్పినది ఏమిటంటే ఎస్.పి. గారి రిపోర్టు ప్రకారం నడుచుకోవడం జరిగిందని చెబుతున్నాను. ఎస్.పి. గారు నోటీసు యిచ్చారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎస్.పి. గారు నోటీసు యిచ్చారన్నారు? ఎప్పుడు నోటీసు యిచ్చారు?

(ఇంటరప్షన్)

రాత్రి 9.10ః-

శ్రీ కె. విద్యాధరరావు:- నోటీసు ఇచ్చామన్నారు, ఎప్పుడు ఇచ్చారు చెప్పండి?.. ఎస్.పి. రిపోర్టు - మిస్‌లీడింగ్ ది హౌసు......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డేట్ మినిస్టర్ గారి దగ్గర లేదు. వాటికి రికార్డు తెప్పించలేదు. ఎస్.పి. రిపోర్టు తెప్పించారు. అది లేదు. రిఫర్ చేసినట్లుగా క్లియర్‌గా ఉన్నది కేసు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నోటీసు ఎప్పుడు ఇచ్చారు?...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రికార్డు తెప్పించలేదండి.....

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):- అధ్యక్షా, దయచేసి విద్యాధరరావుగారు...

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బాపిరాజుగారిని మాట్లాడనీయండి? మీ కోరికలు నెరవేరవు...

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- విద్యాధరరావుగారు గల్లంతు చేసి, అల్లరి కార్యక్రమం పెట్టుకుంటే నేను ఏమి చేయలేను. దాంట్లో ట్రూత్ తెలుసుకోవాలి. యు హావ్ ఆల్‌రెడీ గివెన్ ప్రివిలేజ్ నోటీసు.

శ్రీ కె. బాపిరాజు :- విద్యాధరరావుగారు ఐ హావ్ బీన్ గివెన్ ఏన్ ఆపర్చునిటి..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లేని దానికి గోల చేసి ఏమి ప్రయోజనం?... ప్రస్తుతం మినిస్టరుగారి దగ్గర ఉన్నంతవరకు చెప్పారు.

శ్రీ కె.బాపిరాజు:- ఐ హావ్ బీన్ గివెన్ ఏన్ ఆపర్చునిటి...

శ్రీ కె. విద్యాధరరావు:- డేట్ ఆఫ్ నోటీసు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు సఫిసియెంట్ టైం ఇచ్చాను. మీకు ఉన్న డౌట్స్‌కు ఉన్న మెటీరియల్ మీముందు ప్లేస్ చేశారు. Other courses are open to you. He has placed before the House and informed you. If you are not satisfied nobody can help you. You have got ways and means.

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా.....

శ్రీ కె. విద్యాధరరావు:- ఎస్.పి. రిపోర్టు చదివారు. నోటీసు ఎప్పుడు ఇచ్చినది చెప్పలేదు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇట్ విల్ నాట్ గో ఆన్ రికార్డు... ఎంతసేపటికి అదే కదండీ....ఎన్ని సార్లు చెప్పినా అంతే కదండి?... ఆయన దగ్గర లేదని చెప్పారు.... ఆ ఒక్క-ఇష్యూ మీద మన డిస్కషన్ కాదు కదా? ఆయన దగ్గర ఉన్న ఇన్‌ఫర్‌మేషన్ చెప్పారు. మీరు శాటిస్‌ఫై కాకపోతే ఎట్లా? సభలో గందరగోళం చేస్తే....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా.....

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు అడిగిన దానికి సమాధానం వచ్చిందండి?...

శ్రీ కె. బాపిరాజు :- స్పీకర్ సార్, తమకు ముందు ధన్యవాదాలు. నేను తమలాగా, శ్రీ డి.కె. సమరసింహారెడ్డి లాగా నేను లీగల్ ఎక్సుపర్టును కానేకాదు. నేను పెద్దగా ఎక్సుపర్టును కాదు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మళ్ళీ...

శ్రీ కె. బాపిరాజు:- అశోకగజపతిరాజుగారు, ముద్రగడ పద్మనాభంగారు, కమర్షియల్, ఎక్సైజు ఆ రెండు డిపార్టుమెంట్లు చూస్తుంటే అపోజిషన్ పార్టీలో, పార్టీ ఛీఫ్ విప్‌గా ఉండి, నేను ఆన్ రికార్డు - అధ్యక్షా,

(ఇంటరప్షన్)

నేను ఫేస్‌చేయగల శక్తి ఉన్నది - పార్టీ ఛీఫ్‌విప్‌గా ఉంటూ ఎన్నో విషయల్లో రూలింగు పార్టీకి అనేక విషయాలు చెప్పడంజరిగింది. ఎన్ని చెప్పినా కటువుగా మాట్లాడలేకపోయినా విషయాలు మటుకు వారి దృష్టికి తీసుకెళ్ళాను. వారు కూడా ఏదో రీతిలో చెప్పినప్పటికి సహకారంగానే, ప్రేమగానే ఉండేవారు.

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- పాయింటుకు రండి?............(ఇంటరప్షన్)

శ్రీ కె.బాపిరాజు :- అలాగే, 40 రోజులు కూర్చున్నాము. ఒక నాలుగు నిమిషాలు ఓపికగా కూర్చోలేరా? మాటలు రాక కూర్చున్నామా? రూలింగు పార్టీలో ఎలాగూ ఛాన్సు దొరకలేదు, ఇక్కడ ఛాన్సు వచ్చింది - సరే సంబరపడుతున్నాను...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:-అసలు పాయింటుకు రండి?.......(నవ్వులు)

రాత్రి 9.20ః-

శ్రీ కె.బాపిరాజు :- అసలు పాయింటే... చాలా కరక్టు - మీరు చాలా కరక్టుగా మాట్లాడినందుకు రియాక్టు అయి నవ్వుతున్నారు - చాలా సంతోషం. ఏ రకంగా కూడా అది మినిస్టరు గారిని ఏదో సపోర్టు చేయడానికి గాని లేకపోతే వారిని మందలిస్తే గౌరవం వస్తుందని చౌకబారు ఉపన్యాసం కోసం రెగలేదు. ఏమైనా ఇది పర్సనల్ విషయం - ఆ ఇష్యూ మరిచిపోయాను, పెద్దగా పట్టించుకోలేదు, ఇవాళ, విషయం వచ్చిన తరువాత ఐ ఎక్స్ప్లయిడ్ మై మైండు అని చెప్పిన తరువాత కూడా దాని గురించి ఏదో కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు గా దీని గురించి మాట్లాడడం బాగా లేదు. ఒక విషయం మీకు చెప్పక తప్పదు. Please do not mistake me ఆనాడు అధ్యక్షా మీరు వున్నారో లేదో నాకు గుర్తు లేదు. బాగారెడ్డి గారు, మేమందరం కలసి ముఖ్యమంత్రి గారి ఇంటికి వెళ్ళాము. మా కష్ట సుఖాలు చెప్పుకోడానికి వెళ్లాము. మేము ఎవరము గేట్ దూక లేదు. గోడ ఎక్కలేదు. మాకు గోడ ఎక్కే శక్తి లేదు.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- చాలా.....

శ్రీ కె.బాపిరాజు:- నాకు తెలుసు బాబు - అక్కడి నుండే అన్ని కంట్రోల్ చేసేవాడివి.

(ఇంటరప్షన్ ఫ్రం టి.డి.పి. మెంబర్స్)

దీనిని చెప్పవలసిన అవసరం వుంది. చాలా అవసరం.

శ్రీ యం. రఘుమారెడ్డి:- కేసుకు సంబంధించి చెప్పాలి.

శ్రీ మిస్టర్ డెప్యూటీ స్పీకరు :- ఇష్యూ సాల్వ్ చేయడానికి చెప్పండి.

శ్రీ కె.బాపిరాజు :- Kindly. bear with me. ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే It is very essential. ఆనాడు బాగారెడ్డి గారు మేము మొత్తం 40 మంది శాసనసభ్యులము

మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారి అఫిషియల్ రెసిడెన్సుకు వెళ్ళినపుడు....

(ఇంటరప్షన్ ఫ్రం టి.డి.పి. మెంబర్స్)

సర్, మీరు వున్నారో లేదో చెప్పండి ఆ రోజు - ఉన్నారా? ఆ విషయం ఎందుకు చెబుతున్నానంటే.....

(ఇంటరప్షన్)

ఎందుకు చెప్పవలసి వస్తుందంటే, ఆనాడు మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారి యింటికి వెళ్ళడం జరిగింది. మేము వారి యింటికి వెళ్ళాము. ఎవరిని కూడ....

(ఇంటరప్షన్)

మిస్టరు డెప్యూటీ స్పీకరు :- బాపిరాజు గారు, అదేమో నాకు రిలవన్సీగా కనబడడం లేదు, వారేమో మిమ్ములను చెప్పనివ్వరు. ఈ రకంగా సభలో గల్లంతు...

శ్రీ కె. బాపిరాజు:- మీరు విన్న తరువాత రిలవెంటా యిర్రెలవెంటా అనేది చెప్పాలి. అంతేగాని - No Judge in the history of any Court నోరు విప్పగానే యిర్రెలవెంట్ అని చెప్పారు. అన్ని విన్న తరువాత, గంటన్నర జడ్జి నిద్రపోయి కూడా వింటూ ఆఖరున జడ్జిమెంట్ యిస్తాడు. కాని మధ్యలో యిలా అనేవారిని తమరినే చూశాను. What happened. I will tell in two minutes. Please wait. మేము ఆ యింటికి వెళ్లడం జరిగింది. మేము ఎవరిని దౌర్జన్యం చేసి గాని ఏ రకంగాను వెళ్లలేదు. మేము స్వయంగా.........

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఏమిటి యీ సోది?

శ్రీ కె. బాపిరాజు:- మేము ఆయన యింటికి వెళ్లడం జరిగింది. లోపలకు వెళ్ళిన తరువాత కూడా దౌర్జన్యం చేయలేదు. ఆదరంగా, గౌరవంగా మమ్ములను లోపలకు పిలిచారు. లోపలకు వెళ్లినప్పుడు మాకు అందరకి కాఫీ యిచ్చారు.

(ఇంటరప్షన్)

ఆనాడు వారి యింటికి వెళ్ళాము. కాఫీ యిచ్చారు. గౌరవంగా కూర్చోబెట్టారు. బయట వున్న శ్రీనివాసులు రెడ్డి గారిని హరిరాను జోగయ్య గారిని మాత్రం ఆపారు, గేటు వేసి...

మిస్టర్ డెప్యూటీ స్పీకరు:- ఆ వివరాలు అవసరం లేదు. దీనికి రిలవెన్సీ లేదు. కూర్చోండి.

శ్రీ కె. బాపిరాజు:- మొత్తం క్లోజ్ చేస్తే కూర్చుంటాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు:- అంత దూరము యింటర్‌డక్షన్ చెప్పారు. ఇంకోక కథ తీసుకువస్తే, యిప్పటికే తొమ్మిదిన్నర అయింది. రెండు గంటలు అంటే అయిదున్నర గంటలు అయిపోయింది. Please leave it there.

శ్రీ కె. బాపిరాజు:- మొత్తానికి క్లోజ్ చేసి వేయండి. నేను కూర్చుంటాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు:- మొత్తానికి క్లోజ్ చేశాను. కూర్చోండి. కూర్చోండి.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, బాపిరాజు గారు అన్నట్లుగా యిదేదో చిన్న కేసు కావచ్చు, వారు అన్నారు. మేము కూడా వ్యక్తిగతంగా సమరసింహారెడ్డి గారితో చాలా క్లోజ్‌గా వుంటాము, చాలా ఫ్రెండ్లీగా వుంటాము అని మొన్ననే చెప్పడం జరిగింది. మాబాధంతా - తమకు తెలుసు - మీరు కూడా లా లో పర్‌ఫెక్ట్ - మా బాధంతా ఎక్కడంటే మంత్రి గారికి అవకాశం యిచ్చాము. అవకాశం యిచ్చి గ్యాలరీలో వున్న మన అధికారులందరిని కనీసం మంత్రిగారిని డిఫెండ్ చేయమని చెప్పాము. గ్యాలరీలో వున్న అధికారులు కనీసం మంత్రిగారిని డిఫెండ్ చేయలేనటువంటి దుస్థితిలో వుంటే రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను వీరు ఏ విధంగా డిఫెండ్ చేస్తారనేది ఒక ప్రశ్న. రెండవది, కేస్ అండ్ కౌంటర్ కేస్ అని మంత్రి గారు అన్నారు. Unfortunately, I am also an Advocate. As the Minister has said as a counter-blast this case was filed, I do not know how the S.P. recommended withdrawal, where there is a case and a counter-case. They have to be tried together, and judgement has to be delivered together.

MR.Deputy Speaker :- That you know, and I know.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు:- ఆ ఎస్.పి. గారు, పోలీసు ఆఫీసర్లు, వీరందరు Perhaps, the Learned Minister has not committed the offence. But how to defend? What is the modus operandie of the learned officers? They are not able to defend, అని అంటాను.

Sri D.K. Samarasimha Reddy: I do not want anybodyto to defend me. I am capable of defending myself. - ------ -
There is nothing more to answer.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఎస్.పి....

మిస్టరు డెప్యూటీ స్పీకరు:- ఆన్సర్ చేయడానికి దీనిలో ఏముంది? మూడు సార్లు యిచ్చాను, దీనిని అర్థం చేసుకోకుండా అనవసరంగా హబబ్ చేస్తున్నారు యిక్కడ. క్రిమినల్ ప్రొసీజరు తెలియకుండా హబబ్ చేస్తున్నారు తప్ప ఏమీ లేదు.

(Shouts from T.D.P. Benches)

DR. S.Venugopala Chary : He has to be arrested.

(I n t e r r u p t i o n s)

శ్రీ కె.విద్యాధరరావు:- ఎస్.పి. చెబితే...

(ఇంటరప్షన్స్)

MR.Deputy Speaker :- Now, the Discussion on Law and Order is closed. If you are not satisfied విద్యాధరరావు గారు, మీరు శాటిస్ఫై కాకపోతే రిప్లయితో మీ ప్రివిలేజ్ నోటీసు వుంది. మీ నోటీసును మీరు పర్స్యూ చేసుకోండి. You have got several other menas to represent.

(డాక్టరు ఎస్.వేణుగోపాలచారి గారు పోడియం వద్దకు వచ్చి అన్న మాటలు - సమరసింహారెడ్డి గారిని అరెస్టు చేయాలి - ARREST -- ARREST)

మిస్టరు డెప్యూటీ స్పీకరు:- మీరు శాటిస్ఫై అయితే సరే, లేకపోతే సెవరల్ అదర్ మీన్స్ వున్నవి. ఇట్లా గల్లంతు చేయడం పద్ధతి కాదు. దయచేసి కూర్చోండి. I request you to resume your seats.

Sri D.K.Samarasimha Reddy :- This gentleman, Venugopal was exposed by me on the Floor of this House and to whom the Commission of Enquiry has found......

(Interruptions)

Other charges every body knows, and what is his 'history', that also everybody knows. Further, I do not want to expose him here. నీ చరిత్ర నాకు తెలుసు - ఊరికే ఎందుకు నీ చరిత్ర సంగతి.

MR.DY.SPEAKER : No mike to anybody. The discussions on Law & Order is closed. I have an announcement to make, that is statistics for the meetings of Second Session.

# ప్రకటన: సభ గణాంక వివరములు

## STATISTICS FOR THE MEETING OF THE SECOND SESSION FROM 14TH MARCH, 1990 TO 30TH APRIL, 1990

MR.DEPUTY SPEAKER:-

1. No.of days for which the Assembly sat : 31
2. No.of hours for which the Assembly worked: 181 hrs. 20 mts.
3. No.of Starred Questions answered Orally

INC - 134}
TDP - 81}
CPI - 25}
CPIM - 22} 329
BJP - 27}
JD - 5}
MCPI - 8}
DPF - 27}

4. No. of Short Notice Questions answered :

INC - 9}
TDP - 4}
CPI - 2} 18
CPIM - 2}
JD - 1}

5. No.of Supplementaries : 1570

6. No.of answers to the Unstarred Questions included in the lists and circulated to the members (Printed List) : 100

7. No.of answers to the Starred Questions placed on the Table of the House on 30-4-1990 : 64

8. Number of answers to the Unstarred Questions placed on the Table of the House on 30-4-1990 : 20

9. Number of Notices under Rule 304 admitted and statements made by the Ministers

INC - 18}
TDP - 9}
CPI - 5}
CPIM - 4} 42
BJP - 3}
AIMIM-2}
MCPI - 1}

10. No.of Call attention Notices admitted and statements made by the Ministers

INC - 11}
TDP - 2}
CPI - 2}
CPIM - 2} 22
BJP - 2}
MCPI - 2}
DPF - 1}

11. No. of Speeches made by Members : 472

12. No.of Speeches made by Ministers : 415

13. No.of Statements made by Ministers : 16

14. No.of Bills introduced : 16

15. No.of Bills passed : 16

16. No.of Visitors admitted to various galleries : 23.250

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 30-4-1990

| | | |
|---|---|---|
| Indian National Congress | : | 180 |
| Telugu Desam Party | : | 74 |
| Communist Party of India | : | 8 |
| Communist Party of India (Marxists) | : | 6 |

| | |
|---|---|
| Bharateeya Janata Party | 5 |
| Janata Dal Party | 1 |
| A.I.M.I.M. | 4 |
| Marxist Communist Party of India | 1 |
| Democratic People's Front (Independents Group) | 10 |
| Independents (Including One Nominated) | 5 |
| Vacant | 1 |
| Total: | 295 |

MR.Deputy Speaker: Now the House stands adjourned sine die.

(The House thus adjourned sine die at 9 30 p.m. on 30th April. 1990)